పరమగీతార్ధము

ఉపోద్ఘాతము

ప్రార్థన:– ఓ యేసుప్రభువా! నన్ను అత్యధికముగా ప్రేమించుచున్న యేసు తండ్రీ! నీ ప్రేమ నిమిత్తమై నీకు అనేక వందనములు. నీ ప్రేమనుగూర్చియు నీవు సంఘమును పెండ్లికుమార్తెగా సిద్ధపర్చుటను గూర్చియు మేము జ్ఞాపకము తెచ్చుకొనుటకై పాతనిబంధన విశ్వాసులను తర్ఫీదు చేసిన ఆయత్తమునుగూర్చి లిఖింపబడియున్న మహా మనోహర గ్రంథమగు పరమ గీతము చదువుకొనబోవుచున్నాము. గనుక తోడ్పడుము. నీకు అనేక వందనములు. ఈ పుస్తకమును చదువుచున్నప్పుడు మాకు ఆత్మ సంబంధమైన ప్రేమను, ఆత్మసంబంధమైన ఆలాపనను, ఆత్మ సంబంధమైన సహవాసమును మాత్రమే జ్ఞాపకము చేయుము. నీకును మాకును గల ప్రేమను సహవాసమును జ్ఞాపకము చేయుచుండుము. కాని లోక సంబంధమైనట్టియు శరీర సంబంధమైనట్టియునైన కళంకమైన ప్రేమనుగాని, కళంకమైన సహవాసమును గాని, మా మనసులోనికి చొరవబడనియ్యకుము. మేము జాగ్రత్తతోను, బహు భయముతోను ఈ వినోద గ్రంథమును నేర్చుకొనగల జ్ఞానోపాయ మనుగ్రహించుము. పెండ్లికుమార్తె సంఘ కన్యకగా సిద్ధపడవలసిన విశ్వాసులు నీ మొదటి రాకడకొరకు పాతనిబంధన కాలములో ఎట్లు ఓపికతో కనిపెట్టవలసి యుండెనో ఎన్ని కష్టములు, ఎన్నెన్ని నిరాశ స్థితులను అనుభవించవలసి వచ్చెనో తుదకెట్లు సిద్ధపడియుండునో రెండవరాకడ కొరకు కనిపెట్టుచున్న మాకు మార్గదర్శిగా యుండునట్లు ఈ మహానంద గ్రంథమును వ్రాయించిన నీకు వందనములు. ప్రభువా! నీ సహవాసమెంత గొప్పదో విశ్వాసులను సిద్ధపరచునట్టి నీ పని ఎంత గొప్పదో తుదకు ఆ నీ పని ఎంత గొప్ప ఘనభరితమైనదో ఈ ప్రేమ గ్రంథములో బహు విపులముగా వ్రాయించిన నీకు మా హృదయ పూర్వకమైన వందనములు. మమ్మును అతి మిక్కిలిగా ప్రేమించుచున్న ఘనమైన యేసుప్రభువా! పాత నిబంధన జనాంగమును నీ మొదటి రాకడ కొరకు సిద్ధపరచినట్లు మమ్మును గూడ నీ రెండవ రాకడ కొరకు సిద్ధపరచుము. ప్రభువా! మేము సిద్ధపడలేని బలహీనులమైనను నీవు మమ్మును తప్పకుండ సిద్ధపరచగలవని నమ్ముచు వందనములు చేయుచున్నాము తండ్రీ! ఆమేన్.

పరమ గీతార్ధము చెప్పకముందు వినవలసిన పాఠములు

1.(1) ఆదికాండము 2:18–24 (2) 24 అ॥ము (3) రూతు (4) ఎస్తేరు గ్రంథములు. (5) ఎఫెసీ 5 అ॥ము (6) దా॥కీర్తన 45 అ॥ము (7) యెషయా 54,62 (8) హోషేయ (9) ప్రకటన 21 అ॥ము (10) యోహాను 3:27–30. 2. ప్రేమను గూర్చియు, పరిశుద్ధ స్థితిని గూర్చియు ఈ పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె అనే మాటలను గూర్చియు నేర్చుకొనవలయును. 3. గురుతులు, ఛాయలు, పాతనిబంధన ఆచారములు. వానియొక్క వివరములను గూర్చి తెలిసికొనవలయును. 4. డాక్టర్ సీజ్ మిషనెరీ వ్రాతలు కూడ చదువవలయును. 5. షారోను యొక్క పూర్తి

వివరము 6. ఈ గ్రంథమునకు తగిన కీర్తనలు, అనగా విందు పరమందు సుందరకారుడు, యేసూ నన్నూ ప్రేమించినావు, షారోను మైదానము, యేసునుచూచుట, నీవే నా ప్రియుడవు యేసునాధా, యేసూ నీ తలపే నాకు, వధువు సంఘము వరుని కొరకు మొదలుగు కీర్తనలు పాడుచు ధ్యానించవలెను.

వివరములు

(1) ఆదికాండము 2:18–24 లోకములోనికి పాపము ప్రవేశించక ముందు మహాపరిశుద్ధమైన స్థితిలోనున్న ఆదాము, హవ్వలు యొక్క పవిత్రమైన ప్రేమను తలంచుకొందము. వారిలో దేవునిలోని దివ్యలక్షణములన్నియు ఉండుట ప్రకాశించుచున్నవి. వారు దేవునితోను సహవాసములోను ఉభయులకును గల సహవాసములోను ఆనందించు చుండిరి. వారిలో వారు ఒకరికంటె మరియొకరు ఎక్కువగా లేరుగాని సమానముగా నున్నారు. వారిలో వారికి ఏ విధమైన బేధములేదు. అనగా ఒక్క మనసుగలవారైయున్నారు, వారికి భార్యాభర్తలని పేరు బైబిలులో నున్నది మరియు వారు ఏ కళంకము లేనివారు. కాబట్టి సిగ్గు ఎరుగనివారై యుండిరి. మనకాలములోని భార్యభర్తలలో ఎన్నెన్నో బేధములున్నవి. ఐకమత్యత, ప్రేమ, పరిశుద్ధత మొదలుగునవి లోపించియున్నవి. ఆదాము అవ్వలయొక్క స్థితి ఇట్లుండెనని ఒకదానినిబట్టి పోల్చిచెప్ప వీలులేదు. అది తండ్రి ఉద్దేశించిన గొప్పస్థితి వారు సర్పము యొక్క మాట వినకుండిన యెడల నేటివరకును ఆ గొప్పస్థితియందే యుందురు. మనము కూడ ఆ స్థితిలోనే యుందుము. ఆదాము హవ్వలయొక్క మొదటి స్థితిని గూర్చి విన్నప్పుడు సిగ్గుపడవలసిన సంగతులు లేనేలేవు అసహ్యపడవలసిన సంగతులే లేవు ఇప్పుడైతే అంతయు వ్యతిరేకముగా నున్నది. కాబట్టి పరమగీతములోని వ్రాత చదువునపుడు చదివినవారి మనసులకు నేటి భార్యాభర్తల జీవితము జ్ఞాపకమునకు వచ్చును. కనుక ఈ గీతము రుచింపదు ఎవరు ఆదాము హవ్వలయొక్క మొదటిస్థితిని మాత్రము జ్ఞాపకమునకు తెచ్చుకొని చదవగలరో వారికిది ఆనందకరమైన గీతముగానే యుండును.

(2) ఆదికాండము 24 అధ్యాయము యొక్క వివరము:– ఇస్సాకు యొక్క వివాహము, సంఘము యొక్క ప్రభువైన యేసు యొక్కయు నిత్య సహవాసమునకు ముంగుర్తుగానున్నది బైబిలులో ఎవరి వివాహము ఇంత విపులముగా వ్రాయబడలేదు ఇస్సాకు ప్రభువునకు ప్రతినిధిగాను రిబ్కా సంఘమునకు ప్రతినిధిగాను, అబ్రాహాము పరలోకపు తండ్రికి ప్రతినిధి గాను, అబ్రాహాము యొక్క సేవకుడు సంఘమును సిద్ధపర్చుచున్న పరిశుద్ధాత్మకు ప్రతినిధిగానున్నట్లు మనము గ్రహించుకొనుచున్నాము. స్వజనులలోనే పెండ్లికుమార్తె ఏర్పర్చబడినట్లు సంఘములోనే సంఘ వధువు ఏర్పడుచున్నది విశ్వాసులనగా యూదులనికాదు, అన్యులనికాదు, ఉభయులందుగల భక్తులని అర్ధము. ప్రభువుతోగల సహవాసము వివాహముతో పోల్చబడినది. వివాహమనుమాట వినబడగానే లోక సంబంధమైన వివాహము జ్ఞాపకము వచ్చిన యెడల పరమగీతార్ధమునకు చిక్కే.

3. రూతు చరిత్ర

ఈమె అన్యురాలు, అయినప్పటికిని యూదుని వివాహము చేసికొనినందున దేవుని ప్రజలలో చేరినది దేవుడు ఆలాగు నడిపించుకొని వచ్చెను. ఈమె వంశములోనే దావీదు వంశములోనే యేసుప్రభువు జన్మించెను. పెండ్లికుమార్తె యొక్క వరుసలో యూదులు మాత్రమేకాదు అన్యులు కూడ యుందురని మనము తెలిసికొనుట ఇదియొక మంచి దృష్టాంతమైయున్నది.

4. ఎస్తేరు చరిత్ర

కన్యకలు అనేకమంది యుండగా రాజు ఎస్తేరు నేర్పరచుకొనినాడు. అట్లే అనేకమంది కన్యకలు ఉండగా యేసుప్రభువు సంఘమునే పెండ్లి కుమార్తెగ ఏర్పరచుకొనెను.

5. దావీదు 45వ కీర్తన

ఈ కీర్తనలో రాజును గూర్చియు రాణిని గూర్చియు ఉన్నది. రాజు నరులందరిలో గొప్పవాడని వ్రాయబడినది. తరువాత రాణిని గూర్చి గొప్ప అలంకారములుగల రాణి అని చెప్పబడినది. గనుక ఈ సంగతి పెండ్లి సంఘమును గూర్చియని గ్రహించవలయును. రాణి అనగా సంఘమును గూర్చియు రాజు అనగా పెండ్లికుమారుని గూర్చియని తేలుచున్నది గనుక ఇది గ్రహించిన యెడల పరమ గీతార్ధమును గ్రహించుట బహుసులువు.

6. యెషయా

యెషయా 54 అ॥లో నీ సృష్టికర్త నీకు భర్తయైయున్నాడని కలదు. ఈ మాట లోకస్థులకు మిక్కిలి అభ్యంతరమైన మాటైనను అలంకారార్ధముగా చెప్పబడినది. భర్త యనగా సమస్తమని యర్ధము. నిన్ను సృజించినవాడు నీకు సమస్తమైయున్నాడనియు నీ కంటె అధికుడని గ్రహించవలయును. 6వ వచనములో నీ దేవుడు ఈ మాట సెలవిచ్చుచున్నాడు. విడువబడి దుఃఖాక్రాంతురాలైన భార్యను పురుషుడు రప్పించునట్లును తృణీకరింపబడిన యౌవ్వన భార్యను పురుషుడు రప్పించినట్లును యెహోవా నిన్ను పిలుచుచున్నాడు. ఈ అలంకారము కూడ లోకస్థులకు మిక్కిలి అభ్యంతరముగా నుండును. దీని యర్ధమును ఆత్మీయ రీతిగా గ్రహించవలయును. ఈ గ్రంథమంతయు ప్రేమను గూర్చియు, మహామహిమ స్థితి మాటలను గూర్చియు పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె వర్ణన మెప్పులను గూర్చిన వివరములున్నవి. ఇంకను అనేక గుర్తులు కలవు. ఛాయలు పాతనిబంధన ఆచారములు మొదలైనవాటి వివరములున్నవి. ఈ పుస్తకముయొక్క ధ్వని "రమ్ము" నీ పిలుపు నా కెందుకు? ప్రవక్తల ద్వారా నీ పిలుపు వినిపించితివి. దూతలచే నీ కబుర్లు అందించితివి, ఇక నాకక్కరలేదు. మీరే నాకు కావలెనని మొదటి రాకడను గూర్చి యూదులు చెప్పిరి. ఈ గ్రంథము మొదటి రాకడను గూర్చియు రెండవ రాకడను గూర్చియు వ్రాయబడినది.

8. హోషేయ

ఈ గ్రంథములో హిల్లియగు వేశ్యను పెండ్లిచేసికొనవలెనని దేవుడు హోషేయాకు ఆజ్ఞాపించెను. అనగా చెడిపోయిన సంఘమును ప్రేమించవలెనని దీనియర్థము 1:2 ఈ మాటలు లౌకిక దృష్టికి చాలా కష్టముగా నుండును. అయినను వీటిని ఆత్మీయదృష్టితో చూడవలయును. 3:1 మరియు యెహోవా సెలవిచ్చిన దేమనగా ఇశ్రాయేలీయులు ద్రాక్షపండ్ల అడలను కోరి ఇతర దేవతలను పూజించినను యెహోవా వారిని ప్రేమించినట్లు, దాని ప్రియునికి ఇష్టురాలై వ్యభిచారియగు దానియొద్దకు నీవుపోయి దానిని ప్రేమించుము. ఈ మాటలు కూడ లౌకికులు చదువుటకు అభ్యంతరముగానే యున్నవి. హోషేయ గ్రంథమంతటియందు మనకు దొరుకు వర్తమానము, ఇశ్రాయేలీయులు పూర్తిగా చెడిపోయిన వేశ్యవంటివారైయున్నారు. గాని దేవుడు వారిని శుద్ధి చేసికొని చేర్చుకొన్నాడు. ఎన్నిమార్లు చెడిపోయినను ఎన్నిమార్లు దేవునిని విడిచినను దేవుడు పాపులయెడల గొప్ప ప్రేమ చూపి మారుమనసు పొందిన తరువాత చేర్చుకొనువాడైయున్నాడు. ఇదే ఈ గ్రంథ వర్తమాన సారాంశమైయున్నది. ఆ వేశ్య పేరు గోమెరు ఆమెకన్న కుమారుని పేరు యెజ్రెయేలు మరల కనిన కుమార్తె పేరు జాలి నొందనిదని పేరు ఎందుకనగా దేవుడు ఎజ్రాయేలు పాపస్థితిని క్షమించను అనెను, మరల మరియొక కుమారుని కనగా మీరు నా ప్రజలు కొరకని పేరుపెట్టెను. మొదటి పేరులో నా ప్రజలు కారనియు రెండవ పేరులో నా ప్రజలనియు తెలుపబడియున్నది. బైబిలంతటిలో దేవుడు క్షమించే ప్రేమయొక్క గొప్పతనము తెలిసికొనవలెనంటే ఈ గ్రంథమునే చదువవలయును. భార్యాభర్తల పోలిక ఇక్కడెందుకు ఎత్తవలయును. మరియొకటెందుకు ఎత్తుకొనకూడదనే ప్రశ్నయున్నది. ఏదైన తప్పు క్షమింపవచ్చును గాని వేశ్యయైన భార్యను క్షమించుట కష్టము. ఇందులోని దైవప్రేమ కనబడుచున్నది.

7. యెషయా 62 అధ్యాయము

ఈ అధ్యాయములో ఈ భూమి నాకిష్టురాలని పేరు కలుగుననియు పతివ్రత యనియు పేర్లు పెట్టబడునని యున్నది. యౌవనుడు కన్యకను వరించి పెండ్లి చేసికొనునట్లు నీ కుమారులు నిన్ను వరించి పెండ్లి చేసికొనెదరు. పెండ్లి కుమారుడు పెండ్లికుమార్తెను చూచి సంతోషించునట్లు నీ దేవుడు నిన్ను గూర్చి సంతోషించును. యెషయా 62:5. ఈ పోలిక లోకస్థులకు వినసొంపుగా యుండకపోవచ్చును. ఇటువంటి పోలికలను ఎందుకు ఎత్తుకొనవలయునని అనేకులు అడుగుచున్నారు. ఏ ప్రేమ మొదటిదో అదే బైబిలులో పోలికగా ఎత్తుకొనబడినది. దేవునికి మనుష్యులకు గల ప్రేమ ఈ అంశములోనే అనగా పరమ గీతార్థములోనే ఉదహరింపబడలేదు గాని, మనుష్యులకు గల ప్రేమ ఉదహరింపబడినది. దేవునికి విశ్వాసులకు గల ప్రేమను గురించి వ్రాయవలెనని సొలొమోను ఈ గ్రంథమును సిద్ధపరచినాడు. ప్రేమలోకెల్ల గొప్ప ప్రేమ భార్యాభర్తల ప్రేమ. కాబట్టి భార్యభర్తలకు గల ప్రేమను ఉదాహరణగా

ఎత్తుకొనెను. లోకములో రకరకములైన సమూహములకు గల ప్రేమలున్నవి గదా? ఎత్తుకొనక ఎత్తుకొనక భార్యా భర్తల ప్రేమనే ఎత్తుకొనవలెనా? అని చాలమంది ప్రశ్నించుచున్నారు. దీనికి మనము సరియైన జవాబు చెప్పవలెను. (1) భూలోకములో భార్యకును భర్తకును గల ప్రేమ గొప్పది. భార్యా భర్తల ప్రేమ (2) తల్లిదండ్రుల ప్రేమ తల్లిదండ్రులకును పిల్లలకును మధ్యగల ప్రేమ. (3) సహోదర ప్రేమ. అన్నదమ్ములకు అక్కచెల్లెండ్రకును గల ప్రేమ. (4) స్నేహితుల మైత్రి స్నేహితులకు గల ప్రేమ. (5) గౌరవ ప్రేమ. అధికారులకును సేవకులకును గల ప్రేమ. (6) మానవ ప్రేమ. మానవుల మధ్యగల ప్రేమ. (7) జీవరాసుల ప్రేమ జంతువుల యెడల మానవులకు, మానవుల యెడల జంతువులకు ప్రేమగలదు. భార్యాభర్తల ప్రేమలేని యెడల తక్కిన ప్రేమలుండనే యుండవు. భార్యాభర్తల ప్రేమ మొదటిది గొప్పదియునై యున్నది. అందుచేతనే గీత గ్రంథకర్త ఎత్తుకొన్నాడు. రెండవ సంగతి ఏమనగా రెండు రకములైన దంపతుల ప్రేమ గలదు. పాపపతనమునకు ముందున్న దాంపత్య ప్రేమయొకటి. పాపములో పడిన తరువాత కలిగిన దాంపత్య ప్రేమయొకటి. ఈ రెండవ ప్రేమను ఉదాహరణముగా తీసికొనుటకు వీలులేదు. విశ్వాసులారా! మీకును దేవునికి యుండవలసిన ప్రేమ. ఆ మొదటి దాంపత్య ప్రేమయేయని ఈ గీతముయొక్క అంతరంగ ధ్వనియైయున్నది. ఆ మొదటి ప్రేమ సంఘమునకును క్రీస్తునకును ఉండవలసిన ప్రేమ గనుక దాంపత్య ప్రేమగా వర్ణింపబడినది కాబట్టి దాంపత్య జీవితప్రేమ నిర్దోషమైనది.

ఎఫెసీ 5వ అ॥లో భార్యాభర్తలను గూర్చి చెప్పి తుదకు ఈ మాట వ్రాయుచున్నాడు. క్రీస్తును గూర్చియు సంఘము గూర్చియు చెప్పవలసిన ఉద్దేశ్యమును పౌలు మొదట భార్యాభర్తల విషయము చెప్పకుండ తన ఉద్దేశ్యమును తెలుపలేకపోయెను. తీరా భార్యాభర్తల సహవాసము చెప్పినందున భార్యాభర్తల ప్రేమ అట్టిదేయని ఈ మాట వ్రాసినాడు. అనగా క్రీస్తునకును నిష్కళంక సంఘమునకుగల ప్రేమ భార్యాభర్తల కుండవలెనని దీనిలో చూపించుచున్నాడు. క్రీస్తునకు పెండ్లి కుమార్తె సంఘమునకు గల ప్రేమ భార్యాభర్తల ప్రేమ వంటిదై యుండవలెనా? జ్ఞానాలోచన చేయండిు (ఎఫెసీ 5:25,27,32). ఈ ప్రేమ నేటి భార్యాభర్తలకున్న, కుటుంబములో కలహములుండవు. ఎందుకనగా కలహము ప్రారంభించినప్పుడే ఆ ప్రేమను తలంచుకొనిన యెడల రాబోవు కలహము కారణము దగ్గరనే ఆగిపోవును. అది వీలగునా? వీలగునని పౌలు వ్రాసినాడని మనమెందుకు అనకూడదు. నేటి భార్యా భర్తల తీర్మానము ఎఫెసీ 5 అ॥లో ఆ గొప్ప ప్రేమను అభ్యసించుటకై ఈ ప్రేమ సాధనముగా ఏర్పరుపబడియున్నదని పెద్దలు చెప్పుచున్నారు. ఎఫెసీ. 5:32లో ఈ మర్మము గొప్పదని పౌలు చెప్పెను. అయితే నేను క్రీస్తును గూర్చియు సంఘమును గూర్చియు వ్రాయుచున్నానని చెప్పుచున్నాడు. పై వాక్యములలో క్రీస్తునకును, సంఘమునకును గల ప్రేమ చెప్పబడినది. ఇక్కడ ఆదాము అవ్వల నిష్కళంకమైన మొదటిప్రేమ 2 కొరింథి. 11:2, 3వ దైవశక్తితో మీ యెడల

ఆసక్తి కలిగియున్నాను. ఎందుకనగా పవిత్రురాలైన కన్యకనుగా ఒక్కడే పురుషునికి, అనగా క్రీస్తుకు సమర్పింపవలెనని మిమ్మును ప్రదానము చేసితిని గాని, సర్పము తన కుయుక్తిచేత హవ్వను మోసపరచినట్లు మీ మనస్సును చెరుపబడి క్రీస్తు ఎడలనున్న సరళతనుండియు పవిత్రత నుండియు ఎట్లయినను తొలగిపోవునేమో అని భయపడు చున్నాను.

సొలొమోను రచించిన పరమగీతము (పరమ 1:1)

1. ఎవరు వ్రాసిరి:- రాజైన దావీదు కుమారుడైన సొలొమోను ఈ గ్రంథమును రచించెను. దేవుడు దావీదు రాజునకు ప్రత్యక్షమై నీకు ఒక కుమారుడు కలుగును. ఆ కుమారునికి సమాధానకరుడను అర్థమిచ్చు సొలొమోను అను పేరు పెట్టుమనెను. (1దిన. 22:9) దేవుడు చెప్పినట్లు తన కుమారునికి సొలొమోనని పేరుపెట్టెను. ఆ దేవుడే సొలొమోనుకు ప్రత్యక్షమై జ్ఞానమును, ఐశ్వర్యమిచ్చెదనని చెప్పెను. అలాగే దేవుడు ఆయనకు ముందున్న రాజులకైనను, తరువాత వచ్చిన రాజులకైనను, కలుగని ఐశ్వర్యమును జ్ఞానమును ఘనతను ఇచ్చెను (2దిన. 1:12). ఈయన ఇశ్రాయేలీయులకు రాజై నలుబది సంవత్సరములు శాంతి యుతమైన పరిపాలన చేసెను. మరియు దైవ చిత్తానుసారముగ గొప్ప దేవాలయమును నిర్మించెను. సామెతలు, ప్రసంగి, పరమగీతము అను మూడు గ్రంథములను వ్రాసెను. ప్రతి క్రైస్తవుని యొక్క ఆత్మీయ జీవితమునకు ఈ మూడు గ్రంథములు మూడు మెట్లు యెరూషలేములో తాను కట్టించిన దేవాలయములోని భాగములు. 1. ఆవరణము 2. పరిశుద్ధ స్థలము 3. అతిపరిశుద్ధ స్థలము ఈ మూడు స్థలములుకూడ ప్రతి విశ్వాసియొక్క ఆత్మీయ జీవితమునకు సాదృశ్యము.

ఎ) సామెతలు:- ఈ గ్రంథము ఆవరణమునకు ముంగుర్తు. సామెతలు గ్రంథమునందు యెహోవాయందు భయభక్తులు గలిగియుండుట జ్ఞానాభ్యాసమునకు సాధనమని వ్రాసెను (సామె. 15:33). దైవభక్తిమూలన పారమార్థిక జ్ఞానము కలుగును. ఈ జ్ఞానము అన్నిటికన్న గొప్పదని ఈ గ్రంథము నేర్పుచున్నది. ఆవరణములోనికి అందరు రావచ్చును. అలాగే అందరు ఈ గ్రంథము యొద్దకు రావచ్చును.

బి) ప్రసంగి:- ఈ గ్రంథము పరిశుద్ధ స్థలమునకు ముంగుర్తు. యాజకులు మాత్రమే ఇక్కడికి వత్తురు. ఈ గ్రంథములో సూర్యుని క్రిందనున్న సమస్తమును వ్యర్థము. కాని దేవునియందు భయభక్తులు కలిగియుండుట వ్యర్థము కానిది మరియు ఆయన కట్టడలను ననుసరించి నడుచుచుండవలెననునదియే సర్వ మానవకోటికి ఇదియే విధి. మానవులు చేయు ప్రతి దానికి తీర్పుండునని ఈ గ్రంథము నేర్పుచున్నది ప్రసంగి. 12:13,14.

సి) పరమగీతము:- ఈ గ్రంథము అతి పరిశుద్ధ స్థలమునకు ముంగుర్తు. ప్రధాన యాజకుడు మాత్రమే ప్రవేశింపవలయును. ఈ గ్రంథములో దేవునికి

మానవునికిగల గొప్ప సహవాసానుభవమును గూర్చి తెలియజేయుచున్నది. మహామహిమ అంతస్థునకు భక్తిలో ఉన్నత స్థితిని గూర్చి నేర్పుచున్నది. జ్ఞానియైన సొలొమోను రచించిన ఈ గ్రంథమును చదువువారు పరమందున్న మహిమ స్థితిని పొందగలరు. మరియు ఈ అతి పరిశుద్ధమైన స్థలములోనికి ప్రవేశించుటెంత కష్టమో ఈ గీతముయొక్క అనుభవములోనికి వచ్చుటంత కష్టము (మత్తయి 13:8)లో మంచినేలను వేసిన విత్తనములు 100, 60, 30 అంతలు ఫలించినట్లు చెప్పిరి. నూరంతలు గల పంటకు సాదృశ్యముగ నున్నవారు ప్రభువును మధ్యాకాశములో కలిసికొని పరమందున్న నూతన యెరూషలేములో నుందురు. మిగిలిన రెండు గుంపులవారు రక్షితులు. ఈ నూరంతల పంటయైన వధువు సంఘముయొక్క అంతస్థు నెరవేర్పుగలదే ఈ గీతము.

2. ఎవరికొరకు వ్రాయబడెను:– దైవభక్తిలో ఉన్నతస్థితిగల వధువు సంఘ అంతస్థుగల వారికొరకు వ్రాయబడెను. భూమిపైనున్న సంఘము శ్రమలయందు సౌఖ్యమందు ఆత్మీయ జీవితాభివృద్ధి కొరకు నిత్యము ధ్యానించునది బైబిలు గ్రంథము. ఇందున్న పరమగీతములో ప్రభువును వధువు సంఘమును గానము చేయు గీతము తలంపు, చూపు, వాక్కు, వినికి, నడత, స్వప్నము, స్పర్శ మొదలగు వాటిలో కళంకము లేనివారు అందరికన్న ప్రభువును ఎక్కువగా ప్రేమించువారు అనుదిన సన్నిధి సహవాసానుభవము గలవారు ఈ గ్రంథ అనుభవములోనికి రాగలరు. ఇది సామాన్య విశ్వాసులకొరకు కాదుగాని ప్రభువు రక్తము వలన పాపపరిహారము పొంది పరిశుద్ధాత్మయొక్క నింపుదల గలిగి సకల కృపావరముల అనుభవము గలిగి సంపూర్ణ సమర్పణచేసి వరుడైన క్రీస్తును ప్రేమించుచు, స్మరించుచు పరిశుద్ధత గలిగి ఆయన చూచుచూ, ఆయన మాటలను వినుచు చెప్పినదెల్ల చేయుచు దిన దినము అంతరంగ అనుభవముతో పెరుగు విశ్వాసుల కొరకు ఈ గ్రంథము వ్రాయబడినది.

3. ఏమున్నది:– ఈ పుస్తకము ప్రసంగ పుస్తకము కాదుగాని పాటలలోకెల్ల గొప్ప పాటగల పుస్తకము, పెండ్లికుమారుడైన ప్రభువు పెండ్లి కుమార్తె ముఖాముఖిగా గాక తెరచాటునుండి అనగా పరిశుద్ధుడైన పౌలు చెప్పినట్లు అద్దములో చూచినట్లు చూచుకొనుచు ఒకరినొకరు శ్లాఘించుకొనుచు పాడిన పాటల పుస్తకము. మధ్య మధ్య యెరూషలేము కుమార్తెలుగల సంభాషణ కలదుగాని అంత ఎక్కువగాలేదు. ఇది యొక్కటియే సంభాషణగల పుస్తకము.

సంఘము ఎల్లప్పుడు ప్రభువుతో మాట్లాడుటయేగాని ఆయన ఏమి చెప్పుచున్నారనునది లేదు. సంఘము ప్రభువుతోను, ప్రభువు సంఘముతోను మాట్లాడుచున్నట్లు ఈ గ్రంథములో కలదు. ఒకరి నొకరు ముఖాముఖిగా మాట్లాడుచున్నారు. పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె వివాహము కాక పూర్వము మాట్లాడుకొనిన మాటలిందుగలవు. ఇటువంటి అలవాటు మనదేశములో లేదుగాని పశ్చిమ దేశములలో ఉన్నది. పెండ్లి కుమార్తె మాటలలో ప్రేమతో నిండిన

పవిత్రతయున్నది. అంతకంటె అత్యధికముగా పెండ్లికుమారుని మాటలలో ప్రేమ పవిత్రత గలదు.

4. ఎందుకు ఈ విధముగా సంబోధించిరి:- ప్రభువు, సంఘము ఒక్కరేయనియు క్రీస్తు ప్రభువునకు కలిగిన సమస్తము పై సంఘమునకు సమానమైన హక్కుగలదని తెలుపుటకిట్లు సంబోధించిరి. దేవుడు సమస్త సృష్టిని ఆదాము కొరకు చేసెను ఆదామును తనకొరకు చేసికొనెను దేవుడు తననుతాను చూచుకొను అద్దము వంటివాడు ఆదాము ఎందుకనగా ఆదాముతన పోలిక, తన స్వరూపమున సృజింపబడెను. ఆదామునకు సాటియైన సహకారిని చేయుదుననికొని దేవుడు ఆదాములోనుండి హవ్వను తీసెను. వారిద్దరు ఒక్కరే. వ్యత్యాసములేదు. ఆదాములో హవ్వ, హవ్వలో ఆదాము ఇమిడియున్నారు. అనగా వారిద్దరు ఏక శరీరమైయున్నారు. వారిద్దరు భార్యాభర్తలని పిలువబడిరి. అటువంటి పరిశుద్ధమైన దాంపత్య జీవితమును గూర్చిన విషయములు పాపపతనము తరువాత వచ్చిన మనకేమి తెలియును? అదే మనకు తెలియకపోతే ప్రభువు సంఘము యొక్క అతి పరిశుద్ధమైన దాంపత్య జీవిత మర్మములు మనకెట్లు గ్రాహ్యమగును? అట్టి పరిశుద్ధమైన దాంపత్యను గూర్చి మనకు తెలియజేయుటకిట్లు సంబోధించిరి.

పరిశుద్ధుడైన పౌలు ఎఫెసీ 5వ అ॥లో భార్యాభర్తల ఏకత్వమును గూర్చి వ్రాయుచు ఇది మర్మమనెను. భూలోక సంబంధమైన భార్యాభర్తల ఏకత్వమే మర్మమైన యెడల మానవ సంతతియైన మనము దేవుని కుమారుడైన ప్రభువుతో ఏకత్వము కలిగియుండుట మహామర్మము. మనకది ఇప్పుడు అర్ధము కాదుగాని పరమందు అర్ధమగును. ఇస్సాకు రిబ్కాను పొలములో కలిసికొని శారా గుడారములోనికి తీసికొని వెళ్ళినట్లు ప్రభువు సంఘము మధ్యాకాశములో కలిసికొని నూతన యెరూషలేమునకు వెళ్ళును. ఈ ఏకత్వమును తెలుపుట కొరకు భూలోకములోని భార్యాభర్తల ఏకత్వమును ఎత్తుకొని వధువు వరుడనిరి. పెండ్లికుమారునికి కలిగిన సమస్తముపై హక్కు పెండ్లికుమార్తెకు కలదు అని తెలియును. అట్లే క్రీస్తు ప్రభువు సంపాదించిన సమస్తమును అనుభవించుటకు సమానమైన హక్కు సంఘమునకు కలదని తెలుపుటకు ఈ రీతిని వాడిరి. క్రీస్తు ప్రభువును సంఘము యొక్క ఏకత్వము తెలుపుటకు ఇట్లు వాడిరి. గొర్రెపిల్ల, సింహము, చిగురు, ద్రాక్షావల్లి, బండ, వరుడు అని మొదలగు పేర్లు ప్రభువునకు కలవు. గొర్రెపిల్ల అనగా ప్రభువు గొర్రెపిల్ల కాదుకాని సర్వాధికారియైన దేవుడు. కాబట్టి మానవులను రక్షించుటకు మనిషి ఆయెను. అందుకే మన రక్షకుడు. మన ప్రభువు ఆయనను గూర్చి మనకు తెలియజేయుటకు ఆలాగు అలంకార రీతిగా వాడిరి. ప్రభువు వరుడు కాదు సంఘము పెండ్లికుమార్తెకాదు. మనకర్ధమగుటకట్లు వ్రాసిరి. "యేసు" ఈ లోకపు జనులు పెండ్లిచేసికొందురు. పెండ్లికియ్యబడుదురుగాని పరమున మృతులు పునరుత్థానమును పొందుటకు యోగ్యులని ఎంచబడినవారు పెండ్లిచేసికొనరు. పెండ్లికియ్యబడరు. వారు పునరుత్థానములో పోలివారైయుండిరి,

దేవదూతలతో సమానులును దేవుని కుమారులునైయుందురు. గనుక వారికను చావనేరరు" లూకా. 20:27-36.

5. ఎన్ని భాగములు:- పరమ గీతమునందు ఆరు భాగములు కలవు.

(1) పెండ్లికుమార్తె విశ్రాంతితో కూడిన సహవాసమందు పెండ్లి కుమారునితో యున్నది. ఇరువురి సంతోషకరమైన సహవాసము విశ్రాంతితో కూడినది 1 అ॥ము, 2 అ॥ము (2) కొంత కాలము ఎడబాపు - తిరిగి చేర్చుకొనబడుట 3:1-5 (3) సహవాసముచే కలిగిన ఆనందము 3:6-11 5:1, 8:6. పెండ్లికుమార్తె మాటలు 4:1-15 పెండ్లికుమారుని సంభాషణ 4:16. పెండ్లికుమార్తె సంభాషణ 5:1 పెండ్లికుమారుని జవాబు (4) ఎడబాపు వలన కలిగిన శ్రద్ధ. పెండ్లి కుమార్తె తృప్తిపడుట అందుచే పెండ్లికుమారుడు ఇతరులను ఆదరించుటకు ప్రయాసపడుట 5:2-5. పెండ్లికుమార్తె మాటలాడుచున్నది. (5) పెండ్లికుమారునికై వెదకుచున్న పెండ్లికుమార్తె 5:6-8 యెరూషలేము కుమార్తెలు ప్రశ్నించుచు మాటలాడుచున్నారు 5:9 పెండ్లికుమార్తె జవాబు క్రీస్తు ప్రభువు మనకు ఏమైయున్నాడో ఆవర్ణన 5:10-16 తిరిగి యెరూషలేము కుమార్తెలు ప్రశ్నలపై వర్ణనచే వీరుకూడ ఆకర్షింపబడిరి 6:1 పెండ్లికుమార్తె జవాబు 6:2-3 (6) నిత్యసహవాసము 6:4-13 7: 1-9 వరకు పెండ్లి కుమారుడే మాట్లాడుచున్నాడు 7:1-9 5-9 పెండ్లికుమార్తె పలుకులు 9-13, పెండ్లికుమారుని పలుకులు 8:5-9 పెండ్లికుమార్తె యొక్క సంభాషణతో ముగింపగును 8:1-4 20:14.

"నోటి ముద్దులతో అతడు నన్ను ముద్దుపెట్టుకొనునుగాక నీ ప్రేమ ద్రాక్షారసముకన్న మధురము" పరమ. 1:2.

ప్రియ విశ్వాసులారా! క్రీస్తు సంఘమైయున్న వధువు వరుడైయున్న క్రీస్తుప్రభువును చూచుచు ఆయనయొక్క గాఢమైన ప్రేమను గమనించి నోటిముద్దులతో అతడు నన్ను ముద్దుపెట్టుకొనునుగాక అని పలుకుచున్నది. ఈ గీతమును ప్రారంభించి పాడినది సంఘము ఒకరి తరువాత మరియొకరు అనగా ఇరువురు కలిసి పాటను పాడిరి. చివరిగా పాట ముగించినది సంఘము. పరమ. 8:14 దీనినిబట్టి చూచిన యెడల భూమిమీదనున్న ప్రియురాలి (వధువు సంఘము) యొద్ద ప్రియుడైన క్రీస్తుయున్నట్టుగానే తెలియుచున్నది. ప్రియుడు ప్రియురాలికిచ్చిన ఘనమైన స్థితిని కలిగి ప్రియునియొక్క ప్రేమనుగూర్చి గానము చేయుచున్నది.

ముద్దు:- ముద్దు సంతోషమును కలిగించును. ఇష్టము పుట్టించును. దోషమును కప్పును మరియు ఆకర్షించును ముద్దులను గూర్చి బైబిలులో అనేక స్థలములలో కలదు (1) యోసేపు ఐగుప్తు దేశమునకు రాజైయున్నపుడు తనకు కీడుచేసిన సహోదరులను క్షమించి వారియెడలెట్టి ప్రేమయున్నదో కనబరచుటకు తన సహోదరులను ముద్దు పెట్టుకొనెను. (2) యోనాతాను దావీదు దేవరాజ్యమునకు

ఏలికయై యుండుటకర్హత కువాడని ఎరిగి ముద్దుపెట్టుకొనెను. (3) యోనాతాను రాజ్యము తన తండ్రుదైయున్నను తన అధికారముకంటే దేవుని ఏర్పాటే గొప్పదని ఎరిగి సమ్మతించిన స్థితినిబట్టి యోనాతాను దావీదు ముద్దు పెట్టుకొనెను. (4) పాపాత్మురాలైన స్త్రీ కన్నీటితో ప్రభువు పాదములను తడిపి తన తలవెంట్రుకలతో తుడిచి ముద్దుపెట్టుకొని అత్తరుపూసెను. ప్రభువును ఘనపరచుటలో తనకు కలిగియున్న వాటన్నిటికంటె తన ప్రేమయే గొప్పదని ముద్దుపెట్టుకొనెను. ఒక్క పర్యాయము మాత్రమే గాదు. అక్కడున్నంతసేపు ప్రభువు పాదములను ముద్దు పెట్టుకొన్నది. కార్యము ద్వారా తన విస్తారమైన ప్రేమను కనబరచెనని ప్రభువు పలికెను. ఇక్కడ ముద్దు ప్రేమకు గుర్తు అని తెలియుచున్నది. పాపియైన మనుష్యుడు ప్రభువును ముద్దుపెట్టుకొనుట ఈ చరిత్రయందే కనబడుచున్నది. లూకా 7:38-45. (5) తండ్రిని విడిచివెళ్ళిపోయి తిరిగివచ్చుచున్న కుమారుని దూరమునుండి చూచి వెళ్ళి మెడమీదపడి ముద్దు పెట్టుకొనెను. ఈ సంగతి ప్రభువునుండి వేరై తిరిగివచ్చిన పాపిని కౌగలించుకొని ముద్దు పెట్టుకొనునను సంగతిని బయలుపరచుటకే ఈ ఉపమానమును చెప్పెను.

ప్రభువు పరిశుద్ధుడైనను తనయొద్దకు వచ్చిన పాపిని ముద్దు పెట్టుకొనును. దీనిమూలముగా ప్రభువుయొక్క ప్రేమ పాపియెడల కనబడుచున్నది (లూకా 15:20). పాపి ప్రభువునొద్దకు వచ్చినచో ప్రభువు తన ప్రేమను కనబరచుటకు ముద్దు పెట్టుకొనిన యెడల ప్రభువుతో గొప్ప సహవాసానుభవము గల్గియుండుట మాత్రమేగాక ఆయనయొక్క ప్రేమను స్మరించి ఆయన చిత్తానుసారముగ నడిచి పరిశుద్ధతనుగల్గి అనేకమైన కృపావరములను సంపాదించుకొనిన వారియెడలను మరియు ఆయన నామము పేరట అనేక శ్రమలనుభవించుచున్న వారిని ఆ ప్రభువు ఎన్ని మార్లు ముద్దు పెట్టుకొనునో అను సంగతి. లోకస్థులకు అనగా ప్రస్తుతం అనుదినము సహవాసము లేనివారికి తెలియదు. పాపాత్మురాలైన మగ్దలేని మరియ తన విస్తారమైన ప్రేమను కనబరచుటకు అనేకమార్లు ముద్దు పెట్టుకొనిన యెడల ప్రేమ స్వరూపియైన క్రీస్తు తన సంఘమైన (వధువు)ను తన స్వరూపములోనికి మార్చబడుట చూచి ముద్దు పెట్టుకొనడా? ఇది అంతరంగముగా ప్రభువునకు సంఘమునకు కలిగిన మర్మమైన ఉన్నతస్థితి. నాకు తెలిసిన యొక సన్నిధి కూటము గలదు. ప్రతి దినము సన్నిధి కూట కార్యక్రమమును జరిగించుచున్నారు. అనుకొనని రీతిగా ప్రభువు ఆ సన్నిధి కూటమును దర్శించి అందరిని ముద్దు పెట్టుకొనెను ఆ కూటములోని వారందరు ఈ ప్రేమకు మేమెంత మాత్రము తగనివారమని ఏడ్చిరి. ప్రభువు ముద్దు పెట్టుకొనెననగా వారి ఆత్మలను ముద్దు పెట్టుకొనెను. ఆ దినము జరిగిన కార్యము ఆ కూటము వారందరికి తెలియును. (6) పరిశుద్ధమైన ప్రేమగల ముద్దు పెట్టుకొని సహోదరులకు వందనము చేయండి 1థెస. 5:26 1పేతురు 5:13 ప్రేమగల పరిశుద్ధులు ఒకరినొకరు ముద్దు పెట్టుకొనక మానరు. మనుష్యులకే ఇట్టి స్థితి కలిగి

యుండవలెనని దైవవాక్యము తెలియజేయుచుండగ అంతములేని ప్రేమగల ప్రభువు తన స్వరక్తమిచ్చి సంపాదించిన తన స్వరూప్యమునకు మార్చుచున్న ఆయన తన ప్రేమ కనబరచుటకు సంఘమును ముద్దుపెట్టుకొనెను. అందుకే వధువు సంఘము నోటిముద్దులతో అతడు నన్ను ముద్దు పెట్టుకొనునుగాక అని పలుకుచున్నది. (7) మాట ముద్దు, వ్రాతముద్దు ఇవి దూర ప్రాంతములో నున్నవారికి చెందును. నోటిముద్దు అనగా అతి సమీపమున నున్నవారికి చెందును. అయితే సంఘము ముద్దు పెట్టుకొనునుగాక అని పలుకుచున్నది అనగా ప్రభువు సంఘమున కెంత ముద్దులిచ్చినను యవి దూరమునుండి పంపెడివి. కాని రేపు సంఘము ప్రభువును మధ్యాకాశములో కలిసికొనినప్పుడు లోకములోనుండి మరియు శ్రమలనుండి వచ్చిన పరిశుద్ధమైన సంఘమును కౌగలించుకొని ముద్దు పెట్టుకొనే ముద్దులను ప్రియురాలిప్పుడు తలంచుకొని ముద్దు పెట్టుకొనును గాక అని పలుకుచున్నది.

ఈ ముద్దులు ప్రభువు స్వయముగ సంఘమును నోటితో ముద్దు పెట్టును.

దేవుడు మానవుని కొరకు ప్రతిదినము సృష్టిని చేయుచు దానిని చూచి అది మంచిదైనట్టు చూచెను. అనగా ఐదు దినములు మానవుని కొరకు సృష్టిని తనవాక్కు ద్వారా కలుగజేసెను. ఆరవ దినమున దేవుడు తన స్వహస్తముల ద్వారా తన జీవాత్మ ద్వారా నరుని కలుగజేసెను. ఇప్పుడు తండ్రియైన దేవుడు చూచి మిక్కిలి మంచిదైనట్టు చూచెను. ఎందుకనగా తన రూపమందు చేయబడిన మానవుని తన దివ్య జ్ఞానములో చూచుచు ఆనందించి ముద్దు పెట్టుకొనినట్టున్నది. అందుకే అనుదిన సృష్టిని జూచి అది మంచిదైనట్టు చూచెనని వ్రాయబడెను. ప్రారంభములోనే మానవుల కొరకు చేయబడుచున్న సృష్టిని చూచి దేవుడు ఆనందించుచు ఇంకను తన పోలికలో చేయబడబోవు మానవుని చూచి ముద్దు పెట్టుకొన్నట్లున్న యెడల ఈ మనకాలములో తయారగుచున్న తన సారూప్యముగల సంఘమును చూచుచు ఎందుకు ముద్దు పెట్టుకొనడు? అట్టి దివ్యమైన స్థితిని ఎరిగిన సంఘము నన్ను ప్రభువు ముద్దు పెట్టుకొనుచున్నాడని పలుకకమానదు.

"నీ ప్రేమ ద్రాక్షారసము కన్న మధురము" పరమ. 1:2.

పెండ్లికుమారుడైన ప్రభువు పెండ్లికుమార్తెయైన వధువు సంఘమును ముద్దుపెట్టుకొనుచున్నాడు. అందుకు పెండ్లికుమార్తె ప్రభువు నందుగల తన తీక్షణమైన ప్రేమను చూపుచున్నది. సంఘకన్యక ఈ ప్రేమను అనుభవించుచు ఆ ప్రేమయొక్క రుచియెట్టిదో వివరించుచు నీ ప్రేమ ద్రాక్షారసము కన్న మధురము అని పలుకుచున్నది. సంఘ కన్యక తాను అనుభవించిన రుచులలోకెల్ల శ్రేష్టమైన రుచి ద్రాక్షారసము. కాబట్టి దానికి పోల్చినది యోహాను పత్మాస్ ద్వీపములో జలముల శబ్దము వినుచుండెను. ప్రభువుయొక్క స్వరమును వినియున్నప్పుడు తాను అనుదినము వినుచున్న జలముల శబ్దమునకు ప్రభువుని స్వరమును పోల్చుచున్నాడు. ప్రకటన 1:15. అలాగే వధువు సంఘము తానెరిగియున్న ద్రాక్షరసమును ఆయన ప్రేమకు పోల్చుచున్నది.

ఇశ్రాయేలీయులు ఆహారము కొరకు పానము కొరకు ద్రాక్షా ఫలములను వాడుకొనిరి. మరియు పస్కాపండుగ కొరకు ద్రాక్షారసమును వాడిరి. రాజులు పరిపాలన కాలములోను ద్రాక్షాపానమును వాడుకొనిరి. కాబట్టి రాజైన సొలొమోను తన కాలములో నున్న ద్రాక్షారసము యొక్క మధురస్థితి నెరిగి దాని ప్రభువు ప్రేమకు పోల్చుచున్నాడు. ప్రభువు తన మాటల వలన కానా వివాహములో నీళ్ళను ద్రాక్షారసముగజేసెను. ఆ ద్రాక్షారసముయొక్క రుచి విందు ప్రధాని చూచి మంచి ద్రాక్షారసమని పల్కెను. ప్రభువు మాట వలన ద్రాక్షారసమైన నీళ్ళు మధురమాయెను. అనగా ప్రభువుయొక్క మాట పాపులకు రోగులకు ఆపదలలో నున్నవారికి పేదలైనవారికి మధురమైనదే ఆ ప్రభువుయొక్క జీవిత చరిత్రలో చేసిన అద్భుతముల వలన తెలియుచున్నది. ఆయన దయగల మాటలలో క్రియలలో ప్రేమ కనబడుచున్నది. ఆ ప్రేమ ఇక్కడ మధుర ద్రాక్షారముతో సమానము. ప్రభువు కడవరిరాత్రి తన శిష్యులకు పరిపూర్ణమైన ప్రేమను చూపుచు వారి పాదములను కడిగి వస్త్రముతో తుడిచెను యోహాను 13:1. ఇటువంటి ప్రేమను అనుభవించిన సంఘము ప్రభువుయొక్క ప్రేమ మధురమైనదని పలుకక మానునా? ఆయన ప్రేమ పవిత్రమైనది నేను నిజమైన ద్రాక్షావల్లినని పల్కిన ప్రభువు ద్రాక్షారసమును తన శిష్యులకిచ్చుచు పాప పరిహారము కొరకు, చిందింపబడుచున్న క్రొత్త నిబంధన రక్తమని ఆయన రక్తమునిచ్చెను. ఆయన రక్తము పాపియొక్క పాపములను పరిహరించును. యేసు రక్తము ప్రతి పాపమునుండి మనలను పవిత్రులనుగా చేయును 1యోహాను. 1:7.

కల్వరిగిరిలో ప్రభువు రక్తధారలు కారుచున్నను సర్వలోకము కొరకు తన ప్రాణమును సమర్పణ చేయుచు తనను చంపించుచున్న శత్రువుల పాపములను క్షమించెను. ప్రభువు పాపుల యెడల చూపించిన ప్రేమలోకెల్ల ఈ కడవరిగా చూపిన ప్రేమ అన్నింటికంటె గొప్పది. "కాలుహలుగ రక్తమెల్ల గారుచుండెను పాలుకుండా యేసు జాలి పారుచుండెను." సిలువలో రక్తధారలు ప్రవహించుచున్న కొలది ప్రభువు ప్రేమపాపిపై ప్రవహించుచున్నది. ఇటువంటి అనుభవము గలిగిన పాపి ప్రభువు నొద్దకువచ్చి ఈ ప్రేమను చూచినపుడు ఇంతకన్న మధుర మేమున్నది. లోకములలోనున్న సమస్త అనుభవ సంబంధమైన రుచులకంటె ఈ ప్రేమ రుచిగలది. ప్రభువుయొక్క ప్రేమను దిన దిన ఆత్మీయ జీవితములో వృద్ధిపొందే విశ్వాసి ప్రభువుయొక్క ప్రేమ ఎంత రుచిగలదో వర్ణింప వీలులేదు. ఆయన కృపవలన ఇహమందు సమస్త మేళ్ళును, పరమందు మహిమ భాగ్యము కలుగును. కాబట్టి ఈ ప్రేమను పలుమారు వర్ణించక మానదు. ప్రభువు తన ప్రాణముకంటె పాపియైన మానవునిని యెక్కువ ప్రేమించెను. అలాగే సమస్తము కంటెను తనకంటెను క్రీస్తు ప్రభువు నెక్కువగా ప్రేమించగలవారే ఆయన ప్రేమను కనుగొనగలరు. అలాగు కనుగొనినవారే ఆయన ప్రేమ మధురమైన వాటికన్న మధురమని పలుకగలరు. సిలువలో క్రీస్తు చూపిన ప్రేమ పరిపూర్ణమైనది. ఎందుకనగా ఆయన ప్రేమలో ఏది పరిపూర్ణమైన శక్తిగలది? పాపిని ప్రేమించుట మాత్రమేగాక ప్రభువును ప్రేమింపగల

శక్తినీయగు ప్రేమ. ప్రేమించిన ప్రేమయొక్క శక్తిని గుర్తింప గలిగినట్లు చేయగల్గినదే ఆయన ప్రేమ అందుకే నిన్ను గల్గినవారి మాట– యెన్నలేవు జిహ్వయు కులమున్= నిన్ను ప్రేమతో జూచువారికి – నీదు ప్రేమ ఏమియో తెలియును. ఈ రీతిగా ప్రభువుయొక్క ప్రేమను వర్ణించుట ఎవరితరముకాదు. ఆయన ప్రేమ ఆది అంతములేనిది. అందుకే వధువు సంఘము నోటి ముద్దులతో అతడు నన్ను ముద్దుపెట్టుకొనుచున్న ఆ ప్రేమ ద్రాక్షారసముకన్న మధురమని పలుకుచున్నది. ఇట్టి క్రీస్తునందలి ప్రేమానుభవము మీకును కలుగునుగాక!.

"నీవు పూసికొను పరిమళ తైలము సువాసనగలది నీ పేరుపోయబడిన పరిమళ తైలముతో సమానము, కన్యకలు నిన్ను ప్రేమించుదురు." పరమ. 1:3.

ప్రియ విశ్వాసులారా! క్రీస్తు సంఘమైయున్న వధువు. వరుడైన ప్రభువును చూచుచు ఆయన ఘనమైన నామమును వర్ణించుచు పలుకుచున్నది.

(1) తైలము:– నీవు పూసికొను పరిమళతైలము సువాసనగలది. ఈ పరిమళ తైలమును పూర్వము ప్రవక్తలును, యాజకులును, రాజులును అభిషేకించుటకు వాడిరి. మగ్దలేని మరియ మిక్కిలి విలువగల అచ్చ జటామాంసి అత్తరు ఒక సేరున్నర ఎత్తుగల బుడ్డినితెచ్చి పగులగొట్టి ప్రభువు తలమీద పోసి అభిషేకించెను. అంతట ప్రభువు ఈమె తనశక్తి కొలది చేసి, నా భూస్థాపన నిమిత్తము నన్ను ముందుగా అభిషేకించెనని చెప్పెను (మార్కు 14:8) ఈ తైలమునే పరిమళముగల అభిషేక తైలమందురు. క్రీస్తుప్రభువు మనలను ప్రేమించి పరిమళ వాసనగా యుండుటకు మనకొరకు తనకుతానే బలిగాను, అర్పణముగాను అప్పగించుకొనెను (ఎఫెసీ. 5:2). ఇక్కడ ప్రభువుయొక్క ప్రేమయే పరిమళవాసన. "మా ద్వారా ప్రతి స్థలమందును క్రీస్తును గూర్చి జ్ఞానము యొక్క సువాసన కనబరచుచు ఆయనయందు ఎల్లప్పుడు విజయోత్సవముతో ఊరేగించుచున్న దేవునికి స్తోత్రము." 2 కొరింథి. 2:14 ఇక్కడ జ్ఞానము సువాసన రక్షింపబడువారి జీవార్థమైన జీవపు వాసనగా ఉన్నాము. అనగా ఇక్కడ జీవపు వాసన. మరియు ప్రభువుయొక్క పావనలక్షణములే పరిమళ తైలపు వాసనని తెలియుచున్నది దేవుని మాటవలన కలిగిన సృష్టిలోని పరిమళ తైలమే సువాసనగలదియైన ఆయనమాట ఎంత పరిమళము గలదియైయుండును? అట్టి పరిమళవాసనగల వాక్కుగల దేవుని పావన లక్షణములెంత పరిమళ వాసనైయుండునో మనము వర్ణించలేము.

ఎ) దేవుని దివ్యలక్షణములు:– దైవలక్షణములు ఆయన సృజించిన సృష్టిలోను, మానవులలోను, దేవదూతలలోను సమస్తములోను కనబడుచున్నవి. దేవుడు ఆదామును తన రూపమందు చేసెను. ఆది 1:26. అనగా దేవుడైన యెహోవా నేలమంటితో తన రూపముతో నరునిచేసి నాసికా రంధ్రములలో తన జీవలక్షణములను ఊదెను. ఆది మానవుడైన ఆదాము దైవాజ్ఞను అతిక్రమించి ఆ పావనలక్షణములనే

స్వరూపమును పోగొట్టుకొనెను. అంతట దేవుడు వారిని విడుచి పెట్టక ఆ సర్వదయాళుడు మానవునికి తిరిగి దేవరూపమును దయచేయుటకు తన అద్వితీయకుమారుని అనుగ్రహించెను. ఆ దైవకుమారుడైన యేసుప్రభువు నరావతారదారిగా కన్యక గర్భమందు జన్మించెను. 331/2 సం॥లు జీవించెను. జీవించుచు తనతండ్రి రొమ్మున ఆనుకొని తన తండ్రియొక్క దివ్య స్వరూపమును కనబరచెను. ఆ రీతిగానే ప్రభువు శరీరదారిగాయున్నను దేవునిలక్షణములు రూపమును తన బోదలు ద్వారాను, అద్భుతములు మూనను, పరిశుద్ధ జీవితము ద్వారా సిలువ, శ్రమ, మరణ, పునరుత్థానములు మూన కనబరచెను. అందుకే ప్రభువు నన్ను చూచినవాడు తండ్రిని చూచి యున్నాడని పలికెను. యోహాను 14:8-11 సర్వ మానవ రక్షణార్ధమై మానవరూపము దొరించిన ప్రభువు ఇప్పుడు మహిమరూపముతో తండ్రి కుడిపార్శ్వమందు కూర్చునియున్నారు.

బి) (1) **ప్రేమ:-** 1యోహాను 4:18. సృష్టిలోనున్న మానవులలో, జంతువులలో, జలరాసులలో, పక్షులలో కనబడుచున్నది. (2) **శక్తి:-** ఆది. 17:1. ఎంత శక్తిమంతుడుకాకపోతే ఆయన వాక్కుద్వారా ఇంతపెద్ద భూమ్యాకాశములను సృజించెను. (3) **జీవము:-** 1సమూ. 17:26 నిత్య జీవముగు దేవుడు గనుక జీవముగు సృష్టిని కలుగజేసెను (4) **పరిశుద్ధత:-** యెషయా 6:3 సృష్టిలోనున్న వర్షజలములో పండ్లలో, సూర్యకాంతిలో కనబడుచున్నది. (5) **జ్ఞానము:-** 1సమూ. 2:3 భూమ్యాకాశములు జ్యోతులు నిలువబడుటకు ఆదారములు లేవుగాని ఆయన ప్రభావముచేత నిలువబడియున్నవి గాని మరి వేటిద్వారా బందించబడియుండలేదు. (6) **న్యాయము:-** ద్వితీ. 32:4 దేవుడు న్యాయస్థుడు గనుకనే సర్వమానవులు న్యాయము జరిగించవలెనని కోరుచున్నారు. (7) **సర్వవ్యాపి:-** దా॥కీర్తన. 139:7-8. దేవుడు అంతట నుండి అందరికి అవసరమైనవి చేయుచున్నాడు. ఆయన ఎక్కడున్నాడని ఎవరైన అనిన యెడల ఆయనెక్కడలేడు అంతట యున్నాడనవలెను. (8) **అదృశ్యుడు:-** యోబు 23:8,9 దేవుడు కలుగజేసిన గాలి మనకు కనబడుటలేదు గాని గాలి ఉన్నదికదా! అట్లే దేవుడు మనకు కనబడకుండ ఉన్నాడు. (9) **స్వతంత్రుడు:-** యోహాను 10:17,18. ఆయన కెవరును సూహా నియ్యనక్కరలేదు. ఆయన స్వతంత్రుడు కాబట్టి తనంతట తానే సర్వకార్యములు చేయగలడు. ఆయనవలె మానవుడు కూడ స్వాతంత్ర్యమును కోరుచున్నాడు. (10) **నిత్యుడు:-** యెషయా 40:8. అనాది అనంతము లేనివాడు ఇటువంటి దివ్యలక్షణములతో నిత్యముండువాడు ఇటువంటి దివ్యలక్షణములతో నిత్యము ప్రకాశించుచున్న పెండ్లికుమారుడైన ప్రభువునుచూచి వదువు సంఘము నీవు పూసికొను పరిమళతైలము సువాసనగలదని పలికెను పరిమళము అనగా సువాసనగలది. అనగా పరిశుద్ధమైనదని అర్ధము తండ్రినుండి కుమారునికి కలిగియున్న లక్షణములన్నియు పరిశుద్ధమైనవని వదువు సంఘము పలుకుచున్నది. వరుడైన ప్రభువునకు గలిగియున్న ఈ లక్షణములన్నియు వదువు

అనుభవించుచున్నది. ''సూర్యుండు పువ్వులకెంతో సొగసైన రంగులద్దున్=సూర్యుండైనట్టి యేసు శుభగుణములద్దున్'' వధువు సంఘము భూలోకమునుండి పరలోకమునకెళ్ళిన తరువాత ఈ పాటయొక్క అనుభవము కలుగును. తండ్రిలోనుండి కుమారునిలోనికి, కుమారునిలో నుండి తండ్రికి అలాగే క్రీస్తులోనుండి సంఘమునకు సంఘములోనుండి క్రీస్తునకు ఈ ప్రేమ లక్షణములు యుగయుగములు ప్రకాశించుచు మహిమ నుండి అధిక మహిమకు వెళ్ళుచుండును. 2 కొరింథి. 3:18.

(2) పేరు:- నీ పేరు పోయబడిన పరిమళ తైలముతో సమానము ఎ) దేవుడు ఆదియందు భూమ్యాకాశములను సృజించెను. ఆ సృష్టికర్తయైన దేవుడే ఏర్పాటు జనాంగమైన ఇశ్రాయేలీయులకు. బి) యెహోవా అను నామమున ప్రత్యక్షమై వారితో స్వయముగ ఆయన తన కంఠస్వరముతో మాటలాడి ధర్మశాస్త్రము నిచ్చెను. (యెహోవా అనగా ఉన్నవాడు అని అర్థము. నిర్గమ. 6:3). సి) ఆ యెహోవాయే. యేసుక్రీస్తు అను నామమున కన్యక గర్భమందు జన్మించెను. యిర్మియా 23:5. యేసుక్రీస్తు అను నామము స్వదేశ నామము కాదు విదేశ నామము కూడ కాదు. మోక్షలోకము నుండి వచ్చిన మోక్షలోకనామము, యేసుక్రీస్తు అను ఈ పేరు ఆయన ఉద్యోగము యొక్క పేరుగాని ఆయన నిత్యుడైన దేవుడు. రోమా. 9:5 యేసుక్రీస్తు నామము = అసలు దేవుడు. పరిశుద్ధుడైన తండ్రీ! ...... నీవు నాకనుగ్రహించిన నీ నామమందు వీరిని కాపాడుమని ప్రభువు ప్రార్థించెను. యోహాను 17:11. డి) యేసు అనగా రక్షకుడు. ఈయన అందరి రక్షకుడు. అన్ని కాలముల రక్షకుడు. అన్నిటినుండి రక్షించగల రక్షకుడు. అన్ని లోకముల రక్షకుడు. ఎందుకంటే దేవనామము గల రక్షకుడు,మరియు దేవుడు మానవుడు అనగా దేవమానవుడు. సర్వమానవుల కొరకు దేవరూపమును కనబరచి మానవరూపిగా 331/2 సంగలు జీవించి చనిపోయెను. చనిపోవుటకు మానవుడు, బ్రతుకుటకు దేవుడు. కాబట్టే దేవమానవుడాయెను. అనగా చావను లేవను సామర్థ్యము గలవాడు కనుక సర్వజనాంగముల రక్షకుడు.

ఇ) క్రీస్తు:- అభిషిక్తుడు నియమితుడు. కార్య. 2:31 యేసు రక్షకుడు. యేసుక్రీస్తు = రక్షించుట కొరకు అభిషేకము పొందినవాడు. క్రీస్తుయేసు = అభిషిక్తుడైన రక్షకుడు అందుచేత అన్ని కాలములకు, అన్ని లోకములకు, అందరికొరకు, అన్నిటికొరకు లోకైక రక్షకుడు. "ప్రతి దినము దేవాలయములోను ఇంటింటను మానక బోధించుచు యేసే క్రీస్తని ప్రకటించిరి. కార్య. 5:42 ఈ నామముననే మనము రక్షణ పొందవలెను గాని ఆకాశము క్రింద మనుష్యులలో ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అనెను కార్య. 4:12.

3. పోయబడిన పరిమళముతో సమానము:- మానవరూపియైన ప్రభువునకు దేవుని దివ్యలక్షణములను పరిమళతైలము యేసుక్రీస్తను పేరున పోయబడినది. ఆ దైవలక్షణముల రూపమునకే యేసుక్రీస్తను పేరు గల్గినది. దేవుని జీవలక్షణము

లెట్టివారినైన రక్షించి ఆయనలో చేర్చుకొనగువు అట్టినామముగు యేసుక్రీస్తు అందరిని రక్షించగు సమర్ధుడు, మరియు తండ్రిలో ఐక్యపర్చగుడు. పరిమళతైలము పోసినపుడు ఆ సువాసన వ్యాపించినట్లుగా యేసుక్రీస్తు ప్రభువుయొక్క పేరు సర్వము వ్యాపించినది. ఈ నామము దైవ నియమిత నామము గనుకనే అనాది కాలములోనున్న నామము. ఎఫెసీ. 1:6 1పేతు. 1:20 ఆదిమానవుల రక్షణ నామము. ఆది. 3:15 ఏర్పాటు జనాంగము యొక్క నిరీక్షణ నామము లూకా. 24:27. అన్ని మతములలోనున్న దైవధ్యానపరులైన భక్తులకు బయలుపడిన నామము సర్వజనుల రక్షణ కొరకు కన్యాకాగర్భమందు అవతరింపబడి నెరవేర్పు కనబరచిన నామము అపోస్తలులు అందుకొని అనుభవించి ప్రకటించిన నామము మన కాల నామము అన్ని దేశములకును, అన్ని రాష్ట్రములకును, ఖండములకును అన్ని భాషలలోనికి వ్యాపించిన సర్వవ్యాపి నామము అన్ని కాలముల నామము అనంతకాల నామము. లూకా 1:31,32. అనాదినుండి అనంతము వరకు వ్యాపించిన నామము. పరలోకమునుండి పాతాళము వరకు వ్యాపించిన నామము. ఫిలిప్పీ. 2:9–11. "పరమందు భూమిమీద, పాతాళమందున్న ప్రతివాని మోకాలు వంగునట్లు ప్రతివాని నాలుక ప్రభువు నామము స్తుతించునట్లు అన్ని లోకములోనికి వ్యాపించిన నామము." అన్ని నామములకంటే ఘనమైన నామము పై నామము. అందుకే వధువు ప్రియుని యొక్క నామము పోయబడిన పరిమళతైలముతో సమానమని పాడినది.

(4) కన్యకలు నిన్ను ప్రేమింతురు– కన్యకలు అను ఈ పేరు బైబిలులో వివాహము చేసికొనని యౌవ్వనస్త్రీలకు మాత్రమేగాక ఆయా దేశములకు జనాంగములకును కూడ అలంకారరీతిగా పెట్టబడియున్నది. ఉదా:– సీయోనుకన్యా (2 రాజులు. 19:21) యెరూషలేము నివాసులైన యూదులకు సీయోనుకన్య అని పేరు వచ్చినది. అలాగే ప్రభువుయొక్క పరిశుద్ధమైన రక్తమువలన శుద్ధిచేయబడిన క్రీస్తు విశ్వాసులకును ఈ పేరు కలదు. మత్తయి 25:1 ప్రభువుయొక్క మొదటి రాకకొరకు కనిపెట్టిన పాతనిబంధనకాల విశ్వాసులు ప్రభువును ప్రేమించిరి. ఎందుకంటే ప్రభువువచ్చి వారిని రక్షించి తన రాజ్యము వారికిచ్చునని కనిపెట్టిరి. అట్లే క్రీస్తుప్రభువుయొక్క రెండవరాకడ కొరకు కనిపెట్టుచున్న రాకడ విశ్వాసులనబడు కన్యకలు క్రీస్తుతోకూడా మేఘములోనికి కొనిపోబడి ప్రభువుతో, పరిశుద్ధులతో ఆనందించుచు పరమందున్న నూతన యెరూషలేమందు ఉందుమని నమ్ముచు సిద్ధపడుచు ఆయన వాక్యమును, ఆయనను గూర్చిన కార్యక్రమ మనిన శ్రద్ధ కలిగి ఆనందించి క్రీస్తు ప్రభువును ప్రేమించుచున్నారు. ఎట్టివారినైనను ఏ స్థలమందైనను పట్టి రక్షించి దేవునిలో ఏకము చేయగల దేవుని దివ్యస్వరూపియైన యేసుక్రీస్తును ప్రేమించక మరెవరిని ప్రేమింతురు? ఎంత దేవరూపియైనను మన కొరకు ప్రాణము పెట్టిన మన మానవుడే గనుక ప్రేమించెదము. అందుకే ఆయన విశ్వాసులు (కన్యకలు) ఆయనను ప్రేమింతురనెను. దేవుడు ఈ కొద్ది మాటలను దీవించును గాక!

"నన్ను ఆకర్షించుము మేము నీయొద్దకు పరుగెత్తుకొని వచ్చెదము రాజు తన అంతఃపురములోనికి నన్ను చేర్చుకొనెను. నిన్నుబట్టి మేము సంతోషించి ఉత్సహించెదము. ద్రాక్షారసముకన్న నీ ప్రేమను ఎక్కువగ స్మరించెదము. యదార్థమైన మనస్సుతో వారు నిన్ను ప్రేమించుచున్నారు." పరమ. 1:4.

(1) "నన్ను ఆకర్షించుము" అను ఈ ప్రాముఖ్యమైన ప్రార్థన ప్రకటన గ్రంథములోని చివరిప్రార్థనకు సమానమైన ప్రార్థనయైయున్నది. పెండ్లి కుమార్తెయైన వధువు సంఘము వరుడైన ప్రభువును ప్రార్థించుచున్నది. భూలోకములోని సంఘములు ప్రభువును అనేక పర్యాయములు ప్రార్థనలు చేయుచునేయున్నవి. కాని పెండ్లికుమార్తె సంఘము ప్రభువైన యేసూ రమ్ము" అని ప్రార్థించుచున్నది. (ప్రక. 22:20). ఈ ప్రార్థన తరువాత ఈ భూమిమీద వధువు సంఘము చేయు ప్రార్థనలులేవు. అన్ని ప్రార్థనయొక్క నెరవేర్పు ప్రార్థన నన్ను ఆకర్షించుము అనే ప్రార్థనయైయున్నది.

ఎ) ఆకర్షణ:– ప్రియులారా! పెండ్లికుమార్తెయైన సంఘము ప్రభువును పెండ్లికుమారుడైన ప్రభువు సంఘమును ఆకర్షించుకొను చున్నారు. కాబట్టి వధువు సంఘము ఈ ప్రార్థన చేయుచున్నది. ప్రకటన గ్రంథములోని చివరి ప్రార్థన "రమ్ము" ప్రభువును సంఘము పిలుచుచున్నది. ప్రభువు వచ్చుచున్నాను" అంటున్నారు. ఈ రెండును ఆకర్షణ మాటలే. అందుచేతనే సంఘము త్వరపడుచున్నది. ఉదా:– సూదంటు రాయికి ఆకర్షణశక్తియున్నను చెక్కను ఆకర్షించదు. సూదిని ఆకర్షించును. అలాగుననే ప్రభువు రెండవరాకడకు ఆకర్షణ శక్తియున్నను భూమిమీదనున్న సంఘమును సంఘము చెంతనున్న సంఘమును రాకడ ఆకర్షించదు గాని పెండ్లికుమార్తె సంఘమును మాత్రమే ఆకర్షించును. ఎందుకనగా సూర్యుడు భూమిని, భూమి సూర్యుని ఆకర్షించుచున్నట్లు ప్రభువు సంఘమును, సంఘము ప్రభువును ఆకర్షించుకొనుచున్నారు.

(బి) ఆకర్షించుట:– ప్రభువు నరావతారిగా భూలోకమునకు రాకముందే ఆదామునుండి మలాకీవరకు ఆకర్షించుచునే యున్నాడు. మరియు శిశువుగా కన్య మరియ గర్భములో ప్రారంభమై ఎలీసబెతు గర్భములోని యోహానును ఆకర్షించెను. అందుకే ఎలీసబెతు గర్భములోని శిశువైన యోహాను గంతులు వేసెనని వ్రాయబడినది. అదియునుగాక పరలోకపు దూతలను భూలోకమందలి యూదులైన మందకాపరులను దూరముననున్న జ్ఞానులను రాజులను తనయొద్దకు ఆకర్షించెను. ఆయన శరీరధారియైన కాలమందంతట అనేకులను ఆయా రీతులుగాను ప్రతి కార్యము ద్వారా అందరిని అన్నిటిని అన్ని వేళల ఆకర్షించుచునే ఉన్నారు. "నేను పరలోకమునకు వెళ్ళిన తరువాత అందరిని ఆకర్షింతునని ప్రభువు చెప్పెను." యోహాను 12:32. బాబెలు గోపుర కట్టడమప్పుడు నానావిధ భాషల వలన చెదిరిపోయిన జనాంగములన్నింటిని

క్రీస్తుప్రభువు సిలువ వేయబడిన తరువాత ఆకర్షించెను. మరణ పునరుత్థానమందు ప్రభువు మృతులను సజీవులను ఆకర్షించెను. ఈ రీతిగా అన్ని కాలముల వారిని అన్ని జనాంగములను అన్నిలోకములలో నున్నవారిని లోకాంతము వరకు ఆకర్షించుచునే యుండును. ఇప్పుడు యేసుప్రభువు అన్ని దేశములలోనున్న విశ్వాసులను ఆకర్షించుచున్నాడు. ప్రభువు మేఘాసీనుడై వచ్చి భక్తులను ప్రాణముతోనే మద్యాకాశమునకు ఆకర్షించుకొనును. అందుచేతనే వారు భూలోకమును విడిచి పరలోకమునకెళ్ళుదురు. వీరికి చావుండదు. ఇదియే రెండవరాకడ. ఈ కాలమందు మృతులను సజీవులను మేఘములోనుండి ఆకర్షించును. ఈ దినము మహిమగల గొప్ప ఆకర్షణ దినము.

(సి) 1. నన్ను ఆకర్షించుము:- నన్ను ఆకర్షించుము అని పలికిన పలుకు చూడగా నన్ను అనినపుడు ఒక్కరే మేము అనినపుడు ఒకే సంఘములో అనగా ఆదామునుండి రెండవ రాకడ వరకు సిద్ధపడివెళ్ళిన మృతులు సజీవులైన విశ్వాసులున్నట్లు తెలియుచున్నది. వీరు రాకడలో ఒక్కరే అలాగే భూమిపై ఎన్ని మిషనులు, గ్రూపులున్నను క్రీస్తు ప్రభువు కొరకు సిద్ధపడివెళ్ళు వధువు సంఘ విశ్వాసులందరు ఒక్కటే.

(2) పరుగెత్తి వచ్చెదము:- రాకడ కొరకు సిద్ధపడినవారు ప్రభువు ఎప్పుడు మద్యాకాశములోనికి వచ్చునా అని ఎదురుచూచుచు ఆయన రాగానే వెళ్ళవలెనని సిద్ధముగానున్నవారు. వరుడైన క్రీస్తుప్రభువు పరలోకమునుండి మేఘము మీదకు రాగా భూలోకమునుండి వధువు సంఘము రెప్పపాటులో ప్రభువును కలిసికొనును. ఈ రెప్పపాటులో వెళ్ళగలిగినంతగ పరుగెత్తగలరు.

(3) రాజు తన అంతఃపురములోనికి నన్ను చేర్చుకొనును:- క్రీస్తుప్రభువు దేవుడు. పరలోకములో దేవకుమారుడు. భూలోకములోనికి వచ్చినందున మనుష్య కుమారుడు. రెండవ రాకడకాలములో పెండ్లి కుమారుడు, పరలోకపు నూతన యెరూషలేములో రాజు, వెయ్యేండ్ల పరిపాలనలో రారాజు యుగయుగములకు నిత్య జీవాధిపతి.

(4) తన అంతఃపురము:- (నూతన యెరూషలేము) పైనుండి వచ్చిన దేవకుమారుడైన క్రీస్తు ఈ లోకమునకు వచ్చి సమస్తమును జయించి పైకి ఆరోహణమై అన్ని లోకములకు పైన ఉన్న ఉన్నత లోకమందు తండ్రి (హెబ్రీ. 1:4) కుడిపార్శ్వమునుండి భూలోకమందున్న ఆయన సంఘమైన వధువు సంఘమునకు ఆయనయున్న స్థలమందు సిద్ధపరచిన యెరూషలేమును తన అంతఃపురము యోహాను 14:2 ప్రక. 21:2.

డి) తన అంతఃపురములోనికి చేర్చుకొనును:- అంతఃపురమనుటకు భూమిపై నున్న యెరూషలేము అంతయు ఒక్కటేగాని అందులో రాజభవనమున్నది. ఆ చోటును సీయోను అన్నారు. అట్లే రాజైన క్రీస్తురాణియైన వధువు సంఘమున్న నూతన యెరూషలేమును అంతఃపురము అన్నారు. ఈ పురములోనికి రెండవ

రాకడకాలమందు చేర్చబడుటగాని ఇప్పుడుకాదు. అయితే ఇప్పుడే చేర్చుకొన్నట్లు చెప్పుచున్నది. అనగా అంతఃపురమందు నివసించుటకు కలిగియున్న తన అంతరంగ స్థితిని సంఘమెరుగును. కాబట్టి ఆ నిరుకునుబట్టి నన్ను చేర్చుకొనెననుచున్నది. యెషయా 9:6లో "ఏలయనగా మనకు శిశువు పుట్టెను" అని యెషయా ప్రవక్త వ్రాసియున్నాడు. ప్రభువు ఈలోకములోనికి రాలేదు. పుట్టలేదు గాని పుట్టకముందే పుట్టెననెను. ఇది యెషయా ప్రవక్తకు కలిగిన ప్రత్యక్షత. ఈ ప్రవక్తకు తన దర్శనము నెరవేర్పు కలిగినట్లు అర్ధమైనది. అట్లే వధువు సంఘము పరలోకమునకు వెళ్ళకపోయిన వెళ్ళి అక్కడ ఉండగలనని తెలిసినది. కాబట్టి నన్ను చేర్చుకొనెనని పలుకుచున్నది, పొందబోయెడు ముక్తి భువియందే గలదని భక్తులు పాడిరి. భూలోకములో నున్న రాజుగారి అంతఃపురము క్రైస్తవ సంఘమే పై అంతఃపురమును చూపునది ఆయన సన్నిధిలోచోటు.

(4) నిన్ను బట్టి మేము సంతోషించి ఉత్సహించెదము:- వధువు సంఘము నూతన యెరూషలేమైన ప్రభువుయొక్క అంతఃపురమును కలిగిన ప్రభువా మా యొక్క భక్తి, శక్తి స్థితినిబట్టి మాకిట్టి భాగ్యము కలుగలేదు గాని నీ కృపనుబట్టి కలిగెనని సంతోషించుచున్నది.

నేను ఏమైయున్న అది నీ కృపయైయున్నదని పౌలు చెప్పుచున్నాడు. ఆలాగే వధువు సంఘము ప్రభువుయొక్క కృపను కొనియాడుచున్నది. మరియు అంతః పురము అక్కడనున్న వధువుస్థితి మహిమగల కుమారుని మహిమ భాగ్యము ఒకేరీతినున్న సంతోషము ఉత్సాహము తెంపులేని గొప్ప ఉత్సాహముండును. పరలోక భూలోకములను అందున్న సమస్తమును సృజించి (కొలస్స. 1:17) మమ్మును రక్షించి సిద్ధపరచి ఇట్టి గొప్ప అంతస్తుకు మమ్మును చేర్చుట నీ కృపను బట్టిగాని మమ్మునుబట్టి చూస్తే మేము తగమని కృపనుబట్టి సంతోషించుచుండెను.

(5) ద్రాక్షారసము కన్న నీ ప్రేమను ఎక్కువగా స్మరించెదము:- వధువు సంఘము ప్రభువుయొక్క ప్రేమను ద్రాక్షారసమునకు పోల్చుచున్నది. రాజుల గృహములలోని ద్రాక్షారసమును త్రాగినంత మధురముగా నుండును, వరునియొక్క ప్రేమను స్మరించునపుడు అంతకన్న మధురముగా నుండును వరుని ప్రేమ స్మరణతోనే పరిపూర్ణమౌచున్నది. ప్రభువుయొక్క ఉపకారములనులక్షణములను అపకార నివారణ స్థితిని తలంచి స్తుతించి స్మరించుట అనగా ధ్యానించుట. ధ్యానపరులు దేవునిలోనికి వాక్యములోనికి అన్ని కాలములలోనికి వెళ్ళిన సమస్తమునుబట్టి ఆనందించి దివ్యానుభవమును సంపాదింపగలరు కీర్తన. 1:2 63:4,5. ప్రభువు యొక్క ప్రేమరూపము స్మరించి ఆయన రూపముగా మార్చబడుచున్నది. సంఘములో ప్రార్థన పరులుండవచ్చును గాని ధ్యానపరులుండకపోవచ్చును. మనదేశము ధ్యానపరుల దేశము అనగా ఋషుల దేశము క్రైస్తవులలో ధ్యానపరులు లేనందున హిందూమతములోనివారు ఇతర దేశములకెళ్ళి అనేక క్రైస్తవులను ఆకర్షించుచున్నారు. మనము ధ్యానపరులమైన

అనేకులను ఆకర్షింపగలము. వధువు సంఘమునకు ధ్యానానుభవము కూడ గలదు. ధ్యానపరులు కాకపోతే వధువు సంఘములోనికి వచ్చుట కష్టము. పై వచనములో ఆయన పూసికొను పరిమళ తైలము ఆయన పావనాలక్షణములని గత పాఠములో నేర్చుకొన్నాము. ఇక్కడ ఆయన లక్షణములను స్మరించుచు తయారగుచున్నది.

(6) యదార్ధమైన మనసులతో వరుని వారు ప్రేమించుచున్నారు:– వధువు సంఘ విశ్వాసులేకాక మిగిలిన విశ్వాసులు కూడా ప్రభువు యదార్ధమైన మనసులతో ప్రేమించుచున్నారని పలుకుచున్నది. కపటముగా ప్రభువు ప్రేమింపరాదు లోకసంబంధమైన మేలు కొరకు ప్రేమింపరాదు. గాని ఆయన మనలను ఏ మేలు కొరకు ప్రేమించుటలేదు గాని ఆయన ఉచితముగా మనలను ప్రేమించుచున్నారు.

ప్రభువును ప్రేమింపవలెను. కష్టమున్నను నష్టమున్నను తప్పక ప్రేమింపవలెను. ఏమి లేకపోయినను దేవునియందు ఆనందించెదనని హబక్కూకు పలుకుచుండెను. హబ. 3:17 యోబు తన సౌఖ్యకాలమందు, ఘనత కాలమందు దేవునిని ప్రేమించెను. మరియు రాజ్యము పోయిన, అవమానము కలిగిన భయంకరమైన వ్యాధిలు కలిగినను సౌఖ్య కాలము కంటే శ్రమకాలములోనే ఎక్కువగా ప్రేమించెను. యోబు భార్య శ్రమకాలమందు ఇంకను యదార్ధతను విడచి పెట్టవా? దేవుని దూషించి మరణము కమ్మనెను. అందుకతడు నీవు మూర్ఖురాలు మాట్లాడునట్లు మాట్లాడుచున్నావు. మనము దేవునివలన మేలు అనుభవించెదమా? కీడును అనుభవింపతగదా? అనెను. ఈ సంగతులలో ఏ విషయమందును యోబు నోటి మాటలతో నైనను పాపము చేయలేదు. యోబు. 2:9,10. ప్రభువును బట్టి ఆనందించువారు ఆయన ప్రేమ ఎక్కువగా స్మరించువారు. యదార్ధమైన మనసులతో ప్రేమించువారే ప్రభువు వలన ఆకర్షింపబడి ఆయన అంతర్యములో యుందురు. అట్టి అనుభవము గలవారే వధువు సంఘస్థులు. ఇట్టి దివ్యమైన అనుభవముగల్గి మేఘములోనికి అనగా వరుని యొద్దకు ఆకర్షింపబడు దీవెనలు మీకు కలుగునుగాక!

"యెరూషలేము కుమార్తెలారా! నేను నల్లని దాననైనను సౌందర్యవంతురాలను, కేదారువారి గుడారములవలెను, సొలొమోను నగరు తెరవలెను నేను సౌందర్యవంతురాలను." పరమ. 1:5.

1. వధువు సంఘముపై వచనములో వరుడైన క్రీస్తుప్రభువును గూర్చి పలుకుచు ఈ వచనములో తనను గూర్చి సామాన్య సంఘముతో సంభాషించుచున్నది.

యెరూషలేము కుమార్తెలు అని వధువు సంఘము సంబోధించు చున్నది. ఈ యెరూషలేము కుమార్తెలు వధువు సంఘస్థితిని ఎరుగని విశ్వాసులు. ఐనను వారు యెరూషలేము కుమార్తెలే యెరూషలేము వాస్తవ్యులైన స్త్రీలను ప్రభువు యెరూషలేము కుమార్తెలని సంబోధించెను. లూకా. 23:28. క్రైస్తవ సంఘమునకు కూడ యెరూషలేము కుమార్తెలని పేరు కలిగినది. (1) క్రీస్తు సంఘము యెరూషలేము

పరిశుద్ధాత్మ కుమ్మరింపు ద్వారా పెంతెకొస్తు దినమందు జన్మించినందున యెరూషలేము కుమార్తెయని పేరువచ్చినది (2) క్రీస్తు ప్రభువు రెండవరాక సమయమందు పెండ్లికుమార్తె సంఘము మేఘములో వరుడైన ప్రభువును కలిసికొని మోక్షమందున్న నూతన యెరూషలేమునకు చేరి నిత్యముందురు. ఆ నివాసమును బట్టి యెరూషలేము కుమార్తెయనబడుచున్నారు. (3) క్రీస్తు ప్రభువు వధువు సంఘముతో వెయ్యేండ్లు భూమిని పరిపాలించుటకు మార్చబడిన భూలోక యెరూషలేమునకు దిగి వచ్చెదరు. ఈ భూమిపైనున్న యెరూషలేమును నివాసముగా చేసికొనినందున యెరూషలేము కుమార్తెయని పిలువబడుచున్నారు.

2. నేను నల్లనిదాననైనను సౌందర్యవంతురాలను నేను అనే వధువు సంఘము మిగత సామాన్య విశ్వాసులతో నల్లని దాననైనను సౌందర్యవంతురాలనని అనుచున్నది. ఈ సంఘముయొక్క నలుపు (1) పాపమువలన కలిగిన నలుపు కాదు పాపము వలన ఆదిదంపతులైన ఆదాము హవ్వల అంతరంగ సౌందర్యము, శరీర సౌందర్యము, తుదకు సృష్టియొక్క సౌందర్యముకూడ పాడైపోయెను గనుక పాపమువల్ల కలిగిన నలుపు అయిన యెడల నేను సౌందర్యవంతురాలనని చెప్పుకొనదు. (2) సూర్యరశ్మి వలన శరీరము నల్లగా మారును ఈ నలుపుకాదు. (3) అంతరంగ విశ్వాసికి లోకములో శ్రమవల్ల కలిగిన నలుపైయున్నది. మహాక్షామము వలన మా చర్మము పొయ్యివలె నలుపెక్కెను. విలాప 5:10 (యోబు 30:30) సంఘము శ్రమ అను స్థితినిబట్టి కలిగిన నలుపును గూర్చి పలుకుచున్నది. “మా బాహ్య పురుషుడు కృషించుచున్నను అంతర్య పురుషుడు దినదినము నూతనపరచబడుచున్నాడు” 2కొరింథి 4:16 అని పౌలు చెప్పినట్లు సంఘవధువు శ్రమలవల్లకి పైకి నల్లగా నున్నను లోపల సుందరముగానే ఉన్నానని పలుకుచున్నది. క్రీస్తుప్రభువు సుందరరూపుడు ఆయన సిలువ శ్రమలవలన పైకి “సురూపమైనను, సొగసైనను లేనివాడుగా నుండెను. యెషయా 53:1–3” అయినను లోపల పావన రూపుడు అట్లే వధువు సంఘము శ్రమవల్ల పైకి సుందరముగా కనబడక పోయినను లోపల సుందరరూపమైనదానవే అని పలుకుచున్నది.

3. కేదారువారి గుడారములు, కేదరీయులు ఇష్మాయేలీయుల సంతతివారు. వారు, వారి గొఱ్ఱెల మందలు, గుడారములలో నివాసము చేసెడువారు. యిర్మియా (49:28,29) కేదారు అను మాటకు నలుపు అని అర్థము. ఆ గుడారములు నల్లగానున్నను బహు సౌందర్యమైనవి. ఆ సౌందర్యస్థితి నెరిగిన వధువు సంఘము కేదారు గుడారములు నలుపైనను ఎంత సుందరమైనవో అట్లే నేను మీకు నల్లగా కనబడినను, నేను సౌందర్యవంతురాలనే అని పలుకుచున్నది.

గుడారములు అనేకములు గలవు (1) దేవుడు మోషే చేత ప్రత్యక్ష గుడారమును వేయించెను. ఈ గుడారమునందు దేవుడు ఇశ్రాయేలీయుల మధ్య నివాసము చేసెను. ఈ ప్రత్యక్ష గుడారమును దేవ నివాసపు గుడారము, (నిర్గమ

29:45). (2) శరీరమను గుడారము శిధిలమయ్యే గుడారమైనను, దానిపైన మహిమ గుడారము, అనగా మహిమ శరీరము దొరించుకొనును. ఈ శరీర గుడార సౌందర్యము చక్కగా ఉండక పోయినను లోపల తయారగుచున్న మహిమ గుడారము సౌందర్యమైనది.

వధువు సంఘము ఆ సుందరమునే చూచుచున్నది (2కొరింథి 5:1–3). (3) క్రైస్తవ సంఘము ఒక గుడారము. ఈ గుడారములో పరిశుద్ధాత్ముడు నివాసము చేయుచున్నాడు. సుందరరూపుడైన క్రీస్తుయొక్క స్వరూపమును సంఘమునకు అద్దుచున్నారు. మోక్షలోకము యొక్క సుందర రూపమును ఈ గుడారములో కనబరచుచున్నారు. క్రైస్తవ సంఘము లోకమునకు చక్కగ కనబడకపోయినను లోపల క్రీస్తురూపము కుది. క్రైస్తవ సంఘమునకు అనేక శ్రమలు ఉన్నందున అవిశ్వాసులు, సామాన్య విశ్వాసులు, ఈ సంఘముయొక్క మహిమ రూపమును కనుగొనలేక పోవుచున్నారు. అంతరంగ విశ్వాసి మా శ్రమ కొంచెముగాని, మాకు గలిగే మహిమ బహుయెక్కువైనది, నిత్యము ఉండునది అని పలుకును (2కొరింథి. 4:18). ఆ మహిమ అంతస్థు నెరిగిన పెండ్లి సంఘము శ్రమానుభవములవల్ల కలిగిన సుందరస్థితిని చూచి ఆనందించుచున్నది. ఆ శ్రమానుభవము సౌందర్య స్థితిలేని నలుపువలె ఇతరులకు కనబడుచున్నది. భూమిపైన ఈ సంఘము యొక్క అందము కనబడదు. (4) ఈ లోకమును విడచి మహిమ గుడారమైన మోక్షలోక యెరూషలేమునకు వెళ్ళినపుడు ఆ మహిమ సౌందర్యమును కలిగియుండును. ఆ సుందరస్థితిని ఎవరును వర్ణింపలేరు. అట్టి మహిమ స్థితిని ఎరిగిన సంఘము కేదారువారి గుడారములు నల్లగానున్నను, ఎంత సుందరమైనవో, మా శ్రమానుభవము మీకు నల్లగా కనబడినను అది మాకు సుందరమైనదని పలుకుచున్నది. అందుకే సంఘము తనను కేదారువారి గుడారములకు పోల్చుకొనుచున్నది.

4. సొలొమోను నగరు తెరలు, సొలొమోను గొప్పజ్ఞాని, బహు ఐశ్వర్యవంతుడు, నిపుణులైన పనివారిని కలిగినరాజు. ఈయన దేవుని కొరకు గొప్ప మందిరము, తన కొరకు గొప్ప రాజభవనము కట్టించెను. ఆ నగరము చాలా అందమైనది. దానికి కలిగిన తెరలు ఇంక సుందరములైనవి. అట్టి తెరలను వధువు సంఘము పోల్చుకొనుచున్నది. (1) యెరూషలేము దేవాలయములో పరిశుద్ధ స్థలమును, అతిపరిశుద్ధ స్థలమును వేరుపరచు ఒక తెర ఉన్నది. ఆ తెరదాటి పాపియైన మనిషి అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశింపలేడు. ఆ తెరను తీసివేసి అతి పరిశుద్ధ స్థలములో ప్రవేశ పెట్టగల వారెవరును లేరు. అదృశ్య దేవుడైన క్రీస్తు ప్రభువు శరీరమను తెరను దొరించుకొని లోకములో నరులతో నుండ అదృశ్య దేవుని ఆయన నరరూపము ద్వారా కనబరచి తుదకు తన శరీరమును తెరను సిలువ మరణము ద్వారా చింపివేసెను. (హెబ్రీ. 10:20) ఆయన శరీరమును తెరను చింపివేయగా దేవాలయములోని తెర చినిగిపోయెను. గనుక ఇక ఎవరైనను అతిపరిశుద్ధ

స్థలమునందు ప్రవేశింపవచ్చును. (మత్తయి 27:51) గనుకనే పాపులందరిని ప్రభువు ఆయనతో సమానవారసులనుగాజేసి ఆయన ఉన్న మోక్షలోక యెరూషలేమునందు ప్రవేశపెట్టును. క్రీస్తుప్రభువు యొక్క శరీరమును తెరలేకపోతే పాపికి మోక్ష ప్రవేశములేదు. ప్రభువు శరీరమును తెరద్వారా సంఘమునకు పావన సుందరరూపము కలిగినది.

సొలొమోను నగరు తెరలు సొలొమోను యొక్కయు, సొలొమోను నగరముయొక్కయు సుందరస్థితిని చూపించునట్లు వరుడైన క్రీస్తుప్రభువు యొక్కయు ఆయన నగరమైన నూతన యెరూషలేము యొక్కయు సౌందర్యస్థితిని చూపగలుగునది వధువు సంఘమును తెర. సంఘ వధువు నూతన యెరూషలేమునకు సౌందర్యమైన తెరవంటిది. అందుకనే సొలొమోను నగరు తెరవలె సౌందర్యవంతురాలనని పలుకుచున్నది. ఈ లోకమందు వధువు సంఘస్థితి ఎట్టిదో తెలుపుటకు కేదారువారి గుడారములకు తనస్థితిని పోల్చుకొన్నది. పరలోకమందు కలిగే గొప్ప కళగలస్థితి ఎట్టిదో తెలుపుటకు సంఘవధువు సొలొమోను నగరు తెరలకు పోల్చుకొన్నది. ఇహమందు శ్రమయందున్నను పరమందు మహిమ స్థితి యందున్నను, నేను సుందరమైనదాననే అని పలుకుచున్నది. ఈ సంఘస్థితి సామాన్య సంఘమైన యెరూషలేము కుమార్తెలకు తెలియదు గనుకనే తానే స్వయముగా తన సౌందర్య స్థితిని గూర్చి తెలుపుచున్నది. సుందర రూపుడైన ప్రభువు ఈ వార్తలోని సుందరస్థితిని అందరకును అందించును గాక!

"నల్లనిదానని నన్ను చిన్న చూపులు చూడకుడలు, నేను ఎండ తగిలినదానను. నా సహోదరులు నా మీద కోపించి నన్ను ద్రాక్షతోటకు కావలి కత్తెగా నుంచిరి. అయితే నా సొంత తోటను నేను కాయకపోతిని". పరమ. 1:6.

ఈ వచనములోను పై వచనములో నున్నట్లు సంఘము (వధువు) తననుగూర్చి పలికినట్టు పలుకుచున్నది. ఇందు రకరకములైన స్థితులు గల వారున్నట్లు కనబడుచున్నది (1) ఇందు పెండ్లికుమార్తె సంఘము యొక్క అనుభవమును, (2) సామాన్య సంఘముయొక్క అనుభవమును, (3) ప్రతి విశ్వాసియొక్క అనుభవమును కనబడుచున్నది.

1. నల్లని దానని నన్ను చిన్నచూపులుచూడకుడు:- శ్రమవల్ల నాకు కలిగిన స్థితిని బట్టి నన్ను చిన్నచూపులు చూడకుడని చెప్పుచున్నది.

చిన్నచూపు:- అనగా (1) లోకరీతిని, ధనికులు, దరిద్రులును, విద్యావంతులు, విద్యావిహీనులును, ఉద్యోగులు, నిరుద్యోగులును, బలవంతులు, బలహీనులును, సౌందర్యవంతులు, కురూపులును, గొప్ప కులస్థులనుకొనువారు తక్కువ

కూడియున్నవారిని హీనముగా చూతురు (2) క్రైస్తవ సంఘములో నామక క్రైస్తవులు మార్పులేనివారు మార్పుగల వారిని, పరిశుద్ధాత్మ వరములు లేనివారు పరిశుద్ధాత్మ వరములు గలవారిని ప్రభువు కనబడి మాట్లాడునను అనుభవము లేనివారు అట్టి అనుభవము గలవారిని పరిశుద్ధులు కనబడి మాట్లాడుచున్నారను వారిని, దైవ ప్రత్యక్షత గలవారిని, ఆత్మసంచార స్థితిగల వారిని హేళనగా చూతురు. మరికొందరు కృపావరములు కలవారు కృపావరములు లేనివారినికూడ తక్కువగా చూతురు. (3) ఈ వచనములో శ్రమానుభవము గలిగిన భక్తులను సామాన్య క్రైస్తవానుభవము గలవారు చిన్నచూపులు చూచుచున్నారని యున్నది.

2. ఎండతగిలిన దానను:– అనగా శ్రమగలిగినదానను. ఈ శ్రమ మూడు విధములుగా కనబడుచున్నది. యోహాను 9:3 "వీడైనను వీనికన్న వారైనను పాపములు చేయలేదుగాని దేవునిక్రియలు వీనియందు ప్రత్యక్షపరచబడుటకే వీడు గ్రుడ్డివాడుగా పుట్టెను."

(1) వంశపారంపర్యశ్రమ:– పేదరికమైనను, కొన్ని వ్యాధులైనను ఆయావిధములు. ఉదా:– ఎలీషా సేవకుడైన గెహాజీ పాపమునుబట్టి కలిగియున్న కష్టము తనను బట్టి తన వంశమంతటికి వచ్చినది.

(2) తనపాపమునుబట్టి కలిగిన శ్రమ:– ఆయా విధములు. ఉదా:– పక్షవాతరోగి తన పాపము వలన కలిగిన వ్యాధియని గ్రహించినందున ప్రభువు అతని పాపములను క్షమించి తన రోగమును స్వస్థతపరచెను.

(3) దేవుని మహిమార్థమై కలుగు శ్రమ:– పుట్టు గ్రుడ్డువాడు. ఇతనియొక్క గ్రుడ్డి తనమును శ్రమ వంశపారంపర్యమైన పాపఫలితముగాని, తనయొక్క పాప ఫలితముగాని కాదు. గాని దేవునియొక్క క్రియలు ఇతనియందు ప్రత్యక్షపరచబడుట కొరకైన శ్రమయైయున్నది. ఏ రీతి శ్రమగలిగిన వారైనను క్రీస్తు ప్రభువును ఆశ్రయించిన ఆ శ్రమను పరిహరించి వారిని ప్రభువు మహిమ కొరకై వాడుకొనును శ్రమవల్ల కలిగిన మహిమానుభవమెట్టిదో "మానవుడు శ్రమలు పొందక దైవ–మానవుడెట్లు కాగలడు" అను కీర్తనలో తెలియుచున్నది. శ్రమ భక్తునికి విమల మార్గమై యున్న ఆశ్రయమై, ఆత్మకు శృంగార హారమైయున్న ఉపకారమై, సకలుష్య నీతిని పరిహరించి, సంపూర్ణమైన దేవమానవునిగా చేసి భక్తునికి గల శాంతిని కాంతిని బయలుపరచునదై యున్నది. గనుక దేవునియొక్క క్రియలను బయలుపరచు వధువు సంఘముయొక్క శ్రమ సామాన్యులకు అర్థముగాక హీనముగా చూచుచున్నారు. ఒకప్పుడు దేవదాసు అయ్యగారు మహాశ్రమలో నున్నప్పుడు కాకాని స్వస్థిశాలలో పనిచేయు నలుగురు పాస్టర్లు ఆయనయొద్ద నిలిచియుండగా వారిలో ఒకరు ఈ మహా భక్తునికి ఇంతటి శ్రమా? అని మనసులో అనుకొనుచుండగా అయ్యగారు:–

"ఆనందకరమైనది మన బ్రతుకెంతో – ఆశ్చర్యకరమైనది

మనబ్రతుకెంతో అద్భుతకరమైనది – మన బ్రతుకెంతో ఉపయోగకరమైనది జ్ఞాననేత్రములకు ఆనున్‌గాని ఇతర – మానవుని నేత్రాలు కానుటెట్లుండును'' అను పాటను అప్పుడే వ్రాయించి పాడుంచిరి.

గనుక దీనినిబట్టి చూడగా బోధకులయొక్క శ్రమ సామాన్యులకు అర్థము కాదనియు శ్రమానుభవముగల జ్ఞానియే ఈ సంగతి గ్రహింపగలడనియు తెలియుచున్నది. గనుక వధువు సంఘశ్రమ ఇతరులకు అర్థము కానందున చిన్నచూపుతో చూచుచున్నారని పలుకుచున్నది.

3. నా సహోదరులు నా మీద కోపించి:– క్రీస్తునందున్న వారందరు ఏ దేశస్థులైనను ఎట్టివారైనను సహోదరులు. రోమా.8:29 క్రీస్తు సంఘములో క్రీస్తుకలవారు గలరు, లేనివారుగలరు. క్రీస్తు గలవారనిన క్రీస్తు లేనివారికి కోపము. (1) కయీను, హేబెలు సహోదరులే. ఇరువురు అర్పణను అర్పించిరి. హేబెలును హేబెలు అర్పణను దేవుడు అంగీకరించినందుకు కయీను కోపించి హేబెలును చంపెను. (2) యోసేపు కలను గూర్చి జరుగబోవు సంగతులను తెలియపరచినందున తన సహోదరులు కోపించి యోసేపును ఐగుప్తీయులకు అమ్మివేసిరి. (3) దేవకుమారుడైన క్రీస్తుప్రభువు వచ్చి పరలోక రాజ్య మర్మములను చెప్పి అదృశ్య దేవుని ఆయనలో కనబరచి ప్రజలకు శరీర ఆత్మీయ ఉపకారములు చేసినందున సహోదరులైన యూదులు పగబట్టి ఆయనను సిలువవేసి చంపిరి. (4) సంఘకాలములో అనేకమంది బోధకులను ఆ సంఘములోని వారే పగబట్టి చంపివేసిరి. (5) డాక్టర్ మార్టిన్‌లూథర్‌గారు దాచబడిన బైబిలును బయటికి తీసినందున రాజాధికారముగల మతాధికారులు కోపించి సంఘ సంస్కర్తయైనలూథరును చంపనాజ్ఞాపించిరి. నేటికిని ఆత్మీయస్థితిగల విశ్వాసుల సంఘమంటే ఆచార క్రైస్తవ సంఘమునకు కోపము. గనుకనే నా సహోదరులు నా మీద కోపించుచున్నారని పలుకుచున్నది.

4. ద్రాక్షతోట:– క్రీస్తుప్రభువు యూదా మత సంఘమును ద్రాక్షాతోటకు పోల్చిచెప్పిరి. మత్తయి. 21:33 యెషయా 5:1,2. ద్రాక్షావల్లిని నేను, తీగెలు మీరు అని యోహాను 15:1లో ప్రభువు పలికిరి. ద్రాక్షావల్లియైన క్రీస్తులోనుండిలు వచ్చిన తీగెలన్నియు క్రైస్తవ సంఘమనే ద్రాక్షాతోటయైయున్నది. ఈ ద్రాక్షాతోట శాఖోపశాఖలై లోకమంతటను వ్యాపించినది. ఈ ద్రాక్షాతోట సామాన్య సంఘము, ఆత్మీయ సంఘములుగా ఉన్నది. ఈ ఆత్మీయ సంఘములో రక్షణ అంతస్థుగలవారు, రాకడ అంతస్థు గలవారు గలరు. క్రైస్తవ సంఘములోని ఆత్మీయ జీవిత స్థితియొక్క కాపుదల కొరకై ఆచారములు కంచెగా నియమింపబడెను. తుదకు రానురాను ఆచార సంబంధమైన కంచె ఆత్మీయతను మ్రింగివేసి ఆచారస్థితిని మాత్రమే కలిగియున్నది. సంఘము లోకముయొక్క పనులను విస్తారముగా పెట్టుకొని ఆత్మీయ స్థితిని పోగొట్టుకొన్నది.

5. నన్ను ద్రాక్షాతోటకు కావలికత్తెగా నుంచిరి. ఆత్మీయ స్థితి గలిగిన నన్ను సామాన్య సంఘమునకు కావలిగానుంచిరి. కావలి కత్తె అనగా సంఘమును కాచే సంఘకాపరి. కాపరులు మూడు రకములు (1) తమంతటతామే స్వయముగా సంఘమును కాయుటకు నిర్ణయించు కొన్నవారు (2) సంఘమువల్ల కాపరులుగా నిర్ణయింపబడినవారు (3) ప్రభువే స్వయముగ పిలిచినందున కాపరులుగా నియమింపబడినవారు. సామాన్య సంఘమునకు ఆత్మీయస్థితి గలిగిన వారిని కాపరులుగా ఉంచినందున తమ ఆత్మీయస్థితిని పోగొట్టుకొనుచున్నారు.

ఉదా:- మరియ, మార్త యు ఒక గృహములోనివారే. అక్క చెల్లెండ్రే. మార్త ప్రభువు కొరకు, ప్రభువు శిష్యుల కొరకు విస్తారమైన పనులు పెట్టుకొన్నది. మరియ ప్రభువు పాదముల యొద్ద కూర్చొని ఆయన బోధ వినుచున్నది. ఇద్దరు పనిలోనే ఉన్నారు. బహిరంగముగా కనబడే మార్తయొక్క పనే మార్తకు ఘనముగా కనబడుచున్నది. మరియయొక్క ఆత్మీయమైన మహిమగలస్థితి మార్తకు ఘనముగా కనబడుటలేదు. అట్లే విస్తారమైన పనులు పెట్టుకొన్న సామాన్య సంఘమునకు ఆత్మీయ స్థితిగల ఉన్నతమైన పని ఘనముగా కనబడుటలేదు. మార్త తన సహోదరిమీద కోపించి ప్రభువును నిందించి మరియ తన పనిని మాని మార్తకు సహాయకురాలిగా నుండుమని కోరుచున్నది. అట్లే నేటికాల సంఘము విస్తారమైన లోకపు పనులు పెట్టుకొని ప్రభువు పలికినట్లు అవసరమైనదియును, ఉత్తమమైనదియునైన దైవ సహవాసమును మానివేసినది. అందువల్లనే ఆత్మీయ జీవితస్థితి సంఘములో అంతరించిపోయినది. విస్తార పనులుగల మార్తలాంటి పెద్ద సంఘము మరియలాంటి అంతరంగానుభవముగల చిన్న సంఘమును తన పనిని మాని మార్తపనిలో ఏకీభవించిన మరియ పనియైన దైవసహవాసమును అంతరంగస్థితి అనుపని జరుగదు. అందుకే సామాన్య సంఘమునకు అంతరంగస్థితిగల నన్ను కావలిగా ఉంచినందున అంతరంగస్థితి పోయినది. గనుక నా సొంత తోటను నేను కాయలేకపోతిని అనుచున్నది.

6. నా సొంత తోటను నేను కాయకపోతిని:- (1) విశ్వాసి తన శరీర విషయములో చేయవలసిన క్రమములన్నియు చేయనియెడల ఆయా విధములైన కష్టములు, అనారోగ్యములు కలుగును. (2) తన కుటుంబ విషయములో శరీర, ఆత్మీయ సంబంధమైన క్రమము కలిగి ఉండని యెడల అనేక అపార్థములు కలుగును. (3) తన శరీర విషయములోను, కుటుంబ విషయములోను, సంఘ విషయములోను మాత్రమేగాక తన ఆత్మీయ జీవితవృద్ధి కొరకు ప్రతి దినము కీర్తనలు పాడుట, బైబిలు చదువుట, ప్రార్థించుట, స్తుతించుట, దైవ సన్నిధిచేయుట, సమర్పణ చేయుట, కానుకలిచ్చుట వాక్యము ప్రకటించుట, తన లోపములను సవరించుకొనుట, తనకియ్యబడిన కృపావరములు అన్నిటిని వృద్ధి చేసికొనుట అను వీటన్నిటిని లోటులేకుండ చేసిన యెడల తన అంతరంగ జీవితమును కాపాడుకొనును. ఇట్టివి

చేయుట మానిన యెడల తన అంతరంగ స్థితి పోవును. ఇట్టివి చేయుటలో నిర్లక్ష్యముచేసి సంఘమును కాచినందున తన అంతరంగ స్థితి పోగొట్టుకొన్నదై నా సొంత తోటను నేను కాయలేకపోయితినని పలుకుచున్నది. తన హృదయమును చూచుకొనలేదు. అదే దుఃఖము సరిచూచుకొనవలెనను కోరిక యున్నది. గాని సరిచేసికొనలేకపోవుచున్నది. అదే లోపము.

ఈ చిన్న వర్తమానములోని ఆత్మీయాంతస్తును ప్రభువు మీకు అందించును గాక! ఆమేన్.

"నా ప్రాణప్రియుడా! నీ మందను, నీవెచ్చట మేపుదువో మధ్యాహ్నమున నెచ్చట నీడకు వాటిని తోలుదువో నాతోచెప్పుము. ముసుగు వేసికొనిన దాననై నీ జతగాండ్ల మందలయొద్ద నేనెందుకుండవలెను." పరమ. 1:7.

ఈ వచనములో వధువు సంఘము వరుడైన ప్రభువును ఆయన మందనుగూర్చి అడుగుచున్నది. ఈ గీతమునందు సంఘము ప్రభువును ప్రియుడు. నా ప్రియుడు నా ప్రాణప్రియుడు అని సంబోధించుచున్నది.

1. ప్రియుడు 5:9 అని పలుకువారు సంఘములో సామాన్య స్థితిగలవారు. ప్రభువునుగూర్చి విని, సంఘములో ప్రవేశించి సంఘ చట్టములను అనుసరించుటకు ఒప్పుకొందురు. ఇట్టివారికి ఒకప్పుడు విశ్వాసముండవచ్చును, లేకపోవచ్చును, ఇట్టివారికి ప్రభువు ప్రియుడే. 2. నా ప్రియుడు (ప.గీ. 1:13) ప్రభువును తన అనుభవములోనికి తెచ్చుకొని, ఆత్మీయ జీవితమును గలిగి ప్రభువును ప్రేమించి, ప్రభువు ప్రేమను గుర్తించి, తన నామమునుబట్టి నీతి మార్గములలో నన్ను నడిపించుచున్నాడు. (కీర్తన 23:3) అని పలుకువారే నా ప్రియుడు అని చెప్పగలరు. ఉదా:- ప్రభువు పునరుత్థానుడైన తరువాత తోమా తక్కిన శిష్యులతో కలిసిలేనప్పుడు మిగత శిష్యులకు ప్రభువు కనబడెను. ఆ కనబడిన సంగతి తోమాకు తెలియజేయగా తోమా నమ్మనందున మరలా తోమా శిష్యులతో కలిసి ఉన్నప్పుడు ప్రభువు తోమాకు కనబడి మాట్లాడెను. అప్పుడు తోమా ప్రభువునుచూచి నా ప్రభువా! నా దేవా! అనెను. యోహాను 20:28. ఇట్లు ప్రభువును అనుభవములోనికి తెచ్చుకొనువారు నా ప్రియుడు అని పలుకగలరు. 3. నా ప్రాణప్రియుడు: (ప.గీ. 1:7) తనను కలిగియున్న సమస్తము కంటెను, తన ప్రాణము కంటెను ప్రభువును ఎక్కువ ప్రేమింపగలవారే ఈ రీతిని పలుకగలరు. అంతరంగ జీవితమునకు అవసరమైన వాటిని ఆసక్తితో అనుకరింతురు. ప్రభువు చెప్పువరకు కనిపెట్టెదరు. విశ్వాసమును కాపాడుకొనుచు వృద్ధిచేసికొందురు. ఎన్ని శ్రమలు వచ్చినను ప్రభువు యెడల తమకున్న గాఢమైన ప్రేమ పోనేపోదు. (రోమా. 8:35) వీరిపేర్లు జీవగ్రంథమందు ప్రభువుయొక్క రక్తముచే వ్రాయబడినట్లు వారికి ముందుగానే తెలియును (ఫిలిప్పీ. 4:3). "యెహోవా

మా తండ్రిగాడా– యేసుడు మా అన్నగాడా అను కీర్తనలో పరమ విభాగజీవ గ్రంథములో ప్రభుని రక్తాక్షర ముద్రితమై” అను చరణము. ఇట్టి అంతరంగ విశ్వాసులే నా ప్రాణ ప్రియుడు అని పలుకుదురు.

2. నీ మందను నీవెచ్చట మేపుదువో నాతో చెప్పుము అనుచున్నది. ప్రపంచ మంతటిలోనున్న క్రైస్తవ సంఘములో అనేక మిషనులు కలవు. అనేకమంది కాపరులు గలరు. ఒక్కొక్క మిషను ఒక్కొక్క మంద. ఒక్కొక్క గ్రూపు ఒక్కొక్క మంద ఈ సంఘమంతటిలో బహిరంగ సంఘమున్నది. అంతరంగ సంఘమున్నది. ఎంతవరకు నేర్చుకున్నదో అంతటితో తృప్తిచెంది యుండుట బహిరంగ సంఘముయొక్క స్థితి ఇంక క్రొత్తసంగతులను నేర్చుకొనవలెనని ఆశ గలిగియుండుట అంతరంగ సంఘముయొక్క స్థితి. ప్రభువును చూచుచు, ప్రభువు ఇచ్చు వర్తమానమును స్వయముగ అందుకొనుచు రాకడకు సిద్ధపడు సంఘమే ప్రభువుయొక్క మంద “నా గొఱ్ఱెలు నా స్వరము వినును నేను వాటిని ఎరుగుదును, అవి నన్ను వెంబడించును, యోహాను 10:27” అని ప్రభువు చెప్పిన మంద ఇదే. ఒక భక్తునికి ప్రత్యక్షతలేక దానికొరకు ఆసక్తితో ప్రార్థించి సంపాదించెను అట్టి ఆసక్తి అందరు కలిగియుండవలెను. ప్రభువును ఎరిగిన అంతరంగ విశ్వాసులయొక్క సహవాసమును కోరుచున్నది. ప్రభువు వారికి చెప్పు మహిమగల బోధ అను మేతను ఆశించి ప్రభువును అడుగుచున్నది. ఇట్టి అనుభవము దొరికినచోట పచ్చికగల చోట్ల నన్ను పరుండజేయుచున్నాడు అని చెప్పినట్లు వారు చెప్పుచున్నారు. ప్రభువు మనతో మాట్లాడు అనుభవము గొప్పది. ఈ అనుభవము గలిగిన మంద చిన్నది (లూకా 12:32). ఈ మంద ప్రధాన కాపరియైన ప్రభువు స్వయముగా మేపుమంద ఆయన స్వరూప్యముగల మంద. అందుకే ఈ మంద సౌందర్యమైన మంద (యిర్మీయా 13:20) సంఘమును బాగుగా మేపిన యెడల రూపు కాగలదు మేపే రూపు. నీ మందను నీవెక్కడ మేపుచున్నావు? నాతో చెప్పుము. ప్రభువు ఈ మందను మేపు స్థలమును, మేతనుగూర్చి అడుగుచున్నది. అట్టి సౌందర్యమైన మందయొక్క సహవాసమును కోరుచున్నది. దేవదూత మరియకు కనబడి ఎలీసబెత్తు యొక్క స్థితిని గూర్చి తెలియజేయగా, మరియ ఎలీసబెత్తు నొద్దకువెళ్ళి తమకుగల అనుభవమునుగూర్చి మాట్లాడుకొనిరి. మరియ ఎలీసబెత్తు యొక్క అనుభవమును తెలిసికొన్నట్లు అంతరంగ సంఘము ప్రభువు మేపు మందయొక్క అనుభవమునుగూర్చి తెలిసికొనుటకై ప్రభువును అడుగుచున్నది.

3. మధ్యాహ్నమున నెచ్చట నీడకు వాటిని తోలుదువో నాతో చెప్పుము. మధ్యాహ్నమున సూర్యకాంతి ఎక్కువగా నుండును. అందుచేత నీడ కావలెనని కోరుదురు. అట్లే ఇక్కడ శ్రమకాలము మధ్యాహ్నకాలము వంటిది. సంఘము శ్రమకాలములో ఆశ్రయమును, ఆదరణను కోరుచున్నది. ఇశ్రాయేలీయులు ఐగుప్తులో మిక్కుటమైన శ్రమ కలిగియున్నను దేవుని గొప్ప సహనమను నీడ కలిగియున్నందున వారు విస్తరించిరి. గాని నాశనము కాలేదు. షడ్రక్, మేషకు, అబెద్నెగోలు అగ్నిలో వేయబడినను దేవుని

కాపుదల అను నీడ వీరిని కాలకుండ కాపాడుచునది. ఇట్లు ప్రవక్తల కాలములోను, సంఘకాలములోను, అనేక హింసలు కలిగినను దేవుని కాపుదల అను నీడ వారికి కలిగియున్నది. గనుక శ్రమ కాలములో ప్రభువు తన విశ్వాసులను ఆదరణగల స్థలమునకు నడిపించును. "గాఢాంధకారపు లోయలో నేను సంచరించినను, ఏ అపాయమునకు భయపడను. నీవు నాకు తోడైయుందువు. నీ దుడ్డుకర్రయు, నీ దండమును నన్ను ఆదరించును." (కీర్తన. 23:4) పగలు ఎండకు నీడగాను, గాలివానకు ఆశ్రయముగాను, చాటుగాను పర్ణశాల యొకటి యుండును. (యెషయా 4:6) దైవసన్నిధిలో విశ్వాసి దాగుచోటై యుండును. (కీర్తన 31:20 32:7) అసలు ఎండకాలము ఏడు ఏండ్ల శ్రమకాలము. సంఘమునకు నీడ నూతన యెరూషలేము ఈ విషయములు నీ జతగాండ్రు నాకు చెప్పుటలేదు. గనుక నీవైనను చెప్పుమని పెండ్లికుమారుని అడుగుచున్నది.

4. ముసుగు వేసికొనినదాననై, రిబ్కా భర్తయైన ఇస్సాకును గౌరవించుటకు వేసికొన్న ముసుగు. (ఆది. 24:65) మోషే ముఖ ప్రకాశత ఇశ్రాయేలీయులు చూడలేనందున మోషే తన ముఖముపై వేసికొన్న ముసుగు (నిర్గమ. 34:35). ప్రార్థన సమయములో స్త్రీ తన తలమీద వేసికొను ముసుగు (1కొరింథి. 11:6) ఇంకను ప్రభువు రాలేదను యూదులపై గల ముసుగు (2కొరింథి. 3:14).

ఇక్కడ వధువు సంఘము వేసికొన్న ముసుగుపైనున్న ముసుగులలో ఏదియుకాదు. కాని వధువు సంఘము ప్రభువు, దూతలు, పరిశుద్ధులు మొదలైనవారు కనబడి మాట్లాడుచున్నారని తన అనుభవమును బట్టి అనుభవములేని అనేక మందలు, మందకాపరులైన వారితో చెప్పినందున వారు నవ్వుచు హేళన చేయుచున్నారు. ఇట్టి హేళన చేయువారి యొద్ద వధువు సంఘము తన అనుభవము చెప్పకుండ మరుగు చేయుచున్నది. ఇట్టి మరుగునకే ముసుగను చున్నది. ఇట్టి మరుగుగానుండి నీ జతగాండ్ల మందలయొద్దనే ఎందుకుండవలెను? అని ప్రభువును అడుగుచున్నది.

5. నీ జతగాండ్ల మందలయొద్దనే ఎందుకుండవలెను? 1కొరిం. 3:9 2కొరింథి. 6:1 8:23. మేము దేవుని జత పనివారమని పౌలు పలుకుచున్నాడు. సంఘ కాపరులు (పాస్టర్లు) బోధకులు, దేవుని జత పనివారైయున్నారు. వారెంత దేవుని జతపనివారైనను అంతరంగ సంఘమును మేపగలిగినస్థితి లేని యెడల అంతరంగ సంఘము వారియొద్ద ఉండుటకు ఇష్టపడదు. బాహ్య సంఘమును కాయుటకు కాపరులుగా ఉండవచ్చును గాని అంతరంగ సంఘమును కాయుట కష్టము. బాహ్య సంఘముయొక్క ఆహారము అంతరంగ సంఘమునకు సరిపోనందుననే ఇక్కడెందుకు ఉండవలెను? అని పలుకుచున్నది. దైవ ప్రత్యక్షతలేని మందలయొద్ద మందకాపరుల యొద్ద దైవ ప్రత్యక్షత గలిగిన వధువు సంఘము, నేను ఉండలేనని పలుకుచున్నది. దేవుని జత పనివాడవైన ఓ కాపరీ! దేవుని మందయైన ఓ సంఘమా! వాక్యానుభవము, ప్రార్థన అనుభవము, సువార్త ప్రకటనానుభవము కలిగిన నీవు దైవ ప్రత్యక్షాను భవము సంపాదించుకొన్న యెడల ఎట్టి అంతస్థుగల మందనైనను

మేపగువు. మందలకును, అనగా సంఘములకును, మంద కాపరులకును ప్రధాన కాపరియైన క్రీస్తుప్రభువు ప్రత్యక్షత మీకు కలుగును గాక!

"నారీమణీ, సుందరీ అది నీకు తెలియక పోయెనా? మందల యడుగుజాడలనుబట్టి నీవు పొమ్ము మందకాపరుల గుడారములయొద్ద నీ మేకపిల్లలను మేపుము." పరమ. 1:8.

సంఘము 7వ వచనములో ప్రభువును ప్రశ్నింపగా ఈ వచనములో ప్రభువు జవాబిచ్చుచుండెను.

1. (1) ప్రభువు సంఘమును నారీమణీ, సుందరీ అని పిలుచు చున్నారు. సంఘము ప్రభువు, ప్రభువుయొక్క ఉన్నతమైన ప్రేమస్థితి నెరిగి పై వచనములో నా ప్రాణప్రియుడని పిలిచినది. ప్రభువు వధువు సంఘము యొక్క అంతరంగస్థితినిబట్టి నారీమణీ, సుందరీ అని పిలుచుచున్నారు.

నారీమణీ:– దేవుడు ఆదామును నిర్మించి దేవుని రూపమైయున్న జీవాత్మను ఆదాముయొక్క నాసికారంధ్రములలో ఊదెను. ఆదామునకు సాటియైన సహాయము కావలెనని ఆదామునకు గాఢనిద్రకలుగజేసి ప్రక్కటెముకను తీసి స్త్రీనిగాజేసి ఆదామునొద్దకు తీసికొని వచ్చెను. ఆదామునకు హవ్వను సృజించుటలో ఆదాము, హవ్వ సమానమే. హెచ్చు తగ్గులులేవని తెలియజేయుటకే తలనుండి తీసిన హవ్వ ఆదాముకంటె ఘనురాలగునని తలనుండి తీయలేదు. పాదమునుండి తీసిన హీనురాలగునని పాదమునుండి తీయక ప్రక్కనుండి తీసెను. మరియు ఆదాము ఎట్టివాడో హవ్వ కూడ అట్టిదే. గనుక ఆదామునకు ఈమె సాటియైన ఇట్టి సహాయమై యున్నది. సృష్టిలో ఎక్కడను ఆదామునకు సాటియైన సహాయములేదు. గనుక వీరిరువురే ఒకరికొకరు సరియైన జత వీరిద్దరు ఒక్కటే. ఒక్కరే ఇద్దరు. అట్టి సాటియైన హవ్వను ఆదామునొద్దకు తీసికొని వచ్చినప్పుడు ఆదాము ఆమెనుచూచి నరునిలోనుండి తీయబడినది గనుక నారీ– అని పేరుపెట్టెను. అనగా నరుడైన ఆదాములోనుండి తీయబడిన నారీ నాలోనుండి వచ్చినది గనుకనే ఇది నాదే అని అర్థము. ఆది. 2:23. ప్రభువు సంఘమును నారీమణి అని పిలుచుచున్నారు. మొదటి నరుడు ఆదాము, కడపటి ఆదాము క్రీస్తు. 1కొరింథి. 15:45. ఈయన క్రీస్తు యేసను నరుడు 1తిమోతి 2:5, మొదటి నరుడైన ఆదాము ప్రక్కనుండి తీయబడిన స్త్రీ నారి. అట్లే క్రీస్తుప్రభువునకు సాటియైన సహాయము కావలెను. ఆదామునకు సృష్టియంతటిలో చూచినను సాటియైన సహాయమై యున్న నారి దొరకనందున ఆదామునుండి హవ్వను తీసినట్లు క్రీస్తు ప్రభువను నరునికి సాటియైన సహాయము సృష్టియంతటిలో ఏ కాలమందైనను, ఎక్కడనైనను లేనందున ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి ఆదాము కొరకు స్త్రీని తీసినట్లు క్రీస్తు ప్రభువునకు సిలువలో గాఢ నిద్ర కలుగజేసి సాటియైన సహాయమైయున్న సంఘమును తీసెను. అనగా ఆదాము ప్రక్కగాయము నుండి

హవ్వ కలిగినట్లు, క్రీస్తు ప్రభువుయొక్క ప్రక్కను పొడువబడిన గాయమునుండి స్రవించిన నీరు, రక్తముద్వారా సంఘము కలిగినది. 1పేతురు 1:18 “స్వీయ రక్తమున ప్రభువు చిన్నికన్నియను శుద్ధిజేయ పావురమువంటిదాయె స్థిరముగను ॥షారోను మైదాను॥ ఆదాముయొక్క రూపము హవ్వకు కలిగినట్లు క్రీస్తుయొక్క రూపము సంఘమునకు కలదు. ఎఫెసీ. 4:11,12 నరుడైన ఆదాము నుండి హవ్వయైన నారీ వచ్చినట్లు నరుడైన క్రీస్తుప్రభువునుండి సంఘమై యున్న నారీ వచ్చినది. అందుకే ప్రభువునకు సంఘము నారీయైనది.

ప్రభువు సంఘమును నారీమణీ అని ఎందుకు పిలిచిరి?

(1) ఇతర మతములలోను, ఇతర స్థలములలోను, క్రీస్తు ప్రభువు విశ్వాసులు కలరు. సమయము వచ్చినప్పుడు ప్రభువునొద్దకు వచ్చెదరు. నా దొడ్డివికాని వేరే గొర్రెలు నాకు కలవు వాటినికూడా నేను తోడుకొని రావలెను. యోహాను 10:6 అని ప్రభువు పలికెను. ప్రభువు కొరకున్న ఇదొక గుంపు. (2) యూదులలో భక్తిగలవారై ప్రభువు కొరకు కనిపెట్టిన వారందరు మరొక గుంపు. ప్రభువు కొరకున్న గుంపులలో ఇదొక గుంపు. యెహెజ్కేలు 16:1-14. (3) క్రైస్తవ సంఘములోని బహిరంగసభ ఒక గుంపు. (4) క్రీస్తు సంఘములోని అంతరంగ సంఘము ఇంకొక గుంపు. (5) ఈ గుంపులన్నిటిలో మిక్కిలి శ్రేష్ఠమైన అనుభవముగల పెండ్లి కుమార్తె అంతస్థుగల గుంపును ప్రభువు నారీమణీ అని పిలుచుచున్నారు. ఆదాములో దేవుని రూపము కనబడును. హవ్వలో ఆదాము కనబడును (అనగా దేవుని రూపము కనబడును. హవ్వలో ఆదాము కనబడును (అనగా దేవుని రూపము) అట్లే క్రీస్తులో దేవుని రూపమును సంఘములో క్రీస్తు రూపమును చూడగలము. క్రీస్తుయొక్క దేవరూపమును చూపు వధువు సంఘమే నారీమణీ.

(2) సుందరీ! దేవుడు సృష్టిని తనవాక్కుచేత కలుగచేసెను. ఆదామును ఆయన స్వరూపమందు సృజించెను. ప్రతి దినసృష్టి మంచిదైనట్టు దేవుడు చూచెను అనగా అది అందమైనదిగా నున్నట్లు చూచెను. ఆది 1:21, గాని ఆదాము హవ్వలను కలుగజేసినప్పుడు అది చాల మంచిదిగా నున్నట్టు దేవుడు చూచెను. అనగా ఆదాము హవ్వలు మాత్రమేగాక వీరినిబట్టి వీరున్న సృష్టి కూడా చాల సుందరముగా నున్నట్టు దేవుడు చూచెను. ఆది. 1:31 సృష్టియంతటిలో ఆదాము సుందరుడైనవాడు. ఎందుకనగా దేవుని స్వరూపము గలవాడు. అట్టి సుందరుడైన ఆదాము నుండి తీయబడిన హవ్వకూడ సుందరమైనదే. వీరియొక్క సుందరస్థితిని ఎవరును వర్ణించలేరు సాతానువల్ల పొడుకానున్నవారే అంత సుందరమైన వారైతే పొడుకానటువంటి రెండవ ఆదామైన క్రీస్తుప్రభువు మిక్కిలి సుందరమైనవాడుగదా! ప్రపంచ జనాంగము అన్నింటిలో యూదులు సుందరమైనవారు. వారిలో మరియమ్మ సుందరమైనది అట్టి సుందరమైన మరియమ్మలో నుండి వచ్చిన ప్రభువు ఇంకా సుందరమైనవాడు. సుందర జనాంగమైన యూదులనుండి వచ్చినందున శరీరమునుబట్టి సుందరుడు. దేవత్వముగల దేవుడు గనుక ఆత్మనుబట్టి అంతకన్న సుందరుడు. క్రీస్తుతో సాటియైన

శరీరాత్మీయ విషయములో సుందరమైన స్థితిగువారు మర్వెరును లేరు. అట్టి దివ్య సుందరుని నుండా వచ్చిన సంఘము సుందరమైనది ఎఫెసీ. 5:27 ఫిలిప్పీ. 3:21. "ప్రభాు యేసూరూపే సంఘ వదాువు దొరియించెనామె– విభాువమే మంచు నేను వివరింపగును" హవ్వయొక్క సుందరస్థితి సృష్టికి తెలియును గాని ఆదామునకు ఇంక పరిపూర్ణముగా తెలియును. అట్లే సంఘముయొక్క సుందరస్థితి ప్రభాువునకే తెలియును గనుకనే సంఘము కొరకు తన ప్రాుణమును పెట్టి సంపాదించుకొనెను అపో.కార్య. 20:28 అట్టి సంఘముయొక్క సౌందర్యమును సృష్టికి చూపించుటకే నూతన యెరూషలేమందున్న సంఘమును బాూమిమీదికి తీసికొని వచ్చును. ప్రకటన 21:9,10 వదాువు సంఘముయొక్క సౌందర్య స్థితిని బాూమిపై క్రీస్తుప్రభాువు వెయ్యేండ్ల పరిపాూున కాులమంతయు కనబరచుచునే ఉండును. సృష్టి ఈ వదాువు సంఘమూుయొక్క రాక కొరకు చూచుచున్నది రోమా 8:9. ఆదాము హవ్వాు ఆజ్ఞాు మీరినందున తమ మహిమను పోగొట్టుకొన్నారు గాని సృష్టి పోగొట్టుకొనలేదు. ఇట్టి సృష్టిలో ఆదాము హవ్వాు నివసించుట కష్టము గనుక వారికి అనుకూులముగా నుండునట్లు బాూమిని శపించి మార్చివేసెను ఆది. 3:17 ప్రభాువు సంఘముతో బాూమిమీదికి దిగివచ్చినప్పుడు శపింపబడాున ఈ బాూమి మహిమకు మార్చబడును. రోమా. 8:20,21 గనుక సుందరస్థితి గలిగిన ఈ వదాువు సంఘమునుబట్టి సృష్టికికూడ సుందరమైన స్థితి కాుగును. గనుకనే సంఘము ఎట్టి సుందరమైనదో తెలియుచున్నది. అందుకనే ప్రభాువు సంఘమును సుందరి అని పిలిచెను.

(3) అది నీకు తెలియకపోయెనా? పెండ్లాుసంఘము ప్రభాువును అడాుగిన ప్రశ్నకు ప్రభాువు శాంతముగా అది నీకు తెలియకపోయెనా? అని పలికెను. ఏ మంద ఎంతటి అనుభాువము గూదో నీకు తెలియవలెను. ఎందుకనగా దేవుని కార్యక్రమమును అన్నిలోకమూు సంగతిని, అన్నిటి సంగతిని, అందరియొక్క అంతరంగస్థితిని తెుుపునట్టి అన్నికాులమూు పుస్తకమైన బైబిాు గ్రంథము నీకున్నది. 2) గ్రంథముయొక్క అర్థము తెలియజేయు బోదాకూు నీకు ఉన్నారు. 3) దైవాత్మ నేర్పించు బోదాు నీకున్నవి. 4) సంఘముయొక్క ఆచారమూు 5) విశ్వాసూు నడాుచిన మాదిరి నడకూు నీకున్నవి. గనుక నీకు తెలియవలెను.

నాతో సహవాసము నీకున్నది. నేను చెప్పగా వినుటకు ఆశ నీకు ఉన్నది. నన్ను ప్రశ్నించి తెలిసికొను అనుభాువము నీకున్నది. నా స్వారూప్యము, సౌందర్యము కాహుయునని ప్రయాసపడుచున్న నీకు తెలియవలెను. ప్రతిమందయొక్క అనుభాువము ఎంత ఉన్నది, ఎరిగినవారే ప్రభాువుయొక్క మందకాహుయునని కోరువారును, ప్రభాువును అడుగువారునై ఉందురు. ఆ వదాువు సంఘమునకు ఎంత తెలిసినను తన ప్రియుడైన క్రీస్తుప్రభాువు ప్రతిది చెప్పవలెనను కోరిక గువారై ఉందురు. అందుకనే ప్రభాువును అడుగుచున్నది. ప్రభాువు చెప్పుచున్నారు. మార్త ప్రేమతో కూడాున నిందవలె కనబడు ప్రశ్న ప్రభాువుపై వేసెను. "ప్రభాువా! నీవు ఇక్కడ ఉండాున యెడూ నా

సహోదరుడు చావకయుండును" ప్రభువు ఇచ్చిన జవాబు నీ సహోదరుడు మరల లేచునని ఆమెతో చెప్పెను. (యోహాను 11:21-25) ఇది శ్లాఘనీయమైనది. "ప్రభువా! తండ్రిని మాకు కనబరచుము. మాకంతే చాలును" అని ఫిలిప్పు ప్రభువును అడిగెను (యోహాను 14:8) యేసు ప్రభువు నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడని పలికిన పలుకు ఎంత మహిమ గలది!

4) మందల అడుగుజాడలనుబట్టి నీవు పొమ్ము:- (1) అసలు మందకాపరి ప్రభువు. ఆయన ప్రధానకాపరి 1పేతురు. 5:4. మొదటి మంద అపోస్తలులు. అదే చిన్న మంద (లూకా. 12:32) సౌందర్యమంద. యిర్మియా 13:20 ప్రభువును కన్నులారచూచి ఆయనను వెంబడించిన మంద మందలన్నిటికి మాదిరియైన మంద. (2) మార్గమైన క్రీస్తుయొక్క అడుగుజాడలలో నడచిన మంద (1పేతురు. 2:21) క్రీస్తుప్రభువు నడచినట్లే నడచిన మంద ఆయన జీవించినట్లే జీవించిన మంద, ఆయన బోధించినట్లే బోధించిన మంద. ఆయన సహించినట్లే సహించినమంద. ఆయన ప్రేమించినట్లే ప్రేమించిన మంద. ఆయన క్షమించినట్లు శత్రువులను క్షమించిన మంద. ఆయన చేసినట్లు అద్భుతములు చేసిన మంద. ఆయన ప్రతి విషయములో తండ్రిని ఘనపరచినట్లు ప్రతి విషయములోను ఆయనను ఘనపరచిన మంద. ఇట్లు ప్రభువు అడుగుజాడలలో నడచినమంద. అనేక మందలను సమకూర్చి నడిపించిన మంద. అందుకే పౌలు నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడి అని పలికెను. (1కొరింథి. 11:1) క్రీస్తు ప్రభువు వారియందును, వారు క్రీస్తుప్రభువునందును ఏకమై జీవించిరి. ఇట్లు ప్రభువుయొక్క అడుగుజాడలలో నడచినవారు వీరే. ఆయా కాలములలో అనేకమంది కాపరులు అనేక మందలను సిద్ధపరచిరి. ఆ మందలయొక్క అడుగు జాడలుగలవు. ప్రస్తుతకాలములో వందలకొలది పెద్దమందలును వేలకొలది చిన్నమందలును గలవు. ఈ మందలన్నిటిలో మనము వెదకిన నామకార్థ స్థితిగల మందలు కనబడును. అంతరంగ జీవితస్థితిగల మందలును కనబడును. ఈ మందలలో అనేక రకరకములైన స్థితిగల మందలును కనబడును. అనగా (ఎ) రక్షణాంతస్థులుగల మందలు (బి) మహిమాంతస్థుగల మందలు గలవు. అనగా ప్రభువుయొక్క సన్నిధిలో యందుండి ఆయన చెప్పినట్లు చేయుచు ఆయన ఇచ్చు అనుభవమును గలిగి మహిమరాక కొరకు సిద్ధపడు మందలు. (3) ప్రభువు సంఘమును మందల అడుగు జాడను పట్టిపొమ్మని పలుకుచున్నారు. ఎందుచేత అనగా ఈ సంఘమునకు ఏమంద ఎట్టిదో తెలిసికొను విజ్ఞానమున్నది. 7వ వచనములో ముసుగు వేసికొనినదాననై నీ జతగాండ్ల మందలయొద్ద నేనెందుకు ఉండవలెను?" అని ప్రశ్నించినది. నేడు ఉండకూడని మందలు ఉన్నవి. మందకాపరులు ఉన్నారు. (అనగా నా అంతరంగస్థితిని తెలియ జేసినప్పుడు వానిని నమ్మక అవమాన పరచువారు) అని పలికినందున ఏ మందయొద్ద ఉండవలెనో ఈమెకు తెలిసినట్లు కనబడుచున్నది. గనుకనే

నీకు తెలియును గనుక మందల అడుగుజాడలనుబట్టి నీవు పోయిన కనుగొనవలసిన మందను నీవే కనుగొందువు గనుక పొమ్మని ప్రభువు చెప్పెను.

3. మందకాపరుల గుడారములయొద్ద నీ మేకపిల్లలను మేపుము.

(1) మంద కాపరులు:– దేవుని సేవకులు, దైవవాక్యమును ప్రభువు వద్దనుండి అందుకొని ఏ ఆత్మకు ఎట్టివార్త అవసరమో అట్టి వార్తను అందించువారును అన్ని విషయములలో ఈ మందయొక్క అక్కరలను దేవునికి చెప్పువారును, మంద ఏ రీతిని నడుపవలెనో ముందు నడచి చూపుచు నడిపించువారును, ఆదరించువారును ఆశీర్వదించువారునై ఉండవలెను.

(2) గుడారము:– దేవుడును, సంఘకాపరియు, సంఘమును కలిసికొని సంభాషించు స్థలము (నిర్గమ. 29:42,43).

కాపరికి ఉండవలసిన గుడారములు:– ఎ) తన గృహములో:– తన కుటుంబ క్షేమము కొరకు, దీవెన కొరకు, శుద్ధికొరకు, వృద్ధికొరకు ఉదయ, సాయంకాలములు చేయు ప్రార్థన కార్యక్రమము లన్నింటిని తెలుపునట్టి గుడారము.

బి) సంఘము:– సంఘ క్షేమాభివృద్ధికొరకు, దేవాలయములో ఆరాధనలు, వాక్యోపదేశము, ఉపవాసాది కార్యక్రమము, విజ్ఞాపన ప్రార్థనలు, పండుగలు జరిగించుట కొరకైన గుడారము.

సి) స్వస్థత:– అనారోగ్యవంతుల కొరకు బాధితపీడితుల కొరకు, శ్రమలోనున్నవారి కొరకు, సంతానములేని వారికొరకు, దైవప్రార్థన క్రమముగా చేయు గుడారము.

డి) సన్నిధి:– సంఘము ప్రభువు సన్నిధిలో కనిపెట్టి ఆయన ఏమి బయలుపరచునో అట్టి వర్తమానము అందుకొను దైవసహవాస గుడారము. ఇ) వ్యక్తిగతముగా ప్రతిదినము దేవునితో సహవాసము చేయునట్టి గుడారము.

3) మేకపిల్లలు:– అంతరంగ జీవితములో అనుభవములేనివారు. విశ్వాసముండవచ్చునుగాని, గొప్ప వాక్యానుభవము లేకపోవచ్చును. ఇట్టి వారిని మందకాపరుల గుడారమునొద్దకు తీసికొనివెళ్ళి వాక్యమును నేర్పించి గొప్ప అంతరంగానుభవము గల వారినిగా తయారు చేయవలెనని ప్రభువు చెప్పుచున్నారు. వధువు సంఘము ఇంకను లోకములోనే ఉన్నది. గనుక మందల అడుగుజాడలనుబట్టి ఏ మంద ఎట్టిదో తెలిసికొని ప్రభువు మందను కనుగొనవలయుననియు, 2) సామాన్యస్థితి గలవారిని మందకాపురుల గుడారములయొద్ద గొప్పస్థితిగలవారినిగా సిద్ధపరచవలెననియు 3) ఎంత అనుభవము, ఉన్నతమైన అంతరంగస్థితి గలిగిన వారైనప్పటికిని, 4) ప్రభువు వలన మనోహరమైన పిలుపు పిలువబడినదైనను, మంద కాపురులను, మందకాపరుల గుడారములను, అనుభవములేని సామాన్యస్థితి గలిగిన వారిని ఏ మాత్రమును విడిచి పెట్టకూడదనియు ప్రభువు చెప్పుచున్నారు. ఈ ప్రకారము చేసిన సంఘముయొక్క ప్రశ్నకు జవాబు దొరుకును. వినుటద్వారా కాక స్వానుభవము ద్వారా జవాబు పొందును.

“నా ప్రియురాలా! ఫరోయొక్క రథాశ్వములతో నిన్ను పోల్చెదను.” ప॥గీ॥ 1:9.

దేవుడు సర్వ జనాంగములనుండి అబ్రాహామును పిలిచి ఆయననుండి పరిశుద్ధ జనాంగమును కలుగజేసెను. ఆ జనాంగమే దైవజనాంగము. దేవుడు వారికే కనబడి, వారితోనే మాట్లాడి, వారిచేతనే ధర్మశాస్త్రములుగల పాతనిబంధన గ్రంథమును వ్రాయించెను. లోకమును రక్షించుటకు రక్షణ కర్తయైన క్రీస్తుప్రభువు వచ్చుటకు ఈ జనాంగమునే ఎన్నుకొనెను. వారికి సర్వలోకమునకు మధ్య స్థానమైన దైవవాగ్దాన దేశమగు పాలు తేనెలు ప్రవహించు పాలెస్తీనా దేశమును ఇచ్చెను. ఆ దేశమునకు ముఖ్యపట్టణము యెరూషలేము. ఆ దేశములో నివసించు జనులకు ఇశ్రాయేలీయులు, లేక యూదులను పేరు వచ్చినది. వీరినిగూర్చి దేవుడు (యెహెజ్కేలు 16:1-14) ఇట్లు చెప్పెను. నీవు బయట పారవేయబడి రక్తములో పొర్లుచున్న నిన్ను నీళ్ళతో కడిగి అనగా ఆయన తన పరిశుద్ధ వాక్కుచేత శుద్ధిచేసి, నూనె అంటే అనగా పరిశుద్ధాత్మను ఇచ్చి, ఆత్మీయమైన కృపావరములను ఆభరణములతో అలంకరించి, విచిత్రమైన అంతరంగ వస్త్రములను ధరింపజేసి యుక్తవయస్సు వచ్చు వరకు సిద్ధపరచెను. అనగా శరీరరీతిని ఆశీర్వదించి గొప్పచేసెను. ఆత్మీయ రీతినికూడ యుక్తవయస్సుగల కన్యకగా సిద్ధపరచెను. రాణియగు అంతగా అభివృద్ధిని కలిగించెను. అప్పుడు నేను నీయొద్దకు వచ్చిచూడగా ఇష్టము పుట్టించు ప్రాయము నీకు వచ్చియుండెను. గనుక నీకు అవమానమ కలుగకుండ నిన్ను పెండ్లిచేసికొని, నీతో నిబంధన చేసికొనగ నీవు నాదానవైతివి. ఇశ్రాయేలీయులు విగ్రహారాధన పోయేవరకు అన్యజనుల కప్పగించి దేవుడు సరిచేసి విగ్రహారాధన మానిన తరువాత ప్రియురాలిగా అంగీకరించెను. అదే పెండ్లిచేసికొనుట అనగా ఆత్మీయ రీతిని ఈ జనాంగము ప్రియురాలైనది. గనుకనే ఈ జనాంగమునకు హెఫ్సిబా అని దేవుడు పేరుపెట్టెను. అనగా ప్రియురాలు అని అర్థము. (యెషయా 62:4). అందుకే దేవుడు ఈ జనాంగమును ఇష్టురాలు, ప్రియురాలు అని పిలుచుచున్నారు. అట్టి పరిశుద్ధ జనమైన యూద జనాంగమునుండి వచ్చిన దేవమానవుడైన క్రీస్తు సర్వజనుల రక్షణ కొరకు తన స్వరక్తమును ఇచ్చి సంఘమును సంపాదించెను. (అపో॥కార్య. 20:28) ఆ సంఘమును పరిశుద్ధపరచి, తన పావనాత్మతో నింపి, ఆత్మీయమైన కృపావరములను ఇచ్చి తన స్వరూపముగల వధువు సంఘముగా సిద్ధపర్చెను. ఆదాము నుండి వచ్చిన హవ్వ ఆదామునకు ప్రియురాలైనట్లు క్రీస్తుప్రభువు నుండి వచ్చిన సంఘము ఆయనకు ప్రియురాలైనది. కనుకనే ప్రభువు నా ప్రియురాలా! అని పిలుచుచున్నారు.

క్రీస్తు ప్రభువు తన ప్రియురాలైన సంఘమును ఫరోయొక్క రథాశ్వములకు పోల్చియున్నారు. యోసేపు రాజుగానుండి ఐగుప్తును ఏలుచున్న దినములలో తన తండ్రియైన యాకోబు కనాను దేశమునుండి వచ్చుచున్నాడని విని తన రథమును సిద్ధము చేసికొని వెళ్ళి తన తండ్రిని కలిసికొనెను (ఆది. 46:29) ఫరోయొక్క రథాశ్వములను మొదట ఇక్కడ చూచుచున్నాము. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశమునుండి

కనాను దేశమునకు మోషేద్వారా దేవుడు తీసికొని వెళ్ళుచున్నప్పుడు వారిని మరల ఐగుప్తుకు తీసికొని రావలెనని ఫరో ఆరువందల శ్రేష్ఠమైన రథములను సిద్ధపరచుకొని వెళ్ళినట్లు చూడగలము. (నిర్గ. 14:6). శ్రేష్ఠమైన రథములు ఇక్కడ కనబడుచున్నవి. రాజైన సొలొమోను ఫరోయొక్క రథములను, గుర్రములను కొనెను (1రాజుల 10:28,29) సొలొమోను రాజే వీటిని కొనుటనుబట్టి వీటియొక్క శ్రేష్టత తెలియుచున్నది. ఈ రథాశ్వములయొక్క శ్రేష్టమైన స్థితి సొలొమోను ఎరిగినవాడు గనుకనే సంఘమును వీటికి పోల్చి వ్రాసెను. రథమునకు కట్టబడిన గుర్రములు అన్నియు ఏకముగా వాటి బలమును ఉపయోగించి పనిచేయుచున్నవి. అట్టి ఐక్యతతో కూడిన పని మహా జయమును, మేలును కలుగుచున్నవి. అట్టి సంఘముయొక్క ఐక్యతను సూచించుటకే సంఘమును రథాశ్వములకు పోల్చెను. గుర్రమునకుగల కళ్ళెమును బట్టి రౌతు నడిపించినట్లు దైవవాక్యమను కళ్ళెముద్వారా పరిశుద్ధాత్ముడు రౌతు సంఘమును నడిపించుచున్నాడు. ఆస్ట్రేలియా గుర్రములు అందమునకు గొప్పవి. ఐగప్తు గుర్రములు బలమునకు, యుద్ధమునకు గొప్పవి. అయితే సంఘము అందమునకు, బలమునకు, యుద్ధముకుకూడ గొప్పదై ఉన్నది. గనుకనే పాతాళముయొక్క పునాదులు సంఘబలము ఎదుట నిలువనేరదని ప్రభువు చెప్పియున్నారు. (మత్తయి 16:18) సంఘము అనేక చీలికలై ఐక్యత లేనందున తనకుగల బలమును వినియోగించలేక బాధపడుచున్నది. చీకటి శక్తులను ఓడించుటకై తేజస్సు సంబంధమైన యుద్ధోపకరణములను దొరికించుకొన్నది (రోమా. 13:12). నీతి ఆయుధములు గలది. (2కొరింథీ. 6:7). శరీర సంబంధమైనవి కావుగాని దేవుని యెదుట దుర్గములను పడద్రోయ గలిగిన బలము గలదై ఉన్నది. (2కొరింథీ. 10:4) ఆకాశమండలమందుగల దురాత్మలతో పోరాడుటకు దేవుడిచ్చిన సర్వాంగ కవచముగలది (ఎఫెసీ. 6:10-17) (1థెస్స. 5:8) సంఘము ఇట్టి యుద్ధోపకరణములుగలది. మరియు శత్రు బలమంతటిపై గొప్ప అధికారముగలది. (లూకా. 10:19) అట్టిబలము, అధికారముగల సంఘము సాతానును తన పాదముల క్రింద చితుక త్రొక్కును. (రోమా. 16:20) సంఘము ఎదిరించగా సాతాను పారిపోవును. (యాకోబు 4:7) ప్రభువు సంఘముతో సదా ఉండి సాతానుయొక్క క్రియలను లయముచేయుచు, సంఘమునకు జయము అనుగ్రహించు చుండెను (1యోహాను 3:8) ఇట్టి బలము, అధికారముగల సంఘము గనుకనే శరీరముతోను, లోకముతోను, సాతానుతోను యుద్ధము చేయుచునే ఉన్నది. ప్రభువు జయించి తండ్రి సింహాసనమందు కూర్చున్నట్టు సంఘముకూడ జయించి ప్రభువుయొక్క సింహాసనమందు కూర్చుండును (ప్రక. 3:21). గుర్రములకు ప్రాణాపాయము కలిగినను, యుద్ధమందు ముందునకే పోవును, గాని వెనుకకు మరలవు. అట్లే హానికరమైన స్థితులున్నను జీవముగల చేప నీటి ప్రవాహమునకు ఎదురెక్కినట్లు క్రీస్తు యొక్క సంఘముకూడ శ్రమలకు ఎదురెక్కి జయించును. ఫరోయొక్క రథాశ్వములు లోకమంతటిలో ఘనతజెందినవి గనుకనే

ఆయాదేశములు వారు వాటిని కొనుచున్నారు (2దిన. 17). అట్లే క్రైస్తవ సంఘము లోకమంతటిలో విద్యలోను, దానములోను, జ్ఞానములోను, సంఖ్యలోను, రాజ్యములోను, కళలలోను, కవిత్వములోను, ఉద్యోగము లోను, నాగరికతలోను, గొప్ప యంత్రములు కనిపెట్టుటలోను అందరకు గొప్ప సహాయకరముగా ఉండుటలోను, సర్వజనులు క్షేమము కొరకై ప్రార్థించుటలోను, నరమాంస భక్షకులను మార్చుటలోను, శుద్ధిలోను, దైవభక్తిలోను, ఆస్పత్రులు, పాఠశాలలు, చేతిపనులు, మందులు, మరలు, గ్రుడ్డివారి పాఠశాలలు, అనాథాశాలలు, టెలిఫోన్లు, టెలివిజన్లు, కార్లు, రైళ్ళు, విమానములు, గ్రామఫోనులు, కండ్ల అద్దాలు, కలములు, ఎకులరేలు మున్నగునవి కనిపెట్టుటలో సంఘము ప్రసిద్ధిచెందినది. ఇహసంబంధమైన పనులు చేయుటలో ఇంత గొప్పదైతే పారమార్థికమైన స్థితిలో ఇంకెంత గొప్పదో వర్ణించలేము. నేను తండ్రిని వేడుకొనిన పండ్రెండు సైన్యవ్యూహములను పంపునని ప్రభువు పలికెను (మత్తయి. 26:53). గనుక ప్రభువునుబట్టి పరలోక సైన్యమును సంఘము కలిగియున్నది. ప్రవక్తయైన ఎలీషా ప్రార్థించగా తన సేవకుని కన్నులు తెరువబడగా, అగ్నిరథములును, అగ్ని గుఱ్ఱములుగల పరలోక సైన్యము కనబడెను. ఇట్టి పరలోక రథాశ్వములు గల సంఘము గనుకనే ఫరోయొక్క రథాశ్వములతో పోల్చబడెను. ప్రవక్తయైన ఏలియా అగ్ని గుఱ్ఱములుగల అగ్ని రథములో సజీవముగా పరలోకమునకు కొనిపోబడెను (2రాజులు 2:11). అట్లేరేపు ప్రభువు వధువు సంఘమును మహిమ మేఘములో సజీవముగా కొనిపోవును.

దేవుని రథములు సహస్రములు, సహస్ర సహస్రములు వాటిలో ప్రభువు ఉన్నాడు (కీర్తన. 68:17). అనగా వేలు, వేలకు వేలు లిఖించుటకు వీలులేదన్నట్లు చూచుచున్నాము. ఇవి ప్రస్తుత ప్రపంచములో చంద్ర, నక్షత్ర లోకములలోనికి వెళ్ళుచున్న రాకెట్లకంటె గొప్పవి. భూసంబంధమైన రాకెట్లు మనిషి జ్ఞానముతో చేయబడినవి, హానికరమైనవి. కానీ దేవుడు చేసిన పరిశుద్ధమైన రాకెట్లే దేవుని రథములు. రేపు రాకడలో వెళ్ళు ప్రతి విశ్వాసి కొరకు ఉన్న మేఘములే దేవుని రథములు అని అర్థమగుచున్నది. ఒక్కొక్క విశ్వాసికి ఒక్కొక్క మేఘము అందుకే పరిశుద్ధుడైన పౌలు 1థెస. 4:17లో మేఘములమీద కొనిపోబడుదుమని వ్రాసెను. ఒక్కొక్క మేఘమే ఒక్కొక్క రథము. రాకడకు సిద్ధపడుచున్న విశ్వాసి కొరకున్న ఒక్కొక్క మేఘమును ప్రభువే సిద్ధపరచుచుండెను. సిద్ధపడు విశ్వాసియొక్క సిద్ధబాటు స్వరూపము ఆ మేఘములో ప్రభువు చూచుచుండును. తయారైన తరువాత ప్రభువువచ్చి సంఘమును తీసికొని వెళ్ళును. ప్రతి మేఘములో ఆ మేఘముగల విశ్వాసియొక్క రూపమును ప్రభువుయొక్క రూపమును కనబడుచునే యుండును. ప్రభువు మేఘముమీద పరమునకు కొనిపోబడెను. మధ్యాకాశములోనికి సంఘము నెదుర్కొనుటకు మరల మేఘముమీద వచ్చును. (కార్య. 1:11 ప్రకటన 1:7). కొనిపోబడు విశ్వాసుల మేఘములన్నియు ప్రభువుయొక్క మహిమ మేఘములోనికి వెళ్ళును. ప్రభువు వధువు సంఘమును, పైనున్న నూతన యెరూషలేమునకు వెళ్ళును.

భూమిమీదనున్న క్రైస్తవ సంఘమే రథోము. అందు ప్రభువు ఉన్నాడు. ప్రభువు వచ్చు మహిమ మేఘము రథోమును విశ్వాసులు వెళ్ళు మేఘములు అశ్వములుగా మనమిక్కడ పోల్చుకొందుము.

విశ్వాసులు, సేవకులు అశ్వములు ఇట్టి మహిమగల స్థితిని తెలియజేయునది గనుకనే సంఘము, రథాశ్వమునకు పోల్చబడలేదు. భూమి మీదనున్న ప్రతి విశ్వాసి ఫరోయొక్క రథాశ్వమువలె పనిచేసి పరమందున్న మహిమ మేఘమును రథోమును సంపాదించుకొందురుగాక!

"ఆభరణములచేత నీచెక్కిళ్ళును హారములచేత నీ కంఠమును శోభిల్లుచున్నవి." పరమ. 1:10.

ప్రియ విశ్వాసులారా! ఈ వచనమునందు వధువు సంఘము ధరించిన ఆభరణములవలన కలిగిన సౌందర్యస్థితిని ప్రభువు కొనియాడు చున్నాడు. పాపియైన మానవుని శుద్ధిచేసి, ఆభరణములిచ్చి, ఎంత సుందరమైనవానినిగా పరిశుద్ధాత్ముడు చేసియున్నాడో ఇందు కనబడుచున్నది.

పాపియైన మనిషి క్రీస్తుప్రభువుయొద్దకు తన పాపములను కన్నీటితో ఒప్పుకొని శుద్ధిపొందిన తరువాత దైవబోధను, సత్ ప్రవర్తనయును బోధనానుసారమైన సేవయును, విశ్వాసులయొక్క సహవాసమును పాప విసర్జనాశక్తియు కలిగియుండాలి పాపపరిహారమును, రక్షణస్థితియు కలిగియున్నదను నిరుకుకొరకు బాప్తీస్మమును పొందవలెను. ఇట్టి స్థితియే రక్షణ స్థితియైయున్నది. ఆ తరువాత పరిశుద్ధాత్మను పొందెదమని అపో.కార్య. 2:38నందు కలదు. మనుష్యులందరిమీదను నా ఆత్మను కుమ్మరించెదను. అపో.కార్య. 2:17 కనుక మనుష్యులందరు అనగా అపోస్తులు పరిశుద్ధాత్మను పొందిన దినమునుండా, అంత్యదినము వరకున్న మనుష్యులందరు పరిశుద్ధాత్మను పొందవలెనని అర్థమగుచున్నది. అపోస్తులుడైన పేతురు ప్రసంగించుచు ఈ వాగ్ధానము మీకును, మీ పిల్లలకును, దూరస్థులందరికిని, అనగా ప్రభువైన మన దేవుడు తనయొద్దకు పిలిచిన వారందరికిని చెందునని వారితో చెప్పెను. అపో.కార్య. 2:39. దూరస్థులనగా కాలమునుబట్టి చూడగా అప్పటినుండా అంతము వరకు అని అర్థమగుచున్నది. స్థలమునుబట్టి దూరమనగా యెరూషలేము మొదలుకొని భూదిగంతముల వరకున్న వారికొరకని అర్థమగుచున్నది. కనుక అందరును పరిశుద్ధాత్మను పొందవలెనని ఈ వాగ్ధానమును బట్టి తెలియుచున్నది. "పరిశుద్ధాత్మను పొందుట అన్నిటికన్న ప్రబలంబైన మేలిట." అని వ్రాసిరి. గనుక పరిశుద్ధాత్మను అందరు పొందుట మేలని కనబడుచున్నది. పరిశుద్ధాత్మను పొందనిదే వధువుగా సిద్ధపడుట కష్టము. పరిశుద్ధాత్ముడే క్రీస్తుయొక్క స్వరూపమునకు కొనిపోవును. ఎందుకనిన తండ్రిలోనుండాలయు, కుమారుడైన క్రీస్తుప్రభువు నుండాలయు, బయలుదేరి వచ్చెను. తండ్రి రూపము, కుమారుని రూపము ఒక్కటే. ఆ రూపము కలవాడే

పరిశుద్ధాత్ముడు ఆ రూపమునకే సంఘము మార్చును అంత ఒక్కటే రూపము. అందరు క్రీస్తువలెనే ఉందురు. అందుకని క్రీస్తుయొక్క స్వారూప్యమును, అనగా వదూవుగా సిద్ధపరచగుడు.

అబ్రాహాము కుమారుడైన ఇసాకుకు వదూవు కావాలసి వచ్చినప్పుడు అబ్రాహాము ఇంటనుండా సేవకుడైన ఎలియాజరు తన యజమానుని ఆస్థిలోని శ్రేష్టమైన నానావిధాములైన వస్తువులను తీసికొని బయలుదేరి, నాహోరు పట్టణముచేరి రిబ్కాకు ఆభారణములను ధారింపజేసి, వదూవుగా సిద్ధపరచి అబ్రాహాము ఇంటికి ఇసాకు కొరకు తీసికొని వచ్చెను. ఆది. 24 అ॥ము అటులనే పరిశుద్ధాత్ముడు ఈ దినములలో గొప్ప ఆభారణములైయున్న వరములను విశ్వాసులకిచ్చి సంఘమును వదూవుగా సిద్ధపరచి రేపు రెండవ రాకడలో దేవ కుమారుడైన క్రీస్తు ప్రభువునొద్దకు తీసికొని వెళ్ళనైయున్నాడు. గనుక పరిశుద్ధాత్ముడు ఇచ్చు కృపావరములను పొంది వదూవుగా సిద్ధపడా ప్రభువుయొక్క రెండవ రాకడలో పాలు పొందవలెను.

ఆభారణములు:– బాహ్యమనుష్యుడు, అంతరంగ మనుష్యుడు (2కొరింథి. 4:16) శరీరమునకు ధారించే ఆభారణములున్నవి. అట్లే అంతరంగమునకు ధారించే ఆభారణములున్నవి. శరీరమునకు ధారించునవి అందరికి తెలియును. ఆత్మకు ధారించేవి క్రీస్తునందున్న భాక్తులకే తెలియును. దృశ్యమైనవి అనిత్యములు, అదృశ్యమైనవి నిత్యములు 2కొరింథి. 4:18 శరీరాభారణములు లయమగునుగాని, ఆత్మీయమైన అలంకారములు (ఆభారణములు) క్షయముకావు. అవి అక్షయాలంకారములు 1పేతురు 3:4 పరిశుద్ధాత్మ ఇచ్చు వరములు విశ్వాసియొక్క అంతరంగమున ధారించుకొను ఆభారణములైయున్నవి. సంఘ వదూవునకు పరిశుద్ధాత్ముడు ఇచ్చు ఆభారణములు, యోవేలు 2:28 రోమా 12:5–8 1కొరింథి. 12:8–10.

(1) **ప్రవచన వరము:–** రాబోవు సంగతులను చెప్పువరము. కార్య. 1:27,28.

(2) **స్వప్నవరము:–** యాకోబు కుమారుడైన యోసేపునకు, మరియమ్మ భార్తయైన యోసేపునకు కలిగిన వరము.

(3) **దర్శన వరము:–** క్రీస్తుమర్మము దేవదర్శనము వలన పౌలునకు తెలియపరచబడెను. ఎఫెసీ. 3:3 2కొరింథి. 12:1.

(4) **పరిచర్య వరము:–** పేదలకు, వ్యాధిగ్రస్తులకు, శ్రమలో నున్న వారికి సేవచేయు వరము.

(5) **బోధించు వరము:–** దైవ వాక్యమును వివరించువరము.

(6) **హెచ్చరించు వరము:–** అపో.కార్య. 4:36. విశ్వాసులను హెచ్చరించి క్రమపరచి, కార్యక్రమములలో పాలుపొందునట్లు చేయు వరము.

(7) **పంచిపెట్టు వరము:–** తమ ఆస్తిని పంచిపెట్టువారు ఆది సంఘములో ఆహారమును పంచిపెట్టినవారు. అపో.కార్య. 6:2.

(8) **పై విచారణచేయు వరము:-** ఏ పని ఎట్లు జరుగుచున్నది? ఎవరియొక్క అంతరంగస్థితి ఎట్లున్నది? ఎవరి ప్రత్యక్షతలో తప్పు ఒప్పులున్నవో తెలిసికొనగువారే పై విచారణ చేయు వరముగువారు. రోమా 12:8.

(9) **కరుణించు వరము:-** మంచివారినైన చెడ్డవారినైన కనికరించు వరము.

(10) **జ్ఞానవాక్యము చెప్పువరము:-** ఆత్మవలన కలిగే పారమార్థిక జ్ఞానమునుబట్టి అనేక పరలోక మర్మములను చెప్పుదురు. యోహానుకు పరమార్థ జ్ఞానియని పేరు వచ్చినది.

(11) **బుద్ధి వాక్యము:-** మనుష్యులు ఎట్లు మంచి బుద్ధిలోనికి రాగలరో అట్టి అనుభవములు, వాక్యములు చెప్పి మంచి బుద్ధి మంతులుగా చేయుట.

(12) **విశ్వాసవరము:-** అపోస్తలులు చేసిన అద్భుతములన్నియు తమకు కలిగిన విశ్వాసవరమునుబట్టియే చేసిరి. అబ్రాహాము జీవితమును చూచిన అబ్రాహాము విశ్వాసము వలన విశ్వాసులకు తండ్రని అని తెలియుచున్నది.

(13) **స్వస్థపరచు వరము:-** దైవ ప్రభావముచేత వ్యాధిగ్రస్తులను స్వస్థపరచుట, దయ్యములను వెడలగొట్టు, సంతానము లేనివారికి సంతానము కలుగును.

(14) **అద్భుతములు చేయువరము:-** అగ్ని, నీరు, రక్తము మొదలుగునవి కనబడును. అపో. 2:19 యోవేలు 2:30.

(15) **ఆత్మ వివేచన వరము:-** ఏ ఆత్మ ఎట్టిది ఏ ఆత్మ స్థితి ఎట్టిది? ఏ ఆత్మలో ఏమున్నది తెలియును.

(16) **భాషలవరము:-** భూలోక భాషలు నేర్చుకొనకుండగ అపోస్తలులు మాట్లాడినట్లు మాట్లాడువరము. మార్కు 16:17.

(17) **భాషార్థము:-** భాషయొక్క అర్థము చెప్పుట ఒకరు పరిశుద్ధాత్మవలన భాష మాట్లాడుచుండగా మరియొకరు ఆ భాషను సంఘమునకు తెలిసిన భాషలో చెప్పుదురు.

(18) **పరలోక భాషలు:-** 1కొరింథి. 13:1 భూమిమీదనే పరిశుద్ధాత్ముడు విశ్వాసికి స్వర్గీయ భాషను ఇచ్చును.

(19) ఏలియా, యెహెజ్కేలు, శరీరముతో **ఎగిరివెళ్ళు వరము** కలవారు. ఫిలిప్పు: 1రాజులు 18:46 యెహెజ్కేలు 7:1 అ॥కార్య. 8:30.

(20) **ఆత్మ సంచారవరము:-** కొలొస్సై2:5 ప్రక. 4:1,2 2రాజులు 5:26 శరీరము ఒకచోట ఉండును గాని ఆత్మ ఎక్కడలకైన లోకమునకైనా వెళ్ళును.

(21) **తిరస్కరణీయవిద్య:-** శత్రువులెవరైన విశ్వాసులను పట్టి బాధించుటకు వచ్చినపుడు విశ్వాసి వారి మధ్యనే ఉండును గాని వారికి కనిపించడు. ఉదా:- ప్రభువు గెత్సేమనే తోటలోనే ఉన్నారు. ఆయనను పట్టుకొనుటకు

రాణువవారు దివిటీలతో వెతికిరి. కాని ప్రభువు వారికి కనబడలేదు. మరలా ప్రభువు నేనే మీ మధ్య ఉన్నానని వారికి బయలుపరచుకొనెను. పరిశుద్ధాత్ముడు ఇచ్చువరములు ఇంకా అనేకములు కలవు. ఇన్ని వరములుగల సంఘముయొక్క సుందరస్థితి ఏమని వర్ణించగలము? అనేక వరములుగల సంఘమును చూచిన ఎంతో ఆనందము ఆశ్చర్యము కలుగును. పరిశుద్ధాత్మ వరములులేని సంఘము జీవములేని సంఘమే.

సంఘముయొక్క హారములు:– యెహెజ్కేలు 16:11నందును ఈ వచనము నందును అంతరంగ సంఘముయొక్క మెడకు వేయబడిన హారము కనబడుచున్నది.

(1) యోసేపు ఫరోయొక్క కలభావము చెప్పినందున ఫరో దేవుని ఆత్మగల యోసేపులాంటి వానిని కనుగొనగలమా అనెను. దేవుని ఆత్మ తెలిపిన (ఆది. 41:38) భావమునుబట్టి యోసేపునకు ఘనత రాజ్యాధికారము కలిగినది. ఫరో యోసేపు మెడకు హారము వేసెను. ఈ హారము యోసేపు శరీరమునకు వేయబడినది, కాని అసలు యోసేపుయొక్క అంతరంగమునకు ఆత్మమూలమున కలిగిన అనుభవమే ఆయన ఆత్మకు హారము ఇదియే మహోన్నత స్థితి. ఈ దీవెన దేవుని ఆత్మమూలమున దానియేలు మరియు ప్రవక్తలు అన్నికాలములలోనున్న భక్తులు గొప్ప మర్మములను తెలియజేసిరి. ఆయాకాలములలో సంఘమునకు ఈ విషయములో కలిగిన అనుభవ మహిమయే సంఘమునకు గల హారములు.

(2) సంఘమునకు, హింస, శ్రమమూలమున కలిగిన హారములు:– క్రైస్తవులెందరో మహాశ్రమలను హింసలను పొందిరి. కొందరు హతసాక్షులైరి వారిరక్తము సంఘవృద్ధికి విత్తనమాయెను. ఈ రీతిని హింసింపబడి హతసాక్షులైనందున వారి అనుభవస్థితివల్ల సంఘమునకుగల హారములు.

(3) స్తుతి గీతములమూలమున హారములు:– స్తుతి మూలమున అంతరంగమునకు స్థితికలుగును. ఆ స్థితినిబట్టియే పరలోకపుగతి ఉండునని దైవభక్తులైనవారు అనేక గీతములను వ్రాసిపెడిరి. అందువల్ల సంఘమునకు కీర్తి, అన్ని కాలములలోని భక్తులు వారి అనుభవస్థితి కొలది ఈ స్తుతి గీతములను వ్రాసిరి. దావీదురాజు అన్ని కాలములకు అన్ని విషయములకు సరిపడు గీతములను వ్రాసెను. దావీదు సితారా చమత్కారముగా వాయించినందున సౌలునుపట్టిన దురాత్మ వదలిపోయెను. ఇట్లు భక్తులు వ్రాసిన గీతములమూలమున సాతానుయొక్క బలము పడిపోయెను. అందువల్ల సంఘమునకు ఘనత, కీర్తిమూలమున కలిగిన హారములు.

(4) ప్రార్థనమూలమున కలిగిన హారములు:– ఆది సంఘము ప్రార్థించినపుడు భూమి కంపించెను. జైలులోనున్న పేతురు కొరకు సంఘము అత్యాసక్తితో ప్రార్థించగా జైలుతలుపు, పేతురు బంధకములు ఊడిపోయెను. సంఘము అందరికొరకు అన్నిటికొరకు నిత్యము ప్రార్థించుచునేయున్నది. ఇట్టి ప్రార్థనవల్ల అనేకులు

మార్పుచెందుచున్నారు. అనేక ఉపకారములు కలుగుచున్నవి. ఇందువల్ల సంఘమునకు కలిగే హారములనేకములు గలవు.

(5) సంఘమునకు ఇవ్వబడిన కృపావరములను వాడుకొనుట వలన కలిగిన హారములు:- సువార్త ప్రకటన వలన, దైవ ప్రత్యక్షతవలన, దైవిక స్వస్థత వలన నూతనమైన వాటిని కనిపెట్టుట వలన, నరమాంస భక్షకులను మార్చుట వలన ఇంకా ఎన్నెన్నో గొప్ప కార్యములు సంఘము చేయుట వలన, మరియు క్రైస్తవ సంఘమును హింసించు వారిని దీవించుట వలన శత్రువులను ప్రేమించుట వలన శత్రువుల యొక్క మార్పుకొరకు, రక్షణకొరకు ప్రార్థించుట వలన కలిగిన అనుభవమే సంఘమునకు హారము లగును. ఈ రీతిని ఆదినుండి అంతము వరకు వధువు సంఘమునకుగల హారములను మనము లెక్కించలేము. సంఘము ప్రయాసపడి ప్రభువునందు సంపాదించిన అనుభవ హారములనుచూచి ప్రభువు సంఘముయొక్క అందమును కొనియాడుచున్నారు.

(6) యోహాను దైవాత్మవశమై దైవప్రత్యక్షత వలన అన్నిటిని చూచెను. అన్ని కాలముల సంగతి, అన్ని లోకముల సంగతి వ్రాసెను. శరీరమును పత్మసు ద్వీపములో నుంచి ఆత్మ పరమునకు, పాతాళమునకు వెళ్ళి అన్ని చూచి వ్రాసెను. ప్రకటన. 4:1 అట్టి అనుభవము సంఘమునకు హారము.

(7) శరీముతో ఫిలిప్పు, ఏలియా, యెహెజ్కేలు ఎగిరివెళ్ళి పనిచేసిరి. అట్లు సంఘకాలములో మన కాలములో సంఘమునకు ఇట్టి అనుభవమున్నది. ఇది హారముకాదా!

(8) తిరస్కరణీయ విద్య శరీరములో మనుష్యుల మధ్య ఉన్న వారికి కనబడకుండాను, ఇట్టిస్థితి ప్రభువునకు సుందర్‌సింగ్ గారికి ఆయా కాలములలో ఉన్న భక్తులకున్నది. ఇట్టి స్థితి సంఘమునకు హారముకాదా! ఘనతకాదా! ప్రభువు బ్రతికించినట్లు సంఘము ప్రభువుయొక్క కృపవల్ల మృతులను బ్రతికించెను. సంఘమునకిట్టి గొప్ప ఇదియొక హారము.

(9) ఆభరణములవలన కలిగిన అందము చెక్కిళ్ళు ద్వారా కనబరచుచున్నట్లును, హారములవల్ల కలిగిన సుందరస్థితి కంఠమున కనబరచుచున్నట్లు ప్రభువు పలుకుచున్నారు. ఇట్టిస్థితిని సంపాదించిన వధువు సంఘము యొక్క మెడను ప్రభువు చేతులతో కౌగలించుకొని ఆయనతో నోటితో వధువుయొక్క చెక్కిళ్ళపై ముద్దు పెట్టుకొనును తప్పిపోయిన కుమారుడు బుద్ధివచ్చి తిరిగి తండ్రియొద్దకు వచ్చుచుండగా తండ్రి దూరమునుండి కుమారునిచూచి వెళ్ళి మెడమీదపడి ముద్దు పెట్టుకొనెను. లూకా. 15:20. తండ్రి శుద్ధి చేయకముందే కుమారుని మెడమీదపడి ముద్దుపెట్టుకొనినట్లు క్రీస్తు రక్తముతో శుద్ధియై పరిశుద్ధాత్మునితో నింపబడి అనేక

కృపావరములు కలిగిన వాటిని వారి గొప్ప అంతరంగ స్థితిని మహిమను సంపాదించిన వధువు సంఘము యొక్క సుందర స్థితిని కొనియాడుచు క్రీస్తుప్రభువు వధువు సంఘమును ముద్దుపెట్టుకొనక మానునా? అందుకని ప్రభువు వధువుయొక్క చెక్కిళ్ళు, కంఠమునకున్న సుందరమును, కొనియాడుచుండెను, అట్టి భాగ్యములు మీకందరికిని కలుగునుగాక. మరనాత.

"వెండి పువ్వులుగల బంగారు సరములు మేము నీకు చేయింతుము." పరమ. 1:11

పై వచనములో ఆభరణములును, హారములును పెండ్లికుమార్తె కలిగియుండుట ప్రియునికి సుందరముగా కనబడుచున్నది. అట్టి వధువునకు త్రిత్వ దేవుడు మరికొన్ని ఆభరణములను చేయింతుము అని ఈ వచనములో పలుకుచున్నారు. (1) బంగారు సరములు (కట్ల కాసుల పేర్లు) చిన్న కాసులను ఒకదానిపై నొకటిచేర్చి అతుకబడిన నగప్రతి కాసుయొక్క కొక్కెమువద్దత బంగారముతో చేయబడిన పువ్వు అతుకబడి యుండును. గాని ఇక్కడ వాక్యములో వెండి పువ్వులుగల బంగారు సరములు అని ఉన్నది. బంగారము దేవునికి, దేవాలయమునకు, దేవాలయ సంబంధమైన ఉపకరణములకు ఉపయోగింపబడినట్లు బైబిలునందు గలదు. క్రీస్తు ప్రభువుయొక్క పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమై ఉండును. ప్రక. 1:15 పాదములు అనగా ఆయనయొక్క నడవడిని, ప్రవర్తనను, జీవితమును తెలియజేయునవి. అవి అనేకములు, అవే సరములవంటివి. ఆయన లోకములో జీవించినను లోకమాలిన్యము అంటకుండ జీవించెను. క్రీస్తునందున్న విశ్వాసి ఆయనతో సహవాసము కలిగి క్రీస్తుప్రభువు విశ్వాసిని తనతో సమానమైన స్వరూప్యమునకు మార్చును. ఫిలిప్పీ. 3:21 కొందరు ఎక్కువ, కొందరు తక్కువ స్థితులను సంపాదించుకొందురు. ఇవే క్రీస్తునందు విశ్వాసి సంపాదించుకొన్న బంగారు సరములై ఉన్నవి. (2) వెండి పువ్వులు:- ఈ బంగారు సరములపై వెండి పువ్వులు కలవు. వెండి అనగా విమోచనకున్ను, పరిశుద్ధతకును సూచనయైయున్నది. మానవుని యొక్క పాపజీవితమును దేవుడు హిమమువలె శుద్ధిచేయును. యెషయా 1:18 క్రీస్తుప్రభువు తన రక్తము వలన శుద్ధిచేయుచున్నాడు. 1యోహాను 1:7 పరిశుద్ధాత్మునివల్ల శుద్ధినొందుచున్నారు. 1థెస. 2:13 అనగా తండ్రి, కుమారుడు, పరిశుద్ధాత్ముడు, పాపిని శుద్ధి చేయుచున్నట్లు చూచుచున్నాము. పువ్వు అనగా సంతోషము. త్రియేక దేవుని ద్వారా శుద్ధి చేయబడిన విశ్వాసియొక్క అనుభవమే సంతోషకరమైన పువ్వవంటిది. వాక్యానుభవము, ప్రార్థనానుభవము, స్తుతి అనుభవము, సమర్పణా నుభవము, సేవానుభవము, శ్రమానుభవము, కృపావరములు వలన కలిగిన అనుభవము, సహవాసానుభవము మొదలగు వాటివలన కలుగు సంతోషమే పుష్పములవంటివి. విశ్వాసికి క్రీస్తునందున్న జీవితములో వృద్ధిపొందిన

కొంది పుష్పమూలవంటి అనేక అనుభవములు కలుగును. మరియు విశ్వాసి క్రీస్తు సహవాసము మూన కలిగిన అంతరంగ అనుభవమునుబట్టి క్రీస్తుయొక్క పావన లక్షణములు అద్దబడును. ఈ పావన లక్షణములే పుష్పములు, విశ్వాసి శుద్ధి వద్ద తన జీవితమును ప్రారంభించి క్రీస్తుతో సాగిపోవుచు కొన్ని అనుభవములను మాత్రము సంపాదించి నిలిచిపోవును. ఇట్లు ఆయావారు ఆయా స్థితులవద్ద నిలిచి పోవుదురు. అందుకనే నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవని ప్రభువు పలికెను. యోహాను 14:2 అనగా ఎవరు ఎంత సంపాదించిన దానికి తగిన నివాసముండును. అందరు ఉన్నత స్థితిని సంపాదించుకొనలేరు. ఎంత అంతస్థుగలవారి యొద్దనైనను ప్రభువు వారి స్థితికి సరిపడు కాంతితో వారివద్ద ఉండును. అయితే పెండ్లికుమార్తె అంతస్థుకు విశ్వాసి శుద్ధివద్ద తన జీవితమును ప్రారంభించి పైన వ్రాయబడిన అనుభవములు అన్నింటిని కలిగి సహవాసానుభవాంతస్థు వరకు పెరిగి క్రీస్తుయొక్క పావన లక్షణములను అద్దుకొనును. అట్టి స్థితిగలవారే పెండ్లికుమార్తె అంతస్థుగలవారు. రెండు పువ్వులు గల బంగారు సరములు చేయించుటనునది ఇట్టివారి కొరకే.

(3) మేము అన్నప్పుడు ఒక్కరికన్న ఎక్కువమంది ఉన్నట్లు తెలియుచున్నది. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అను ముగ్గురు ఒక్కరుగా ఉండి పనిచేయుచున్నారు. తండ్రి కాలములో కుమారుని కాలములో, పరిశుద్ధాత్మని కాలములో ఒక్కరు ముగ్గురు, ముగ్గురు ఒక్కరుగా నుండి పనిచేయుచున్నారు.

ఎ) ఆదిలో సృష్టిని చేయునప్పుడు ఆదియందు దేవుడు భూమి ఆకాశములను సృజించెను. ఆది. 1:1. దీనిలో ఒక్కరే పనిచేసినట్లు కనబడుచున్నది. కాని, ప్రతిదిన సృష్టిని పరిశీలన చేసినప్పుడు ముగ్గురుగా కనబడుచున్నారు తండ్రి సృష్టిని చేయవలెనని ఆలోచించెను. కుమారుడు పలికెను. పరిశుద్ధాత్మ సృష్టినిచేసెను. ఆది 1:1లో తండ్రి కనబడుచున్నారు. కాని కుమారుడు ఇక్కడ బహిరంగముగా కనబడుటలేదు. కాని వాక్యమై యున్నారు. యోహా. 1:1,2 పరిశుద్ధాత్మ పని సృజించుటయే. యోబు 33:4.

బి) దేవుడు మన స్వరూపమందు మన పోలిక చొప్పున నరులను చేయుదము. ఆది. 1:26. దేవుడు అన్నప్పుడు ఒక్కరు. మనము అన్నప్పుడు త్రిత్వము కనబడుచున్నది. ఆయన స్వరూప్యము అనగా ఆయన పావన లక్షణ రూపముతో చేసెను. పోలిక అనగా త్రిత్వము అనగా దేవుడు ఒక్కరు ముగ్గురు, ముగ్గురు ఒక్కరైయున్నట్టు మానవుడుకూడ త్రిత్వము అనగా ఒక్కరే ముగ్గురు. ముగ్గురు ఒక్కరై ఉన్నాడు. దేవుడు తండ్రి, కుమార, పరిశుద్ధాత్ములై ఉన్నట్టు మనిషికూడ శరీరము, ప్రాణము, ఆత్మగలవాడై ఉన్నాడు. ఆది. 2:7 1థెస్స. 5:23.

సి) సృష్టిలో త్రిత్వమున్నది. 1) సూర్యునిలో బింబము, వెలుగు, వేడి, ఈ మూడు కలిసి సుర్యుడు. 2) సంవత్సరములో మూడు కాలములు ఉన్నవి. వేసవి, వర్ష, శీతాకాలములు. ఇది సంవత్సరములోని త్రిత్వము. 3) దినములో త్రిత్వము-

ఉదయము, మధ్యాహ్నము, సాయంకాలము. 4) వృక్షములో త్రిత్వమున్నది. ప్రాణము, ఘనపదార్ధము, ద్రవ పదార్ధము ఇట్లే పక్షులలో, జీవరాసులలో త్రిత్వమున్నది.

డి) దూతల స్తుతిలో ముమ్మారు పరిశుద్ధుడు అని ఉన్నది. గనుక ఇదే త్రిత్వము. యెషయా 6:3.

ఇ) దీవెనలో త్రిత్వమున్నది. యెహోవా అని ముమ్మారు ఉన్నది గనుక ఇదే త్రిత్వము. సంఖ్యా. 6:24-26 2కొరింథి. 13:14 ప్రక. 1:4,5.

ఎఫ్) సింధూర వనములోనున్న అబ్రాహాము గుడారము నొద్దకు వచ్చిన దైవత్రిత్వము కనబడుచున్నది. ఆది. 18:1-3.

జి) ప్రభువు బాప్తిస్మకాలమపుడు త్రిత్వము బహిరంగముగా లోకమునకు బయలుపడెను. మత్తయి. 3:16-17.

హెచ్) క్రీస్తుప్రభువు తన శిష్యులకు బాప్తిస్మము నిచ్చు అధికార మిచ్చినప్పుడు త్రిత్వ నామమున బాప్తిస్మము ఇమ్మని ఆజ్ఞ ఇచ్చెను. మత్తయి. 28:19 ఇక్కడ త్రిత్వము కనబడుచున్నది. ఈ రీతిని ముగ్గురు కలసి పనిచేయుచున్నారు. కుమారుని చూచువారు తండ్రిని చూచినట్లే. కుమారుని విశ్వసించినవారు తండ్రిని విశ్వసించినట్లే. తండ్రి, కుమారుడు ఇందు ఒక్కరుగానే కనబడుచున్నారు. తండ్రియందు కుమారుడు, కుమారుని యందు తండ్రి నివసించుచున్నారు. కుమారుడు పనిచేయుచున్నప్పుడు తండ్రియు పనిచేయుచున్నారు. తండ్రి ఏమి పలుకునో కుమారుడును అదే పలుకుచున్నాడు. యోహాను. 14:9,10 యోహాను 5:19 3:34. ఇద్దరు కలసి పనిచేయుచున్నట్లు కనబడుచున్నది. తండ్రి, కుమారుడు కలసి పనిచేయు కాలమందే పరిశుద్ధాత్ముడు కూడా పనిచేయుచున్నాడు. ప్రభువు అపవాదిచేత శోధింపబడుటకు ఆత్మవలన అరణ్యమునకు కొనిపోబడెను. మత్తయి 4:1. ఆయన సేవచేసిన కాలమంతటిలో పరిశుద్ధాత్ముని చేత నడిపింపబడినట్లు కనబడుచున్నది. యెషయా 61:1-3 లూకా. 4:18,19. కుమారుడైన క్రీస్తుప్రభువు పనిచేయునపుడు తండ్రితోను, పరిశుద్ధాత్మతోను ఏకమై పనిచేసినట్లు పై వాక్యములను బట్టి మనకు తెలియుచున్నది. (4) నీకు అనగా పెండ్లికుమార్తె సంఘమునకు. (5) చేయింతుము అనెను గాని చేతుము అని అనలేదు. వారు అంతరంగముగా నుండి బహిరంగముగా మరియొకరిచేత చేయించెదరని అర్ధమగుచున్నది. రక్షణ కార్యక్రమమును దేవుడు ఆదినుండి అంతము వరకు నరులను ఉపయోగించి జరిగించుచుండెను. రక్షణ వాగ్దానమును వినిపించుటకు దేవుడు ఆదామును, హవ్వను వినియోగించెను. దేవ రక్షకుడు జన్మింపవలసిన జనాంగము కొరకు అబ్రాహామును పిలిచెను. ఆ దేవ జనాంగమునకు నేర్పుటకు అవసరమైన ధర్మశాస్త్రమును వ్రాయించుటకు మోషేను నిర్ణయించెను. ఆ రానైయున్న క్రీస్తుప్రభువు రాజులకు ప్రభువని తెలుపుటకు రాజైన దావీదు వంశమును స్థిరపరచెను. ఆ అదృశ్య దేవుడు మనుష్యుడుగా అవతరించుటకు

పరిశుద్ధురాలైన కన్య మరియను నియమించెను. ఆ దేవకుమారుడు వచ్చి ఆయనను వెంబడించి క్రైస్తవ సంఘమును భూమిపై స్థాపించుటకై పండ్రెండుగురు అపోస్తులను పిలిచెను. ఆ సంఘముయొక్క సుందరస్థితిని అందరకు ప్రకటించుటకై పౌలును, పేతురును ఏర్పరచెను. పరలోక మహిమను సర్వజులకు కనబరచు ప్రకటన గ్రంథమును వ్రాయుటకు పరమార్ధ జ్ఞానియగు యోహానును వాడుకొనెను. సంఘముయొక్క ఉన్నతస్థితిని స్థిరపరచుటకు సంఘకాలములోని భక్తులను వినియోగించుకొనెను. దాచబడిన మహిమగల వేదరాజమగు బైబిలు గ్రంథమును బైటికి తీయుటకు సింహపు గుండెగల హంసవంటి డా॥ మార్టిన్ లూథరును వాడుకొనెను. బైబిలు సర్వలోక భాషలలోనికి వెళ్ళుటకు బైబిలు సొసైటీని స్థాపించుటకు సూర్యుడు అస్తమించని సామ్రాజ్యమును పరిపాలించిన విక్టోరియా మహారాణిని ఏర్పరచెను. సర్వలోకమునకు ఈ సత్య సువార్తను ప్రకటించుటకు అనేకమంది మిషనెరీలను పంపించెను.

దేవుడు అందరికి కనబడి మాటలాడుననియు, దైవసన్నిధిలో వధువు సంఘ అంతస్థును అందించుననియు, తెలియజేయునట్టి బైబిలు మిషను రాజమండ్రిలో బయలుపరచుటకు యం. దేవదాసు అయ్యగారిని దేవుడు ఏర్పరచెను. ఈ రీతిని దేవుడు అంత్యము వరకు ఆయన పిల్లలను పిలిచి పని జరిగించుచు ప్రభువు సంఘమునకు ఈయవలసిన ఈవులన్నియు ఇచ్చుచుండెను. అందుకనే మేము నీకు చేయింతుమని పలుకుచున్నారు. త్రియేక దేవుడు ఇచ్చు సమస్త ఈవులు చదువరులకు కలుగునుగాక!

"రాజు విందుకు కూర్చుండియుండగా నా పరిమళ తైలపు సువాసన వ్యాపించెను." ప॥గీ॥ 1:12.

పై వచనమునందు పెండ్లిసంఘము రాజైన క్రీస్తుప్రభువు తన కొరకు విందు చేయించెననియు, విందులో ప్రభువుయొక్క పరిమళ తైలపు సువాసన వ్యాపించెనని పలుకుచున్నది.

1. రాజు:- అనగా అదృశ్యదేవుడు. కొలసి. 1:15. అయితే శరీరధారిగా వచ్చినందున ఈయనకు అనేక బిరుదులు కలిగినవి. (ఏ) పాత నిబంధన కాలమందు ఇశ్రాయేలీయులు నిరీక్షించిన నామము మెస్సియా అనగా అభిషిక్తుడైన. క్రీస్తు యోహాను 1:41. (బి) మనుష్య కుమారుడు:- ప్రభువు సిలువ మరణము నొందుటకు శరీరధారిగా వచ్చినందున ఈయన మనుష్య కుమారుడు యోహాను 5:27. (సి) దేవుని కుమారుడు. సర్వజనుల దోషము ఆయనమీద వేసికొని చనిపోయి లేచినందున ఈయన దేవుని కుమారుడు. మత్తయి. 14:33. పెండ్లికుమారుడు. ఈయన రెండవమారు మేఘముమీద మధ్యాకాశము లోనికి వచ్చి వధువు సంఘమును ఆకర్షించి నూతన యెరూషలేమునకు తీసికొనివెళ్ళి 7 సం॥లు పెండ్లి విందు చేయనైయున్నారు. గనుకనే పెండ్లికుమారుడు. లూకా. 5:35 మత్తయి 9:15. (ఇ)

రాజు వదాువు సంఘముతో బాూమిమీదికి వచ్చి ఆయన సిువవేయబడాన యెరూషలేము నందు వెయ్యేండ్లు రాజ్యపాలన చేయనైయున్నారు గనుక రాజు. 1తిమో. 6:15 ప్రక. 19:16.

2. విందు:- అనగా ఇతరూకొరకు చేయునది. ప్రత్యేకమైన కార్యార్థమై చేయునది ప్రతిదినము, బోజన సమయమందు సిద్ధపరచబడు పదార్థమూకంటె ఎక్కువ పదార్థమూు, పిువైనవియు చేయబడును. ఇందు బాుజించు ఆహారము, త్రాగుపానమును ఉండును. విందుకు పిువబడానవారు తామంతట తామే అంకరించుకొని సిద్ధపడా వచ్చెదరు. విందూు (1) సర్వసృష్టి కొరకైన విందు దేవుడు సర్వజీవూ కొరకు సృష్ట్యాదినుండా అంతము వరకు ఇచ్చుచున్న విందు. (2) ఏర్పాటు జనమైన ఇశ్రాయేలీయూకు 40 సం॥ు పైనుండా దేవుడు ఇచ్చిన ఆహారము మన్నా. 30ుక్షు ప్రజుకు బండలోనుండా నీళ్ళనిచ్చెను. (3) క్రీస్తుప్రబాువు అరణ్యములో 5వేు మందికి కావించిన అద్భుత ఆహారము (4) జీతనాతమూు, సిువసామ్ము, నిరుకు రాబడా లేకపోయినను, క్రీస్తు ప్రబాువు నందు విశ్వాసము ద్వారా జీవించు వారి జీవితము ఒక విందు. పైన చెప్పబడానవన్నియు, బాూలోకపు విందూు (5) వాక్యవిందు ప్రయాసపడా బాారము మోయుచున్న సమస్తమైన వారలారా! క్రీస్తు ప్రబాువు నొద్దకు రండా. ఆయన మీ పాపమూను క్షమించి, మిమ్మూను రక్షించి, మోక్షమునకు కొనిపోవును- అని వినబడుచున్న వాక్యవిందు. (6) ప్రతి ఆదివారము ఆయములో జరుగు ఆరాదాన విందు. (7) ప్రబాు బోజన సంస్కారపు విందు. క్రీస్తు ప్రబాువుయొక్క శరీరము, రక్తము, విశ్వాసి అందుకొని క్రీస్తునందు విశ్వాసి, విశ్వాసియందు క్రీస్తు నివసించు విందు. (8) బాూమిమీద నివసించుచు మోక్ష సంబంధామైన అనుబావమును ప్రతి దినము కలిగివుండే సన్నిధాు విందు. ఇవి బాూలోకములోనున్న క్రైస్తవ సంఘములోని విందూు. (9) పెండ్లి విందు వరుడైన క్రీస్తుప్రబాువు మేఘాసీనుడై మధ్యాకాశమునకు వచ్చి బాూమి పైనున్న వదాువు సంఘమును ఆకర్షించుకొని పైనున్న నూతన యెరూషలేమునకు తీసికొనివెళ్ళి వదాువు చెంతనే ఉండా 7 సంవత్సరమూు చేయు విందు. వదాువు సంఘము బాూమిపై క్రీస్తు ప్రబాువునకు చేసిన సేవకు, పడాన శ్రమకు తగిన బహుమానము పొందుచు వదాువు సంఘము చేసిన ప్రతి చిన్న కార్యమునకు బహుమానము కుగును. (10) పరమందు తండ్రియందు కుమారుడును, కుమారునియందు తండ్రియు, క్రీస్తునందు సంఘమును సంఘమందు క్రీస్తు ప్రబాువును ఏకమైయుందురు. యోహాను. 14:20. ఇదే విందు. తండ్రిని, కుమారుని, కుమారుని, కువమారుని సంఘమును ఏకము చేయునది పరిశుద్ధాత్మడే. (11) త్రిత్వదేవునియందుగు పావనక్షణమూను వదాువు సంఘము యుగయుగమూు అనుబావించు మహిమ నుండా అధిక మహిమకు వెళ్ళుచుండును. 2కొరింథి. 3:18. ఇది నిత్య విందు. (12) వెయ్యేండ్ల పాలనలో విందు- క్రీస్తు ప్రబాువుపై నున్న యెరూషలేమునకు తీసికొని వెళ్ళిన పెండ్లి సంఘముతో బాూమిపైకి దిగి వచ్చి వెయ్యేండ్లు

రాజ్యపరిపాలన చేయును. అప్పుడు భూమ్యాకాశములు మార్చబడి ఆదాము హవ్వలు పాప ప్రవేశమునకు ముందు ఉన్న పరిశుద్ధ భూమ్యాకాశములవలె నుండును. పాపములేదు. సాతాను పిశాచములు ఉండవు. ప్రజలకు పని ప్రయాస ఉండదు. వ్యాధులు, బాధలు, కరువు, కష్టము, నష్టములుండవు. దుమ్ము, ధూళి, ముండ్ల తుప్పలు ఉండవు. మృగములలో క్రూరత్వము ఉండదు. పాములలో విషము ఉండదు. సృష్టియంతట సౌఖ్యము ఉండును. ప్రభువే రారాజై పరిపాలన చేయును. ప్రధాన యాజకుడై ఆరాధన చేయును. పరిశుద్ధులు సర్వసృష్టికి సువార్తను ప్రకటింతురు. ప్రభువు పరలోక పరిశుద్ధులు, దూతలు, అందరికి కనబడి మాట్లాడుదురు. శరీరాహారమునకు, ఆత్మీయాహారమునకు వెలితిలేని మహా గొప్ప విందు.

3. కూర్చుండియుండగా:– ప్రభువు అంతరంగ సంఘములోని, బహిరంగ సంఘములోని ఉండి సంఘముచేయు కార్యములు సరిగా ఉన్నవో లేవో చూచుటకు కూర్చొని ఉన్నారు. వడ్డించునది సరిగా నున్నవో లేవో అని చూచుటకున్నూ, వడ్డించువారు సరిగా వడ్డించుచున్నారో లేదో చూచుటకు కూర్చుండెను. ఆయన ప్రతి సంఘమును దర్శించును. మనము గ్రహించని రీతిగా బోధకులను ఏర్పాటుచేయుట, సంఘస్థాపన చేయుట, సంఘాచారములను జరిగించుట, బోధకులు సంఘస్థులను దర్శించు మొదలగునవన్నియు ఆయన చేయించుచున్నారు. గనుక ఇదికూడ కూర్చుండుటలో చేరినది. వాటిని మానక, వీటిని నియమించియుండెను. మత్తయి 28:23. అనగా పై ఆచారములను జరిగించుచు అంతరగస్థితి కొరకు చేయమనినవి చేయవలెనని ప్రభువు చెప్పెను గాన బహిరంగ అంతరంగ ఆచారములను సరిచేయుటకై ప్రభువు కూర్చొనియున్నారు. ప్రభువు భూలోకములో ఉన్నప్పుడు 5 వేలమందికి అద్భుతాహారము గావించినప్పుడు ప్రభువు వడ్డించలేదు గాని శిష్యులు వడ్డించుచుండగా ప్రభువు కూర్చుండియుండెనని తెలియుచున్నది. మత్తయి. 14:19. క్రీస్తు ప్రభువు యెరూషలేము దేవాలయములో వేదాంతుల మధ్య కూర్చుండి బోధించెను. లూకా. 2:46. క్రీస్తు ప్రభువు పరమందు పెండ్లి విందులో వధువు సంఘము చెంత కూర్చుని ఉండెను. వధువు పొందు బహుమానములను చూచుచుండును. నేడును దైవసన్నిధి కూటముల యందు కూర్చుండి బోధించుచున్నారు.

4. నా పరిమళ తైలపు సువాసన వ్యాపించెను:– ఈ గీతమునందు దుఃఖమునుగూర్చి లేదుగాని పెండ్లికుమార్తె ప్రభువుయొక్క సహవాసమునుకోరి ఆయనతో నడచి రాజనగరులోనికి, ఉద్యాన వనము లోనికి వెళ్ళుట ఉన్నది. ప్రభువు సంఘమునకు అలంకారములు, పరిమళ తైలములు, వస్త్రములు అనుగ్రహించినందున తన్ను గూర్చి తానే నా పరిమళ తైలపు సువాసన వ్యాపించెనని పలుకుచున్నది. ఓ ప్రభువా! నేను శుద్ధియై ఉన్నాను నాలో ఏ పాపములేదు. నేను నీతి వస్త్రములు ధరించుకొనుచున్నాను. నేను నీ నివాస గృహములో ఉన్నాను. నీ సన్నిధిలోనే ఉన్నాను.

గనుక పరిమళ తైలపు సువాసన చూడుము అని పెండ్లికుమార్తె బాహుమిమీద ఉండగనే పలుకుట నేర్చుకొనవలెను. అయితే మహాపరిశుద్ధత ఉంటేనేగాని ఈ మాట పలుకకూడదు. యోబు. 13:5.

5. పరమళ తైలములు:- (1) ప్రేమ- ఒక స్త్రీ ప్రభువు పాదములను కన్నీటితో కడుగి, తలవెంట్రుకలతో తుడిచి ముద్దు పెట్టుకొని అత్తరుపూసెను. ప్రభువును ఆ స్త్రీ విస్తారముగా ప్రేమించినందున ఆమె విస్తార పాపములు క్షమింపబడినవి. లూకా. 7:38-47. ప్రభువునకు పూసిన అత్తరు సువాసన అందరికి వ్యాపించినది. పాపపరిహారము నొందిన స్త్రీ ప్రభువును ప్రేమించిన ప్రేమయొక్క సువాసన ప్రభువునకు వ్యాపించినది. (2) కృతజ్ఞత- ఓడలో నుండి నోవహు దిగిన తరువాత దేవునికి దహనబలి నర్పించెను. అప్పుడు యెహోవా ఇంపైన సువాసన ఆఘ్రాణించెను. ఆది. 8:20,21. జలప్రళయము నుండి తప్పించిన దేవునికి నోవహు కనబరచిన కృతజ్ఞత దేవుడు సువాసనగా నంగీకరించెను. (3) సువార్త- సువార్తను ప్రకటించు అపోస్తలులు దేవునికి క్రీస్తు సువాసనయై ఉన్నారు. 2కొరింథి. 2:14-16. (4) సజీవయాగము రోమా 12:1. బ్రతికియుండి క్రీస్తు ప్రభువునకు బలియగుట. అనగా తన ఇష్టమును చంపుకొని క్రీస్తు ప్రభువుయొక్క ఇష్టప్రకారము జీవించుట. ఇదియును పరిమళ సువాసనే. (5) విశ్వాసయాగము- ఫిలిప్పీ. 2:17. షద్రకు, మేషాకు, అబెద్నెగోలు అగ్నిగుండమునకు భయపడక దేవునియందే విశ్వాసముంచిరి. దేవుడు మమ్మును తప్పించి రక్షించుటకు సమర్థుడు ఇది విశ్వాసము. ఒకవేళ ఆయన రక్షింపక పోయినను రాజా! నీ దేవతలను మేము పూజింపమనియు, నమస్కరింపమనియు తెలిసికొనుమని పలికిన పలుకు విశ్వాసమునకు పైన ఉన్న ఉన్నత విశ్వాసపు పలుకు. దానియేలు 3:18. వీరు శ్రమలో చూపిన విశ్వాసము కనబడని దేవునివారు చూచుట మాత్రమే కాక చూడలేని ఇతరులకును చూపించిరి. ఈ విశ్వాసము దేవునికి సువాసనయై యున్నది. (6) స్తుతియాగము- హెబ్రీ. 13:15. వీరు స్తుతినే బలివలె నర్పించిరి. స్తుతినుండి బయలు వెడలిన స్తోత్ర పరిమళ సువాసన దేవునివద్దకు చేరినది, బిడ్డలందరు ఒక్కమారే చనిపోయిన వార్తవిని యోబు నేలమీద సాష్టాంగపడి, నమస్కారముచేసి, యెహోవా ఇచ్చెను, యెహోవా తీసికొనిపోయెను. యెహావా నామమునకు స్తుతికలుగునుగాక! అనెను. యోబు 1:20,21. యోబు చేసిన స్తుతి ఆనంద పరిమళముగా పరమునకు వ్యాపించెను. అందువల్ల అపవాదికి అవమానము కలిగెను. యోబుయొక్క ఉన్నతస్థితి బయటపడెను. (7) పరిశుద్ధత- 1పేతురు 2:5 కీర్తన 4:5 క్రీస్తు ప్రభువు విశ్వాసికి అనుగ్రహించిన పరిశుద్ధత ఉన్నతమైనది. విశ్వాసియొక్క పరిశుద్ధతయే ప్రభువును ఆకర్షించునది. పరిశుద్ధతయే గొప్ప పరిమళము. (8) కానుక- ఫిలిప్పీ 4:18 మనోహర సువాసనయు దేవునికి ప్రీతికరమును, ఇష్టకరమైన యాగమునైయున్నది. అన్నియు దేవుడే మనకు ఇచ్చుచున్నాడు. ఇక్కడ దేవునికే మనము కానుక నిచ్చుట మనోహర సువాసనై ఉన్నది. ప్రభువు చేసిన ఉపకారము వలన పైన చెప్పబడిన పరిమళములన్నియు కలిగియున్నదని

హుకుచున్నది. ఆ పరిమళము సువాసన వ్యాపించుచున్నదనియు వధువు పెండ్లి విందులో చెప్పుకొనుచున్నది.

చదువరులు రారాజైన క్రీస్తుప్రభువు చేసిన విందులో చేరుదురు గాక! చేరిన మీరు ప్రభువు వలన సంపాదించిన అనుభవ సంబంధమైన పరిమళ తైలపు సువాసన ప్రభువునకు, విందులోనున్న అందరకును, కనబరచుదురుగాక! మరనాత.

"నా ప్రియుడు నా రొమ్మున నుండు గోపరసమంత సువాసన గలవాడు. 1:13.

పై వచనములో సంఘముయొక్క పరిమళ తైలపు సువాసన విందులో వ్యాపించెనని వధువు పలికెను. ఈ వచనమునందు ప్రియుడైన క్రీస్తు ప్రభువు ప్రియురాలైన వధువు సంఘముయొక్క రొమ్మున నుండు గోపరసమంత సువాసన గలవాడని హుకుచున్నది. ప॥ 1:13.

1. నా ప్రియుడు:- సంఘము ప్రభువును నా ప్రియుడని అనేక మారులు సంబోధించుచున్నది. మిగతా విశ్వాసులు ప్రభువును ప్రియుడని పలికిన హుకునకును, ఈ వధువు సంఘము పలికిన హుకునకును, చాల వ్యత్యాసమున్నది. నా ప్రియుడు అని ఒకమారు పలికిన హుకునకును, మరొకమారు పలికిన హుకునకును వ్యత్యాసమున్నది. క్రీస్తుప్రభువును వెంబడించిన అపొస్తలుల ప్రారంభస్థితికిని చివరిస్థితికిని అనేకరెట్లు తేడా ఉన్నది. వధువు స్థితి సంపూర్ణమైన స్థితి గనుక నా ప్రియుడని అనుటలో గొప్ప విలువ, గొప్ప స్థితి కనబడుచున్నది. ప్రభువు నన్ను వెంబడించుమని ఆయన శిష్యులతో చెప్పినప్పుడు వారు తమ దోనెలను, వలను విడిచి ప్రభువును వెంబడించిరి. వారికి కలిగి ఉన్న సమస్తముకంటె ప్రభువు హుకు ప్రీతికరముగా ఉన్నదని తెలియుచున్నది. ఇప్పుడు ప్రభువు వారికి ప్రియుడే, వారు ప్రభువును వెంబడించిన తరువాత ఆయన చేసిన క్రియలనుబట్టి ఆయన వారికి ఇంకా ప్రియుడై ఉన్నాడు. ప్రభువుతో వారికి కలిగిన సహవాసమునుబట్టి రూపాంతర సమయమందు ప్రభువుయొక్క నిజరూపమును చూచిరి. అట్టి అనుభవ స్థితినిబట్టి ప్రభువు వారికి మరీ ప్రియుడై ఉన్నాడు. ఆయన సిలువ మరణ పునరుత్థాన ఆరోహణ సమయమందు కనబరచిన ఆయన దైవత్వమును చూచి మహానందము పొందినవారైనందున ఆయన వారికి మరింత ప్రియుడై ఉన్నాడు. ఆయన పావన నామము ఎంత ఉన్నతమైనదో వారి అనుభవములోను, బోధలోను, శ్రమలోను కనుగొనగలము. గనుక ఆయన నామము వారికి ఎంత ప్రీతికరమైనదో తెలియుచున్నది. వారికి అనేక శ్రమలు కలిగినను ప్రభువును తమ హృదయములో ప్రతిష్ఠించుకొని హతసాక్షులైరి. ఆయన కొరకు వారు హతసాక్షులైరి. ఆయన కొరకు వారు హతసాక్షులగుటను బట్టి ఆయన వారికి ఎట్టి ప్రియుడై ఉన్నాడో తెలియుచున్నది. ఈ రీతిని వధువు సంఘము ప్రభువుయొక్క సహవాసములో పెరుగుకొలది నా

ప్రియుడని పలుకుటలో ఉన్నతస్థితి కనబడుచున్నది. ఇక్కడ నా ప్రియుడు నా రొమ్మునయందు గోపరసమంత సువాసనగలవాడని పలుకుచున్న పలుకు ఉన్నతమైనది.

2. నా రొమ్మునయందు:– ప్రభువు వధువు సంఘముయొక్క అంతరంగములో ఉన్నట్లు తెలియుచున్నది. 1పేతురు 3:16. (ఎ) తండ్రి రొమ్ముననున్న అద్వితీయ కుమారుడైన క్రీస్తుప్రభువు (యోహాను 1:18) మరియ గర్భమందు ప్రవేశించి దేవత్వము గల దేవుని కుమారుడు మానవత్వముగల మనిషి కుమారుడయ్యెను. దేవమానవుడుగా లోకమందు సంచరించి దైవత్వమును, మానవత్వమును కనబరచి మనుష్యుడుగా మనుష్యుల మధ్య జీవించుచు, దేవునిలో ఏకమై దైవత్వమును లోకమునకు బయలు పరచెను. (యోహాను 12:44,45) మహిమ గల కార్యములెన్నో చేసి మనిషిగా ఉండి మనుష్యుల కొరకు మరణము నొంది, జీవముగల దేవునిగా మరణము నుండి లేచి జీవించి నిత్య మరణ పాత్రులను నిత్య జీవపాత్రులనుగా చేసెను. అనగా మనుష్య కుమారులను దేవ కుమారులుగా చేసెను. ఇట్లు చేయుటకే మానవ హృదయాంతరంగవాసి ఆయెను. (బి) దేవుడు సృష్టిలో నరుని ఉంచి, నరునిలో దేవుడు ఉండుటచే నరునిచేసెను. గాని నరుడు దేవుని ఆజ్ఞను మీరి దేవునిని తనలో లేకుండా చేసికొనెను. అందుకే నక్కలకు బొరియలు, ఆకాశపక్షులకు గూళ్లు ఉన్నవిగాని, మనుష్య కుమారుడు తల వాల్చుకొనుటకైనను స్థలములేదని ప్రభువు పలికెను. అనగా సాతానుయొక్క కార్యములకును, లోకపు కుయుక్తులకును, మానవుని అంతరంగములో స్థలమున్నది గాని దేవుని నివాసమునకు స్థలములేదు. ప్రభువు మానవునిలో ప్రవేశించి శుద్ధిచేసి, అందునివసించుటకే మానవ హృదయ కవాటమును తట్టుచున్నాడు. (ప॥గీ॥ 5:22) (ప్రక. 3:20) మనిషి తీసిన యెడల అందు ప్రవేశించును. అందుకే ప్రభువు నా కుమారుడా! నీ హృదయము నాకిమ్ము అని పలుకుచున్నాడు. సామె. 23:26. ప్రభువు మనిషి గనుక మానవుల మధ్య నివసింపగలడు. దేవుడు గనుక మనిషియొక్క హృదయ నివాసి కాగలడు. ఆయన పునరుత్థానుడైన తరువాత ఆయన శిష్యులు తలుపులు వేసికొని గదిలో ఉన్నప్పుడు ఆయన వారి మధ్యకు రాగలిగెను. తలుపు వేసినను వారి మధ్యకు రాగలిగిన దేవుడు గనుకనే మానవునియొక్క హృదయములోనికి రాగలడు. దేవుని రొమ్మున నున్న క్రీస్తుప్రభువు సంఘముయొక్క రొమ్మున నుండుటకే మరియ రొమ్మున నుండెను. (సి) మానవుడు దైవవాక్యమున క్రీస్తుప్రభువు మానవ పాప పరిహారకుడని విశ్వాసము కలిగియున్నాడు. ప్రభువును ఆశ్రయించి మానవుని అంతరంగములోని పాపములన్నీ ఒప్పుకొని, ఆయన రక్తము ద్వారా శుద్ధినొంది (1యోహాను 1:7) క్రీస్తునందు బాప్తిస్మము పొందుట ద్వారా క్రీస్తును ధరించుకొనుచున్నాడు (గలతీ. 3:27) పరిశుద్ధాత్మని నింపుదల వలన క్రీస్తు ప్రభువును హృదయములో ప్రతిష్టించుకొని (గలతీ. 4:16) ఆయనతో సహవాసము గలిగి ఆయన స్వరూపమునకు మార్చబడుచున్నాడు (ఫిలిప్పీ. 3:21) జీవించునది నేనుకాదు. క్రీస్తే నాయందు జీవించును అని (గలతీ 2:20)లో ఉన్నట్లు విశ్వాసిలో క్రీస్తు ప్రభువే జీవించును. ఈ రీతిగా

క్రీస్తును గలిగినవారును లేనివారును, సంఘములో ఉన్నారు. సాధుసుందర్‌సింగు అను భక్తుడు ప్రభువు తనకు ప్రత్యక్షము కాగానే తన హృదయములోనికి చేర్చుకొనెను. ఆ దినము నుండి నేటివరకు క్రీస్తు ప్రభువు సుందర్ సింగుగారిలో నిలిచిపోయెను. ఆహారము భుజించునపుడు ఆ ఆహారము పైకి కనబడక పోయినను కడుపు నిండినట్లు ఎట్లు తెలియుచున్నదో అట్లే సుందర్‌సింగుగారి హృదయములో ప్రభువు నిండియున్నట్లు ఆయనకు తెలిసినది. ఇట్టి అనుభవము గలవారే నా ప్రియుడు నా రొమ్మున నుండు గోపరసమంత సువాసన గలవాడు అని పలుకగలరు.

3. గోపరసమంత సువాసన గలవాడు:- పరిశుద్ధ తైలమునందు వాడబడు వస్తువులలో ఒకటి, రాజగృహములలో వాడునది. వారు వస్త్రములపై పడకలపై వేసికొనునది. గొప్ప పరిమళ వాసన గలది. కీర్తన. 45:8. ప్రభువే పరిమళ వాసనయై యున్నారు. ఎఫెసీ. 5:2. అపోస్తలులు దేవునికి క్రీస్తు సువాసనయై యున్నారు. అనగా అపోస్తులులే సువాసనయై యున్నారు. 2కొరింథి. 2:15.

ప్రభువునుగూర్చి విని ఆయనను తెలిసికొనుట, ఆయనతో సహవాసము కలిగియుండుట ఒక స్థితి. అపోస్తలులవలె ప్రభువును చూచుట ఒక స్థితి 1యోహాను 1:1 ఆయనను రుచి చూచి తెలిసికొనుట మరొక స్థితి 1పేతురు 2:1 ఆయన పరిమళ వాసనగల వాడని తెలిసికొనుట ఇంకొకస్థితి వారు పరిమళ వాసనగా మార్చబడుట మరొకస్థితి చిన్న పిల్లలకు రంగు, వాసన తెలియవు పెద్దవారికి తెలియును. అట్లే అంతరంగస్థితిలో ఉన్నత అనుభవము గలవారికే ప్రభువుయొక్క గోపరస వాసన తెలియును గాని సామాన్యులకు తెలియదు. పరమ గీతము ఉన్నత అంతస్థు గలవారికే గాని సామాన్యులకు కాదు.

ప్రభువుయొక్క జన్మము, ఆయన బోధ, సేవ, పరిచర్య, జీవితము, ఆయన శ్రమ, మరణ, పునరుత్థాన, ఆరోహణము ఆయన రెండవ రాకడ, వెయ్యేండ్ల పాలన, అనంత జీవితము, పరిశీలనము చేసినయెడల ప్రభువు యొక్క ప్రేమ, జీవము, శక్తి, జ్ఞానము, పరిశుద్ధత, సర్వవ్యాపకత్వము, న్యాయము, స్వతంత్రత, అనాది, అనంతము అను పావన లక్షణములు గోపరస వాసనను కనుగొనగలము. మరియు గర్భమందు పావన రక్షకుడైన క్రీస్తు జన్మించుననెడి వార్తను ఆమె విని ఎలిసబెత్తును దర్శింప వచ్చి వందనము చేయగానే మరియ గర్భమందున్న శిశువైన క్రీస్తుప్రభువుయొక్క జ్ఞానమును గోపరస వాసన ఎలిసబెత్తు కనుగొని నా ప్రభువు తల్లి నా వద్దకు వచ్చుట ఎలాగు ప్రాప్తించెను అని పలికెను. అంతట ఎలిసబెత్తు గర్భములోని శిశువైన యోహాను ఆ పరిమళ వాసన నాఘ్రాణించినందున గర్భములోనే గంతులువేసెను. సమరయ స్త్రీని ప్రభువు పావన పరచినందున ఆ పరిశుద్ధ పరిమళము సుకారను గ్రామమంతయు వ్యాపించినది. ఆ గ్రామస్థులు వచ్చి గోపరస వాసనయైన యేసును కనుగొని ఈయన లోకరక్షకుడని మేము తెలిసికొని ఉన్నామని పలికిరి. అనగా లోకమంతటికి ఈయనే రక్షణ పరిమళమని వారి మాటలవల్ల తెలియుచున్నది. ప్రభువు గెరాసేనుల దేశములోను

సమాధాయాలోనున్న అపవిత్రాత్మ పట్టినవానిని బాగుచేయుటకు వచ్చుచుండగా ఆ బాధాత పీడాతుడు యేసును దూరమున ఉండగానే చూచి నమస్కారము చేసెను. మార్కు. 5:6 గనుక దీనినిబట్టి చూడగా ప్రభాయవేమియు మాట్లాడక పోయినను ప్రభాయువులోని శక్తిగు పరిమళ వాసన బాధాత పీడాతునికి అర్థమైనట్లు తెలియుచున్నది. ప్రభాయువు లాజరును బ్రతికించుటకు సమాధియొద్దకు వచ్చి సమాధిపైనున్న రాతిని తీసివేయుమని హయుకగా మార్త ప్రభాయువా! అతడు చనిపోయి నాయుగు దినములైనది గనుక ఇప్పటికి వాసన కొట్టునని ఆయనతో చెప్పెను. అందుకు ప్రభాయువు నీవు నమ్మిన యెడల దేవుని మహిమ చూతువని చెప్పి, వారు రాయి తీసిన తరువాత లాజరూ! బయటికి రమ్మని బిగ్గరగా చెప్పగా అతడు బయటికి వచ్చెను. అయితే ఇక్కడ మరణపు వాసన రావలసినది గాని జీవపు వాసనయైయున్న క్రీస్తు ఉన్నందున మరణపు వాసన రాలేదు. ఈ లోకములోని పాపము, వ్యాధి, మరణమువల్ల కలిగిన వాసనంతయు ఈ ప్రేమ పరిమళ వాసనయైయున్న క్రీస్తు ప్రభాయువు వలన పరిహారమగును. ప్రభాయువు సమాధిలో ఉన్నను ఆయన శరీరము కుళ్ళుపట్టలేదు. మానవ శరీరమును మహిమ పరిమళ శరీరముగా మార్చగు ప్రభాయువు శరీరమెట్లు కుళ్ళు పట్టగులదు? ఈ దినములలో ప్రభాయువు సన్నిధియందుండు వారికి ప్రభాయువుయొక్క పరిమళ వాసన వారి గదిలోనికి వ్యాపించుచున్నది. (1) బేరి ఏసమ్మ అను ఆమె హిమాలయములలో ప్రభాయువు చెప్పగా మృగములుండు ఒక గుహయందు ప్రార్థించుటకు వెళ్ళినది. అక్కడ దుర్వాసన, పురుగులు ఉన్నందున సహించలేక ప్రభాయువా! ఈ వాసన తీసివేయుమని ప్రార్థించగా అప్పుడు ఆ గుహలోనికి మూడు దినములు మంచి పరిమళ వాసన వ్యాపించినది. పురుగులు కూడ పోయినవి. (2) రెవ. వి. సుజీవరాజు ప్రభాయువు చెప్పగా మధ్యప్రదేశ్‌లో గల బాల్‌లాగ్‌డ్ అను స్థలములో (పులి గుహ) తొంబది దినములు ఉపవాస ప్రార్థన చేసెను. అందు మృగములు ఉన్నందున దుర్వాసనతో నిండియున్నది. ప్రార్థించినందున 90 దినములు పరిమళ వాసన గృహయందు కలిగినది. ఈ రెండువేల సంవత్సరములలో లోకములోని క్రీస్తు సంఘమునందు ప్రభాయువు ఉండి ఎన్నో మహిమగల మహోపకార్యములను చేయుచున్నారు. అవి లెక్కకు మించియున్నవి. క్రీస్తుప్రభాయుని యొక్క పావనలక్షణముల పరిమళమును వెయ్యేండ్ల పరిపాలన కాలములో సర్వసృష్టి, సమస్త మానవులు పరిపూర్ణముగా అనుభావింపగలరు.

ప్రియ చదువరులారా! మీ హృదయమునందు ప్రభాయువు నివాసముండి మీ జీవితముద్వారా ఆయనయొక్క మహిమ పరిమళము అనేకులకు వ్యాపించునుగాక!

"నాకు నా ప్రియుడు ఎన్గెది ద్రాక్షావనములోని కర్పూరపు పూగుత్తులతో సమానుడు." పరమ. 1:14.

పై వచనములో ప్రియుడైన యేసు ప్రభాయువుయొక్కయు వధువు సంఘము యొక్కయు పరిమళ వాసన కలవారని వింటిమి. ఇక్కడ ప్రియుడు కర్పూరపు పూగుత్తులతో సమానుడని వధువు హయుకుచున్నది. ప్రియుని లోకములో ఉన్న విలువైన

వాటికిని, పరిమళమైన వాటికిని పోల్చుచున్నది. సృష్టికర్తయైన ప్రభువునందు సమస్తము కలిగినది గనుక ఆయన స్వరూపము సృష్టిలో ఉన్నది. వధువు సంఘము సృష్టిలోని ఆయన రూపమును చూచుచు సృష్టిలోని వాటికి ఆయనను పోల్చిచెప్పుచున్నది. పరమునకు వెళ్ళిన తరువాత అక్కడ స్థితి వేరుగా ఉండును కనుక ఆ స్థితినిబట్టి అక్కడ వర్ణించును. ప్రభువుకూడ సంఘము ఇక్కడ ఉన్నంతవరకు సృష్టిలో ఉన్నవాటిని ఎత్తి సృష్టిలోని వధువు రూపమును వర్ణించును. పరమునకు వెళ్ళి తరువాత అక్కడ ఉన్న స్థితినిబట్టి వర్ణించుచునే ఉండును.

పాలస్తీనా

1. క్షమాపణ - ఏన్గెది - యెహోషువ 15:61-63. 1సమూ. 2:1 1సమూ. 23:29వ, 24:17 2దిన. 20:2 యెహెజ్కే. 47:10)
2. ప్రేమ- ద్రాక్షావనము - యూదా జనాంగము (కీర్త. 80:8- 14 యెషయా 5:1-7 మత్త. 21:33 యోహాను 15:1).
3. చేదు - కర్పూర వృక్షము - క్రీస్తు ప్రభువు జీవితము హెబ్రీ. 5:7. పూగుత్తులు - ఫలితములు

నాకు నా ప్రియుడు:- నా కొరకు సర్వమును కలుగజేసి నా కొరకే నరుడుగా లోకమునకు వచ్చి సిలువ మరణము పొంది పునరుత్థానుడై పరమునకు వెళ్ళి అక్కడ నా కొరకు స్థలమును సిద్ధపరచి రెండవమారు వచ్చి నన్ను తీసికొని వెళ్ళి ఆయనలో నేనును, నాలో ఆయనను యుగయుగములు జీవించుదుము. ఇవన్నియు నా కొరకే చేసెను గనుక నాకు నా ప్రియుడు.

పాలెస్తీనా దేశము దైవవాగ్దాన జనమైన ఇశ్రాయేలీయుల దేశము. ఈ దేశము సర్వలోకమునకు మధ్య ఉన్నది. సర్వలోక రక్షకుడైన క్రీస్తు ప్రభువు ఈ దేశమునందు జన్మించెను.

2. ఏన్గెది:- ఈ పాలెస్తీనా దేశమందు హసన్ తామార్ అను ఏన్గెది స్థలమున్నది. ఇది మృత సముద్రమునకు సమీపమున కలదు. 2దిన. 20:2 దావీదు సౌలుచేత తరమబడుచు ఏన్గెది కొండ స్థలములలో నివాసము చేయుచుండెను. 1సమూ. 23:29 దావీదు ఏన్గెది అరణ్యము నందున్నాడని సౌలు తెలిసికొని దావీదును వెదకుటకు వచ్చెను. సౌలు దావీదు ఉన్న గుహలోనికి శంకానివర్తికై వెళ్ళెను. (మల విసర్జనకై). ఆ గుహలో దావీదు ఆయన సైన్యము ఉన్నారు. ఆ గుహలో దావీదు చేతికి సౌలు చిక్కినను చంపక విడిచిపెట్టి వస్త్రపు చెంగు కోసెను. దానికై దావీదు యెహోవాచేత అభిషేకము నొందిన నా ప్రభువైన సౌలునకు ఈ కార్యము చేయననెను. 1సమూ. 24:1-16 శత్రువైన సౌలు దావీదు చేతికి దొరికినను చంపక క్షమించి విడిచిపెట్టెను. ఈ స్థలమునందు చంపుచున్న శత్రువులను క్షమించు స్థితిని కనబరచుచున్నది.

3. ద్రాక్షావనము:- యూదాజనాంగమునకు పోల్చబడియున్నది. ఐగుప్తునుండి ఒక ద్రాక్షవల్లిని తెచ్చి పాలస్తీనాలో నాటెను. అది అన్ని స్థలములకు వ్యాపించెను. సత్తువ భూమిగల కొండమీద నా ప్రియునికొక ద్రాక్షతోట ఉండెను. యెషయా 5:1. ఈ ద్రాక్షతోట ఇశ్రాయేలీయుల వంశము సైన్యములకు అధిపతియగు యెహోవా ద్రాక్షతోట. యెషయా 5:7. ప్రభువు ద్రాక్షతోటను యూదులకు పోల్చి చెప్పెను. మత్తయి 21:33-45. ఈ జనాంగమే సర్వజనులకు రక్షణ తెచ్చిన రక్షకుడు జన్మించిన జనాంగము. దేవుని అంతరంగములోని ఆయన కార్యక్రమమును లోకమునకు బయలుపరచిన బైబిలుగ్రంథ జనము. సర్వలోకమునకు సువార్తను ప్రకటించుచు రక్షణ, మోక్షప్రవేశము కలదని అను భావములో కనబరచుచు, లోకమునకు ఉపయోగకరమైన అనేక ఉపకారములను చేయుచు పారమార్థికమైన జ్ఞానమును, ఇహలోక జ్ఞానమును, లోకమున అందించిన క్రైస్తవ సంఘస్థాపన జనము. నిరంతరము స్తోత్రార్హుడైన దేవుడు శరీరధారిగా యేసుక్రీస్తను నామమున ఈ జనాంగమునందే జన్మించెను. రోమా. 9:5. ఈ క్రీస్తే ద్రాక్షతోటయైన యూదా జనాంగమునుండి వచ్చిన ద్రాక్షవల్లి. యోహాను 15:1. ఈ ద్రాక్షవల్లినుండి ద్రాక్షారసము వచ్చెను. అనగా ఆయన పావన రక్తమే. మత్తయి 26:26-30. ఈ ద్రాక్షారసము ప్రభువుయొక్క ప్రేమను సూచించుచున్నది. ప॥గీ॥ 1:2.

ఏన్గెది అను స్థలమునందు దావీదు క్రీస్తు ప్రభువు పాపులను క్షమించిన క్షమాపణ రూపమున కనబరచెను. అందుకే క్రీస్తు ప్రభువు దావీదు కుమారుడుగా ఎంచబడెను. ద్రాక్షవనము క్రీస్తు ప్రభువు యొక్క ప్రేమను ఈ రెండింటిని క్రీస్తు ప్రభువు సిలువలో కనబరచెను. ప్రభువు పాపులను సిలువలో క్షమించుట ద్వారా ప్రేమను చూపెను. ప్రేమను బట్టియే క్షమించెను.

4. కర్పూరపు వృక్షము:- ఇది చేదుకు గుర్తు. అట్లే క్రీస్తు ప్రభువు యొక్క శ్రమచరిత్ర కర్పూరముకన్నా చేదు. ఆయన జన్మము మొదలు ఆరోహణము వరకు గల జీవితములో ఇట్టి చేదువంటి శ్రమను చూడగలము హెబ్రీ. 5:7. పరిశుద్ధుడైన దేవుడు పాపియైన నరరూపమందు జన్మించుట చేదువంటి శ్రమయైయున్నది. దేవుని అంతరంగ వాసియైన ప్రభువు జన్మించినపుడు స్థలములేక పశువుల తొట్టిలో పరుండబెట్టుటయే శ్రమ ఆయన కలుగజేసిన మరియ యోసేపులను తల్లి, తండ్రి అని పిలుచుటయే శ్రమ. పాపమానవునివలె ఆయన కలుగజేసిన యోహానువద్ద బాప్తిస్మము పొందుటయే శ్రమ. సర్వశక్తిగల దేవకుమారుడు అపవాదిచేత శోధింపబడుటయే శ్రమ. మానవునివలె పరిశుద్ధాత్మను పొందుటయే శ్రమ. ఈయన బోధలను విని ఈయన మరియమ్మ కుమారుడు కాదా! అని హీనముగా మాట్లాడబడుటయే శ్రమ. పక్షవాతరోగి పాపములను ప్రభువు క్షమింపగా పాపములు క్షమించు అధికారము ఈయనకెక్కడిది అని వారు పలుకుటయే శ్రమ. సేన

దయ్యములను వెళ్ళగొట్టినప్పుడు ఆ ప్రాంతవాసులు మా ప్రాంతమును విడిచి పొమ్మనుటయే శ్రమ. దయ్యములకు అధిపతియైన బయెల్జెబూలు వలన ఆయన దయ్యములను వెళ్ళగొట్టుచున్నాడనుటయే శ్రమ. నాలుగు దినములు సమాధిలోనున్న లాజరును ప్రభువు బ్రతికించినప్పుడు ఆయనను, లాజరును చంపనాలోచించుటయే శ్రమ. తుఫాను సమయమప్పుడు శిష్యులు ప్రభువు వారితో ఉన్నను భయపడి ప్రభువా! నశించిపోవుచున్నాము. నీకు చింతలేదా? అని పలుకుటయే శ్రమ. క్రీస్తుప్రభువు కడవరి రాత్రి శిష్యుల పాదములు కడుగుటయే శ్రమ. ఆయన శిష్యులలో ఒక్కడైన ఇస్కరియోతు యూదా ప్రభువును శత్రువులకు ఒప్పగించుటయే శ్రమ. శిష్యులందరు ప్రభువును విడిచిపెట్టి పారిపోవుటయే శ్రమ. పెద్ద శిష్యుడైన పేతురు ప్రభువును ఎరుగననుటయే శ్రమ. గెత్సేమనే తోటలో శ్రమపడుట ఆయనను పట్టుకొని నేరస్థునివలె సంకెళ్ళు వేయుట, తీర్పు చేయుట, ముండ్ల కిరీటము వేయుట, కొరడాతో కొట్టుట, అవమానపరచుట, నేరములు మోపుట సిలువవేయుట, సిలువ మోయబడుట, దాహము గొన్నప్పుడు చేదుచిరకను ఇచ్చుట, ఇట్టివి అనేకములు ఆయనకు చేదువంటి శ్రమలే. వీటన్నిటికన్నా సిలువలో ఉండి ఆయనను చంపుచున్న శత్రువులను క్షమించుమని తండ్రిని వేడుకొనుటయే ఎక్కువైన చేదు. ఆయన దాహము తీరుటకు శత్రువులు చేదు చిరకనిచ్చిరి. దానిని త్రాగుటకు ప్రభువు ఇష్టపడలేదు గాని పాపుల రక్షణ మహిమ కొరకు ఎంతటి చేదు శ్రమనైనను అనుభవించెను. కర్పూరము వలన క్రిములు నశించును. అట్లే ఈ కర్పూరవృక్షమైన క్రీస్తుప్రభువు శ్రమ మరణ పునరుత్థానము వలన కలిగిన ఫలితములే సాతానుయొక్క క్రియలను లయపరచెను 1పేతురు 2:24 1యోహాను 3:8.

కర్పూరపు పూగుత్తులు:– క్రీస్తు ప్రభువు శ్రమవలన కలిగిన ఆనందకరమైన ఫలితములే ఈ పూగుత్తులు. (ఎ) క్రీస్తు ప్రభువుయొక్క జన్మము మొదలుకొని ఆరోహణము వరకున్న ఆయన జీవితమంతటిలో మానవులకు ఇహపర సంబంధమైన ఉపయోగకరముగా నుండి వారి అంతరంగములను ఆయనతట్టు ఆకర్షించునవే ఈ పూగుత్తులు. (బి) ఆయన శ్రమలో చూచిన సహనరూపమే లోకమునకు పరిమళమిచ్చు వివిధములైన పూగుత్తులవంటివి. (సి) ఆయన శరీరమునుండి కారిన ప్రతి రక్తపుబొట్టువలన శుద్ధీకరింపబడిన విశ్వాసులే వివిధ పరిమళములు గల పుష్పగుత్తులై ఉన్నారు. ఆ రక్తపుధార వలన సర్వసృష్టికి కలిగిన ఫలములే ఈ పూగుత్తులు. రోమా 8:19–22. (డి) సిలువలో ఆయన పలికిన పలుకులే అన్ని కాలములలోను అన్ని లోకములలోను యుగాంతముల వరకును అన్ని విధములైన పరిమళమును వెదజల్లు పుష్ప సముదాయములైయున్నవి. ప్రియ చదువరీ ప్రభువు శ్రమలవలన పుష్పముల వంటి ఆనందకరమైన ఫలములు కలిగినట్లు మీ జీవితములో కలిగిన శ్రమలవలన కూడా మీకును ఇతరులకును ఆనందకరమైన అనుభవములు కలుగును గాక!

“నా ప్రియురాలా! నీవు సుందరివి. నీవు సుందరివి. నీ కన్నులు గువ్వ కన్నులు.” పరమ. 1:15.

ప్రియుడు ప్రియురాలైన వధువు సంఘముయొక్క సుందర స్థితిని కొనియాడు పలుకులివి.

నా ప్రియురాలా! ప్రభువుయొక్క ప్రేమ సంఘము యెడల అనేక రీతులుగా నున్నది. సంఘము పొరపాటులో ఉన్నప్పుడు కనికరించి క్షమించే ప్రేమ సంఘము పరిశుద్ధముగా నుండి ఆయనను ఆకర్షించినందున ముచ్చటపడి మెచ్చుకొనే ప్రేమ ఈ వచనములో చూడగలము. అందుకనే నా ప్రియురాలా అని పలుకుచుండెను. (1) వధువుసంఘము:– నీవు నాకుండగా లోకములోనిదేదియు నాకక్కరలేదు (కీర్తన. 78:25) అని ప్రభువుయొక్క తలంపుమీదనే ఉన్నది. అన్నిటికన్నా ప్రభువునే ఎక్కువ ప్రేమించుచున్నది. (2) క్రీస్తుయొక్క పావనరక్తముతో శుద్ధి చేసికొని కనీసము ఒక్క పాపమైనను లేకుండ జీవించుచున్నది. (3) ప్రభువునే హత్తుకొని దేనివలనను ఆకర్షింపబడక తన కోరికను తీర్చినా, తీర్చకపోయినా, ఆయననే విడువక ఆయనకొరకే జీవించుచున్నది. (4) సంఘము తనకు కలిగిన సమస్తమును, తనను క్రీస్తునందే ఉంచి తన ఇష్టమును ప్రభువు యొక్క ఇష్టమునకు మార్చుకొని జీవించుచున్నది. (5) సంఘము ప్రతి విషయములో ప్రభువును స్తుతించుచు సౌఖ్యమందును, కష్టమందును ఇష్టపూర్వకముగా ప్రియునియొక్క పావనలక్షణములను కొనియాడుచు కీర్తించుచున్నది. (6) వధువు సంఘము సర్వసృష్టిలో ఉన్న సమస్త అక్కరలను ప్రభువువద్దయున్న సమస్తమేళ్ళను సర్వసృష్టికి అందించుచున్నది. (7) సంఘము ప్రభువునందు ఎడతెగని సహవాసము కలిగి ఆయనను చూచుచు ఆయన స్వరమును వినుచు ప్రభువుయొక్క స్వరూపమును తన జీవితమునందు చూపుచు ఆయనను ప్రకటించుచున్నది. ఇట్టి అనుభవము కలిగిన వధువు సంఘము ఆయనకు ప్రియురాలే. ఇట్టి స్థితి కలిగినది గనుకనే నా ప్రియురాలా అని పలుకుచున్నారు

నీవు సుందరివి:– బాలలోక కన్యకకు యుక్తవయసు వచ్చినపుడు సుందరస్థితి కలుగును. అట్లే బలహీనమైన సంఘమును ప్రభువు తన రక్తముతో శుద్ధిచేసి తన వాక్కుచేత సమస్త బలహీనతలను తొలగించి బలపరచి తన పావనాత్మ తైలముతో అభిషేకించి వస్త్రములను ధరింపజేసి సిద్ధపరచినందున సుందరవతియైనది. ప్రియునిచేత ఆకర్షింపబడి తన సన్నిధియను అంతఃపురములో చేర్చబడి ప్రియుని మందనుకోరి అందుచేరి ఆయన ఛాయను (నీడను) నివసించి ఆయన ఇచ్చు మహిమ వర్తమానములను అనుభవించి ప్రియుని శ్రమయొక్క మహిమ ఎట్టిదో అనుభవములో ఎరిగి ప్రియుని నోటి ముద్దులను పొందుచు త్రియేక దేవునిచేత వరములను, ఆభరణములను ఆయన రూపలక్షణములను హారములను పొంది ఆయనయొక్క ప్రేమ రూపమును రుచి చూచి ఆయన నామముయొక్క పరిమళమును కలిగి ఆయనను కొనియాడుచు తన రొమ్మున నున్న క్రీస్తు ప్రభువు యొక్క గోపరస వాసనను ప్రజ్వలింప

జేయుచు వరుడైన క్రీస్తు ప్రభువునకు సాటియైన సౌందర్య నారీమణియైనది. సంఘము సుందరుడైన ప్రభువు కళలు కలిగియున్నందున ఆయన సంఘమును నీవు సుందరివి అనుచున్నాడు. ఈ సుందరస్థితి సంఘము భూమిపై ఉన్నప్పుడు కలిగిన సుందరస్థితి ప్రభువు రెండవమారు నీవు సుందరివి అని పలుకుచున్నాడు. ఈ సుందరస్థితి వధువు పరమునకు చేరిన తరువాత ఉన్న సుందరస్థితి. ఇహమందు శ్రమలలో అవమానములతో అప్పుడప్పుడు అపజయము కలుగుచున్నను సుందరమైనదే. వీటన్నిటిని జయించి రెండవ రాకడలో మోక్షమునకు వెళ్ళినపుడు ఇంకా సుందరమైనది. ప్రభువు ఆ సుందరస్థితిని ఎరిగి నీవు సుందరివని రెండవమారు పలుకుచున్నారు. రాజమండ్రి వద్ద ఉన్న రాఘవపురమను గ్రామమందు అచ్చాయమ్మ అను ఒక విశ్వాసి కలదు. ఆమెకు ప్రభువు ప్రత్యక్షమై అమ్మా! నిన్ను పరలోకమునకు తీసికొని వెళ్ళెదననిచెప్పి ఆమె ఆత్మను ప్రభువు తీసికొని వెళ్ళెను. మోక్షమందున్న సమస్తమును చూపించి మరల తీసికొని వచ్చుచుండగా ప్రభువు ఆ విశ్వాసిని, అమ్మా! పరలోకము బాగున్నదా! అని అడిగెను. అపుడా విశ్వాసి, ప్రభువా! బాగున్నది అని సమాధానము చెప్పెను. అప్పుడు ప్రభువు అమ్మా! ఇప్పటికంటె నా రెండవరాకడ కాలమందు ఇంకా అందముగా నుండును అని చెప్పెను. పెండ్లికుమార్తె కొరకు అలంకరింపబడిన పరలోకమే ఆమె చూచినప్పటికంటె రెండవ రాకడ కాలమందు ఎక్కువైన సుందరమైన ప్రభువుయొక్క స్వరూపము కలిగిన పెండ్లికుమార్తె ఇహమందు కలిగిన సుందరస్థితికంటె పరమందు ఇంకా సుందరముగా ఉండునని గ్రహించు కొనుచున్నాము. అందుకని ప్రభువు నీవు సుందరివని రెండవ మారు పలికెను. ఒకమారు పలికిన దానికన్నా రెండవమారు సుందరివని పలికినపుడు ఇంకా ఎక్కువైన సుందరస్థితి గలదని ఆ పలుకువల్ల అర్ధమగుచున్నది. పరిశుద్ధురాలును సుందరవతియునైన రిబ్కాకు అబ్రాహాము ఇంటనుండి తెచ్చిన కొన్ని వస్త్రములను ఆభరణములను ఎలియాజరు దొరికింపజేసినందున సుందరవతి అయినది. అనేక వస్త్రములు అనేక ఆభరణములుగల మహారాజైన అబ్రాహాము ఇంటనున్న రాజకుమారియైన శారా గుడారములో రిబ్కా వరుడైన ఇస్సాకుతో నివసించినప్పుడున్న సౌందర్యమును వర్ణింపలేము. అట్లే వధువు సంఘము ఇహమందు సుందరవతియైన పరమందు ఇంకా సుందరవతి గదా! అందుకనే ప్రభువు రెండవమారు నీవు సుందరివి అని పలికెను.

గువ్వ (పావురము):

పక్షులయొక్క నేత్రములన్నిటిలో గువ్వ నేత్రములు చక్కనివి, నిర్మలమైనవి, శాంతము గలవి. అసలు భాషయందు వీటికి రెండు పదములు వాడిరి. తెల్లని గువ్వ అని (ఆది 15:9) పావురమనియు (ఆది 8:8) తెనిగించిరి. గువ్వలను పావురములను యజ్ఞమునకు వాడిరి. (లూకా 22:24) పరమగీతా యందు సొగసైన కన్యకు గువ్వను అలంకార నామముగా వాడిరి. (1) సృష్టిలోని పావురము (2)

పరిశుద్ధాత్మ పావురము (మత్తయి 3:16) (3) వధువు సంఘమనే పావురము (పరమ 6:9) అనగా సంఘము పరిశుద్ధాత్మతో నింపబడి పరిశుద్ధాత్మ యొక్క వరములు లక్షణములు కలిగి ప్రభువుయొక్క పరిపూర్ణ స్వరూపమును కలిగినది. పావురము పరిశుద్ధతకు సూచన. పరిశుద్ధతను బట్టియే సంఘము సుందరమైనది. నోవహు నావలోని పావురము వెలుపలికివెళ్ళి ఒలీవ ఆకును తెచ్చుటవలన నోవహు వరద తగ్గెనని గుర్తించెను. అట్లే పరిశుద్ధాత్మ పావురము సంఘ నావలోనికి అనేక వరములను వర్తమానములను తెచ్చుట వలన ప్రభువుయొక్క రెండవ రాకడ సమీపమని తెలియుచున్నది. పరిశుద్ధాత్మయొక్క నింపుదల సంఘము కలిగియున్నందున సుందర వధువుగా సిద్ధపడగలదు. ప్రభువుయొక్క రెండవ రాకడ సూచనలను గుర్తింపగలదు. సంఘము విద్యతోను, లోకజ్ఞానముతోను, ధనముతోను, నింపబడుచున్నది. గాని దేవుని ఆత్మతో నింపబడుటలేదు. అందుకనే సంఘమునందు జీవములేక ఆత్మీయ వరములు, ఫలములు కనబడుటలేదు. మొదట సంఘమునకు మార్పులేనిదే పరిశుద్ధాత్మ నింపుదల ఎట్లు కలుగును? పరిశుద్ధాత్మ పావురమును కలిగిన వధువు సంఘము ప్రభువుయొక్క రెండవ రాకడలో పావురమువలె పరమునకు ఎగిరి వెళ్ళును. పరిశుద్ధాత్మ లేనిదే రాకకొరకు సిద్ధపడుట ఎట్లు? రాకడలో వెళ్ళుట ఎట్లు? గనుక సంఘము తప్పక పరిశుద్ధాత్మను పొందవలెను. భక్తుడైన బేతాళ జానుగారు పరిశుద్ధాత్మను పొందుట అన్నిటికన్నా ప్రబలంబైన మేలిట (ఆంధ్రక్రైస్తవ కీర్తనలు - పాట నెం. 243) అని వ్రాసెను. పరిశుద్ధాత్మ లేనిదే సంఘమునకు కన్నులు లేవు. పరిశుద్ధాత్మ పావురము లేనిదే సంఘమునకు కన్నులు లేవు.

కన్నులు:- 1. శరీర కన్నులు కలవారు సృష్టిలోని సమస్తమును చూడగలరు. 2. ఆత్మీయ కన్నులు గలవారు పరలోకమును, ప్రభువును, దూతలను, పరిశుద్ధులను, అన్ని లోకములను, అన్నిటిని చూడగలరు. నీ దేహమునకు దీపమే కన్నే గనుక నీ కన్ను తేటగా ఉండిన యెడల నీ దేహమంతయు వెలుగుమయమై ఉండును (మత్త. 6:22-26). దేహము సంఘము దేహమునకు కలిగిన కన్ను దైవ ప్రత్యక్షత. దైవ ప్రత్యక్షత అనే దృష్టిలేని ఎడల సంఘమంతయు చీకటిమయమై యుండును. క్రైస్తవ సంఘము ఆది అపోస్తలులకు కలిగిన దైవ ప్రత్యక్షతలను దృష్టి పోగొట్టుకొన్నందున అనేక రకమువలన విభేదములు గల సిద్ధాంతములు సంఘములో ప్రవేశించినవి. దైవప్రత్యక్షత ఉన్న యెడల సంఘము వెలుగు మయమై ఉండును. మనకాలమైన లవొదికయ సంఘస్థితిని చూచినప్పుడు సంఘమునకు దైవప్రత్యక్షత అను కన్నులు లేనందున ప్రభువు ఆ సంఘమును దౌర్భాగ్యుడవును, దిక్కుమాలినవాడవును, దరిద్రుడవును, గ్రుడ్డివాడవును, దిగంబరుడవై ఉన్నావని ఎరుగక నేను ధనవంతుడను ధనవృద్ధి చేసికొనుచున్నాను అని చెప్పుకొనుచున్నావు (ప్రక 3:17) అనెను. ప్రస్తుత కాల సంఘము ఆత్మీయ స్థితిలో ఉండవలసినవి లేకపోయినను అన్నియు కలిగి ఉన్నానని తృప్తిపడుచున్నది. కారణమేమనగా తనను, తన దేవునిని, ఆయన ఇచ్చు

ఊవులకును చూడగలిగిన కన్నులు లేనందున అన్నీ కలిగి ఉన్నానని తృప్తిపడుచున్నది. అందుకనే ప్రభువు ఇచ్చు ఆత్మీయ ఊవులను కలిగి ఉండవలెనన్న దైవప్రత్యక్షత అనే కన్ను కావలెను. అందుకే ప్రభువు సంఘమును, నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుకను నా వద్ద కొనుమని నీకు బుద్ధి చెప్పుచున్నాను'' అని పలుకుచుండెను (ప్రకటన 3:18) గనుక సంఘమునకు దైవ ప్రత్యక్షత అను దృష్టిలేనిచో సుందర వధువుగా సిద్ధపడుట కష్టము. ప్రవక్తయైన మోషే సృష్టి ఆదినుండి తన కాలము వరకు, తాను ఎరుగని సంగతులు వ్రాయుటకు దైవ ప్రత్యక్షత అనే కన్నే కారణము. ప్రవక్తలందరికిని ఈ దైవప్రత్యక్షతయను కన్ను గలదు. యోహాను ఆత్మవశుడై పత్మసు ద్వీపమందు ప్రభువుయొక్క స్వరూప్యమంతటిని చూచెను. సంఘములయొక్క స్వరూపమును చూచెను. పరమందున్న సమస్తమును, భూమిమీద ఉన్న సమస్తమును, పాతాళమందున్న సమస్తమును చూచెను. ప్రకటన గ్రంథమంతటిని తన ప్రత్యక్షతలో చూచి వ్రాసెను (ప్రక. 1:11). సంఘమునకు కన్నులు పరిశుద్ధాత్మ ఇచ్చు ప్రత్యక్షత వధువు సంఘము కన్నులు గలదై సుందర స్థితిని సంపాదించుకొన్నందున ప్రియుడు అయిన ప్రభువు ప్రియురాలైన సంఘమును గువ్వ కన్నులవంటి కన్నులు కలిగినదానవు గనుకనే సుందరముగా నున్నావు అని పలుకుచున్నట్లున్నది. గాన చదువరులు పరిశుద్ధాత్మను కలిగి పరిశుద్ధాత్మ ఇచ్చు దైవ ప్రత్యక్షతగల కన్నులు కలిగి ప్రభువునకు ఆకర్షణీయమైన సుందరస్థితిని సంపాదించుకొందురు గాక! తెలివిని గల్గించు – నన్ను దివ్వెగ వెలిగించు నీ కలిగిన భాగ్యము లన్నిటిని నా – కంటికి చూపించు.

"నా ప్రియుడా! నీవు సుందరుడవు. అతి మనోహరుడవు మన శయనస్థానము పచ్చనిచోటు మన మందిరములు దూలములు దేవదారు మ్రానులు మన వాసములు సరళ మ్రానులు." ప॥గీ॥ 1:16.

ఈ వచనమునందు వధువు పలుకుచున్న పలుకులున్నవి. ఈ అధ్యాయమునకు ఈ వచనము చివరిది. ఈ అధ్యాయారంభమున అంతమున కూడ వధువు వరునితో పలుకు మాటలున్నవి. ఈ అధ్యాయ మంతటిలోను వరుని పలుకులకంటె వధువు పలుకులే ఎక్కువ గలవు.

(1) నా ప్రియుడా:– సంఘము ప్రభువును నా ప్రియుడా! అని సంబోధించుచున్నది. సంఘమునకు ప్రభువు ప్రియుడే. ఎందుకనగా సమస్త సృష్టిని కలుగజేసినందునను, ప్రియురాలియొక్క అపరాధమును పరిహారము చేసి, తన దివ్యస్వరూపమునకు మార్చుట కొరకై దైవత్వమును విడిచి మనిషిగా లోకమందు జన్మించి చేయవలసిన పనులన్నియును చేసి, తన ప్రాణమును సంఘము కొరకు పెట్టినందునను, తన పావనాత్మను పంపి, సంఘమును వధువుయొక్క రూపమునకు మార్చి రెండవమారు వచ్చి నిరంతరము తనతో ఉండుటకై తీసికొని వెళ్ళుటకు

చేయవలసిన కార్యము లన్నియు చేసినందునను, ఇహమందును, పరమందును సంఘము కొరకు ఆయన చేసిన సర్వకార్యములను వధువు ఎరుగును గనుకను సంఘము ప్రభువును నా ప్రియుడని పలుకుచున్నది.

(2) నీవు సుందరుడవు:– అని పలుకుటలో ప్రియునియొక్క సుందర స్థితి ఎరుగను గనుకనే సుందరుడవని పలుకుచున్నది. ప్రభువుయొక్క పలుకులు, క్రియలు ఆయన చూపిన ప్రేమ, ఆయన స్వరూపము, ఆయన దైవత్వము, మానవత్వము కూడ సుందరమైనవే దైవరూపియై తండ్రి రొమ్మునను న్న, మానవరూపియై మరియ గర్భములందున్నను, పొత్తిగుడ్డల మధ్యనున్నను సుందరుడే. బాలుడై పండితులమధ్య ఉన్నప్పుడు, మనుష్యులకు మాదిరిగా యోహానుచేత బాప్తిస్మము పొందినప్పుడు ఆత్మపూర్ణుడై అపవాదిచేత శోధింపబడినప్పుడు, సేవకాలమంతటిలో ప్రతి కార్యమప్పుడు, సిలువలో ఆయన కబరచిన ప్రేమ, సహనము అప్పుడు ఆయన మరణ, పునరుత్థాన, ఆరోహణ రాకకాలము అప్పుడును సుందరుడే. ఆయన వధువునకిచ్చిన వరములు, ఆభరణములు వస్త్రములు, నివాసము, సహవాసము అన్నియు సుందరములే. సొలొమోను రాజ్యము యొక్క వైభవస్థితినిగూర్చి విని, సంతోషించి వచ్చి చూచి, తాను విన్నదానికన్నా మిన్నయైన సౌందర్యస్థితి ఉన్నదని షేబాదేశపు రాణి (1రాజులు 10:7) లో పలికినట్లు భూమిమీదనున్న వధువు. ఆ మహిమ పురమైన నూతన యెరూషలేమునకు వెళ్ళి సొలొమోను రాజును మించిన రారాజైన క్రీస్తునకు కలిగిన సౌందర్యము, ఆయన రాజ్యముయొక్క ఔన్నత్య స్థితిని చూచి ఎంతగా కొనియాడునో వర్ణించలేము.

(3) అతి మనోహరుడవు:– సుందరుడైన ప్రభువు వధువు కొరకు సృజించి, సంపాదించి ఇచ్చిన సమస్త మహిమ ఈవులకంటె ప్రియుడైన క్రీస్తే వధువునకు అతిమనోహరుడై ఉన్నాడు. క్రీస్తు ప్రభువుతో సహవాసము చేసి, క్రీస్తు ప్రభువు ప్రియుడు అని గమనింపగలవారి అంతస్థుకన్న నా ప్రియుడు అని గమనింపగలవారి అంతస్థు ఎక్కువ. నా ప్రియుడు అనువారికంటె నా ప్రాణప్రియుడు అని గమనింపగలవారి అంతస్థు ఇంకా ఎక్కువైనది. వీరికన్నా ఎక్కువ అంతస్థుగల వారెవరనగా ప్రియునితో సహవాసము గలిగి ఆయన సుందర రూపమును గమనించ గలిగినవారే. ఆయన సుందర రూపముకన్నా మనోహరుడు అని గమనించగలవారి అంతస్థు ఇంకా ఎక్కువైనది. మనోహరుడు అని గమనింపగలవారి అంతస్తుకంటె అతిమనోహరుడు అని గమనించగలిగిన వారి అంతస్తు అయియున్నది. ఇట్టి ఉన్నత అంతస్థుల గూర్చి గనుకనే (సంఘము) ప్రభువును అతిమనోహరుడవని చెప్పుచున్నది.

(4) మన శయనస్థానము:– అనగా (విశ్వాసి) ప్రభువుతో సహవాసము కలిగి ఉన్నచోటు. ఇదివరకు వచనములో నీవు నీవు అని పలికినవారు ఇక్కడ మన అని పలుకుటలో ఇద్దరు ఒక్కరుగానే ఏకమై యున్నట్లు కనబడుచున్నది. యాకోబుయొక్క ప్రాణము బెన్యామీను ప్రాణముతో పెనవేసుకొని ఉన్నది ఆది. 44:31. దావీదు హృదయముతో యోనాతాను హృదయము కలిసిపోయెను. 1సమూ.

18:1. వీనినిబట్టి చూడగా ఇద్దరు వేరు వేరై ఉన్నను ఒక్కరుగానే ఉన్నట్లు తెలియుచున్నది. అదే ఏకత్వము. (1) భూమిమీద విశ్వాసి లేక సంఘము ప్రభువుతో ప్రభువు సంఘముతో సహవాసము కలిగి ప్రభువుయొక్క స్వరూపమును సంఘము సంపాదించుకొనుచోటే సన్నిధి. అనగా దైవసన్నిధి యను సహవాసపు చోటు. (2) రూపాంతరపు చోటే సహవాసపు చోటు, క్రీస్తు నందు పరలోక సంఘమునుండి వచ్చిన మోషే, ఏలియాలును, భూలోకపు సంఘమునుండి వచ్చిన పేతురు, యాకోబు, యోహానులు క్రీస్తునందు కూసికొనినచోటే రూపాంతరపు చోటు. (3) మేడగదిలో ప్రవక్తయైన ఏలియా జీవములేని బాలునిపై పండుకొనగా వెట్టకలిగి జీవములేని బాలుడు జీవించెను అదే సన్నిధి సహవాసపు చోటు. అట్లే ప్రవక్తలు, సంఘములోని విశ్వాసులతో సహవాసము చేసినప్పుడు ఆ భక్తులయొక్క అనుభవము, శక్తి విశ్వాసులకు కూడ కలుగును. (4) హనోకు దేవునితోను, దేవుడు హనోకుతోను భూమిపై సహవాసము చేసి చేసి హనోకు యొక్క స్థితి పరిపూర్ణమైనప్పుడు దేవుడు హనోకును పరమునకు తీసికొని వెళ్ళినట్టు వరుడైన ప్రభువు వధువైన సంఘముతో భూమిమీద సహవాసము చేసి చేసి సంఘమునకు ఆయనయొక్క రూపము వచ్చినప్పుడు ఆయనతో నిత్యము ఉండుటకు రెండవమారు వచ్చి మధ్యాకాశములో సంఘమును కలిసికొని పైనున్న నూతన యెరూషలేమునకు కొనిపోవును. ప్రభువు సంఘము కలిసికొనిన ఆ మధ్యాకాశమే ఒక సహవాసపు చోటు. నిత్యము సహవాసము గలిగి ఉండే చోటే పరలోకపు యెరూషలేము.

(5) పచ్చనిచోటు:– ఇది జీవముగల చోటు. దైవ సహవాసము గల ప్రతిచోటు జీవము గల చోటే. ఆదిలో దేవుడు ఆదాము, హవ్వలు సహవాసము చేసిన చోటైన ఏదేను వనము పచ్చనిచోటే. అనగా జీవముగల చోటే. దేవునియొక్క ఆ మహిమగల జీవము ప్రతిచోటను కనబడుచున్నది. అది సుందరమైనది. ఆదాము హవ్వలు దైవాజ్ఞను మీరి మరణపాత్రులై భీతి గలిగి ఉన్నప్పుడు, దేవుడు వారిని దర్శించి మిమ్మును రక్షించెదను అను జీవ వాగ్దానము చేసెను. అదే వారు జీవించుటకు ప్రారంభపు చోటై ఉన్నది. ఈ రీతిని ఆదినుండి అంతము వరకు దేవుడు ఎన్నిమారులు భూమిపై నరులకు ప్రత్యక్షమైన అన్నిమారులు తన జీవమును లోకమునకు సంఘమునకు ఇచ్చుచునే ఉన్నారు. ప్రభువు తన సంఘమును నిత్య జీవములోనికి తీసికొని వెళ్ళుటకు మధ్యాకాశము లోనికి వచ్చును. అదే నిత్య జీవములకు ప్రారంభపు చోటు. నిత్య జీవముగల ఆ నూతన యెరూషలేము యొక్క సౌందర్యస్థితిని మనము వర్ణించలేము. దేవునియొక్క నివాసము నరులతో కూడ ఉన్నది. ఆయన వారితో కాపురముండును. ప్రకటన. 21:3. ఇదే క్రీస్తుప్రభువు వెయ్యేండ్లు తన సంఘముతో పరిపాలన చేయుకాలము. అప్పుడు సృష్టికి ఎంత జీవము, ఎంత సుందరము, ఎంత మహిమ? మన సహవాసము పచ్చని చోటని వధువు పలికిన సుందర స్థితి ఇక్కడే కనబడుచున్నది.

(6) మన మందిరములు:– దేవుడు, మనిషి కలిసికొను చోటే మందిరము. దేవుడు మనిషికి ఇచ్చే ఈవులను పుచ్చుకొనే చోటు, మనిషి తన అక్కరలను దేవుతో

చెప్పుకొని దేవునికి తన కృతజ్ఞతను కనబరచుచోటే మందిరము, మందిరము దేవునిది మనిషిది గనుక మన మందిరములు అని చెప్పుచున్నది. (1) సృష్టి మానవ నివాసము, మానవాంతరంగము దేవుని నివాసము. (2) విశ్వాసియొక్క గృహమే దేవమందిరము. ఉదయ సాయంకాలములయందు కుటుంబమందరు కలిసి దేవుని ఆరాధించు మందిరమై ఉన్నది. (3) సంఘము కొరకై ఉన్న ఆలయము. సంఘ కార్యములన్నియు జరిగించుటకును, ప్రతి ఆదివారము, ఆరాధన చేయుటకును ఉన్న మందిరము. (4) దైవ సన్నిధిపరులు దేవునితో ప్రతి దినము సహవాసముచేయు స్థలము మరియొక మందిరము. (5) పరలోకపు దేవమందిరము. దావీదు చెప్పినట్లు నేను చిరకాలము యెహోవా మందిరము నివాసము చేయుదును అని అనుచున్నాడు. 1947వ సంవత్సరము నుండి యూదులు పాలెస్తీనా దేశము చేరుకొని రాజ్యమును స్థాపించుకొని, పట్టణములను కట్టుకొని హులవిధములైన గొప్ప కార్యములను జరిగించుచున్నారు. సొలొమోను కట్టిన మందిరములాంటి మందిరము వీరు కట్టుటకు సిద్ధపడుచున్నారు. ప్రభువుయొక్క రెండవ రాకడకు ముందు వీరు చేయవలసిన పనులన్నియు చేయుదురు. వీరి పనులన్నియు ప్రభువుయొక్క రెండవ రాకడకు సూచనయై ఉన్నది.

6. ప్రభువు సంఘముతో కలిసి భూమిమీద పరిపాలన చేయుటకు వచ్చినప్పుడు ప్రభువు రాజుగాను, ప్రధాన యాజకుడుగాను ఉండును. ప్రధాన యాజకుడైన ప్రభువే ఆరాధన చేయును. ప్రతి దినము ఆరాధన చేయును. ప్రపంచములోని అనేకులు అనుదినము ఈ ఆరాధనలో పాలు పొందుచుందురు. ఈ వెయ్యేండ్లు ఆరాధనచేయు మందిరమే మరియొక మందిరమైయున్నది.

7. దేవుడే అసలైన మందిరమై యున్నాడు ప్రకటన 21:22 సర్వాధికారియైన దేవుడగు ప్రభువును గొర్రెపిల్లయు దానికి దేవాలయమై యున్నారు.

7. దూలములు దేవదారు మ్రానులు:- దేవదారు మ్రానులు పాలస్తీనాలోని లెబానోను ప్రాంతమందు దొరుకును. ఒక్కొక్కదాని పొడవు 72 అడుగులు మొదలు 7 అడుగులు వరకు చివర 2 అడుగులు, అనగా బలమైనవి, పొడుగైనవి, అందమైనవి. శాశ్వతముండునవియునైయున్నవి. 1రాజులు 5:6.

8. మన వాసములు సరళపు మ్రానులు:- 1రాజులు 5:8 6:15 యెహెజ్కేలు 31:3-9. వీటిచేతనే సొలొమోను దేవాలయమును, తన నగరులను కట్టించెను. ఇవి చాలా అందమైనవని బైబిలునందు చూచుచున్నాము. మందిరములకు వాసములకు వీటిని ఎందుకు పోల్చి చెప్పియున్నారనగా దేవుని మందిరము శాశ్వతముగా ఉండేది. ఎదరికన్నా సరిపడునంతటి విశాలమైనది. మరియు అందమైన వాటన్నిటిని మించిన అందముగలది. బలకరమైనదియునై ఉన్నది.

ప్రియ చదువరులారా! ప్రియుడైన క్రీస్తుతో సహవాసము చేసి సుందరుడైన క్రీస్తుయొక్క రూపమును సంపాదించుకొని ప్రభువునకు మీరు, మీకు ప్రభువు మనోహరమైన మహిమగలవారుగా నుందురుగాక! మరనాత.

2వ అధ్యాయము

"నేను షారోను పొలములో పూయు పుష్పము వంటిదానను లోయలలో పుట్టు పద్మమువంటిదానను" ప.గీ.2:1.

పై అధ్యాయమునందుగల ప్రియుని నోటి ముద్దుల వలన ఆయన ప్రేమా మాధుర్యమును ఎరిగి ఈ అధ్యాయములోని అనుభవానందమును కలిగి ప్రియుని సహవాసమునందు పెరిగి ఆ సహవాసము వలన కలిగిన రూపమును చూపుచు ఈ వచనమునందు వధువు సంఘము ప్రియునిగాని, ఇతరులనుగాని సంబోధించకుండ తనయొక్క స్వానుభవమును చెప్పుకొనుచున్నది.

1. షారోను పొలము:- ఇది కైసరయకును యొప్పేకును మధ్య ఉన్న భూభాగము. ఇది పచ్చిక మైదాన మగుటచేత దావీదు మహారాజు తన మందలను షారోనీయుడైన షిత్రయి వశమున ఉంచెను. 1దిన. 27:29. దావీదు కాలములో విస్తారమైన పచ్చిక ఉన్నందున ఆయన పశువులను ఇక్కడ మేపుచుండిరి. (యెషయా 65:10). ఈ పచ్చికను సాదృశ్యముగా ఎత్తుకొని దావీదు మహారాజు యెహోవా దేవుడే కాపరి అనియు, ప్రజలు గొర్రెలు అనియు సకల సదుపాయములకు ఏ కొదువయు లేనదనియు, గాఢాంధకారపు లోయవంటి కష్టములున్నను దేవుడే తోడై యున్నాడనియు తెలియజేయు సామాన్య జీవితమును గూర్చియు దేవుని నీతిమార్గమందు జీవించు వారికి కలిగిన ఆత్మీయ జీవితానుభవమును గురించియు, ఇహ జీవితమును విడిచిన తరువాత మహిమ జీవితము యొక్క స్థితిని గూర్చియు కీర్తనల గ్రంథము 23వ అధ్యాయమునందు వ్రాసెను. సొలొమోను రాజు కాలములో షారోను పొలములో చక్కనైన పుష్పములున్నట్లు పరమగీతమునందు వ్రాసెను. ఇది సారవంతమైన భూమి. నీరు ఎక్కువగాను, తగినంత సూర్యరశ్మి ఉండుట వలన విస్తారమైన పుష్పములు గల షారోను పొలము. ఇచ్చట గులాబి పుష్పములు మెండుగా ఉన్నవి. సొలొమోను రాజునకును, ఆయన భార్యలకును ఈ పుష్పములన్న ఎక్కువ ఇష్టము. లోకమంతటిలో ఉన్న పుష్పము అన్నిటికంటె ఇశ్రాయేలీయులు వాగ్దాన దేశమైన పాలు తేనెలు ప్రవహించే పాలస్తీనాలోని పుష్పములు ఇంకా సుందరమైనవి. వీటికంటె అతి శ్రేష్టమైనవి సుందరమైనవి షారోను పొలములో పూయు పుష్పములు యెషయా 35:1-2. లోకములో అనేక మతములు ఉన్నవి. వాటిలో శ్రేష్టమైనది క్రైస్తవ మతము. క్రైస్తవ సంఘములో అతి శ్రేష్టమైనది, ఉన్నత అంతస్తు గలది వధువు సంఘము. సొలొమోను మహారాజు లోకస్థితిని, పారమార్థిక స్థితిని ఎరిగిన దైవజ్ఞాని గనుక లోకములో ఉన్న పుష్పములలో శ్రేష్టమైనది షారోను పుష్పమనియు, పారమార్థిక స్థితిలో శ్రేష్టమైనది వధువు సంఘమనియు ఆ జ్ఞాని ఎరిగి షారోను పుష్పమును వధువు సంఘమునకు సరిపోల్చి వ్రాసెను.

దావీదు కాలమందు షారోను పొలములో పచ్చిక విస్తారముగా ఉన్నట్లు గత కాల సంఘ జీవితస్థితి పచ్చికకు పోల్చబడాలనది. సొలొమోను కాలమందు షారోను పొలములో పుష్పములు విస్తారముగా ఉన్నట్లు క్రీస్తు ప్రభువుని రాకకాలమైన మనకాలమందు షారోను పుష్పములవంటి వధువు సంఘ విశ్వాసులు విస్తారము.

2. షారోను పుష్పము:- సూర్యుడు లేనిదే సృష్టి లేదు సృష్టికి సౌందర్యము లేదు. పుష్పములకు రంగులును లేవు అట్లే క్రీస్తుప్రభువు లేనియెడల సంఘములేదు. సంఘముయొక్క సుందర స్థితిలేదు. సంఘముయొక్క వధువు అంతస్తు లేదు. పుష్పమునకును సూర్యునికి సంబంధ మున్నట్లు వధువు సంఘమునకును, నీతి సూర్యుడైన క్రీస్తునకును సంబంధము కలదు. గనుకనే వధువు సంఘమును పుష్పమునకు పోల్చి వ్రాసెను.

(1) సూర్యకాంతి తీక్షణముగా పుష్పముమీద పడుచున్నది. పుష్పము దీక్షతో సూర్యకాంతిని అందుకొనుచున్నది. ఈ స్థితి సూర్యునికిని పుష్పమునకును కలిగిన సహవాసమును తెలియజేయుచున్నది. అట్లే క్రీస్తునకును వధువు సంఘమునకును గల సహవాసమును తెలియజేయుటకే వధువు సంఘము పుష్పమునకు పోల్చబడాలనది.

(2) సూర్యునిలోని రకరకములైన రంగులను పుష్పము తీసికొని సూర్యునియొక్క కాంతి, కళను చూసినట్లుగా నీతి సూర్యునిలోని పావనలక్షణములను వధువు సంఘము తనలో అద్దుకొని నీతి సూర్యుని రూపమును, కళను లోకమునకు చూపును. గనుకనే వధువు సంఘము పుష్పమునకు పోల్చబడాలనది.

(3) వాడల పొడుకానున్న పుష్పము సూర్యునినుండల తెచ్చుకొన్న రంగుల వాలన అందరి కన్నులకు సుందరముగా కనబడాలన యెడల నిత్యము ప్రకాశించు మహిమలక్షణ రూపము నీతి సూర్యుడైన క్రీస్తు ప్రభువునుండల తెచ్చుకొన్న వధువు సంఘముయొక్క సౌందర్యము ఎంత ఉన్నతమైనదో ఎవరు వర్ణింపగలరు?

(4) రకరకములైన పుష్పములు నరుల దృష్టిని ఆకర్షించినట్లుగా క్రీస్తు ప్రభువునుండల వధువు సంఘము తెచ్చుకొన్న పరిశుద్ధలక్షణమును బట్టి క్రీస్తుప్రభువును, దూతలును, పరిశుద్ధులును సృష్టిని ఆకర్షించును.

(5) వివిధ వర్ణములుగల పుష్ప వనమున్నట్లుగా, రకరకములైన మహిమాంతస్తుగల విశ్వాసులనే పుష్పములే ఈ వధువు సంఘ పుష్ప వనము.

(6) సూర్యునికిని పుష్పమునకును ఎట్టి సంబంధమున్నదో! లోకములో పెరిగిన సంఘ వధువు నీతి సూర్యుడైన క్రీస్తు ప్రభువునకును, వధువు సంఘమునకు గల పైన చెప్పబడాలన అంతరంగ అనుభవములను చూపుటకే "నేను షారోను పొలములో పూయు పుష్పమువంటి దానను" అని పలికెను.

లోయలోని పద్మము కాపుదల గలది గనుక ఏదియు ఆ పద్మమును పాడుచేయలేదు. అట్లే వధువు సంఘ స్థితి గలవారిని ఏ శ్రమయైన, ఏ హింసయైన, ఏ కష్టమైన, ఏ శత్రువైనా పాడుచేయలేవు. ప్రతి విధమైన శ్రమవారికి సంపదగానే

ఉండును. అదే వధువు సంఘము యొక్క అనుభవమును, అంతస్తునునై యుండును. లోయలోని పద్మము అందరికి కనబడదు అట్లే వధువు సంఘ స్థితి అనేకులకు అర్థము కాదు. లోకములో వధువు సంఘ అంతస్తుగల విశ్వాసులు బహిరంగమునకు కనబడరు వారు "మాకు నిలువరమైన పట్టణము ఇక్కడలేదు" పరలోకమే మా స్థిరమైన స్వాస్థ్యమని పలుకుదురు.

లోయలోని పద్మముయొక్క పరిమళము వ్యాపించినట్లు వధువు సంఘముయొక్క పరిమళ సువాసన శ్రమలోను, సేవలోను, పరిచర్యలోను, ప్రార్థనలోను, ఓరిమి, సహవాసములలోను వ్యాపించును. లోయ అనగా శ్రమజీవితము. ఆ శ్రమానుభవములో నుండులయే వధువుయొక్కస్థితి వచ్చును. దావీదు మహారాజు గాఢాంధకారపు లోయవంటి శ్రమలోనికి వెళ్ళి గొప్ప ధ్యానమును, గానమును, జయమును సంపాదించెను. రాబోవు దేవరాజ్యమునకు ముంగుర్తు అయిన రాజ్యపరిపాలన చేసెను. పరమందున్న దేవాలయముయొక్క రూపమును భూమి మీదకు దించెను. 1దిన. 29:18. రారాజైన క్రీస్తు ప్రభువునకు తండ్రిగా ఎంచబడినాడు. శ్రమలో ఉన్నవారికి గల గొప్ప ఆదరణగల కీర్తనలు వ్రాసెను. అట్లే వధువు సంఘ శ్రమకూడ పరలోకరాజ్య రూపమును లోకమునకు చూపును. శ్రీ. యం. దేవదాసు అయ్యగారు వారికి కలిగిన ప్రతి శ్రమలోను పారమార్థికమైన నూతనానుభవమును కనబరచేవారు. ఇట్టి అనుభవములను చూడవలెనంటే ఆయన బోధలలోను, కీర్తనలలోను మీరు చూడగలరు. లోయలోని పద్మము రైతు కోయునట్లు క్రీస్తు ప్రభువు లోయలోని పద్మమువంటి సంఘమును పరమునకు తీసికొనిపోవును.

ప్రియ చదువరీ! షారోను పొలములో పూయు పుష్పమువలె ఉండవలెనని నీతి సూర్యునియొక్క సన్నిధిలో దీక్షతో కనిపెట్టుము ఇట్టి దీవెన మీకు కలుగును గాక!

"బలురక్కసి చెట్లలో వల్లీ పద్మము కనబడునట్లు స్త్రీలలో నా ప్రియురాలు కనబడుచున్నది." పరమ. 2:2.

పై వచనములో వధువు సంఘము తన స్వవిషయమును చెప్పుకొనుచున్నది. ఈ వచనములో ప్రియుడైన ప్రభువు ప్రియురాలైన తన సంఘమును వల్లీ పద్మమునకు పోల్చి చెప్పుచున్నారు.

1. వల్లీ పద్మము అనగా లిల్లీ పుష్పము. ఇవి అనేక రంగులలో కలవు. ఇవి అన్నియు ఒకదానిని మించిన అందముతో మరియొకటి ఉండును. వీటన్నిటిలో తెలుపు లిల్లీ పుష్పము మహా సుందరమైనది. దాని తెలుపు వర్ణింప వీలుకానిది. తెలుపు పరిశుద్ధతకు గుర్తు. ఈ తెలుపును క్రీస్తు ప్రభువు రూపాంతరమప్పుడు ఆయన వస్త్రములు ప్రకాశమానమైనవియు, మిగుల తెల్లనివియు ఆయెను. లోకమందలి ఏ చాకలియు అంత తెల్లగా చలువ చేయలేడు. మార్కు 9:3 వధువు సంఘము లిల్లీ పుష్పమునకు పోల్చబడినది. అనగా అంత తెల్లనిది, పరిశుద్ధమైనది అని తెలియు

లిల్లీ పుష్పముయొక్క తెలుపు సుందరస్థితి మనకు అర్థమగును. అయితే వధువు యొక్క తెలుపు సుందరము మనకు తెలియదుగాని అది ప్రభువునకే తెలియును. ఆదాము హవ్వలయొక్క ప్రకాశమైనమైన మహిమ వస్త్రము యొక్క స్థితి పాపపతనము తరువాత వచ్చిన వారమైన మనకు అర్థముకాదు. కనుక మనకు అర్థమగునట్లు తెలియజేయుటకే ప్రభువు సృష్టిలోని వాటికి పోల్చి పలుకుచుండలిరి. ఎంత పోల్చి చెప్పినను ఇక్కడ అర్థమగుట చాలా కష్టము. అట్టి మహిమ, కాంతిగల వధువు సంఘము శరీరములోను, లోకములోను ఉన్నది. గనుక మనము అర్థము చేసికొనలేము. ఆ స్థితి వరుడైన ప్రభువునకే తెలియును.

2. బలురక్కసి చెట్లు అనగా విస్తారమైన ముండ్లుగల చెట్లు. చక్కని పుష్పమునకు చుట్టు భయంకరమైన ముండ్లు కంచె ఉండును. కంచె లేనియెడల పుష్ప వనమును మనుష్యులు, జంతువులు, పాడుచేయును. పాడుకాకుండుటకే ముండ్లకంచె ఉన్నట్లు విశ్వాసియొక్క అంతరంగ జీవితము పాడుకాకుండుటకే శ్రమలు కావలిగా ఉండును. ముండ్ల కంచె బాగుగానున్న పుష్పవనము బాగుగా ఉండును. ముండ్లు మంచివి కావు గాని కాపుదల గలవి. అట్లే శ్రమలు హానికరమైనవేగాని విశ్వాసికి హానికరమైనవికావు మేలుకరమైనవి.

ప్రభువు లోకములో ఉన్న సాతానును, శ్రమలను, పాపములను, మరణమును జయించి వెళ్ళినను, లోకములో మీకు శ్రమలు కలుగును. అయినను ధైర్యము తెచ్చుకొనండలి నేను లోకమును జయించి ఉన్నాను అని పలికెను. యోహాను 16:33 శ్రమలవల్ల విశ్వాసికి గొప్ప అనుభవము, సహనము, జయము, మహిమ ప్రభువుయొక్క రూపము కలుగును. గనుక ప్రభువు శ్రమలను విశ్వాసికి ఉపకారముగా ఉంచి వెళ్ళి ఉన్నారు. విశ్వాసికి ఏ విధమైన శ్రమయైనను ప్రభువునందు మహిమానుభవమును కలుగజేయును. వారు పాతనిబంధన కాలపు వారైనను నూతన నిబంధన కాలపు వారైనను, సంఘకాలము వారైనను, రాకడ కాలము వారైనను క్రీస్తు ప్రభుని కొరకు నిరీక్షించినందున శ్రమ కలిగినది. శ్రమపడననే వారు నిరీక్షించిన క్రీస్తు ప్రభువుయొక్క రూపమును వారి శ్రమలద్వారా లోకమునకు చూపించిరి. లిల్లీ పుష్పము ముండ్ల మధ్య ఉన్నను దానియొక్క తెలుపు ప్రభువుయొక పరిశుద్ధ రూపమును ఎట్లు తెలుపుచున్నదో ప్రతి భక్తుడు ప్రభువుయొక్క రూపమును వారి శ్రమలలో చూపిరి.

1. హేబెలు తాను, తన కానుక, దేవునికి అంగీకారమైనందున దేవునికి అంగీకారమైన గొర్రెపిల్లయైన క్రీస్తుప్రభువు తన స్వజనులచేత మరణమునకు అప్పగింపబడలిన దానికి ముంగుర్తుగా తన సహోదరుడైన కయీను హతమైన హేబెలు మొదటి హతసాక్షి ఆయెను. హెబ్రీ. 11:4.

2. అబ్రాహాము దేవునికి బలికి ఇచ్చిన తన ఏక కుమారుడైన ఇస్సాకు దేవునికి ఏక కుమారుడైన క్రీస్తు ప్రభువు బలియై నిత్యజీవము గలవాడై ఉన్నదానికి ఇస్సాకు ముంగుర్తుగా ఉన్నాడు. హెబ్రీ. 11:19.

3. దావీదును హింసించి చంప యత్నించిన సౌలును దావీదు చంపక ప్రేమించి క్షమించెను. క్రీస్తు ప్రభువును హింసించి, సిలువవేసిన శత్రువులను ప్రేమించి, క్షమించిన దానికి ఇది ముంగుర్తుగా ఉన్నది. ప్రభువుయొక్క క్షమాపణ రూపము గలవాడు దావీదు గనుక దావీదు క్రీస్తు ప్రభువునకు తండ్రిగా ఎంచబడెను. 1సమూ. 24:4.

4. యోబుయొక్క శ్రమలలన ఏవిపోయిన, ఎన్నిపోయిన యోబునకు మిగిలినది దేవుడొక్కడే దేవునికి మిగిలినది యోబుయొక్క స్తుతి ఒక్కటే. దేవుడు తన కుమారుడైన క్రీస్తుప్రభువు చేతిని విడిచి మరణమునకు అప్పగించినను ఆయన తండ్రిని విడువలేదు. అట్లే యోబును దేవుడు విడిచి వేసినట్లు కనబడినను యోబు దేవునిని విడిచిపెట్టలేదు. మార్కు. 15:34.

5. షద్రక్, మేషెకు, అబెద్నెగోలు అగ్ని గుండములో వేయబడినప్పుడు వారి మధ్య క్రీస్తుప్రభువు అందరికి కనబడెను. ప్రభువును కలిగిన వారిని నరకాగ్ని అయినను ఏమియు చేయలేదు. అట్లే ప్రతి విశ్వాసి తన శ్రమలలన ప్రభువును అందరికి కనబరచును. దాని. 3:25.

6. దానియేలు సింహపు బోనులో వేయబడినప్పుడు సింహములు దానియేలును తినకుండా దేవదూత కావలి ఉండెను. అలాగే విశ్వాసికి బలిష్టుడైన దూతయైన క్రీస్తు కావలి ఉన్నందున గర్జించు సింహమైన సాతాను ఏమియు చేయలేదు. ప్రక. 10:1.

7. క్రీస్తుప్రభువు కొరకు నిరీక్షించిన పాత నిబంధన జనము యొక్క శ్రమలోనే క్రీసు ప్రభువు కనబడిన ఎడల క్రీస్తు ప్రభువు వచ్చిన తరువాత ఆయనను కలిగినవారి శ్రమలో మరి ఎక్కువగా ప్రభువు కనిపించును. ఆదికాలము నుండి ఉన్న క్రీస్తు రూపముగల బొర్కులలో వధువు రూపము వారి శ్రమలలో కనబడుచున్నది. బలురక్కసి చెట్లనగా శ్రమలే. ఈ శ్రమలే విశ్వాసియొక్క హితులు, సంపదలు. శ్రమలలోనున్న వధువు సంఘము ప్రభువునకు వళ్ళీ పద్మమువలె కనబడుచున్నది. కొందరు విశ్వాసులు శ్రమలవల్ల బలురక్కసి చెట్లుగా మారుదురు. స్త్రీలలో అనగా నామకార్ధ సంఘముల మధ్య వధువు సంఘము వళ్ళీ పద్మమువలె కనబడుచున్నది. ఆచార సంఘములకు శ్రమలు లేకపోయినను బలురక్కసి చెట్లుగా మారుచున్నవి. శ్రమలు కలిగిన ఇంకా ఎంత ముండ్ల కుప్పలుగా మారుదురో! విశ్వాసులు కూడ శ్రమలలన ముండ్లుగా మారుచున్నారు.

3. ప్రియురాలైన వళ్ళీ పద్మము శ్రమల మధ్య ఉన్నను, శ్రమల మధ్య లేకపోయినను, ఎక్కడ ఉన్నను వళ్ళీ పద్మమే గనుక ప్రభువునకును ప్రియురాలే మరియు ఈ వళ్ళీ పద్మము మంచి పరిమళము గలది. ఈ పుష్పము ముండ్ల మధ్యనున్నను ఎట్లు పరిమళము గలదైయున్నదో అలాగే వధువుకూడ శ్రమలమధ్య నున్నను, తన సత్ప్రవర్తన, తన సాక్ష్యము, సువార్త, ప్రార్ధనా స్తుతులనెడి పరిమళము గలదై ఉన్నది.

ప్రియుడైన ప్రభువు తండ్రి రొమ్మున నున్నను, శరీర ద్వారిగా లోకమునకు వచ్చి, శ్రమలమధ్య ఉన్నను, తండ్రికి ప్రియకుమారుడుగా తానే ఉండి తండ్రి రూపమును బయలుపరచెను. ఈయనే నా ప్రియ కుమారుడని లోకము వినునట్లు క్రీస్తు ప్రభువును గూర్చి తండ్రి పలికెను. మత్తయి 3:17. అట్లే లిల్లీ పుష్పమును వధువు శ్రమలమధ్య ఉండి ప్రియుడైన క్రీస్తు ప్రభువు రూపమును బయలుపరచుచు ప్రియురాలుగానే ఉన్నది. గనుకనే స్త్రీల మధ్య నా ప్రియురాలు కనబడుచున్నదని పలుకుచుండెను. వళ్ళీపద్మము బలురక్కసి చెట్లమధ్య ఉన్నను వాటిని దాటుకొని పెరుగుచు పుష్పముపైన పుష్పము వేయుచు వృద్ధిపొందుచుండును. అనేక శ్రమలున్నను ఆ శ్రమలను మించి పెరుగుచు పుష్పములవంటి నూతనానుభవములను పైకి కనబరచుచునే ఉన్నది.

యజమాని ముండ్లపొదలలో ఉన్న వళ్ళీ పద్మమును కోసికొని తన గృహమునకు తీసికొని వెళ్ళినట్లు ప్రభువు తన ప్రియురాలైన వళ్ళీ పద్మమువంటి వధువు సంఘమును లోకములోనున్న బలురక్కసి చెట్లను శ్రమల మధ్యనుండి తీసికొని వెళ్ళి ఆయన నివాసమైయున్న నూతన యెరూషలేమందుంచును.

చదువరీ ఎన్ని శ్రమలున్నను వళ్ళీ పద్మమువలె నుందువు గాక!

"అడవి వృక్షములలో జల్దరు వృక్ష మెట్లున్నదో పురుషులలో నా ప్రియుడట్లున్నాడు. ఆనందభరితనై, నేను అతని నీడను కూర్చుంటిని అతని ఫలము నా జిహ్వకు మధురము..." ప॥గీ॥ 2:3.

ఈ వచనమునందు వధువు సంఘమైయున్న పుష్పము ప్రియుని జల్దరు వృక్షమునకు పోల్చి చెప్పుచున్నది. ఆ వృక్షములోనుండి వచ్చినదే ఈ పుష్పము. అనగా క్రీస్తులో నుండి వచ్చినదే పుష్పమై ఉన్న సంఘము. (1) అడవిలో అనేక వృక్షములున్నను వాటిలో శ్రేష్టమైనది జల్దరు వృక్షము. ఇది పాలస్తీనాలో ఉన్నది. ఇది పరిమళ సువాసన గలది. దీని ఆకులు ప్రయాణీకులకు సేదదీర్చు నీడనిచ్చునది. పరమందున్న జీవవృక్ష ఫలములవంటి ఫలములు గలదే ఈ జల్దరు వృక్షము. జల్దరు వృక్షమును క్రీస్తు ప్రభువునకు పోల్చినందున బైబిలులోని జీవ వృక్షముతో సమానమైనదని పోల్చుచున్నాము. ఇంగ్లీషు బైబిలులో ఈ జల్దరు వృక్షమును ఏపిల్ వృక్షమునకు పోల్చి వ్రాసిరి. లోకములోని వృక్షము లన్నిటిలో అరణ్యములోని వృక్షములు బలీయమైనవి. వానిలో జల్దరు వృక్షము శ్రేష్టమైనది. అట్లే లోకములోని మానవులందరిలో రక్షకులను పేరు గలవారు ఘనులు. వారందరిలో శ్రేష్టమైనవాడు ప్రభువు. ఈయన శరీర ఆత్మీయ రక్షకుడును, ఇహపరములకు దాతయు, దేవమానవుడైన రక్షకుడు గనుకనే యేసుప్రభువు అందరికంటె శ్రేష్ఠుడై ఉన్నాడు.

(1) బోధకుడు:- ఆయన నరుడుగానున్నను, దేవుడే గనుక దేవుని మాటలే పలికెను (యోహాను 3:34). ఇహపరమందును దేవునితో ఏకమైయుండి (యోహాను

10:38) తండ్రియైన దేవునివద్ద చూచిన సంగతులనే బోధించెను. (యోహాను 8:38) ఆయన బోధ విన్నవారు ఆశ్చర్యపడి ఇదేమి క్రొత్తబోధగా ఉన్నదే. అధికారము గలవానివలె బోధించుచున్నాడని పలికిరి (మార్కు 1:22-17). ఆయన మాటలాడినట్టు ఎవరును, ఎన్నడును మాటలాడలేదని ఆయనను పట్టి తెచ్చుటకై వెళ్ళిన బంట్రోతులు వాని సాక్ష్యము పొందెను (యోహాను 7:48) ఏ కాలమందైనను ఆయన పలుకులు విన్నవారుగాని, చదివినవారు గాని ఆయన మాటలవంటి మాటలు పలికినవారు మరొకరు లేరని సాక్ష్యమిచ్చు చుండిరి గనుకనే ఆయన బోధ అందరి బోధలకంటె శ్రేష్టమైనది.

(2) పరిశుద్ధుడు:- ఆయన జీవితమును పరీక్షించిన ఆయన జన్మమునందుగాని, జీవితమందుగాని, మాటయందుగాని, వినికిడి యందుగాని, చూపునందుగాని, తలంపునందుగాని, క్రియయందు గాని ఏ విధమైన చిన్నలోపమైనను లేనివాడు గనుకనే నాలో పాపమున్నదని మీలో ఎవరు స్థాపింపగలరని గ్రంథమెరిగిన యూదమత ప్రవిష్టుల ఎదుట సవాలు చేసిన పరిశుద్ధుడు, గనుక ఆయన జీవితము అందరి జీవితము కంటె ఉన్నతమైనది.

(3) అద్భుతకరుడు:- 1. ఆయన తన వాక్కుచేత సర్వసృష్టిని చేసినవాడు (ఆది. 1 అ॥ యోహాను 1:2) అని తెలుపుటకు తన వాక్కుచేత నీళ్ళను ద్రాక్షారసముగా చేసెను (యోహాను 2:1-11). 2. ఆయన సర్వసృష్టిని పోషించువాడని ఋజువు చేయుటకై 5వేలమందికి అద్భుత ఆహారమును కావించి పెట్టెను (యోహాను 6:1-14). (3) ఆయన పరమ వైద్యుడని ఋజువు చేయుటకే నానావిధ రోగములను తన ప్రభావముచేత స్వస్థపరచెను. (మత్తయి 4:24,25). (4) ఆయన మనలను ఆపదల నుండి తప్పించువాడనియు, సృష్టిపై అధికారముగల దేవుడై ఉన్నాడనియు ఋజువు పరచుకొనుటకే తుఫానును గద్దించి దానిని సద్దణచి శిష్యులను ఆపదనుండి తప్పించి ఉన్నాడు (మత్త 8:23-25). (5) ఆయన సాతానును జయించి భూతపీడితులైన వారిని భూతములనుండి విడిపించి విమోచకుడని ఋజువు చేసికొనెను (మార్కు 5:1-20). (6) ఆయన పాపములను పరిహరించువాడు గనుకనే పాపుల పాపములను క్షమించియున్నాడు (మార్కు 2:5). (7) మృతులను బ్రతికించుటనుబట్టి తానే జీవాధిపతియై ఉన్నాడని ఋజువు చేసికొనెను (యోహాను 11:43,44). (8) మోక్షదాత గనుకనే సిలువపై నుండి తన ప్రక్కన ఉన్న బందిపోటు దొంగను రక్షించి మోక్షమునకు కొనిపోయెను. (లూకా. 23:43). (9) మరణపాత్రులమైన మనలను మరణము నుండి తప్పించుటకై చావులేని క్రీస్తు మన బదులు చనిపోయి చావును చంపి, తిరిగి లేచి పరమునకు వెళ్ళి తిరిగి వచ్చి ఆయనయందు విశ్వాసముంచిన మృతులను బ్రతికించి సజీవులకు మరణము లేకుండా చేసి మోక్షమునకు కొనిపోవును (1థెస. 4:16,17). ఇట్టి మహత్కార్యములు చేసి ఆయనే అన్ని కాలములలో ఉన్న అందరికిని రక్షకుడని ఋజువు చేసెను.

(4) సాత్వికుడు:- ప్రభువుయొక్క జీవితకాలమంతటిలోను సాత్వికమునే కనపరచెను. తుదకు సిలువలో తనను దూషించి, హింసించి, అవమానపరచి ముఖము

మీద ఉమ్మివేసి, కొరడాతోకొట్టి, సిలువ మోయించి, సిలువ వేసినను అట్టివారిని సహితము క్షమించుమని తండ్రికి ప్రార్ధన చేయుట ద్వారా తన సాత్వికమును బయలుపరచుకొనెను (లూకా. 23:34) మానవులెవరు చూపలేని సాత్వికమును బట్టి ఈయన సాత్వికుడు అని ఋజువగుచున్నది.

(5) నిత్యత్వము గలవాడు:– ప్రభువు యూదులతో మీ పితరుడైన అబ్రాహాము నా దినమును చూడవలెనని కోరి చూచి సంతోషించెనని పలుకగా అందుకు వారు, నీకింకను ఏబది ఏండ్లయినను లేవే నీవు అబ్రాహామును చూచితివా అనిరి. అందుకు ప్రభువు అబ్రాహాము పుట్టక మునుపే నేను ఉన్నానని చెప్పి తన నిత్యత్వమును బయలు పరచుకొనెను (యోహాను 8:56–58). ఇట్టి శ్రేష్టమైన స్థితిగల కల్పవృక్షము వంటివాడు గనుకనే ఆనందభరితనై నేను అతని నీడను కూర్చుంటిని అని ప్రియురాలైన ప్రియుడైన వధువు ప్రభువును గూర్చి పలుకుచున్నది.

నీడ:– వృక్షముయొక్క నీడ ఉన్నట్లు సంఘమునకు ప్రభువుయొక్క ఛాయ గలదు (2:3) లోని నీడ కష్టములోనున్న సంఘమునకు ఆశ్రయమును, ఆదరణయునై ఉన్నదని వ్రాసియున్నాము. (యెషయా 4:6). ఈ వచనమునందైతే దైవసన్నిధియే ఆయన ఛాయయై ఉన్నది. అసలు దైవసన్నిధియొక్క నిజరూపము పరమందు గలదు. అది సంఘము ప్రభువును, ప్రభువు సంఘమును ముఖాముఖిగా చూచు చోటు ఇక్కడ ప్రభువును సంఘమును చూచుట ఛాయా రూపము. అందుకనే పరిశుద్ధుడైన పౌలు ఇట్లు వ్రాయుచున్నాడు. ఇప్పుడు అద్దములో చూచినట్లు ముఖాముఖిగా సూచనగా చూచుచున్నాము. అప్పుడు ముఖాముఖిగా చూతుము (□□ కొరింథి. 13:12). వాక్యమును చదువుట, ప్రార్థించుట, పాడుట, ప్రకటించుట, ఆరాధించుట ఇవన్నియు దైవసన్నిధిలోనివే గాని సంఘమును ప్రభువు, ప్రభువును సంఘము చూచుచు, ఒకరిపై ఒకరు ప్రశ్నవేయుచు సమాధానమును చెప్పుకొనుచు నుండునదే దైవసన్నిధి. అనగా దైవసన్నిధియొక్క అనుభవము నెరిగిన వధువు ఆనంద భరితమై ఆయన నీడను కూర్చుంటిని అని పలుకుచున్నది. పైనున్న వాటిని చేయువారికి ఆనందము గలదు గాని దైవసన్నిధియొక్క అనుభవము గలవారైతే ఆనందముతో నిండినవారై యుందురు. (కీర్తన 16:11). నీడను కూర్చుండుట అనగా దైవసన్నిధిలో ఉండుట.

ఆనంద భరిత:– ప్రభువుతో సహవాసము పెరిగిన కొలది ఆనందమునందు పరిపూర్ణమగుస్థితి కలుగును. (ఎ) పాడినందువల్ల, ప్రార్థించినందువల్ల ఆనందము. (బి) గాని వాక్యమును ధ్యానించినందువల్ల మరియెక్కువైన ఆనందము (కీర్త. 1:2). (సి) మరిన్నీ పూర్ణహృదయముతో దేవుని స్తుతించుచు, ఆయన అద్భుత కార్యములను వివరించుచు, ఆయనను గూర్చి సంతోషముతో హర్షించుచు, ఆయన నామమును కీర్తించినందువల్ల ఇంకెంతో ఆనందము (కీర్తన. 9:2). (డి) మరియు, ఆయన జీవిత చరిత్రనంతటిని ధ్యానము చేసినందువల్ల మరింత ఆనందము కలుగును. (ఇ) శ్రమలో ప్రభువునందు ఆనందించుట ఆనందములన్నిటికంటె అత్యధికమైనది

(హబ. 3:17,18) (2కొరింథి. 4:18). (ఎఫ్) యెరూషలేము దేవాలయములో నిత్యదీపము వెలుగుచున్నట్లు విశ్వాసియొక్క మనసులో నిత్యము ప్రభువు తలంపు ఉన్నందువల్ల నిత్యానందము కలుగును (కీర్తన. 16:8). “యేసూ నీ తలపే నాకు ఎంతో హాయి, యేసూ నిన్ను తలంపగానే హృదయా మానందముతో నిండున్ నీ సముఖమున ముఖము చూచుచు- వాసము చేసినపుడెట్లుండునో ॥యేసూ॥ (జి) ప్రభువును, దూతలను, పరలోక పరిశుద్ధులను చూచి వారితో మాట్లాడు అనుభవము, వారివద్దనుండి వర్తమానము, అందుకొన్నప్పుడు మరి ఎక్కువైన ఆనందము కలుగును (ఎఫెసీ. 3:3) (అ.కార్య. 10:3) (మత్త. 17:3,4). ఇట్టి అనుభవములు కలిగినందున ఆనందభరితనై అతని నీడను కూర్చుంటిని అని వధువు పలుకుచున్నది. ముందు నా మనసు దేవుని కప్పగింతునని...” నందరి నస్మత్త్యముగా ప్రేమింతున్ సందేహ రాహిత్య సరణిలో నిల్చి....పొంద బోయెడి ముక్తి. భువియందే గాంతున్ ఆనందమగు ముక్తియే నా మందిరము” ముందు “నా మనసు దేవుని కప్పగింతు.”

ఫలము:- పాత నిబంధనలోని వాగ్దానములన్నియు క్రీస్తు ప్రభువునందు నెరవేర్పయియున్న ఫలములైయున్నవి. ప్రభువే రానియెడల వాటిని నెరవేర్చని యెడల, ఆనందభరితయై ఉండుటకు గల అనుభవములన్నియు కలుగును. పాపి రక్షింపబడి, రాకకొరకు సిద్ధపడి, మోక్షమునందు ప్రవేశించు ఫలము ఉండనే ఉండదు. ఈ ఫలము అన్ని ఫలములకు మించిన ఫలము.

జిహ్వకు మధురము:- జిహ్వ అనగా నాలుక గాని ఇక్కడ అంతరంగమైన అనుభవము కలిగి ఉండుటయే రుచి చూచుటయై ఉన్నది. (యోహాను 17:3). ఎరుగుట అనగా అనుభవము కలిగి ఉండుట దాని ఫలమే నిత్యజీవము. (1) ప్రభువును రుచి చూచుట (కీర్తన. 34:8). (2) ఆయనలక్షణములను రుచి చూచుట (1పేతు. 2:1). (3) ఆయన వరములను రుచి చూచుట (హెబ్రీ. 6:4). ఆయన మనకొరకై సంపాదించిన ఫలములన్నియు రుచి చూచి జిహ్వకు మధురముగా ఉన్నవని పలుకుచున్నది. ఆయన మాటచేత కలుగజేయబడినవే మధురమైనవైతే ఆయన జీవితానుభవము ఇంకెంత మధురమైనదో మనము వర్ణించలేము.

వృక్షము ఉన్నను, కొట్టివేసినను ప్రయోజనకరమే. అలాగే ప్రభువు జీవించి ఉన్నను, మరణించినను, మనకు ప్రయోజనకరమే. వృక్షముపై ఎన్ని రాళ్ళను వేసినను మనకు ఫలములనే ఇచ్చినట్లు ప్రభువుయొక్క జీవితకాల మంతటిలోను ఆయనకు మనవల్ల ఎంత శ్రమ కలిగినను ఆయన మనకు ఉపకారములను ఫలములనే ఇచ్చెను. తోటలో ఆదాము హవ్వలు వృక్షమును ఆశ్రయించిరి గాని అసలు మానవులు ఆశ్రయించ వలసినది సిలువ వృక్షమైయున్నది.

ప్రియ చదువరీ! పరమందు నీవు అనుభవించు ఆనందానుభవము ఇక్కడనే దైవ సన్నిధియందు నీకు కలుగునుగాక!

"అతడు నన్ను విందుశాలకు తోడుకొనిపోయెను. నా మీద ప్రేమను ధ్వజముగా ఎత్తెను." పరమ. 2:4.

ప్రియుడైన ప్రభువు తనను విందుశాలకు తోడుకొని పోయెనని ప్రియురాలైన సంఘము పలుకుచున్నది. 1:12లో ప్రియురాలు చేసిన విందులో ప్రియురాలియొక్క పరిమళము ప్రియునికి వ్యాపించినది. ఇక్కడ ప్రియురాలికి ప్రియుడు చేసిన విందులో తన ప్రేమను ధ్వజముగా ఎత్తెను.

1. దైవ గ్రంథమైన బైబిలు ఒక విందుశాల:- ఇందులో 60 అంతస్తులు కలవు. దీనియందు సుందరుడైన క్రీస్తుప్రభువును, సౌందర్య వతియైన వధువు సంఘమును కలరు. అన్ని కాలములలోను, అన్ని లోకములలోను శరీర ఆత్మీయ విందులు కలవు. ఈ విందులన్నిటికిని విందు ప్రదాని క్రీస్తుప్రభువే. ఈ విందులలోని వాటి విలువ ఇంతయని వర్ణించుటకు అలవికాదు. ఇది దేవ రూపమును, దూతల రూపమును, పరలోక, భూలోక, పాతాళ లోకముల రూపములను, గతకాల నేటికాల, రాబోవు కాలములోని సర్వమును చూపగలది (రోమా. 14:17).

1. ఆదినుండి ఎస్తేరు వరకు ఉన్న చరిత్ర గ్రంథములలో ప్రభువు రూపమును వ్యక్తులలో చూడగలము. సృష్టి అంతటిలోను చూడగలము. దేవాలయములలో ఉన్న వస్తువులలోను చూడగలము (రోమా. 1:20).

2. యోబునుండి పరమగీతము వరకు (ఇవి పద్యభాగములు) యోబులో మధ్యవర్తిగాను, విమోచకుడుగాను కనబడును. (యోబు 9:32,33). కీర్తనల గ్రంథములో రాజును, కవీశ్వరుడైన దావీదు ప్రభువు యొక్క బాల్యరూపమును, సేవ, శ్రమల రూపమును మాత్రమే కాక ఇంకా జరుగవలసిన ఆయన మహిమ రూపమును వర్ణించెను. సామెతల గ్రంథములో క్రీస్తు దేవుని జ్ఞానరూపమైన ఉపదేశ రూపముగలదు. సామె. 8 అ॥ము. ప్రసంగిలో అన్ని వ్యర్థమేగాని క్రీస్తు ఒక్కడే కావలసినవాడు అని ఉన్నది. 12:13,14. పరమగీతమునందు బయలుపడవలసిన పెండ్లి కుమారుని రూపము గలదు

3. యెషయానుండి మలాకీ గ్రంథము వరకు:- (ప్రవక్తల గ్రంథములు) ప్రభువుయొక్క జన్మము, సేవ, మరణ, పునరుత్థాన, మహిమ, పెండ్లికుమారుడు, అంత్యతీర్పు వరకు ఉన్న ఆయన రూపములను చూడగలము.

4. సువార్తలు:- వీనిలో ప్రభువుయొక్క రాజ, సేవ, మానవ, దేవ రూపములను బహిరంగముగా చూడగలము. సిలువ, మరణ, పునరుత్థానము వలన తన సంఘమును స్వాస్థ్యమును సంపాదించెను.

5. అపోస్తలుల కార్యములో ప్రియుడైన ప్రభువు తన స్వాస్థ్యమైన సంఘములో ప్రవేశించెను. ఆయన చేసినట్లే తన సంఘముతోను జయించెను.

6. రోమా నుండి యూదా వరకు సంఘమును స్వాస్థ్యమును సంపూర్తి చేసెను. ఆయన రూపమును, సంఘ రూపమును సమానముగా ఉన్నవి.

7. ప్రకటన గ్రంథము:- పైన చెప్పబడిన వాటిలోగల రూపముకన్నా మహిమగల సర్వాధికారియైన దేవరూప విందు గలదు. వధింపబడిన క్రీస్తే సమస్తములోను ఉండి సమస్తాధికారముయైనట్లు ఇందు కనబడుచున్నది.

2. క్రైస్తవ సంఘమే ఒక విందుశాల:- మంచి సమరయుని ఉపమానములో పూటకూళ్ళవాని ఇల్లే క్రైస్తవ సంఘముగా కనబడుచున్నది. (లూకా. 10:30-37) ప్రభువే పాపిని తన రక్తముతో శుద్ధిచేసి, తన ఆత్మ ఇచ్చి ఈ పూటకూళ్ళవాని ఇల్లయిన సంఘములో ప్రవేశపెట్టినట్లు కనబడుచున్నది.

(1) ఇందు వాక్యోపదేశమువలన పాపి రక్షకుడైన ప్రభువును, తన పాపస్థితిని తెలిసికొని, ప్రభువునొద్ద కన్నీటితో తన పాపములను ఒప్పుకొని క్షమాపణనొంది, రక్షణ స్థితి గలవాడైయుండును. ఆత్మనుపొంది, రాకకొరకు సిద్ధపడి, వధువుగా మార్చబడి, ప్రభువుతో షెఖీనా మేఘముపై పరమునకు చేర్చబడును.

(2) పూటకూళ్ళవాని ఇల్లనబడిన ఈ సంఘములోనే రక్షణ అంతస్తును సంపాదించుకొనెను. తప్పిపోయిన కుమారుడు తిరిగి తన తండ్రి ఇంటికి వచ్చినందున చేర్చుకొని, శుద్ధిచేసి, రక్షణ వస్త్రమును దయచేసి, విందుచేయించెను. ఇది రక్షణ వస్త్రము. రక్షణ అంతస్థయి ఉన్నది. (లూకా 15:11-32) (లూకా. 15:7-10) (యెషయా 61:10) పూటకూళ్ళవానికి ఇవ్వబడిన రెండు దేనారములు అనగా అధికారములు.

(3) **బాప్తిస్మము:-** పాపి రక్షింపబడినాడను నిరుకు కొరకును, బాహాటముగా సంఘములో ప్రభువు చేర్చుకొనుచున్నాడనుటకును, నీతి యావత్తు నెరవేర్చుటకును, (మత్తయి 3:15) దైవ న్యాయమును అంగీకరించుటకును దైవ సంకల్పమునకును లోబడుటకును, (లూకా 7:29,30) దైవాజ్ఞను నెరవేర్చుటకును, (మత్తయి 28:18,19) విశ్వాసము ద్వారా దేవకుమారులగుటకును, క్రీస్తు ప్రభువును ధరించుకొనుటకును, (గలతీ. 3:26,27) బాప్తిస్మ క్రమమిందు ఏర్పరచబడి ఉన్నది. సర్వలోక క్రైస్తవులును, పరమునకు వెళ్ళిన పరిశుద్ధులును క్రీస్తునామమును ధరించుకొనుటనుబట్టి బంధువులై ఉన్నారు.

(4) **ప్రభు భోజన సంస్కారము:-** ప్రభువు తన సంఘమును అంతమువరకు పరిపూర్ణముగా ప్రేమించిన ప్రేమ విందు (యోహాను 13:1) ఆయన వారిని పాలిభాగస్తులనుగా చేయుటకు వారి పాదములను కడిగి వస్త్రముతో తుడిచెను (యోహాను 13:5) వారిలోనున్న పాపనైజమును పరిపూర్ణముగా పరిహారము చేసి క్రీస్తుయొక్క స్వారూప్యము వారిలో పరిపూర్ణమగుటకే ఈ కార్యక్రమమును నిర్ణయించెను. ప్రభువే స్వయముగా ఈ కార్యక్రమమును జరిగించినట్లు (1కొరింథి. 11:23) నందు ప్రభువు వలన దీనిని పొందితిని అను మాటనుబట్టి తెలియుచున్నది. దేవదాసు అయ్యగారికి ప్రభువే స్వయముగా రాజమండ్రిలో ప్రభు భోజనమును ఇచ్చిరి. అమ్మా! నీవు వెళ్ళిన నీ గదిలో మోకరించిన ప్రభువు వచ్చి నీకు సంస్కారము

నిచ్చును అని అయ్యగారు మిర్జాపురంలో ప్రభువు సేవను చేయుచున్న మరీదు సావిత్రమ్మ గారితో చెప్పగా ఆమె ఆలాగు దైవ సన్నిధిలో కనిపెట్టి ప్రభువు ఇచ్చిన సంస్కార భోజనమును పుచ్చుకొనెను. నేటి దినములలో అనేకమందిలో ఇట్టి అనుభవమును కనుగొనగలము.

(5) **పరిశుద్ధాత్మ:–** ఈ పూటకూళ్ళ వాని ఇంటిలోనే పరిశుద్ధాత్మను పొంది, పరిశుద్ధాత్ముడు ఇచ్చు ఆభరణములను, వస్త్రములను ధరించి, రాకకొరకు వధువుగా సిద్ధపడవలెను. శూన్యమైన దానిని సుందరమైన సృష్టిగా చేసిన పరిశుద్ధాత్ముడే సంఘమును సుందర వధువుగా సిద్ధపరచుచున్నారు. “నేనిక సిద్ధంబుగా లేనని తెలిసినదీ నిరుకు – గానన్ పరిశుద్ధాయెనన్ను – కడకు సిద్ధము చేసికొనును.” ॥త్వరగా॥

(6) **దైవసన్నిధి:–** భూమిమీద ఉండి, ప్రభువునందు నిద్రించి, పరమందున్న పరదైసు అను దైవసన్నిధికి వెళ్ళి ప్రభువుయొక్క రెండవ రాకకు ఎదురుచూచుచున్నారు. వారక్కడ ఉండి ప్రభువును, దూతలను చూచుచున్నారు. వారు మనయొద్దకు వచ్చుచున్నారు. ఇట్టి అనుభవమే భూమిమీద ఉండి, ప్రభువు రాక కొరకు ఎదురుచూచు దైవసన్నిధి పరలోకమను కలదు. కనుకనే విశ్వాస ప్రమాణములో “పరిశుద్ధుల సహవాసమును నమ్ముచున్నాము” అని గలదు. వారికిని, మనకుగల సహవాస బంధుత్వమును తెలుపునదే “యెహోవా మా తండ్రిగాదా – యేసుడు మా యన్న కాదా” ఈ కీర్తన. ఈ అనుభవము కూడ ఈ పూటకూళ్ళవాని ఇంటిలోనిదే.

3. పరలోకపు యెరూషలేము:– ఇదే అసలైన విందుశాల పైన చెప్పబడిన అనుభవములన్నియు గలవారే ఈ విందుశాలలోనికి చేర్చబడుదురు. 7 ఏండ్లు గొర్రెపిల్ల పెండ్లి విందు ఇక్కడ జరుగును. ఆ తరువాత యుగయుగముల మహిమ విందు జరుగును. భూమిమీద వెయ్యేండ్లు విందు జరుగుచున్నను అక్కడ ఆ మహిమ విందు జరుగుచునే ఉండును. ఇందు పాలు పొందువారే ధన్యులు. ఇస్సాకు రిబ్కాను కలిసికొని శారా గుడారములోనికి తోడుకొని వెళ్ళినట్లు ప్రభువు ఆయనే స్వయముగా వధువును విందుశాలకు తోడుకొని వెళ్ళును. నా వద్ద నేర్చుకొనుడని చెప్పిన ప్రభువే వాక్యవిందులోనికి తోడుకొని వెళ్ళి వాక్యవిందు వశము చేయును. వాక్యవిందులోని సర్వశక్తులు, హక్కులు, వరములు, దానములు, దీవెనలు వధువు వశముచేయును. పూటకూళ్ళవాని ఇల్లయిన క్రైస్తవ సంఘమును విందులోనికి తోడుకొని వెళ్ళి ఈ సర్వ వరములను వినియోగించుకొను అధికారమును పరిశుద్ధాత్మ మూలన దయచేసి వధువుయొక్క రూపమును సంపాదించు కొనునట్లుచేసి పరమందున్న నూతన యెరూషలేమను విందుశాలకు తోడుకొనివెళ్ళి అక్కడ అన్ని రకములైన బహుమానములను ఇచ్చును.

ధ్వజము:– జయసూచకమైన జండా ఆయా దేశములవారు వస్త్రములతోను, లోహములతోను జయసూచకమైన ఈ జండాను ఉపయోగింతురు. ఆయా దేశములకు

సంబంధించిన గురుతులు అందు కనిపించును. ఇక్కడ పెండ్లికుమార్తెపై ప్రేమనే ధ్వజముగానెత్తెను. ఈ జండాపై గురుతు ప్రేమే.

1. యెహోవా నిస్సీ:- యెహోవా ధ్వజము (నిర్గమ. 17:15). ఏర్పాటు జనమైన ఇశ్రాయేలీయులకు సృష్టికర్తయైన దేవుడు యెహోవాగా బయలుపడి (నిర్గమ. 6:2,3) వారి పక్షముగా ఆయనే ఈ ధ్వజమును ఎత్తెను. అందుచే నేటివరకును ఇశ్రాయేలీయులు ఏ స్థలములో ఉన్నను యెహోవానుబట్టి జయముగలవారైయున్నారు.

2. సిలువ ధ్వజము:- జనమును పిలుచుటకు ఆయన ఒక ధ్వజమును ఎత్తెను (యెషయా 11:12) ఇదే సిలువ ధ్వజము. బాబెలు కాలమందు నానాదేశములకు చెదరిపోయిన ఆయా భాషలు మాట్లాడు వారందరు కల్వరిగిరిలో ఎత్తబడిన క్రీస్తు సిలువ ధ్వజము వద్ద చేర్చబడిరి. సర్వజనులకు పరిపూర్ణ జయము ఈ సిలువనాధుని మూలనే కలిగెను. మానవునికి కలిగిన పాపము,శాపము, మరణము, నరకము, వీటన్నిటి పైనను, వీటిని తెచ్చి పెట్టిన సాతాను పైనను సిలువతో ఉన్న యేసు క్రీస్తు ప్రభువు మూలనే జయము కలిగినది. ఇక్కడే నరునికి మోక్షభాగ్యము కలిగినది. సిలువలో క్రీస్తుయొక్క మరణములోనే సంఘమునకు వధువు యొక్క రూపము కలిగెను. ఏలాగనగా మొదటి ఆదాములోనుండి హవ్వ తీయబడిన సమయమునందే ఆదామునకు మరణ సమయమును హవ్వకు వధువు రూప సమయమునై ఉన్నది. పాపి తన పాపపు దుస్థితి నుండి విడిపింపబడి రక్షణనొంది, వధువుయొక్క అంతస్తునకు తయారగుటకు కావలసిన స్థితి అంతయు సిలువలోనే కలదు. గనుక సర్వజనులు ఈ సిలువనాధుని యొద్దకు వచ్చి ఆయన ప్రేమ రూపమును ధరించుకొనగలరు.

"నాకింత ప్రోత్సాహనందముల్ గల్గుటకే కర్త ఘనమైన హేతువై యుండు"

3. సంఘధ్వజము:- (కీర్తన. 20:5) క్రైస్తవ సంఘము రక్షణ ధ్వజమును సిలువ వేయబడిన క్రీస్తుకాలమును బట్టి కలిగియున్నది.

4. వధువు ధ్వజము:- ఈ వచనమునందు వధువు సంఘము ప్రేమ ధ్వజమును కలిగియున్నది. క్రైస్తవ సంఘములో రక్షణ ధ్వజము వరకు వచ్చిన విశ్వాసులు గలరు. ప్రేమ ధ్వజము గలిగిన వధువు అంతస్తు గలవారును గలరు.

ప్రభువుయొక్క ప్రేమ సృష్టియంతటిలోను ఉన్నది. దూతలు పరిశుద్ధులైనను మానవులకు పరిచారకులుగా సృష్టింపబడినందున ఆయన ప్రేమను చూడగలము. బైబిలు గ్రంథమును ఎక్కడ తెరచినను, ఆయన యొక్క ప్రేమ రూపమును చూడగలము. ప్రభువు నరుల కొరకు పడినపాట్లను చూచినప్పుడు ఆయన ప్రేమను చూడగలము. పరిశుద్ధాత్ముడు సంఘమును ఆయత్త పరచుటలో ఆయన ప్రేమను చూడగలము. క్రైస్తవ సంఘ కాలములో ఆయన ప్రేమను చూడగలము. పరమున ఆయనతో

సమానమైన స్వాస్థమును, ఇచ్చిన స్థితినిబట్టి ఆయన ప్రేమను చూడగలము. ప్రభువు సంఘమునకు చేసిన స్థితినంతటిని తలంచి ఆయన ప్రేమ లక్షణములను స్మరించి పరిపూర్ణమగు ఆయన ప్రేమ ధ్వజము ఎట్టిదో ఆ అనుభవములో ఎరిగినదై ఆయన ప్రేమను నా మీద ధ్వజముగా ఎత్తెను అనుచున్నది.

ప్రియ చదువరీ! పైన కనుపరచిన విందుశాలలో ప్రవేశించి ప్రియుని ప్రేమనే నీ జీవితములో ధ్వజముగా నెత్తుదువు గాక!

"ప్రేమాతిశయముచేత నేను మూర్ఛిల్లుచున్నాను. ద్రాక్షపండ్లయడలు పెట్టి నన్ను బలపరచుడలు జల్దరుపండ్లు పెట్టి నన్నాదరించుడలు." ప॥ గీ॥ 2:5.

ఈ సంఘవధువు ఉన్నతానుభవము గలవారితో నన్ను బలపరచుడలు అని కోరుచున్నట్లు ఈ వచనములో తెలియున్నది.

ప్రేమాతిశయము:- లోకములో ధన ఘనతలనుబట్టియు, విద్యా, ఉద్యోగములను బట్టియు, సంగీత సౌందర్యములను బట్టియు, కుల మతములను బట్టియు అతిశయపడుదురు. కీర్తనలు 20:7. క్రీస్తునందున్న వారయితే క్రీసునందే అతిశయపడుదురు 1కొరింథి. 1:31. ఈ వచనమునందైతే వధువు సంఘము వరుడైన క్రీస్తు ప్రేమయందు అతిశయించుచున్నది. పై వచనములో ప్రియుడు ప్రియురాలిని విందు శాలకు తోడుకొనిపోయి ప్రేమనే ధ్వజముగానెత్తెను. వధువుయొక్క జీవితములో ప్రభువు ప్రేమ ధ్వజమే కనబడుచున్నది. గాన వధువు తన ధ్యానములో ప్రియుని ప్రేమనే ధ్యానించి ధ్యానించి మూర్ఛిల్లినది. అనగా ప్రియుని ప్రేమను అనాదినుండలు అనంతము వరకు ధ్యానించుచునే ఉన్నది. అనాదిలో తండ్రల రొమ్మున్నున్న కుమారుని అంతరంగములోనే ప్రియురాలు ఉన్నది ఎఫెసీ. 1:6. నియమితుడైన క్రీస్తు నిర్ణయించుకొన్న వధువు ఆయనలోనే ఉన్నది. ఆ వధువు కొరకే సర్వముచేసి, క్రీస్తుగా వచ్చుట. ఈ స్థితి అంతా అక్కడనుండే అనంతము వరకు ఉన్న జ్ఞానము గల ప్రేమను వధువు ధ్యానించుచున్నది. దేవుడు ఆదిలో సర్వసృష్టిని చేసి ఆదామును దానికి కళగల ఏలికగా నుంచెను. ఆదామునకు కళగా హవ్వను చేసి అది మిక్కిలి మంచిదిగా ఉన్నట్టు దేవుడు కనుగొనెను. ఎందుకనగా ఆదామునందు క్రీస్తును, హవ్వనందు సంఘమును చూచుచు సంతోషించెను. ఇట్టి సౌందర్యకళను సంఘ వధువు చూచి దానిని ధ్యానించుచున్నది. పాప ప్రవేశమునుండలు ప్రభువు శరీరధారిగా వచ్చువరకు ఉన్న ఆత్మరూపియైన ప్రియుని ప్రేమను వాగ్దానమునందును, ప్రవచనము నందును, దైవప్రత్యక్షత నందును ధ్యానించుచున్నది. మరియు శరీర ధారియైన క్రీస్తుప్రభువు శరీర ప్రాణాత్మలకు ఆయన చేసిన పరిచర్య కార్యక్రమము అంతటిలోని ప్రేమను తలంచి ధ్యానించుచున్నది. సిలువలో ప్రియుడు ప్రియురాలికి సంపాదించిన సమస్త భాగ్యములను, ఆయన కురూపియై సంఘమునకు వధువు రూపమును, ఆయన పునరుత్థానము వలన

అందించిన స్థితిని, తలంచి ధ్యానించుచున్నది. సంఘకాలములో సంఘములోనే ఉండల వధువు రూపమును అలంకరించి రేపు మేఘములో కొనిపోవు ప్రేమస్థితిని చూచి ధ్యానించుచున్నది. పెండ్లి విందులో వరుడైన ప్రభువు వధువు సంఘమునకు ఇచ్చు అనేక రకములైన బహుమానములను తలంచి ఎంతటి ప్రేమ అని ధ్యానించుచున్నది. వెయ్యి సంవత్సరముల పాలనలో వధూవరులయొక్క సౌందర్య రూపములవల్ల సృష్టికి గల కళాకాంతులు ఎట్లున్నవి ధ్యానము చేయుచున్నది.

అనంతకాలము వరకు వధువు సంఘము వరుడైన క్రీస్తునందు ఎట్లు ఏకమై వరుడు వధువునకు, వధువు వరునకు ఎట్లు ఆనందకరమైన ప్రేమాలంకార రూపమును కలిగియున్నదో అది స్మరించి మూర్ఛిల్లు చున్నది. "వరుని ప్రేమ స్మరణతోనే పరిపూర్ణమౌచున్నది." వధువు సంఘము వరునికొరకు ఎదురు చూచుచున్నది." అను కీర్తన నెం. 38.

మూర్ఛిల్లుట:- శ్రమలవలన, వ్యాధులవలన, ఆకలి వలన అనేకులు మూర్ఛిల్లుదురు యెషయా 51:19. విలాప వాక్యములు 2:12-39. కాని ఇక్కడ ప్రియురాలు ప్రియుని ప్రేమను స్మరించి, స్తుతించి, తాను స్తుతించు భాషలోనుండల పరలోకపు భాషలో స్తుతించు స్థితిని పరిశుద్ధాత్ముడు ఇచ్చును. ఆ తరువాత ఆ భాషలలోనే కీర్తనలు పాడుస్థితిని కూడ ఇచ్చును. ఇక ప్రియుని ప్రేమను వర్ణించుట చేతకాక, అలసిపోయి ఆయన సన్నిధిలని పడలయుండును. ఇదే ప్రేమాతిశయముచేత మూర్ఛిల్లుట అయిఉన్నది.

ద్రాక్షపండ్ల అడలు:- నిజమైన ద్రాక్షవల్లి ప్రభువే. ప్రభువును ద్రాక్షావల్లికి పోల్చుటకు గల కారణమేమనగా, ద్రాక్షారసము రక్తమునకు పోల్చబడలనది. దేవుడు శరీరధారిగా వచ్చినందుననే ఆయనయందు రక్తము ఉన్నది. శరీరధారిగా రాని యెడల రక్తము ఉండదు. కనుకనే క్రీస్తు ప్రభువును ద్రాక్షావల్లికి పోల్చిరి. ఈ ద్రాక్షావల్లియొక్క ఫలములు సిలువ మరణము పునరుత్థానములయందు కనబడుచున్నవి. ఈ ఫలములే విశ్వాసిని బలపరచుటకు ఉన్నవి. మంచి సమరయుని చరిత్రలో గాయపడలన వానికి ద్రాక్షారసముపోసి కట్టినట్లు చూచుచున్నాము లూకా. 10:34. ఈ ద్రాక్షారసమే ప్రభువుయొక్క రక్తము. అన్ని కాలములయందు గల ఉన్నతానుభవముగల భక్తులు సిలువ మరణ, పునరుత్థాన ధ్యానము నందు సంపాదించిన అనుభవములే ఈ ద్రాక్షాపండ్ల అడలు, నరావతారిగా వచ్చి బహిరంగముగా కనబడల ఆయన చేయవలసిన కార్యములన్నియు చేసినందున మానవులకు ఇది బలమైన స్థితిని కలిగించి ఉన్నది. అందుకే అపోస్తలులు అయినవారు జీవవాక్యమును గూర్చినది ఆదినుండల ఏదియుండెనో మేమేది వింటిమో, కన్నులారా ఏది చూచితిమో, ఏది నిదానించి కనుగొంటిమో, మా చేతులు దేనిని తాకిచూచెనో,

అది మీకు తెలియజేయుచున్నాము అని హుకుచున్నారు 1యోహాను 1:1. ఈ అనుభావములే బాపదుటకును, బాపరచుటకు సాధానములై ఉన్నవి.

జ్దరు పండ్లు:- జ్దరు వృక్షము ప్రబాయువే ప॥గీ॥ 2:3. రక్షకూని పేరుపొందినవారిలో క్రీస్తుప్రబాయువే గొప్పవారు. సంపూర్ణ దైవత్వమును కనుపరచెను. యోహాను 14:8. యేసుప్రబాయువుయొక్క జీవితములో ప్రబాయువు పాపూను రక్షించుటనుబట్టి, ఆయా కార్యమూు చేయుటనుబట్టియు ఆయన దైవత్వము కనబడుచున్నది. ఈ దైవత్వము చూపునట్టి కార్యములే జ్దరు ఘుమూు. యేసుక్రీస్తునందు మానవత్వము, దైవత్వము ఉన్నందున మానవూుకు బాుమును, ఆదరణయు కలిగినవి.

ఈ వదాువు నన్ను బాపరచుడాు, నన్ను ఆదరించుడాు అని కోరుచున్నది. ఈ కోర్కెను తీర్చగువారు ఎవరనగా 1) బాూలోక ఆత్మ సంచారబాక్తుు కొుస్సొ. 2:5 2రాజుు 5:26 2కొరింథి. 12:1-4 ప్రక. 4:1-3. కైలాసమహర్షి, సాదాు సుందరసింగు మొదలైన ఆత్మ సంచార స్థితిగు బాూలోక బాక్తుును 2) పరలోకపు దూతాు ప్రక. 1:1 ూకా. 22:43 అపో.కార్య. 12:7 27:23,24 పాతనిబంధాన క్రొత్త నిబంధాన, సంఘ కాుమూులో ఉన్న విశ్వాసూును, నరావతారిగా వచ్చిన క్రీస్తు ప్రబాయువును, బాపరచి, ఆదరించినట్లు పై వచనములలో చూడగుము. గనుక దేవదూతాు బాపరచి ఆదరించగురు. 3) పరలోకపు పరిశుద్ధుు 1సమూ. 28:13-14 దాని. 4:14 మత్త. 17:3 27 52 అపో.కార్య. 1:10,11 ప్రక. 5:5,7,13. పై వచనమూులో పరిశుద్ధుు బాపరచి, ఆదరించినట్లు చూడగుము. క్రీస్తు ప్రబాయువు రూపాంతరమప్పుడు శిష్యుు మోషే, ఏలియాును చూడగలిగిరి. ప్రబాయువుయొక్క ఆరోహణ సమయమందు శిష్యుుకు ఇద్దరు మనుష్యుు (పరలోక వాస్తవ్యుు) కనబడాు ప్రబాయువుయొక్క రెండవ రాకడ వర్తమానమును తెలియజేసిరి. ప్రకటనలో యోహానునకు తెలియని వాటిని పరలోకపు పెద్దలే తెలియజేసిరి. మరియు ఆదరించి బాపరచిరి. సంఘ ప్రారంబా కాుమందే పరిశుద్ధుు కనబడాు మాట్లాడునందున సంఘ విశ్వాస ప్రమాణములో పరిశుద్ధుు సహవాసమును నమ్ముచున్నామని వ్రాయబడాు ఉన్నది. దీనినిబట్టి వారి అనుబావములో పరిశుద్ధుు కనబడాు మాట్లాడుట ఉన్నదని తెలియుచున్నది. ఈ కాుములో జ్ఞానము వృద్ధి చెందినందున మనుష్యుు చంద్రగోళము లోనికి సహితము వెళ్ళివచ్చుచున్నారు. అయితే 2వేు సంవతురమూునుండాు ప్రబాయువుయొక్క క్రైస్తవ సంఘముయొక్క అనుబావమేమి! ఆది సంఘకాుము లోనే పౌు, యోహాను పరమునకు వెళ్ళి వచ్చినట్లు బైబిునందు చూచుచున్నాము. మరి రాకకాుములో ఉన్న మనము పరిశుద్ధుుతో ఉండగు సహవాసానుబావమును సంపాదించుకొనలేని యెడు రాకడలో వెళ్ళుట ఎట్లు? ప్రస్తుతకాుమందు పరలోక వాస్తవ్యుు బాూలోక కుటమూుకు వచ్చి

ఇచ్చు సౌఖ్యములు, వర్తమానములు అనేకములు కలవు. వధువు అంతస్తు గలవారిని బలపరచుట, ఆదరించుట పైనున్న వారే చేయగలరు.

ఈ వచనమునందు పరలోక పరిశుద్ధులతో భూలోక విశ్వాసుల యొక్క సహవాసమున్నట్లు తెలియుచున్నది.

ప్రియ విశ్వాసి ప్రభువుయొక్క ప్రేమయందే అతిశయించి, ధ్యానించి పరలోక భూలోక పరిశుద్ధుల సహవాసమునందు ఆనందించు దీవెన కలుగునుగాక!

"అతని ఎడమ చెయ్యి నా తలక్రింద నున్నది. కుడిచేత అతడు నన్ను కౌగలించుచున్నాడు." పరమ. 2:6.

ప్రభువునందు ప్రియులారా! పై వచనములో వధువు సంఘము ప్రేమాతిశయముచేత మూర్ఛిల్లిన నన్ను ఆదరించుమని, బలపరచుమని తనకన్నా ఉన్నతానుభవము గల పరిశుద్ధులను కోరుచున్నది. ఈ వచనమందు ప్రేమాతిశయముచేత మూర్ఛిల్లిన వధువు సంఘముయొక్క తలక్రింద ప్రభువు ఎడమ చేతినుంచి కుడిచేతితో కౌగలించుకొనుచున్నట్లున్నది. తల్లి బిడ్డను ప్రక్కనందుంచుకొని తన ఎడమచేతి బిడ్డ తల క్రింద ఉంచి కుడిచేతితో చప్పుడులుంచును (జో కొట్టును). అప్పుడు బిడ్డ హాయిగా నిద్రపోయి అలసటదీర్చుకొనును. తల్లి ప్రేమ ఎటువంటిదైనది ఇందు కనబడుచున్నది. ప్రభువు చిన్న పిల్లలను ఎత్తి కౌగలించుకొని వారిమీద చేతులుంచి, ఆశీర్వదించెను-లూకా. 18:16. అలాగే ప్రభువు విశ్వాసిని ఒక చేతితో కౌగలించుకొని మరియొక చేతితో ఆశీర్వదించుచున్నట్లు తెలియుచున్నది. తల్లి ప్రేమను మించిన ప్రేమ ఇందు మనకు కనబడుచున్నది.

1. అదృశ్య దేవుని హస్తములతో ఆది నరుని సృజించెను. ఆది 2:7 కీర్తన. 119:73. ఆయన నరునికి రూపు ఏర్పరచెను. దేవుడు నేల మట్టిని తీసి సమస్త అవయములను అమర్చెను. ఇందు దేవుని రెండు చేతులు పని చేసినట్లు తెలిసికొనగలము. మన ఆది తల్లియైన హవ్వను కలుగజేసినప్పుడు కత్తిని వాడకుండ రక్తము చిందించకుండా ఆదామునకు నొప్పిలేకుండ ఆయన శరీరమునకు మచ్చలేకుండ ఖడ్గమైయున్న దేవుని కుడిహస్తమే ఆదాముయొక్క ప్రక్కను చీల్చి ఎముకను మాంసమును తీసి మరొక హస్తములోనుంచి ఆ చీల్చిన చేతితోనే గాయమును చమిరి ఆ గాయమును మాన్పెను. ఇదే భూలోకములోని మొదటి ఆపరేషన్. ఆ అదృశ్యదేవుని హస్తములే హవ్వమ్మకు సౌందర్య రూపమును కలుగజేసినవి. అలాగే మనలను సృజించిన ఆ హస్తములే మనకు ఎట్టి సహాయమునైనను చేయగలవు.

2. దేవుడు నరావతారి యేసుక్రీస్తుగా రాకముందు పాత నిబంధన కాల సంఘమునకు ఆత్మరూపిగా అనేకమార్లు ప్రత్యక్షమై అనేక ఉపకారములను చేసెను. దేవుడే పాతనిబంధన కాలమును తన చేతులందు చెక్కుకొని నిత్యము వాని స్థితిని

ఆయన తన చేతులందు చూచుచు (యెషయా 49:16) వారిని ఆదుకొనుచు (దా.కీర్తన 18:35) వారిని ఆశీర్వదించు వారికి దీర్ఘ ఘనతలను కలుగజేయుచుండెను (దా.కీర్తన. 16:11) మరియు తన హస్తముతోనే వారికవసరమైన ధర్మశాస్త్రమును వ్రాసి (నిర్గమ. 31:18) పాతనిబంధన కాలపు సంఘమును క్రీస్తు ప్రభువు శరీరధారిగా వచ్చుటకై సిద్ధపరచెను.

3. ఇశ్రాయేలీయులను ఐగుప్తుదేశము నుండి విడిపించి రక్షించిన హస్తమే (హెబ్రీ. 8:9) సర్వమానవులను రక్షించు హస్తమని తెలుపుటకు దేవుడు శరీరధారియై యేసుక్రీస్తు ప్రభువుగా ప్రత్యక్షమాయెను. రోగులను బట్టి స్వస్థపరచెను (మత్తయి 8:3). మృతులను చేయిపట్టి జీవమిచ్చెను. (మత్తయి 9:25) ఆకలిగొన్న ఐదువేలమంది ప్రజలకు ఆ హస్తమే అద్భుతాహారము కావించెను (లూకా. 9:16,17) అపాయములో ఉన్న వాని హస్తమునుబట్టి లేపెను. (మత్త. 14:31) పాపులయొక్క మరణశిక్ష కొట్టివేయుటకై నేలపై వ్రాసినది ఆ హస్తమే (యోహాను 8:6) ప్రభువు తన శిష్యులను పరిపూర్ణ ప్రేమరూపముతో అంతమువరకు ప్రేమించుచు ఆయన స్వాస్థ్యముతో పాలిభాగస్థులుగా చేయుచున్నదని తెలుపుటకై వారి పాదములను నీళ్ళతో కడిగి వస్త్రముతో తుడిచిన హస్తములు (యోహాను 13:4) ప్రభువుతో శిష్యులను, శిష్యులతో ప్రభువును ఏకమై జీవించుటకు ప్రభువుయొక్క శరీర రక్తములను పంచి ఇచ్చిన హస్తములై ఉన్నవి (యోహాను 6:56) హవ్వమ్మను చేసినప్పుడు ఆదామును గాయపరచిన హస్తములే సంఘమును సిద్ధపరచుటకు గాయపరచబడెను. పాపిని పరదైసునకు కొనిపోయినది ఆ హస్తములే. అందుకే బాలలోక సంఘము "యేసుని చేతులందు యేసుని రొమ్మునన్-నాకు అభయమందు అందె పరుండెదన్" అని పాడుకొనుచున్నది. ఆదిలో శరీర, ప్రాణ, ఆత్మలను కలుగజేసిన ఆ హస్తములే ఇక్కడ శరీర ప్రాణాత్మలను రక్షించిన స్థితిని చూచుచున్నాము.

4. మహిమరూపధారియైన క్రీస్తుప్రభువు సంఘమునకు సహాయ కారుడై తన్నుతాను కనబరచుకొనుచు (మార్కు. 16:20) సంఘమును (యోహాను 20:26-27 లూకా 24:39-43) సిద్ధపరచుచుండెను. తప్పిపోయిన కుమారుడు దరిద్రుడై వస్త్రహీనుడై పందులమంద దగ్గరనుండి తన తండ్రియొద్దకు వచ్చినపుడు తండ్రి కౌగలించుకొని ముద్దుపెట్టుకొని శుద్ధిచేసి వస్త్రములను ఉంగరమును, పాదరక్షలను దొరింపజేసి రాజకుమారునిగా చేసి రాజ విందు చేసెను. అలాగే ప్రభువు సంఘమును తన చేతులందుంచుకొని (యోహాను 10:28) తన రక్తముతో శుద్ధిచేసి, తన శరీర రక్తములనిచ్చి సంఘమును బలపరచుచు తన ఆత్మనిచ్చి ఆయన రాకకై సిద్ధపరచుచుండెను. ఈ బాలలోకములో ఆయన సిద్ధపరచినదంతయు తల్లి తన బిడ్డలను కౌగిటయందుంచుకొని, సిద్ధపరచిన రీతిని పోలియున్నది. భూమిపై ఇప్పుడు సిద్ధముచేయబడిన వధువు రేపు మధ్యాకాశములోనికి రానైయున్న ప్రభువు కౌగిటలోనికి ఆకర్షింపబడును. ఈ స్థితి అంతటిని ఎరిగిన సంఘము ప్రభువు ఎడమచేయి నా తలక్రింద ఉన్నదనియు ఆయన

తన కుడిచేతితో నన్ను కౌగలించుకొనుచున్నాడని పలుకుచున్నది. ప్రియ చదువరీ! ఆరోహణకాలమందు తన శిష్యులను దీవించుచు వెళ్ళిన ప్రభువు యొక్క దీవెన హస్తములు నేడు దీవించుచునే ఉన్నవి. (లూకా. 24:50). అట్టి దీవెన భాగ్యము మీకందరికిని కలుగునుగాక! ఆయన కౌగిట అను దైవసన్నిధిలో సిద్ధపడి మేఘములోనికి ఆకర్షింపబడు దీవెన మీకు కలుగును గాక!

"యెరూషలేము కుమార్తెలారా! పొలములో ఇర్రులనుబట్టియు, లేళ్ళను బట్టియు, మీచేత ప్రమాణము చేయించుకొని ప్రేమకు ఇష్టమగువరకు మీరు లేపకయు కలతపరచకయు ఉండుడని మిమ్మును బతిమాలుకొను చున్నాను." పరమ. 2:7.

ప్రభువునందు ప్రియులారా! రెండవ అధ్యాయములోని వచనములో వధువు పుష్పరూపము గుర్తై ప్రేమను ధ్వజముగా ఎత్తుకొని ప్రేమాతిశయముచేత మూర్ఛిల్లి దైవసన్నిధిలో ప్రభువు హస్తములందుండి యెరూషలేము కుమార్తెలను సంబోధించి పలుకుచున్నది.

1. యెరూషలేము కుమార్తెలు:- క్రైస్తవ సంఘముయొక్క జన్మ స్థలము భూలోక యెరూషలేము. యెరూషలేము కుమార్తె అనగా నామక క్రైస్తవ సంఘమని అర్థము. వీరును పరలోక యెరూషలేము కొరకు సిద్ధపడినవారు నిజ క్రైస్తవులు సంఘము సంఘ కన్యక, నామక క్రైస్తవులు యెరూషలేము కుమార్తెలు. ఈ సంఘములోనివారు అనేకమైన అనుభవములు కలిగినవారు. ఉదా:- మత్తయి 25 అ॥లో ఉన్నట్లు పదిమంది కన్యకలేగాని పెండ్లి కుమారునితో లోపలికి వెళ్ళిన కన్యకలు ఉన్నారు. అలాగే వెళ్ళలేని కన్యకలు కూడ గలరు. వారు, వీరు కన్యకలే వధువు సిద్ధపడిన సంఘ కన్యక గనుక యెరూషలేము కుమార్తెలని, వధువు సంబోధించుచున్నవారు ఆత్మీయ జీవితములో ఉన్నతానుభవములేని క్రైస్తవులు. అనగా నామక క్రైస్తవులు.

2. ప్రమాణము చేయించుకొనుచున్నది:- ప్రమాణములు చాలా రకములు. వాటిలో కొన్నింటిని మాత్రమే ఉదహరించుకొందము. ఎ) "నా పరిశుద్ధతతోడని నేను ప్రమాణము చేసితిని." కీర్తన 89:37. ఇశ్రాయేలీయులతో దేవుడు నాతోడు అని ప్రమాణము చేయుచున్నాడు (కీర్తన. 89:4). నేను మీకిచ్చిన వాగ్ధానమును నెరవేర్చకపోయినచో నేను లేనట్లే అని అర్థము. ఈలాగున నరులతో దేవుడు చేసిన ప్రమాణము. బి) నరుడు దేవునితో చేసిన ప్రమాణము. నాకేమియు లేకపోయినా నా దేవునియందు నేను సంతోషించెదను, హబక్కూకు 3:17,18. సి) మానవుడు మానవునితో చేసిన ప్రమాణము. అబ్రాహాము తన ఇంటనున్న పెద్దదాసుడైన ఎలియాజరుతో నీ చెయ్యి నా తొడక్రింద నుంచి నా కుమారునికి అన్యజనాంగము నుండి (కనానీయులు) కన్యకను తేక, నా స్వదేశమందున్న జనాంగములోనుండి తీసికొని రమ్ము అని ప్రమాణము చేయించెను (ఆది. 24:2-4). డి) అన్యులుచేసిన

ప్రమాణము. అన్య జనాంగమునుండు (మోయాబీయులు) దేవుని ఏర్పాటు జనాంగములోనికి వచ్చిన రూతు చేసిన ప్రమాణము మహోన్నతమైనది రూతు 1:15-17. ఇ) వదూవు యెరూషలేము కుమార్తెలను ప్రమాణము చేయమనుట. వదూవు అనే సంఘ కన్యక యెరూషలేము కుమార్తెలతో మీకు అతి ప్రియమైన బహుసౌందర్యము కలిగిన చుర్రుకైన లేళ్ళు అలసి నిద్రపోవుచుండగా వాటిని నిద్రనుండు ఆటంకపరచిన మాపై మీకెంత కష్టముగా నుండును. అలాగే దైవ సహవాసమందున్న నన్ను కలతపరచవద్దు అలాగు చేసిన యెడల ప్రభువునకు నాకు చాల కష్టము మరియు మీరు నన్ను లేపినచో కలత పరచినచో మీ లేళ్ళు దుప్పులు (ఇర్రులు) చనిపోనట్లే అని యెరూషలేము కుమార్తెలతో వదూవు అనుచున్నది.

3. ప్రేమకు ఇష్టమగువరకు:- దైవసన్నిధిలు ధ్యాన సమయము ఆత్మీయ జీవన సుఖమును అనుభవించు సమయము (అనగా = విశ్రాంతి) ఆత్మీయ అంతస్తును అనుభవించు సమయము. అమూల్యమైన ఆత్మీయ అర్ధములను నేర్చుకొను సమయము. మంచి అమృతధారలు త్రాగు సమయము. దైవ ప్రత్యక్షత సమయము ప్రభువుతో పరలోకపు దూతలతో సహవాసము చేయు మంచి తరుణము. యోహానువలె ఆత్మ వశులమై భూలోకములో ఉండగానే పరలోక అనుభవము పొందు సమయము. "ఆనందమగు ముక్తియే నా మందిరము" అనే కీర్తనలో పొందబోయెడు ముక్కి భువియందే గాంతుము. అను చరణము ప్రకారము విశ్వాసికి ముక్తి కల్గినదను నిశ్చయత తెలియు సమయము గనుక ప్రేమకు ఇష్టమగువరకు అంటే అనుభవించు వరకు అంతరంగమునకు ఆనందము కలిగి తృప్తి కలుగువరకు, ఏదోయొక అనుభవము కలుగును లేదా ఆత్మకు సంతృప్తి కలుగువరకు, వదూవు నన్ను లేపవద్దు. కలతపరచవద్దనుచున్నది.

4. లేపవద్దు:- యెరూషలేము కుమార్తెలతో వదూవు చేసిన మనవి, లేపవద్దు అనగా మంచి పట్టుదలగల ప్రార్థనపట్టులో ఉన్నప్పుడు ఎవరైన ప్రార్థన గది తలుపు తట్టిన ప్రార్థన పాడైపోవును. అప్పుడు బయటకు వచ్చి తలుపు తట్టిన వారిని చూచి దయచేసి నేను ప్రార్థనలో ఉన్నప్పుడు ఇకమీదట నన్ను లేపవద్దని చెప్పుదురు. దీనినే లేపుట అందురు. స్వజనులు, స్నేహితులు ప్రార్థనశాలకు వెళ్ళకుండ ఆటంకపరతురు. బైబిలు నేర్చుకొనుటకు, సువార్తను ప్రకటించుటలో ఏకీభవించుటకు ఆశ కలిగినప్పుడు వారిని ఆటంకపరతురు. అలాగు ఆటంకపరచిన వారి మెడకు తిరుగటి రాయి కట్టి వారిని సముద్రములో పడవేయుట మంచిదని ప్రభువు చెప్పియున్నాడులూకా. 17:2. చదువరులారా! ఒకరి మంచి పనిని ఆటంకపెట్టవద్దు. ఒకరు దైవభక్తి సంపాదనార్ధమై చేయు ప్రయత్నములకు పనులకు అడ్డుపెట్టరాదు.

5. కలత పరచవద్దు:- దైవభక్తి విషయములను అత్యాసక్తితో నేర్చుకొనుచు అభివృద్ధి పొందగోరుచున్న వారికి లేనిపోని నిరుత్సాహము గల మాటలు చెప్పుట వలన కలత కలుగును. ప్రార్థన మానవద్దు. వెళ్ళవద్దు అనరుగాని వెళ్ళువారి మనసులు

నొచ్చుకొను మాటలందురు వానిని గూర్చి ఇతరులయొద్ద కల్పనా కథలు చెప్పుదురు. అప్పుడు వినినవారి మనసులలో కలత ఏర్పడును. ఒకానొకప్పుడు కలత పరచువారు సజ్జనులై ఉండవచ్చును. భక్తిగలవారై ఉండవచ్చును. కలతపరచుచున్నట్లుగా గాని, ఆటంకపరచుచున్నట్లుగా గాని, వారికి తెలియకపోవచ్చును దుర్జనులైతే బుద్ధి పూర్వకముగా చేయవలెనని చేతురు. రోమా. 1:28. వధువు సంఘము రాకడకు సిద్ధపడక పోవుటకు అనగా అంతస్తునకు ఆటంకమైనవారు అన్యులు, నామక క్రైస్తవ సంఘము. ఇంకను కలతపరచువారు ఏడు గుంపులుగా నున్నారు. వారినిగూర్చి కొంతవరకు ధ్యానించుకొందుము.

6. 1) ప్రార్థనాపరులను ఆటంకపరచువారు:- ఏలి యాజకుడైన గాని, హన్నాయొక్క ప్రార్థన స్థితిని ఎరుగక కలత పరచెను (1సమూ. 1:12-17). ప్రార్థనా పరుడైన దానియేలును అనుదిన ప్రార్థనా జీవితమును శత్రువులు రద్దుచేయ ప్రయత్నించినవారు. అట్టివారు ఇప్పుడును కలరు (దానియేలు 6:5-24). 2) సువార్త యాత్రను ఆటంకపరచువారు: కార్య. 4:18-20. ఇప్పుడు ప్రపంచమందలి ప్రాముఖ్యమైన పట్టణములకు వెళ్ళి సువార్త ప్రకటించుచుండగా ఆ సువార్త సేవను ఆటంకపరచువారు గలరు. మరియు పత్రికలను చేతపట్టుకొని పట్టణములలో పత్రికలు అందించుచుండగా ఆ వెళ్ళిన వారిని చూచి వెళ్ళలేనివారు (చాలమంది క్రైస్తవులు) వారిని చూచి సువార్త ఇక్కడ లేదా ఇక్కడ సేవచేయకూడదా అంతదూరమెందుకు వెళ్ళాలి? (మార్కు 16:15) పట్టణములను, ప్రాంతములను చూచుటకే అని కలత పరచువారు కలరు (కార్య. 2:13). 3) సాక్ష్యము చెప్పువారిని ఆటంకపరచువారు: (కార్య. 1:18) క్రీస్తు ప్రభువును గూర్చి తమ స్వానుభవమును ప్రకటించు వారిని ఆటంకపరచు వారెందరో కలరు (కార్య. 22:22). సాక్షమంతా నిజమా? వారు ఉన్నదీ, లేనిదీ కల్పించి తమ ఘనతను గోరి చెప్పుకొందురు. ఈ సాక్ష్యమును ఎలాగు నమ్మాలి- అని ఇప్పుడును సాక్ష్యజీవితమును నిందించి అవమానపరచి ఇతరులకు చెప్పి కలత పరచువారును కలరు (మత్తయి. 2:3,4). పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందినవారిని నిందించువారు, పరిశుద్ధాత్మను వేరుగా పొంద నవసరములేదు. బాప్తిస్మము పొందినపుడే పరిశుద్ధాత్మను పొందితిమి అని పలుకువారు కలరు. మీరు పొందినది దైవాత్మ కాదు, దురాత్మ అని పొందనివారు పొందినవారిని అంటున్నారు.

అపొస్తులులైనవారు ఆత్మపూర్ణులై అన్యభాషలు మాట్లాడుచున్న వారిని చూచి వీరు క్రొత్త మద్యముతో నిండా మత్తులైయున్నారు అని నిందించునట్లు ఇప్పుడును నిందించి కలత పరచువారును కలరు కార్య. 2:13. పరిశుద్ధాత్మ బాప్తిస్మము. మీకును పిల్లలకును దూరస్థులందరకిని కార్య. 2:39. అనగా అన్ని కాలములలో అన్ని స్థలములలో ఉన్నవారందరికి అని అర్థము. 38వ వచనములో ఉన్నరీతిగా మార్పులేనిదే బాప్తిస్మము పొందనిదే పరిశుద్ధాత్మ బాప్తిస్మము ఎట్లు పొందగలము? 5) స్వస్థ పరచువారిని ఆటంకపరచువారు:-లూకా 11:14,15. ప్రభువు అనేకమైన

అద్భుతమును చేసెను. (లూకా. 6:19) అలాగే ఆది సంఘము కూడా అద్భుతమును చేసెను. ఇప్పుడును ప్రభువు నామమున అద్భుతమును చేయువారును గలరు. దైవశక్తినిబట్టి దయ్యమును వెళ్ళగొట్టిన ప్రభువునే దయ్యము మూలన వెళ్ళగొట్టుచున్నాడని నిందించి కలత పరచినట్లు ఇప్పుడును అటువంటివారు కలరు మత్తయి 9:34. 6) దైవ ప్రత్యక్షతను ఆటంకపరచువారు: కార్య. 22:14 9:10 పునరుత్థానుడైన ప్రభువును చూచి శిష్యులకు చెప్పినపుడు స్త్రీల మాటలు శిష్యులకు వెర్రి మాటలుగా ఉండెను లూకా. 24:11. శిష్యులు ప్రభువును చూచి దయ్యమని భయపడిరి లూకా. 24:37. వారు చూచికూడా అలాగున పలికిరి. ఇప్పుడు చూడకయే పలుకుచున్నారు. తోమా సందేహించెను. యోహాను 20:24-29. కనిపెట్టువారికి దేవుడు కనబడుచు మాట్లాడును అను దైవ ప్రత్యక్షత కలవారిని చూచి దేవుడు కాదు దయ్యము కనబడుచు మాట్లాడుచున్నదని నిందించి కలతపరచువారు కలరు. ఎవరైనా ప్రభువు నాకు కనబడలేదు, మాట్లాడలేదు అని చెప్పిన సందేహింపక నమ్మువారే మహాధన్యులని ప్రభువు చెప్పిన తరగతిలోని వారు కన్ను ఉన్నవారు చూడగలరు. ప్రకటన. 20:12. 7) దైవసన్నిధిని కలత పరచువారు: లూకా 10:38-42. విశ్వాసి తన గదిలో దైవ ధ్యానములో నుండగా ప్రభువును దూతలను, పరిశుద్ధులను చూచి వారు చెప్పునవి వినుటయే దైవసన్నిధి. ఇటువంటిది వట్టిదని చెప్పి కలతపరచువారును కలరు. దైవసన్నిధి విలువ నెరుగక తాము చేయు సేవయే గొప్పదని దైవసన్నిధిలో ఉన్న మరియమ్మను ప్రభువును కలత పరచిన మార్తవంటివారును నేడు కలరు.

గమలియేలు ధర్మశాస్త్రోపదేశకుడు ప్రజలందరిచేత ఘనత నొందినవాడు. ఒక పరిసయ్యుడు క్రీస్తు మతస్తుడు కాకపోయిన, అపొస్తలులు చేయు కార్యము దైవసన్నిధి సంబంధము కాకపోతే ఆగిపోవును, దైవ సంబంధమైనదైతే దానిని ఆటంకపరచిన దేవునితో పోరాడు వారమగుదుము. జాగ్రత్త సుమీ అని పలికెను. కార్య. 5:33,34, పై విషయములలో అనుభవము లేనివారైనను గమలీయేలువంటి సద్భావము కలిగిన వారు నేటి కాలమందు కలరు.

బ్రతిమాలుకొనుచున్నాను:- వధువు నన్ను లేపవద్దు, కలత పరచవద్దని బ్రతిమలాడుచున్నది. క్రీస్తు ప్రేమ నెరిగిన ఆయన సంఘము ప్రభువు పాపిని ప్రేమించి బ్రతిమలాడుచు మార్పునిచ్చి మహిమ లోనికి చేర్చుకొనునో అట్లే ఆ పద్ధతిని సంఘము వినియోగించుచున్నది. రెండు వేల సంవత్సరములనుండి కృప చూపుచు రక్షణలోనికి, మహిమలోనికి రండని ప్రేమతో బ్రతిమలాడుచున్న యేసుక్రీస్తు ప్రభువు రూపమును ఎరిగిన వధువు సంఘము కూడా ఆటంకపరచవద్దని బ్రతిమిలాడుచున్నది. ఓ చదువరీ! నీవు అనేకుల ఆత్మీయ జీవితమునకు ఆటంకముగా ఉండకుము. వధువు సంఘమునకు కల్గిన దైవసహవాస ఆనందదీవెన మీకు కలుగును గాక!

"ఆలకించుడాు నా ప్రియుని స్వరము వినబడుచున్నది. ఇదిగో అతడు వచ్చుచున్నాడు. గంతూలు వేయుచు కొండలమీదను, ఎగసి దాటుచు మెట్టలమీదను అతడు వచ్చుచున్నాడు." పరమ. 2:8.

ప్రభువునందు ప్రియులారా! పరమ గీతార్ధములోని పరమార్ధమును గ్రహింతురుగాక! ప॥ గీ॥ 1వ అధ్యాయము నుండి 2:7 వరకు పెండ్లికుమార్తె విశ్రాంతితో కూడిన సహవాసమునందు పెండ్లి కుమారునితో నున్నది ఇరువురి సంతోషకరమైన సహవాసము విశ్రాంతితో కూడినది. పాతనిబంధన గ్రంథముయొక్క స్వరము ప్రభువు వచ్చుచున్నారని తెలుపుచున్నది. ఈ స్వరము యొక్క సంపూర్ణత పరమగీత గ్రంథము చెప్పుచున్నది. పెండ్లి కుమారుడైన క్రీస్తు ప్రభుని మొదటిరాకడ మరియు రెండవ రాకడయొక్క పరిపూర్ణ స్వరము 2:8లో పలుకుచున్నది. 2:7నందు ప్రేమకు ఇష్టమగువరకు దైవసన్నిధియందు వధువు 2:8నందు ప్రియుని స్వరము వినుచు ప్రియుని రాకకు చూచుచున్నానని ఈ నూతన స్థితిని బయలు పరచుచున్నది.

ఆలకించుడు:- పాతనిబంధన కాలపు విశ్వాసులు ప్రభుని స్వరము వినిన వారు విన్న రీతిని అందరు వినవలెనని ఆలకించండి అని పలుకుచున్నారు. నేటికాల విశ్వాసులు కూడ ఆయన స్వరము విని, వినని వారితో మీరును ఆయన స్వరమును ఆలకించండి అని పలుకుచున్నారు. విశ్వాసి అనుభవించిన సంగతి అవిశ్వాసికి చెప్పినను తమ అనుభవములో లేనందున అర్ధముకాదు గనుక నమ్మరు. పై వచనములలో ప్రియుడు అని సంబోధించిన ప్రియురాలు దీర్ఘకాలము ఎదురు చూచినను మెసియా ప్రియుడే కాని ఇక్కడ ప్రియుని స్వరము వినుచున్నాను అని చెప్పుచున్న ప్రియురాలికి నా ప్రియుడు అనుమాట మరింత విశేషమైన అనుభవమును తెలుపుచున్నది. పా॥ని॥ విశ్వాసులు మెసియాయొక్క స్వరమును వాగ్ధానముల ద్వారాను ప్రవచనముల ద్వారాను, దైవదర్శనముల ద్వారాను, దైవ సేవకులు బోధించిన బోధలద్వారాను, మతాచారముల ద్వారాను విన్నారు. అయితే నేటికాల రాకడ విశ్వాసులు దర్శనము ద్వారా, స్వరము ద్వారా, స్వప్నముల ద్వారా, వ్రాత ప్రత్యక్షత ద్వారా, రాకడ గుర్తుల ద్వారా, దైవవాగ్ధానముల ద్వారా, బోధించు బోధకుల ద్వారాను ప్రియుని స్వరము వినుచున్నారు. క్రైస్తవ వేతరులు కూడ అనేకులు ప్రభుని స్వరమును వినుచు ఆయన మాట్లాడుచున్నారని తెలియజేయుచున్నారు. ఇది రాకడ కాలము గనుక ఆయన అందరితోను మాట్లాడును.

ఇదిగో ఆయన వచ్చుచున్నాడు:- ఇదిగో అను ఈ విశేషమైన మాట ప్రభువు చేయనైయున్న కార్యమునకు ముందుగా వాడిరి (యోహాను 1:29 ప్రక. 22:7). ఆది మానవుల పాపపతన సమయమందు దేవుడు స్త్రీ సంతానమందు (ఆది. 3:15) భూమిమీదికి వచ్చెదననియు స్తుతి నొందుటకు షేము దేవుడు గనుక (ఆది. 9:26) భూమియొక్క సమస్త వంశములు దీవింపబడుటకు దేవుడు అబ్రాహామునందును

(ఆది. 12:3). నిత్యశాంతి పొలునకు యూదా పొలునకు యూదా గోత్రమునందును, (ఆది. 49:10) దైవనక్షత్రముగా యాకోబునందును, సంఖ్యా 24:17) మోషేవంటి ప్రవక్తగను (ద్వితీ. 18:18) మోడైన యూదా సంతతిలో చిగురై నిత్య జీవఫలము లిచ్చుటకు (యెషయా 11:1) యెషయానందును, నిరంతర రాజుగా నుండుటకు దావీదు వంశమునందును. (2సమూ. 7:5) దేవుడు నిత్యము నరులకు తోడైయుండుటకు ఇమ్మానుయేలుగా (యెషయా 7:14) కన్యక గర్భలమందును, నిత్యుడగు తండ్రులుగను, సర్వశక్తిగల దేవుడుగను, రాజ్యభారముగల రాజుగను, సమాదానకర్తగను, దేవమానవ కుమారుడుగను, పాపచీకటిలోనున్న ప్రజలకు రక్షణమహిమ వెలుగుగను, నరవంశమునందును, భూలోక మానవులలో ఒకరుగా లెక్కింపబడుటకు బెత్లేహేమునందును, (మీకా 5:2) వచ్చుచున్నానని చెప్పిన ప్రభువును చూచి ఆయన వచ్చుచున్నాడని పలికిరి.

(1) క్రీస్తుప్రభుని రెండవ రాకడ మనకాలమందే, అని భూలోక రాజ్య సంబంధాముగా తెలియుచున్నది. దానియేలు 2వ అ॥లో ఒక విగ్రహమున్నది, ఆ విగ్రహము అన్యజనుల పాలునకు గుర్తు అని ప్రవక్తయైన దానియేలు చెప్పెను. ఆ విగ్రహములోని భాగములు ఒక్కొక్క రాజ్యమును సూచించుచున్నవి. విగ్రహములోని చివరి భాగము వ్రేళ్ళు, ఆ వ్రేళ్ళరాజ్యకాలమే మనకాలము. ఇది అతకనికాలము (దానియేలు 2:43–45) మానవ పరిపాలనా చివరికాలము. ఈ కాలమందే ఒక రాయి వచ్చి విగ్రహమునంతటిని చితుకగొట్టునని వ్రాయబడలయున్నది (లూకా 20:17,18) ఆ రాయి క్రీస్తే. (1కొరింథి. 10:4) అక్కడనుండల మానవ రాజ్యముపోయి దేవుని రాజ్యమైన క్రీస్తురాజ్యము వచ్చును. ఈయన వెయ్యి సంవత్సరములు భూమిమీద పరిపాలన చేయును. ప్రభువు మనకాలమందే వచ్చునని ఈ స్థితి నెరిగినవారందరు ప్రభువు వచ్చుచున్నారని పలుకుచున్నారు. ప్రభువు చెప్పిన (2) ఉపమాన భావము (మార్కు. 13:32–37) ఇంటి యజమానుడు ప్రభువు దాసులు రెండవ రాకడ కనిపెట్టు విశ్వాసులు (1) ప్రొద్దు గ్రుంకుట:– నీతి సూర్యుడైన క్రీస్తు ప్రభుని అంగీకరింపక సిలువవేసి చంపిన యూదమత చివరికాలము క్రైస్తవమత ప్రారంభకాలము (2) అర్ధరాత్రి దీపమైయున్న బైబిలు దాచబడలన సంఘ మధ్యకాలము మతోద్ధారణకాలము. (3) కోడికూత సంఘమధ్య కాలము తరువాతి కాలము. లోకమంతట సువార్త ప్రకటించుటకు పనిచేసిన మిషనెరీల కాలము. (4) తెల్లవారు కాలము, ప్రభువు రెండవ రాకడ కాలము. సూర్యోదయమునకు ముందు సృష్టిలోనికి వెలుగువచ్చి సూర్యుడు వచ్చుచున్నాడని వెలుగు చెప్పుచున్నట్లు ప్రభువు వచ్చుచున్న రాకడ సూచనలన్నియు ప్రజలకు పూర్తిగా తెలియబడుచున్న మనకాలమే గనుక ఆయన వచ్చుచున్నాడు.

3) 7 ఉపమానములు ప్రభువు క్రైస్తవ సంఘ ప్రారంభము నుండల రెండవ రాకడ వరకు జరుగు స్థితిని తెలియజేసిరి. (మత్తయి 13:1–49) గలిలయ

సముద్రములో చేపలు పట్టుచున్న పేతురు, అంద్రెయ అనువారిని నన్ను వెంబడించుడి. మిమ్మును మనుష్యులను పట్టు జాలరులనుగా చేతునని పలికిన ప్రభువు సువార్తవలనువేసి వారిని పట్టుకొని, వారిని సిద్ధపరచి, వారికి సువార్త వలవచ్చి మీరు సర్వలోకమునకు వెళ్లి సర్వసృష్టికి సువార్త ప్రకటించుడి అని పంపెను. వారు ఈ లోకమను సముద్రమంతటను సువార్త వలను వేసిరి (మత్తయి 4:18-22)లో నున్నట్లు నేటికి ఆ సువార్త వల నిండినది. దానిని దరికిలాగి మంచివాటిని గంపలలో చేర్చి చెడ్డవాటిని బయట పారవేయును అని ఉన్నది. సువార్త లోకములో పూర్తియైనది గనుక ప్రభువు రెండవమారు వచ్చి సిద్ధపడిన వారిని పరమునకు చేర్చును. మిగతా వారిని లోకములోనే ఉంచివేయును. వారికి 7 సంవత్సరములు మహాశ్రమ కలుగును. ఈ స్థితిని నెరిగిన వారు ప్రభువు వచ్చుచున్నారని పలుకుచున్నారు.

4) ప్రకటన 2,3 అధ్యాయములలో నున్నట్లు క్రైస్తవ సంఘము 7 భాగములు. 7 సంఘకాలములు, 7 అనుభవ అంతస్థులుగా ఉన్నది. ప్రతి సంఘ కాలములోను 7 అంతస్తులకు తయారగుచున్నది. ఈ చివరికాలములలవొదికయ సంఘకాలము. 1901 నుండి రెండవ రాకడ వరకు లవొదికయ కాల సంఘము ప్రభువుతో సహవాసము కలిగి సింహాసనముపై కూర్చుండు అంతస్తు సంపాదించుకొనవలసినది. గాని అట్లు చేయక నులివెచ్చగా నుండి ప్రభువు నోటనుండి ఉమ్మివేయబడు సంఘముగా నున్నది. క్రైస్తవ సంఘములో ఉన్నందున గొప్పవారమనుకొను చున్నది, గాని లోక ధన, ఘనతలను కోరి లోక సహవాసమునందుండి ప్రభువు సహవాస మెరుగనందున, ఆత్మీయరీతిగా దౌర్భాగ్యస్థితి, దిక్కుమాలినస్థితి, దరిద్రత, అంధత్వము, దిగంబరత్వము కలిగినది. ఈ దినములలో అనేకులు ప్రభువు నొద్దకు వచ్చి ఆయన సహవాసమును సంపాదించుకొని, ఆయనను చూచు కన్నులను, ఆయన మాట వినగలుగు చెవులను సంపాదించుకొని రాక కొరకు సిద్ధపడుచున్నారు (సామెతలు 20:12). ఇట్టివారు ప్రభువు వచ్చుచున్నారని పలుకుచున్నారు. ఉన్నపాటున వచ్చుచున్నాను - అనుపాటలో

కడు బీదవాడ నంధుడను దౌర్భాగ్యుడను - చెడిపోయి పడియున్నాను సుడివడిన నా మదికి స్వస్థత - చెడిన కనులకు దృష్టి భాగ్యము బడయ వలసినవన్ని నీచే - బడయుటకు నా యొడయడా ఇదే.

ప్రభువు రెండవ రాకడను సూచించు అన్ని రకములైన గురుతులు నెరవేరినవి, అని లోకములోని క్రైస్తవ సంఘము గుర్తించి ప్రకటించుచున్నది. ఇక జరుగవలసిన గురుతులు లేవు. గురుతులలో కెల్ల గొప్ప గురుతు విశ్వాసమే అనునట్లు లోకమంతటిలో ఈ రాకడ విశ్వాసమే కనబడుచున్నది.

శ్రీ యేసు క్రీస్తు నాధుడు - శీఘ్రముగా వచ్చును అను పాటలో గురుతులు సమాప్తి - గురుతని గ్రహింపవలెను. గురుతులలో కెల్ల గొప్ప - గురుతు విశ్వాసము - ఈ గురుతు గలిగియుందము. దేవుడు సర్వసృష్టిని నరులకొరకు చేసి దేవుడు నరులతో సహవాసము చేయుటకు నరులను సృజించెను.

"ఆలకించుడాు నా ప్రియుని స్వరము వినబడుచున్నది. ఇదిగో అతడు వచ్చుచున్నాడు. గంతులు వేయుచు కొండలమీదను ఎగసి దాటుచు మెట్టలమీదను అతడు వచ్చుచున్నాడు." పరమ. 2:8.

గంతులువేయుట అనగా ఆనందమునకు ఉద్రేకమునకు త్వరగా వచ్చుటకు గురుతు మందసము దావీదు పురమునకు రాగా దావీదు యెహోవా సన్నిధిని గంతులువేయుచు నాట్యమాడుచుండెను (2సమూ. 6:16). గంతులు వేయువాడు త్వరగా నడచువానికంటె త్వరగా రాగలడు. ఎప్పుడు నేను బెత్లేహేములో జన్మింతునా, ఎప్పుడు పాపులతోను, సుంకరులతోను కూసి భుజింతునా! అని మెసీయా పరలోకము నుండి భూలోకమునకు వచ్చెనేగాని ఈ పాపలోకమునకు ఎందుకు వెళ్ళవలెను? అని అనుకొనుచు రాలేదు. ఆదిమానవుడు దేవునితోగల సహవాసము పోగొట్టుకొనెను. ఆ సహవాసమును తిరిగి నరులకిచ్చుట కొరకు వచ్చెను. వచ్చి పాపుల పాపములు పరిహరించి, రోగుల రోగములను స్వస్థపరచి భూత పీడితుల భూతములను వదలించి మృతులను బ్రతికించెను. బందిపోటు దొంగల మధ్య సిలువ వేయబడిన ప్రభువునకు వారితో సహవాసము ఆయనకెంతో సంతోషము ఎందుకనగా బందిపోటు దొంగగను మార్చివేసి పరదైసునకు తీసికొనిపోవుటకు ఆయన వారి మధ్యకు వచ్చుట సంతోషముతో గంతులు వేయుచు వచ్చుటయైయున్నది. సముద్ర తీరమున చేపలు పట్టువారిని ప్రభువు వెంబడించి, వారు ప్రభువును వెంబడించు వారినిగాచేసి వారితో 31/2 సంవత్సరములు సహవాసము గలిగి వారిని గొప్ప సహవాసపరులుగా చేసెను. అందుకే వారు మన సహవాసమైతే తండ్రితోకూడను ఆయన కుమారుడైన క్రీస్తు యేసుక్రీస్తుతో కూడ ఉన్నది అని పలుకుచున్నారు (1యోహాను 1:1-3). దేవునితో నరులకు ఇట్టి సహవాసాంతస్థును ఇచ్చుటకు ప్రభువు సంతోషముతో గంతులు వేయుచు వచ్చుట కాక మరెట్లు వచ్చును?

మొదటి రాకకాలములో వచ్చుచున్న ప్రభువునకు శ్రమ, అవమానము, మరణము ఉన్నను భూమిమీదకు వచ్చుటకు గంతులు వేయుచు వచ్చిన యెడల తనతో సమరూపమైన వధువు సంఘము పెండ్లి కుమారుడై వచ్చి పరమునకు తీసికొని వెళ్ళుటకు మరింత గంతులు వేయుచు వచ్చుచుండెను. తండ్రియందు కుమారుడు, కుమారునియందు తండ్రి సంఘమునందు ప్రభువు, ప్రభువునందు సంఘము ఏకమై నిత్యసహవాసము చేయుటకై సంఘమును కొనిపోవుటకు వచ్చుచున్న ప్రభువు గంతులు వేయుచునే వచ్చుచున్నాడు.

కొండలు గుట్టలు:- ప్రభువు రాకుండ అనేక పెద్ద పెద్ద ఆటంకములు చిన్నచిన్న ఆటంకములు వచ్చినను ప్రభువు వచ్చుట మానలేదు. దైవారాధికులైన యూదులలో విగ్రహారాధన అను పాపము ప్రవేశించి దేవునికి దూరస్థులైన దేవుడు వారిని విడిచిపెట్టక ఇతర దేశముల చెరలోనికిపంపి విగ్రహారాధన పాపము వారిలో

లేకుండా పూర్తిగా ధ్వంసము చేసి క్రీస్తు ప్రభువు వీరిలో జన్మించెను. అట్లే ఈ కాలమందు క్రైస్తవ సంఘములో ప్రభువు రాకుండుటకు అనేక అడ్డులు, ఆటంకములు ఉన్నను వాటిని పరిహరించి ప్రభువు వచ్చి సంఘమును తీసికొని వెళ్ళనైయున్నాడు. ఇది మనుష్యులకు అసాధ్యముగాని ఆయనకు సాధ్యము. ఈ మాటను క్రైస్తవులలో అనేకులు నమ్మకపోయినను, అన్యజనాంగము నమ్మకపోయినను ఆయన రాక మాత్రము తప్పదు. మొదటి రాకడే తప్పలేదు. ఇక రెండవ రాక తప్పునా? తప్పదు.

ఎగసిదాటుచు వచ్చుచున్నాడు:- కొంతమంది ఎంత చెప్పినను వినరు, నమ్మరు, సిద్ధపడరు. వీరిని ప్రభువు విడిచిపెట్టి పెండ్లి సంఘమును తీసికొని వెళ్ళును. విడువబడినవారు 7 ఏండ్లు మహా శ్రమకాలములో నుందురు. మొదటి రాకడప్పుడు యెరూషలేములోని శాస్త్రులు మికా 5వ అధ్యాయములో ఉన్నట్లు ప్రభువు బేత్లెహేములో జన్మించును అను ప్రవచనమును ఎరుగుదురు. ప్రవచన నెరవేర్పు కలుగునని తెలియును, గాని వారు అందుకు సిద్ధపడలేదు. కాని సమయము వచ్చినపుడు ఆ ప్రవచనమును హేరోదు రాజుకు చూపించిరి.

బైబిలు పండితులైన శాస్త్రులు ఎరిగి సిద్ధపడనంత మాత్రమున ప్రభువు బేత్లెహేములో జన్మింపక మానునా? వారిని విడిచి అనగా బేత్లెహేములో జన్మించెను. ఈ కాలమందు ప్రభువు రెండవమారు వచ్చుచున్నారని తెలిసి సిద్ధపడని వారెందరో కలరు. వారు సిద్ధపడనంత మాత్రమున ప్రభువు రెండవసారి వచ్చుట మానునా? మానక వారిని విడిచి సిద్ధపడిన వారిని తీసికొనిపోవుటకు ఆయన అనుకొన్న ఘడియలో వచ్చును. తూర్పు దేశపు జ్ఞానులు యూదులు కాకపోయినను విశ్వాసులు గనుక శరీర రీతిగా దర్శనమిచ్చెను. ముఖాముఖిగా చూడగల భాగ్యము వారికి దొరికెను. ఎంత ధన్యులు? అట్లే ఈ దినములలో క్రైస్తవ సంఘములోనివారు అనేకులు సిద్ధపడకపోయినను ప్రభువు ఇతరులకు దర్శనమిచ్చి మాటలాడి వారిని రెండవ రాకడకు సిద్ధపరచుచున్నారు. అట్లు సిద్ధపడు విశ్వాసులు ఎంత ధన్యులు? - ప్రియవిశ్వాసీ! ఎన్ని ఆటంకములున్నను ప్రభువును చూచేకన్ను, ఆయన స్వరము వినగల చెవిని, ఆయన రాకకొరకు సిద్ధపడు భాగ్యమును ప్రభువు మీకు అనుగ్రహించుగాక!

"నా ప్రియుడు ఇఱ్ఱివలె నున్నాడు. లేడిపిల్లవలె ఉన్నాడు. అదిగో మనగోడకు వెలిగానతడు నిలుచుచున్నాడు. కిటికీగుండా చూచుచున్నాడు. కిటికీకంత గుండా తొంగిచూచుచున్నాడు." పరమ. 2:9.

ప్రభువునందు ప్రియులారా ఈ వచనమునందు ప్రియుడు (పెండ్లి కుమారుడైన ప్రభువు) సిద్ధమై అతివేగముగా వచ్చుటకు దూరముగా అనగా సంఘముయొక్క అడ్డులకు ఆవల నిలుచుండి ప్రియురాలి అంతరంగ అనుభవదృష్టిద్వారా ప్రియుడు చూచుచున్నాడని ప్రియురాలు పలుకుచున్నది.

(1) నా ప్రియుడు:- నా ప్రియుడు అని ప్రియురాలు పలికినప్పుడెల్ల ప్రియురాలు ప్రియునితో గల సహవాసమువలన కలిగిన ఏదోయొక నూతన అనుభావ అంతస్తు గలిగిన నా ప్రియుడని ప్రియురాలు పలుకుచున్నది. ప్రియురాలు ప్రియుడని పలుమారు పలుకుటలో ఒకసారి పలికిన పలుకునకును, మరొకసారి పలికినపలుకునకును గల ప్రత్యేకతను చూడగలము.

(2) నా ప్రియుడు ఇర్రివలె నున్నాడు:- లేడిపిల్లవలె నున్నాడు అని ప్రియురాలు పలుకుచున్నది. ఇర్రి తల్లి లేడి (లేక) లేడిపిల్ల (ప॥ గీ॥ 2:7) ఈ రెండు చిన్న పిల్లలు చిన్నవి అందమైనవి. అతివేగముగా పరుగెత్త గలవి. లేడికన్న పిల్ల వేగముగా పరుగెత్తునను వాడుకగలదు. ప్రియుడు ఇర్రివలె లేడిపిల్లవలె అతి సుందరమైనవాడును, అతివేగముగా వచ్చుచున్నాడనియు తెలుపుటకు ఇట్లుపోల్చెను. లేడి పిల్లకు చిన్నచప్పుడు కలుగగానే బహుచురుకుగాను, వేగముగాను పరుగెత్తును. అట్లే ప్రియురాలికి చిన్న ఆపదగాని, అవసరతగాని, కలుగగానే ప్రియుడు అతివేగముగా వచ్చి, ఆపద తప్పించి అవసరత తీర్చునని ఎరిగిన ప్రియురాలు ప్రియుని ఇర్రికిని, లేడిపిల్లకును పోల్చినది. గాని తుఫాను సమయమప్పుడు శిష్యులు ప్రభువును ప్రార్థింపగానే ఇంకొక్క క్షణమున్న వారు మునిగిపోవుదురని ప్రభువెరిగి దిగ్గున (అతివేగముగా) లేచి తుఫాను ఆపుచేసి వారి ఆపద తీర్చెను. అట్లే ప్రభువు రెండవ మారు వచ్చి సంఘమును తీసికొని వెళ్ళునప్పుడు, ప్రభువు మరొక రెప్పపాటు ఆలస్యము చేసిన వధువు సంఘము ప్రభువునకు దక్కదని ఎరిగి ఆ రెప్పపాటులోనే పరమునకు ప్రభువు సంఘమును కొనిపోవును. రెప్పపాటు అనగా సెకండులోని 11వ భాగము, అంతకన్న తక్కువ కాలపరిమితిని తెలుపు గడియారము ఈ లోకములోలేదు. ఆ రెప్పపాటు కాలములో జరుగు కార్యము చాలా ఎక్కువ, కాలపరిమితి చాల తక్కువ. 1థెస. 4:16,17 2కొరింథి. 15:52ను బట్టి చూడగా ప్రభువుయొక్క రాకడ ఎంత వేగమో మనకర్థమగుచున్నది. పాత నిబంధన కాలములో అతివేగమును తెలుపునది లేడిపిల్ల అని ప్రియురాలు ప్రియుని లేడిపిల్లకు పోల్చినది.

3) అదిగో:- అనగా ఈ పరమగీత గ్రంథము పాతనిబంధన లోనిది. గాన ప్రభువుయొక్క రాక చాలా దూరముగా నున్నదని తెలుపుటకు అదిగో అని పలికెను.

(4) మనగోడ:- 1) ఎఫెసీ. 2:14ను బట్టి చూడగా యూదులకును, అన్యజనులకును మధ్యనున్న గోడ ధర్మశాస్త్రమైయున్నది. యూదులకు మేము దేవుడు ఏర్పరచుకొన్న జనమైయున్నామనియు, మా జనములో ఇతరులు చేరవీలులేదనియు ఎందుకంటే రోమా 9:4,5ను బట్టి చూచిన ధర్మశాస్త్రము, నిబంధనలు, అర్చనాచారములు, వాగ్దానము, మాకున్నవిగాని ఇవి అన్యులకు లేవు. పితరులు మా వారు శరీరమును బట్టి క్రీస్తు యూదులైన మాలో జన్మించెను. అన్యులైతే సున్నతిలేనివారు ఇశ్రాయేలీయులతో సహపౌరులుకారు. పరదేశులు, వాగ్దాన నిబంధనలు లేని పరజనులు దేవుడు లేని వారు నిరీక్షణ లేనివారు క్రీస్తుకు దూరస్థులై యుండిరి. గనుక యూదులకును అన్యులకును గల ఈ భేదమే ఈ మధ్యగోడ.

ప్రభువు వచ్చి ఈ మధ్యగోడను పడగొట్టి ఉభయమును ఏకము చేసెను ఎఫెసీ. 2:14. దేవుడు అన్యులకును, యూదులకును, సమాన వరమిచ్చెను అపో॥కార్య. 13:17 ఎఫెసీ. 2:11-21. ఇది వరకు యూదుల మతము, అన్యుల మతము వేరు వేరు పేరులతో నున్నవి గాని క్రైస్తవ మతము వచ్చిన తరువాత ఆ బేధము ఆగిపోయెను యూదులైనను, అన్యులైనను క్రైస్తవ మతము లోనికి వచ్చిన తరువాత క్రైస్తవులే అనబడుదురు గాని వేరువేరుగా పిలువబడరు. యూదులకు అన్యులకు మధ్యనున్న ఈ గోడ అంతరించెను. (2) మరియొక గోడ, మనకును దేవునికిని మధ్యగల మన పాపపుగోడ, యెషయా 59:1. (3) యూదుల కాలమునకును క్రీస్తు జన్మకాలమునకును మధ్యనున్న నిశబ్దకాలము మరియొక గోడ ఎందుకనగా ఆ కాలమంతయు జరిగిపోతేనేగాని మెసీయా కనబడదు. మలాకీ గ్రంథమునుండాలు ప్రభువు వచ్చువరకున్న క్రీ.పూ. 430 సం॥లు కాలమే నిశబ్ద కాలము (4) యెరూషలేము దేవాలయములో పరిశుద్ధ స్థలమునకును, అతిపరిశుద్ధ స్థలమునకును మధ్యనున్న తెర మరియొక గోడ. ప్రభువు సిలువలో మరణించగానే ఈ తెర చినిగెను. ఈ మధ్య గోడ పోగానే యాజకులు మాత్రమేగాక అందరు తండ్రులయైన దేవుని కృపాసింహాసనము నొద్దకు ధైర్యముగా వెళ్ళు తరుణము దొరికినది (మత్తయి 27:51 హెబ్రీ. 10:19). (5) లోకరక్షకుడైన క్రీస్తుప్రభువు రెండువేల సం॥లు క్రితము వచ్చి లోకరక్షణార్థమై చేయవలసిన పనులన్నియు చేసినను యూదులు ఎరిగి యుండలేయు క్రీస్తుప్రభువు రాలేదు. ఇక వస్తారని నిరీక్షించుచున్నారు. వచ్చిన క్రీస్తుప్రభువును రాలేదనే ముసుగు వీరిపై నున్నది 2కొరింథి. 3:14-16. ఇది మరియొక గోడ. యూదులకు ఈ ముసుగు తీసివేయబడలేతే గాని వచ్చియున్న క్రీస్తు ప్రభువును మెసీయా అని గ్రహింపరు. యూదుల హృదయము క్రీస్తుప్రభువు వైపునకు ఎప్పుడు తిరుగునో అప్పుడు యూదుల ముసుగు తీసివేయబడును. క్రీస్తుప్రభువు రెండవమారు వచ్చి వధువు సంఘమును తీసికొని వెళ్ళిన తరువాత ఏడు సంవత్సరములు మహాశ్రమ కాలములో వచ్చు క్రీస్తును బాలలోక రాజ్యకాంక్షగల యూదులు ఈయనే మా మెసీయా అని అంగీకరింతురు. అంతెక్రీస్తు ఒక వారమువరకు అనేకులు నిబంధన స్థిరపరచును. అర్థ వారమునకు బలియు నైవేద్యమును నిలిపివేయును దానియేలు 9:27. వారమనగా 7 సం॥లు (ఆది. 29:28) (యెహెజ్కేలు 4:6) అర్థవారమనగా 31/2 సం॥లు అంతెక్రీస్తు పరిపాలన మొదటి 31/2 సంవత్సరములు ఉండును. ప్రక. 13:5. అప్పుడు బలియునైవేద్యమును నిలిపివేయును. క్రీస్తుప్రభువైతే ప్రజలకొరకు బలియై. బలియు, నైవేద్యమును నిలిపివేసెను. (హెబ్రీ. 7:28 9:12). అంతెక్రీస్తు తాను బలికాకుండ నిలిపివేసి నందునను, అతని చర్యలు దైవత్వమునకు వ్యతిరేకముగా నున్నందునను అతనిని విసర్జించి క్రీస్తుప్రభువును అంగీకరించినందున వారిపైనున్న ముసుగు పోయినది. 2కొరింథి. 3:16. అప్పుడు వారు క్రీస్తుకొరకు అంతెక్రీస్తువలన హతసాక్షులై 144 వేల మంది రక్షింపబడలేరి. ప్రకటన 7వ అధ్యాయము.

(5) మెళుపట:- వెలిగ నతడు నిలుచుచున్నాడు. పైనున్న ఆటంకములకు మెళుపట ప్రియుడు నిలుచుచున్నాడు. అనగా ఆయన వచ్చుకాలము ఇంకనూ కాలేదు. అందుచేత వెలిగా నిలుచుచున్నాడని వ్రాయబడియున్నది. ఆయన ఉన్నారనియు వచ్చుచున్నారనియు నమ్మిరి ఎంతకాలము ఆలస్యమైననుసరే రెండవసారి రానైయున్న ప్రభువు నేటి సంఘమునకు మెళుహు నిలుచుండి చూచుచున్నారు. ఎందుకనిన నేటికాల సంఘము లవొదికయ సంఘకాలము ప్రకటన 3:14-22. (1901వ సంవత్సరము నుండి రాకడ వరకు) నేటి సంఘకాలములో అన్ని మిషనులవారు అన్ని గ్రూపులవారు ఒకరి తరువాత మరియొకరు ఈ సంఘములో నున్నారు. ఈ సంఘస్థితి ఆత్మీయ జీవితములో వెచ్చగానైనను చల్లగానైనను లేక నులివెచ్చగా నున్నందున ప్రభువు తన నోట నుండి ఉమ్మియు నుద్దేశించుచున్నారని తెలియుచున్నది. అంతరంగ వస్త్రములేని దిగంబరత్వము కలిగియున్నది. ప్రభువును తన అంతరంగస్థితిని చూడలేని అంధత్వములో నున్నది. గనుకనే ప్రభువు నీకు దృష్టి కలుగునట్లు నీ కన్నులకు కాటుక నాయొద్ద కొనుమని హెచ్చరించుచున్నారు. ఆయన స్వరము వినలేని మందస్థితి కలిగియున్నది. ఆత్మీయమైన ధనసంపాదన లేని దరిద్రస్థితియందుండి లోకధనమును, విద్యను, ఉద్యోగమును చూచుకొని మేము ధనికులమని తన గొప్పతనమును చెప్పుకొనుచున్నది. తాను అంధత్వములో నుండి అంతరంగానుభవము గల మహాత్ముల నెరుగకయే నిందించుచూ దూషించుచున్నది. ఇట్టి స్థితిగల సంఘము మెళుహు ప్రభువు నిలుచుచున్నారు. పాత నిబంధన సంఘమునకు వెలిగా అతడు నిలుచుచున్నాడని వ్రాయబడినట్లు నేటికాల సంఘమునకుకూడ ప్రభువు వెలిగా నిలుచుచున్నారు. ప్రక. 3:20. అందుకే పురుషోత్తమ చౌదరి అను భక్తుడు ఉన్నపాటు వచ్చుచున్నాను" అను కీర్తనలో ఇట్లు వ్రాసిరి (4వ చరణము)

కడుబీద వాడ నంధుడను దౌర్భాగ్యుడను - చెడిపోయి పడి యున్నాను నుడి వడిన నా మదికి స్వస్థత - జెడిన కనులకు దృష్టిభాగ్యము బడయ మలసినవన్ని నీచే - బడయుటకు నా యొడయుడాయిదే ॥ఉన్నపాటు॥

నెమ్మదిలేని మనసులకు నెమ్మది, దృష్టి చెడిన కనులకు దృష్టి భాగ్యమును ఇంక నీవలన పొందవలసిన అనుభవములన్నియు ప్రభువా! నీవలననే పొందవలెను గాన అందుకే ఉన్నపాటునే నీ సన్నిధికి వచ్చుచున్నాను అని భక్తుడు పాడిన కీర్తనయందు చూడగలము. ఈ చరణము నందున్నట్టుగనే అన్ని మిషనుల నాయకులు ఆలస్యము చేయక కలిసికొని దైవ సన్నిధియందు "దేవా! మాకు కనబడుము. మాతో మాట్లాడుము. మాకు నేర్పవలసినవి నేర్పుము." అని నా వద్ద చేర్చుకొనుడని పలికిన ప్రభువును (మత్తయి 11:20) అడిగి మౌనముగా ఆయనయొద్ద కనిపెట్టిన (కీర్తన 37:7 అపో.కార్య. 1:4) ప్రభువును చూచు కన్నులను ఆయన మాటను వినగల చెవిని ఇచ్చును. పరిశుద్ధాత్ముడు అపోస్తలులపైన దిగుచున్నపుడు ఆయన శబ్దమును విని ఆయన వారిపై వ్రాలినట్లుచూచిరి. అపో.కార్య. 2:2-3 మన సందేహములను

తీర్చును. యోహాను 20:26-28. మన ప్రశ్నలన్నిటికి జవాబు చెప్పును. అపో.కార్య. 1:6-7. ఇట్లు చేసిన అన్ని మిషనులలోని ఆయారకములైన సిద్ధాంతములు అంతరించును. ప్రభువు బయలు పరచిన సిద్ధాంతములే నేటి క్రైస్తవ సంఘము నందుండగలవు. అన్ని మిషనులకు ఐక్యత కలుగును. అప్పుడు దేవుడొక్కడే రక్షకుడైన క్రీస్తు ప్రభువు ఒక్కడే. దైవగ్రంథమైన బైబిలు ఒక్కటే. దైవ స్థాపితమైన క్రైస్తవ సంఘము ఒక్కటే అని చెప్పు మనకు సిద్ధాంతము లొక్కటే యుండును గదా!

(6) **1) కిటికీగుండ చూచుచున్నాడు:-** కిటికీ కంత గుండ తొంగిచూచుచున్నాడు. ప్రభువు భూమిపైకి రాలేదు. పరలోకమునుండలు చూచుచుండెను. కిటికీలో నిలువబడలు చూచుచున్నట్లున్నది. పాత నిబంధన కాలమువారికి ప్రభువును చూచు అనుభవము కిటికీలోనుండలు కిటికీకంతలో నుండలు చూచిన ఎట్లు తక్కువగా కనబడునో అట్లే వారియొక్క ప్రత్యక్షతా స్థితి తక్కువగా నున్నట్లు తెలియుచున్నది. వచ్చుచున్నారని విన్నవారు వాగ్దానములు ద్వారా, ఆచారములద్వారా, వర్తమానములు ద్వారా విన్నారని ప॥గీ॥ 2:8నందు వ్రాసితిమి. ఈ వచనమునందు ఆచారములద్వారా, ప్రభువు ఉన్నట్లును బలిద్వారా పూర్తిగా నున్నట్లును చూచి తెలియజేయు చున్నట్టున్నది. కిటికీగుండా కిటికీకంత గుండా చూచుచున్నట్లుగా ఉన్నది. అనగా పాతనిబంధన కాలములోని కొందరికి దైవప్రత్యక్షత కొద్దిగానున్నట్లు తెలియుచున్నది. కొందరు చూడలేని స్థితిగలవారున్నారు గాని ఆయన ఉన్నట్లు నమ్ముచున్నారు. ఇది ప్రత్యక్షత కాదుగాని నమ్మట కొందరికి బహిరంగముగా కనబడలునట్లున్నది. అట్టివారిలో మోషే ఒకరు. మరి కొందరికి ప్రభువు జన్మమునుండలు రెండవ రాకడవరకు జరుగబోవు చరిత్రను వారి దర్శనములలో చూచిరి. అట్టివారిలో యెషయా ఒకరు. (2) సువార్తల కాలములో పాతనిబంధన కాలములోని భక్తులకు ప్రత్యక్షమైన ప్రభువే యేసుక్రీస్తను పేరున శరీరధారిగా లోకములో ప్రత్యక్షమాయెను. ప్రవక్తల ద్వారా పలికిన లేఖనము నెరవేరెను.లూకా. 4:17:20 హెబ్రీ. 1:2. ఈ ప్రభువు లోకములోని అన్ని రకములైన ప్రజలకు కనబడలు మాట్లాడెను. ఆయన సిలువ మరణము పొంది పునరుత్థానుడైన తరువాత కొందరు స్త్రీలకు అపోస్తలులకు కనబడలు మాట్లాడెను. ఐదు వందలకు పైన సహోదరులకును ఒక్కమారె కనబడెను. 1కొరింథి. 15:6. ప్రభువు ఆరోహణ సమయమందు అపోస్తలులతో కనబడలు మాట్లాడుచు, దీవించుచూ ఆరోహణమాయెను. లూకా. 24:50-52 అపో.కార్య. 1:9. (3) మనకాలము అనగా క్రైస్తవ సంఘ ప్రారంభ కాలమునుండలు ప్రభువు రెండవ రాకడ వరకు అపోస్తలుడైన పౌలు అననీయ మొదలైన అనేకులకు కనబడలు మాట్లాడెను. అపో.కార్య. 9:27 అపో.కార్య. 9:10-11 అపోస్తలుల కార్యములలోను, పత్రికలలోను, ప్రకటనలోను అనేకులలో మాట్లాడలునట్లు చూచుచున్నాము గదా! మరియు సంఘకాలములోని ఎందరో భక్తులతో ప్రభువు కనబడలు మాట్లాడుచున్నారని ఎరుగుదురు. నేను ఎందుకు దాగియున్నాను. నేను ఒక్కొక్కరికి ఒకొక్కరీతిగా ప్రత్యక్షమగుచున్నానని ప్రభువు సోదరు సుందరసింగుగారితో

చెప్పెను. ఆదామునుండి మలాకీ వరకున్న భక్తుల ప్రత్యక్షత క్రమక్రమముగా ఎక్కువైనది గనుక చివరకు ప్రభువు శరీరధారిగావచ్చి అందరికి కనబడి మాట్లాడును. ప్రభువు పునరుత్థానము నుండి ఆరోహణమువరకు చూచిన అపోస్తులులకు దైవప్రత్యక్షత ఎక్కువైనందున ప్రభువుయొక్క ఆరోహణమును కన్నులారా చూచి ఆయన మాటలు విని మహానందముతో తిరిగివచ్చిరి. అప్పటినుండి ప్రకటన గ్రంథము వ్రాయువరకు దైవప్రత్యక్షత ఎక్కువగుచున్నది. ప్రకటన గ్రంథమును వ్రాయుటకు ప్రత్యక్షతమైన మహిమగల ప్రభువును యోహాను చూచెను. మనకాలము ప్రభుని రెండవ రాకడ కాలము ప్రభువును మధ్యాకాశములో కలిసికొని మహిమలోకమునకు వెళ్ళవలసిన కాలములో నున్న మనమెంత ప్రత్యక్షతను సంపాదించుకొనవలెను?

ప్రియ చదువరీ! ప్రభువు రాకడలో వెళ్ళవలెనను నీవు, ప్రభువును చూచియున్నావా? ఆయన దినదినము నీతో మాట్లాడుచు నిన్ను సిద్ధపరచు చున్నారా? ఇట్లు సిద్ధపడు దీవెన నీకు కలుగును గాక!

"ఇప్పుడు నా ప్రియుడు నాతో మాట్లాడుచున్నాడు" పరమ. 2:10.

1. ఇప్పుడు:- యోబు 42:5లో ఇప్పటి స్థితి కన్నులారా చూచుట రోమా. 8:1నందు ఇప్పుడు క్రీస్తు యేసునందున్న వారికి ఏ శిక్షా విధియు లేదు. ఫిలేమోను 1:11. ఇప్పుడు ప్రయోజనకరమైనవాడు.

పై వచనములో "ఇప్పుడు" అని పలికిన పలుకులు గతస్థితికంటె ఇప్పటి స్థితి హెచ్చయినదిగా తెలియజేయుచున్నది. ఇట్లే పరమ గీతమునందున్న ప్రియురాలియొక్క స్థితి అనగా ప॥గీ॥ 1వ అధ్యాయములోనుండి 2:9 వరకు గల స్థితి ఇట్లున్నది.

1. ప్రియురాలు ప్రియుని ప్రేమ రుచి నెరిగి ఆయన నామ పరిమళమును గలిగి ఆయనవల్ల ఆకర్షింపబడిన కన్యకలతో కలిసి, ఆయన సహవాస సంఘమును అంతఃపురములోనుండి, ప్రియుని నోటి ముద్దులందుకొనుచు, ఆయననుబట్టి సంతోషించుచు ఆయన ప్రేమను స్మరించుచు, యథార్థమైన మనసులతో ఆయనను ప్రేమించుచుండెను.

2. ప్రియురాలు తాను శ్రమలోనున్నను సౌందర్యముగానే నున్నట్టు పలుకుచున్నది. ఈ సౌందర్యవతి తన ప్రియునిచే మేపబడుచున్న మందయొద్దకు తనను చేర్చవలసినదిగా వేడుకొనుచున్నది.

3. వీడిన ప్రియురాలు తన ప్రియునిచేత నారీమణి అను బిరుదును కలిగి, ఫరోరథాశ్వముల వంటి బలము సంపాదించి, అంతరంగ ఆభరణములతో అలంకరింపబడిన ప్రియురాలికి త్రిత్వమైయున్న ప్రియుడు ప్రత్యేకమైన ఆభరణములను చేయించెదమని పలుకుచున్నారు.

4. ఇట్లు అలంకరింపబడిన ప్రియురాలు రాజైయున్న ప్రియుని విందుశాలయందు కూర్చుండి తన పరిమళ తైలపు సువాసనను వ్యాపింపజేయుచున్నది. మరియు తన ప్రియుడు తన రొమ్మునయున్న గోపరసమంత

సువాసన గలవాడని పలుకుచున్నది. ప్రియుడు శ్రమలో తన విషయములో చూపిన ప్రేమ, క్షమాపణలవలన కలిగిన కర్పూర పూగుత్తులవంటి ఫలితములను చూపుచున్నాడని ప్రియురాలు పలుకుచున్నది.

5. ప్రియురాలు ప్రియునికి ఆనందము కలిగించు పావన సుందర కన్నులు కలిగినదై ప్రియునితో సహవాసము చేయుచున్నది. ఆ సహవాసపుచోటు జీవమందిరమై యున్నదని పలుకుచున్నది.

6. ఆ సహవాసపు స్థలములో నీతి సూర్యుని కిరణములవలన షారోను పుష్పమువలెను, లోయలోనున్న పద్మమువలెను, ఆపదలున్నను వళ్ళీ పద్మమువలె ప్రియురాలు ప్రియునికి కనబడుచున్నది.

7. ప్రియుని సన్నిధిలయందు ఆనందములో కూర్చుండెను. గనుక ప్రియునియొక్క స్థితి తన జిహ్వకు మధురముగా నున్నది. ప్రియుడు ఈ అనుభావ జీవితమునందు ఇంక ఉన్నత స్థితికి ప్రియురాలిని తీసికొని వెళ్ళి తన ప్రభావనే ప్రియురాలి జీవితములో విజయ జెండాగా ఎత్తెను. ప్రియురాలు ఆ ప్రేమాతిశయమును స్మరించి సొమ్మసిల్లి బలాదరణకొరకు తనతోటివారిని కోరుచున్నది. ప్రియుని ఆదరణానందము కలిగి నా ప్రేమకు ఇష్టమై నేను లేచువరకు నన్ను కలతపరచి లేపవద్దని ఇతరులను కోరుచున్నది.

8. ఈ రీతినున్న ప్రియురాలు ప్రియుని స్వరము వినబడుచున్నదను మరొక నూతనానుభావమును తెలుపుచున్నది.

9. ప్రియుడు ప్రియురాలిని ఎట్లుచూచుచున్నది? ప్రియురాలికి కలిగిన ప్రత్యక్షత ద్వారా చూచుచున్న స్థితి ఇక్కడ తెలియుచున్నది.

ప్రియురాలు పై అనుభావ అంతస్తులకు కలిగి మరొక నూతన అనుభావ అంతస్తునందు ప్రవేశించినందున ప॥గీ॥ 2:10నందు "ఇప్పుడు" అను ప్రత్యేకమైన పలుకును పలుకుచున్నది. "ఇప్పుడు" అనగా పై అనుభావమంతా ఆగిపోయిన తరువాత మరొక నూతన అనుభావమును ప్రియురాలు తెలుపుచున్నది. గనుకనే "ఇప్పుడు" అని పలికెను.

2. నా ప్రియుడు:– అని ప్రియురాలు పలుకుటలో ప్రియుని యందు గల ప్రేమ, ప్రేమయందు గల జీవము, జీవమందలి జ్ఞానము, జ్ఞానమందలి శక్తి, శక్తియందలి పరిశుద్ధత, పరిశుద్ధత యందలి న్యాయము, న్యాయము నందలి స్వాతంత్ర్యము, స్వాతంత్ర్యమునందలి కాంతి, కాంతియందలి దీర్ఘశాంతము దీర్ఘశాంతము నందలి అదృశ్యత, అదృశ్యత యందలి సర్వవ్యాపకత్వము, సర్వవ్యాపకత్వము నందలి అనాది, అనాదియందలి అనంతములగు ప్రియుని సౌందర్య రూపమును తలంచి, స్మరించి ఆ దివ్యస్వరూపమును కలిగియుండుటకు ప్రయాసపడుచున్న ప్రియురాలు నా ప్రియుడని పలుకుచున్నది.

3. నాతో:– ఈ గీతములో ప్రియుడు పలికిన పలుకులను, ప్రియురాలు మాటలాడిన మాటలను, ప్రియురాలు ఇతరులతో సంభాషించిన సంభాషణము

ఇతరులు ప్రియురాలిపై వేసిన ప్రశ్నలకు ప్రియురాలిచ్చిన జవాబులను గూర్చి. కాని ఇక్కడ ప్రియుడు మాటలాడగా విను స్థితిగల ప్రియురాలు ప్రియుడు నాతో మాటలాడుచున్నాడని పలుకుచున్నది.

4. మాటలాడుచున్నాడు:- దేవుడు ఆదియందు ఆయన పలికి సృష్టిని కలుగజేసెను. గనుక సృష్టి ఆయన మాట నెరుగును. ఆదిలో దేవుడు సృష్టికి విధించిన క్రమమును నేటివరకును నెరవేర్చుచున్నది. దేవుడు తన స్వరూపమందు చేయబడిన ఆది మానవులతో దిన, దినము మాటలాడుచుండెను. పాప పతనము తరువాత దేవుడు మాటలాడుచుండగా మనుష్యుడు వినలేని స్థితి గలవాడయ్యెను. ఇట్టి వినలేని స్థితిగల మానవుని దేవుడు విడిచిపెట్టక తానుకలుగజేసిన సృష్టిద్వారాను, మనిషికి దేవుడిచ్చిన జ్ఞానముద్వారాను, మనిషిలో ఆయన ఉంచిన మనస్సాక్షిద్వారాను, మాటలాడుచు ఆయా కాలములలో నున్న ఆయనయందు భయభక్తులు గలవారితో వ్రాయించిన ఆయన వాక్యముద్వారాను మాటలాడుచుండెను.

1. సృష్టి:- దేవుడు భూమిని ఇల్లుగాను, ఆకాశము పైకప్పుగాను, మేఘములను నీటి బిందెలుగాను, జ్యోతులను దీపములుగాను, జలము పానము కొరకును, గాలిని శ్వాసకొరకును, పంటలు, పండ్లు, ఆకులు, ఆహారము కొరకును, పశువులు వృత్తిసహాయము కొరకును, పక్షులు, జలచరములు ఆటవస్తువులుగాను, గనులు ధనార్జన కొరకును, గడ్డినేల తివాచిగాను, మేఘము వస్త్రముగను, అంధకారము భూమికి పొత్తిగుడ్డగను, వేసి సృష్టిని కలుగజేసెను (యోబు 38:4-9) ఇట్టి వినోదకరమైన సృష్టిని దేవుడు మనకొరకు చేసెను. ఈ సృష్టి మనకు కనబడుచు. ఇట్టి సృష్టిని చేసిన దేవుడున్నాడని తెలియజేయుచున్నది. దేవునియొక్క లక్షణములన్నిటిని సృష్టికనబరచుచు మనతో మాట్లాడుచున్నది (కీర్తన. 19:1-4).

2. జ్ఞానము:- మానవులకు మంచి, చెడులను తెలియజేయు చున్నది. మంచి ననుసరించి మేలును, చెడు ననుసరించిన కీడనీ ఈ జ్ఞానమునుబట్టియే అర్థమగుచున్నది. ఈ జ్ఞానమే దేవుడు మనలోనుంచిన మరొక బోధకుడు. ఈ బోధకునివల్ల దేవుడెట్టివాడోనని తెలిసికొనగలము (1రాజులు 4:29). మానవ జ్ఞానమే మనుష్యులకు అనేక విధములు ఉపయోగమైయున్నట్టు మనకు కనబడుచున్నది. మానవ జ్ఞానమే ఇంత ఉపయోగకరమైనదిగా నున్నయెడల దేవుని జ్ఞానమెంత ఉపయోగమో ఆలోచించండి అని మనకు బోధించుచున్నది.

3. మనస్సాక్షి- దేవుడు మనిషిలో ఉంచిన ఇంకొక బోధకుడు మనస్సాక్షి, అనగా మనిషి మనసులో లోపల ఉండి సాక్ష్యమిచ్చునది. మనిషి దేవునికి విరుద్ధకార్యము చేయుటకు యత్నింపగా వద్దని చెప్పునది మంచిది చేయుటకు సహాయపడుచున్నది. ఇదే మనిషిలోనున్న దేవుని స్వరము. ఈ రీతిని మనస్సాక్షి మాటలాడుచున్నది విని దేవుని కనుగొని, రక్షణ సంపాదించుకొనవచ్చును (రోమా. 2:15).

4. వాక్యము:– (బైబిలు గ్రంథము) దేవుడు ఆదినుండాలు, ఆయన బోలక్తుద్వారా మాటలాడుచున్న మాటలన్నియు వ్రాయబడాలున గ్రంథము. దేవుడు తన అంతరంగములోని వాక్యమును నరులు కంటికి కనపరచుటకు గాను దేవుడే స్వయముగా తనవ్రేలితో రాతిపలకలుపై వ్రాసి మోషేకు కనబరచెను. దేవుడు వ్రాయగా చూచి వ్రాత నేర్చుకొనిన మోషేచేత తన గ్రంథమును వ్రాయుటకు ప్రారంభింపజేసి 44 మంది (నలుబది నలుగురి) చేత ఈ గ్రంథమును వ్రాయించెను. చివరి గ్రంథకర్త యోహాను సృష్టి జ్ఞానము మనసాక్షి చెప్పలేని దేవుని అంతరంగములోని సంగతులకు ఈ గ్రంథము పూర్తిగా మానవులు కంటికి కనబరచుచున్నది. ఆయా కాలములలో, ఆయా స్థలములలో అనేకమంది వ్రాసినను వ్రాయబడాలున వ్రాతలు ఒకదానికొకటి సంబంధించియే యున్నవి. గనుక అసలు గ్రంథకర్త దేవుడే అని తెలియుచున్నది. దేవుని దివ్యలక్షణరూపమును అనాది నుండాలు అనంతమువరకునున్న ఆయన రక్షణ కార్యక్రమమును అన్ని లోకములలో ఆయన కలుగజేసిన మహిమ భాగ్యమును, పరిశుద్ధతను, పాపమును, ఈ గ్రంథము తెలియజేయుచున్నది. పాపమునుండాలు రక్షించుటకు ఏకైక రక్షకుడు క్రీస్తేననియు, క్రైస్తవ మతమే దైవసంకల్పమనియు తెలుపు గ్రంథరాజ్యము బైబిలొక్కటే. ఈ గ్రంథ వాక్యము ద్వారా దేవుడు మాటలాడుచుండెను (లూకా. 4:17–21).

5. యేసుక్రీస్తు:– ఈ సృష్టికర్తయైన దేవుడే నరరూపిగా యేసుక్రీస్తను పేరున లోకములో జన్మించే, నరులు దేవునిని చూడవలెనను ఆశను దేవుడైన క్రీస్తు నరుడుగా నుండాలు తన దైవత్వమును మానవులు కగపరచి వారి ఆశనుతీర్చెను. ఆయన చేసిన క్రియలవలన పలికిన పలుకులవలన ఆయనే సృష్టికర్తయని ఋజువుచేసికొనెను (యోహాను 1:2 కొలస్సె. 2:9). క్రీస్తు ప్రభువు మాటలు రోగులకు ఆరోగ్యదాయకముగను, అంధులకు అద్భుతదృష్టినిచ్చునదిగాను, మూగవారు దైవస్తుతి పలుకువారుగాను, పాపులకు పరిశుద్ధత కలిగించునవిగను, రక్షణదానమైన మోక్ష భాగ్యముగను, నరులు అక్కరలను తీర్చుటకు అద్భుతవాక్కుగను, బాధాత పీడితులకు విమోచన గానముగాను, భయకంపితులకు ధైర్యము కలిగించునవిగాను, అజ్ఞానులకు జ్ఞానసంపదగను, అవిశ్వాసులకు విశ్వాస దానముగాను, బీదలకు అద్భుతాహారముగాను, బోధకులకు అద్భుత శక్తిగల నీతి సంపదగను, మానవులందరికి శాంతియుతమైన ముక్తిమార్గముగను, మృతులకు జీవముగను, హింసనొందు వారికి విజయానందకరమైన దీవెనగను, దుఃఖితులు కన్నీరు తుడుచు మహిమహస్తముగను, మానవ జీవితమును మహిమ దైవకుమారుని జీవితముగాను, మార్చి ఇహపర జీవితములకు మహిమకరముగను, ఉండునట్లు పలికెను. ఈ రీతిని నరుడుగా నుండాలు మాటలాడెను (హెబ్రీ. 1 అ॥ము).

6. మాటలాడుచుండెను:– పరమగీతములో ప్రియుడు పరము నుండాలు లోకములో నున్న ప్రియురాలితో మాట్లాడగా ప్రియురాలు తన హృదయములో గ్రహించి నాతో మాటలాడుచుండెనని పలికెను (నెహెమ్యా 2:12).

రెండవరాక కాలములో ప్రియుడైన ప్రభువు ప్రియురాలైన వధువు సంఘముతో స్వయముగా మాటలాడుచుండెను. ఆరోహణ కాలములో తన శిష్యులతో మాటలాడిన రీతిగా నేడును మాటలాడుచుండెను. గనుకనే ఈ కాల వధువు సంఘము నా ప్రియుడు నాతో మాటలాడుచున్నాడని పలుకుచున్నది. నేడును అనేకమంది భక్తులతో ప్రభువు మాటలాడుచుండెను సాధుసుందర్‌సింగుగారు అరణ్యములో బండపై కూర్చుండియుండగా ప్రభువు వచ్చిరి. వచ్చిన ప్రభువును చూచి బండపైనుండి సుందరుడు లేవగా ఆ బండపై ప్రభువు కూర్చుండెను. సుందరుడు ప్రభువు పాదముల యొద్ద కూర్చొని కొన్ని ప్రశ్నలు ప్రభువుపై వేయగా ప్రభువు వాటికి సమాధానము చెప్పెను. అట్లు విని వ్రాయబడిన పుస్తకమే "ప్రభుపాద సన్నిధి" అనుపేరున వ్రాయబడిన పుస్తకమైయున్నది. ఇదే రీతిని బరంపురములో నున్న డా॥ ఆత్మనమ్మగారితోను, శ్రీ యం. దేవదాసు అయ్యగారితోను ప్రభువు మాట్లాడెను. ఈ దినములలో భారత దేశములో నున్న అనేకమందితో ప్రభువు మాటలాడుచుండెను. బైబిలు మిషనులోని విశ్వాసులలో ఇట్టి అనుభవమును చూడగలము. మధ్యప్రదేశ్‌లోని బస్తర్ జిల్లాలో నున్న జగదల్‌పూర్ సమీపమున బడేపురము అనే గ్రామములో యేసుదాసు అను ఒక సహోదరుడు ఆయనతోనున్న విశ్వాసులను ప్రార్థించుచుండగా ప్రభువు వారిమధ్యకు వచ్చి బోధించుట వారి మధ్యనుండి వెళ్ళిపోవుటకూడ వారందరూ చూచిరి. మరియు ప్రతి సంవత్సరము మధ్యప్రదేశ్‌లో నున్న బాగ్‌లౌడ్ (పులి గుహ) నొద్ద రెవ. వి. సుజీవరాజు గారు జరుపు కూటములకు వీరు రాగా వారిని ఫోటో తీసినప్పుడు వారితోపాటు ప్రభువుకూడ ఆ ఫోటోలో పడిరి. ఆ కాపీ మా వద్ద నున్నది.

ప్రభువు రెండవ రాక కాలములో నున్న మనము ఆయన మాటలాడగా వినలేనియెడల ఆయన రాకకొరకెట్లు సిద్ధపడగలము? ప్రియ చదువరీ! ప్రభువు నీతో మాటలాడగా నీవు వినగల అనుభవాంతస్తు ప్రభువు నీకు అందించును గాక!

"నా ప్రియురాలా! సుందరవతీ లెమ్ము, రమ్ము, చలికాలము గడచిపోయెను. వర్షకాలము తీరిపోయెను. వర్షమికరాదు." పరమ. 2:11.

1. పై వచనములో ఇప్పుడు ప్రియుడు నాతో మాట్లాడుచుండెనని ప్రియురాలు పలికెను. ఈ వచనమునందు ప్రియుడు ప్రియురాలితో మాట్లాడుచుండెను. దేవుని రొమ్మున నున్న ఆయన ప్రియకుమారుడైన క్రీస్తు ప్రభువు తన స్వరూపమందు చేయబడిన మనిషి పాపములైన నరకపాత్రుడై యుండగా చూచి ఆయన అదృశ్య దేవుడైయున్నను నశించిన దానిని వెదకి రక్షించుటకై తన్ను తాను రిక్తునిగా చేసికొని మానవుడై మానవుల పాదములను కడిగి వారిని తనతో సమాన వారసులనుగా చేయుటకై దాసుని రూపమును ధరించుకొనెను. ఈయన దేవుడును, నరుడును గనుక మానవులకు పరిపూర్ణ రక్షకుడు. గనుకనే మానవ పాపమును తనమీద వేసికొని సిలువ మరణము నొందెను. దేవుడు గనుకనే మరణమును జయించి

తిరిగి లేచెను. ఇట్టి నరకశిక్ష నుండాు తప్పించిన ఈ ప్రియుని ప్రేమను ప్రియురాు ఏమని వర్ణించగుదు?

తన స్వరక్తము ఇచ్చి సంపాదించిన సంఘమును తన స్వరూపమునకు సమరూపముగు దానినిగా మార్చుటకు ప్రియుడు తన శరీర రక్తమూనిచ్చి సిద్ధపరచుచున్న ప్రియుని ప్రేమను ప్రియురాు ఏమని కొనియాడగుదు? ఇట్లు ఆయన మహిమ రూపమునకు మార్చి రెండవమారు ప్రియుడువచ్చి తన ప్రియురాలిని మహిమలోకమునకు తీసికొని వెళ్ళును. ఇది మరింత ఉన్నతమైన ప్రేమ యని ప్రియురాు ఆనందించుచున్నది. వరుడైన క్రీస్తు ప్రభువునందు సంఘ వధువును, సంఘవధువైన తన ప్రియురాలియందు ప్రియుడై ప్రభువును ఏకమై యుండునట్టి ప్రేమ ఎంత మహిమ గుది? అంత ప్రేమనొందిన సంఘ వధువు క్రీస్తు ప్రభువును ప్రియునికి ప్రియురాు. కాక మరెవరు? ప్రియుడైన ప్రభువు తన ప్రాణముకంటె సంఘవధువే గొప్పదని ఎంచి ప్రేమించిన ప్రియుడైన ప్రభువు నా ప్రియురాలా అని సంబోధించుచున్నాడు. నా ప్రియురాలా! అని ప్రియుడు సంబోధించునప్పుడెల్లు ప్రియురాలితో నూతనమైన విశేషతను కనబరచుచుండెను. (1) పరమ. 1:9నందు ఫరో రథాశ్వముతో పోల్చెను. లోకములో నున్న అశ్వమున్నిటిలో ఫరో రథాశ్వము ఉన్నతమైనవి అట్లే కన్యకుందరిలో ప్రియురాలైన వధువు సంఘము ఉన్నతమైనది. (2) పరమ 1:15లో ప్రియురాలిని గువ్వకు పోల్చెను. పక్షులో పరిశుద్ధమైన కన్నుు గుది గువ్వ, పావురమే. అట్లే ఉన్న కన్యకులో వధువు సంఘమే ఇహపరములో పరిశుద్ధమైన స్థితి గుది. గనుక ప్రియురాుని సంబోధించుచున్నాడు. (3) పరమగీతము 2:2 ఇక్కడ ప్రియురాు వల్లీ పద్మమునకు పోల్చబడినది. అనగా ఎన్ని శ్రమున్నను సంఘవధువైన ప్రియురాు వాడుపోక వల్లీ పద్మమునకు పోల్చబడినది. అనగా ఎన్ని శ్రమున్నను సంఘవధువైన ప్రియురాు వాడుపోక వల్లీ పద్మమువలె వికసించియుండును గనుకనే ప్రియురాలా అని సంబోధించెను.

I. **సుందరవతీ:–** ప్రియుడు ప్రియురాలి సుందర స్థితినిచూచి సుందరవతి అని పుకుచుండెను. ప్రియుడు సహజమైన సుందరుడు. ఈ సుందరునివ్లు కలిగిన సృష్టి సుందరమైనది. దేవునియొక్క దివ్య క్షణమున్నియు ఈ సృష్టిలో కనబడుచున్నందుననే సృష్టి సుందరముగా నున్నది. ఇట్లే దూతులోను, మనుష్యులో కూడ ఉన్నవి గనుక వీరు సుందరమైనవారు. వీరందరిని మించిన అతిసుందరమైన స్థితి ప్రియుడైన క్రీస్తునందున్నది ఏుయనగా, దేవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరముగా క్రీస్తునందు నివసించుచున్నది. (కొసు. 2:9) అదృశ్యదేవునియొక్క రూపమును మానవు చూడలేరు. గనుక ఆ దైవత్వముయొక్క సర్వపరిపూర్ణత శరీరమందు క్రీస్తు కనబరచెను. గనుకనే అతిసుందరుడు, ఆదాముయొక్క సుందరరూపము హవ్వకు కలిగినట్లు ప్రియుడైన క్రీస్తుయొక్క సుందరరూపము ప్రియురాలైన క్రీస్తుసంఘమునకు కలిగెను. గనుకనే ప్రియుడు సుందరవతీ అని పుకుచున్నాడు. తన భార్యకొరకు

అలంకరింపబడిన పెండ్లికుమార్తెవలె సిద్ధపడి... ప్రక. 21:2 ప్రక. 19:7,8 కీర్తన. 45:10-15. ఈ రీతిని ప్రియురాలు ప్రియునియొక్క దివ్యస్వరూపమును దొరించుకొనినందున తన ప్రియురాలిని సుందరవతీ అని సంబోధించుచున్నాడు. ఈ రెండవరాక కాలములో ప్రియుని రాకకొరకై సిద్ధపడు అనేకులు తెల్లవారురఝామున 2లేక 3 గంటలకు లేచి శరీరశుద్ధి గలిగి వరుడైన క్రీస్తు ప్రభువునే తలంచుకొని మౌనముగా నుండి పై వ్రాయబడిన అలంకరణను అలంకరించుకొనుచున్నారు (యెహోవా ఎదుట మౌనముగా ఉండి ఆయన కొరకు కనిపెట్టుకొనుము. కీర్తన. 37:7 యెషయా 40:31).

సూర్యుండు పువ్వులకెంతో – సొగసైన రంగులిద్దున్ సూర్యుండైనట్టి యేసు – శుభగుణమలిద్దున్ ။షారోను။

II. **లెమ్ము:–** ప్రియుడు ప్రియురాలిని లెమ్ము అని పలుకుచుండెను. పాపస్థితిలో ఉన్నవారిని, వ్యాధి స్థితిలో ఉన్నవారిని, ఆపదలో ఉన్నవారిని, శ్రమలో ఉన్నవారిని, మృతులైనవారిని, లెమ్మనిచెప్పి లేపిన ప్రియుడైన ప్రభువు రేపు రెండవరాక కాలములో మధ్యాకాశములోనికి వచ్చి లెమ్మని పలుకకుండగనే ఆయన ప్రభావముచేత మృతులను లేపిన ప్రియుడైన ప్రభువు ప్రియురాలిని లెమ్మని పలుకుచుండెను.

III. **రమ్ము:–** పాపులను పరిశుద్ధులుగను, పామరులను పండితులుగను, పరలోక రాజ్యమర్మములను ఎరిగిన వారుగను, ఆయనచేయు రీతిగనే అద్భుతములు చేయుశక్తిగల వారినిగను, పరిశుద్ధాత్మ పూర్ణులుగను, శ్రమలున్నను ఆనందించువారిగను, పరలోక పరిశుద్ధులతో సహవాసానుభవము గలవారినిగను, అన్నిలోకములలోని సంగతులను ఇహమందుండగనే చూచి, విను ఆత్మ సంచారానుభవము గలవారినిగను, సజీవముగా మేఘము నెక్కగలుగువారినిగను, చేసిన ప్రియుడైన ప్రభువు ప్రియురాలిని రమ్మని పలుకుచుండెను.

IV. **చలికాలము, వర్షాకాలము తీరిపోయెను:–** సృష్టి క్రమములో ఒక కాలము తరువాత మరొక కాలము వచ్చినట్లు ఆత్మీయ జీవితములోను ఒక కాలము తరువాత మరొక కాలము వచ్చును. సృష్టి క్రమములో శ్రమ, సౌఖ్యములు కలిగినట్లు ఆత్మీయ జీవితములోను శ్రమానుభవము, సౌఖ్యానుభవము కలుగును. గనుకనే సృష్టి క్రమమును తీసికొని ఆత్మీయ జీవిత క్రమమునకు పోల్చిరి. చలి, వర్షాకాలము, ఈ రెండును సృష్టి క్రమములో మానవులకు స్వేచ్ఛలేని శ్రమకాలములే సంఘముయొక్క చరిత్రయును, విశ్వాసియొక్క చరిత్రయును చూడగా కష్టకాలమందును, హింసకాలమందును, శత్రుకాలమందును, స్వేచ్ఛగా మసలలేరు. ఒక్కొక్కప్పుడు సంఘమంతటికిని హింస కలుగును. మరొకప్పుడు విశ్వాసికి మాత్రమే హింస కలుగును. హింసకాలము విశ్వాసియొక్క తెలివి తక్కువమువలనగాని, పిశాచి ప్రయత్నమువల్లగాని, కలిగినప్పటికిని ప్రభువు సెలవుమననే అని గ్రహించి హింసకాలమును ధ్యానకాలమని భావించవలెను. జలప్రళయకాలములో ప్రభువు నోవహుతో ఉన్నాడు. గనుక జలప్రళయము నోవహును ఏమియు చేయజాలకపోయెను. జలప్రళయమువల్ల నోవహు ఓడ నేలమీద నుండి

అరారాతు కొండపైకి వెళ్ళినది. ఆ స్థితి నోవహుకు తెలియదు జలప్రళయము ఆగిపోయిన తరువాత తెలిసినది.

అలాగే విశ్వాసి శ్రమకాలములో ఉన్నతానుభవములోనికి వచ్చుచున్నట్లు తెలియకపోయినను, ఉన్నతానుభవములోనికి వచ్చును. జలప్రళయము తగ్గిపోయిన తరువాత ఓడకొండపైనున్న సంగతి నోవహునకు తెలిసినట్లు శ్రమకాలానంతరము విశ్వాసియొక్క స్థితియును తెలియగలదు. శ్రమకాలము తీరిపోయిన తరువాత నోవహు బలిని దేవుడు ఆఘ్రాణించినట్లు విశ్వాసియొక్క కృతజ్ఞతాస్తుతిని ఇంపైన పరిమళ వాసనగా అంగీకరించును.

ు. **వర్షమికరాదు:-** నోవహు కాలమందు జలప్రళయ అంతమందు దేవుడు సమస్త శరీరులను నాశనము చేయుటకు ఆలాగు ప్రవాహముగా నీళ్ళురావు అని ఒక నిబంధనచేసి దానిని స్థిరపరచెను. తర తరములకు గురుతు ఇదే అని ఆయన మేఘములో ధనస్సు నుండెను. ఆది. 9:8-13. తరువాత నోవహు కుటుంబము సమస్త జీవులు నూతన సృష్టితో దిగిరి. అట్లే శ్రమలోనుండాలి నూతన స్థితికి రమ్ము అని పిలుచుచుండెను. జలప్రళయము తరువాత ఇకరాదు అని దేవుడు పలికినట్లే, వర్షమిక రాదు అని పలుకు శ్రమ ఇక లేదు అని ప్రియుడు ప్రియురాలితో పలుకుచుండెను. శ్రమకాలము గడచిపోయినది. సౌఖ్యకాలము వచ్చును. ఈ సౌఖ్యకాల అనుభవ రూపమును చూపుటకే ప్రియురాలిని లెమ్ము. రమ్ము అని ప్రియుడు పిలుచుచుండెను. అనగా కష్టకాలములో క్రుంగియున్న ప్రియురాలిని లెమ్ము అని పలికిలేపుచున్నాడు. మరియు ఆ కష్టకాలములో ప్రియుడు ప్రియురాలికై సిద్ధపరచిన మహిమ ఎట్టిదో చూపుటకు రమ్మని పలుకుచున్నాడు. ప్రియురాలికి శ్రమకాలమున్నను విరామకాలముండును. ప్రియురాలికి శ్రమకాలము రెండవరాక వరకుండును గాని ప్రభుని రెండవరాక తరువాత ఇక శ్రమ ఉండదు. మిగతా విశ్వాసులకు ఏడు సంవత్సరములు శ్రమ. తరువాత ఇక శ్రమ ఉండదు.

ప్రియ చదువరీ! అన్ని కాలములలోను ప్రియునికి ప్రీతికరమైన సుందరస్థితి నీకు కలుగును గాక!

"దేశమంతటన పువ్వులు పూసి ఉన్నవి. పిట్టలు కోలాహలము చేయుకాలము వచ్చెను. పావురపు స్వరము మనదేశములో వినబడుచున్నది." పరమ. 2:12.

ఈ వచనమునందు కూడ ప్రియుడు ప్రియురాలితో మాట్లాడు చున్నాడు. పై వచనమునందు శ్రమకాలము తీరినది. గనుక లెమ్ము రమ్ము అని పలికిన ప్రభువు శ్రమ తీరిన తరువాత కలిగిన ఆనందానుభవస్థితి గురించి పలు వచనములలో తెలియజేయుచున్నారు. సృష్టిలోని కాలక్రమమును బట్టి వర్షాకాలము, చలికాలము తీరిన తరువాత వసంతకాలములో చెట్లు చిగిర్చి, పూతపట్టి కాయలు కాచినట్లు ఆత్మీయ జీవిత కాలానుభవములోను శ్రమకాలము తీరిన తరువాత వసంత కాలానుభవమువంటి సంతోష కాలము వచ్చినట్లు ఈ వచనములందు చూడగలము.

1. దేశమంతటను పువ్వులు పూసియున్నవి:- పాలస్తీనా దేశమందు పచ్చిక బయళ్ళు పుష్పములు విరివిగా ఉండును. ఈ దేశము దేవుని జనాంగమున్న దేశము. ప్రపంచమునకు ముఖ్యస్థానము. దేవుడు అనాదిలో తాను సంకల్పించిన రక్షణ కార్యక్రమమును జరిగించిన దేశము ఎఫెసీ. 1:6-8. ఈ జనాంగము ద్వారా పరిశుద్ధ గ్రంథము అను బైబిలు బయలు పరచబడినది యూదా జనాంగములో నుండియే దేవుడు, రక్షకుడైన క్రీస్తు ప్రభువుగా వచ్చెను. క్రీస్తు ప్రభువులో నుండి క్రైస్తవ సంఘము వచ్చినది. క్రైస్తవ సంఘములోనుండి పెండ్లికుమార్తె సంఘము వచ్చినది. ఈ సంఘము ద్వారా సర్వజనాంగములకు రక్షణవార్త అందింపబడి ఉన్నది. భూలోక మోక్షమందు క్రీస్తుప్రభువు భూమిమీద రారాజై వెయ్యి ఏండ్లు రాజ్యపరిపాలన చేయుటకు ఈ దేశమందలి ముఖ్యపట్టణమైన యెరూషలేములో సింహాసనాసీనుడై ఉండును. ఇక్కడనుండి సర్వలోకమునకు సర్వజనాంగములకు రాజ్యసువార్త ప్రకటింపబడును. మన పితరుడైన అబ్రాహామునుండి వెయ్యి సంవత్సరముల పరిపాలన వరకు ఈ దేశ వాస్తవ్యులైన దేవుని బిడ్డల కలిగిన ఆత్మీయానుభవముగల పనులే ఈ పుష్పములై ఉన్నవి. వీరియొక్క అనుభవములో వివిధ రకములైన శ్రమలున్నను శ్రమకాలాంతము పుష్పముల వంటి ఆనందకరమైన మహిమ అనుభవములు గలవు. ఈ దేశములనుండి ఇతర దేశములకు చెరకొనిపోబడినను ఆయాదేశములలో జనాంగమై ఉన్న యోసేపు షద్రకు, మేషకు, అబెద్నెగో, దానియేలు, ఎస్తేరు మొదలైనవారి అనుభవములలోను ఆనందకరమైన పుష్పానుభవ స్థితిని చూడగలము (ఎ) మోయాబు దేశమునుండి ఈ వాగ్దాన దేశము లోనికి వచ్చిన రూతులోను ఇట్టి అనుభవస్థితిని చూడగలము. లోకములోని అన్ని దేశములకు ఈ దేశము రక్షణయు, మహిమయు కలిగినంచిన దేశము ఎందుకనగా ఈ దేశమందు మహిమగల దేవుడైన క్రీస్తు ప్రభువు మానవుడుగా జన్మించెను. (బి) జర్మన్‌దేశ వాస్తవ్యులైన డాక్టర్ మార్టిన్ లూథరు □.□.□.□ గారి ద్వారానే దాచబడిన బైబిలు సర్వజనుల చేతిలోనికి వచ్చియున్నది. (సి) ఇంగ్లాండు దేశపు విక్టోరియా మహారాణి గారి 1858 ద్వారా బైబిలు సొసైటీ ఏర్పరచబడి బైబిలు సర్వలోక భాషలోనికి (1925) వెళ్ళియున్నది. లెక్కకు మించిన వ్యాఖ్యాన గ్రంథములు అచ్చువేయబడి సర్వలోకమునకు అందింపబడుచున్నవి. (డి) అమెరికా ఖండమునుండి లెక్కకు మించిన మిషనెరీలు లోకమంతటికి వెళ్ళి అనేకమైన శ్రమలుపడి హతులై కోటానుకోట్లు సొమ్మును ఖర్చుచేసి రక్షణ సువార్తను వ్యాపింప జేసిరి. (ఇ) ఇండియా దేశము (ఎస్తేరు 1:1 8:9) ఋషుల దేశము మరియు, ధ్యానపరుల దేశమునైయున్నది. క్రైస్తవ సంఘ చరిత్రలోని భక్తుల మూలన జరిగిన మహిమగల పనులెన్నో కలవుగాని వాటన్నిటిని వ్రాయలేము. బైబిలునందు ప్రకటింపబడిన దైవసన్నిధిని అనుభవములో లోకమునకు చూపించిన దేశమైయున్నది. ఈ దేశమందలి సాధుసుందరసింగుగారు, కైలాస మహర్షిగారు,

డాక్టర్ ఆట్మన్‌గారు బైబిలు మిషను బయలుపరచబడులున యం. దేవదాసు అయ్యగారు మొదలుగువారు ఈ దైవసన్నిధియొక్క అనుభవము తెలిపిరి. వీరివలననే వధువుగా సంఘము సిద్ధపడు రేపు రాకడలో షెఖీన మేఘమును ఎక్కగలరు. ఈ దేశమునకు ఉత్తరముననున్న హిమాలయ పర్వతములలో ఇటువంటి దైవసన్నిధి అనుభవము గలిగి సజీవముగా మేఘము ఎక్కగల క్రైస్తవ ఋషులు వేలకొలదిగా ఉన్నారు. మరియు ఈ దేశమునందు అన్ని దేశములలో ఉన్నవన్నియు కలవు. అనగా అన్ని మతములు, అన్ని రకములైన ఖనులు మన్ను, చెట్లు, మనుష్యులు, జీవులు కలవు. అదియునుగాక రెండవరాక కాలమందు మహిమ సువార్త అన్ని దేశములకు ప్రకటించుటకు ఈ దేశము ప్రధాన స్థానమగునని ఫాదర్ యం. దేవదాసు అయ్యగారికి దేవుడు బయలుపరచెను. ఆయా దేశములలో ఆయా కాలములలో అనేక రకములైన పుష్పములను పోలిన అనుభవము గల వారికే, దేశమంతట పుష్పించిన పువ్వులకు పోల్చబడులునవి. ప్రపంచమందంతటలోను క్రైస్తవ భక్తులు చేసిన ఉన్నత కార్యములను ప్రతి దేశములోను చూడగలము.

2. పిట్టలు కోలాహలము చేయుకాలము వచ్చెను:- (ఎ) పిట్టలు అనగా క్రైస్తవ సంఘములోని విశ్వాసులు. (బి) కోలాహలము = ఆనందము అనగా విశ్వాసులు తమ ఆనందమును తెలియజేయు కార్య క్రమములను కనబరచుచున్నారు. (సి) కాలము వచ్చెను అనగా లోకములో వసంత కాలమువంటి ఆనందకాలము వచ్చినట్లు క్రైస్తవ సంఘకాలములో క్రీస్తు ప్రభువుని రెండవరాకడ కాలము వచ్చెను. అనగా లోకరాజ్య పరిపాలన కాలమునకు మనకాలము చివరికాలము అంటే దానియేలు గ్రంథము 2:43లో ఈ కాలము అతుకని కాలము అనగా లోకములో ఒకరికి, మరియొకరికి పొసగని కాలము. దాని తరువాత బలమైన దేవుని రాజ్యకాలము వచ్చును. గనుక దేవ రాజ్యకాలముయొక్క సమీపములో ఉన్నాము. ఈ గురుతులను పుష్పములను చూచి విశ్వాసులు ప్రభువు వచ్చు కాలము వచ్చినదని కోలాహలము చేయుచున్నారు. అనగా సంతసించి స్తుతించి ప్రకటించుచున్నారు. క్రైస్తవ సంఘకాలము ఈ కాలము చివరికాలము. ఇక సంఘము భూమిమీద నుండక పరలోక సింహాసనము వద్దకు చేరుకాలము వచ్చునని ఆనందించుచున్నారు. ఈ రాకడ కాలములో జరుగుచున్న రాకడ గురుతులు అనగా ఆకాశములోనివి భూమిమీద ఉన్నవి. సముద్రములో ఉన్నవి. లోకములో ఉన్న ఆయా విషయములలోను ప్రజల జీవిత మార్పులోను ప్రజలకు సంభవించు భయంకర భ్రమలు, ఆపదలు, కరువు, వ్యాధులు, యుద్ధము, ఆకస్మిక మరణములు మొదలుగునవన్నియు చూచినపుడు ప్రభువు చెప్పిన ప్రకారము ప్రభువు రెండవరాకడ కాలము వచ్చియున్నదని గుర్తించి ప్రభువు వచ్చుచున్నారని ఆనందించుచున్నారు. క్రైస్తవ సంఘ విశ్వాసులలో కలుగుచున్న అనేక ఆత్మీయమైన అనుభవములను పుష్పములు కనబడుచున్నవి. ప్రభువుయొక్క

రెండవ రాకడ వార్తవిని అనేకులు తమ జీవిత స్థితి మార్చుకొని రక్షణ పొందుచున్నారు. ప్రజలందరిమీద నా ఆత్మను కుమ్మరించెదనని ప్రభువు చెప్పిన వాగ్దాన ఫలమైయున్న పరిశుద్ధాత్మ కుమ్మరింపు కలిగి వారి హృదయములు ఆత్మచే నింపబడి అనేకమైన సంగతులను అర్ధము చేసికొని అనేకులకు బయలు పరచుచున్నారు. పరిశుద్ధాత్మనిచ్చు పలు విధములైన కృపావరములు కలిగి ఆనందించు చున్నారు. ప్రభువును ముఖాముఖిగా చూచుచు ప్రభువుయొక్క స్వరమును వినుచున్నారు. పరలోక పరిశుద్ధుల సహవాసానుభవమును కలిగియున్నారు. దైవసన్నిధి అనగా దేవునితో నరులకు కలిగిన సహవాసము. ఈసన్నిధి కూటములు అన్ని స్థలములలో బయలుపరుపబడుచున్నవి. ఈ సన్నిధి సహవాసమువలన ప్రభువుని రెండవ రాకడకెట్లు సిద్ధపడవలెనో తెలియుచున్నది. పుష్పములను చూచి పక్షులు కోలాహలము చేసినట్లు విశ్వాసులుకూడ ఈ రాకకాలమందు రాకడ గురుతులనబడు పుష్పములను చూచి ఆనందించుచున్నారు.

3. పావుర స్వరము మన దేశములో వినబడుచున్నది:- పావురము అనగా పరిశుద్ధాత్మ పావురము. ప్రభువుయొక్క బాప్తిస్మ కాలములో ప్రభువుపై వ్రాలిన పావురము. ఈ పావురమే విశ్వాసులపై వ్రాలి వారిని వధువుసంఘ పావురముగా సిద్ధపరచెను. పరిశుద్ధాత్మ పావుర స్వరమెరిగిన ఈ సంఘ వధువనబడు పావురము. తన స్వరము వినిపింప జేయుచున్నది. పైన వ్రాయబడిన పక్షులు వేరు ఈ పావురము వేరు. అనగా పైనున్న వాటికి వధువుయొక్క అనుభవ అంతస్తులేదు. గాని ఈ పావురమునకు వధువుయొక్క అనుభవ అంతస్థు గలదు. అందుకే ప్రియుడు నా నిష్కళంక పావురము ఒక్కటే అని పలుకుచున్నాడు, పరమ. 6:19. ఎ) మనదేశము:- ఈ వధువు అంతస్థు గల సంఘముయొక్క స్వరము నెరిగి మిగిలి విశ్వాసులైన వారు పావుర స్వరము మన దేశములో వినబడుచున్నదని పలుకుచున్నారు. అనగా వధువుయొక్క అనుభవము వీరికి లేదని తెలియుచున్నది. (బి) పావుర స్వరము:- మిగతా విశ్వాసులైనవారి స్వరము ఆయా విధములైన అక్కరలకొరకు ప్రార్థించుట. అయితే ఈ పావుర స్వరము ప్రియుడు మాత్రమే కావలెననునది అనగా ప్రభువా నీవు వచ్చి నన్ను నీ వద్ద నుండుటకు తీసికొనివెళ్ళుమని పలుకు స్వరము. ఆత్మయు పెండ్లి కుమార్తెయు రమ్మని చెప్పుచున్నారు. ప్రక. 2:17 పావుర స్వరము మరనాత 1కొరింథి. 16:22. అనగా నరరూపిగా భూలోకమునకు వచ్చిన ప్రియుని స్తుతించుచున్నది. రెండవమారు వచ్చుచున్న ప్రియునిగూర్చి ప్రకటించుచున్నది. ప్రభువైన యేసు రమ్మని ప్రార్థించు చున్నది. పరిశుద్ధాత్మ ఏమి పలుకునో సంఘ వధువను పావురమును అదే పలుకును.

ప్రియ చదువరీ! వధువు సంఘ పావురముగా సిద్ధపడి ప్రియుని కోరి పిలుచు అనుభవమును నీవును కలిగియుందువు గాక!

"అంజూరపు కాయలు పక్వమగుచున్నవి. ద్రాక్షాచెట్లు పూతపట్టి సువాసన లిచ్చుచున్నవి. నా ప్రియురాలా! సుందరవతీ! లెమ్ము. రమ్ము. పరమ. 2:13.

ఈ వచనమునందును ప్రియుడు ప్రియురాలితో మాట్లాడుచునే యున్నాడు. ఈ దైవవాగ్దానదేశమునందు నానావిధములైన వృక్షములు గలవు, పలువిధములైన ఫలవృక్షములు గలవు. ఇది దైవ సంతతియైయొక్క ఆత్మీయ జీవితమునకు పోల్చబడలనవి. మరియు ఈ దేశమునందుగల కొండలు, నదులు, జంతువులు, పక్షులు మొదలగునవన్నియు ఈ దేశ జనాంగముయొక్క ఆత్మీయ జీవితమునకు పోల్చబడలయున్నవి. ఈ దేశ జనులలోని భౌకర్తల జీవిత చరిత్రయును వీరు దైవారాధనకు వేసిన మందిరమును మందిరోపకరణములును దేవనరుడైన క్రీస్తునరునియొక్క జీవితమునకు ముంగుర్తైయున్నవి. వధువు సంఘ జీవితమునకును ముంగుర్తైయున్నది. ఈ వచనమునందు 1) అంజూరపు కాయలు 2) పక్వమగుచున్నవి అని గలదు. అనగా క్రైస్తవ సంఘమునందున్న విశ్వాసుల యొక్క ఆత్మీయ జీవితస్థితి పక్వమగుచున్న, అంజూరపు కాయలకు పోల్చబడల యున్నది. అట్లే వివిధములైన పుష్పములకును పోల్చబడలనవి. గనుకనే ద్రాక్షాచెట్లు పూతపట్టి సువాసన నిచ్చుచున్నవి అని ప్రియుడు పలుకుచుండెను. ఈ ప్రియునికి ప్రతి విధమైన విశ్వాసియొక్క జీవితములోని పరిపక్వమైన స్థితియు, పుష్పించి పరిమళము నిచ్చు స్థితియు నెరిగి పలుకుచుండెను. క్రైస్తవ సంఘములోని విశ్వాసులు ఉన్నతస్థితి గలవారు, అప్పుడే ఆత్మీయ జీవితమును ప్రారంభించుచున్నవారును, ఉన్నట్లు తెలియుచున్నది. 1) పూతపట్టి సువాసన వచ్చుచున్నవి. క్రీస్తు నందు జీవితములో మార్పును గలిగి, క్రీస్తు రక్తముచేత శుద్ధి నొందిన సువాసనయు, ప్రార్థనాస్తుతుల పరిమళమును, వాక్య పఠనా పరిమళమును రక్షణనొంది, సౌఖ్యమునిచ్చు సుగంధమును, కలిగియుండు స్థితి గలవారు కీర్తన. 116:13. 2) పరిపక్వమగుచున్నవి. ప్రతి దినము ప్రభువుతో సహవాసానుభవము దైవధ్యానానుభవమును గలిగి పరిపక్వమగుచున్న స్థితి గలవారు. అనగా ప్రభువుయొక్క సహవాసములో ఉండల ప్రభువును చూచుచు ఆయన మాటలను వినుచు, ఆయన చిత్తమును నెరవేర్చుచు పరిపక్వమగుచున్న స్థితిగలవారు మత్తయి 25:1–19. 3) పరిపూర్ణ స్థితి అనగా ప్రియునియొక్క స్వారూప్యమును అద్దుకొని, ఆయనయొక్క పరిపూర్ణ రూపమును తన జీవిత రూపములో చూపునట్టి పరిపూర్ణ స్థితిగల వధువు. (మత్తయి 25:10) వరుని ప్రేమస్మరణతోనే – పరిపూర్ణమవుచున్నది = వరునిమీద నున్న ప్రేమ – పెరగనిచ్చుచున్నది – తరగనీయకున్నది – వరుడు వరుడనుచున్నది ॥వధువు సంఘము॥

నా ప్రియురాలా! ప్రియుడు ప్రియురాలా! అని సంబోధించిన సంబోధనను 1:9 1:15 2:2: 2:11నందు నేర్చుకొంటిమి. ఈ వచనమునందును ప్రియుడు ప్రియులారా అని సంబోధించుటను చూచుచున్నాము. ఒక్కొక్కమారు ఒక్కొక్క విధమైన ప్రియురాలి అనుభవమును చూచి ప్రియుడు నా ప్రియురాలా! అని పలుకుచుండెను.

సంఘముయొక్క పరిపక్వస్థితి. పూతపట్టు సువాసన నిచ్చుచున్న స్థితిని చూచి ఆ స్థితిని ప్రియురాలికి తెలియజేయుటకై నా ప్రియురాలా అని పిలుచుచున్నారు. మరియు ప్రియుని తలంపులోను, ప్రియుని దృష్టిలోను, ప్రియుని పలుకులోను, ఎప్పుడును ప్రియురాలే యున్నది. ఈ ప్రియురాలికన్నా ఆయనకు ప్రీతికరమైనది మరియొకటిలేదు. గనుకనే నా ప్రియురాలా! నా ప్రియురాలా అని పలుమారు కలవరించుచుండెను. ప్రియురాలి కలవరింపుకూడా ఇదే! ప్రియుడైన ఇస్సాకు తలంపు ప్రియురాలిపై నున్నది పొలములో ఇరువురు కలసికొని శారా గుడారము లోనికి వెళ్ళువరకు నున్నది. అట్లే ప్రియుడైన ప్రభువు ప్రియురాలైన వధువు సంఘమును మధ్యాకాశమునందు మేఘములోనికి ఆకర్షించుకొనువరకు ప్రియుని తలంపు ప్రియురాలిపైనను, ప్రియురాలి తలంపు ప్రియునిపైనను ఉండును.

సుందరవతీ! ప్రియురాలియొక్క సౌందర్యమునుచూచి సుందరవతి యని ప్రియుడు పిలుచుచుండెను. ఈ సౌందర్యము సుందరుడైన క్రీస్తునుండలు వచ్చెను.

"వధువు సంఘము వరుని కొరకు" అను కీర్తనలో 6వ చరణము.

వరుడు వధువు ఒక్కటే గనుక – త్వరగా నిజమనుచున్నది... ఇస్సాకు రిబ్కా ఇద్దరును ఒకే సుందరస్థితి కలిగినవారు. ఎందుకనగా ఇస్సాకు అబ్రాహాముయొక్క కుమారుడు. శారా సుందరమైనది అబ్రాహాము, శారానుండలు వచ్చిన ఇస్సాకు సుందరమైనవాడు. అబ్రాహాముయొక్క సహోదరుడైన నాహోరు, నాహోరుభార్యయైన మిల్కానుండలు వచ్చిన రిబ్కా కూడ సుందరమైనదే ఇస్సాకు రిబ్కాలు ఒకే సంతతినుండలు వచ్చినందున వారిద్దరి రూపమును ఒకటే (ఆది. 11:27-29) (ఆది. 22:20-22) ఇస్సాకు, రిబ్కా ఒకే సంతతికి చెందినట్లు ప్రభువును, సంఘమును ఒకే సంతతికి చెందినవారైయున్నారు. ఆదిలో దేవుడు తన రూపమందు మానవుని చేసెను. గనుక దేవుని రూపమును, మనిషి రూపమును ఒకటే. ఆ దేవుడే నరుడై మానవ సంతతియందు జన్మించెను. గనుక దేవుడు, నరుడు ఒకే రూపము గలవారు. గనుక వరుడైన క్రీస్తు రూపము వధువైన సంఘములో ఉన్నది. గనుకనే ఇరువురి రూపము ఒకటే. రిబ్కా శరీర రీతిని సుందరమైనదే. ఆత్మీయ రీతిని సుందరమైనదే (ఆది. 24:15,16) ఆ చిన్నది మిక్కిలి చక్కనిది ఇది శరీర సంబంధమైన చక్కదనము కళంకములేని పరిశుద్ధమైన కన్యక ఇది అంతరంగ సౌందర్యము అలాగే ఎవరు క్రీస్తు రక్తముచేత కడుగబడలు శుద్ధి నొందుదురో ఆ శుద్ధియే ప్రియుడైన క్రీస్తును ఆకర్షించును. "షారోను మైదానముతో సమమైన మైదానంబు' అను కీర్తనలో 6వ చరణము పై వ్రాతలో ఏర్పాటు సంతతిలోని బలక్తు జీవితములో వరుడైన క్రీస్తురూపమును వధువైన క్రీస్తు సంఘ రూపమును చూడగలమని వ్రాసియుంటిమి. గనుక ఇక్కడనున్న ఇస్సాకును పెండ్లి కుమారుడైన క్రీస్తు ప్రభువునకును, రిబ్కా

అను పెండ్లికుమార్తెయైన క్రీస్తు సంఘమునకు పోల్చుచున్నాము. వధువైన రిబ్కాలో నున్న సౌందర్యలక్షణములనుబట్టి ఈమె సౌందర్యవతి యని తెలియుచున్నది. అట్లే వధువు సంఘముయొక్క సుందరలక్షణములను బట్టి వరుడైన ప్రభువు సుందరవతి యని పిలుచుచున్నారు.

1. పరిశుద్ధత:– రిబ్కాయొక్క పరిశుద్ధత సౌందర్యస్థితిని కనబరచు చున్నది. విశ్వాసికూడ పరిశుద్ధత కలిగియున్నందున ప్రభువునకును ఆ పరిశుద్ధత సౌందర్యముగా కనబడును.

2. పరిచర్య:– రిబ్కా శ్రమయైనను సహించి తానెరుగని పరదేశులకు దాహము తీర్చెను. ఇదియే ఆమె సౌందర్యస్థితి అట్లే భూలోకమందు పరిశుద్ధాత్ముడు సంచరించుచు ఏ కన్యక నా దాహము తీర్చునాయని చూచుచున్నాడు దాహము తీర్చుట అనగా పరిశుద్ధాత్ముడు చెప్పిన పని కష్టమైనను చేయువారే పరిశుద్ధాత్ముని దాహము తీర్చువారు. వారే రిబ్కావలె సుందర స్థితి గలవారు.

3. నగలు:– రిబ్కాకు ఎలియాజరు నగలు ఇవ్వగా అందుకొని ఆనందించి కృతజ్ఞత కనబరచినది. అట్లే పరిశుద్ధాత్ముడు ఇచ్చు వరములు అంది పుచ్చుకొని ఆనందించి కృతజ్ఞత కనబరచువారే సుందరస్థితి గలవారు. ఇవి పెండ్లి రూపమును తెచ్చు అలంకారములు కావుగాని సేవకొరకైన అలంకారములు.

4. ఆతిధ్యము:– మా ఇంటివద్ద పశువులకు మేత బస ఉన్నది. గనుక రండి అని వారిని తీసికొనివెళ్ళి అతిధ్యమిచ్చెను. ఇది ఆమె సుందర స్థితి. ఈ విధముగానే పరలోక, భూలోక పరిశుద్ధులకు, ఇతరులకు తన సన్నిధిలో గృహమందు వారికి ఆనంద అనుభవములను కనబరచువారే ఇట్టి సుందరస్థితి గలవారు.

5. ఎలియాజరు పలికిన పలుకులు:– ఎలియాజరు తండ్రియైన అబ్రాహామును గూర్చి వారికి ఉన్న నివాసమును గూర్చి, ఇస్సాకును గూర్చి వారికి కలిగిన భాగ్యమును గూర్చి చక్కగా వివరించెను. ఈ మాటలన్నియు విన్న రిబ్కా ఈ మాటలన్నియు తన హృదయమునందు భద్రము చేసికొని ఇస్సాకును భర్తగా పొందుటకు నిశ్చయించుకొనెను. ఇది ఆమెకుగల సౌందర్యస్థితి, ఈ రీతిని పరిశుద్ధాత్ముడు వరుడైన క్రీస్తు ప్రభువును గూర్చి, తండ్రియైన దేవునిగూర్చి, పరలోకమునుగూర్చియు, అక్కడున్న మహిమను గూర్చియు వివరించగా వినగలవారు ప్రభువైన క్రీస్తే నా వరుడని నిశ్చయించుకొని, తన హృదయములో భద్రము చేసికొనగలవారే ఈ సుందర స్థితిగలవారు.

6. ఆభరణములు, వస్త్రములు:– ఎలియాజరు తెచ్చిన పెండ్లి ఆభరణములను, పెండ్లి వస్త్రములను రిబ్కాకు ఇచ్చి అలంకరించిరి. ఇదే ఆమె సుందరస్థితి (ఆది. 24:53,54). ఈ విధముగానే పరలోకమునుండి వచ్చు పరిశుద్ధాత్ముడు, పరిశుద్ధాత్మునితో వచ్చు పరిశుద్ధులను, పెండ్లి కుమార్తెగా

తయారగుచున్న విశ్వాసి గృహమునకు వచ్చి పెండ్లివస్త్రములును, ఆభరణములును ఇచ్చి వధువుగా సిద్ధపరచును అదే పెండ్లికుమార్తెగా తయారైన సుందరస్థితి.

7. బయలుదేరుట:– రిబ్కా తండ్రి ఇంట పది దినములైనను ఉండక తన ప్రియుడైన ఇస్సాకు నొద్దకు వెళ్ళుటకు బయలుదేరెను. తన తండ్రి ఇంటిని విడచెను. వారిని మరచెను. ప్రియుడైన ఇస్సాకునే తన దృష్టిలో నుంచుకొని బయలు దేరి వెళ్ళెను. దారిలో అనేకమంది పురుషులు కనబడినను వారు తన ప్రియుడు కాదని ఎరిగి తన ప్రియుడైన ఇస్సాకు కనబడగానే గుర్తించి వాహనము నుండి దిగి ముసుగువేసికొనుట ద్వారా ఆయనను గౌరవించెను. ఇది ఆమె సుందరస్థితి. అట్లే వధువు సంఘ అంతస్థు గలవారు. లోకములో ఉన్న ప్రతిదానిని విడచి మరచి, తన ప్రియుడైన ప్రభువును కలిసికొనువరకు ప్రియునివైపే తన దృష్టి ఉంచువారు వధువు స్థితిగలవారు ఇదే వీరి సుందరస్థితి. ప్రియుడు ప్రియురాలియొక్క ఈ సుందరస్థితులను ఎరిగి సుందరవతీ అని పలుకుచుండెను.

లెమ్ము:– అనుమాట బైబిలునందు అనేకచోట్ల కనబడుచున్నది. అట్లే సంఘ చరిత్ర కాలమందును, ఈ కాలమందును, ప్రభువే స్వయముగా లెమ్ము అని పలికినట్లు చూడగలము. దేవుని జనముకాని వారితోను లెమ్మని పలికి అనేకులను లేపి ప్రభువు మహిమ కొరకు వాడుకొనుచున్నారు. ఈ దినములలోను ప్రభువు వ్యాధిగ్రస్తులతోను, నాస్తికులతోను, ఆస్తికులతోను నాశన స్థలమందున్న వారితోను, భీతిగలవారితోను, అజ్ఞానాంధకార స్థితి గలవారితోను తుదకు మృతులైనవారితోను, దేవుని మహిమ నీ మీద ప్రకాశించుచున్నది. తేజరిల్లుటకు లెమ్ము. నీతి సూర్యుడు ఉదయించు చున్నాడు. లేచి ఆనందించుము అని ప్రభువు అనేకసార్లు పలుకుచున్నారు.

రమ్ము:– లెమ్ము అని పలికిన ప్రభువే అనేక విషయములలోను, అనేక స్థలములలోను, అనేకులతోను "రమ్ము" అని పలుకుచున్నారు. ఈ రెండు మాటలును ఒకే స్థితికి సంబంధించినవి (ఆది. 19:15). నీవున్న స్థితిలోనుండి లేచి మరొక నూతన స్థితిని కనుగొనుటకు లెమ్ము అని అర్థము. దేవుడు నోవహు కుటుంబమును శ్రమానుభవ స్థితిలోనుండి మరొక నూతనానుభవ స్థితిని చూచుటకు ఓడలోనుండి రమ్ము అని పలుకుచున్నాడు. అనగా శృంగారవనములను, చెట్లపై ఫలములను, ఆకాశములో నుండి ప్రకాశించుచున్న సూర్యకిరణములను, వాటివల్ల రకరకములైన రంగులద్దబడిన పుష్పములను, రకరకములైన రంగులు పూయబడి సంగీత సమాజకులవలె పాటలు పలుకుచున్న పక్షులను, పొంగి ప్రవహించు పొడుగు నదులు, వాగులను, వంగి నీళ్ళు త్రాగు పశువులను, మృగములను చూచి, మంగళ ధ్వనులతో దేవుని మహిమ పరచుటకు రమ్ము అని పిలిచినట్లున్నది. అనగా ప్రియురాలిని ప్రియుడు శ్రమానుభవ స్థితిలోనుండి మరొక నూతనానుభవస్థితిని చూచుటకు రమ్ము అని

పిలిచెను. అనగా సంఘమునందున్న పూతపట్టి పరిమళించుచున్న స్థితిని, ఫలములు ఫలించి పరిపక్వమైన స్థితిగల విశ్వాసులను చూచుటకు లెమ్ము, రమ్ము అని పిలుచుచుండెను.

లెమ్ము, రమ్ము అని ప్రియురాలిని ప్రియుడు పిలుచుటయే ప్రియురాలికి సుందరమైయున్నది. ప్రియుని స్వరము విని ప్రియుని వెంబడించుటయే ప్రియునికి సుందరమైయున్నది.

ప్రియ విశ్వాసీ! ప్రియుని పిలుపు విని ప్రియుని వెంబడించి ప్రియునియొక్క సుందరస్థితిని కలిగి నీ సౌందర్యము ప్రియునికి ఇతరులకు అగపరచు దీవెన నీకు కలుగును గాక! ఆమేన్.

"బండ సందులలో ఎగురు నా పావురమా! పేటుబీటలనాశ్రయించు నా పావురమా! నీ స్వరము మధురము - నీ ముఖము మనోహరము నీ ముఖము నాకు కనబడనిమ్ము నీ స్వరము నాకు వినబడనిమ్ము." పరమ. 2:14.

ప్రార్థన:- మహిమ స్వరూపివైన ప్రియప్రభువా! నీ స్వరూప సౌందర్యము పోగొట్టుకొన్న మానవునకు నీ సహవాసము అనుగ్రహించి మరలా మానవునకెట్టి నీ మనోహర మధురరూప మిచ్చినావో అది మాకన్నులకు కనబరచుటకు మాతో మాటలాడుమని వరుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము. ఆమేన్.

ఈ వచనమునందు ప్రియుడు ప్రియురాలితో మాటలాడుచుండెను. ప్రియుడు ప్రియురాలిని ఆయా విధములుగా ఆయా సమయములందు ఆయా రీతులుగా పోల్చి సంబోధించియుండెను. ఇప్పుడు ఇక్కడ నా పావురమా! అని సంబోధించుచున్నాడు.

1. బండ సందులు:- వర్షాకాలమందు పావురము బండసందులలో దాగియుండును. అట్లే శ్రమకాలమందు సంఘము చాటున దాగియుండును. ఈ దాగియుండు చోటే సంఘముయొక్క బండ సందు అని అర్థము. సంఘమునకు ఆపదలు, నిందలు వచ్చినప్పుడు బిడియము చేత అందరి ముఖము ఎదుట స్వేచ్ఛగా తిరుగుటకు వీలుండదు. ఇదియే బండసందని అర్థము. సువార్త ప్రకటన కాలము ఆగిపోవును. ఇండియాలో సిపాయిల కలహము వచ్చినపుడు ఉత్తర ఇండియాలోని క్రైస్తవులకు గొప్ప హింస కలిగెను. అప్పుడు సర్కారువారు ఒక సంవత్సరము వరకు సువార్త పనిని ఆపుచేసిరి. సువార్త ఆపుచేసిన ఈ ఏడాది సంఘము దాగినట్లే గదా: ఇట్టి కాలమందే సంఘము ప్రభువును ఎక్కువగా ఆశ్రయించును. సమయము వృధాగా పోదు. హింస కాలమందు సంఘము పావురమైయున్న యోనా చేప కడుపులో మూడు దినములు మూల్గి ప్రార్థించినట్లు మూల్గుచుండును. ఆ మూల్గులో శ్రమ ధ్వని మాత్రమే గాక ప్రార్థన ధ్వని, స్తోత్ర ధ్వని ఎక్కువగును. ధ్యానమును ఎక్కువగును.

ఇందుమూన ఆత్మీయ జీవనము వృద్ధియగును. ఇట్టి నూతన స్థితి వృద్ధి నొందుటకే ప్రభువు సంఘమునకు శ్రమ రానిచ్చును. ఈ స్థితి ప్రభువెరుగును గాని సంఘమునకు తెలియక శ్రమయే అని దాగి ఉండును. ఇదియే బండ సందు.

ఈ శ్రమ కాలమునందే సంఘము ప్రభువుయొక్క శ్రమను ధ్యానించును. అనగా ప్రభువు 1కొరింథి. 10:4నందున్నట్లు ప్రభువే ఒక బండ. ఇశ్రాయేలీయులు బండలో నీళ్ళు త్రాగి వాడుకొన్నట్లు సర్వజనులు రక్షణార్ధమై క్రీస్తు అను బండ కల్వరికొండపై చీల్చబడెను. క్రీస్తు ప్రభువు యొక్క గాయములే బండ సందులు అనే సర్వజనుల యొక్క గొప్ప ఆశ్రయము. పాపులైన ప్రజలందరికి శాంతియు, రక్షణయు, పరిశుద్ధతయు కలిగించును. మోషే దాగిన బండ సందు దైవస్వరూపమును చూచుటకు ఆధారమాయెను. (నిర్గమ. 33:22) అట్లే క్రీస్తు అను ఈ బండ సందులు అదృశ్య దేవుని చూచుటకు సాధనములాయెను. వరుడైన క్రీస్తుయొక్క స్వరూపమును వధువు సంఘము దొరించుటకును సాధనమాయెను. క్రైస్తవ సంఘము శ్రమ అను బండ సందులోనుండాలి ధ్యానముద్వారా క్రీస్తు బండ సందులలోనికి వెళ్ళి వధువు రూపమును దొరించుకొనును.

"ఇచ్చకమిదిగాదు మిగులతులపోయ – ముచ్చట తీరదు – అచ్చి వచ్చిన నా యవతారుడ నీ ప్రక్క గ్రుచ్చుగాయములోమునే – జొచ్చి నీ ప్రేమజూతు ॥నాయన్న॥

అను చరణములో భక్తుడైన చౌదరి పురుషోత్తముగారు తన మనో ధ్యానములో ప్రభువు గాయములోనికి వెళ్ళి ప్రభువుయొక్క ప్రేమను చూచెను. ప్రియురాలు ప్రియుని ప్రేమను చూచి దొరించుకొనుటకు ఈ గాయములే సాధనములు.

వరుని ప్రేమ స్మరణతోనే పరిపూర్ణమౌచున్నది.

వరుని మీద నున్న ప్రేమ పెరగనిచ్చుచున్నది. తరగనీయకున్నది వరుడు –వరుడను చున్నది. ॥వధువు సంఘము॥

2. ఎరుగుట:– అనగా ధ్యానించుట. ధ్యానస్థితి గల భక్తులు వాక్యమంతటిలోనికి, ప్రభువులోనికి, సృష్టియంతటిలోనికి, అన్ని లోకముల లోనికి, ధ్యానముద్వారా వెళ్ళి మహిమగల స్థితులను సంపాదించెదరు. దావీదు మహారాజు ధ్యానపరుడై తాను సర్వసృష్టిలోనికి వెళ్ళి నాతో కూడి స్తుతించండి అని తన స్తుతికి ప్రతి స్తుతి సృష్టి మూన దేవునికి చెందునట్లు చేసెను. ఈ ధ్యాన పరుడు తన ధ్యానముమూన క్రొవ్వు మెదడు దొరికినట్లు ఉన్నదనెను. క్రొవ్వు అనగా దేవునిలోని బలమును, మెదడు అనగా దేవునిలోని జ్ఞానమును ధ్యానముమూన సంపాదించిన గానపరుడు. అందుకే అనేక గీతములను వ్రాసిన గాన పరుడైన ధ్యానపరుడు. ఇట్లు అన్ని కాలములలోను, ధ్యానించి ఉన్నత మహిమను సంపాదించిన దీరులెందరో గలరు.

1. శరీరముతో ఎగిరివెళ్ళి గొప్ప కార్యములు చేసిన దీరులు (1) ఏలియా 2 రాజులు 2:11, (2) యెహెజ్కేలు 37:1 (3) ఫిలిప్పు. అపో.కార్య. 8:39.

2. ఆత్మవశమై ఎరుగువారు. అనగా ఆత్మ సంచార స్థితిగలవారు. 1) ఎలీషా. **2** రాజులు 5:26 (2) పౌలు. కొలొస్స 2:5 (3) యోహాను ప్రకటన 4:1.

3. చావులేనివారై పరమునకు శరీరముతో చేరినవారు. (1) హనోకు ఆది. 5:24 (2) ఏలియా 2రాజులు 2:11. (3) రెండవ రాకడలో ఎగిరి వెళ్ళువారు 1థెస్స. 4:16,17. పైన చెప్పబడిన రీతులలో ఎగురగల స్థితి గలవారే పావురానుభవము గలవారు.

3. నా పావురమా:- (1) సృష్టిలోని పావురము. అదే నోవహు ఓడలోనుండి విడిచిన పావురము (ఆదికాండము 8:8).

2. పరిశుద్ధాత్మ పావురము (మత్తయి. 3:16) ఈ పావురమే సృష్టి ఆరంభములో అగాధ జలముపై అల్లాడి సుందరస్థితిని సృష్టిగా చేసిన పావురము. యూదా జనాంగమును దైవ జనాంగముగా మార్చిన పావురము. దేవకుమారుడు వారిలో జన్మించుటకు మరియను సిద్ధపరచిన పావురము. దైవ స్వరూపియైన ప్రభువును మానవ రూపిగా మార్చిన పావురము. నరరూపధారియైన ప్రభువు బాప్తిస్మ కాలమందు ఆయన శిరస్సుపై వ్రాలి అందరకు అగపడిన పావురము. దైవత్వముయొక్క సర్వ పరిపూర్ణతను క్రీస్తుప్రభువుయొక్క శరీరమునందు కనబరచిన పావురము. క్రీస్తు ప్రభువునందు విశ్వాసముంచిన వారిపై వ్రాలి క్రైస్తవ సంఘముగా మార్చిన పావురము. ఆ సంఘమును వధువు రూపముగా మార్చుచున్న పావురము. మధ్యాకాశములోనికి వచ్చు వరుడైన క్రీస్తు ప్రభువును కలిసికొనుటకు సంఘమును పావుర రూపములో ఎగిరి వెళ్ళుటకు మార్చిన పావురము. పరిశుద్ధాత్మ పావురము సంఘపావురము ఇరువురు ఏకమై ప్రభువైన యేసూ రమ్మని పిలుచుచున్న పావురము.

వధువు సంఘ పావురము:- (ప.గీ. 6:9) క్రైస్తవ సంఘమును ప్రియుడు పావురముగా పోల్చి పిలుచుచుండెను. పావనరూపుడైన ప్రభువు తన సంఘమును పావన పరచి పరిశుద్ధ స్థితికి సిద్ధమైయున్న సంఘమును పావురముగా పోల్చి పిలుచుచుండెను. ఎందుకనగా మత్తయి 10:16నందు ప్రభువు పావురము నిష్కపటమైనదని పలుకుచుండెను.

(1) ఇట్టి నిష్కపట స్థితి గలదిగా సంఘము మార్చబడును. గాన పావురమునకు పోల్చబడినది. (2) నావలో నుండి విడిచిపెట్టబడిన పావురము తిరిగి నోవహు నొద్దకు తిరిగి వచ్చినందున నమ్మకమైన స్థితి గలదు గనుక పావురమునకు పోల్చబడినది. (3) పరిశుద్ధాత్మ పావుర రూపములో ప్రభువుపై వ్రాలినందున పావురము పరిశుద్ధమైనదని తెలియుచున్నది. అట్టి పరిశుద్ధమైన స్థితి సంఘమునకు కలదు. గనుకనే పావురమునకు పోల్చబడినది (మత్తయి 3:16). (4) లూకా 2:24నందు పావురము ప్రభువునకు బలిగా నర్పించిరి. అట్లే సంఘము కొరకు బలియైన ప్రభువునకు సంఘము బలియైనది. గనుకనే పావురమునకు పోల్చిరి. (5) నహూము 2:7 నందు మూల్గుచున్న గువ్వ

(పావురము) అట్లే లోకము కొరకు అన్నిటి కొరకు, సంఘము ప్రభువు సన్నిధిలో మూల్గుచు ప్రార్థించుచు, స్తుతించుచున్నది. గనుకనే పావురమునకు పోల్చబడినది. (6) సంఘము పరిశుద్ధాత్మ కుమ్మరింపు పొందినందున పావురమునకు పోల్చబడినది (అపో॥కార్య॥ 2:1-4). (7) రెండవ రాకడలో సంఘము పావురమువలె ఎగిరివెళ్ళును. గనుక పావురమునకు పోల్చబడినది. ఈ సంఘ పావురము క్రీస్తు ప్రభుని పావురము. ఎందుకనిన క్రీస్తు ప్రభుని నామమున ధరించుకొన్న పావురము క్రీస్తుప్రభువు ప్రేమించినట్లే సంఘము కూడ ప్రేమించుచున్నది గనుకనే ఆయన పావురము. ప్రభువు శ్రమ పడినట్లే సంఘమును శ్రమపడుచున్నది. గనుక ఆయన పావురము. ఆయన స్వరూపమునే ధరించుకొన్నది గనుక ఆయన పావురము. ప్రభువు ఆరోహణమై పరమునకు వెళ్ళినట్లే సంఘమును రెండవ రాకడలో ఆరోహణమై వెళ్ళును. ఆయన మేఘముపై వెళ్ళినట్లే సంఘమును మేఘముపై గనుకనే ప్రభువు సంఘమును నా పావురమని పలికెను.

4. పేటుబీటలు:- ఎత్తయిన సెలవు కొండలలోని రహస్య స్థలమందలి అరలు పేటు బీటలను ఆశ్రయించు నా పావురమా! అని ప్రియుడు పలుకుచుండెను. నా పావురమని పైన వ్రాసియుంటిమి. పేటు బీటలను ఆశ్రయించుట అనగా (1) ఆయా విధములైన అక్కరలకొరకు ప్రభువును ఆశ్రయించుట. (2) గాయపరచబడిన ప్రభువు యొక్క పాదముల వద్ద ఆశదీర చూచుట. "నాయన్న రాగదే" అను కీర్తనలో "నీ యంఘ్రి యుగమునిపుడు నాయాసదీర చూతు...." అని భక్తుడు పలుకుచున్నాడు. (3) ఆయనతో సహవాసముచేసి మర్మమైన సంగతులను ప్రియునిద్వారా ప్రియురాలు అందుకొని అనుభవించుట. (4) ప్రియునితో సహవాసము చేసి తన అంతరంగ జీవిత అనుభవము నిచ్చు ఉన్నత స్థితికి తెచ్చుకొనుటకు ప్రియుని ఆశ్రయించుట ఇదే దైవ సన్నిధియను రహస్య స్థలము. ఇట్టి అనుభవముగల వారినిగూర్చి ప్రియుడైన ప్రభువు పేటు బీటల నాశ్రయించు నా పావురమా అని పలుకుచుండెను.

5. నీ ముఖము నాకు కనబడనిమ్ము:- శ్రమలోనున్న సంఘము నొద్దకు ప్రభువు త్వరగా రాలేదని సంఘ పావురము ప్రేమ పూర్వకమైన చనువుతో కోపించి చాటునకు పోయెను. ప్రియుడు పావురము నొద్దకు వచ్చి నా పావురమా! శ్రమలో నేను నీయందే ఉన్నాను. నీ శ్రమలో నిన్ను దాటిపోలేదు. నీవు బిడియపడి నీ ముఖమును మరుగు పరచవద్దు. నీ ముఖము కళగానే ఉన్నది. నీ ఆత్మీయ జీవనముయొక్క ముఖబింబము కళగానే ఉన్నది. అది నాకు మనోహరముగా ఉన్నది. అనగా సొగసైన కన్నులు పండుగగా ఉన్నది. (చూడ సొంపుగా ఉన్నది) గాన నీ ముఖము నాకు కనబడనిమ్మని ప్రియుడు పలుకుచుండెను.

6. నీ స్వరము నాకు వినబడనిమ్ము:- స్వరమేమనగా, ప్రభువా నీవు త్వరగా రమ్ము అను ప్రార్థన స్వరము. (2) ప్రభువా! నీవు త్వరగా వచ్చుచున్నావను స్తుతి స్వరము. (3) త్వరగా ప్రభువు వచ్చుచున్నారని ప్రకటించు స్వరము. ఈ స్వరమే ప్రియునికి వినబడనిమ్మని పలుకుచుండెను. పరిపూర్ణ విశ్వాసముతోను, ప్రేమతోను

పరిపూర్ణ నిష్కళంకముతోను, ఎవరు ప్రియునికొరకు కనిపెట్టుదురో అట్టివారి ప్రార్థనా స్తుతులను మెచ్చుకొని నీ ముఖము కనబడనిమ్ము నీ స్వరము వినబడనిమ్మని పలుకుచుండెను. ఇవి హింసకాల ముగింపు చరిత్రయందు గుర్తింపబడినవైయున్నవి.

7. ప్రభువును తలంచుకొని "హాయి" అని ఎరిగినవారును హృదయమును ఆనందముతో నింపుకొనువారును, నింపుకొని, ఆయన ముఖము చూచుచు ప్రభువుయొక్క కళను వారి ముఖములో కనబరచు వారి ముఖము ఆయనకెంతో మనోహరము.

8. ప్రియుడా! నీ నామ స్వరమాధుర్యము మా నాలుక పొగడజాలదు. మా మనసు వర్ణింపలేదు. మా జ్ఞానశక్తి నీ మాధుర్య మహిమను కనుగొనలేదు. ఎందుకనిన ప్రియుడా! పడునవారిని లేపువాడవు. వెదకువారికి దొరుకువాడవు, నిన్ను ప్రేమించి నీ ప్రేమ నెరుగుటకును, మా సంతోషము, మా బహుమానము, మా మహిమయు, కులము నీవే అని పొగడువారి స్వరము ప్రియునికి ఎంతో మధురము. అందుకని ప్రియుడు ప్రియురాలి ముఖము కనబరచుమనియు, స్వరము వినిపించుమనియు పలుకుచుండెను. దేవుడు ఏదెను తోటలో నున్న ఆదాము హవ్వలయొద్దకు వచ్చుచుండెను. దేవునికి వారి ముఖములు ఎంతో మనోహరములును, వారి స్వరము ఆయనకు ఎంతో మధురము. గనుకనే దినము చల్లని పూట తండ్రి వారియొద్దకు వారి ముఖము చూచుటకును, వారి స్వరము వినుటకును వచ్చుచుండెను. వారి ముఖములే మనోహరములును వారి స్వరములే మధురమైన యెడల ప్రియుని రూపము కలిగి ప్రియునితో నిత్యము తన మహిమలోనుండు ప్రియురాలి ముఖమెంతో మనోహరము, ప్రియురాలి స్వరమెంత మధురము.

ప్రియ చదువరీ! ప్రియుడైన ప్రభువునకు ప్రతి దినము నీ ముఖమును కనబరచి, నీ స్వరమును ప్రతి దినము వినిపించి, ప్రియునియొక్క మధుర మనోహర, మహిమ రూపమునకు సిద్ధపడు దీవెన నీకు కలుగునుగాక!

ప్రార్థన:– నీ సిలువ శ్రమద్వారా సంఘమునకు మహిమ రూప మిచ్చిన ప్రియ ప్రభువా! నీ శ్రమానుభవమును ధ్యానించి నీ సుందర రూపమును ధరించుకొను కృప దయచేయుము. పావన రూపివైన ప్రభువా! నీ పావనాత్మను పూర్ణముగ సంపాదించుకొని వధువు సంఘ పావురముగ మారు కృప నిమ్ము నా ఆశ్రయదుర్గమైన ఆనందరక్షక నీ పాదసన్నిధిలో ఆశ్రయించి నీ పరిపూర్ణ రూపమును కలిగియుండు దీవెన దయచేయుము. ఆరోహణమైన ప్రభువా! నీ సహవాసముద్వారా ఆత్మ సంచార వరమును కలిగియుండు కృప దయచేయుము. పెండ్లికుమారుడవైన ప్రభువా! దినము మా ముఖమును నీకు కనబరచి మా స్వరమును వినిపించు ఆశను మాలో కలిగించుము.

మా ముఖము నీకు మనోహరముగను మా స్వరము నీకు మధురముగను ఉండునట్లు మా రూపమును మార్చివేయుమని సంఘమును రెప్పపాటులో వధువుగా

మార్చి మహిమ లోకమునకు తీసికొనివెళ్ళు వరుడైన యేసు నామమున వేడుకొనుచున్నాము. ఆమేన్.

దానకర్తవైన ప్రభువా! ఇట్టి ఈవులన్నియు దయచేయుదువని నమ్మి నిన్ను స్తుతించుచున్నాము. ఆమేన్.

"మన ద్రాక్షాతోటలు పూతపట్టి యున్నవి. ద్రాక్షాతోటలను చెరుపు నక్కలను పట్టుకొనుడాలు సహాయముచేసి గుంట నక్కలను పట్టుకొనుడాలు." పరమ. 2:15.

నిజమైన ద్రాక్షావల్లియైన ప్రియ ప్రభువా! నీ మాటవలన నీళ్ళను మధుర ద్రాక్షారసముగ చేసిన నీకు ప్రణుతులు. నీ వాక్య వర్తమానము వలన మేమును మధురమైన మహిమానుభవము గల వారమగునట్టి వార్తను అందించుము.

ఈ వచనమునందును ప్రియుడు ప్రియురాలితో మాట్లాడుచుండెను.

మన ద్రాక్షాతోటలు:- (1) మన ప్రభువు నా తోట అని అనక మన తోట అని పలుకుచున్నారు. మన అనగా ఇద్దరు ఒక్కరు. ఇద్దరియొక్క పని ఒక్కటే అని అర్థమగుచున్నది. ప్రభువును, సంఘమును ఒకటే గనుక మన అని ప్రభువు పలుకుచుండెను. (2) ద్రాక్షావల్లి ప్రభువు, తీగెలు సంఘము, గనుకనే మన అని పలుకుచుండెను. పని ఇద్దరిది. (3) పొపికి గాయములు కట్టి సంఘములోనికి తెచ్చుట ప్రియుని పని, పరామర్శించుట సంఘముయొక్క పని లూకా. 10:34. గనుక ఇరువురిపని ఒకటే గనుకనే మన అని ప్రభువు పలుకుచుండెను. (4) సువార్తను ప్రకటించుమని పలుకుట ప్రభువు పని. ప్రకటించుట సంఘముయొక్క పని వారి ద్వారా జరిగిన సూచక క్రియలనుబట్టి ప్రభువు వాక్యమును స్థిరపరచుచువచ్చెను (మార్కు. 16:20). (5) పౌలు నేను నాటితిని అపొల్లో నీళ్ళుపోసెను. వృద్ధి కలుగజేసిన వాడు దేవుడే (1కొరింథి. 3:6) అని అనుచున్నాడు. దీనినిబట్టి ప్రభువు సంఘము కలిసి పని చేయుచున్నట్లు కనబడుచున్నది. గనుకనే మన అని ప్రభువు పలుకుచుండెను.

2. ద్రాక్షాతోటలు:- బైబిలునందు ఉదహరింపబడిన వృక్షములలో ద్రాక్షముఖ్యమైనది. దీనిని ఇశ్రాయేలీ సంతతికి పోల్చిరి. ఇశ్రాయేలీయుల వంశము సైన్యములకధిపతియగు యెహోవా ద్రాక్షాతోట (యెషయా 5:7). ఈ ద్రాక్షాతోట నుండాలు క్రీస్తు ప్రభువను నిజమైన ద్రాక్షావల్లి వచ్చును అని నిరీక్షించిరి. గనుకనే ద్రాక్షాతోటకు పోల్చబడిరి. ఆ సంతతినుండాలు నిజమైన ద్రాక్షావల్లి వచ్చెను. ఈయనే ప్రభువైన క్రీస్తను ద్రాక్షావల్లి. వారినుండాలు వచ్చిన ప్రభువును అంగీకరింపక సిలువవేసి చంపినందున వారినుండాలు ఈ ద్రాక్షాతోటను తీసివేసి మరొకరికి ఇచ్చిరి. (మత్తయి 21:38-41). ఇందువలన యూదులు అను ద్రాక్షాతోట పూర్తిగా నిర్మూలమైనది. నాలో ఫలింపని ప్రతి తీగెను ఆయన తీసిపారవేయును (యోహాను 15:2). ద్రాక్షావల్లియైన క్రీస్తునందు నిలిచియున్న తీగెలవంటి విశ్వాసులు బహుగా ఫలించిరి.

(యోహాను 15:5). ఇదే క్రైస్తవ సంఘమను ద్రాక్షాతోట. ఈ తోట పెంతెకొస్తునాలోని యెరూషలేమునందు పరిశుద్ధాత్మాభిషేకము వలన నాటబడిన తోట.

క్రైస్తవ సంఘమును ద్రాక్షాతోటను పోల్చుటకు గల కారణము ఏమనగా ప్రభువు ద్రాక్షావల్లి (1) ప్రభువు నుండి వచ్చిన తీగెలు విశ్వాసులు. గనుక వీరు ద్రాక్షతోటకు పోల్చబడిరి. (2) ఈ ద్రాక్షావల్లి నుండి వచ్చిన ఈ ద్రాక్షారసము, పాపియొక్క గాయములు మాన్పుటకు సాధనమైయున్నది (లూకా. 10:34). యేసుయొక్క రక్తము ప్రతిపాపము నుండి మనలను పవిత్రులనుగా చేయును 1యోహాను 1:7 ప్రక. 7:14. ఇది రక్షణ కొరకై యున్నది. (3) ప్రభువుయొక్క శరీరమును తిని, ప్రభువుయొక్క రక్తము త్రాగువారే నిత్యజీవము గలవారు (యోహాను 6:53). వీరియందు ప్రభువును ప్రభువునందు వీరును నిలిచియుందురు (యోహాను 6:56). ఇదే మహిమ రాకడ కొరకై యున్నది. ప్రభువు ప్రభు భోజన సమయమునందు ద్రాక్షారసము నిచ్చి నా రక్తము అని పలికెను. గనుక ప్రభువు రక్తము ద్రాక్షారసమునకు పోల్చబడినది. ఆ ద్రాక్షారసమును త్రాగు సంఘమే ద్రాక్షాతోట.

3. తోటలు:- యెరూషలేమునందు బయలుదేరిన ద్రాక్షాతోట ఒక్కటే గాని సంఘమునకు హింస కలిగినందున ఈ తీగెలు నానా దేశములకు వ్యాపించి ఫలించినందున అవి అనేకమైన తోటలైనవి. ఈ ద్రాక్షాతోటలు నేడు ఇంకను వృద్ధిపొందుచునే యున్నవి.

4. పూతపట్టియున్నవి:- జలప్రళయము తీరిన వృక్షములు చిరిగించి పుష్పించినట్లు విశ్వాసికి శ్రమకాలము తీరిన తరువాత అంతరంగ జీవితములో చిగిరించి పుష్పించిన రీతి ప్రియునికి కనబడుచున్నది. గనుకనే మన ద్రాక్షాతోటలు పూతపట్టి ఉన్నవని పలుకుచుండెను. ప్రభువు సంఘమును ఈ రీతిని గొప్పస్థితికి తెలుచుచున్నారు. శ్రమకాలములో సంఘమును ధ్యానింపజేయును. సౌఖ్యకాలములో ఫలింపజేయును. ఈ రెండు కాలములయందు ప్రభువు సంఘములోనుండి వేరువేరుగా పనిచేయించుచుండును. మరియు పూతపట్టుట అనగా ఫలితముపైకి కనబడుట. అనగా సంఘములోని పనియొక్క ఫలము ప్రభువునకు చూడ సొంపుగా ఉన్నది. శ్రమవలన ఫలితములేదని సంఘము నిరాశపడినది గాని శ్రమలో నీ అంతరంగ జీవితస్థితి పోలేదు. పూతపట్టినదని ప్రభువు పలుకుచుండెను. ఈ పూత పట్టిన స్థితి చూచుటకు సొంపుగా ఉన్నది. గనుక చూచుటకు బయటికి రమ్ము అని ప్రియుడు పలుకుట శ్రమలోనున్న ప్రియురాలికి బహుధైర్యము, ఆనందమును కలిగించుచున్నది.

5. (1) ద్రాక్షాతోటలను చెరుపు నక్కలను పట్టుకొనుడి:- ఆదినుండి నేటివరకు దైవ సంబంధులకులైన వారిని పాడుచేయువారు అనేకులు కలరు. రాజ్యాధికారులలో సంఘాధికారులలో మతాధికారులలో సామాన్యులలో అనేకులు కలరు ఎఫెసీ. 6:12. అసలు పాడుచేయువారు సాతాను పిశాచములు. దేవుని తోటయైన ఏదెను వనములోని ఆదిదంపతులను సాతాను మోసపరచినందున సృష్టి

శాపగ్రస్తమైనదిగా మారినది గాన కుయుక్తిగా మాటలాడు ఆది దంపతులను పాడుచేయటకు ఉన్న మొదటి నక్క సాతానే. ప్రభువును చంప నాలోచనచేసిన హేరోదును, నక్క అని ప్రభువు పలికెను మత్త. 2:8-16 లూకా. 13:31,32. ఇట్టివారు సంఘ కాలమందును నేటికాలమందును కలరు. క్రైస్తవ సంఘమును పాడుచేయువారు చివరి వరకుందురు.

(2) నక్కలు:- హృదయదర్పణ పటమునందు అనేక జంతువులను చూడగలము. అనగా ప్రభువుయొక్క కాంతిలేని హృదయమునందు ఆయా జంతువులకు సంబంధించిన పాపములుండును. ఇందు ఒకటి నక్క అనగా పాడుచేయునది మార్కు. 7:21-23నందు అనేక పాపములు చూడగలము. ప్రభువు కాంతి మానవ హృదయములోనికి రాగానే ఈ జంతువులన్నియు బైటికిపోవును. తుదకు అనేక ఆత్మీయమైన అనుభవములు కలుగును. శ్రమానుభవము కలుగగానే సంఘము పుష్పించినట్లు ఈ వాక్యమునందు చూచుచుంటిమి. శ్రమపోయి సౌఖ్యము కలుగగానే వాక్యధ్యానము ప్రార్థనా జీవితము, సేవాజీవితము తగ్గగానే జీవితములోనికి అనేక పాపములు ప్రవేశించును. ప్రవేశించిన పెద్ద పెద్ద పాపములే ద్రాక్ష తోటలను పాడుచేయు నక్కలు. క్రైస్తవ సంఘ జీవితమును పాడుచేయు నక్కలవంటి పాపములను పరిహరించుకొనవలెను. పట్టుకొనుట అనగా వాటినుండి తప్పుకొనుట వాటికి సందియ్యకుండవలెను.

(3) గుంట నక్కలు:- ఇవి చిన్న చిన్న పాపములు రహస్య పాపములు ఇతరులకు కనబడనివి లోపలుండు పాపములు. ఇవి మిక్కిలి అపాయకరములు. గుంట నక్కలు బైటికి కనబడకుండ నేల బొరియలలో ఉండును మత్త. 8:20. పెద్ద నక్కలు పుష్పించిన కొమ్మలను కొరికివేయును. పట్టుకొనుటకు దొరుకును. పెద్ద పాపములు అందరికి కనబడును. గుంట నక్కలను పోలిన పాపములు అందరకు కనబడవు గాని ఇవి బహు అపాయకరమైనవి. ద్రాక్షావనములో, నేల బొరియలలో నుండి వేరులను కొరికివేయును. అందువలన ద్రాక్షావనము ఎండిపోవును. అట్లే చిన్న చిన్న పాపములు పుష్పించిన ద్రాక్షావనములాటి సంఘమును నాశనము చేయును.

(4) దుర్బోధలు:- ఉన్నతమైన అంతరంగ అనుభవములగల విశ్వాసులవద్దకు సామాన్య స్థితిగల బోధకులు వెళ్ళి ఉన్నతమైన అంతరంగ స్థితిని ఎరుగక తనకు తెలిసిన సామాన్య స్థితియే గొప్పదనియు, పై ఉన్నత అనుభవము తప్పనియు బోధించి అంతరంగ స్థితిగల విశ్వాసులను పాడుచేయుదురు. ఇది అన్నిటికన్నా అపాయము. పాపములున్న భయపడుదురు. సవరించుకొనుటకు ప్రయత్నించి సవరణ చేసికొందురు గాని ఇట్టి దుర్బోధలు వినువారెప్పటికిని తన లోటును సవరణ చేసికొనలేరు. ఇది అన్నిటికన్నా అపాయము.

ఉదా:- ఒక విశ్వాసిని నే నెరుదును. ఆమెకు చక్కని దైవప్రత్యక్షత కలదు. ప్రభువు ఆమెనుగూర్చి ఆమె హృదయములో నా కన్ను ఉన్నది. అందువలన అన్నీ

చూడగలుగుచున్నది అని చెప్పిరి. ఆమె కన్ను మూయగానే అన్ని లోకములలోనివి కనబడుచుండెను. అట్టి స్థితి ఎవరికిని లేదు. తుదకు ఆమె భర్త ఈ విశ్వాసమునకు భిన్నమైన మరొక విశ్వాస గుంపునందుచేరి ప్రభువు కనబడుట, మాటలాడుట తప్పని భార్యకు చెప్పి ఆ విశ్వాసమునుండి మళ్ళించెను. ఆమె దైవ ప్రత్యక్షతను, గొప్ప స్థితిని పోగొట్టుకొని భర్తతో ఏకీభవించి ఇప్పుడు వ్యతిరేకముగా మాటలాడు చున్నది. ఇట్టివారు మార్పుచెందుట అసాధ్యము. హెబ్రీ. 6:4.

6. సహాయముచేసి గుంటనక్కలను పట్టుకొనుట:- అనగా విశ్వాసికొక విశ్వాసి సహాయపడి ఇట్టి పాపములు గలవారి విషయమై ప్రార్థించి వారితో సంభాషించి వారిలోని పాపములను మాన్పించు పద్ధతి చేయవలెను. అట్లే దుర్బోధలు విషయము, ప్రభువును ప్రార్థించి ప్రభువు సహాయము కోరి అట్టివారిని సరిచేయుట అవసరము. ఇట్లు ఊరుకొన్న మొత్తము తోటంతయు పాడైపోవును. పాడును కీడును క్రైస్తవ సంఘములో నుండి తీసివేయుటకు, ఒక విశ్వాసికి ఒక విశ్వాసి, ఒక సంస్థకు మరియొక సంస్థ సహాయపడిన ఇట్టి గుంట నక్కలను పట్టుకొనగలము. ద్రాక్షాతోట యొక్క ఘనమునకు తోడ్పడగలము. ప్రభువునకు మహిమ తేగలము.

ప్రియ చదువరీ! ద్రాక్షావల్లియైన క్రీస్తునందు నిలిచి బహుగా ఫలించు భాగ్యము నీకు కలుగును గాక!

ప్రార్థన:- వధువు సంఘమునకు సంపూర్ణ ఘనభరితమైన మహిమ నిచ్చుటకు వచ్చిన మహిమగల ప్రభువా! నీకు మహిమ స్తుతులు. నీ సహవాసమందు సొకడగా బహుగా ఫలించునట్టిదీవెన దయచేయుము. మాలో నీవు పెంచు నీ సుందర రూపమును పాడుచేయుటకు కలిగిన కీడులనుండి తప్పించుమని మహిమ రూపియైన యేసు నామములో వేడుకొనుచున్నాము తండ్రి ఆమేన్.

"నా ప్రియుడు నా వాడు - నేను అతని దానను పద్మములున్నచోట అతడు మందను మేపుచున్నాడు." పరమ. 2:16.

ప్రార్థన:- శూన్యమైనది సుందర కళగల సృష్టిగా మారుటకు పలికిన ప్రియప్రభువా! నీ మాటలు ఈ లోకమందలి సర్వజనులకు శాంతి దాయకమైన మాటలైయున్నందున నీకు వందనములు. శ్రమలుగల ఈ లోకములో మా జీవితము పావనమై సర్వసృష్టికి ఆనందదాయకమైన నీ మహిమ రూపమును కనబరచు రూపముగా మారుటకు మాతో మాట్లాడుమని తండ్రీ! నిన్ను వేడుకొనుచున్నాము. ఆమేన్.

పై వచనములో ప్రియుడు ప్రియురాలితో మాటలాడుచుండెను. ప్రియుడు ప్రియురాలితో మాటలాడినందున శ్రమలో ప్రియురాలికి కలిగిన సుందరానుభవమును కనబరచుచు ఈ వనమునందు ప్రియురాలు మాటలాడుచున్నది. ప్రియుడు ప్రియురాలిని బయటికి రమ్మని చెప్పినందునను, నీ స్వరము మధురము, నీ ముఖము మనోహరమనియు మెచ్చుకొన్నందుకు ప్రియురాలు ఆనందించుచున్నది. శ్రమలో నలిగిపోయినను ఇంక

ప్రియుని దృష్టిలో సౌందర్యమైన పావురమే. యోసేపుయొక్క శ్రమవల్ల కలిగే ఉపకారము యోసేపునకు తెలియదు. కాని దేవునికి తెలియును. యోసేపు యొక్క శ్రమానుభావము ఏర్పాటు సంతతికిని, ఇతరులకును ప్రయోజనకరమైనది ఆది. 45:5. రానైయున్న మెసీయాయొక్క స్వరూపము యోసేపునందు పరిపూర్ణముగా కనబడునది. ప్రభువువలెనే స్వజనుల వలన యోసేపు అమ్మివేయబడెను. ప్రభువు పరిశుద్ధుడైనట్టు యోసేపు పాప శోధన జయించి పరిశుద్ధతను కనబరచెను. ప్రభువు క్షమించినట్లే యోసేపు సహోదరులను క్షమించెను. ప్రభువు ప్రేమించినట్లే యోసేపు కూడా ప్రేమించెను. ప్రభువు చనిపోయి బ్రతికినట్లే యోసేపును, చనిపోయి బ్రతికియున్నాడని ప్రకటింపబడెను. ఆది. 37:33 ఆది. 45:26. ప్రభువు సర్వలోకమునకు రాజై వెయ్యేండ్లలో రాజ్యపరిపాలన చేయునట్లు యోసేపు స్వజనులును, పరజనులును పరిపాలించెను. ఆది. 45:8 ప్రభువు రాబోవు సంగతులను బయలుపరచినట్లు యోసేపును బయలుపరచెను ఆది. 37:7 50:24. ప్రభువు చనిపోయి సజీవుడై సదా మనతో నున్నట్లు యోసేపు చనిపోయినను కనాను చేరు ఇశ్రాయేలీయులతో ఆయన ఉండెను. ఆది 50. పైన చూపబడిన మెసీయాయొక్క స్వరూపము యోసేపుయొక్క జీవితములో అద్దుటకే యోసేపునకు శ్రమ రానిచ్చెను.

జలప్రళయ కాలమందు పావురము స్వేచ్ఛగా ఎగురకుండా వర్షము వెలసిపోయేవరకు ఓడలో దాగియున్నది. తరువాత బయటికి వచ్చి బాగుగా ఎగిరినది. ఓడలో చిక్కిపోయినది కదా! ఓడలో పొందిన అనుభావము ఒకరకమైనది. ఓడ బయట అనుభావము మరియొకటి. అట్లే బండ సందులలో ఉన్న పావురమునకు పోల్చబడిన సంఘానుభావము ఒక రకమైనది. బండ నుండి బయటికి వచ్చిన సంఘానుభావము మరియొక రకమైనది. ఈ రెండు విధములైన అనుభావములు సంఘమునకు అవసరము. శ్రమలో ఉన్నంతకాలము ప్రభువు నన్ను మరచినారు. నాకు సహాయము చేయుటలేదు అని మూల్గుకొనుచున్నది. అయితే శ్రమపోయిన తరువాత బయటికి వచ్చి ప్రభువు నన్ను మరచిపోలేదు. నా ప్రార్థన ఆలకించినారని మురియుచున్నది. ఇట్లు సంఘము ఆనందించుచు ప్రభువునందు తనకున్న హక్కును, తనయందు ప్రభునకున్న హక్కును చూచి నా ప్రియుడు నా వాడు, నేను అతని దానను అని పలుకుచున్నది.

నా ప్రియుడు:- ఆదాము నుండి హవ్వ తీయబడినందున ఆదాము హవ్వకు ప్రియుడు. హవ్వ ఆదామునకు ప్రియురాలు. అట్లే ప్రభువునుండి సంఘము వచ్చినందువల్ల ప్రభువునకు సంఘము ప్రియురాలు. ప్రభువు ప్రియుడు ఎందుకనగా ఆదాము హవ్వల స్వరూపము ఒకటే. అలాగే ప్రభువుయొక్క సంఘముయొక్క రూపము ఒకటే. ఒకరికొకరు ప్రియులే గనుక నా ప్రియుడు అని సంఘము పలుకుచున్నది.

"నేను అతని దానను అతడు నా వాడు"

ప్రభువు నన్ను సృజించినందున నా వాడు. ఆయన పోలికగా నేను సృజింపబడినందున నేను అతనిదానను. నన్ను రక్షించుటకు నా స్వరూప మందు వచ్చెను

గనుక నా వాడు. ఆయన ఇచ్చిన రక్షణను అందుకొన్నందున నేను అతని దానను. ఆయన ఆత్మను నేను కలిగి యున్నందున నేను అతనిదానను రోమా. 8:9. అతడు నా కొరకు తన ప్రాణమును పెట్టెను గనుక అతడు నా వాడు. నేను అతని కొరకు నా ప్రాణమును అర్పించునంతటి అనుభవములోనికి ఆయన నన్ను తెచ్చెను, గనుక నేను అతనిదానను.

సదా ఆయన నాలో నున్నారు. గనుక అతడు నా వాడు. నేనును సదా నా ప్రియుని తలంపుతోనే ఉన్నాను గనుక నేను అతని దానను. ఆయన శరీర రక్తములను నాకు ఇచ్చి నన్ను తన రూపమునకు సిద్ధపరచు చున్నారు. గనుక అతడు నా వాడు. నా శరీర రక్తములు ఆయన రూపమునకు మార్చబడుచున్నవి. గనుక నేను అతని దానను. రెండవ మారు నా కొరకే మధ్యాకాశములోనికి వచ్చి నన్ను ఆకర్షించుకొనును గనుక అతడు నా వాడు. నేను ఆకర్షింపబడుదును గనుక అతని దానను. వెయ్యి సంవత్సరములు పాలనలో నన్ను తనతో భూమిపైకి తెచ్చుచున్నందున అతడు నా వాడు. నేను అతనితోనే కలిసివచ్చుచున్నందున నేను అతనిదానను. యుగయుగములు పరమందు ఆయనలో నేను నాలో ఆయన ఏకమైయుందుము గనుక "అతడు నా వాడు నేను అతని దానను."

పద్మములు ఉన్నచోట అతడు మందను మేపుచున్నాడు:- కాపరి మందకు పచ్చికను, ఆకులను, పుష్పములను మేపును. మంద ముండ్లున్న ఆహారమును మేయుటకు ఎక్కువ ఇష్టపడవు. పుష్పములకు ముండ్లు లేవు గనుక పుష్పములన్న ఎక్కువ ఇష్టపడును. ప్రభువు తన మందను పచ్చిక వంటి మేతను పెట్టి మేపును కీర్తన. 23:2. ఇక్కడ ప్రభువు తన మందను పద్మములు ఉన్నచోట మేపుచున్నాడు.

1) పద్మములనగా:- సంతోషకరమైన, మర్మమైన అనుభవములు.

ఉదా:- ప్రభువు నీటిమీద నడచి నేను నడచెదనని అడిగిన పేతురును నీటిపై నడచునట్లు చేసెను. ఇట్టి మర్మములైన అనుభవములే పద్మములు.

2) మందను మేపుచోటు:- నాయొద్ద నేర్చుకొనుడి (మత్త. 11:28). అని పలికిన ప్రభువు ఉన్నచోటే పద్మములున్నచోటు అదే దైవసన్నిధి. గనుకనే నీ సన్నిధిని సంపూర్ణ సంతోషము కలదు, నీ కుడి చేతిలో నిత్యసుఖములు గలవు కీర్తన. 16:11. ఇక్కడే ఉత్తమమైనది, అవసరమైనది, తీసివేయబడనిది. లూకా. 10:41,42 పొందగలము. ప్రభువు సాన్నిధ్యములో విశ్వాసి మౌనముగా నుండి తలంపు, మాట, వినికి, ఆశ వీటన్నిటిని కట్టిపెట్టి ప్రభువు వశములో ఎవ్వరు ఉండగలరో వారే ప్రభువు వలన మర్మమైన మహిమగల పద్మములవంటి అనుభవమును పొందగలరు. ఇదే ఆయన మందను మేపు చోటు.

మేపు:- దేవుని రొమ్ముననున్న దేవుని కుమారుడైన క్రీస్తు ప్రభువు మరియ అను స్త్రీ రొమ్మున నుండి మనుష్య కుమారుడాయెను. దేవుడు, మనుష్యుడు గనుక

ఎట్టివారినైన తన దివ్య స్వరూపమునకు మార్చగలుడు. ఆయన మానవ రూపిగా నున్నను దైవత్వముయొక్క పరిపూర్ణ రూపమును ఆయన మానవత్వములో కనపరచెను. కొలసు. 2:9 ఆయన జీవిత రూపమునే ఆయనను వెంబడించిన మానవులకును పరిపూర్ణముగా అనుగ్రహించెను ఫిలిప్పీ. 3:21 1యోహాను 3:2.

(1) ఆయన మాటలు:– ఆయన మాటలాడిన మాటలే మర్మమైన మహిమగల పద్మములు.

మానవ జీవితమునకు మహిమానందము నిచ్చెడివి. ఆయన మాట్లాడినట్లు ఎవరూ ఎన్నడూ మాట్లాడలేరు. ఎందుకనగా ఆయన దేవుని మనిషి గనుక. ఆయన మానవత్వములో ఉన్నాడు. దేవునితో ఏకమై ఉండెను గనుక దేవుడు పలికిన మాటలనే ఈయన పలికెను. దేవుడు చేయుచున్న పనులనే చూచి ఈయన చేసెను యోహాను 5:19 (చేయు పనులు) యోహాను 3:34 (పలికిన పలుకులు). ఆయన పలికిన పలుకులు మానవ జీవితములను మార్చివేసినవి. మృతులను సజీవులనుగా చేసినవి. ఆపదలన్నిటిని అణచివేసినవి. వ్యాధిగ్రస్తులకు స్వస్థత నిచ్చినది. మోక్ష రాజ్యమునకు అర్హతలేని వారికి అర్హతను కలిగించినవి. ఆయనను ఆశ్రయించిన వారును ఆయన పలికినట్లే పలికినందున పలుకునుబట్టి ఇది ప్రభువు పలుకేనని ఋజువైనది యోహాను 16:14. అనగా ప్రభువును అనుసరించిన వారిని ఆయన మాటల్లో ఆయనవలెనే తయారు చేసెను. గనుక ఆయన మాటలే పద్మములు.

(2) ఆయన జీవితము:– ఆయన మనుష్యుడుగా నుండి లోకములో జీవించినను ఏ పాపములేని పరిశుద్ధుడుగా జీవించెను. అందుకే ప్రభువు నాలో పాపమున్నదని మీలో ఎవరు ఋజువు చేయగలరు అని పలికెను.

ఉదా:– సూర్యకిరణం మాలిన్యముపైబడినను ఆ కిరణమునకు మాలిన్యము అంటకుండ మాలిన్యమునే పరిహారము చేసికొనును, అట్లే ప్రభువు యొక్క పరిశుద్ధత లోకమాలిన్యమును అంటకుండ ఆ మాలిన్యమునే పరిహారము చేసినది. అట్లే ఆయనను వెంబడించిన వారందరి పాపములు పరిహారముచేసి పరిశుద్ధులనుగా చేసెను. ఈ పరిశుద్ధత అనే పద్మమునే వారికి మేపి పరిశుద్ధులనుగా చేసెను.

(3) ఆయన సేవ:– ఆయన లోకములో అద్భుతకరమైన పరిచర్య చేసి ప్రజలయొక్క ప్రతివిధమైన శారీరక, ఆత్మీయ జీవితముయొక్క అక్కరలను తీర్చెను. ఆయన చేసిన పరిచర్యవంటి పరిచర్య ఎవ్వరును, ఎన్నడును చేయలేదు. ఆయనను ఆశ్రయించ వచ్చిన వారినికూడ ఆయనవలెనే అద్భుతకరమైన పరిచర్య చేయువారినిగా చేసెను. ఈ పరిచర్యలోని అద్భుతములే పద్మములు.

(4) ఆయన సాత్వికము:– ఆయన శ్రమల ఎదుట, శత్రువుల ఎదుట, మరణము ఎదుట, సాధువైన గొర్రెపిల్లవలె వహించి సహించెను. అట్లే తనను ఆశ్రయించిన వారిని కూడ పరిపూర్ణమైన సాధుత్వము గలవారినిగా చేసెను. గనుకనే

రంపముతో కోసినను, రాళ్ళతో కొట్టినను, తనను హింసించిన వారిని ప్రభువు దీవించినట్లు వీరును దీవించిరి. ఈ సాత్వికమైన రూపమే పద్మమువంటిది.

(5) ఆయన దైవత్వము:- ఈయన మనుష్య రూపముగు వాడైనను దైవత్వముగు దేవుడే, గనుకనే తన మానవత్వములో దైవత్వమును కనపరచగలిగెను. ఈయన మానవత్వముగు దేవుడు గనుకనే మానవత్వముగు మనుష్యులను దైవత్వమునకు మార్చెను. మనుష్యులకు దైవత్వమను మేతనుపెట్టి దైవ స్వరూపమునకు మార్చెను. మానవులకు దైవ రూపమును అద్దిన అనుభావ రూపమే పద్మమువంటిది.

మంద:- మంద అనగా లోకములో అనేక మతములనే మందలు కలవు. ఈ మందలలో క్రైస్తవ మంద ఒకటి. క్రీస్తు ప్రభువు మొదట పలికినప్పుడు చిన్న మందా...లూకా. 12:32 అని పలికెను గాని ఇప్పుడు లోకమంతటిలో సంఖ్యలో ఇదే పెద్ద మంద. విద్యలో, ధానములో, వైద్యములో, పాండిత్యములో, రాజ్యములో, రచనలలో, కవిత్వములో, లోకములో ఉన్న వేల భాషల్లో బైబిలు గ్రంథమును అచ్చువేయుటలోను, ఒక్కొక్క భాషల్లోలక్షలాది ప్రతులు ప్రచురించుటలోను మరియు అన్ని భాషలలో కోట్లాది పత్రికలు లోకమంతటిలో పంచుటలోను పరిశుద్ధ గ్రంథముపై లెక్కకు మించిన వ్యాఖ్యాన గ్రంథములు వ్రాయుటలోను, ఈలాగు వ్రాయబడిన వ్యాఖ్యాన గ్రంథములను చదువ పూనుకొన్న వారి వయసులు అయిపోవును గాని గ్రంథములు మాత్రము పూర్తిగావు అనగా చదువనారంభించిన మనిషియొక్క 100 సం॥లు ఆయుష్కాలము అయిపోవునుగాని గ్రంథములు మాత్రము తరగవు. సువార్త ప్రకటనలో, నరమాంస భక్షకులను మార్చుటలోను, గొప్ప గొప్ప యంత్రములు కనిపెట్టుటలో, చంద్రమండలము పైకి వెళ్ళి క్రిస్మస్ నాచరించుటలో, నాగరికత నేర్పించుటలో, పేదలకు ఆశ్రయ స్థానములు కల్పించుటలో, సర్వజనులను సమముగా ప్రేమించుటలో, హింస కలిగినను, హతసాక్షులైనను విశ్వాసము విడిచిపెట్టక క్రీస్తునందు సాగుటలోను దాతృత్వము కలిగి ధర్మము చేయుటలో లోకములో సర్వజన ప్రయోజనము కొరకు ఇట్టి కర్తవ్యములు చేయుటలో ఇంతకంటే మించిన మందలేదు ఇది క్రీస్తు ప్రభుని మంద. ఈ మందలో వందలాది మిషనులు, వేలాది గ్రూపులు అను మందలు కలవు. వీటిలో ఆయన స్వరము విను మంద గలదు. ఆయన నెరిగిన మంద గలదు. ఆ మందే ఆయన మేపు పద్మములను మేయును. కనీసము ఒక్క లోపమైనను లేకుండా జీవించుచూ, ఆయన స్వరూపమును ధరించుకొని ఆయన రాకకొరకు సిద్ధపడు మంద, ఆయన ఏమి చెప్పినను వెనుకాడక చేసి ఆయన చిత్తమునే నెరవేర్చు మంద. ఆయన స్వరూపమును ధరించుకొను, మంద. ఇదే వధువు సంఘమందు "ఆయన మేపు మంద. ఈ మందయొక్కవైభవము వర్ణించుటకు వీలులేదు."

ప్రభు యేసురూపే సంఘ వధువు ధరియించెనామె" విభవమే మంచు నేను వివరింపగలను" ॥షారోను॥ మందను పద్మములు ఉన్నచోట ప్రియుడు మేపుచున్నాడు.

ప్రియ విశ్వాసీ! ఈ మందలో నీవును చేరియున్నావా! ఈ మందకు ప్రభువిచ్చిన మహిమను కలిగియున్నావా? ప్రభువు నిన్ను ఆశీర్వదించి, మర్మమైన, మహిమగల సంగతులు అనుభవించు దీవెన నీకు కలుగును గాక! ఆమేన్.

ప్రార్థన:- మహిమగల ప్రభువా! శ్రమలో కలిగిన నీ మహిమానుభవ రూపమునకు నన్ను మార్చుము. ప్రభువా! నీవునూ, నేనును ఇహమందే ఏకమయ్యుండే అనుభవమును ప్రసాదించుము. ప్రభువా! నీ సన్నిధియందు నిలిచి, నిన్ను చూచి, నీ మాట విని నీవు బయలు పరచు మర్మమైన మహిమగల అనుభవములను కలిగి ఈ అనుభవమును అందరికి కనపరచు కృప దయచేయుమని తండ్రీ నిన్ను వేడుకొనుచున్నాము. ఈ ప్రార్థన త్వరగా రానైయున్న యేసు నామమున వేడుకొను చున్నాము. ఆమేన్.

"చల్లని గాలి వీచు వరకు నీడలు లేకపోవు వరకు ఇట్టి వలెను లేడిపిల్ల వలెను కొండబాటలమీద త్వరపడి రమ్ము." పరమ. 2:17.

ప్రార్థన:- నీ రూప లావణ్యమునుగల వధువు సంఘము సిద్ధపరచుటకు నీ ప్రాణమును బలిగా నిచ్చిన జీవదాతవైన ప్రాణప్రియుడా! నీకు స్తోత్రములు. నీవు చూపిన ప్రేమను ఎవరు గమనింపగలరు? నిన్ను ప్రేమించువారే గమనింపగలరు. నిన్ను ప్రేమించి నిన్ను కలిగిన వారి స్థితి మానవ పలుకైనను, వ్రాతయైనను వర్ణించలేదు. గనుక ఇట్టి అనుభవరూపము మాకు కలుగునట్లు నీ పలుకులు మాకు వినిపించుమని త్వరగా రానైయున్న క్రీస్తు వరుని నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ప॥ గీ॥ 1,2 అధ్యాయములలో ఉన్న సంగతి అంతయు పెండ్లి కుమార్తె విశ్రాంతితో కూడిన సహవాసమందు పెండ్లి కుమారునితో ఉన్నది. ఇరువురి సంతోషకరమైన సహవాసము విశ్రాంతితో కూడినదై యున్నదని తెలియుచున్నది. ప॥ గీ॥ 2:16నందు ప్రియుడు ప్రియురాలిని ఆనందకరమైన పద్మములతో అనగా మర్మమైన మహిమానుభవములతో మేపినందున ప్రియురాలు, ప్రియుడు నావాడు నేను అతని దాననని ఇరువురికి గల హక్కును ప్రకటించుచున్నది. 2:17 నందుకూడ ప్రియురాలు పాతనిబంధన కాలమందు చూపిన ఛాయా రూపమైన విషయములు కనబరచుట గాక ఆటంకములన్నియు దాటుకొని నీవే స్వయముగా త్వరపడి రావలెనని పిలుచుచున్నది. చల్లని గాలి వీచు వరకు, నీడలు లేక పోవువరకు.

ముంగుర్లులో నిండియున్న పాత నిబంధన కాలము ఈ రెండు మాటలతో ప్రతిపాదింపబడినది. ఈ రెండు మాటలకు ఒకే అర్థము చెప్పవచ్చును. పాత నిబంధన కాలము రాత్రి కాలమునకు పోల్చబడినది. గనుక రాత్రి కాలమైన పాత నిబంధన కాలపు ప్రజలు ఎప్పుడు తెల్లవారునా, పగటి కాలము ఎప్పుడు వచ్చునా అని అనుకొను

ఆదరణలేని హింసకాలము వంటిది. పా॥ ని॥ కాల సంఘము పలికిన మాటలివి. ఇవి పరమగీతము వ్రాయబడిన కాలములో పలుకబడిన మాటలు కావుగాని, నిశబ్ద కాలములో పలుకబడిన మాటలు గాన ప॥ గీ॥ వ్రాయబడిన కాలమునుండి నిశ్శబద్దకాలము వరకు ఆదరణ గల సంగతులు పా॥ ని॥ సంఘమునకు అవసరమైయున్నవి గనుక ప్రభువు శరీరధారియై వచ్చువరకు ఆయనే అంతరంగముగా అంతరంగ సంఘము వద్దకు వచ్చి ధైర్యపరచెను.

పా॥ ని॥ కాలము రాత్రి కాలము వంటిది. ఆదాము హవ్వలు దేవునిని చూచి ఆయన స్వరము విని ఆయనతో సహవాసము చేసిన కాలము పగటి కాలము వంటిది. వారు దేవుని ఆజ్ఞను మీరి ఆయన సహవాసమును పోగొట్టుకొన్న సమయము రాత్రికాల ప్రారంభము వంటిది. పాప ప్రారంభ కాలము నుండి నీతి సూర్యుడైన క్రీస్తు ప్రభువు జన్మకాలము వరకు రాత్రికాలము. అనగా పా॥ ని॥ కాలము. ప్రభువు జన్మకాలము నుండి ఆయన మరణకాలము వరకు ఉన్నకాలమే పగటి కాలము. ఆయన మరణకాలము, నీతి సూర్యాస్తమయ కాలము ప్రభువుయొక్క మరణము పగటికాలమైనను, మధ్యాహ్నము మొదలు మూడు గంటలవరకు లోకమంతటను చీకటి కమ్మెను. లోకపు సూర్యుడు ఉన్నను నీతి సూర్యుడైన క్రీస్తు ప్రభువు అస్తమించినందున లోకపు సూర్యుడును అస్తమించినట్లాయెను. గనుక అప్పటినుండి రాత్రికాలము ప్రారంభమైనది. అప్పటినుండి క్రీస్తు ప్రభువు రెండవ రాకవరకు ఉన్నకాలము రాత్రికాలమే. ప్రభువు (మార్కు. 13:35-38)నందు చెప్పిన ఉపమానము చూపిన ఈ కాలము రాత్రికాలమని తెలియుచున్నది. ప్రభుని రెండవరాక కాలము సూర్యో దయకాలము పరమునకు వెళ్ళిన వారికి ఎప్పుడును పగటి కాలమే ప్రక. 21:25 రాకకు వెళ్ళక మిగిలిన వారికి 7 సంవత్సరములు మహాశ్రమ కాలము రాత్రికాలమే. 1000 యేండ్లు పరిపాలన కాలము లోకమంతటికి పగటికాలమే పాతాళవాసులకు ఎప్పుడును రాత్రికాలమే (మత్త. 8:12).

చల్లనిగాలి వీచువరకు:- సృష్టిలో చీకటి గతించి తెల్లవారు రానున్న కాలమందు చల్లనిగాలి వీచునట్లు పా॥ ని॥ కాలపు చివర తెల్లవారు రానున్న కాలము వంటిది. అనగా నీతి సూర్యోదయ కాలమునకు ముందు కాలము గాబ్రియేలు దేవదూత జెకర్యాకు కనబడి నీకు కుమారుడు కలుగునని చల్లని శుభవార్త చెప్పెను (లూకా. 1:13). వారి జీవితములో వృద్ధులై ఇక సంతానము కలుగదని వారనుకున్న కాలములో ఈ చల్లని గాలి వీచినది. జెకర్యా కుమారుడైన యోహాను ప్రభువునకు ఆరు మాసములు ముందు వచ్చి ప్రభువు మార్గము సరాళముచేసి మెస్సీయా వచ్చునని నిరీక్షించెడి దేవుని ప్రజలకు మెస్సీయా వచ్చివేసి యున్నాడని చెప్పి వారి అందరి దృష్టిని ప్రభువు వైపునకు మళ్ళించెను (యోహాను 1:20). ఇదియు దేవుని ప్రజలకు చల్లని గాలివంటిది కాదా! ఆ దేవదూతయే కన్యకయైన మరియ యొద్దకువచ్చి

కనబడు దేవుని ప్రజలైన యూదులు ఏ రక్షకుడైన క్రీస్తు కొరకు వేల సంవత్సరముల నుండి కనిపెట్టినారో ఆ క్రీస్తు ప్రభువే నీ గర్భమందు జన్మించునని చెప్పిన శుభవార్త ఎదురు చూచుచున్న దేవుని ప్రజలందరికి చల్లనిగాలి వీచినట్లే కదా! (లూకా. 1:26-33). మానవులు దేవుని చూడలేరు గనుక ఆ దేవుడే మనిషిగా మరియ మరియ గర్భమందు జన్మించెను. ఈయన ఎంత గొప్ప దేవుడైనను మన మనుజుల వరుసలోనికి వచ్చినందున మానవులందరికి ఈ శుభవార్త చల్లని గాలి వంటిది కాదా!

ఆ దూతయే మరియకు ప్రదానము చేయబడిన యోసేపుకు స్వప్నమందు ప్రత్యక్షమై దావీదు కుమారుడవైన యోసేపూ నీ భార్యయైన మరియను చేర్చుకొనుటకు భయపడకుము. ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భము ధరించెను. ఆమె ఒక కుమారుని కనును. ఆయన ప్రజలందరి పాపములనుండి ఆయనే రక్షించును. గనుక ఆయన పేరు యేసు. ప్రవక్త చెప్పినట్లు కన్యగర్భమందు జన్మించు కుమారుడు ఇమ్మానుయేలు. ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడు, గనుక దేవుడే మానవశిశువై మరియ గర్భమందు జన్మించును అను ఈ శుభవార్త యోసేపునకును ప్రజలందరకును చల్లనిగాలి వంటిది కాదా! (మత్త. 1:20-25). నీతిమంతుడైన యోసేపు దావీదు వంశములోను, గోత్రములోను పుట్టినవాడు గనుక మరియను చేర్చుకొని దావీదు ఊరైన బేత్లెహేములో ప్రభువు జన్మించునను లేఖనము నెరవేర్పునకు యోసేపు ప్రజా సంఖ్య కాలమందు బేత్లెహేమునకు తీసికొనివెళ్ళెను. దీనినిబట్టి దేవుని కుమారుడైన క్రీస్తుప్రభువు యోసేపు కుమారుడని ఎంచబడెను. ఆయన ఎంత గొప్ప దేవుడైనను మనిషి వరుసలోనికి వచ్చి ప్రజాసంఖ్యలో వ్రాయబడినందున మన మనిషిగా ఎంచబడెను. సర్వజనులందరికి ఈ శుభవార్త చల్లనిగాలి వంటిదికాదా!

ఆ దూతయే ప్రభువు జన్మించినపుడు మందకాపరులయొద్దకు వెళ్ళి అగపడి ప్రజలందరికి కలుగబోవు మహాసంతోషకరమైన శుభ వర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు. ఈయన ప్రభువైన క్రీస్తు (లూకా. 2:10,11) అని దూత చెప్పిన శుభవార్త విన్నవారికి ఎంత చల్లని వార్త వారి జీవితములకు ఎంతహాయినిచ్చిన చల్లనిగాలివంటిది. ఈ చల్లనిగాలి వీచవలెననియే పా॥ని॥ కాలసంఘము నిరీక్షించి అడిగినట్లు ఈ గీతము 2:15నందు చూచుచున్నాము.

నీడలు లేకపోవువరకు:- పా॥ ని॥ కాలము రాత్రికాలము వంటిది. ప్రభుని ఛాయా రూపమును చూపునది. క్రొ॥ ని॥ అంతయు ప్రభుని నిజరూపమును కనబరచునది (కొలస్స. 2:16,17 హెబ్రీ. 8:5 9:25,25,26). పాతనిబంధన కాలమంతటిలో వ్యక్తులైన భక్తులలోను, వాగ్ధానములలోను, ప్రవచనములలోను, దర్శనములలోను, దేవాలయములోని ఉపకరణములలోను, యాజకులు, రాజులలోను,

బొమ్మలలోను, ఆచారములలోను, పండుగలలోను, విశ్రాంతి అమావాస్య అనుచరణలలోను పా॥ ని॥ గ్రంథమంతటిలోనున్న క్రీస్తుప్రభువును ఛాయా రూపములో పా॥ ని॥ విశ్వాసులెరుగుదురు గాని క్రీస్తు ప్రభువే వచ్చిన ఈ నీడలన్నియు పోవును. గాన ప్రభువే రావలెనని ఈ వచనమునందు ప్రియురాలు ప్రియుడు వచ్చిన నీడలు లేకపోవును గాన రావలెనని పలుకుచున్నది. క్రొ॥ని॥ కాల చివరికాలమైన తెల్లవారురక్షణ కాలమందున్న వధువు సంఘముతో ప్రభువు ఇదిగో త్వరగా వచ్చుచున్నానని పలుకుచున్న శుభవార్త సంఘమునకు హాయిగా ఉన్నది. ఇదే చల్లనిగాలి వీచుకాలము.

ప్రియుని ప్రియురాలైన వధువు సంఘము ఈ కాలమందు 1కొరింథి. 13:12నందున్నట్టు అద్దములో చూచునట్లు చూచుచున్నది. అనగా ఛాయారూపమును చూచుచున్నది. గాన రాకకాలమందు మధ్యాకాశములో ప్రియుని ముఖాముఖిగా చూచును గాన ఇక ఛాయా రూపమైన స్థితి ఉండదు గనుకనే ప్రియుని త్వరగా రమ్మని పిలుచుచున్నది.

ఇఱ్ఱివలెను లేడిపిల్లవలెను:– తల్లి లేడి, పిల్ల తల్లి లేడి కొంచెము మందముగా పరుగెత్తును. లేడిపిల్ల వేగముగా పరుగెత్తును. ఎన్ని ఆటంకములున్నను వాటినిదాటి వేగముగా వచ్చును. అందుకనే ప్రియుడు ఆటంకములు దాటుకొని త్వరగానే వచ్చునని ఇఱ్ఱికిని లేడిపిల్లకును ప్రియురాలు పోల్చినది. మనము ఎన్ని ప్రార్థనలు చేసిన ఆయన వచ్చే సమయములో రాకమానరు. ఎన్ని ఆటంకములు ఉన్నను వాటినిదాటి లేడిపిల్లవలె త్వరగా వచ్చును. మనము పరలోకమునకు వెళ్ళిన తర్వాత ప్రభువు నేను ఆలస్యముగా వచ్చితినా? అని అంటే త్వరగానే అందుము ఆలస్యమనుకొనువారికి ఆలస్యముగానే వచ్చును. త్వరగా అనుకొనువారికి త్వరగానే వచ్చును.

కొండ బాటలమీద::– కొండమీద బాటలు ఉండుట కష్టము. ఉన్నను వచ్చుట కష్టము, అయినను వధువు ప్రియుని చూచి ప్రభువా! కొండలవంటి ఆటంకములున్నప్పటికిని కొండలమీద నీవు బాట వేసి రాగలవు. నీకు ఆటంకమేమి అని పలుకుచున్నది. సంఘములో రెండు తరగతులవారు ఉన్నారు. దేవుడు తన వాగ్దానమును తప్పక నెరవేర్చునను వారు మరియొక తరగతివారు నిశ్చయము చెప్పలేము అనేవారు కూరు. ఈ బేధము యూదులలో ఉండెను. ప్రభువా! ఈ బేధము ఉన్నదని చెప్పి నీవు ఆలస్యము చేయుదువేమో, ఈ బేధములలో దారి కలుగజేసికొని త్వరగా రమ్ము హెబ్రీ బైబిలులో బేతేలు కొండమీదనుండి రమ్ము అని ఉన్నది. ఈ కొండలు పాలస్తీనాదేశములోనివే. బేతేలు అను మాటకు బేధమని అర్థము. బేధము ఉన్నను లేడిపిల్లవలె వేగముగా రాగలవు. బేధములనే అడ్డుకొండలున్నను వాటినిదాటి బాట వేసికొని లేడిపిల్లవలె రాగలవని ప్రియునితో పలుకుచున్నది. ప్రభువా! నీ

సంతతియైన ఇశ్రాయేలీయులను బాటలేని ఎర్ర సముద్రములో ఆరిన నేలపై నడిపించి ఆవల ఒడ్డునకు చేర్చిన నీవు వచ్చుటకు నీకు ఆటంకమేమి ఉన్నది? గాన ఆటంకములు దాటుకొని రమ్ము.

రెండవరాక కాలమందు లోకములో అన్ని మతములలోను, అన్ని మిషనులలోను, అన్ని విషయములలోను, ప్రజలందరిలోను, అనేక బేధములును, ఆటంకములున్నవి. అయినను వాటన్నిటిని దాటుకొని త్వరగా రాగలవు. ఎందుకనిన సముద్ర అలలపై గాలిపై నడచిన నీకు మరణముపై పూర్ణజయము తెచ్చిన నీకు సమస్తము సాధ్యము. గనుక త్వరపడి రమ్ము.

త్వరపడిరమ్ము:– ఇది సంఘముచేయు ప్రార్ధన. ఇది ఎంత పా॥ ని॥ సంఘ ప్రార్ధనయైనప్పటికిని క్రొ॥ ని॥ సంఘ ప్రార్ధనను పోలియున్నది. అది ఏదనగా ప్రభువైన యేసూ రమ్ము. ప్రకటన 22:20. మొదటి రాకడ ప్రార్ధనయు, రెండవ రాకడ ప్రార్ధనయు గొప్ప పొందికకలవైయున్నవి. పై మాటలలో రెండు సంగతులున్నవి. రాత్రి గతించవలెను. సూర్యోదయము కలుగవలెను. ప్రియుడు వచ్చిన ఈ రెండు పనులు జరుగును. గనుకనే త్వరపడి రమ్మని సంఘము ప్రార్ధించుచున్నది. ఇదియే పా॥ ని॥ క్రొ॥ ని॥ చివరి ప్రార్ధన, ఇక ప్రార్ధనలు లేవు. ఇంతకన్నా మించిన ప్రార్ధనలేదు. ఈ ప్రార్ధన నెరవేర్పు వధువు బాలలోకమును విడచి పరమునకెక్కిపోయి ప్రియునితో ఏకమైయుండును. సంఘ ప్రార్ధనయే దేవుని సమస్త దానములును దీవెనలును తుదకు దేవునిని పూర్ణముగా అనుభవించుటకు సాధనమైయున్నది.

ప్రియ చదువరీ! నీవు బాగుగా ప్రార్ధించి దేవునిలోని సర్వ సంపదలను సంపాదించుకొను అనుభవ దీవెన నీకు కలుగునుగాక! ఆమేన్.

ప్రార్ధన:– ప్రియ ప్రభువా! నీతో సహవాసము కలిగి ఛాయా రూపమైన స్థితిగాక నన్ను ముఖాముఖిగా ఎరిగి నీవు మాకు సంపాదించిన సమస్త సంపాదన అనుభవించు దీవెన దయచేయుము ఆమేన్.

ప్రభువా! నీకేదియు అసాధ్యమైనది లేదు. నిన్ను కలిగిన నీ ప్రియురాలికిని అసాధ్యమైనది లేదు. అట్టి అనుభవ దీవెన మాకు దయచేయుము. నీవు త్వరగా వచ్చుచున్నావు. గనుక నీ వధువు సంఘమైన మమ్మును కూడ త్వరగా సిద్ధపరచుము. ఈ మా ప్రార్ధన త్వరగా వచ్చుచున్న వరుడైన క్రీస్తు ప్రభువు నామములో వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

3వ అధ్యాయము

"రాత్రివేళ పరుండియుండి నేను నా ప్రాణప్రియుని వెదకితిని. వెదకినను అతడు కనబడక యుండెను." పరమ. 3:1.

ప్రార్థన:- నిరాకారుడవైన తండ్రీ! నీ నిరాకారపు మాట మూన దివ్య స్వరూపముగా సృష్టిని చేసిన నీకు స్తోత్రములు. నిరాకారుడవైన నీవు మానవాకారముగా లోకములోనికి వచ్చి నీ వాక్కుమూన సర్వజనులకు సమస్తోపకారములు చేసిన నీకు ప్రణుతులు. నిన్ను వెంబడించిన నీ శిష్యులను నీ వార్తద్వారా వారిని నీ రూపమునకు మార్చిన నీకు స్తుతులు. వారు నీవలెనే జీవించినారు. ప్రార్థించినారు. ప్రకటించినారు సహించినారు, జయించినారు. నడచినారు, దీవించినారు, ప్రేమించినారు. నీమూననే అద్భుతములు చేసినారు. అట్లే మేమును నీ దివ్య స్వరూపమునకు మారి నీ వలెనే పనిచేయుటకు మాతో మాటలాడుమని వాక్యనామధారివైన యేసు నామమున వేడుకొనుచున్నాము.

ప॥ గీ॥ 2:17నందు సంఘ వధువును ప్రియురాలు నీ రాక విషయమై చాయా రూపమైన విషయములు కనబరచుట కాక నీవే స్వయముగా రావలెనని మొలుచుచున్న ప్రియురాలు 3:1నందు రాత్రివేళ అను మంద స్థితిలో నా ప్రియుని వెదకి కనుగొనలేక పోతినని మలుకుచున్నది. ప్రియురాలు ఈ అధ్యాయమునందు ప్రియునినుండి కొంత కాలము ఎడబాసినట్లు తెలియుచున్నది. తిరిగి మరల చేర్చుకొనబడి ప్రియునితో సహవాసము కలిగిన ఆనందము ప్రియురాలియందు కనబడుచున్నది. ఈమె ఈ వచనమునందు ప్రియుని నా ప్రాణ ప్రియుడని సంబోధించుచున్నది. 1:17నందు ఈ సంబోధననే చూడగలము. 1,2 అధ్యాయములలో నా ప్రియుడు అని సంబోధించుచున్నట్లే చూడగలము.

రాత్రివేళ:- (1) దినచర్యలో పగలు, రాత్రి ఉన్నవి. పై వచనము నందు పా॥ని॥ కాలము రాత్రికాలమనియు (2) క్రైస్తవ సంఘకాలముకూడ రాత్రికాలమనియు వ్రాసితిమి (మార్కు. 13:35). (3) పదిమంది కన్యకలు సిద్ధమై పెండ్లి కుమారుని రాకకొరకు ఎదురుచూచి ఆయన రాక ఆలస్యము కాగా పదిమంది కన్యకలు కునికి నిద్రించిరి. అర్ధరాత్రివేళ పెండ్లి కుమారుడు వచ్చుచున్నాడను కేక వినబడెను. దీనినిబట్టి చూచిన ఇక్కడ ఒకరాత్రి కనబడుచున్నది (మత్తయి 25:1-3). (4) సంఘ కాలములో అర్ధరాత్రివేళ వచ్చినది. ఆ రాత్రివేళ దీపమైయున్న దైవగ్రంథమగు బైబిలు దాచబడినందున ఈ దాచబడిన కాలమునకు రాత్రికాలమని చెప్పిరి (కీర్తన. 119:105 మత్త. 5:15). (5) నేను లోకమునకు వెలుగైయున్నాను అని ప్రభువు చెప్పిరి. క్రీస్తు ప్రభువును వెంబడింపని వారి జీవితమంతయు చీకటి కాలమే అనగా రాత్రి కాలమే (యోహాను 8:12). మీరు లోకమునకు వెలుగైయున్నారు. క్రీస్తును కలిగిన క్రైస్తవ సంఘమును ఒక జ్యోతియే. ఈ సంఘములేని స్థలము చీకటి స్థలమే.

(మత్త. 5:14). (6) పాప జీవితకాలము, కష్టకాలము. అజ్ఞానకాలము, దుర్భోధలకాలము ఇవియు చీకటి కాలములే. ***అయితే పాపమందు పడిపోయినను తిరిగిలేతురు గాని దుర్బోధలలో పడిపోయిన వారు తిరిగిలేచుట అసాధ్యము.*** 3:1నందు ప్రియురాలు రాత్రి కాలమునందు పరుండియున్నది. అనగా మందస్థితి యందున్నది. ఈ మందస్థితి బద్ధకమునుబట్టి వచ్చినది. కొందరు ఏ కష్టము లేకపోయినను చల్లారిపోవుదురు. కొందరు కష్టములవల్ల చల్లారి పోవుదురు. కొందరు పాపమువల్ల చల్లారిపోవుదురు. ఈమె కష్టమేమియు లేకుండగనే చల్లారిపోయినది. పరుండి ఉండుట అనగా చల్లారి మందస్థితిలోనే పడి ఉన్నదని అర్థము. మరియు ఆత్మీయ జీవిత వృద్ధికొరకు ప్రతి దినము చేయవలసిన పాటలు, వాక్యపఠనము, ప్రార్థన, ఆరాధనకు క్రమము తప్పక హాజరగుట కానులిచ్చుట, సువార్త ప్రకటించుట, తెల్లవారురలమున ప్రభువుతో సహవాసము చేయుట మొదలగు వాటిని చేయుటలో క్రమము తప్పినయెడల బద్ధకము కలుగును. వానినుండి ఎట్టి దుస్థితిలోనికైనను వెళ్ళిన ఆత్మీయ జీవితము చల్లారిపోవును.

మనము రాత్రివారముకాము. పగటివారము లోకసంబంధులము కాము. గాని పరలోక సంబంధులము. గనుక మెళకువగా ఉండవలెను. రాత్రివారు మత్తుగా నుందురు నిద్రపోవుదురు. మనము పగటివారము గనుక మెళకువగా నుందుము (1థెస. 5:4-5). పాపపు జీవితము గలవారు మత్తులు. ప్రభువు రాకకొరకు కనిపెట్టువారు పాపపునిద్రనుండి, లోకపు నిద్రనుండి లేచినవారు. పగటివారే గనుక పాపపు చీకటిలోనికి వెళ్ళరు. కొందరు పడిపోవుదురు (హెబ్రీ. 6:5,6). విశ్వాసికి లోకములో కలుగు శోధనలు: 1) శరీరాశ, 2) నేత్రాశ, 3) జీవపుడంబము (1యోహాను 2:16) ఇవి తండ్రివలన పుట్టినవికావు.

I. శరీరాశ:- అనగా లోకములోని సమస్తము కావలెనని ఆశ. ధనాపేక్ష సమస్త కీడులకు మూలము 1తిమోతి. 6:10. భక్తులు ధనము హెచ్చినను దానిని లెక్కచేయరు గాని ప్రభువునే ఘనపరచుదురు. దేవుని పిలుపువలన ధనవంతుడు కానైయున్న అబ్రాము రాజులను జయించి ఆస్థిని తెచ్చెను. సొదొమరాజు అబ్రామును ఆస్థిని తీసికొనుమని పలుకగా అబ్రాహాము- నేనే అబ్రాహామును ధనవంతునిగా చేసితినని నీవు చెప్పకుండునట్లు ఒక నూలు పోగైనను చెప్పులవారైనను నీవాటిలో ఏమైనను, తీసికొననని దేవుని ఎదుట నా చెయ్యి ఎత్తి ప్రమాణము చేసియున్నాను ఆది. 14:23. అబ్రాహాము మహా భాగ్యవంతుడై మహారాజువలె ప్రజలమధ్య ఉన్నను (ఆది. 23:6). దేవునియందే మహాభక్తిగలవాడై యుండెను. కొందరు విశ్వాసులు ధనాపేక్ష అను మత్తులో పడి, తమ అంతరంగ జీవితమును పాడుచేసికొనుచున్నారు. గనుక ధనాపేక్ష అను చీకటిలోపడి మత్తులు కాకుండుడి.

II. నేత్రాశ:- పాపక్రియ చేయకపోయినను, అపవిత్రత చూపు కలిగిన పాపము చేసినట్లే అని ప్రభువు పలికెను (మత్తయి 5:28). ఈ అపవిత్రత శరీరమును,

కుటుంబమును, ఆత్మీయజీవితమును నాశనము చేయుపని దావీదు యెహోవా యుద్ధములు జేయువాడని పేరుపొంది బలాఢ్యుడైన గొల్యాతును బాల్యమునందే జయించి, దేవరాజ్యమును పోలిన రాజ్యమును భూమిమీద స్థాపనచేసిన దీరుడు, చూపు అను ఈ పాపమునందే పడిపోయెను. అయినను పడిపోయి తిరిగిలేచెను. లేచినవారిలో దావీదువలె మరలా మహా ఉన్నతస్థితిని సంపాదించిన వారులేరు. ఈ అపవిత్ర పాపమును మత్తులో పడి తమ అంతరంగ జీవితమును పాడుచేసికొను చున్నారు. గనుక అపవిత్రత అను చీకటిలోపడి మత్తులు కాకుందుడి.

III. జీవపు డంబము:- నాశనమునకు ముందు గర్వము నడచును సామె. (16:18). ప్రదాన దూతయైనలూసిఫరు అతిశయించి నరకములో ఒక మూలకు త్రోయబడెను. (యెషయా 14:12) అనేకమంది విశ్వాసులు అన్ని వరములు, అనేక దీవెనలు కలిగి గొప్ప సేవచేసి, తుదకు అతిశయించి, పడి, మరలా లేవలేని వారున్నారు. కనుక అతిశయము నాశన స్థితిని తెచ్చునది గనుక గర్వము అను చీకటిలోపడి మత్తులు కాకుందుడి.

యేసుప్రభువు ఎంతగొప్ప దేవుడైనను, మానవ శరీరదారిగా వచ్చినందున సాతాను మానవుని శోధించినట్లే ఆయనను శోధించినది. (మత్తయి 4:1-11) ప్రభువు మనుష్యుడు శోధింపబడు అన్ని శోధనలను జయించి మనకు జయమును ఇచ్చెను. ప్రభువునుబట్టి మనమును అన్నిటిని జయించి మొగు సంబంధులై రాకకొరకు సిద్ధపడి ప్రభువును మేఘములో కలిసికొనవలెను. లోకములో ఎంతటి గొప్ప భక్తుడైనను, పరిశుద్ధుడైనను మేఘమెక్కువరకు సాతాను శోధించుచునేయుండును. కనుక తాను నిలుచుచున్నానని తలంచు ప్రతివాడును పడకుండా జాగ్రత్తగా చూచుకొనవలెను (1కొరింథి 10:12).

1. పరుండియుండుట:- (1) ఏదేను తోటలో దేవుడు ఆదాము నుండి హవ్వను తీయునప్పుడు ఆదాము గాఢనిద్రలో పరుండియుండెను. ఆదామునుండి తీయబడిన హవ్వకూడా పరుండే యున్నది. ఈ వధూవరులు తయారగుటకు ఉన్న పడక ఏదేనుతోటే. (2) ప॥ గీ॥ 1:16 □□□ □□□ □□ □□□□□. వరుడైన ప్రభువు వధువైన సంఘము సహవాసము కలిగినచోటే పచ్చనిచోటు. ఇక్కడ ఈ సహవాసము వలన ఇద్దరు ఒక్కరుగా మార్చబడిరి. అనగా వరునియొక్క జీవకళ వధువైన సంఘము సంపాదించుకొనుచోటు దైవసన్నిధియే. (3) దుష్టులను దేవుని మరచు జనులందరును పాతాళమునకు దిగిపోవుదురు (కీర్తన 9:17). ఆశయేదైన నాకు ఉండినయెడల పాతాళము నాకు ఇల్లు అను ఆశయే. చీకటిలో నా పక్క పరచుకొనుచున్నాను (యోబు 17:13). పాపపు ఆశగలవారు. దేవుని మరచువారు పాతాళములోని చీకటిలో తమ పడకను పరచుకొందురు. (4) లాజరు చనిపోయి దేవదూతలచేతకొనిపోబడి అబ్రాహాము రొమ్మున ఆనుకొనెను లూకా. 16:22. (ప్రభువు రాకముందు పాతనిబంధనలు కాలభక్తులు పడక అబ్రాహాము రొమ్ము). (5) ప్రభువునందు జీవించి పరమునకు చేరువారు పరదైసులోని ప్రభువు రొమ్మున పరుండెదరు. అది వారి

పడక లేక పరుపు. "ఆంధ్రా క్రైస్తవ కీర్తనల పుస్తకములోని 498వ కీర్తన" యేసుని చేతులందు యేసుని రొమ్మునన్ – నాకున్న బాహ్యయమందు –అందె పరుండెదన్ – దూతలు పాడుచుండు కీర్తన వింటివా... నామనమందునుండాలు పొందు సుఖంబహో... ॥యేసుని చేతులందు యేసుని రొమ్మునన్, నాకున బాహ్యయమందు – అందె పరుండెదన్ ॥

దావీదుయొక్క ధ్యానపడక:– (6) (కీర్తన 4:4) (కీర్తన 63:4,5). దావీదుయొక్క పడక తన కన్నీళ్ళచేత తేలిపోవుచున్నదని పలుకుచున్నాడు. ఈ రీతిని తన కుటుంబము కొరకు తన జనము కొరకు, తన సంఘము కొరకు తన మిషను కొరకు, తన దేశము కొరకు కన్నీరు కార్చువారెందరో కలరు. బైబిలు మిషనువారు తెల్లవారు రాత్రము 2,3, 4,5 గంటల సమయమున లేచి మౌనముగా ప్రభువునొద్ద నుందురు (కీర్తన. 65:1 37:7).

ఏలియా పడక:– (7) ఏలియా విధవరాలి కుమారుని బ్రతికించుటకు ఆ చిన్న వానిమీద ముమ్మారు తాను పరచుకొని యెహోవా నా దేవా! నా మొర ఆలకించి ఈ చిన్నవానికి ప్రాణము మరలా రానిమ్మని ప్రార్థింపగా ఆ చిన్నవాడు బ్రతికెను (1రాజులు 17:21). పైనున్న పడకలు చూచితిమి. ఇక్కడ ప్రియురాలు చీకటి కార్యములలో మిళితమై పరుండాలయున్నది. అనగా మందముగా నున్నది. ప్రియ చదువరీ నీ పడకెక్కడ?

నా ప్రాణ ప్రియుడు:– ప్రియురాలు మందస్థితిలో నున్నను తన ప్రియుడు తన ప్రియుడే, సంబోధనలో నా ప్రాణప్రియుడని పలుకుచున్నది. ప్రాణ ప్రియుడని పలుకగల అనుభవరూపమును సంపాదించుకొన్న ప్రియురాలు చల్లారినను, మందముగా నున్నను ప్రియుడు నా ప్రాణ ప్రియుడే అని పలుకుచున్నది. చాలామందియొక్క అనుభవము తక్కువగా నున్నను, పలుకు ఎక్కు స్థితిలో ఉన్నట్టుండును. వారట్లు పలుకుట వారికే తెలియదుగాని అనుభవజ్ఞులకు తెలియును. కొందరైతే తమ అనుభవస్థితికి తగినట్టుగానే ప్రభువును సంబోధించెదరు. ఈ అధ్యాయమునందు ప్రియురాలు మందస్థితిలోనికి వెళ్ళినను మరలా తాను నా ప్రాణప్రియుడు అను సంబోధనకు సరిపోయిన స్థితిని సంపాదించుకొన్నట్టు చూచుచున్నాము. ప్రభువు విషయములో మరి నీ సంబోధన ఏమి?

వెదకితిని:– ఈ ప్రియురాలు చల్లారి మందస్థితిలోనికి వెళ్ళినను ప్రియుని వెదకునట్టి ఆశ కలిగియున్నది. అనేకులు దుస్థితిలోనికి వెళ్ళినవారు ప్రియునియొక్క సమీపమునకైనను రారు. ఎట్టి దుస్థితి లోనికి దిగిపోయినను ప్రియుని సంపాదించుకొనవలెనను ఆశ కలిగియుండుట గొప్పది. ఈ ప్రియురాలు ఆశ కలిగియుండుటయే గాదు గాని వెదకినది. కొందరికి ఆశ ఉండును గాని ప్రయత్నము కొంచెమైనను ఉండదు. ప్రయత్నము లేనప్పుడు ఫలితముండదు. ప్రయత్నించినను, ప్రయాసపడినను ప్రియుడు దొరుకలేదు. అనగా వెతకవలసిన రీతిని వెదకలేదు. గనుక కనబడలేదు. అడుగుడు మీకియ్యబడును. వెదకుడు మీకు దొరుకును. తట్టుడు మీకు తియ్యబడును (మత్తయి 7:7). విశ్వాసి యొక్క జీవితములో మూడు స్థితులు కనబడుచున్నవి. 1) అడుగుట 2) వెదకుట 3) తట్టుట. 1 రెండువేల

సంవత్సరములనుండి క్రైస్తవ సంఘము ప్రభువును తన అక్కర కొరకు అడుగుచునే ఉన్నది గాని రెండవ అంతస్థయిన వెదికే వరుసలోనికి ఇంకను రాలేదు. ఈ వరుసలోనికే రానియెడల తట్టే వరుసలోనికి ఇంకెప్పుడు వచ్చును? అయినను ఆయనను వెదకి కనుగొనువారు ఎందరో కలరు. అనగా ప్రియుడు ఇచ్చునని కావలెనని అడుగుచున్నది గాని ప్రియుడు కనబడవలెనని అడుగుటలేదు. ఇదే గొప్పలోటు. విచారము, ప్రియురాలు వెదకినను దొరకనప్పుడు వెదకని వారికి ప్రభువెట్లు దొరుకును? అడిగినను మీ భోగముల నిమిత్తమై అడుగుదురు గనుక మీకేమియు దొరుకుట లేదు (యాకోబు 4:3). అడుగుటలోనే సరిలేకపోతే వెదకుటలో ఇంకేమి సరియుండును? దీనిని మించిన స్థితి అయిన తట్టుట అను అనుభవములోనికి ఇంకెట్లు రాగలదు? ప్రియురాలు వెదకినను ప్రియుడు దొరుకలేదు. ఎందువల్ల? తానుపడియున్న స్థితిలో నుండే వెదకినది గనుక దొరుకలేదు. అనేకులు ఇప్పుడు ప్రభువును వెదకుచున్నారు గాని ప్రభువు కనబడుట లేదు. కారణము? వారేదో లోటు కలిగియున్నారు. గనుకనే ప్రభువు వారికి కనబడుటలేదు. వెదకుడి దొరుకుదునని వ్రాయించిన ప్రభువు దొరుకకుండునా? కనబడకుండునా? గనుక సరియైన రీతిని వెదకి ప్రియుని సంపాదించుకొనుడి. చదువరీ! ప్రియుని నీవెట్లు వెదకుచున్నావు?

వెదకినను అతడు కనబడక యుండెను:- ప॥గీ॥ 3:1నందున్న ప్రియురాలు శరీర కార్యములలో ఉన్నది. నిశ్శబ్ద కాలములో ఉన్నది. అంధకార కాలములో ఉన్నది. ఏమి దొరుకని కాలములో ఉన్నది. ఇట్టి కాలములో నుండి మంచముపై పరుండి బద్దకపు స్థితిలో తన శరీరమును, మనస్సును, అంతరంగమును ప్రియునికి దూరముగా ఉంచి వెదకినది మరియు తానున్న దుస్థితిలోనుండి లేవకుండ పడి ఉన్న స్థితిలోనే వెదకినది గనుక ప్రియుడు కనబడలేదు. గనుకనే వెదకినను ప్రియుడు కనబడలేదని పలుకుచున్నది. బద్ధకపు స్థితి గలవారికి ప్రభువెట్లు కనబడును? నేటికాల సంఘము లవొదికయ సంఘకాలములో ఉన్నది. ఇది కలహాల కొంపతో నుండి ప్రభువు తట్టినను తలుపు తియ్యకున్నది. ప్రియుడైన ప్రభువుపై ఉన్న ప్రేమను పూర్తిగా చల్లార్చుకొన్నది. అంధత్వము, దిగంబరత్వము కలిగియుండి అంతరంగ భాగ్యమును సంపాదించుకొనక పోయినను అన్ని కలిగియున్నానని అతిశయించునట్టి స్థితిలో ఉన్నది. దిక్కుమాలిన స్థితి గల్దై ప్రభువు నోటనుండి ఉమ్మివేయ నుద్దేశింపబడుచున్నది. గనుకనే ప్రియుని వెదకలేక ఉన్నది. వెదకినను ప్రియుని చూడలేని స్థితి కలిగియున్నది. మగ్దలేని మరియ ప్రభువును మృతుడుగనే మృతులలో వెదకినది. ఆయన సజీవుడు గనుక వెదకిన మరియకు కనబడి మాట్లాడెను. ప్రస్తుతకాల సంఘము క్రీస్తు ప్రభువు సజీవుడని నమ్ముచున్నది. గాని ఆయన కనబడి మాట్లాడదరని, ఆయనను వెదకుటలేదు. గనుక సజీవుడని నమ్మినను కనబడి మాటలాడదరని వెదకని సంఘము ప్రభువును మృతుల లెక్కలో నుంచినట్లేగదా? యుగ యుగముల సజీవుడనై యున్నానని పలికిన ప్రభువు తన ప్రియురాలు వెదకిన కనబడి మాట్లాడకుండునా? ప్రియ చదువరీ! నీ

జీవితములో ప్రభువు సజీవుడై ఉండి నీకు కనబడి నీతో మాట్లాడుచుండెనా? లేక ఆయనను నీవు మృతుల వరుసలో ఉంచినావా?

ప్రియ చదువరీ! ప్రాణ ప్రియుడైన క్రీస్తు ప్రభువును నీ ప్రాణము కన్న ఎక్కువగా నెంచి ఆయనను చూచి ఆయన నీతో మాటలాడు దీవెన కలిగియుందువు గాక!

(ఆంధ్ర క్రైస్తవ కీర్తన పుస్తకములోని 172)

"యేసు క్రీస్తు దొరికేనేని - యేమికొందువింకేమి భాగ్యము" దోసకారి జనులకెంతో - గ్రాసమౌ నా యేసుపేరు ॥యేసు॥

పల్లిగాని వశములేని - పల్లిమేళ్ళన్నిటి నెల్లప్పుడు - కొల్లగా మనకిచ్చెడు దేవకుమారుడే - వేరెవరు లేరు ॥యేసు॥

ప్రార్థన:- ప్రియప్రభువా! పాపపు చీకటిగల లోకసంబంధులుగా ఉండక పరలోక సంబంధమైన వెలుగు పిల్లలుగా జీవించు కృప దయచేయుము. జయశీలుడవైన ప్రభువా! మేము లోకాశ, నేత్రాశ, జీవపు డంబములోనికి వెళ్ళక నీవు జయించినట్లే మేమును వీటన్నిటిని జయించగల శక్తి దయచేయుము. పరిశుద్ధుడవైన ప్రభువా! నీవు ఆదాము నుండి హవ్వను తీసిన స్థలము నీ సన్నిధి చోటు. మేమును నీ సన్నిధి యందు నీతో ఉండి నీ రూపమును కలిగియుండు దీవెన దయచేయుము. వెదకిన దొరికెదనని సెలవిచ్చిన ప్రభువా! నిన్ను మా హృదయ పూర్వకముగా వెదకి, నిన్ను కనుగొని, నీ స్వరము వినగల అనుభవము దయచేయుమని మా ప్రాణ ప్రియుడైన క్రీస్తు నామమున వేడుకొంటున్నాము తండ్రీ! ఆమేన్. మరనాత.

"నేనిప్పుడే లేచెదను పట్టణము వెంబడిపోయి వెదకుదును. సంత వీధులలోను, రాజ వీధులలోను తిరుగుదును. నా ప్రాణ ప్రియుని వెదకుదును అని నేననుకొంటిని. నేను వెదకినను అతడు కనబడలేదు." పరమ. 3:2.

ప్రార్థన:- జీవాధిపతియైన తండ్రీ! నీ వాక్యము మా బాధలలో నెమ్మది కలిగించి మమ్మును బ్రతికించుచున్నది. ఆ వాక్యమైన నీవు శరీర ధారిగా వచ్చి నీ వాక్కుచేత రోగులను స్వస్థపరచి, భూతములను వెడలించి, మృతులను సజీవులనుగా చేసి, పాపులకు శుద్ధి నిచ్చి, మోక్ష ప్రాప్తులనుగా చేసిన నీకు వినుతులు. నీ మాటలలో సమస్త సృష్టియొక్క రూపమున్నది. నీ వాక్కులోని నీ రూపమును ప్రతిదినము సర్వసృష్టికి అలంకరించుచున్నావు. అట్లే వధువు సంఘ రూపము నీ పలుకులో ఉన్నది గనుక నీ రూపమునకు మార్చుటకు మాతో మాట్లాడుమని మహిమరూపియైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

నేనిప్పుడే లేచెదను:- తాను పడియున్న దుస్థితిలో వెదకినను, ప్రియుడు కనబడలేదని ఎరిగి తానున్న దుస్థితిలో నుండి లేచెదనని తీర్మానము చేసికొని లేచి

వెదకినది. ప్రపంచములో పడుపోవుట చెడ్డ సంగతి కాదు ఐనను తిరిగి లేచుటకు ప్రయత్నించకపోవుట చెడ్డ సంగతియై ఉన్నది.

తెలుగు క్రైస్తవ కీర్తనలు 58వ నం. పాట: "చెడుగు మాని మంచి పనులు – చేయకున్న పాపమగును పడియు లేవకున్న గొప్ప – పాపమగును పాపమగును." ॥ఏకాంత॥

విశ్వాసులలో అనేకమంది పడిపోయిన తిరిగిలేచి తన విశ్వాస జీవితమును కొనసాగించి పూర్తి చేసిరి. కొందరు పడి ఎన్నటికిని లేవలేని వారు కలరు. కొందరు తన పరిశుద్ధ జీవితమును ప్రభువునందు ప్రారంభించి ఎక్కడను పడకుండ తమ పరిశుద్ధ జీవితమును కొనసాగించి పరమునకు చేరుకొన్నవారును గలరు. తప్పిపోయిన కుమారుడు తండ్రివద్దనుండి వెళ్ళిపోయి, తన ఆస్థినంతటిని దుర్వ్యాపారము వలన పాడుచేసి, వస్త్రహీనుడై ఆకలి బాధలకు సహింపలేక, పందులను కాయుటకు ఒప్పుకొని పందులను కాచినను ఆకలి తీరనందున పందుల మేతయైన పొట్టుతో తన కడుపు నింపుకొనవలెనని ఆశించినను ఆకలి తీరలేదు. రాజకుమారుడు తన దుస్థితివలన రాజవీధినుండి పొట్టుతినే పందుల వరుసలోనికి వచ్చినను, తన ఆకలి తీరనందున, తన తండ్రిని జ్ఞాపకము చేసికొను బుద్ధి వచ్చినది. ఆ బుద్ధి వచ్చినప్పుడు తానున్న స్థితిలో నుండి లేచి తండ్రియొద్దకు వచ్చి రాజకుమారుడాయెను. పందుల వరుసలోనికి వెళ్ళితే వెళ్ళినాడు గాని తిరిగి తండ్రియొద్దకు చేరవలెనను బుద్ధి కలిగినందున, తిరిగి అక్కడకు చేరి రాజకుమారు డాయెను. తండ్రియొద్దకు వచ్చి తండ్రియొక్క ఆయాసమంతటిని అంతరింపజేసి ఆనందపరచెను. (లూకా. 15:11–24) అట్లే మనము ఎక్కడ ఏ రీతిని పడియున్నను అక్కడినుంచి లేచి ప్రభువును చేరి రాజ కుమారులగుట మంచిది. ప్రియురాలు తన దుస్థితి నుండి నేనిప్పుడే లేచెదనని చెప్పి లేచినది.

పట్టణము వెంబడిపోయి వెదకుదును:– ప్రియుడు ఎక్కడ కనబడునా అని ప్రియురాలు వెదకుచున్నది. పట్టణములో వెదకినది. కాని కనబడలేదు. పట్టణములో బలాత్కారమును, కలహములు, పాపములు, చెడుతనములు, నాశన క్రియలు, వంచన, కపటము మొదలైన చెడు క్రియలు జరుగుచున్నవి. ఇట్టి క్రియలు జరుగుచోట ప్రియుడు కనబడడు. ఇట్టి క్రియలలో మిళితమై వెదకినది. అందుచేత దొరుకలేదు. పట్టణములో లౌకిక సంబంధమైన సుఖ సంతోషములు, కన్నులకు రమ్యమైన ఆటపాటలు ఉన్నవి. (కీర్తన. 55:9–11). గనుక వాటినుండి వేరు కాకుండ ప్రియుని వెదకినను ప్రియుడు కనబడడు. అట్లే విశ్వాసి ఈ లోక సంబంధమైన వైభవములను విడిచిపెట్టని యెడల ప్రియుడు కనబడడు. (1) మొదట బద్ధకము నుండి చీకటి కార్యములలో నుండి లేవవలెను. (2) పట్టణముయొక్క చెడుతనము నుండి దూరముగా రావలయును. ఉదా:– ముసిణి పండు, పిల్లవానిచేతిలో ముసిణిపండు ఉన్నది. తల్లి చూచి ఆ పండు పడవేయుమని చెప్పినది గాని పిల్లవాడు దానిని పడవేయలేదు. ఆ పండుతో సమానమైన లడ్డునూ తల్లి చూపించి ఆ పండును పడవేసిన ఈ లడ్డు నీ

కిచ్చెదనని చెప్పెను గాని పిల్లవాడు ఆ పండును ఒక చేతితో వెనుక దాచుకొని-ఊడ్డు ఇమ్మని మరొక చేతిని చాపెను. కాని ఆ పండు పడవేయనందున తల్లి ఆ-ఊడ్డును ఇవ్వలేదు. ఆలాగుననే పాపమునుండా మనము దూరము కాని యెడల దేవుని యొద్ద నుండా పొందవలసిన బహుమానమును పొందలేము.

సంత వీధులు:- సామెతలు 1:20 యెషయా 59:14. సత్యమునకు సంతలో తావులేదు. కపటము, వేషధారణ, అబద్ధము, వంచన, మోసము, అల్లరి ఇట్టి స్థితిగలిగిన చోటను ప్రియుని వెదకిన ప్రియుడు కనబడడు గనుక కనబడలేదు. పా॥ని॥ కాల సంఘము దేవాలయములో ఎడ్లను, గొర్రెలను, పావురములను, అమ్ముటయు, రూకల మార్చుటయు అను వ్యాపారమును పెట్టినది. ప్రభువు వాటన్నిటిని తోలేసి, రూకల చల్లివేసి దేవాలయమును శుద్ధిచేసి నా తండ్రి ఇంటిని వ్యాపార పుట్టిల్లుగా చేయకూడదని చెప్పెను. (యోహాను 2:13-17) మొదటి రాకకాలమందున్న సంఘము ఇట్టి వ్యాపారము చేసినప్పుడు దానిని నిర్మూలన చేసిరి. రెండవరాకకాలమందు ఉన్న సంఘము మరీ ఎక్కువ వ్యాపార స్థితిలోనికి వెళ్ళిపోయినది. క్రైస్తవ సంఘము ఆత్మీయమైన పరలోక ధన సంపాదన చేసికొనక సంఘకార్యములకు, ఇతర కార్యములకును ధన సంపాదన చేయుటకు లోకములో లోకస్థులుచేయు పద్ధతులలో ధన సంపాదన చేసి నేను ధనవంతుడను ధనవృద్ధి చేసికొని ఉన్నాను. నాకేమియు కొదువలేదని చెప్పుకొనుచున్నది. అయితే ప్రభువు సంఘముతో నీవు దౌర్భాగ్యుడవును, దిక్కుమాలిన వాడవును, దరిద్రుడవును, గ్రుడ్డివాడవును, దిగంబరుడవై ఉన్నానని అనుచున్నారు (ప్రక. 3:17). క్రైస్తవ సంఘము ప్రారంభ కాలమందు లోకములో ఉన్న వేటిపైనను ఆధారపడక ప్రభువు మీదనే ఆధారపడి సేవను సాగించి శ్రమనొంది క్రైస్తవ సంఘమును వృద్ధిచేసెను. ప్రభువుతో ఉన్న శిష్యుడైన పేతురు పన్ను చెల్లించవలెనని ప్రభువు చెప్పగా ప్రభువు సముద్రములో గాలమువేసి మొదట పైకి వచ్చు చేపను పట్టుకొని దానినోరు తెరచిన ఎడల ఒక షెకెలు దొరుకును. దానిని తీసికొని పన్ను చెల్లించుమని చెప్పిరి (మత్తయి 17:27). ప్రభువుపై ఆధారపడిన వారికి పేతురునకు ఇచ్చినట్లు ఎక్కడో దాని ఉంచిన వాటిని వారికి ఇచ్చును. ఇప్పటికాల సంఘము ప్రభువుపైనే ఆధారపడి మరి ఎక్కువైన కార్యములను చేయవలెను గాని అట్లు చేయక ప్రభువును పూర్తిగా విడిచిపెట్టి లోకములో ఉన్న ఆయా వాటిపై ఆధారపడి పనిచేయుచున్నది. ప్రభువుపై ఆధారపడుటలేదు. ప్రభువు ముఖాముఖిగా కనబడి మాట్లాడినను, వారు ప్రభువునకు స్థానమియ్యలేదు. వ్యాపారమునకే స్థానమిచ్చిరి. గనుక సంఘముయొక్క మనస్సు లోకమను సంత వీధులలో ఉన్నది. గాని ప్రభువుపై లేదు గనుక ప్రభువును వెదకలేదు. వెదకినను ప్రభువు కనబడరు.

రాజవీధులు:- (యిర్మియా 5:1,2) న్యాయములేదు. నమ్మకము లేదు. దైవభయము లేదు. సుఖ భోగములు గలవు. రాజవీధులలో ఉన్నవారు సుఖ సౌఖ్యములయందు నిమగ్నులైఉందురు. గనుక ప్రభువు వారికి అవసరము లేదు. గనుక వారు వెదకరు వెదకినను దైవభయము లేనందున దేవునికి లోబడి వెదకరు.

గనుక కనబడరు. జ్ఞానులు తూర్పున ప్రభువు నక్షత్రమును చూచి ప్రభువును పూజించుటకు వచ్చిరి. హేరోదు రాజును కలిసికొని యూదుల రాజైన క్రీస్తు ప్రభువు ఎక్కడ జన్మించునని అడిగిరి. హేరోదు రాజు శాస్త్రులను పిలిపించి క్రీస్తుప్రభువు ఎక్కడ పుట్టునని అడుగగా వారు లేఖనములను చూచి బేత్లెహేములో జన్మించెనని చెప్పిరి. నేను రాజునై ఉండగా వేరొక రాజెవరని అతిశయించి బాలరాజైన క్రీస్తు ప్రభువును చంపజూచి రెండు సంవత్సరముల పిల్లలనందరిని వధించెను. తాను రాజు గనుక తనకంటె మించిన రాజెవ్వరు ఉండరని అతిశయించి ఈ కార్యము చేసెను. అతిశయించువారు ప్రభువు నెట్లు వెదుకగలరు? వెదకినను వంచనతో వెదకెను గనుక కనబడలేదు. ప్రభువును వెదకి, చూచిన జ్ఞానులు ఎంత ధన్యులు? అట్టి ధన్యత అతిశయించిన రాజునకు లేదు. నేటికాల క్రైస్తవ సంఘములోను మేము విద్యావంతులము, ధనికులము, గొప్పవారము, పురాతన కాలము నుండల క్రైస్తవులము అనుకొనువారు ప్రభువును వెదకనులేరు. ఆయనను చూడనులేరు.

నా ప్రాణప్రియుని వెదకుదును అని నేననుకొంటిని:- ప్రియురాలు ప్రియుని వెదకినను దొరకలేదు. అయినను నా ప్రాణ ప్రియుడు అని పలుకుచున్నది. తాను వెదకుటలో లోటున్నను తన ప్రియుని యెడల నున్న ప్రేమ హెచ్చుగానే ఉన్నది గనుక నా ప్రియుడు నాకు అగపడక మానడు అని విశ్వసించుచున్నది. ప్రియుడు ప్రియురాలు కొరకు తన ప్రాణము పెట్టిన స్థితి తానెరుగును గనుక ప్రియుడు నా ప్రాణ ప్రియుడే అని పలుకుచున్నది. తుదకు నా ప్రాణ ప్రియుని నేను కనుగొని నా ప్రాణ ప్రియుని పొంద గలిగిన ఫలము అనుభవింపక మాననని నిశ్చయించుకొని ఇట్లు పలుకుచున్నది. ప్రియురాలు ముందు రాత్రివేళ పరుండల వెదకినది. గాని ప్రియుడు కనబడలేదు. నేనిప్పుడే లేచెదనని తీర్మానము చేసికొని లేచి తాననుకొన్న స్థలములలో వెదకినది. అయినను కనబడలేదు. కనబడకపోయినను మరలా నా ప్రాణ ప్రియుని వెదకుదును అని అనుకొనుచున్నది. అనుకొని తిరిగి వెదకినది. వెదకినను కనబడలేదు. కనబడనందున నిరాశపడల వెదకుట మానవలసినది గాని మానలేదు. ప్రియుడు దొరుకువరకు వెదకుట కొరకే నిశ్చయించుకొన్నది. గనుక కనబడలనను, కనపడకపోయినను వెదకుట మానదు. మానదు గనుకనే చివరికి ప్రియుని కనుగొని ప్రియునితో ఆనందించును. అందుకే ప్రాణప్రియుని వెదకుదును అని అనుకొనుచున్నది. గనుకనే తన ప్రయాసకన్నా ప్రాణప్రియునియొక్క ప్రేమ గొప్పదని ఎరిగినది గనుకనే దొరుకు వరకు వెదకుచున్నది.

ఓ విశ్వాసీ! ప్రియుడైన ప్రభువును ప్రేమించి ఆయన నీకు దొరుకు వరకు వెదకి కనుగొను దీవెన నీకు కలుగును గాక.

ప్రార్థన:- ప్రియ ప్రభువా! నిన్ను వెదకి కనుగొనుటకు నీ కొరకు చేయవలసిన కార్యములు చేయుటకును, ముందు కార్యసాఫల్యము నిమిత్తము నా జీవితములో తీర్మానము చేసికొనే కృప దయచేయుము. నేను నీ కొరకు చేయవలసిన పనులు

చేసినను సఫలము కాని యెడల నిరాశపడుట మానివేయక, నీ కొరకు చేయవలసిన పనిచేయుచునే ఉండుటకు నీ దీవెన దయచేయుము. ఎందుకనగా నా వలన నీకు ఉపకారమేమియు లేకున్నను, నీవు నా కొరకు ప్రాణమర్పించిన ప్రాణప్రియుడవు. గాన నీవు దొరుకు కాలము వరకు వెదకు దీవెన దయచేయుమని త్వరగా వచ్చుచున్న యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

" పట్టణమునందు సంచరించు కావలివారు నాకెదురుపడగా మీరు నా ప్రాణ ప్రియుని చూచితిరా అని నే నడిగితిని." పరమ. 3:3.

ప్రార్థన:- జ్ఞానస్వరూపుడైన తండ్రీ! నీకు వందనములు. విద్యలేని పామరులైన శిష్యులను పిలిచి వారికి ఉపదేశముచేసి పారమార్థికమైన జ్ఞానము గలవారినిగా మార్చిన నీవు, మాతో మాట్లాడి నీ మహిమ జ్ఞానరూపము గలవారినిగా మార్చుమని మహిమ స్వరూపియైన యేసు నామమున వేడుకొనుచున్నాము. ఆమేన్.

పట్టణము:- లోకరాజ్య సంబంధమైన పట్టణములనేకము కలవు. ఈ పట్టణములలో కావలి కాయువారు అనేకులుందురు. వారిలో ఒకరు రక్షక భటులు (పోలీసువారు) ముఖ్యలు (లూకా. 3:14).

2. ప్రభువు సమాధిని కాచిన కావలివారు: (మత్త. 27:65,66).

3. పేతురు చెరసాలను కాచినవారు (అపో.కార్య. 12:14)పునాదులు గల పరలోక పట్టణము కొరకు ఎదురు చూచిన యూదామత పితరుడైన అబ్రాహాము దేవుని అంతరంగములోని ధర్మశాస్త్రమును తెచ్చి దేవుని ప్రజలయొక్క ఉన్నత స్థితిని కనబరచిన దైవజనుడైన మోషే యెహోవా యుద్ధములు చేసి దేవరాజ్యమును భూలోకమునందు స్థాపనచేసిన ధీరుడైన దావీదు రాజు.

పరమందున్న దేవమందిరముయొక్క పోలికగల దేవాలయమును భూమిపై నిర్మించి రాజుగను, యాజకుడుగను నుండి రానైయున్న క్రీస్తు ప్రభువు వరుడును, ఆయన సంఘము వధువుగను, పోల్చి ప్రేమ గ్రంథమైన పరమ గీతమును వ్రాసిన మహాజ్ఞానియైన సొలొమోను రాజు, రానైయున్న ప్రభువు స్వరూపమును, లోకములో దైవదర్శనమందు చూచి, వ్రాసిన ప్రవక్తలున్న మతమే యూదామతము. ఈ మత నాయకులైన 12 మంది గోత్రకర్తలయొక్క పేర్లు పరలోక నూతన యెరూషలేము పట్టణ ద్వార బంధములపై ఉన్నవి గనుక యూదామతము ఒక పట్టణమే అని పోల్చి వ్రాయుచున్నాను. క్రీస్తు ప్రభువు తన రక్తమును ధారపోసి క్రైస్తవ సంఘమును కట్టెను. ఆయనను వెంబడించిన హతసాక్షులైన అపోస్తలులు రక్తముపై పరలోకపు నూతన యెరూషలేము పట్టణమును కట్టెను. ఆ పునాదులపై పన్నిద్దరు అపోస్తలుల పేర్లు గలవు. ఆ పరలోకపు యెరూషలేము వెయ్యి సంవత్సరముల పాలనలో భూమిపైకి దిగివచ్చును. అనగా పరలోక పట్టణము రాదు గాని ఆ పట్టణ జనముపైకి వచ్చును. గాన ఆ పట్టణమే భూమిపైకి దిగివచ్చుచున్నదని ప్రక. 21:19నందు చూడగలము.

గాన క్రైస్తవ సంఘమును పట్టణమునకు పోల్చుట సరిగానే ఉన్నది. యూదామతము పరలోక పట్టణమును చాయారూపముగా చూపునది. క్రైస్తవ మతము పరలోకముయొక్క నిజరూపమును చూపునది.

II. పట్టణమునందు సంచరించు కావలివారు:- వీరు పట్టణము నందు ఆయా పనుల కొరకై తిరుగువారు. 1) వీరు రేయింబవళ్ళు మౌనముగా నుండక యెరూషలేముకు లోకమంతటిలో ప్రసిద్ధి కలుగువరకు ప్రార్థించెదరు. తమ దేవునిని విశ్రమింపనియ్యరు. (యెషయా 62:6,7). 2) దేవుని నోటిమాటను బట్టి ప్రజలను హెచ్చరించువారు. (యెహెజ్కేలు 3:17). 3) ప్రజలను కీడుకలుగకుండ శత్రువుల ఖడ్గము వారిమీదికి రాకుండ బాకాను ఊదవలెను. అనగా ప్రజలకు శత్రువులను గూర్చి తెలియజేయునది. (యెహెజ్కేలు 33:6). 4) సీయోనులో కలుగు ఆనందమును మరలా వారు కన్నులారా చూచుటకు హలుకుచున్నారు. పాడుచున్నారు. (యెషయా 52:8). 5) ప్రభువుయొక్క రాకడ వేళను గూర్చి తెలియజేయువారు (యెషయా 21:11,12). 6) మంద కాపరులు తమ గుడారములయొద్ద తమమందలను మేపుదురు (యిర్మీయా 6:3). 7) సువార్త ప్రకటించువారి పాదములు ఎంతో సుందరమైనవి (యెషయా 52:7) (రోమా 10:15). (ఆంధ్రా' క్రై.కీర్త. 267) "ఎంతో సుందరమైనవి- దొరర గిరులపై - ఎంతో అందమైనవి." ఇట్టి అనుభవముగల వారైనను దేవునియొద్ద విచారణ చేయరు. గనుక వారికి కనబడరు. వెదకిన యెడల ప్రత్యక్షమగుదునని దైవగ్రంథమునందు గలదు. (1దిన. 28:9 2దిన. 15:2-4 యిర్మీయా 29:13) పైనుదహరింపబడిన స్థితిగలవారే వెదకని యెడల దుస్థితి గల కావలివారేమి వెదకగలరు?

అనగా గ్రుడ్డివారు, తెలివిలేనివారు, ఉపదేశము చేయలేనివారు, నిద్రాసక్తులు, వివేచన లేనివారు, తిండిబోతులు, త్రాగుబోతులు, తృప్తిలేనివారు, స్వప్రయోజనమే విచారించువారు. తమకిష్టమైన మార్గమున పోవువారు (యెషయా 56:10-12). ఇట్టి కాపరులు ప్రభువును వెదకరు వెదకినను తమ పాపములను కతకరు (కక్కరు) వెదకరు, ఉతకరు, అనగా తమ అంతరంగ వస్త్రమును ప్రభువుయొక్క రక్తములో ఉతకరు. ప్రియ చదువరీ! కతుకు, ఉతుకు, వెతుకు అప్పుడు ప్రభువు నీకు కనబడును. ప్రియురాలు పట్టణమందు సంచరించు కావలివారు ఎదురుపడగా నా ప్రాణ ప్రియుని చూచితిరా? అని అడిగెను. అనేక స్థలములలో వెదకిన ప్రియురాలు ప్రియుని కనుగొనలేకపోయినను, ప్రియునియొక్క మందనుకాచే కావలివారి యొద్దనైనను ప్రియుడు దొరుకునేమో అని నా ప్రాణ ప్రియుని చూచితిరా? అని కావలివారిని ప్రశ్నించెను. ప్రియురాలి ప్రశ్నకు కావలివారు ఏమియు బదులు చెప్పక మౌనులైయుండిరి. ఎందుకనగా చూడలేదని కావలివారు అన్న యెడల, కావలివారైనా మీరే చూడలేదా అని ప్రియురాలు పలుకును, చూచితిమి అని చెప్పిన ఎడల తన ప్రాణ ప్రియుని చూపించుమని అడుగును గనుక తెలివిగల ఈ కాపరులు మౌనముగా

ఉన్నారు. నేటికాలు కాపరులును ఈ ప్రశ్న అడుగిన యెడల ఆయన కనబడరు, మాటలాడరు అని చెప్పుచున్నారు. వీరి ఇట్లెందుకు పలుకుచున్నారు. అనగా దేవుడు ఎవరికిని కనబడక మాట్లాడరని వీరి సిద్ధాంతము. మరియు మాటలాడవలసిన సంగతులన్నియు వాక్యము ద్వారా మాటలాడుయున్నారు. గనుక మాట్లాడనవసరము లేదనియు, ఆ మాట్లాడున వాక్యమే దేవుడైయున్నారనియు వీరి సిద్ధాంతము గనుక ప్రభువు కనబడక మాట్లాడడని చెప్పుచున్నారు. అయితే (1) హృదయశుద్ధి గలవారు ధన్యులు వారు దేవుని చూచెదరని ప్రభువు పలికియున్నారు (మత్తయి 5:8). దేవుడు కనబడక మాటలాడునని బైబిలు గ్రంథమంతట వ్రాయబడక యున్నది. (సంఖ్యా. 12:8) అపో.కార్య. 22:14. (2) వ్రాయబడున ఆ వ్రాతను చదువుకొని తమ జ్ఞానమునకు అర్థమైన వానినిబట్టి అనేక మిషనులుగను, అనేక గ్రూపులుగను ఉన్నారు. గనుక గ్రంథమును వ్రాయించిన గ్రంథకర్తే మాట్లాడున యెడల ఇవన్నియు సరి అయి ఒక్కటే సంఘమైయుండును. గనుకనే దేవుడు కనబడక మాట్లాడవలెను. (3) యోహాను 1:1ని బట్టి వాక్యము దేవుని మాటయైయున్నది గాని దేవుడు కాదు. యేసు ప్రభువు పేరులలో ఒకపేరు వాక్యము (ప్రకటన 19:13). ఆ వాక్యము శరీరధారియై కృపాసత్య సంపూర్ణుడుగా మన మధ్య నివసించెను (యోహాను 1:14). ఆ వాక్యమను దేవుడే క్రీస్తు ప్రభువు. కావలి వారికి లేని ఈ అనుభవము సంఘమునకు కలదని పైన వ్రాసిన దానిని బట్టి తెలియుచున్నది.

1. సహోదరుడా! నీవు రక్షింపబడితివా? 2. నీవు పరిశుద్ధాత్మను పొందితివా? అను ప్రశ్నలు క్రైస్తవ సంఘములో వినబడుచున్నవి. అయితే ఈ పరమునందు మరియొక ప్రశ్న కనబడుచున్నది. అదేదనగా మీరు నా ప్రాణ ప్రియుని చూచితిరా? ప్రస్తుత కాలములో క్రైస్తవులను క్రైస్తవేతరులలో కొందరు మీరు ప్రభువును చూచితిరా? ఆయన స్వరమును వింటారా? అని ప్రశ్నించుచున్నారు గాన కావలివారైన మీ సమాధానమేమి? క్రైస్తవ విశ్వాసులైన మీ సమాధానమేమి?

ప్రియ చదువరీ! ప్రభుని రాకకొరకు సిద్ధపడవలెనన్న ప్రభుని చూచి ఆయన స్వరము వినవలెను. గాన ఇట్టి దీవెన నీకు కలుగును గాక!

ప్రార్థన:- దేవా! నాకు కనబడుము - అందరికి కనబడుము.

దేవా! నాతో మాట్లాడుము -అందరితోను మాట్లాడుము. ఆమేన్.

"నేను వారిని విడచి కొంచెము దూరముపోగా నా ప్రాణ ప్రియుడు నా కెదురు పడెను. వదలిపెట్టక నేనతని పట్టుకొంటిని. నా తల్లి ఇంటికి అతనిని తోడుకొని వచ్చితిని. నన్ను కనినదాని యరలోనికి తోడుకొని వచ్చితిని." పరమ. 3:4.

ప్రార్థన:- అద్భుతకరమైన ప్రియప్రభువా! నీటిపై నడువలేని పేతురును నీ వాక్కుచేత నీటిపై నడిపించిన నీకు స్తోత్రము నీ మాట మానవులు చేయలేని సమస్త కార్యములను చేయు శక్తిగలదై యున్నది. గాన మాతో మాట్లాడు నీ

అద్భుతకరమైన రూపము మాలో పెంపొందింప జేయుమని ఆశ్చర్యకరమైన కార్యములు చేయు శక్తిగల క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

విడిచి:- పై వచనములో ప్రియురాలు ప్రియుని వెదకినను, కనబడలేదు, తుదకు ఈ వచనమునందు ప్రియుని కనుగొని విడిచిపెట్టక ఎక్కడెక్కడ, ఎవరెవరికి, చూపవలెనో చూపునది. ప్రియురాలు పట్టణమును రాజవీధులును, సంత వీధులును, కావలి వారిని విడిచి కొంచెము దూరము రాగా ప్రియుడు ఎదురుపడెను. అనగా ఉద్యానవనమువలె ఉన్న ఆత్మ సంఘములో దొరికెను. ప్రియుని కనుగొనవలెనంటే సకల విధములైన పాపములను లౌకిక సంబంధమైన ఆశలను ఇతర మతాచారములను క్రైస్తవ సంఘములోని దుర్భోధలను విడువవలెను. అన్ని కాలములలో భక్తులతో దేవుడు మాట్లాడుచుండెను. ఆయన కనబడి మాట్లాడెనని చెప్పు బోధకులకు కనబడి మాట్లాడునని బోధించు అనుభవములుగల బోధకులను దూషించు వారిని విడిచిపెట్టవలెను. రక్షణ పొందుటకే మూర్ఖులైన ఈ తరము వారిని విడిచిపెట్టవలెనని పేతురు హెచ్చరించుచుండెను కార్య. 2:40. ప్రభువును చూచి ప్రభువు మాటను వినుటయను మహిమ స్థితి కొరకు పై వాటిని విడిచిపెట్టుట అత్యవసరమైయున్నది కదా! పెండ్లికుమార్తెగా తయారగుచున్న ప్రియురాలు పైవాటిని విడుచుట మాత్రమేగాక మరచుటకూడా మరి అవసరమైయున్నది (కీర్తన. 45:10-14). ప్రియునితో సహవాసముచేసి సంపాదించవలసిన ఉన్నతానుభవమును సంపాదించగలము.

కొంచెము దూరముపోగా:- ఆదాము మొదలు క్రీస్తు ప్రభుని మొదటి రాకకొరకు నిరీక్షించిన కాలము 4 వేల సంవత్సరములు. నిశ్శబ్ద కాలము 430 సంవత్సరములు. ఈ కాలము ఆదామునకు చాలా దూరము. నిశ్శబ్ద కాలముయొక్క చివర యోహాను జన్మవార్త వినబడిన కాలము మొదలుకొని ప్రభువు వచ్చుకాలము వరకు 1సం॥ము 3 మాసములు. నిశ్శబ్దకాలముయొక్క చివరినుండి ప్రభువు జన్మకాలమునకు కొంచెము కాలమే. ప్రభువు వచ్చినపుడు ఈ కొంచెము కాలములో ఉన్న మందకాపరులు ప్రభువును కనుగొనిరి. అట్లే ప్రభువు రెండవ రాకకు దాదాపు 2000 సంవత్సరములు. ఈ కాలము దూరమే కాని ఇప్పుడు ప్రభుని రెండవరాక కాలము కొంచెము కాలమే. ఈ కాలమందు ప్రభువును వెదకువారికి కనబడి మాట్లాడి రాకకొరకు సిద్ధపరచుచున్నారు. గాన ప్రభువు త్వరగావచ్చును అనేకమంది భక్తులు ఎంతో కాలమునుండి ప్రియుని కనుగొనవలెనని ప్రయాసపడినను ప్రియుని కనుగొనలేకపోయిరి. గాని నేటికాల భక్తులు కొద్దికాలములోనే ప్రియుని కనుగొన గలిగిరి. ఎందుకనగా ప్రియుని రాక కాలము అతి సమీపములో ఉన్నది. ఎందుకనగా ప్రియుని రాకకొరకు జరుగవలసిన గురుతులన్నియు జరిగిపోయినవి. గనుక సమయము కొంచెము దూరముకూడా లేదు. గనుక ప్రియురాలు ప్రియుని కనుగొనుటకు వెదకుచున్నది. ప్రియుడు కూడా ప్రియురాలిని వెదకుచు వచ్చుచున్నాడు. ప్రియురాలిని కనుగొని ఆయన ఉన్న స్థలమునకు తీసికొని వెళ్ళును. గనుక ప్రియుడు

ప్రియురాలిని వెదకుచున్నాడు. ఈ కాలము ప్రియుడు ప్రియురాలిని, ప్రియురాలు ప్రియుని వెదకి ఒకరినొకరు కనుగొని ఇరువురు కలసి మేఘమెక్కుకాలము. యేసు ఎవరో అని చూడగోరిన జక్కయ్య ప్రభువు యెరికో వచ్చుచుచున్నారని విని తన నివాసమును విడచి ప్రభువును చూచుటకై కొంతదూరము పోయి మేడి చెట్టెక్కి ప్రభువు కొరకు ఎదురుచూచుచుండెను. ఆయన కొరకు ఎదురు చూచుచున్న జక్కయ్య కొరకే ప్రభువు యెరికో పట్టణమునకు వచ్చెను. ఎదురుచూచిన జక్కయ్యను ప్రభువు పిలిచి జక్కయ్య నివాసమునకు వెళ్ళి అతని ఇంటివారిని రక్షించెను (లూకా. 19:1-10). (రక్షించబడిన జక్కయ్య తాను ఎవరెవరికి ఋణస్థుడైయున్నాడో వారియొద్దకు వెళ్ళి తన ఋణములను తీర్చివేసి తనను రక్షించిన రక్షకుడైన యేసుప్రభుని వారందరికి తెలియజేసెను. అట్లే పేదలకును రక్షకునిగూర్చి తెలియజేసెను). ఇట్లు రెండవరాక కాలమైన మన కాలమందు ప్రభువును చూడవలెనని కోరువారికి ప్రభువు కనబడి మాట్లాడి ఆయన రాక కొరకు సిద్ధపరచు చుండెను.

నా ప్రాణప్రియుడు నాకెదురుపడెను:- నన్ను సృజించి నాకు ప్రాణము పోసిన నా ప్రాణ ప్రియుడు. నా అపరాధములవలన ఆయన జీవమును పోగొట్టుకొని నా కొరకు తన ప్రాణమును బలిగాపెట్టి నన్ను రక్షించిన నా ప్రాణప్రియుడు నేను వెదకినప్పుడు నాకు కనబడి నాతో మాట్లాడనట్టి నా ప్రాణ ప్రియుడు ఆయన పావన స్వరూపమునకు నన్ను మార్చి తన నివాసములోనికి తీసుకొని వెళ్ళి నేను, ఆయన ఏకమై జీవించునట్టి స్థితిని ఇచ్చిన నా ప్రాణప్రియుడు. వెదకిన ప్రియురాలు ప్రియుని కనుగొని నాకెదురు పడెనని పలుకుచున్నది.

వదలిపెట్టక నేను అతనిని పట్టుకొంటిని:- ప్రియురాలు ప్రియుని కొరకు అనేక స్థలములలో వెదకినను ప్రియుడు కనబడలేదు. కావలివారి నడిగిన వారు ఏమియు సమాధానము చెప్పనందున వారిని విడచి కొంచెము దూరముపోగా ప్రాణప్రియుడు ఆమె కెదురుపడెను. ఎదురుపడిన ప్రాణప్రియుని వదలిపెట్టక ప్రియురాలు పట్టుకొనెను. ప్రియుని కనుగొనుటకు ఎంత ప్రయాసపడినదో ప్రియురాలు ఎరుగును. గనుకనే వదలిపెట్టక పట్టుకొన్నది. ప్రియురాలు వదలిపెట్టిన తిరిగి కనుగొనుటకు ఇంకెంత ప్రయాసపడవలెనో తానెరుగును గనుక వదలిపెట్టక పట్టుకొన్నది. మరియు ప్రియుని రెండవ రాకడ అతి సమీపము గనుక సిద్ధపడుటకు సమయము చాలదని దొరికిన ప్రియుని వదలిపెట్టక పట్టుకొన్నది. విడచిన యెడల మరల మరల వెదకి కనుగొనుటకు సమయములేదు. ప్రయాసకూడా ఎక్కువ గనుక వదలి పెట్టక పట్టుకొన్నది. పదిమంది కన్యకల ఉపమానములో ఐదుగురు కన్యకలు వారికి తక్కువైన కొంచెము నూనెను అమ్మువారియొద్దకు వెళ్ళి కొని తెచ్చుకొనునంతలో పెండ్లికుమారుడు వచ్చి సిద్ధమైయున్న వారిని ఆయనతో కొనిపోయెను అను విషయములు ప్రియురాలు ఎరుగును గానుక సిద్ధపడుటలో కొంచెము సమయము తక్కువైనను వెళ్ళలేనని వదలిపెట్టక పట్టుకొన్నది.

గోత్రకర్తయైన యాకోబు యబ్బోకు రేవువద్ద సమస్తమైన వాటిని ఆవలకు పంపి అరణ్యములో ఏకాంతముగా దేవునితో సహవాసము చేసినప్పుడు బలమైన ఒక మనుష్యుడు తెల్లవారు పర్యంతము యాకోబుతో పెనుగులాడెను. ఆ బలమైన మనుష్యుడే దేవకుమారుడైన క్రీస్తు. దేవుడు యాకోబును తొడగూటిపై కొట్టినందున తొడగూడు వదలిపోయిన దీవెనను పొందేవరకు వదలిపెట్టక పట్టుకొనెను.

1) యాకోబు జీవితములో అనేక శ్రమలున్నను వాటిని సహించి జయించి దేవుడు యాకోబు దేవుడను పేరు తాను సంపాదించువరకు యాకోబు పట్టు విడలచిపెట్టక పట్టుకొనెను.

2) యాకోబుయొక్క సంతతి తరతరములు వరకు దీవెనకరమైన సంతతిగా ఉండునట్లు యాకోబు దేవునిని వదలిపెట్టక పట్టుకొనెను.

3) యాకోబులో నక్షత్రము ఉదయించును అను వాగ్ధానము నెరవేరునంతగా దీవెన కలిగియుండుటకు వదలిపెట్టక గట్టిగా పట్టుకొనెను. ఆ నక్షత్రము క్రీస్తుప్రభువే (సంఖ్యా. 24:17).

4) అపోస్తులు ప్రభువును హత్తుకొని ఎన్ని శ్రమలున్నను సహించి భూదిగంతములవరకు సాక్షులైయుండుటకును పరలోక పట్టణమైన నూతన యెరూషలేముయొక్క పునాదులుగా ఉండుటకు వారు క్రీస్తు ప్రభువు కొరకు హతసాక్షులగు వరకు క్రీస్తుప్రభువును విడలచిపెట్టక పట్టుకొనిరి. అట్లే పాతనిబంధన, క్రొత్త నిబంధన కాల భక్తులు సంఘ కాలములోని భక్తులు అందరూ ప్రభువును విడలచిపెట్టక పట్టుకొనిరి. ఈ స్వరూపము పరిపూర్ణముగా కలుగువరకు ప్రియురాలు ప్రియుని పట్టుకొనెను.

నా తల్లి ఇంటికి అతని తోడ్కొని వచ్చితిని:– ప్రియురాలు ప్రియుని కనుగొని ఆయనను వదలక పట్టుకొని తల్లి ఇంటికి తోడ్కొని వెళ్ళెను. పెండ్లికుమారుడైన ఇసాకు, తెరహు కుమారుడైన అబ్రాహాముయొక్క కుమారుడు. పెండ్లికుమార్తెయైన రిబ్కా తెరహు కుమారుడును, అబ్రాహాము సహోదరుడైన నాహోరు, మిల్కానందు బెతూయేలునకు కలిగినది. కనుక ఇసాకు రిబ్కాలు ఒకే సంతతితి చెందియున్నారు. అట్లే వరుడైన క్రీస్తు ప్రభువును, వధువైన సంఘమును ఒకే సంతతికి చెందియున్నారు. ఎట్లనగా యూదా మతము క్రీస్తుప్రభువునకు తల్లి. ఈయన అబ్రాహాము, ఇసాకు, యాకోబు, యూదా, దావీదునుండి వచ్చెను. ప్రభువైన క్రీస్తు దేవుడు మానవుడుగా జన్మించుటకు యూదామతమునందే ఆయన రాకయొక్క వాగ్ధానములు కలవు. ఆయన వరుడుగా లోకములోనికి యూదా సంతతిలో నుండి వచ్చుట వలన యూదా మత సంఘము. ప్రభువునకు తల్లియై యున్నది. యూదా మతముతో క్రీస్తు ప్రభుని రాకకొరకు కనిపెట్టిన విశ్వాసులు సీయోను కన్యకలుగా పోల్చబడిరి. గనుక సీయోను కన్యక అనబడిన ఈ విశ్వాస సమూహమునకు తల్లి యూదా మతము (2రాజులు

19:21). ప్రియురాలు ప్రియుడైన క్రీస్తు ప్రభువును కనుగొని తల్లియగు యూదా మతములోనికి తీసికొని వచ్చినది. అనగా పాతనిబంధన సంఘములోకి విశ్వాసులు ప్రభువు కొరకు కనిపెట్టి ఆయనరాగా చూచి ఆయనను ప్రకటించిరి. ఉదా:- మంద కాపరులు (లూకా. 2:17). 12మంది శిష్యులు, అపోస్తలుడైన పౌలు, 120 మంది మేడగదిలోనివారు, వీరందరు యూదులే వీరు ప్రభువును కనుగొని యూదా మతములోనికి తీసికొనివచ్చి యేసుక్రీస్తని ప్రకటించిరి. 12 గోత్రములుగల యూదా మతమే తల్లి. అట్లే క్రైస్తవ సంఘములోని విశ్వాసులు ప్రభువును వెదకి కనుగొని క్రైస్తవ సంఘము అను ఈ తల్లివద్దకు రెండవరాక కాలమైన, ఈ కాలమందు ప్రభువును తీసికొని వచ్చుచున్నారు.

నన్ను కనినదాని అరలోనికి తోడుకొని వచ్చితివి:- యూదా మతము అన్ని 12 గోత్రములు కలది. అనగా 12 అరలు కలది. 12 గోత్రములుగల యూదా మతము తల్లికి పోల్చబడలనది. ఒక గోత్రము ఒక అరకు పోల్చబడలనది. అపోస్తలుడైన పౌలు ప్రభువును కనుగొని యూదా మతములోనికి సమాజ మందిరములలో ప్రభువునుగూర్చి ప్రకటించెను. గాన యూదా మతములోనికి తాను కనుగొనిన ప్రభువును తీసికొనివచ్చెను. నేను బెన్యామీను గోత్రములో పుట్టినవాడను అని పలికెను (ఫిలిప్పీ. 3:5). గనుక బెన్యామీను గోత్రమను అరలో తాను పుట్టెను. ప్రభువును బెన్యామీను గోత్రమను అరలోనికి తెచ్చెను. అట్లే క్రైస్తవ సంఘములో అనేక మిషనులు కలవు. ఒక్కొక్క మిషను ఒక్కొక్క అర. క్రైస్తవ సంఘమను ఈ నావలోనికి వచ్చిన వారందరు ఏదో ఒక మిషనను అరలో పుట్టినవారే కదా! క్రైస్తవ సంఘములోని విశ్వాసులు ప్రభువునుచూచి ఆయన మా ఉనికి క్రైస్తవ సంఘములోనికి తెచ్చి ప్రభువును తమ అనుభవములో కనబరచుచున్నారు. తాను పుట్టిన మిషను శాఖయైన అరలోనికి తీసికొనివెళ్ళి కనపరచుచున్నారు. అందుకనే ప్రియురాలు! నా ప్రియుని, నా తల్లి ఇంటికి తోడుకొని వచ్చితిని. నన్ను కనినదాని అరలోనికి తోడుకొని వచ్చితినని పలుకుచున్నది.

ప్రియ చదువరీ! నీవు నీ అనుభవములో ప్రభువునుచూచి ఆయన స్వరము విని నీకు తల్లిగా నున్న క్రైస్తవ సంఘములోనికి నీవు ఉన్న మిషను అను అరలోనికి ప్రభువు తీసికొని వెళ్ళి చూపినావా! ఇట్టి దీవెన నీకు కలుగునుగాక!

ప్రార్థన:- ప్రియుప్రభువా! నిన్ను కనుగొను విషయములో నేను విడిచిపెట్టవలసిన వాటన్నిటిని విడిచిపెట్టు శక్తి దయచేయుము. నిన్ను వెదకి చూచి నీ మాట విని నీ చిత్తమును తెలిసికొను అనుభవమును దయచేయుము. నేను నిన్ను ఎవరెవరియొద్దకు తీసికొనివెళ్ళి చూపవలెనో వారికి చూపుటకు నాకు వీలు, సమయము దయచేయుమని త్వరగా వచ్చుచున్న యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"యెరూషలేము కుమార్తెలారా! పొలములోని యిఱ్ఱులనుబట్టియు, లేళ్లను బట్టియు మీచేత ప్రమాణము చేయించుకొని లేచుటకు ప్రేమకు ఇష్టమగు వరకు మీరు లేపకయు, కలతపరచకయు నుండుడని నేను మిమ్మును బతిమాలుకొనుచున్నాను." పరమ. 3:5.

ఈ వచనమునందు వ్రాయబడిన సంగతి పరమగీతము 2:7 నందు కలదు. గనుక అది మరియొకసారి చదవండి. అక్కడ వ్రాసినదే ఈ వచనమునందు వ్రాయుటకు కారణము. 2:7లోకి వచ్చునప్పటికి ప్రియురాలి ధ్యానము హెచ్చయినది. తన ప్రేమ ఎక్కువైనది. 3వ అధ్యాయము ప్రారంభించినప్పటికీ ప్రియునియెడల గల ప్రేమ ధ్యానానుభవము కూడా తగ్గినట్టు చూచుచున్నాము. ఆ తగ్గిన స్థితినే మరలా సంపూర్తి చేసికొన్నది అని తెలియజేయుటకు మరలా ఈ వచనమునందు వ్రాసియున్నారు.

ప్రార్థన:- ప్రియప్రభువా! నీవు చూపిన ప్రేమ శరీర ఆత్మీయ జీవితములన్నిటికి పరిపూర్ణము చేయబడినది. నీ ప్రేమను స్మరించి, ప్రియురాలు సంపూర్ణమగుచున్నది. నీయెడల నున్న తన ప్రేమను తరగనీయక పెరగనిచ్చుచున్నది. అందుకనే ప్రియురాలు తన ప్రేమకు ఇష్టమగువరకు ఎన్ని ఆటంకములున్నను నీతో సహవాసము చేయుచున్నది. ఇట్టి సహవాసానుభవము దయచేయుమని పెండ్లి కుమారుడైన యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

చదువరీ! కలతపరచునట్టి ఆటంకకరమైనవి ఎన్ని ఉన్నను ప్రియునితో నీకు కలిగిన సహవాసము దినదినాభివృద్ధి నొందునుగాక! ఆమేన్.

ధూమస్తంభములవలె అరణ్యమార్గముగా వచ్చు ఇది ఏమి? గోపరసముతోను, సాంబ్రాణితోను వర్తకులమ్ము వివిధములైన సుగంధ చూర్ణములతోను పరిమళించుచు వచ్చు ఇది ఏమి? పరమ. 3:6.

ప్రార్థన:- ఆశ్చర్యకరుడవైన తండ్రీ! నీ ఆశ్చర్యకార్యముల నిమిత్తము వందనములు. నీవు ఆశ్చర్యకార్యములు చేసినట్టే నిన్ను కలిగిన వారును ఆశ్చర్యకార్యములు చేయు శక్తినిచ్చిన నీకు స్తోత్రములు. నీ ఆశ్చర్య కరమైన ఆనందరూపమును ఈ వచనమునందు కనబడునట్లు మాతో మాట్లాడుమని ఆశ్చర్యకరుడును, ప్రేమగల క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు వధువు వరునిగాని, వరుడు వధువుగాని, ఇతరులనుగాని సంబోధించినట్లులేదు. గాని ఐగుప్తు దేశమునుండి సర్వలోక రక్షకుడైన క్రీస్తు ప్రభువు జన్మించిన వాగ్దానదేశమైన పాలస్తీనా దేశమునకు దేవుని జనమైన ఇశ్రాయేలీయులు వెళ్ళుచున్న సమయమందు వారిని చూచిన అనేకులు ఆశ్చర్యపడిన సంగతి ఇందు తెలియుచున్నది. క్రీస్తు ప్రభుని రెండవరాకడ కొరకు సిద్ధపడి పరలోకపు

నూతన యెరూషలేము వెళ్ళనైయున్న వధువు సంఘమును చూచి ఆశ్చర్యపడుచున్న సంగతికూడా ఇందుచూడగలము.

ప్రభువుకు రెండు సంఘములు కలవు. ప్రభుని మొదటిరాకకు సిద్ధపడిన పా॥ ని॥ సంఘము, ప్రభువు రెండవరాకకు సిద్ధపడిన వధువు సంఘము. ఈ రెండు సంఘములలోను, దేవుని ఆశ్చర్యకరమైన సంగతులు గలవు. గనుకనే వాటిని చూచువారే ఇదేమి? ఇదేమి? అని అను ఆశ్చర్యార్థకమైన పలుకులు పలుకుచున్నట్లుగా ఈ వచనమునందు చూడగలము. పరమగీతము ప్రవచనరూపముగల పాతనిబంధన గ్రంథములోనున్నను నెరవేర్పుగల క్రొత్త నిబంధన గ్రంథమందున్న వధువు సంఘముయొక్క సంగతిని తెలుపుచున్నది. వధువుసంఘ నివాసపురమైన నూతన యెరూషలేము పాత నిబంధన సంఘగోత్రకర్తల ద్వారబంధములు మీదను, క్రొత్త నిబంధనలోని అపోస్తులుల పేర్లు పునాదులమీదను కనబరచుచున్నది. పాత నిబంధన, క్రొత్త నిబంధనలయొక్క పూర్ణనెరవేర్పు ప్రకటన గ్రంథము తెలుపుచున్నది. వధువు తయారగుటకు ప॥గీ॥ గ్రంథమును తయారైవెళ్ళిన వధువు పరమందు అనుభవించు మహిమను ప్రకటన గ్రంథమందును చూడగలము. ఇశ్రాయేలీయులు ఐగుప్తు దేశములో మహాశ్రమలోనున్నను వారికి దేవుని యెడలగల విశ్వాసమును, వారి పితరుల యెడలగల గౌరవమును, వారి వాగ్ధాన దేశమైన కనానుపై వారికి గల ప్రేమ వారినుండి దేవకుమారుడైన క్రీస్తుప్రభువువచ్చి భూమిపై శాంతి పాలనచేయునను విశ్వాస నిరీక్షణ వృద్ధిపొందినది. విశ్వసించిన ఈ పరిశుద్ధ జనమైన ఇశ్రాయేలీయులను వృద్ధిపొందిరి, గనుక వారి దేవుడు మహా బలము గల దేవుడు. గనుక ఆ కాలములో నున్న దేశములలో బలముగల ఐగుప్తు దేశమునుండి బయటకు రప్పించి వాగ్ధానదేశమునకు నడిపించెను. అట్లే పెండ్లికుమార్తెకు లోకములో ఎన్ని శ్రమలున్నను సహించి విశ్వాసమును వృద్ధి చేసికొని సిద్ధపడి ఈ లోకమునుండి విడిపింపబడి క్రీస్తు ప్రభువును మేఘములో కలిసికొనును.

ధూమ స్తంభములు:- నిర్గమ. 13:21,22. ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి కనాను దేశము చేరువరకు దేవుడు వారితో ఉండి నడిపించెను. ఇశ్రాయేలీయులు పగలు, రాత్రియు ప్రయాణము చేయునట్లుగా యెహోవా త్రోవలోవారిని నడిపించుటకై పగటివేళ మేఘస్తంభములోను, వారికి వెలుగిచ్చుటకై రాత్రివేళ అగ్నిస్తంభములోను ఉండి వారికి ముందుగా నడుచు వచ్చెను. ఆయన పగటివేళ మేఘస్తంభమునైనను, రాత్రివేళ అగ్ని స్తంభమునైనను ప్రజలయెదుట నుండి తొలగింపలేదు. ధూమము అనగా ఆవిరి. ఆవిరి = మేఘము. అదే మేఘ స్తంభము స్థిరమైనది. దేవుడు వారికిచ్చిన నీడ స్థిరమైనది అని చెప్పుటకు స్తంభమని వ్రాయబడినది. మరియు ఈ నీడ దేవునియొద్దనుండి (పరలోకమునుండి) భూమిమీద నున్న ఇశ్రాయేలీయుల యొద్దకు వచ్చినది. గనుక దీనిని స్తంభమునకు పోల్చిరి. దేవుడు అగ్నియైయున్నాడు ఆయనవద్దనుండి భూమిమీద నున్న ఇశ్రాయేలీయుల వరకు అగ్నియైయున్నాడు, ఆ

వెలుగు వారికి రాత్రి కాలమున మార్గము చూపినది. గాని ఆ అగ్ని దహించునది కాదు. పైనుండి భూమిమీద వరకు వచ్చిన ఆ అగ్ని వీరికి స్తంభమువలె నున్నది (కీర్తన. 12:6-8). ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి కనాను ప్రయాణము చేయుచున్న కాలమందు మేఘస్తంభము. అగ్నిస్తంభము వారితోకూడ ప్రయాణముచేసినది (నిర్గమ. 13:21,22). వీటినిచూచి ధూమస్తంభములు అని పలికినట్లు ఈ వచనమునందు చూడగలము. పరమ. 3:6 యోవేలు 2:30.

అరణ్యమార్గము:- ఇశ్రాయేలీయులు ప్రయాణముచేసినది అరణ్య మార్గమే. అరణ్యమనగా ఏమిలేనిది. అంటే తినుటకు పంటగాని, నీరుగాని, మరియే ఇతర సదుపాయములుగాని లేనిది. అలాగే ఆత్మీయ జీవితస్థితిలోను విశ్వాసముగాని, ప్రార్థనగాని, వాక్యపఠనగాని ఏమియులేనిది. అరణ్యము వంటిదైయున్నది. ఇశ్రాయేలీయులు ఐగుప్తును విడిచి వచ్చునప్పుడు వారి ప్రయాణమునకు అవసరమైనవాటిని ఏమియు తీసికొని రాలేదు. గనుక వారి ప్రయాణము అరణ్యమువలెనే ఉన్నది. వారికి ఏమియు లేకపోయినను ప్రయాణము చేయుట మానలేదు. ఎందుకనగా వారికంటికి అగపడునవి లేకపోయినను సమయమునకు సమస్తమును సమకూర్ప గలిగిన దేవుడు వారితో కూడా నున్నాడు. దేవుని యొద్దనుండి అందుకొని అందించే మోషే వారితో ఉన్నాడు. వారి కంటికి కనబడునవి ఏమియు లేకపోయినను దేవునిమీదను, ప్రవక్తయైన మోషే మీదను ఆనుకొని ప్రయాణము సాగించిరి. గనుక ఈ స్థితి విశ్వాసుల అనుభవములో ఎరిగిన వారికి తెలియును గాని ఇట్టి విశ్వాస అనుభవము లేనివారికి ఇది అరణ్యము వంటిదే. ఇశ్రాయేలీయుల ప్రయాణము ఇదేమి అని ఆశ్చర్యమును కలిగించిన ప్రయాణముగా నున్నది. ఇశ్రాయేలీయులు ఐగుప్తులోనున్న కాలములో బానిసలు ఈ మహాభాగ్యకరమైన దేశమును విడిచి వెళ్ళుట ఆశ్చర్యమే. బానిసలైన వీరు స్వతంత్రులై దేవుని నివాసము గల వారైరి. ఎర్ర సముద్రము పాయలై ఆరిన నేలపై నడచివెళ్ళిన మహాధీరులు. ఆయుధములు లేకపోయినను యుద్ధాయుద్ధములుగల బలాఢ్యులను జయించిన భటులైరి. పైనుండి వచ్చినమన్నా ఆహారమును భుజించి బండలోనుండి వచ్చిన నీటిని త్రాగి వారి చెప్పులుతెగకుండ వస్త్రములు మాయకుండ, వారి బలము తగ్గకుండ, పగలు నీడ మేఘము క్రిందను, రాత్రి వెలుగు మేఘము క్రిందను ప్రయాణముచేసిన దేవుని ప్రజలు వీరు దైవవిద్య నేర్చుకొన్న విద్యార్థులుగను, దేవుని ఆరాధించు యాజకులుగను, పరలోక సంబంధమైన రాజులుగను రాబోవు సంగతులు చెప్పు ప్రవక్తలుగను, దైవసన్నిధిపరులై దేవునిచూచి, దేవుని మాటవిని, ధర్మశాస్త్ర గ్రంథమును వ్రాయు గ్రంథకర్తలుగను మార్చబడిరి. పరలోకమందున్న మందిర రూపముగల ప్రత్యక్ష గుడారమును భూమిపై నిర్మించిరి. పై విషయములన్నియు వారి ప్రయాణ కాలములో ఇదేమి అను ఆశ్చర్యమును కలిగించునవిగా నున్నవి. ఐగుప్తులో వారు పడిన శ్రమకు తగిన ఫలితము ఐగుప్తీయులు ఇయ్యలేదు. గాని దేవుడు వారికొరకు

దాచి ఉంచి ఐగుప్తునుండి బయలుదేరునప్పుడు వారికి ఇప్పించెను. వాటితోనే అరణ్యములో దేవునికొక మందిరమును నిర్మించిరి. ఇశ్రాయేలీయులు అరణ్యములో ప్రయాణము చేయుచు పరలోక ప్రభావ రూపమునుచూపు ప్రతిబింబముగా నుండిరి.

ప్రియ విశ్వాసీ! నీకు కలిగిన శ్రమలవల్ల కలిగిన ఫలము దేవుడు నీకు దాచి ఉంచి తగిన సమయమునందు దయచేయును.

గోపరసము:– ఇది పరిశుద్ధ తైలమునందు వేసిన దినుసులలో నొకటి (నిర్గమ. 30:23). గోపరసము = బోళము (కీర్తన. 45:8) సామెతలు 7:17 మత్తయి 2:11. గోపరసము = జటామాంసి అత్తరు. యోహాను 12:3–5. ఈ గోపరసమను పరిమళ స్తుతులు వధువు సంఘము నుండి పరలోకమునకు వెళ్ళుచున్నవి. గోపరసము అనగా స్తుతి. ప్రియురాలు ప్రియుని తంతివాద్యములతో స్తుతించుచున్నందున ప్రియుని వస్త్రములు గోపరస వాసన గలవైయున్నవి. (కీర్తన. 45:8) ప్రియురాలియొక్క రొమ్మున (అంతరంగములో) నున్న ప్రియుడు పరిమళ వాసన గలవాడు (ప॥గీ॥ 1:13). నోవహు తనకు కలిగిన ఆపదనుండి తప్పించిన దేవునికి తన కృతజ్ఞతను తెలుపుటకొరకై బలివేసెను. అప్పుడు యెహోవా ఇంపైన సువాసన నాఘ్రాణించెను (ఆది. 8:21). తనలోనుండి వచ్చిన కృతజ్ఞతా స్తుతియే పరిమళ వాసనగా తెలియుచున్నది. వధువు సంఘముయొక్క స్తుతియే వధువు సంఘస్థితికి తెచ్చునది. ఆ స్థితియే పరలోకపు గతిని తెచ్చును గనుక స్తుతియే స్థితిని, గతిని తెచ్చునది. సాతాను, పిశాచములు కీడేదియు చేయకుండుటకు స్తుతియే బలమైన దుర్గము వంటిది (కీర్తన. 8:2). స్తుతివల్ల పాతాళలోకపు పునాదులు కూలిపోవును మత్తయి 16:18. స్తుతివల్లనే ఆయుధములను వినియోగించకుండగనే బలమైన యెరికో గోడలు కూలిపోయినవి. అట్లే సాతానుయొక్క దుర్గము లన్నియు ఈ స్తుతివల్ల కూలిపోవును. స్తుతి పరమందు దూతలు చేయునది. గనుక భూమిమీద స్తుతించువారు పరలోకదూత అంతస్తు గలవారే. స్తుతి ప్రార్థనకన్నా శక్తివంతమైనది. బైబిలునందు అనేక స్తుతులు గలవు. దైవోపకారమునకు స్తుతి, అపకార నివారణకైన స్తుతి. ఆయన జరిగించు మహిమ కార్యక్రమము కొరకైన స్తుతి. ఆయన దివ్యలక్షణ రూపమును బయలుపరచు స్తుతి. వరుడైన క్రీస్తు ప్రభువుగాన వధువైన సంఘమునకు ఇయ్యబడిన ప్రతివిధమైన బహుమానము కొరకైన స్తుతి పరలోక దూతలు నేర్పిన స్తుతులు, పరలోక పరిశుద్ధులు నేర్పిన స్తుతులు. ఇంక అనేకమైన స్తుతులుగలవు. వధువు కష్టకాలమందును, సౌఖ్యకాలమందును, నష్టకాలమునందును, కార్యసఫల్యకాలమందును, కార్యసఫల్యము కాని కాలమందును అన్నివేళల, అన్ని విషయములలోను స్తుతించుచునే యుండును. మేఘమెక్కువరకు భూమిపై ప్రారంభించిన స్తుతి విడువక చేయించుచునే యుండును. స్తుతి దూతలస్థితి గనుక స్తుతియనగా సాతానుకు భయము. అందుకే స్తుతి చేయుట సాతానునకు కిష్టముండదు. వధువు సంఘము గోపరస వాసనకంటె స్తుతులు చేయుచు సాగుచున్నది. గనుక

గోపరస వాసనగల స్తుతులతో పరిమళించుచు వచ్చుచున్న ఇది ఏమి? అని ఆశ్చర్యపడుచున్నారు.

సాంబ్రాణి:- ఇది బైబిలులో అనేకమార్లు వచ్చును. ధూప ద్రవ్యములలో వాడబడిన దినుసులలో ఇది ఒకటి (నిర్గమ. 30:34). జ్ఞానులు క్రీస్తునకర్పించిన కానుకలలో నిది యున్నది (మత్త 2:11). సాంబ్రాణి పర్వతములు (ప॥గీ॥ 4:6). పాలస్తీనాలో నున్న పర్వతములపై గంధవర్గ వృక్షములున్నందున ఈ పర్వతములకు సాంబ్రాణి పర్వతముల ని పేరు కలిగినది. ప॥ గీ॥ 4:13. సాంబ్రాణి ఈ చెట్లనుండి తీయబడినది. ఈ సుగంధ సంబారములను దేవాలయములో యాజకులు ధూపము వేయుదురు. ఇశ్రాయేలీయులలో తెగులు ప్రారంభమగు కాగానే మోషే అహరోనుతో దూపవేదికలో దూపము వేయుమని చెప్పగా అహరోను ధూపము వేసెను. వెంటనే ఇశ్రాయేలీయుల తెగులు ఆగిపోయినది (సంఖ్యా. 16:16-48). ధూపద్రవ్యములు ధూపవేదికలో వేసినప్పుడు పొగ ఏలాగు పైకెళ్ళుచున్నదో ప్రార్థించువారి ప్రార్థన ధూపము వలె దేవునియొద్దకు వెళ్ళుచున్నది (కీర్తన. 141:2). గనుక ప్రార్థన సాంబ్రాణికి పోల్చబడినది. అనగా వధువు సంఘము తన ఆత్మీయ జీవిత యాత్రలో సాగుచున్నది. విశ్వాసియైన ప్రతివారు ప్రార్థించుట వారి నైజమై యున్నది. బైబిలంతటిలో అనగా ఆదికాండము 4:26 నుండి ప్రకటన 22:20 వరకు అనేక ప్రార్థనలు గలవు. ప్రార్థనా స్థలములు అనేకములు, ప్రార్థనాంశములు అనేకములు, ప్రార్థనా పద్ధతులు అనేకములు, ప్రార్థించువారు అనేకులు భూమిపై ప్రార్థనలు చేయుట ప్రారంభించినది మొదలు లోకాంతమువరకు అనేక ప్రార్థనలు పరమునకు చేరుచునే యున్నవి. ప్రార్థన అనగా మానవుడు దేవునితో మాట్లాడుట. వధువు సంఘము లోకములో చేయవలసిన సమస్త ప్రార్థనలను ముగించవలెను. గనుక ఎన్ని శ్రమలు, ఆటంకములు, అపాయములున్నను వధువు సంఘములోనుండి ప్రార్థనలు పైకి వెళ్ళుచునే ఉన్నవి. మానవుడు దేవుని వద్దనుండి సమస్త ఈవులు, దానములు, వరములు, బహుమానములు, దీవెనలు, బలము, సంపాదించవలయునన్న ప్రార్థన చేయవలెను. ప్రార్థన సమస్త ఈవులకు సంపదయైయున్నది. యేసు నామమున చేయు ఏ ప్రార్థనయైనను నెరవేరును (యోహాను 14:14). ఈ నామము లేనియెడల అద్దములేని (మైలాసము) ఉత్తరమైయుండును. సాంబ్రాణి అను ప్రార్థనా పరిమళములతో సాగుచున్న వధువు సంఘమును చూచి ఇది ఏమి అని పలుకుచున్నారు.

వర్తకులు:- మంచి ముత్యమును కొనుటకై వచ్చిన క్రీస్తు ప్రభువు తన సమస్తమును అమ్మివేసి కొని, తన నాశ్రయించిన సువార్తికులైన వారిని వర్తకులుగా మార్చెను. ఈ వర్తకులు వివిధములైన సుగంధ చూర్ణములను అమ్మువారు, అనగా వారికియ్యబడిన బైబిలు గ్రంథములోని వాగ్ధానములు అను గ్రంథవర్గములను చూర్ణముచేసి అమ్ముచు వెళ్ళుచున్నారు దేవుని నోటనుండి వచ్చిన మాటవలన సమస్త సృష్టి కలిగినది. అందు మనకవసరమైన సమస్తమును గలవు. మనకు తెలియనివి ఎన్నో కలవు. ఈ వాక్యమును సృష్టిలోనున్న దేనికి పోల్చినను సరిపోవును. ఉదా:- వెలుగు, మేలిమి బంగారము, మధురమైన తేనె, అట్లే ఇక్కడ సుగంధ ద్రవ్యములకు పోల్చబడినది.

గంధాల వర్గములు:- ప్రభువుయొక్క పెదవులు పద్మములవంటివి. ఆ పెదవులనుండాలు వచ్చు మాటలు ద్రవరూపక జటామాంసివలె అవి పరిమళించును. అనగా ఆయన నోటనుండాలు వచ్చు ప్రతిమాట జటామాంసి వలె పరిమళించును (5:13). దీనినిబట్టిచూడగా దైవవాగ్ధాన గ్రంథమైన బైబిలు గ్రంథములోని మాటలన్నియు పరిమళముగలువైయున్నవి. ఈ పరిమళము గల మాటలు తీసికొని దైవసాన్నిధ్యములో వాటిని ధ్యానించి అందున్న మర్మమైన, మహిమగల భావములు అను పరిమళములను బయటికి తెచ్చిరి. ఈ రీతిని బైబిలు గ్రంథములో నున్న వాక్యభాగ్యములు అను పరిమళములను సమకూర్చుచున్నారు.

వివిధాలములైన:- బైబిలు గ్రంథములోని వాక్యములే రకరకములైనవి. వానిలోనున్న భావములు వివిధాలములైనవి. వాటిని సమకూర్చునట్టి వర్తకులైన సువార్తికులును వివిధాలములైనవారే గనుక ఈ వాక్య భావములు రకరకములైనవి గనుక వివిధాలములైనవని ఈ వాక్యములో చెలుకబడాలనది.

అమ్మువారు:- అనగా ఈ విధాలములైన పరిమళ వర్తమానములను ప్రజలకందించి, అట్టివారిని మోక్షరాజ్య హక్కుదారులుగా చేయుటయే. అనగా వర్తమానములను ప్రజలకందించుటయే అమ్ముటయైయున్నది. ప్రభువు చెప్పిన ఉపమానములో దాసులకు ఒకరికి పది. రాజకుమారుడు తన దాసులను పదిమందిని పిలిచి వారికి పదిమినాలునిచ్చి నేను వచ్చువరకు వీనితో వ్యాపారము చేయుడని వారితో చెప్పెను. ప్రతివారును వ్యాపారము చేసి వారు అనేకము సంపాదించిరి. మొదటివాడు ఒక మినాకు పది మినాలను సంపాదించెను. పది పట్టణములమీద అధికారివైయుండుమని రాజకుమారుడు తన దాసునికి అధికారము నిచ్చెను (లూకా. 19:12-19). ఈ ఉపమానములో వ్యాపారము చేసినందున లాభాలము కలిగెను. అందువలన బహుమానము వచ్చెను. ఈ వచనములో అమ్మువారు అనువారు ఈ సుగంధాల చూర్ణములను అమ్మి బహుమానమును పొందుదురు. బహుమానము పొందుటకు చేసిన ఈ పనికి వర్తకులు అమ్ముట అను పేరు వచ్చినది.

ప్రియ చదువరీ! ప్రభువును మేఘములో కలిసికొనుటకు తయారై సాగుచున్న వధువు గుంపులో నీవు చేరుదువు గాక!

ప్రార్థన:- ప్రభువా! ఇశ్రాయేలీయులు తమ జీవితములో కనబరచిన ఆశ్చర్యకరమైన అద్భుతానుభవములవంటి అనుభవములను మా అనుభవములోను కనబరచుము. రెండవ రాకకొరకు సిద్ధపడుచున్న వధువు సంఘము చేయు స్తుతులు, ప్రార్థనలు, వాక్య వర్తమానములు ఎట్లు పరిమళించుచున్నవో అట్లే మా జీవితమునందును కలిగి పరిమళించుచు వధువు సంఘ అంతస్తులో చేరగల దీవెన దయచేయుమని పెండ్లికుమారుడైన యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"ఇదిగో సొలొమోను పల్లకి వచ్చుచున్నది. అరువదిమంది శూరులు వారికి పరివారము. వారు ఇశ్రాయేలీయులలో పరాక్రమశాలులు. వారందరు ఖడ్గధారులు, యుద్ధవీరులు" పరమ. 3:7. "రాత్రి భయముచేత వారు ఖడ్గము ధరించి వచ్చుచున్నారు." పరమ. 3:8.

ప్రార్థన:- అతి మధురమైన వాక్యరూపమైయున్న తండ్రీ! వందనములు. నీ వాక్యరూపములోని మధురాంశములను మాకు కనబరచుటకై మాతో మాట్లాడుమని వాక్కుచేత నీటిని మధుర ద్రాక్షారసముగా మార్చిన మధుర నామమని పేరుగాంచిన యేసునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

పై వచనములో ప్రభువుయొక్క మహిమ రూపమును సంఘము తన క్రియరూపమైన అనుభవములో చూపినది. ఈ వచనములో సొలొమోను రాజు పల్లకీలో వచ్చుచున్నారు. ఇవి ఎరిగిన ప్రియురాలు పల్లకీ, దానియొక్క పరివారము వారియొక్క శూరత్వము, వారి ఆయుధములను గూర్చి పలుకుచున్నది.

ఇదిగో:- ఇదిగో అను మాటలు బైబిలులో అనేక స్థలములలో నున్నవి. ప్రభువునుగూర్చి విశేషమైన మాటలు పలుకునప్పుడు ఈ మాటలు వాడునది. ప్రభువు, దూతలు, ప్రవక్తలు ఈ మాటను వాడిరి.

సొలొమోను:- అనగా శాంతి (1దిన. 22:9). సమాధానకరుడను అర్థమిచ్చు సొలొమోను. దావీదు కాలములో బయట, లోపట, ప్రక్కన అంతట శత్రువులే, యుద్ధములేగాన శాంతిలేదు. గాన సొలొమోను రాజ్యపరిపాలన అంతటిలో శాంతే. ఈ గ్రంథమునందు సొలొమోను ప్రభువునకు పోల్చబడెను. ముంగుర్తైన సొలొమోను రాజ్యపాలన శాంతిగలదైన యెడల నిజరూపమైన క్రీస్తు రాజ్యపాలన మరీ శాంతివంతమైయుండునుగదా! దేవుడు క్రీస్తుప్రభువు మరణముద్వారాచేసిన పనియే సమాధానము, 2కొరింథి. 5:18,19 రోమా. 5:10,11 కొలుసూ. 1:20,21 ఎఫెసీ. 2:16. క్రీస్తుప్రభువు తన శిష్యుల కిచ్చిన గొప్ప దానము సమాధానమే, మార్కు. 5:34 లూకా. 7:50 24:36 యోహాను 14:27 అపోస్తలులు తమ సంఘస్థులకు సమాధానము కలుగవలెననివారి నాశీర్వదించిరి. రోమా. 1:1-7 1కొరింథి. 1:3 1పేతురు. 1:2. ప్రభువు ద్వారానే ఈ సమాధానము కలుగదు. లూకా. 1:79 2:14. క్రీస్తు ప్రభువు లోకమునకు శాంతికరమైన రాజుగానున్నారు. పరిపూర్ణ శాంతిలోకమునకు వెయ్యేండ్ల కాలములో కలుగును.

పల్లకీ వచ్చుచున్నది (□□□□□□):- ఇది భారత దేశములో పెండ్లి కుమారుడు వచ్చుటకు ఉపయోగించెదరు. దీనిని మోయువారు అనేకులు ఉందురు. పల్లకీ మోయువారు పాటలు పాడరు గాని మాటలు చెప్పరుగాని వారి నోటినుండి వచ్చు శబ్దము పెండ్లికుమారుడు వచ్చుచున్నాడను సంగతి తెలుపును. అది విన్నవారు

పెండ్లికుమారుడు వచ్చుచున్నాడని గ్రహింతురు. ఎదుర్కొనుటకు పెండ్లికుమార్తె ఇంటివారు వత్తురు. ప॥ గీ॥ 3:7నందున్న పల్లకీ సువార్త పల్లకీ అనగా సువార్తను మోసికొనిపోవు పల్లకీ లేక వాహనము. రథము మరియొక వాహనము (కీర్తన. 68:17). ఈ వాహనములలో ప్రభువున్నారు. ఈ సువార్త వ్యాప్తికొరకు అనేక పాతములు కుంటి కాలి నడకను, ఓడక, పడవ, రైలు, బసులు, గాలియోడ, సైకిలు మొదలగు సాధనములద్వారాను, పత్రికను, పుస్తకము, నాటికలు, సినిమాలు, సంగీతములు, రేడియోలు, టెలివిజను ప్రసంగములు, పాటలు, ఇంకా అనేక రీతులుగా సువార్త ప్రకటింపబడుచున్నది. సువార్త అనగా క్రీస్తు ప్రభువును గూర్చిన వార్తే సువార్త. ఎందుకనగా మానవుల శరీర ఆత్మీయ విషయములలో సంపూర్ణముగా రక్షణతెచ్చి మోక్షమిచ్చునది క్రీస్తే గనుక ఇదే సువార్త. సువార్త ప్రకటించు వారితో సదా ఉన్నది క్రీస్తు ప్రభువే. అపాయకరమైన స్థలములోనికి, హానికరమైన ప్రజలమధ్యకు సువార్త వెళ్ళుచున్నది. మత్తయి. 28:20 మార్కు. 16:20.

అరువదిమంది శూరులు, దానికి పరివారము:– 1 దేవుడు 3 = త్రిత్వము, 7 = ఇహమునకు పరమునకు సంపూర్ణమైన సంఖ్య. 12 = గోత్రకర్తలు. అపోస్తులు పునాదులు, ద్వారబంధములు. 40 = మోషే ఏలియా, ప్రభువు ఉపవాస దినములు, పునరుత్థానము తరువాత 40 దినములు ఈలోకములో అక్కడక్కడ శిష్యులకుకనబడిన దినములు, ప్రభువు చెప్పిన విత్తువాని ఉపమానములో 100, 60, 30, ప॥ గీ॥ 6:8. అరువది మంది రాణులు పైన చెప్పబడిన సంఖ్యలన్నిటికిని బైబిలు నందు ఒక్కొక్క ప్రాధాన్యత కలదు. పరమ గీతములో విశ్వాసులు, పెండ్లి కుమార్తె అంతస్థునకును, రాణి వరుసకును తయారగు స్థితిని తెలియజేయుచున్నది. విశ్వాసులు భూమిపై తయారగుచున్న వధువు సంఘము పరలోకపు పెండ్లివిందులోనికి వెళ్ళువరకు పెండ్లికుమార్తె ఆ విందు అనంతరము వెయ్యేండ్ల పరిపాలన కాలములో రాణి ఈ రాణులు అరువది మంది అని 6:8లో చూచుచున్నాము. 3:7లో నున్న శూరులైనవారు జయించిన రాణులగుదురు. 6:8లో నున్న రాణులకును 3:7లో నున్న శూరులకును సంబంధమున్నట్టు తెలియుచున్నది. ఎందుకనగా ఈ అరువది మంది శూరులు శూరత్వము కలిగి జయించినప్పుడే 60 మంది రాణులగుదురు.

శూరులు:– పాత నిబంధన కాలములోని భక్తులందరు ఏర్పాటు సంతతిని కాపాడుచు బలపర్చుచు సాగిపోవునట్లు చేసిరి. వీరే శూరులు. అబ్రాహాము గొప్ప యుద్ధశూరుడు. 5 గురు రాజులను జయించి తన సంతతిని కాపాడుకొన్నవాడు. అబ్రాహాము తన గర్భములో నుండి వచ్చు ఏర్పాటు సంతతినంతటిని కాపాడి సిద్ధపరచి సాగిపోవునట్లు చేయగలిగిన శూరుడు.

యోసేపు:– అన్యదేశములో యోసేపు ఏర్పాటు సంతతిని కరువు కాలములో నాశనము కాకుండా పోషించి శ్రేష్టభూమినిచ్చి కాపాడిన శూరుడు.

మోషే:– మహాభయంకరమైన కొలిమిలో నున్న ఏర్పాటు సంతతిని ఐగుప్తునుండి విడిపించి అరణ్య మార్గమంతటిలో దైవప్రభావ మహిమలో వారిని సిద్ధపరచి వాగ్దాన దేశము చేర్చిన శూరుడు.

ఎస్తేరు:– అన్యదేశములలోనికి చెరగొని పోబడిన తన జనాంగమును నాశనము కాకుండా తన ప్రార్థనా బాహుచేత కాపాడి రక్షించిన శూరురాలు.

షద్రక్కు మేషక్, అబేద్నెగో అన్యదేశములలోనికి చెరగొని పోబడినను ఇతర దేవతలను పూజింపనందున తమ దేవునియందు గల విశ్వాసమునుబట్టి జడియక అగ్నిగుండమునందు వేయబడినను అపాయమేమియు లేకుండా బయటికి వచ్చిన శూరులు, అలాగున ప్రవక్తలందరు తమకు కలిగిన అపాయముల నుండి తప్పింపబడి, తమ దేవునియొక్క మహిమను కనబరచిన శూరులు. అట్లే క్రీస్తు ప్రభువును వెంబడించిన అపోస్తలులు విద్యయు ఏమియు లేనివారైనను వారికి కలిగిన శ్రమలన్నిటిని లెక్కచేయక జయించి క్రీస్తుప్రభువు యొక్క వార్తను లోకమునకు ప్రకటించిన శూరులు. సంఘకాలములోని భక్తులు వారికెన్ని అపాయములు కలిగినను తమపట్టు విడువక శూరత్వమును చూపి జయము నొంది క్రీస్తు సంఘ మహిమను చూపిరి. హెబ్రీ. 11వ అధ్యాయము ఇట్టి శూరులందరు సువార్త పల్లకీకి పనివారైయున్నారు.

ఇశ్రాయేలీయులలో పరాక్రమశాలులు:– ఇశ్రాయేలీయులు: దేవునితోను నరులతోను పోరాడి గెలిచిన యాకోబు సంతతియైయున్నారు. యాకోబు పొందిన జయమునుబట్టి కలిగిన సంతతిలోని వారందరు వారెక్కడ ఉన్నను, ఎవరి మధ్యనున్నను, ఏమిచేసినను పితరుడైన అబ్రాహాముయొక్క ఆశీర్వచనమునుబట్టి వీరికే జయము. నిన్నుబట్టి సమస్త వంశములు ఆశీర్వదింపబడునని దేవుడు అబ్రాహాముతో చెప్పిన వాగ్దానమును బట్టి దేవుడు నరుడై యేసు క్రీస్తు నామమున అబ్రాహాము సంతతియందు జన్మించినందున సమస్త వంశములు అబ్రాహామునందు ఆశీర్వదింపబడెను. అబ్రాహాము సంతతినుండి వచ్చిన యాకోబువల్ల కలిగిన జయమునుబట్టి ఇశ్రాయేలీయులుగా మార్చబడిరి. వీరు నేటివరకును లోకములో అందరికన్న పరాక్రమశాలులుగానే కనబడుచున్నారు. అట్లే క్రీస్తు యేసుప్రభువు లోకములో, సాతాను, పాపము, లోకము, మరణము సమస్త దుస్థితితో పోరాడి జయము పొందినందున ఆయన నాశ్రయించిన భూలోకమందున్న సమస్త వంశములకు ఆయన జయము కలిగినది. అందుకే క్రైస్తవులనబడిరి. ఇశ్రాయేలీయులు లోకమంతటిలో ఎట్టి పరాక్రమశాలురో క్రీస్తుప్రభువు నుండి వచ్చిన క్రైస్తవులును పరాక్రమ శాలులే. ప్రభువు జయించినట్టు వీరును. సాతానును, లోకమును, పాపమును, మరణమును జయించి రెండవ రాకడయందు మేఘమెక్కుదురు. వీరు ఇట్టి పరాక్రమశాలురు. అందుకే లోకములో నున్న సువార్త ఆగకుండ సాగిపోవుచున్నది. వీరే సువార్త అను పల్లకీకి శూరులైన పరివారమైరి. (యోహాను 16:33 ప్రక. 3:21).

ఖడ్గధారులు:– ఖడ్గమును ధరించినవారు– వాక్యఖడ్గ:– ఎఫెసీ. 6:17 హెబ్రీ. 4:12 ప్రక. 6:4 2:12–16 19:15. ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రమును దాటునపుడు ముందు ఎర్ర సముద్రము వెనుక ఆయుధధారులైన ఐగుప్తీయులు వీరినిచూచి ఇశ్రాయేలీయులు భయపడలు దేవునికి మొఱ్ఱపెట్టిరి. మోషేవారితో భయపడకుడు, ఊరక నిలుచుండు చూడుడు. యెహోవా మీ పక్షముగా యుద్ధము చేయును. ఇప్పుడు మీరు చూచుచున్న ఐగుప్తీయులను ఇకను చూడరు అని వారికి చెప్పి వారిని ధైర్యపరచగా వారు సాగిపోయిరి. దేవుడు మోషేను కర్రచాపమనగా చాపగా ఎర్ర సముద్రము పాయలై ఆరిన నేలను నడచిపోయి ఆవల చేరిరి. మరల కర్ర చాపమనగా మోషే చాపెను. అప్పుడు రెండు భాగములుగానున్న ఆ ఎర్ర సముద్రము కలిసికొనగా ఐగుప్తీయులు చనిపోయిరి. ఆయుధములు లేని ఇశ్రాయేలీయులు వాడలన ఆయుధము దేవుని మాటే. గనుక దేవుని మాటవల్ల ఇశ్రాయేలీయులకు భయము కలిగెను.

ప్రార్థన ఖడ్గము:– నిర్గమ. 17:8–13 ఇశ్రాయేలీయులు శత్రువులైన వారిని గెలుచుటకు మోషే చెతులెత్తగా జయము కలిగినది. చేతులుదించగా అపజయము కలిగెను. చేతులెత్తుట అనగా ప్రార్థించుట ఇక్కడ ప్రార్థనయే ఖడ్గము.

స్తుతి ఖడ్గము:– ఇశ్రాయేలీయులు యెరికో గోడలను కూల్చుటకు యాజకులు బూరలు ఊదగా ప్రజలందరు ఆర్భాటముతో కేకలువేసిరి. అప్పుడు యెరికో గోడలు కూలినవి. వారు జయము పొందకముందే జయము పొందినట్టు బూరలు ఊది కేకలువేసిరి. అదే స్తుతి, ఖడ్గము.

విశ్వాస ఖడ్గము:– షద్రక్కు, మేషక్కు, అబెద్నెగో అను ముగ్గురు బాలురు అగ్ని గుండములో వేయబడలనను, మేము సేవించుచున్న దేవుడు మండుచున్న వేడిమిగల అగ్ని గుండములో నుండి మమ్మును తప్పించి రక్షించును. అట్టి విశ్వాసముతో రాజునకు ప్రత్యుత్తరమిచ్చిరి. అట్లే అగ్ని గుండములో వేయబడలనను వారి విశ్వాసమునుబట్టి అగ్ని వారికేమియు హాని చేయలేదు (దాని. 3:17).

క్రీస్తు ప్రభువు తన శిష్యులకిచ్చినది ఆయన వాక్యమే. ఆయన వాక్యమునందే సర్వశక్తులు, సమస్త కృపావరములు. సమస్త దానములు, దీవెనలు, ఆదరణ, జయము ఆనందములు కలవు. వారు ధరించిన వాక్య ఖడ్గమువలన సర్వలోకమును క్రీస్తుకొరకు సంపాదించిరి. వారి ప్రార్థనవల్ల శత్రువులయొక్క సమస్త యత్నములను కూల్చివేసిరి. అపో॥కార్య. 12:1–10 ప్రభువు సాతానును జయించుటకు వాక్య ఖడ్గమునే వాడిరి. సాతానా పొమ్ము (మత్తయి 4:10). పాపులను, రోగులను, బాధిత పీడితులను, ఆపదలోనున్నవారిని, పేదలైనవారిని, అన్ని విధములైన అవస్థలలో నున్న వారినందరిని తన వాక్కుచేత రక్షించెను (కీర్తన. 107:20). మృతులను బ్రతికించినది ఆయన వాక్యముచేతనే వాక్యమై యున్న ఆయనే శరీరధారిగా వచ్చెను (యోహాను 1:14). ఆయన పేరే వాక్యము (ప్రక. 19:13). ఆయన మాటవలననే సమస్త సృష్టి కలిగెను

(యోహాను 1:2) ఆయన అదృశ్యదేవుడు. (కొలసి. 1:15). వాక్యమైయున్న ఆ దేవుడు ఆయనను వెంబడించిన వారినికూడా వాక్యసంపూర్ణులుగా చేసెను గనుక వారు చేసినలాంటి అద్భుతములు ఎవ్వరును చేయలేదు. వారు విద్యలేని పామరులైనను పారమార్థిక జ్ఞాన సంపన్నులు. వారిద్వారా వచ్చిన వాక్యమే సర్వలోకములో నేటికిని వినబడుచున్నది. లోకాంతము వరకు వినబడుచునే ఉండును. ఖడ్గధారులని పేరుగాంచిన వారికంటే ఈ వాక్య ఖడ్గము ధరించిన వీరు మహా ఉన్నతమైన ధీరులు దేవుని వాక్యము కలిగినవారే ఖడ్గధారులు.

యుద్ధవీరులు:- పాత నిబంధన కాలములో నున్న యుద్ధవీరులు అనేకులు ఉన్నారు. వారిలో శ్రేష్ఠులు దావీదు. ఈయన గొల్యాతును జయించుటకు యుద్ధవీరులు ధరించు యుద్ధ కవచమును ధరించకుండ, దేవుని శక్తి అను యుద్ధాయుధమును ధరించుకొని గొల్యాతును హతము చేసెను. క్రైస్తవ సంఘములోని ధీరులందరు ఆత్మీయమైన యుద్ధా యుధములను ధరించుకొని ఆది సర్పమైన ఆ మహాఘట సర్పమును జయించి సాగిపోవుచున్నారు. ఈ యుద్ధ వీరులు కవచము తేజస్సంబంధమైన యుద్ధోపకరణములు (రోమా 13:12). నీతి ఆయుధములు (2కొరింథి. 6:7). శరీర సంబంధమైనవి కావు గాని దేవునియెదుట దుర్గములను పడద్రోయజాలినంత బలముగలవైయున్నవి (2కొరింథి. 10:4). దేవుడిచ్చు సర్వాంగ కవచమును ధరించినవారు (ఎఫెసీ. 6:13-18). విశ్వాస ప్రేమలను కవచములను, రక్షణ నిరీక్షణయను శిరస్త్రాణములను ధరించిన వారు (1థెస్స. 5:8). ఈ యుద్ధ వీరులు ధరించిన యుద్ధాయుధములను మించినవి లేవు. వీటిని ధరింపజేసిన ఆయన సర్వశక్తుడైన దేవుడే. గనుక జయము వీరిదే. దావీదుకు జయమిచ్చిన దేవుడే ఈ వేళ, రేపు, ఎప్పుడు జయమిచ్చువాడు. బైబిలు గ్రంథమంతటిలో అనేకమైన యుద్ధాయుధములు కలవు. వాటినన్నిటిని దైవజనుడైన దేవదాసు అయ్యగారు "సాతానును ఎదిరించు సూత్రములు" అను పుస్తకమునందు వ్రాసిరి.

"రాత్రి భయముచేత వారు ఖడ్గము ధరించి వచ్చుచున్నారు." ప॥గీ॥ 3:8.

పైన వ్రాయబడిన ప్రకారము వీరు శూరులు, పరాక్రమశాలులు, ఖడ్గధారులు, యుద్ధవీరులు, అయినను రాత్రి భయముచేత వారు ఖడ్గము ధరించి వచ్చుచున్నారు.

రాత్రిభయము:- భూలోకములో సంఘము ఉన్నంతకాలము అనగా ఎన్ని సంవత్సరములైనను అది రాత్రి కాలమే. నీతి సూర్యుడైన ప్రభువు పరమునకు ఎక్కిపోయెను. గనుక ఇది రాత్రికాలము ఈ వధువు సంఘము పరమునకెక్కిపోవు వరకు ఈ లోకము రాత్రికాలము వంటిదే. దేవుడిచ్చిన దివ్యకాంతిని పోగొట్టుకొన్న సైతాను చీకటి శక్తిగలది. దానిచోటు పాతాళమందలి కటిక చీకటిగల బిలము గాన దాని పని జరుగుచున్న స్థలము లోకము. గనుక దాని పని జరుగుచున్న భూలోకముకూడ చీకటి గలదే, గనుక రాత్రి, రాత్రికాలమందు భయము కలుగుట

సహజము. ఎందుకనగా రాత్రికాలమందే భయంకర విషయములు జరుగుచుండును. అట్లే భూలోకమున రాత్రియందు సైతాను పిశాచములు, పాపము, వ్యాధులు, మరణము అనేక హానికరమైనవి ఉన్నవి. గనుక ఎట్టివారైనను భయపడుట సహజమే. గనుక రాత్రి భయముచేత శూరులైనవారు ఖడ్గము ధరించి వచ్చుచున్నారు. అనగా ఈ చీకటిలో చీకటి శక్తులు ఉన్న ఈ స్థలములో వెలుగైయున్న వాక్యఖడ్గము కావలెను. (కీర్తన. 119:105 హెబ్రీ. 4:12) గనుక ఈ వెలుగైయున్న ఖడ్గమును ధరించి వచ్చుచున్నారు.

అసలు రాత్రికాలము 7ఏండ్ల శ్రమకాలము, అప్పుడు పూర్తిగా సాతానుయొక్క పాలనే ఉండును. గనుక అది భయంకర రాత్రికాలము. దానినుండలు తప్పించుకొనుటకే పెండ్లికుమార్తె వాక్యఖడ్గము ధరించికొని సాగుచున్నది. భూలోకమందలి విశ్వాసి ఎంత శక్తిగల భక్తుడైనను ఏదో ఒక విషయములో, ఎక్కడో ఒకచోట పడిపోవును, ఇట్లు పడిపోయిన భక్తులు బైబిలు గ్రంథములోను, సంఘచరిత్రలో, నేటికాల వృత్తాంతములోను అనేకులు. (హెబ్రీ. 4:1-6) (2పేతురు 2:20,21) గనుక భయముండుట సహజమే. అందుకనే అపోస్తులుడైన పౌలు తాను నిలుచు చున్నానని తలంచుకొనువాడు పడకుండునట్లు జాగ్రత్తగా చూచుకొనవలెను అని పలుకుచున్నాడు (1కొరింథి. 10:12). ఓ విశ్వాసీ! ఈ రాత్రికాల భయమునకు భయపడకుము, నీకు భయము కలిగినను వాక్యఖడ్గ సాధనములెన్నోగలవు. సంవత్సరమంతటికి సరిపోవునట్లు 365 భయపడవద్దను వాగ్దానములు నీకు కలవు. నక్షత్రములవలె ప్రకాశించు వేలవేల వాగ్దానములు కలవు. దైవవాక్యము ననుసరించి నీవు చేయు ప్రార్థనలు, నీ కొరకు భూలోకములో భక్తులుచేయు ప్రార్థనలు, దయ్యముల గుంపులను పారదోలు వేలవేల దూత కాపుదల, ప్రభువుయొక్క ప్రార్థనలు, ఆదరింపు పరిశుద్ధాత్మ నడుపుదల, నిన్నెన్నడు విడువనని చెప్పిన తండ్రిలు వాగ్దానములు ఉన్నవి. గనుక భయపడకుము. పాటలు, ప్రార్థన, వాక్య పఠనము, శుభవార్త ప్రకటనలు, కానుకలిచ్చుట, సమర్పణ ఇట్టివన్నియు లోటులేక నీవు చేయుచున్నయెడల నీటు నిలబడగలవు.

ప్రార్థన:- ప్రభువా! నీ మహిమవార్త ప్రకటించుటలో బలాడ్యులైన యుద్ధశూరులవలె మమ్మును సిద్ధపరచుము. నీతో మేఘమెక్కువరకు ఏ విషయములో పడకుండ కాపాడుమని పెండ్లికుమారుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"లెబానోను మ్రానుతో మంచమొకటి సొలొమోను రాజు తనకు చేయించుకొనియున్నాడు." పరమ. 3:9. "దాని స్తంభములు వెండి మయములు, దాని పాదములు స్వర్ణమయములు దాని మెత్తలు ధూమ్రవర్ణ వస్త్రములతో చేయబడెను. ప్రేమను సూచించు విచిత్రమైన కుట్టు పనితో యెరూషలేము కుమార్తెలు దానిలోపలి భాగమునలంకరించిరి." పరమ. 3:10.

ప్రార్థన:- మహిమా స్వరూపియైన తండ్రీ! నీ మహిమ సహవాసము మానవ సంతతికి ఇచ్చి భూలోక సంఘ వధువు నీకు విశ్రాంతి కలిగించు సాధనముగా చేసినావు. ఆ విశ్రాంతి సాధనముగానున్న సంఘ వధువు నీకు ఆనందము కలిగించు

అలంకారములనమర్చి నిన్ను మహిమ పర్చినది. గనుక ఈ మహిమవార్త మా హృదయములలో అలంకారముగా నుండునట్లు మాతో మాట్లాడుమని మహిమ రూపదారియైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

మంచము = రథము రెండు సమానమే. దీనికి ఇంగ్లీషులో రథము అని వ్రాయబడినది. దీనిని సొలొమోను లెబానోను మ్రానుతో చేయించెను. లెబానోను=తెల్లని అనగా లెబానోను పర్వత ప్రాంతము మంచుతో కప్పబడియున్నందున దీనికీపేరు వచ్చినది. ఇక్కడ విస్తారమైన కూప దొరుకును. దాని వనములు సుప్రసిద్ధములు IIరాజులు. 19:23. యెరూషలేమునందలి ఆలయమును, నగరమును కట్టుటకు ఇక్కడనుండి మ్రానులను తెప్పించిరి (1రాజులు 5:6-10). సొలొమోను లెబానోను మ్రానుతో తనకొరకు ఒక మంచమును చేయించుకొనెను. ఇది పుచ్చు పట్టదు. పాడుకాదు, కళతగ్గదు ఇది నకిషీ పనికి వచ్చును. ఇది చాలా శ్రేష్టమైనది. సొలొమోను రాజు పెండ్లి కుమారుడైన ప్రభువు. సొలొమోను చేయించుకొనిన మంచమే లేక రథమే వధువు సంఘము. ఈ సంఘము శక్తిగలది. స్థిరమైన కళ తగ్గనిది. నిత్యము ఒకే రీతిగా నుండునది. లెబానోను మ్రాను ప్రభువు మోసిన సిలువ మ్రానునకు సూచనగా ఉన్నది. ఆదాము హవ్వలు దేవుడు తినవద్దని చెప్పిన పండ్లు తిని దైవాజ్ఞకు దూరమైరి. దేవుడు వారిని దర్శింప వచ్చినపుడు భయపడి చెట్టును ఆశ్రయము చేసికొని దానిచాటున దాగియుండిరి. దేవుని నాశ్రయించువారు పాపమునుబట్టి చెట్టు నాశ్రయించిరి. ఇప్పుడు దేవుడు వారియొద్దకు వచ్చి చెట్టు నాశ్రయము చేసికొనినవారిని మరలా దేవుని ఆశ్రయించుకొను వారినిగా చేయుటకు వారితో మాట్లాడెను ఆది. 3:15. చెట్టును ఆశ్రయించుకొనిన వారి చెట్టును ప్రభువు తన వెనుక వేసికొని వారిని తన ముందుంచుకొని ఆయనే వారికి ఆశ్రయమైనట్టు సిలువపై మరణమొంది దానిని ఋజువుచేసెను. గనుక సర్వజనులకు సిలువవేయబడిన యేసే ఆశ్రయమైయున్నారు.

నాకింత ప్రోత్సాహానందముల్ గల్గుట కేకర్త ఘనమైన హేతువై యుండు - నాకుగల యున్నతకారణమే - నాధుడగును నేను మరియు శ్రీకరంబగునామమేది - సిల్వబడ్డ యేసుక్రీస్తే ॥నాకింత॥ (తెలుగు. క్రై.కీ. 62).

ఆదిమానవునియొద్దకు దేవుడు దినము చల్లనిపూటవచ్చి వారితో సహవాసము చేసెడివారు ఆది. 3:8. ఆ సహవాస స్థితి పాపప్రవేశము తరువాత పోగొట్టుకొనిరి. ఆ సహవాసస్థితిని ప్రభువు రాకమూలన మరలా దయచేసెను. నరులకు దేవునికి కలిగిన ఎడబాపు సిలువ మరణము మూలన తిరిగి కలిగినది. గనుక ఇప్పుడు నరులు దేవునితో సహవాసము కలిగియుండిరి. ఈ సహవాసము చేయు జనమునకే క్రైస్తవ సంఘమని పేరు కలిగినది. క్రీస్తు ప్రభువు మూలన ప్రజలకు శాంతి, సమాధానము కలిగెను. ప్రభువు మూలన కలిగిన విశ్రాంతి కూడి ఇతరులకు శ్రమలో నున్నవారికి విశ్రాంతి నిచ్చునది లూకా. 10:34. గనుకనే ఇది విశ్రాంతి నిచ్చు మంచముగా పోల్చబడినది. బాలలోకము

కరువు, తెగుళ్ళు, కుహములు, యుద్ధములు, భూకంపములు, వరదలు, అపాయము, హానికరమైన విషజంతువులు, విషపురుగులు అనేక అపాయకరమైన వాటితో నిండా యున్నందున ప్రజలకు శాంతిలేదు. ప్రభువునకు ఆయాసమే (నెమ్మదిలేదు) గాని క్రైస్తవ సంఘము చేయు ప్రార్ధనలు, స్తుతులు, పరిచర్య వీటివల్ల ప్రజలకు శాంతి. ఈ శాంతి కలిగించు సంఘముయొద్దకు ప్రభువు వచ్చినందున ఆయనకు శాంతి. అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నాను అనెను (మత్తయి 25:35-40).

ప్రభువు శరీరధారిగా నున్నప్పుడు కపెర్నహూములోను, బేతనియ లోను విశ్రాంతి గృహములు గలవు. ఆయన ఎంత దేవుడైన మన మనిషిగా నున్నారు. గనుక విశ్రాంతి కావలెను. మన విశ్రాంతియే ఆయన విశ్రాంతి సంఘమును, ప్రభువును కలిసి సహవాసముచేసి విశ్రాంతి నొందు మంచము క్రైస్తవ సంఘమే. యేసుప్రభువు ఆయనకు విశ్రాంతి కావలసి వచ్చినప్పుడు ప్రభువు ఈ మంచముమీద పరుండును. ఆ మంచము క్రైస్తవ సంఘము. విశ్వాసియొక్క అంతరంగము దాని స్తంభములు వెండి మయములు.

3:10:- మంచముయొక్క బరువెంతటివి మోయునని స్తంభములు అనగా కాళ్ళు, కాళ్ళలో బలము లేనియెడల నిలిచియుండుట కష్టము గనుక ఎన్ని శోధనలు, ఎన్ని శ్రమలు, ఎన్ని కష్టములున్నను స్థిరముగా నిలిచియుండుటకు ఈ స్తంభములే ఆధారమైనవి. సంఘము చేయు కార్యము లన్నిటిలో జయము కలుగుటకు ఈ బలమే ఆధారము, అందుకనే ఈ సంఘము యెదుట పాతాళపు పునాదులు నిలువనేరవు అని ప్రభువు పలికెను (మత్తయి 16:18). దేవుడు సర్వశక్తిగల దేవుడు గనుక ఆయనకు అసాధ్యమైనది ఏదియులేదు. అట్లే ఆయన కార్యక్రమము చేయు సంఘమునకు అసాధ్యమైనదేదియు లేదు. అట్లే ఆయన కార్యక్రమము చేయు సంఘమునకు అసాధ్యమైనది ఏదియులేదు. క్రైస్తవ సంఘములన్ని చేయుకార్యములన్నియు లోకకార్యములకంటె బలమైనది.

వెండి మయములు:- అనగా పవిత్రములైనవి కీర్తన. 12:6 సంఘముద్వారా జరుగుకార్యములన్నియు శక్తివంతమైనవి, పవిత్రమైనవి.

ఉదా:- ప్రభువు పక్షవాతరోగియొక్క పాపమును పరిహరించి రోగమును స్వస్థపరచుట వలన ప్రభువుయొక్క పవిత్రత, శక్తి కనబడుచున్నది. సంఘమునకుకూడ ఇట్టి శక్తిని పరిశుద్ధతను ప్రభువు దయచేసెను. సంఘ కార్యములన్నిటిలో ఈ రెంటిని చూడగలము. అందుకే ప్రభువు శక్తి పొందువరకు సువార్తకు వెళ్ళవద్దని చెప్పిరి. గనుక వారు పరిశుద్ధాత్మ శక్తిని, పరిశుద్ధాత్మ ఇచ్చు పరిశుద్ధతను కలిగి, వారు సంఘమును స్థాపన చేసిరి. ఈ సంఘములో ఇప్పుడు మనము వ్రాసిన ప్రకారము శక్తియు పరిశుద్ధతయు కనబడుచున్నవి. అందుకే సంఘముయొక్క స్తంభములు వెండి మయములు.

పాదములు:- అనగా నడక, అనగా ప్రవర్తన ప్రభువుయొక్క పాదములు కొలిమిలో పుటము వేయబడి మెరయుచున్న అపరంజితో సమానమైయుండెను (ప్రక. 1:15). ఆయనయొక్క ప్రవర్తన మేలిమి బంగారమంత శ్రేష్టమైనది. ప్రభువు ఈ లోకములో శరీరధారిగా ఉండిన నడచిన నడవడి అంతయు మేలిమి బంగారు మయము. ఆయన నడచిన మార్గమునందే సంఘము నడుచును గనుక సంఘము యొక్క నడవడియు మేలిమి బంగారువంటి, బంగారము వంటిదే. ప్రభువు దేవుడుగా యున్నను, మనిషిగాయున్నను, ఆయన జీవితము మేలిగి బంగారము వంటిదే. ఆయన మాట, క్రియ, సేవ, పరిచర్య, శ్రమ, అవమానము, హింస, సిలువ మరణము, సమాప్తి, పునరుత్థానము అంతయు మేలిమి బంగారము వంటిదే. అట్లే ఆయనను అనుసరించి నడచుచున్న క్రైస్తవ సంఘముయొక్క మాటలు, క్రియలు, సేవ, శ్రమ, అవమానము, తిరస్కారము, మరణము మేలిమి బంగారము. వంటివి సంఘము ఇహమందున్నను పరమందున్నను మేలిమి బంగారమే క్రైస్తవ సంఘమునకు ఎన్ని శ్రమలున్నను, అపరంజికి పోలిన పాదములు గల ప్రభువు పాదములయొద్ద ఉండి ఆనందించు చున్నది. జీవితానుభవము కలిగి సువార్తను ప్రకటించువారి పాదములు ఎంతో సుందరమైనవని ప్రభువు ఆనందించుచుండెను. మంచమైయున్న సంఘములోను ఉన్న ప్రభువును చూచి సంఘము ఆనందించుచున్నది. ఈ మంచమైయున్న ఈ సంఘములోనున్న ప్రభువుయొక్క సుందర రూపమునుచూచి ప్రభువు ఆనందించుచుండెను. (ప్రభువు సంఘములో నా రూపమున్నది గదా అని ప్రభువు సంతోషించుచుండెను).

దాని మెత్తలు:- మంచము లెబానోను మ్రానుతో చేయబడినను, వెండి, బంగారుమయములైన స్తంభములు, పాదములు గలదైనను దానిపై వేయబడు మెత్తలు అనగా పరుపులు వేయబడని యెడల, విశ్రాంతి నొందు వారికి ఏ హాయి నుండదు గను మెత్తలు ఉండవలెను. ఆ మెత్తలు ఆకర్షణీయముగా ఉండవలెను. గనుక వాటికి ధూమ్రవర్ణము (ఒక విధమైన నీలము ఎరుపు కలిసినది) గల వస్త్రముతో చేసిరి. మంచముపై హాయినిచ్చు మెత్తలు అనగా సంఘము ప్రభువునకు చేయు స్తుతులు. ఈ స్తుతులపై ప్రభువు ఆసీనుడగును కీర్తన. 22:3. స్తుతి దేవునికి మహిమ తెచ్చునది. స్తుతి విశ్వాసికి జయమును ఆనందమును ఇచ్చునది. ఇట్టి స్తుతులను మెత్తలతో సంఘమను మంచమును సిద్ధపరచిరి. ప్రభువు తండ్రి చిత్తమును నెరవేర్చుటకు సర్వజనులను పాపము, శాపము, మరణము, నరకమునుండి విమోచించుటకు గాను ప్రభువు సిలువపై బలి అయి తన పావనరక్తమును చిందించెను. ఇది తండ్రికి అంగీకారమైనది (హెబ్రీ. 5:7). అమూల్యమైన రక్తముచేత అనగా నిర్దోషమును, నిష్కళంకము అగు గొఱ్ఱెపిల్లవంటి క్రీస్తురక్తముచేత విమోచింపబడితిరని మీరు ఎరుగుదురు గదా! (1పేతురు 1:18-19). విమోచింపబడినవారి నోట స్తుతి ఉన్నది. ఇశ్రాయేలీయులు ఐగుప్తునుండి తప్పించుకొని ఎఱ్ఱ సముద్రము ఆవలియొద్దున ఎక్కి విమోచనగానము చేసిరి. (నిర్గమ. 15) అట్లే ఏడేండ్ల శ్రమనుండి తప్పించుకొను

పరిశుద్ధుల తెల్లని వస్త్రధారులై ఎవరూ పొడలేని మోషే కీర్తనయు, గొఱ్ఱెపిల్ల కీర్తనయు పొడుచున్నారు (ప్రక. 15:4). స్తోత్రగానము అను మెత్తలు సంఘము అను మంచముపై నున్న స్తోత్రగానము అను మెత్తలు విమోచనా స్థితికి సూచనయైన ధూమ్రవర్ణ వస్త్రములతో అలంకరించుచున్నది. మెత్తలు = స్తోత్ర గానములు ధూమ్రవర్ణములు = విమోచింపబడిన స్థితి. స్తుతించు సమూహములకు వారి గానమే వారికి అలంకారము. ఈ గాన అలంకరణకు వారి విమోచనయే గొప్ప అలంకరణ. అలంకరించుట అనగా చక్కగా అమర్చుట ప్రేమను సూచించు విచిత్రమైన కుట్టుపనితో యెరూషలేము కుమార్తెలు దాని లోపలి భాగమును అలంకరించిరి.

కుట్టుపని:– ప్రభువునకు గల ప్రేమ అనగా ప్రియునికి ప్రియురాలి యెడల గల ప్రేమనుబట్టి తండ్రియొక్క అంతరంగవాసియైన దేవకుమారుడు మనుష్యకుమారుడై దాసుని స్వరూపము ధరించుకొని తనకు తానే రిక్తునిగా చేసుకొని అవమానపరచబడి తీర్పునొంది కొరడాలతో శరీరమంతయు చీల్చబడి, ముండ్లకిరీటమునొంది భారమైన సిలువమోసి, సిలువపై దిగ్గొని ఆర్భాటపు కేకవేసి తన శరీరమను తెరను చించివేసి మరణమొందెను. ప్రభువు ఈ రీతిని శ్రమపడి సంఘముయొక్క పై అలంకరణ కొరకు ఇట్టి పనిని చేసెను. యెరూషలేము కుమార్తెలు అనగా పరలోకపు నూతన యెరూషలేము కొరకు సిద్ధపడుచున్న విశ్వాసులందరు యెరూషలేము కుమార్తెతో వీరు ప్రేమను సూచించు అనగా ప్రభువు ప్రియురాలి కొరకు చూపిన ప్రేమవంటి ప్రేమ ప్రియురాలు చూపవలెను. గనుక ప్రియురాలు ప్రియునికొరకు శ్రమపడుచున్నది. శ్రమపడు పని సంఘము లోపల జరుగుచున్నది. గనుకనే అలంకరణ వచ్చుచున్నది. అనగా వస్త్రమును బాధల అయినా గాయమైనప్పటికిని పైన అలంకరణ అగపడుచున్నది. అట్లే విశ్వాసి మాటిమాటికి తన శరీరమునందు క్రీస్తు కొరకు పడుచున్న శ్రమ తన ఆత్మకు అలంకారమును కలిగించుచున్నది. క్రీస్తునందున్న భక్తుల శ్రమంతా సంఘమునకు అలంకారము. "శ్రమలు ఉపకారం, శ్రమలే హారం. శ్రమలే ఆత్మకు శృంగారం, శ్రమలవల్లనే సకల స్వనీతి సమసిపోవును గాన శ్రమలయందె సంతోషించుము."(తెలుగు క్రైస్తవ కీర్తనలు 63) ఇట్టి అలంకరణ కలిగిన అంతరంగములేక సంఘములో ఉండునది ప్రియుడైన క్రీస్తే. క్రీస్తున్న బాటనే సంఘమున్నది. ఆయన ప్రేమ చూపి పైభాగమున అలంకరించిన సంఘమునందును ప్రియుడే ఉన్నారు. గనుక విశ్వాసియొక్క లేక సంఘముయొక్క పైభాగమునందును లోపలిభాగమునందును ప్రియుడైన ప్రభువుండుటకే ఈ మంచము అను సంఘమును సిద్ధము చేసి అలంకరింపజేసెను. ఇది భూమిమీద నున్న క్రైస్తవ సంఘము. భూమి మీదనున్న క్రైస్తవ సంఘమురేపు పరమందున్న క్రీస్తులోపల ఉండిపోవును (కీర్తన. 45:13,14). క్రీస్తుప్రభువు సంఘము లోపల ఉండును. ప్రియ చదువరీ! నీ అంతరంగ జీవితము మహిమగల ప్రభువునకు అలంకారమైన నివాసముగా ఉండునుగాక!

ప్రార్థన:– ప్రేమాస్వరూపియైన ప్రియ ప్రభువా! నీ ప్రేమవల్ల క్రైస్తవ సంఘమునకు మహిమగల అలంకరణ కలిగినది గనుక నీ ప్రేమను బట్టి మా అంతరంగ జీవితమును నీకు ఆనందము కలిగించు నివాసమై ఉండునట్లు నన్ను

సిద్ధపరచుము. నీవు నాకొరకు పడున శ్రమలో నీ ప్రేమ రూపము కనబడుచున్నది. నేను నీ కొరకు శ్రమపడు నీయందు నాకు గల ప్రేమ రూపమును కనబరచు దీవెన దయచేయుమని వధువు సంఘమునకు విచిత్ర రూపమునిచ్చిన విభుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

మంచము లెబానోను మ్రాను = సిలువ మ్రానువంటిది. అనగా పొడుకానిది, బలముగలది. అట్లే క్రైస్తవ సంఘ విశ్వాసము ప్రభువునందు పొడుకాని బలమైనది.

వెండి = పరిశుద్ధ జీవితమును చూపుచున్నది.

దాని స్తంభములు =సిద్ధముగా నిలిచియుండుటకు, పరిశుద్ధ జీవితముగల సంఘము స్థిరముగా నిలిచికనబడును.

పాదములు = ప్రభువు నడవడి. బంగారువంటి మంచి ప్రవర్తనను మంచి సువార్త సేవను చూపునది ఇట్టిస్థితిగల సంఘము.

మెత్తలు = ప్రభువుపై ప్రేమగల అంతరంగములు.

వస్త్రములు = యెషయా. 61:3 అనేక రకములైన స్తుతులతో అలంకరింపబడిన స్తుతి వస్త్రము.

ఎరుపు – నీలము – ధూమ్రవర్ణము = ఎరుపు = ప్రభువు రక్తము వలన కలిగిన విమోచన. ఆ రక్తమువలన పెండ్లికుమార్తె యొక్క అనుభవరూపము చూపును.

నీలము = దేవుని దివ్యలక్షణ రూపము చూపును.

లోహపు కుట్టు పని= ప్రియురాలు ప్రియునికొరకు అనుభవించిన ప్రేమవల్ల కలిగిన అనుభవ అలంకరణ.

బంగారు బుట్టా పని = కీర్తన 45:17. ఇట్టి స్థితులన్నిటినిచూపు సంఘమును మంచమువలన ప్రియుడైన ప్రభువునకెంత విశ్రాంతి, సంతోషము.

“సీయోను కుమార్తెలారా! వెంచేయుడి. కిరీటము ధరించిన సొలొమోను రాజును చూడుడి. వివాహ దినమున అతని తల్లి అతనికి పెట్టిన కిరీటము చూడుడి. ఆ దినము అతనికి బహు సంతోషకరము.” పరమ. 3:11.

ప్రార్థన:– మహామహిమగల రారాజువైన తండ్రీ! నీ రాజ వంశములో మేమందరము చేరి రాజులును, యాజకులమై నీతో పరిపాలకులై యుండుటకు మమ్మును సిద్ధపరచు నీ మహిమ వార్త మాకందించుమని రారాజైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ అధ్యాయ ప్రారంభములో ప్రియురాలు నిద్రావస్థలో నున్నది. నిద్రనుండి మేల్కొని సిద్ధపడి అనేక మహిమ కార్యములను కనబరచి, ఈ వచనమునందు

కిరీటము దొరించిన రాజును దర్శింప వెళ్ళుచున్నది. తన వివాహ దినమందు కిరీటము దొరించిన రాజును దర్శింపవెళ్ళుచు సీయోను కుమార్తెలారా! వేంచేయుడని పిలుచున్నది.

సీయోను కుమార్తెలు:- యెరూషలేము, సీయోను అను రెండుపేర్లు ఒక యెరూషలేమునకే చెందును. పట్టణమంతయు యెరూషలేమే గాని, రాజభవనమునకు సమీపముననున్న రాజవంశస్థులు నివసించుభాగము సీయోనని పిలువబడుచున్నది. అందుకని యెరూషలేము కుమార్తెలు సీయోను కుమార్తెలు అని పరమగీతమునందు వాడెను. యెరూషలేము వాస్తవ్యులందరు యెరూషలేము కుమార్తెలు. సీయోను వాస్తవ్యులందరు సీయోను కుమార్తెలు యెరూషలేము కుమార్తెలు రక్షణ అంతస్థు గలవారు. గనుక ప్రభువు రాకకు సంతోషింతురు. సీయోను కుమార్తెలు రాకడ అంతస్థుగల వధువు గనుక బహుగా సంతోషింతురని (జెఖర్యా. 9:9) నందు చూడగలము. (మత్త. 21:15)నందు సీయోను కుమారి ఉన్నది. ఒకే పట్టణమైన యెరూషలేమునందు ఈ రెండు రకములుగల అంతస్థులు గల కుమార్తెలున్నట్లు, క్రైస్తవ సంఘమునందును నిరీక్షణాంతస్థు గల కన్యకలు. రాకడంతస్థుగల పెండ్లికుమార్తె కొరకున్న కన్యకలు, కలరని తెలియుచున్నది. అందుకని సీయోను కుమార్తెలారా! వేంచేయుడని పిలుపు వినబడుచున్నది. అనగా యెరూషలేము కుమార్తెలును సీయోను కుమార్తెలును కిరీటము దొరించిన యేసును చూచుటకై ఆదికాండము నుండి మలాకీ వరకున్న వారలారా! బయటకు రండి. 4 సువార్తలలో కిరీటధారియైన యేసును అని శ్రమలపై జయము నొందిన యేసును చూచుటకు మీ స్వంత అభిప్రాయములను విడిచి చూచుటకు బయటికిరండని పిలుచు చున్నారు. ఈ పిలుపు రెండవ రాకకొరకు సిద్ధపడిన వధువు సంఘమని సీయోను కుమార్తెలకొరకు ఉన్నట్లు తెలియుచున్నది. కిరీటము దొరించిన రాజు నొద్దకు వచ్చుటకు వీరే తగినవారు. *ఓ ప్రియ విశ్వాసీ! నీవు రక్షణకు సిద్ధపడుచున్నావా? రాకకొరకు సిద్ధపడుచున్నావా? నీ పిలుపేమి?*

కిరీటము దొరించిన సొలొమోను రాజును చూడుడి:- సొలొమోను రాజు మన ప్రభువైన క్రీస్తు రాజునకు ముంగుర్తుగా ఉన్నారు.

కిరీటము దొరించుట:- క్రీస్తుప్రభువునకు అనేక కిరీటములు గలవు. (ప్రక. 19:12) ప్రభువు శరీరధారిగా నున్న కాలములో యేసు ప్రభువు బాప్తిస్మము పొందినపుడు తండ్రి చూచి, పాపాత్ములు పొందు బాప్తిస్మము పొంది లోకమును జయించినావని ఈయన నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేను ఆనందించుచున్నాను అని తండ్రి పలికెను (మత్తయి 3:17). ఇట్లు పలుకుటవలన తండ్రి కుమారుని ఘనపరచెను. అది ఆయనకు కిరీటము. ఇది తండ్రి వేసిన కిరీటము. అట్లే రూపాంతరము పొందినప్పుడు మరలా కిరీటము వేసెను (మత్తయి 17:5). యూదుల సంఘము యేసుప్రభువునకు ముండ్ల కిరీటము వేసిరి. గాని పాపాత్ముల రక్షణార్థమై ఆయన ముండ్ల కిరీటము మహిమ కిరీటముగా మార్చబడెను. విశ్వాసులు

శ్రమాలలో జయించుచు, స్తుతించుచు, ప్రభువునకు కిరీటము వేయుదురు. మొదట రాకడ మొదలు రెండవ రాకడ వరకు విశ్వాసులు ఎన్ని మారులు శోధనలను జయింతురో అన్నిమారులు ప్రభువునకు కిరీటము వేసినట్టే. మనము జయించునపుడు ప్రభువు మనకు వేస్తే నా జయమంతా నీవల్లనే ప్రభువా! మాకెందుకు ప్రభువా! నీవే ఆ కిరీటమును పొందుమని అందుము గాని ప్రభువు తీసికొనరు. సిలువమీద పెండ్లికుమార్తెకు రావలసిన అవమానములు భరించెను. అప్పుడాయనకు కిరీటము వేయబడలేదు. అప్పుడు ముండ్ల కిరీటము మహిమ కిరీటముగా మార్చెను. ప్రభువునకు యూదులు వేసిన కిరీటము ఆయనకు అవమానము, అపజయము అని తలంచి వేసిరి గాని ప్రభువునకు జయమును, మహిమయు తెచ్చిన కిరీటము (మత్తయి 27:29). యూదుల రాజైన ప్రభువునకు వేసిన కిరీటమును యూదులు, ఇతరులు అనేకులు చూచిరి. ఇప్పుడును చూచుచునే ఉన్నారు. ఎవరైన ముండ్ల కిరీటమును ధరించిన ప్రభువును వారి ప్రత్యక్షతతో చూచిన యెడల వారిలోను, వారి కుటుంబములోను, వారి సంఘములోను, ఏదో ఒక లోపమున్నదని తెలియుచున్నది. మరణావస్థలో నున్న ఒక పెద్దరిగారికి ప్రభువు ముండ్ల కిరీటముతో కనబడుచున్నారు. ఆ సంగతి దేవదాసు అయ్యగారికి చెప్పగా: ఆయనలో ఇంకా కొన్ని లోపములున్నవి వానిని సవరించుకొనుటకు ముండ్ల కిరీటధారిగా కనబడుచున్నారని చెప్పిరి. ప్రభువు రెండవ రాకడలో పెండ్లి కుమారుడుగా మధ్యాకాశములోనికి వచ్చును. అప్పుడు పెండ్లికుమార్తె ఆయనను కలిసికొనును (1థెస్స. 4:16-18). ఇప్పుడు ఇదిగో పెండ్లి కుమారుడు వచ్చుచున్నాడని వినబడు సమయము (మత్తయి 25:6) సిద్ధపడలేనివారు పెండ్లికుమారునితో వెళ్ళిపోవుదురు.

ప్రియ చదువరీ! పెండ్లికుమారుడైన ప్రభువును కలిసికొనుటకు నీవు సిద్ధపడుచున్నావా? పరమునకు వెళ్ళిన పెండ్లి కుమారుడైన ప్రభువు రారాజుగా భూమిమీద నున్న యెరూషలేమునకు వచ్చి వెయ్యేండ్లు పరిపాలన చేయును. అప్పుడు అందరు ఆయనను చూతురు.

వివాహదినమున అతనితల్లి అతనికి పెట్టిన కిరీటము చూడుడు:- మన ప్రభువైన క్రీస్తు రాజుగారి పెండ్లికి కిరీటముపెట్టుట అనగా నేమి? క్రీస్తుప్రభువు ఆయన శరీరధారిగా ఇప్పుడు పెండ్లిచేసికొనవలెను. కారణమేమనగా ఆయన మానవత్వమునకు, దైవత్వమునకు సరిపడలేన కన్యక భూమిపై లేనందున ఆయన పెండ్లిచేసికొనలేదు. కాని పరలోక మందున్న తండ్రి తన జనతైక కుమారుని పెండ్లి చేయుటకు పెండ్లికార్డు ఎప్పుడో తాకియున్నారు. పరలోక వాసియైన దేవుని అద్వితీయ కుమారుడైన క్రీస్తుప్రభువు అను పెండ్లికుమారునికి, భూలోకమందు జన్మించిన క్రీస్తు సంఘమందుగల పెండ్లికుమార్తె అను వధువు సంఘమునకు మధ్యాకాశములో మనము అనుకొనని ఘడియయందు వివాహము జరుగును. ఆ వివాహము కొరకు పరలోకము, భూలోకము, దూతలు ఎదురు చూచుచున్నారు. ఎవరికీ తెలియని ఘడియలో జరుగును

గనుక అందరూ ఎప్పుడూ సిద్ధముగానే ఉండవలెను. దేవుడు ఆదామునకు గాఢనిద్ర కలుగజేసి కత్తి, నొప్పి, మచ్చ లేకుండా రక్తము కారకుండా ఆపరేషన్ చేసి ఎముక మాంసము తీసి వాటితో హవ్వను కలుగజేసి ఆదామునకిచ్చెను. నరునిలోనుండి తీయబడినది నారి ఇది నాదే అని ఆదాము హవ్వను హత్తుకొనెను. ఆ దినమే ఆదాముయొక్క వివాహదినము. అట్లే ప్రభువు వివాహ దినము. ఆయన సిలువపై శ్రమపడి ఆయన రక్తమునిచ్చి లోకములో ప్రభువు తన సంఘమును సిద్ధపరచెను. లోకములో వధువు సంఘము సిద్ధపడుటకు అవసరమైనంత సిలువ వేయబడిన ప్రభువు ఆ దినమంతా ఇచ్చివేసెను. సిలువ మరణ సమయమునుండి, మధ్యాకాశములో సంఘమును కలిసికొనువరకు ఉన్న సమయమే ప్రభువుయొక్క పెండ్లిరోజు.

ఆయన తల్లి:- ఆయన తల్లి మరియ అయితే ఆమె ప్రభువుకు కిరీటము పెట్టినట్లు ఎక్కడను లేదు కాని ప్రభువునకు కిరీటము పెట్టినవారు యూదామత సంఘము (మత్తయి 27:29). దేవుడు నరుడుగా రావలసి వచ్చినప్పుడు ఆయన అబ్రాహాము సంతానమును ఏర్పరచుకొని ఆ సంతతిలోనుండి ప్రభువు వచ్చుటకు దానిని సిద్ధపరచెను. ఆ యూదా సంతతినుండి ప్రభువు వచ్చినందున ఆ సంతతి ప్రభువునకు తల్లియైనది (రోమా. 9:5). గనుక సిలువ మరణ సమయమందు వీరు ముండ్ల కిరీటమును పెట్టిరి. అదే తల్లి కిరీటమును పెట్టుట, ఆ దినము ప్రభువు తన రూపముగల సంఘమును కలిగియుండుటకు తన ప్రాణమును పెట్టెను. అనగా ఆదామునుండి ఆదామువంటి రూపముగల హవ్వను చేసినట్లు రెండవ ఆదామైన క్రీస్తునుండి హవ్వవంటి సంఘము వచ్చినది. గనుక మొదటి ఆదాము పెండ్లి, ఆదామునుండి హవ్వతీయబడిన రోజు. ఇక్కడ క్రీస్తు ప్రభువు సిలువ దినమందే సంఘము వచ్చినది. ఇదే పెండ్లి దినము. పై భాగములో కిరీటము ధరించిన రాజును చూడుడి అని ఉన్నది. మహిమ కిరీటము ధరించిన రాజును చూడుడి అని ఉన్నది. మహిమ కిరీటము ధరించిన రాజును చూచుట ఇక్కడ కిరీటమును చూచుట ఇది ముండ్ల కిరీటము. ఈ ముండ్ల కిరీటమును చూచువారే ధ్యానించువారు. రేపు మహిమ కిరీటధారియైన క్రీస్తును చూడగలరు. ముండ్ల కిరీటము లేనియెడల మహిమ కిరీటధారియైన రాజును చూడలేము. ప్రభువునకు ముండ్ల కిరీటము లేనియెడల వధువు సంఘమునకు అక్షయ కిరీటము (1కొరింథి. 9:25), నీతి కిరీటము (2తిమోతి. 4:8), జీవకిరీటము (యాకోబు 1:12), (ప్రకటన 2:10), మహిమ కిరీటము (1పేతురు 5:4).

ఆ దినము అతనికి బహు సంతోషకరము:- దేవుడు ప్రతి దిన సృష్టినిచేసి అది బాగుగావున్నట్లు చూచి సంతోషించెను. చివరి దిన సృష్టిని చేసి దానిని చూచి అది మిక్కిలి బాగుగా ఉన్నదని బహుగా సంతోషించెను (ఆది. 1:31). అవ్వను సృజించిన తరువాత వారు ఏలికలైరి (ఆది. 1:28). ఆదాము ప్రతిదానికి పేర్లు పెట్టినపుడు సంతోషించెను (ఆది. 2:19-20) గాని అవ్వను సృజించినప్పుడు ఆదామునకు బహు సంతోషకరము (ఆది. 2:23). అట్లే దేవమానవుడైన క్రీస్తుప్రభువు

లోకములో మానవ రక్షణార్థమై సమస్త కార్యములు చేసెను. పాపులకు పాపపరిహారము, రోగులకు స్వస్థత, బాధిత పీడితులకు విముక్తి, ఆపదలోనున్న వారికి విడుదల, ఆకలిగొన్నవారికి ఆహారము, మృతులకు జీవము దయచేసినందున ఆయనకు సంతోషమే కాని మానవులకిది సంపూర్ణ రక్షణకాదు. ఆయన సిలువ మరణము నొందినందున సంపూర్ణ రక్షణ కలిగినది. ఈ కార్యమువలన ప్రభువునకు బహు సంతోషము. కనుకనే తనకు తానే సిలువకు అప్పగించుకొనెను. మరణమువలన మనుష్యులు కీడును తలంచుచున్నారుగాని ప్రభువుయొక్క మరణమువల్ల కలిగే మహిమ ప్రభువుకు తెలియును (మత్తయి 16:21-23). మానవులకు తెలియదు గనుకనే యూదులు ఆయనను సిలువవేసి చంపిరి. ఆయన మరణమునొంది మరణమును జయించి తిరిగి లేచినందున సాతానువల్ల వచ్చిన మరణములన్నిటిని చంపివేసి ఆయన సజీవుడాయెను. గనుక ఆయననుబట్టి అందరును సజీవులే. అందుకనే ఆ దినము ఆయనకు బహుసంతోషకరమైన దినము.

ఏడు మాటలు పలికి ఏడు దినములు సృష్టిని చేసిన దేవుడే సిలువపై దేవనరుడుగా నుండి ఏడు మాటలు పలికి సృష్టిని పరిశుద్ధ సృష్టిగా మార్చెను (2కొరింథి. 5:17).

1) ప్రభువు సిలువపై లోకముయొక్క పాప శిక్ష భరించి, సహించి క్షమించెను. ప్రభువు తెచ్చిన పాపక్షమనందుకొనిన సృష్టిని, సిలువపైనుండి చూచుట బహు సంతోషకరము.

2) పాపి మారి పరమందు నుండుట (లూకా. 23:43). వధువు సంఘము ప్రభువుతో నుండుట సిలువపై ప్రభువుండి చూచుట బహు సంతోషము.

3) తల్లికి ఆదరణ (యోహాను 19:26,27). ఆయన జన్మనుబట్టి యూదులు సర్వసృష్టి ఆయనకు తల్లి, ప్రభువు, పిల్లలు వెయ్యి సంవత్సరములు పాలించుటవలన సృష్టికి కలిగిన శాంతిని సిలువపై ప్రభువు చూచుట ఆయనకు సంతోషకరము.

4) సిలువపై దేవుని చేతినుండి విడువబడిన ప్రభువు పాపమును బట్టి దేవునిచేతినుండి తొలగిన మానవులను సిలువపై దేవుని హస్తమునకు అందించుట ప్రభువునకు బహు సంతోషకరము.

5) ఎన్నికజనుల ద్వేషమును ఎండకు, వారు బాధించిన బాధయను ఎండకు, సృష్టిలోని ఎండకు ప్రభువు సిలువపై దప్పిక గాని నరకాగ్నిలో దాహము గొన్నవారిని తప్పించినవారి దాహమును తీర్చిన ప్రభువునకు బహు సంతోషకరము (యోహాను 19:28).

6) సమస్త శిక్ష సిలువపై ప్రభువు భరించి సమస్త మహిమ ఈవులను మానవులకు (వధువు సంఘమునకు) సంపాదించిన ప్రభువు సమాప్తమని పలుకుట ప్రభువునకు బహు సంతోషకరము (యోహాను 19:30).

7) సిలువపై ప్రభువు తండ్రి చేతికి తన ఆత్మను ఒప్పగించుట వలన ప్రజలందరు క్రీస్తు ప్రభువుతో దేవునిలో నివాసులైయున్నట్టు సిలువపై చూచుట ప్రభువునకు బహు సంతోషకరము (లూకా. 23:46).

8) ప్రభువు సిలువ వేయబడిన దినమందు పై ఈవులన్నిటిని ప్రభువు వధువుకొరకు సంపాదించినందున ఆ దినము ఆయనకు బహు సంతోషకరము.

ప్రియ విశ్వాసీ! మహిమ రాజైన క్రీస్తు ప్రభువును కలిసికొను దీవెన నీకు కలుగును గాక!

ప్రార్థన:– మహిమగల ప్రభువా! నీ రాకకొరకు సిద్ధపడు సీయోను కన్యకు వరుస దయచేయుము. మా జీవితములో నీకు మహిమ కిరీటము వేయువారినిగా సిద్ధపరచుము. నీ మహిమ రాకడలో కలిసికొను స్థితిని మాకందించుము. నీవు మాకు దయచేయు సమస్తమును చూచి నిన్ను స్తుతించు ఆనందస్థితిని దయచేయుమని పెండ్లికుమారుడుగా రానైయున్న క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

4వ అధ్యాయము

ఉపోద్ఘాతము:– 1వ అధ్యాయమునందు ప్రియురాలు ప్రియుడు నన్ను నోటి ముద్దులతో ముద్దుపెట్టుకొనునని ప్రియునియొక్క గాఢమైన ప్రేమను గూర్చి పలుకుచు ప్రియుని ప్రేమ ద్రాక్షారస మాధుర్యముకన్న, మాధుర్యముగలదని పాడుచున్నది. ప్రియుని నామ పరిమళము మహిమ గలదని పలుకుచున్నది. ప్రియుని ప్రేమ నెరిగిన ప్రియురాలు శ్రమవల్ల నలుపుగా పైకికనబడినను నేను ఆత్మీయానుభవములో సౌందర్యవంతురాలని పలుకుచుండెను. ప్రియుని మందమేతనెరిగిన ప్రియురాలు, ప్రియునివలన అలంకరణగలదై ప్రియునితో కొనియాడబడుచున్నది. చివరకు ప్రియుని యొక్క సహవాసపు చోటు పచ్చనిదని పలుకుచున్నది. 2వ అధ్యాయమునందు ప్రియుని సహవాసకాంతి వలన ప్రియుని రూపలక్షణములుగల షారోను పుష్పమై స్త్రీలందరిలో శ్రేష్టమైన వల్లీ పద్మముగా కనబడుచు, ఆనందముతో ప్రియుని సహవాసమందుగల మధురస్థితిని తెలుపుచున్నది. ప్రియుని ప్రేమ ధ్వజమును కలిగి ప్రేమాతిశయముతో మూర్ఛిల్లి ప్రియురాలి ప్రేమకు ఇష్టమయ్యే వరకు సహవాసముకలదై ప్రియునిరాక స్వరమును వినుచున్నది. ప్రియుని సహవాసము వలన కలిగిన ఫలితమును వెల్లడి చేయుచున్నది. తుదకు ప్రియుడు నేను ఒక్కటైయున్నామని పలుకుచున్నది. ఇట్టిస్థితిగల ప్రియురాలు 3వ అధ్యాయమునందు మందస్థితిగలదై, ప్రేమయందు చల్లారి మరలా ప్రయాసపడి, ప్రియుని ప్రేమలో పరిపూర్ణమై, ప్రియునిచూచి, ప్రియుని విడిచిపెట్టక పట్టుకొని అందరకు ప్రియుని చూపినది. ప్రియునివలన కలిగిన వైభవరూపమును కనబరచుచు ప్రియునికి హాయినిచ్చు మంచమై ప్రియుని పెండ్లివార్తను అందించు పల్లకి అయినది. ఈ రాజైన పెండ్లికుమారుని ధ్యానించి రాజవంశపు సీయోను కుమార్తెగా మార్చబడినది.

అందుచేతనే నాల్గవ అధ్యాయములో ప్రియుడు ప్రియురాలి యొక్క రూపమును వర్ణించుచు కొనియాడుచుండెను.

"నా ప్రియురాలా నీవు సుందరివి, నీవు సుందరివి. నీ ముసుగుగుండ నీ కన్నులు గువ్వకన్నులవలె కనబడుచున్నవి. నీ తల వెంట్రుకలు గిలాదు పర్వతము మీది మేకలమందను పోలియున్నవి." పరమ. 4:1.

ప్రార్థన:- ప్రియుడవైన ప్రభువా! నీ ప్రియురాలైన సంఘ వధువుతో వేల సంవత్సరములనుండి మాట్లాడుచున్నందువల్ల కలిగిన మహిమనుండి అధిక మహిమకు వెళ్ళుచున్న వధువుసంఘ రూపమెట్టిదో మాకు తెలుపుటకు మాతో మాటలాడుమని మహిమ సుందరుడైన యేసు నామమున వేడుకొనుచున్నాము. ఆమేన్.

ఈ నాల్గవ అధ్యాయమంతటిలో ప్రియుడు ప్రియురాలిని గూర్చి పలికిన పలుకులు మహిమోన్నతస్థితిని బయలుపరచు మాటలుగా కనబడుచున్నవి.

1. నా ప్రియురాలా:- అని ప్రియుడు ప్రియురాలిని ఘనపరచు చున్నట్లు ఈ మాటవలన తెలియుచున్నది. ప్రియురాలు కూడ ప్రియుని ఘనపరచుచునే ఉన్నది. ప్రియురాలు ప్రియునియొక్క పావన రక్తముతో శుద్ధియైన తరువాత నేను పాపిని అనుట ప్రియునికి ఇష్టములేదు. గనుక పాపపు దుస్థితి, తలంపులోనికి సహితము రాకుండా చూచుకొన్న ప్రియురాలే ప్రియుని ఘనపరచునది.

2. నీవు సుందరివి, నీవు సుందరివి:- ఈ మాటలే ప్రియుడు ప్రియురాలితో ప॥గీ॥ 1:15నందు పలికినట్లు చూడగలము. అక్కడ వ్రాసిన భావమే ఇక్కడను సరిపోవును. అక్కడ పలికిన ప్రియుడు ఇక్కడ పలుకుటకు కారణమేమి? ప్రియురాలియొక్క స్వరూప సౌందర్యమంతయు వర్ణించు చున్నారు. గనుక ప్రియురాలిని చూడగానే ప్రియునికి ప్రియురాలియొక్క పరిశుద్ధమైన పరిపూర్ణ సౌందర్యము ఇహజీవితములోను పరలోక జీవితములోను పరిశుద్ధురాలుగానే కనబడుచున్నందున నీవు సుందరివి అని పలికెను. ఇట్లు రెండు మారులు పలుకుటలో ప్రియురాలి సుందరత నిశ్చయమైనట్లు తెలియుచున్నది.

3. ముసుకు:- సిరియా, పాలస్తీనా, ఐగుప్తు దేశములలోని స్త్రీలు తమ ఇండ్లలోనుండి బయటకు వెళ్ళునప్పుడు ముసుగువేసికొందురు. ఈ ముసుగు వారి గౌరవస్థితిని తెలియజేయుచున్నది. ముఖ్యముగా ప్రదానము చేయబడిన పెండ్లికుమార్తెలు తమకు భర్తలు కాబోవు వారియెదుట తమ ముఖములు కనబడకుండునట్లు ముసుకు వేసికొందురు ఆది. 24:64. క్రైస్తవ వివాహమునకు సిద్ధపడిన వధువు వస్త్రములను, ఆభరణములను అలంకరించుకొని పైన ముసుగువేసికొనును. ఈ ముసుకు పెండ్లికుమార్తె యొక్క అలంకరణను, గౌరవమును,

అధికారమును కనబరచుచున్నది. పైన చెప్పబడినట్లే ఈ వచనమునందు వధువుగా సిద్ధపడిన పెండ్లికుమార్తెకు ముసుకున్నట్లు చూచుచున్నాము. ఈ ముసుకు పెండ్లికుమారుడైన క్రీస్తు ప్రభువునకు, వధువు సంఘముయొక్క అధికారమును, గౌరవమును, అలంకరణను చూపుచున్నది. గువ్వకు స్వభావ సిద్ధమైన ముక్కు, పరిశుద్ధస్థితిని చూపు కన్నులు ఉన్నందున ఎట్లు పక్షులలో గౌరవస్థితి కలిగియున్నదో అట్లే పెండ్లికుమార్తెకు గౌరవస్థితిగల ముసుకుగలదు. సంఘమునకు అన్ని భాగ్యములిచ్చి ఆభరణములచే అలంకరింపజేసి మహా ఉన్నత స్థితిగల గౌరవస్థితికి తెచ్చినను, ముసుకులేని యెడల కొరతగలదిగానే యుండును. గాని ముసుకు పరిపూర్ణ గౌరవముగల రూపమునకు తెచ్చును. ఉదా: రిబ్కా అన్ని ఆభరణములను, వస్త్రములను వేసికొని ఇస్సాకు నొద్దకు తెచ్చినపుడు సౌందర్యముగల పెండ్లికుమార్తెయే గాని, ఇస్సాకును చూచి ముసుకు వేసికొనినపుడు పూర్ణ సౌందర్యముగల పెండ్లికుమార్తె అయినది. గనుక ఇస్సాకు శారా గుడారములోనికి తీసికొనివెళ్ళెను. గాన పెండ్లి కుమార్తెను పరిపూర్ణ పెండ్లికుమార్తెగా చూపునది ముసుకు.

ప్రియుడు ప్రియురాలి యొక్క ముసుకుగుండా ప్రియురాలి కన్నులు చూచుచుండెను. ప్రియురాలును ముసుకుగుండ ప్రియుని చూచుచుండెను. పరిపూర్ణ సౌందర్యస్థితినిచ్చిన ముసుకుగుండా వధువు యొక్క సర్వావయవములను చూచుచు వాటియొక్క పరిశుద్ధతను వర్ణించుచుండెను.

4. కన్నులు:– ఒకరినొకరు చూచుకొనునపుడు మొదట కనబడునవి కన్నులే. గనుక ప్రభువు ముందుగా ప్రియురాలి కన్నులను చూచుచుండెను.

"నీ కన్నులు గువ్వకన్నులవలె కనబడుచున్నవి."

బైబిలునందు గువ్వ, పావురము, పరిశుద్ధతను తెలుపుచున్నవి. గనుక ఈ కన్నులు గువ్వయొక్క పరిశుద్ధతను కనబరచుచున్నవి. ప్రభువు గువ్వ రూపముగల వధువు పరిశుద్ధాత్మ తండ్రి రూపములోనికి వచ్చినందున గువ్వకు పోల్చిరి. గువ్వ సృష్టిలో హానిలేని, నమ్రతగల పైచూపు గలిగిన పవిత్రమైనది. అందుచేత ప్రియుడైన ప్రభువు ప్రియురాలైన వధువు సంఘ కన్నులు అట్టివే అని ఎరిగి, గువ్వ కన్నులకు పోల్చి పలికెను.

ఏక దృష్టి కలిగి సృష్టిలోను దేవుని మహిమను చూడగల ధ్యాన కన్నులు (దావీదు), దేవుని దివ్య జ్ఞానమును చూడగల జ్ఞాన కన్నులు (సొలోమోను), నిరీక్షించువాటియొక్క నిజ స్వరూపమును చూడగల విశ్వాస కన్నులు (పౌలు), దేవుని స్వరూపమును నిదానించి చూడగల ఆత్మకన్నులు (మోషే, యోహాను) కలిగినదే సంఘము.

నేటికాలములో ఇట్టి అనుభవ కన్నులను సంపాదన చేసికొను నిమిత్తమే దేవుడు బైబిలు మిషనును బైలుపరచెను.

5. తలవెంట్రుకలు:- కన్నులను వర్ణించిన ప్రియుడు, ప్రియురాలి తలవెంట్రుకలు గిలాదు పర్వతముమీద మేకల మందలను పోలియున్నవని వర్ణించుచుండెను. గిలాదు పర్వతము సముద్రతీరమునకు రెండువేల అడుగుల ఎత్తున నున్నది. ఇక్కడ మేత విస్తారము గనుక మేకల మందలు విస్తారముగా నుండును.

ప॥గీ॥ 4:1 6:5. ఈ గిలాదు పర్వతము పాలస్తీనాలో ఉన్నది. దీని ప్రాముఖ్యత బైబిలు అంతటిలో కనబడుచున్నది. ప్రియురాలి వెంట్రుకలు మేకల మందలకు పోల్చుటకు మేకల వెంట్రుకలు నల్లనివి, చక్కనివి, ప్రియుడైన ప్రభువుయొక్క తలవెంట్రుకలు నల్లగానుండలు నొక్కులు నొక్కులుగానున్నవి ప॥గీ॥ 5:11. ఇవి ప్రియునియొక్క సుందరస్థితిని తెలుపుచున్నవి. అట్లే ప్రియురాలి యొక్క తలవెంట్రుకలు ప్రియునియొక్క తలవెంట్రుకలవలె నల్లగాను, నొక్కులు నొక్కులుగాను నున్నవని తెలుపుటకు ప్రియురాలి తల వెంట్రుకలు ఎత్తు పల్లములు గల గిలాదు పర్వతమందలి మేకల మందను పోలియున్నవని పలికెను. మానవుని తల వెంట్రుకలు లెక్కింపబడల యున్నవి. ఆయన సెలవు లేనిదే ఒకటైనను రాలదు. మత్తయి 10:29,30. అనగా వధువు సంఘముయొక్క తల వెంట్రుకలు కాపుదలగలవి. ఈ సంఘము పడిపోదు. శరీర వెంట్రుకలే విలువగలవి, అయిన ఆత్మీయ వెంట్రుకలు సూర్యకిరణములవలెనుండును. మేకల మందల నివాసము ఎత్తైన గిలాదు పర్వతము, అట్లే వధువు సంఘ నివాసము మోక్షమందు ఉన్నతమైన నూతన యెరూషలేము, మంద అనగా అనేకము అట్లే ఈ పెండ్లి కుమార్తెయొక్క అంతస్థులో అనేకులుందురు. గిలాదు పర్వతము మీద మేకల మందలు ఎక్కుచు దిగుచు ఉన్నప్పుడు క్రిందినుండల పైవరకు అంతస్థులుగా కనబడును. అలాగే ఉన్నతమైన నూతన యెరూషలేము నందున్న వధువు సంఘములోను రకరకములైన అంతస్థులు గలవారుగా ఉందురు. వధువు సంఘ శిరస్త్రాణము (కిరీటము) 12 నక్షత్రములు, 12 గుంపులు. ప్రక. 12:1 అని తెలుపుటకే తల వెంట్రుకలు గిలాదు పర్వతము మీద మేకల మందను పోలియున్నవని వ్రాసిరి.

ప్రార్థన:- ప్రియప్రభువా! నీవు ఏ సుందరకళ సంఘ వధువున కిచ్చుటకు వచ్చినావో అట్టి సుందరకళ మాకును దయచేయుమని త్వరగా వచ్చుచున్న మహిమ రూపియైన యేసునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నీ పలువరుస కత్తెర వేయబడలనవియు కడుగబడల అప్పుడే పైకి వచ్చినవియునై జోడు జోడు పిల్లలు కలిగి ఒకదానినైన పోగొట్టుకొనక సుఖముగానున్న గొఱ్ఱెల కదుపులను పోలియున్నది." ప॥గీ॥ 4:2.

ప్రార్థన:- జీవాహారము నేనే అని సెలవిచ్చిన ప్రభువా! నీకు స్తోత్రములు. నీ నోటనుండల వచ్చు ప్రతిమాట మాకు ఇహ, పర జీవితములకు ఆధారమైనది గనుక నీవు మాతో మాటలాడల మా జీవమును పెంపొందింపజేయుమని త్వరాగ వచ్చుచున్న యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ అధ్యాయమునందు అంతరంగ విశ్వాసుల అనుభవించు వివరమును గూర్చి వ్రాయబడినదని గమనింపవలెను.

బాహ్యపురుషుడు – అంత్యర్య పురుషుడు. 2కొరింథి. 4:16.

బాహ్యపురుషుడు = శరీరము. అంతర్య పురుషుడు = ఆత్మ. బాహ్యపురుషునికి అవయవములునట్లే అంతర్యపురుషునికి అవయవములు ఉన్నవని ఈ అధ్యాయము తెలుపుచున్నది. సంఘముయొక్క కన్నులు, వెంట్రుకలను గూర్చి పై వచనములలో పలికిన ప్రియుడు ఇప్పుడు పలు వరుసను గూర్చి ఈ వచనమునందు పలుకుచుండెను.

1. శరీరాహారము భుజించి జీవించుటకు పలువరుస ఎట్లు అవసరమైయున్నదో అట్లే ఆత్మీయ జీవితములోను వాక్యాహారమును భుజించుటకు క్రైస్తవ సంఘమునకు పలువరుస అవసరమని ఈ వాక్యము నందు కనబడుచున్నది. ఈ పలువరుస రెండుభాగములు. 1) పై వరుస 2) క్రింది వరుస.

దేవుని వాక్యమును విని, అంగీకరించి, విశ్వసించి, వినిన వాక్యమును ధ్యానించి, అనుభవములోనికి తెచ్చుకొనుటయే ఒక వరుస పరలోకమందున్న మీ తండ్రిని మహిమపరచునట్లు మీ సత్క్రియలను వెలుగును ప్రజల ఎదుట ప్రకాశింపనీయుడు (మత్తయి. 5:16) అని ప్రభువు పలికిన వాక్య నెరవేర్పును కనబరచుటకుగాను అనుభవములోనికి తెచ్చుకొన్న దేవుని వాక్య ప్రకారము నడచుకొనుటయే రెండవవరుస.

2. కత్తెర వేయబడినవి:– మందలయొక్క వెంట్రుకలు కత్తిరించినట్లుగా హెచ్చు తగ్గులుగానున్న పలువరుసను సమముగా, చక్కగా నుండునట్లును, ఆహారము భుజించుటకు అనుకూలముగా నుండునట్లును, సవరణ చేయుటయే కత్తెరవేయుట. క్రైస్తవ సంఘముయొక్క నిజ రూపమును ఆది సంఘమునందు చూడగలము. ఈ ఆది సంఘ జీవితమునకు వ్యతిరేకమైన వాటిని సవరణ చేయుటయే కత్తెరవేయుట. ఐగుప్తునందు శ్రమలపాలైన పరిశుద్ధపరచబడిన దేవుని ఏర్పాటు జనమైన ఇశ్రాయేలీయులతో కూడ వచ్చిన ఐగుప్తీయుల వలన ఈ పరిశుద్ధ జనమైన ఇశ్రాయేలీయుల సంతతి మిశ్రమ జనమైనట్లు లోపములేని పరిశుద్ధ క్రైస్తవ సంఘములోనికి ఆయా మతములవారు, ఆయా మతశాఖల వారు, ఆయా దేశములవారు, ఆయా భాషలవారు, ఆయా కులములవారు, ఆయా లోపములు గలవారు వచ్చి మతాచారములు, కులాచారములు తప్పు సిద్ధాంతములు, దైవచిత్తమునకు భిన్నమైన పద్ధతులు, వారి జ్ఞానాను సారమైన బోధలు, దేవునిపై ఆధారపడని విశ్వాస పద్ధతిలో జీవించుట మాని లోకస్థులు వినియోగించు జీవనపద్ధతులను అవలంబించి, వాటిని ప్రవేశ పెట్టినందున పరిశుద్ధ క్రైస్తవ సంఘము మిశ్రమ సంఘమైనది. ఆది క్రైస్తవ సంఘమునకు భిన్నమైన వాటన్నిటిని సవరణచేయుటయే కత్తెరవేయుట. (ఉదా: డా౹౹ మార్టిన్‌లూథరు మొ౹౹నవారు) క్రైస్తవ

సంఘములోని కూడని వాటిని కత్తిరించు కత్తెర వంటివారు. దేవదాసు అయ్యగారు వ్రాసిన “ఏకాంత స్థలము కోరుము దేవుని ప్రార్థింప” అను కీర్తనలో కత్తెర గలదు.

3. కడుగుట:- ఆత్మీయ జీవితములో కూడని వాటన్నిటిని సవరణ చేయబడిన విశ్వాసి ప్రభువైన క్రీస్తు రక్తముచేత ఎప్పటికప్పుడు కడుగబడవలెను. 1) చూపులో 2) మాటలో 3) వినికిలో 4) తలంపులో 5) ప్రయత్నములో 6) క్రియలో 7) నైజములో లోపము లేకుండా ఎప్పటికప్పుడే క్రీస్తు రక్తముచేత కడుగుకొనవలెను. కూడని తలంపు విశ్వాసిలో ప్రవేశించిన విశ్వాసియొక్క కన్యత్వము పోవును. గాన వెంటనే ప్రభువుయొక్క రక్తముతో శుద్ధిచేసికొన్నచో కన్యత్వము కలుగును. (1యోహాను 1:7) కీర్తన: వధువు సంఘము వరుని కొరకు ఎదురు చూచుచున్నది - అధరమ మొక్క పాపమైన అంటకుండనున్నది - అంటనీయ కున్నది - అంటు అంటనుచున్నది ॥వధువు సంఘము॥

4. పైకి వచ్చినవి:- ఆత్మీయ జీవితము వృద్ధిలోనికి వచ్చుట. 1) శుద్ధిలో వృద్ధి 2) వాక్య పఠనలో వృద్ధి 3) ప్రార్థనలో వృద్ధి 4) స్తుతిలో వృద్ధి 5) స్థితిలో వృద్ధి 6) సేవలో వృద్ధి 7) ప్రభువును ప్రేమించుటలో వృద్ధి 8) దేవునికి ఇచ్చుటలో వృద్ధి 9) క్రీస్తు ప్రభువుతో సహవాసములో వృద్ధి 10) ఆత్మీయ వరములలో వృద్ధి 11) ఆత్మీయ ఫలములలో వృద్ధి 12) దైవ ప్రత్యక్షతలలో వృద్ధి 13) శ్రమానుభవములలో వృద్ధి 14) సహనములో వృద్ధి 15) సాక్ష్యములో వృద్ధి 16) ఆత్మీయ జీవితములో వృద్ధి పొందినవారు 17) విశ్వాసులలో గొప్ప విశ్వాసులు.

కీర్తన:- వరుని ప్రేమ స్మరణతోనే - పరిపూర్ణమౌచున్నది వరునిమీద నున్న ప్రేమ - పెరగనిచ్చుచున్నది. తరగనీయకున్నది - వరుడు వరుడనుచున్నది ॥వధువుసంఘము॥

5. జోడు జోడు పిల్లలను కలిగి:- ఆత్మీయ జీవితములో పైకి వృద్ధిలోనికి వచ్చిన విశ్వాసులు సంఖ్యలోను వృద్ధి నొందుదురు. జోడు జోడు అనగా ఇద్దరిద్దరు విశ్వాసులు. ఈ జోడు జోడు పిల్లలనబడిన విశ్వాసుల వలన కలిగిన పనియు, పనియొక్క ఫలితమైయున్న వృద్ధిని సంఘములో చూడగలము. ఇద్దరి కష్టము వలన ఉభయులకు మంచి ఫలము కలుగును. గనుక ఒంటిగాడైయుండుటకంటె ఇద్దరు కూడా యుండుట మేలు (ప్రసంగి. 4:9). ఆదిలో దేవుడు ఆదాము హవ్వలను జోడు పిల్లలుగా సృజించెను. ఈ జోడునుండే సకల మానవులు వచ్చియున్నారు. నావలోనికి ఎక్కి వెళ్ళినవి దిగి వచ్చినవి జోడు జోడులే. ఇవే మరల సృష్టిలో వృద్ధి నొందినవి. ఏర్పాటు సంతతిని ఐగుప్తునుండా విడిపించిన జోడు. మోషే అహరోనులే ప్రత్యక్ష గుడారములోని ఆరాధికులు జోడు యాజకులు లేవీయులే. పాడైన యెరూషలేమును బాగుచేయుటకున్న జోడు ఎజ్రా, నెహెమ్యాలు, ప్రభువు జన్మకాలమందు ఉన్న జోడు మరియ ఎలిసబెత్తులు. ఇట్లు పాతనిబంధనలో అనేక జోడులు గలవు. ఈ జోడు

జోడు పిల్లలువలె యూదా మత సంఘము వృద్ధినొంది క్రీస్తుప్రభువు నరావతారధారిగా వచ్చుటకు సాధనమైనది ప్రభువు జన్మించునపుడు క్రీస్తు ప్రభువును దర్శించిన జోడు మందకాపరులు, జ్ఞానులు. దేవాలయములో ప్రభువును కౌగిలించుకొన్న జోడు సుమెయోను, అన్న, శిష్యులనుగా చేసికొనుటకు ప్రభువు పిలిచిన జోడు జోడులు పేతురు, ఆంద్రెయ, యాకోబు, యోహాను, ప్రభువు సేవకొరకు పంపిన జోడు జోడులు, డెబ్బది మంది రూపాంతర సమయమందు పరలోక సంఘమును దర్శింపవచ్చిన జోడు మోషే, ఏలియా పునరుత్థాన దినమున ప్రభువును చూచిన జోడులూకా, క్లెయోపా. ప్రభువు ఆరోహణ సమయమందు శిష్యులతో మాట్లాడిన జోడు పరలోక పరిశుద్ధజోడు, క్రైస్తవ సంఘకాలములో సువార్త ప్రకటించిన జోడు జోడులు పేతురు యోహాను, పౌలు బర్నబా, పౌలుసీల. రెండవ రాకడలో ప్రభువును కలిసికొను జోడు మృతులు-సజీవులైన విశ్వాసులు. నేటి కాలమందు దైవ సన్నిధిలోనికి వచ్చి వర్తమానములిచ్చు జోడు పరలోక పరిశుద్ధులు హిమాలయ వాసులైన ఋషులు క్రొత్త నిబంధనలోని జోడు జోడులు క్రైస్తవ సంఘవృద్ధికిని, వధువు సంఘ సిద్ధబాటునకును సాధనమైనది పాతనిబంధన, క్రొత్తనిబంధన సంఘములు వృద్ధినొందుటకు ఈ జోడు జోడు పిల్లలు సాధనములైయున్నవి.

6. ఒకదానినైనను పోగొట్టుకొనక:- అనగా క్రైస్తవసంఘము ఆత్మీయ అనుభవము కొరకు ఆహారము బాగుగా తినగలిగిన మంచి పలువరుస గలిగి ఏదైన కూడనిది కనిపించినపుడు సరిచేసికొన గలిగినస్థితి శుద్ధి నొందుటలో ఆలస్యము చేయక బహుచురుకుగా శుద్ధినొందగలస్థితి కలిగి క్రైస్తవ సంఘమును వృద్ధి చేసికొనగల అనుభవస్థితి గలవారు ఒకరినైనను పోగొట్టుకొనలేరుగాని కాపాడుకొనగలరు.

పాట:- పాటలు, ప్రార్థన, వాక్యపఠనము దాటియౌ శుభవార్త ప్రకటనలు, దీటగ కానుకల్ తెచ్చు సమర్పణ నీటుగ జేసిన- నిలబడగలవు - లోటులేక ఈ ఆచారములను - మేటియనగ నీవు చేయుచుండగ - వీటినెల్ల నడ్డగించి నిజముగ - దాటి మీదికి కీడురాగలదా ॥భయపడ॥ చేయవలసిన విధులన్నియు చేసిన ఎవరును తప్పిపోరు గనుక ఒకరినైన పోగొట్టుకొనలేరు. నీకు అప్పగించిన సంఘమంతయు సుఖముగా నుండును.

గొర్రెల కదుపులను పోలియున్నది. అనగా విస్తారమైన గొర్రెల మందలను పోలియున్నది. క్రైస్తవ సంఘముపైనున్న అనుభవములలో వృద్ధిపొందుచున్నది. గనుకనే లోకమంతటితో ఎక్కువ సంఖ్యగల సంఘమైనది. లోకములో అనేక మందలుగల సంఘమైనను అంతయు ఒకటే సంఘము. లోకములో ఎక్కడైనను, ఎప్పుడైనను, కొద్దిమంది ఉన్న సంఘమైనను, పై అనుభవములో ఒకటిగానున్న యెడల ఈ మంద అంతయు అనుభవములో ఒకటే సంఖ్యలోను ఒకటే. లోకమంతటిలోనున్న క్రైస్తవ సంఘము గొర్రెల కదుపులను పోలియున్నది.

'నీ పెదవులు ఎరుపు నూలును పోలియున్నవి. నీ నోరు సుందరము నీ ముసుకుగుండ నీ కణతలు విచ్చిన దానిమ్మ ఫలమువలె కనబడుచున్నవి." ప॥గీ॥ 4:3.

ప్రార్థన:- ప్రేమరూపుడవైన ప్రభువా! నీ రూపమును మానవునికి ఇచ్చుటకై వచ్చి మాతో మాటలాడిన నీ మాటలలో వరుడవైన నీ రూపమును వధువు సంఘరూపమును ఉన్నవి. ఈ రూపములను మేము గుర్తింప గలుగునట్లు మాతో మాటలాడుమని నిత్యజీవపు మాటలుగల నిన్ను వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు సంఘ వధువునకుగల పెదవులను, నోటిని, కణతలను, (చెక్కిళ్ళను) ప్రియుడైన ప్రభువు వర్ణించుచుండెను.

1. పెదవులు:- పెదవులకును, నోటికిని, సంబంధమున్నది. ఈ ప్రజలు నన్ను పెదవులతో ఆరాధించుచున్నారు గాని వారి హృదయము నాకు దూరముగా నున్నది అని ప్రభువు సెలవిచ్చుచున్నారు (మత్తయి 15:9 యెషయా 29:13). పెదవుల ఆరాధన భక్తిలేని ఆరాధన అనబడును. ఇట్టిపేరు అవిశ్వాసులకు చెందునుగాని ప॥గీ॥లో చెప్పబడిన ఈ వర్ణన దైవభక్తిగల సంఘమునకు చెందును. నీ పెదవులు ఎర్రని తొగరును పోలియున్నవని వధువు సంఘము మంచి సాక్ష్యమును పొందుచున్నది. దీని భావమేమి? హృదయములో నున్న దైవభక్తి పెదవుల మూలముగా బైలుపడుచున్నదని దీనియర్థము. హృదయములోని భక్తిగల సౌందర్యము పెదవుల ద్వారా కనబడును. హృదయములోని దైవభక్తి ఉన్నది ఉన్నట్లుగా అందరకు పెదవులద్వారా చూపవలెను. ఇట్లు చూపు పెదవులు సౌందర్యము గలవి. అందుకని నీ పెదవులు ఎర్రని తొగరును పోలియున్నవని వర్ణించెను. హృదయములో లేని భక్తి ఉన్నట్టుగా పెదవులద్వారా కనబరచిన యెడల అది వేషధారణయగును. ఇట్టి వేషధారణగల భక్తి పెండ్లికుమార్తెకు లేదు.

1) పూర్వము హన్న భక్తురాలు షిలోహులోని దేవాలయములో దేవుని ఎదుట తన ఆత్మను కుమ్మరించుకొన్నప్పుడు గుడి పూజారియైన ఏలీకి పెదవులు మాత్రమే కదలినట్లు కనబడెను. అంతరంగము కనబడలేదు. అందుచేత అతడు తప్పు అర్థము చేసికొని మత్తురాలనుకొనెను. అప్పుడామె నా ఆత్మను కుమ్మరించుకొనుచున్నాను అనెను (1సమూ. 1:15) అప్పుడు ఏలీ సంతోషించెను. పెదవుల కదలిక దేవుని దృష్టిలో మహా పవిత్రముగా నున్నది. అందువలన ఆ పెదవులు ఎరుపు నూలుకు పోల్చబడినవి. హన్నావలె మనమును మనసులోనంతటిని క్రుమ్మరించి ప్రార్థించవలెను. (విలాప. 2:19) అదే ప్రార్థన అప్పుడే మన ఆత్మీయ పెదవులు ఎర్రని నూలును పోలియుండును 2) అబద్ధమాడు పెదవులు యెహోవాకు హేయము అబద్ధమాడక మోసపు మాటలు పలుకక,

జ్ఞానమును, యదార్ధతను హుకు పెదవూ సౌందర్యముగూవై యుండును (యోబు 27:4 33:3). పెండ్లికుమార్తె అబద్ధమూకు మోసపు బ్రతుకునకు, దూరముగా నుండవలెను. బైబిులోని జ్ఞానము మరుగు చేయక ఉన్నది ఉన్నట్లుగా బయూపరచు ుక్షణముగుదే పెండ్లికుమార్తె ఈమె పొదుపుగను, మృదూవుగాను, మాట్లాడవలెను. ఇట్టి స్థితిగూవారి పెదవులే ఎర్రని నూుును పోలినవి సౌందర్య పెదవులైయుండును. 3) ఎరుపు నూు రక్తమునకు గురుతైయున్నది. ఇశ్రాయేలీయూు గొఱ్ఱెపిల్ల రక్తమును ద్వార బందూమూకు పూసికొని, మరణము తప్పించుకొనిరి. (నిర్గమ. 12:7-13) క్రీస్తుప్రబూవు రక్తము పాపమును శుద్ధిచేయునది (1యోహాను 1:7). ప్రబూవు రక్తముతో శుద్ధిచేయబడున హృదయము సౌందర్యమైనది. అట్టి హృదయము నుండూ వచ్చు పరిశుద్ధమైన హుకూు హుకు పెదవూ ఎర్రని నూుును పోలినవి. ఎర్రని నూు కిటికీకి కట్టుకొనిన స్త్రీ నాశనకరమైన స్థితిని తప్పించుకొని తన కుటుంబమును రక్షించుకొనెను (యెహోషువ 2:18 6:25). ప్రవక్తయైన యెషయ పెదవూకు కారుతో తీయబడున ఎర్రని నిప్పును తగిలించగా పెదవూ పవిత్రమైనవి (యెషయా 6:5-7). పై చెప్పబడున విషయమూనన్నిటిని చూపు ఎర్రని నూుును పోలిన పెదవూ పరిశుద్ధతను, రక్షణను తెలియజేయుచున్నవి.

2. నోరు:- నీ నోరు సుందరము అనగా హృదయములోనుండూ వచ్చు మాటూ ఆనందకరముగా నుండుట హృదయశుద్ధి 1) ప్రబూవు నిమిత్తము 2) తన నిమిత్తము 3) ఇతరూ నిమిత్తము ఎవరి హృదయము శుద్ధిగా నుండునో వారి మాటూ ఆనందకరముగా నుండును. ఆ ఆనందకరమైన హుకూు హుకు నోరే సుందరము. అంతరంగముగను బహిరంగముగను, ప్రబూవు కొరకు తన హృదయమును శుద్ధిగా నుంచుకొనువారే పెండ్లికుమార్తె వరుసగూవారు. ఇట్టి హృదయశుద్ధిగూ వదూవు సంఘము ఎట్టి సాక్ష్యము ఇచ్చుచున్నదో వినుటకై ప్రబూవు చూచుచున్నారు. ప్రబూవునుగూర్చి సాక్ష్యమిచ్చుసంఘమునకు ప్రబూవు సహకారియై యున్నారు. ఇట్టి సహకారియైన ప్రబూవును గూర్చి సాక్ష్యమిచ్చు వారి నోరు సుందరము. (దేవాూయములో) కూడుకొని ఎడతెగక స్తోత్రము చేయువారే పెండ్లికుమార్తె వరుసలోనివారు. వారి నోరు సుందరము. ఎవరి సంబూషణ రుచికరముగా నుండునో వారే పెండ్లికుమార్తె వరుసలోనివారు అట్టివారి నోరు సుందరము. ప్రబూవు మాట్లాడూనట్లు ఎవరును ఎన్నడును మాట్లాడలేదు (యోహాను 7:46) ఆయన అధికారముతో బోధించెను (మార్కు 6:2) ఇట్టి అనుబూవస్థితి గలిగిన వారి నోరే సుందరము. ప్రబూవును గూర్చి సాక్ష్యమిచ్చునపుడు, లేక బోధించునపుడు అనేకూ అడుగు ప్రశ్నూకు సరియైన సమాధానమూ ఎవరు ఇత్తురో వారి నోరు సుందరము.

ప్రభువు శిష్యులు ప్రభువును మేము కన్నులార చూచితిమి, తాకితిమి. ఆయనతో బసచేసితిమి. ఆయనతో భుజించితిమి అని ఎట్లు తమ అనుభవములో సాక్ష్యమిచ్చిరో, అట్లే తమ అనుభవములో సాక్ష్యము ఇవ్వగల వారినోరే సుందరము.

3. కణతలు:- ముసుకుగుండ నీ కణతలు విచ్చిన దానిమ్మ ఫలమువలె కనబడుచున్నవి. ఈ మాటలు పెండ్లికుమారుడు పెండ్లి కుమార్తెను గూర్చి చెప్పిన మాటలు. ఇది చెక్కిళ్ళయొక్క వివరమైయున్నది. కణతలు అనగా చెక్కిళ్ళు. ఇది ముఖములోని భాగము. ముఖము చూడగానే మనిషియొక్క లోపల సంతోషమున్నది, విచారమున్నది, చూచిన వారికి తెలియును. అట్లే పెండ్లికుమార్తెయొక్క ముఖము చూడగానే అంతరంగములోనిలక్షణములు ప్రభువునకు తెలియును. అట్లు తెలియును గనుకనే నీ కణతలు విచ్చిన దానిమ్మ ఫలమువలె కనబడుచున్నవని పలుకుచున్నారు. దానిమ్మ ఫలముయొక్క వివరము వినుడి (సంఖ్యా. 20:5)లో చూడగా ఈ పండ్లు ఐగుప్తుదేశముయొక్క పండ్లే. ఇవి ప్రజలకు ఇష్టమైన ఫలములని జ్ఞాపకముంచుకొనవలెను. (ద్వితీ. 8:8)లో చూడగా ఈ పండ్లు పాలస్తీనా దేశములో నుండునని తెలియుచున్నది. ఈ పండ్ల వలన దాహము (8:8) తీరును. ఈ పండ్లు తండ్రులు ఇచ్చిన వాగ్దానములు గల పండ్లయియున్నవి. మరియు ప॥గీ॥ 8:2నుబట్టి చూడగా దానిమ్మ పండ్లరసము పాలస్తీనా దేశస్థులు త్రాగుట వాడుకైయున్నట్లు తెలియుచున్నది. ఇవి ప॥గీ॥లో ఉదహరింపబడుట వల్ల ఆత్మీయ జీవితార్ధములో కూడ గొప్పవై యుండాలి తీరవలెను. పెండ్లికుమారునివల్ల పెండ్లికుమార్తెకు గొప్ప ఆదరణ, మేళ్ళు, తినుబండారములు దొరుకుచున్నవనుమాట నీ ప్రేమ ద్రాక్షారసము కన్న మధురము (ప॥గీ॥ 1:2) ద్రాక్షారసము కన్న నీ ప్రేమను ఎక్కువగా స్మరించెదము (ప॥గీ॥ 1:4). ద్రాక్షాపండ్ల అడలుపెట్టి నన్ను బలపరచుడి (ప॥గీ॥ 2:5)లయందు కనబడుచున్నది. అయితే పెండ్లికుమార్తెవల్ల కూడా పెండ్లికుమారునికి అట్టివి దొరుకును. నీ ముసుగుకుండ నీ కణతలు విచ్చిన దానిమ్మ ఫలములవలె కనబడుచున్నవి (4:3) అని ప్రభువే మెచ్చు కొనుచున్నారు. అంగీపై కుట్టిన దానిమ్మపండ్లు (నిర్గమ. 28:33 39:24) లోహముతో చేసిన దానిమ్మపండ్లు (2దిన. 3:16) యూదుల మతము గుర్తుల మతము. ఛాయలుగల మతము. ముంగుర్తులు గల మతము. గనుక పై వచనములలో దానిమ్మపండ్లను ఉపయోగించుటలో ఆత్మీయార్ధము గలదు.

విచ్చిన:- అనగా విడిపోయిన, అనగా యుక్త కాలమున పగిలినవని అర్ధము. కొన్ని పండ్లు వాటంతట అవే పగులును. సీతా ఫలములు పగులును, కొబ్బరికాయ పగులదు, పగిలేపండ్లలో దానిమ్మ ఫలము ఒకటి. పగిలినప్పుడే మహిమ కనబడును. విశ్వాసియొక్క అంతరంగమున నేమియున్నది? కృతజ్ఞత ఉన్నది. అనగా ప్రభువు

తనను కొుగజేసెననియు అలంకరింపజేసెననియు ద్రాక్షారసముకన్న మాధుర్యమైన ప్రేమ కనబరచెననియు విశ్వాసి కృతజ్ఞత కలవాడైయున్నాడు. విశ్వాసికి ప్రభువు అనుగ్రహించిన సద్గుణములు హృదయములోనే ఉండును గాని బయటికి కనబడవు. అవి కలిగియున్నానని విశ్వాసి డంబముగా చెప్పుకొనడు. ఎంత చెప్పుకొనకపోయినను క్రియల మూలముగా, సేవమూలముగా ఎప్పటికైన బయలుపడకమానవు. దానిమ్మ ఫలము విడిపోకుండ ఉన్నప్పుడు లోపల ఏమి ఉన్నదో కనబడదు కనబడక పోయినను, దానిమ్మ పండ్లను చూచిన వారు చెప్పగలరు.

3. క్రొత్తవారు చెప్పలేరు అలాగే విశ్వాసిలో ఏ మంచిగుణములు గలవో అవి క్రియలోనికి రాక పూర్వమే ప్రభువునకు తెలియును. అందుచేతనే విడిపోయిన దానిమ్మపండ్లవలె కనబడుచున్నదని వ్రాయబడినది. విడిపోకముందు అవి కనబడుచున్నవని అర్థము. విడిపోయిన దానిమ్మ పండ్లవలె కనబడుచున్నవి, అనుమాటను బట్టి మనము ఏమి అర్థము చేసికొనగలము? అవి విడలేదు. అయినప్పటికిని అవి ప్రభువునకు కనబడుచున్నవని అర్థము చేసికొనగలము. విడక పోయినను ఆయన దృష్టిలో విడిపోయినట్లు కనబడుచున్నవి ఎందుకు విడలేదు? వాటి అవసరము లేదు. గనుక.

ఉదా:- ఒక పొరుగువాడు మిక్కిలి ఇబ్బందిలో నున్నప్పుడు ఒక పరాయివాడు తన దగ్గరనున్న కొంచెము బియ్యమును, ఇతర సరుకులను తనకు సాయంకాలమునకు లేవని తెలిసినను ఉచితముగా ఇచ్చినాడు. ఇతనికి ఇబ్బంది రాకపోతే అతని గుణము బయలుపడదు. బైలుపడకపోవుట మరియొక కారణము- విశ్వాసి తనలోని గుణమును గూర్చి డంబముగా చెప్పుకొనడు అదే ముసుగు అవసరమైనప్పుడు అవే కనబడును. తాను పనిగట్టుకొని కనబరచనక్కరలేదు. ఈ ముసుగునకు అర్థమేమి? ముసుగు అనగా (లూకా. 14:14)లోని విషయము అనగా తన్నుతాను తగ్గించుకొను స్వభావము, (మత్త. 15:28)లోని విషయము అనగా ప్రభువు తాను నిశ్శబ్దముగా నుండుటవలనను, కుక్కపిల్ల అనడము వలనను, కనాను స్త్రీ విశ్వాసమును బయటికి తీసెను. అప్పుడు ఆమెలోని విశ్వాసము గొప్పదని శిష్యులు గ్రహించిరి. అంతకుముందు ఆమెలోని విశ్వాసము మరుగుగా నుండుటను బట్టి త్వరగా పంపివేయుమని అన్నారు. ఆ మరుగుగా నుండుటయే ముసుగైయున్నది. పెండ్లికుమార్తె తన్నుతాను తగ్గించుకొను స్వభావము గలది. గనుక ముసుగు అని వ్రాయబడి యున్నది. సంఘమా! నీలోని వర్ణములు సద్గుణములు, వినయమనే ముసుగులో ఎంతదాచుకొన్నప్పటికిని, అవి నీ కణతలు గుండా నాకు విడిపోయిన దానిమ్మపండ్లవలె కనబడుచున్నవి. దానిమ్మ ఫలము పైగా లోపలగింజను కలిగి

ఉన్నట్లు పెండ్లికుమార్తె యొక్క అంతరంగములోనున్న దైవాగ్ని (అపో.కార్య. 2:3) వలన కలిగిన వరములు, ఫలములు ప్రభువునకు కనబడుచున్నవి, గనుకనే దానిమ్మ ఫలమునకు పోల్చిరి.

ప్రార్ధన:- ప్రియ ప్రభువా! నీ పావన రక్తముచే మమ్మును శుద్ధిచేసి మా పెదవులనుండా వచ్చు మాటలు సౌందర్యము నీకగపడునట్లును, నీ పావనాత్మను మాలోనుంచి ఆత్మవల్ల కలుగు ఫలములు, వరములు కలిగి, వినయ విధేయతగల వధువు సంఘముగా మా చెక్కిళ్ళయందు (కణతలు) నీకు కనబడునట్లు మమ్మును సిద్ధపరచుమని పెండ్లికుమారుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"జయసూచకములు నుంచుటకై దావీదు కట్టించిన గోపురముతోను వేయిడాలులును శూరుల కవచములన్నియును వ్రేలాడు ఆ గోపురముతోను నీ కంధరము సమానము." పరమ. 4:4.

ప్రార్ధన:- నేను లోకమును జయించియున్నాను అని పలికిన ప్రభువా! స్తోత్రము. నీవు జయించినట్టే నిన్ను వెంబడించిన నీ శిష్యులను జయించుటకు సాధనము నీవు పలికిన పలుకులే, గనుక మేమును జయించు వారినిగా సిద్ధపరచుటకు మాతో మాట్లాడుమని దేవుని వాక్యమైన యేసునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియుడు ప్రియురాలి కంధరమును (మెడ) వర్ణించుచుండెను.

గోపురము:- దావీదు కట్టించిన కోట. 2సమూ. 5:7-9 1దిన. 11:5,7. ఈ సీయోను కోటపై దావీదు కట్టించిన గోపురము. ప॥గీ॥ 4:4నందు కనబడుచున్నది. సీయోను పురమునకు కాపుదల కొరకు కట్టబడిన కోట ఆ కోటపై కట్టబడినది గోపురము. యెహోవా యుద్ధములను చేసి, జయము సంపాదించి, దేవరాజ్యమును భూమిపై స్థాపించిన శూరునియొక్క జయమును సూచించు డాలులను, కవచములను, మొదలైన 1) యుద్ధా యుధములు వ్రేలాడుచున్నట్టు కనబరుచు గోపురము 2) మానవుని శిరస్సును, శరీరమును, ఈ రెండింటిని కలుపు కంధరమే మెడ). ఒక గోపురము. ఇది మానవుని రూపమును చూపును. క్రీస్తు సంఘము శరీరమును ఈ సంఘమునకు శిరస్సు క్రీస్తు (కొలస్సై 1:18) ఇది ఆత్మీయ జీవిత స్థితిని తెలుపుచున్నది. శిరస్సయియున్న క్రీస్తు ప్రభువును, శరీరమై యున్న సంఘమును, ఈ రెంటిని కలుపు కంధరమే విశ్వాసము. క్రీస్తు ప్రభువు నా పాపములు క్షమించి, నన్ను రక్షించి, ఆయన రూపము నిచ్చి ఆయనలో నిత్య నివాసినిగా చేర్చుకొనుటకై నా కొరకు సిలువ మరణమొందెను అని విశ్వసించుటయే విశ్వాసము. ఈ విశ్వాసి క్రీస్తు ప్రభువు రక్తముకార్చి నన్ను రక్షించినందున నా రక్తము కారునంతగా పాపముతో పోరాడి, జయించి, క్రీస్తుప్రభువునందు జీవించుటకు పరిపూర్ణ సమర్పణ అగుచున్నాను. నా

సమర్పణకు ప్రభువు సంపూర్ణ సహాయము చేయునని నమ్ముటయే విశ్వాసము. ఈ విశ్వాసములేనిచో యేసు ప్రభువునకు, విశ్వాసికి ఏ విధమైన సంబంధము ఉండదు. గనుక శిరసయియున్న ప్రభువును, శరీరమైయున్న సంఘమును కలిపే విశ్వాసము కంధరము, నట్లే ఈ విశ్వాస కంధరమే సంఘముయొక్క గోపురము, సంఘము క్రీస్తులోనికి వెళ్ళుటకు విశ్వాస సమర్పణయే సాధనము (1యోహాను 4:4). దావీదు గోపురముపై జయసూచకమైన డాలు, కవచములు, యుద్ధాయుధములు ఉన్నట్లు దావీదు కుమారుడైన క్రీస్తు ప్రభువు హున కలిగిన వధువు సంఘ కంధరమను విశ్వాస గోపురము పైనున్న యుద్ధాయుధములు బైబిలులో రెండు గోపురములు కలవు. 1) యుద్ధాయుధముల గోపురము ఎఫెసీ. 6 అధ్యాయము. 2) శూరుల శూరత్వమును చూపు విశ్వాస గోపురము. హెబ్రీ. 11వ అధ్యాయము.

2. పెండ్లికుమార్తె సాతానును జయించుటకు ఇయ్యబడిన యుద్ధా యుధములు.

1. దట్టీ:- □□ రాజులు 1:8 సత్యమను దట్టీ (ఎఫెసీ. 6:14). దట్టి ఎందుకు కట్టుకొందురు? తిన్నగా నిలువబడుటకును, వస్త్రములు జారిపోకుండుటకును, నడుమునకు బలము కొరకును ఠీవిగా కనబడుటకును, అందము కొరకును, నేను గవర్నమెంటు అధికారిని అని తెలియుటకును, నేను తండ్రి పక్షముగా నిలువబడి ధైర్యముగా సాతానుతోను, లోకముతోను, శరీరముతోను, మొదలైన వాటితో యుద్ధము చేయుటకును, అని తెలియజేయునది అయియున్నది. మరియు దేవుడు దేవుడైయుండక మన నిమిత్తము మనిషి అయినాడు. ఆయన నిజమైన మనిషి అనునది సత్యమై యున్నది. బైబిలునందున్న సంగతులన్నియు ఆదినుండి అంతమువరకు ఉన్నవన్నియు నిజమని నమ్ముచున్నాను. అదే సత్యమైయున్నది. సైతానును లోకమును, శరీరమును, ప్రభువు జయమునుబట్టి నేనును జయింతుననుట నిజము.

2. నీతియను మైమరుపు:- (ఎఫెసీ. 6:14) శరీరమంతయు కప్పు వస్త్రమువలె అన్ని విషయములలో యేసుప్రభువును ధరించు కొనుటయే మై మరుపు. మరియు యేసుప్రభువు ప్రవర్తన, మాట, వినికి, సేవ మొదలైన వాటిలో పవిత్రముగా నున్నట్లు మనమును క్రీస్తును బట్టి వీటన్నిటిలోను పవిత్రముగా నుండుటయే నీతియను మైమరుపు.

3. జోడు:- (ఎఫెసీ. 6:15) అనగా లోకమును, శరీరమును, సమస్తమును జయించుటకు సిద్ధముగా నుండుటయే అని అర్థము. సమాధాన సువార్త అనగా దేవుడు మనిషై నా కొరకు సమస్తమును సంపాదించి అమర్చిపెట్టెను ఆయననుబట్టి అనుభవించుటకు, ఆనందించుటకు, ఆయనతో సమానముగా కూర్చుండుటకు తగుదుము.

4. డాలు:- (ఎఫెసీ. 6:6) అనగా విశ్వాసము. అన్నిప్రక్కల నుండి వచ్చు బాణములను ఆపుచేయునది కీర్తన. 91:5. పెండ్లి కుమార్తెకు వెయ్యి డాలులను కలవు. అనగా అన్ని విషయములలో పరిపూర్ణ కాపుదలగలది అగ్నిబాణము. ఇది

మనకాలములో ఇప్పుడు పడే బాంబులు ఇవి విశ్వాసులు తప్పించుకొన్నారు కదా! మరియొక అర్థము ప్రతి శోధన వచ్చు సమయములో అకస్మాత్తుగా దుడుకువచ్చును ఇది అగ్నివలె శరీరమంతట వ్యాపించును. ఇది అగ్నివంటి శోధన, ప్రతిశోధన సమయములో అగ్నివంటి దుడుకును విశ్వాసముతో చల్లార్చవలెను.

5. శిరస్త్రాణము:- (ఎఫెసీ 6:17) అనగా తలకు రక్షణ ఇచ్చునది ఇది ఉక్కు టోపి నాకు ఏ హాని కలుగదు అనుటయే శిరస్త్రాణము. నేను రక్షణ పొందియున్నాను అని నమ్ముటవలన జరిగిన వృత్తాంతమే రక్షణ. విశ్వాసము వలన పొందిన వృత్తాంతమే రక్షణ, దట్టి, మైమరుపు జోడు, డాలు ఇవన్నియు దొరించిన మీదట ఒక సిపాయి నేను ఇప్పుడు నిజముగా కావలికాయు కావలివానిని అని నిశ్చయపరచేది శిరస్త్రాణము. ఇది ఆత్మీయ రీతిగాకూడా అయియున్నది.

6. ఖడ్గము:- (ఎఫెసీ. 6:17 హెబ్రీ. 4:12) అనగా దేవుని నోటనుండాు వెడలు ప్రతివాక్యము. అది విశ్వాసులకు దేవుడాచ్చునది. పరిశుద్ధాత్మ ఇచ్చునది దూరమునుండాు వచ్చు శోధనలు జయించుటకు పై ఆయుధములవలన జయము పొందగలము. దగ్గరకు వచ్చిన శోధనలు జయించుటకు వాక్యఖడ్గము ఉపయోగింపవలెను అప్పుడు పిశాచి పారిపోవును.

ఈ గోపురము తరతరములకు బహిరంగముగా కనబడునది. ఈ గోపురములో ఉన్న శూరులు విశ్వాసవరము పొందినవారు. దీనిని వారు నానా రీతులుగా వాడుకొన్నారు. 1. హేబెలు– ఇతరులు అర్పించు బలికంటె మిక్కిలి శ్రేష్ఠమైన బలి అర్పించుటలో తన విశ్వాసమును వాడుకొన్నాడు. హేబెలుయొక్క బలి దేవునికిష్టమైన బలి దేవుడు అంగీకరించిన బలి. ఈ బలి యేసుప్రభువుయొక్క బలిని జ్ఞాపకము తెచ్చుచున్నది. ఈ బలి దేవుని ఇష్టములోను, అంగీకారములోను, లోకములోనున్న విశ్వాసులందరిలోను, హతసాక్షులందరిలోను, హేబెలు మొదటివాడు, సందేహమును శత్రువును జయించినాడు గాన శూరుడు. 2. హనోకు– మరణము తప్పించుకొన్నాడు. ఈయన మరణమును రానియ్యలేదు (హెబ్రీ. 9:27). ఈయన దేవునితో నడచినవాడు. దేవునితో సహవాసము చేసినవాడు ఆకాశమునకు ఎత్తబడినవాడు. ఈయన ఎత్తబడుట సంఘము ఎత్తబడుటకు గురుతైయున్నది. సందేహ తలంపును జయించినవాడు. గనుక శూరుడు. 3. నోవహు– కొంతకాలమునకు క్రైస్తవ సంఘమనే ఓడ రాబోవుచున్నదని బయలుపరచుటకు ఓడ కట్టించినాడు తాను, తన ఇంటివారు రక్షించబడినారు. ఈ ఓడ క్రైస్తవ సంఘమనే ఓడకు ముంగుర్తైన ఓడ. ఇట్లు హెబ్రీ. 11వ అధ్యాయములోని శూరులయొక్క విశ్వాస శూరత్వమును చూడగలము.

దావీదు పురమైన యెరూషలేము చుట్టుకోట, ఆ కోటపై గోపురము అందు యుద్ధాయుధములు గల యుద్ధశూరులైన కావలి వారున్నట్లు లోకమంతటికి కాపుదల గల కోట క్రైస్తవ సంఘము. ఈ కోటపై వరుసు సంఘ గోపురమును, అందు శత్రువులైన

సాతాను పిశాచమూలను జయించుటకు గల పైనుదహరించిన ఆత్మీయ యుద్ధాయుద్ధములను విశ్వాస వీరుల శూరత్వమును, పూర్ణజయమును చూపు వరములనుగల అనుభావమే కందాళరము. ఇదే వధూవు సంఘ గోపురము.

ప్రార్థన:- జయశీలుడవైన ప్రియ ప్రభూవా! ఇహపరసంబంధామైన జీవితములో పరిపూర్ణ కాపుదులయు, విశ్వాసవీరులయొక్క విజయ రూపమును, తరతరములకు కనబడు వధూవు సంఘ సుందరతను దయచేయుమని వేడుకొనుచున్నాము తండ్రీ ఆమేన్.

"నీ ఇరుకుచములు ఒక జింక పిల్లలై తామరలోమేయు కవలను పోలియున్నవి." పరమ. 4:5.

జీవాహారమైనయున్న ప్రభూవా! నీ స్వరూపమునకు సమరూపములగు వారముగా మార్చబడుటకు నీ నిత్యజీవపు వార్త మాకందించుమని నిత్యజీవాధిపతియైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనములో సంఘము కడవరి వరకు నిలువబడవలసిన ముఖ్య విషయమున్నది.

కుచములు:- పసి పిల్లలను తల్లివద్ద ఆహారము (పాలు) ఉంచబడిన స్థానములు (లూకా. 11:27) సంఘమునకుగల సమస్త వర్ణనలు కలిగిన ఈ పుస్తకములో ఈ వచనము లేనియెడల మానవజీవితము యొక్క అలంకారములన్నియు ఉండిన పోషణాలంకరము లేని స్థితివలె నుండును. అన్నియు ఉండిన ఎందుకు? ఆహారము లేనప్పుడు చంటి పిల్లలకు బట్టలు ఉయ్యాలతొట్టి మొదలైనవన్నియు ఉండిన పాలులేని యెడల ఎట్లుండునో అట్లే ఉండును గనుక ఇది బిడియపడవలసిన వచనముకాదు. ఆనందింపవలసిన విషయమే. పిల్లలకు ఆవుపాలు అక్కరలేదని అనవచ్చును. గాని తల్లిపాలు అక్కరలేదు అనకూడదుకదా! ఈ విషయమే ఆ వాక్యమునందున్నది. సంఘము స్థాపించిన తరువాత సరియైన వాక్యపోషణలేనియెడల సంఘస్థాపన ఎందుకు? అన్నిటికంటె ముఖ్యమైనది వాక్యపోషణయైయున్నది. సంఘమునకు ప్రభువు పోషణకర్త. ఆయన సంఘమునకు అందించు సాధనము లుండవలెను. ఇది అనుభావమై యున్నది. మరియు సంఘముకూడ తాను జీవముపొందిన కొలది నూతనమైన ఆకలి కలిగియుండును గనుక ప్రతి పర్యాయము అనుభావ బోధ కలిగియుండుట అవసరమైయున్నది. సంఘము నూతన యెరూషలేము వెళ్ళిన పిమ్మట అక్కడ నిత్యజీవము అనంతకాలముండుటకై యేసుప్రభువు అన్నింటిలో అన్నియై ఉండును. అప్పుడు గురుతులు ఛాయలు పోలికలు దృష్టాంతములు ఉపమానములు కాక కేవలము నిజవస్తువులే నిజరూపమే నిజస్థలమే నూతన యెరూషలేము మనకు కలిగియుండును. ఇది ఈ గ్రంథములోని గూఢమైన పాఠమైయున్నది.

ఒక జింకపిల్లలు:- ప॥ గీ॥ 2:9 7:3.

ఇవి చూపునకు బహు అంగీకారమైనట్లు పిల్లలకు తల్లివద్ద ఆహారము ఉంచబడిన స్థలములను బహు అంగీకారములైయున్నవి. పిల్లలకు పుష్టిని సౌందర్యమును, ఆనందమును, ఆరోగ్యమును, ఆయుష్కాలమును ఇచ్చునవి అట్లే వాక్యాహారము వలన కలుగును. దేవుని ఏర్పాట్లు ఎప్పుడును అనుభవమునకు పైదృష్టికిని అలంకారముగాను ఆకర్షణీయముగాను ఉండును. శరీరమను సంఘమునకు అనేక అవయవములు కలవు. ప్రతి అవయవము తన పనిని జరిగించును సంఘ అవయవములైన అపోస్తలులు, ప్రవక్తలు, బోధకులు, అద్భుతములు చేయువారు, స్వస్థపరచు కృపావరములు కలవారు, ఉపకారము చేయువారు ప్రభుత్వము చేయువారు నానావిధ భాషలు మాట్లాడువారు అను వీరందరు సంఘమునకు రకరకములైన అవయవములైయున్నారు. 1కొరింథి. 12:27,28. వీరు సంఘక్షేమాభివృద్ధికై పనిచేయుదురు. ఇందు బోధకులని ఉన్నది. ఈ బోధకులే సంఘముయొక్క ఇరుకుచములైన జింకపిల్లలకు పోల్చబడినవారు. ఇరుకుచములలో బిడ్డలకు పాలు ఉన్నట్లు బోధకులలో సంఘవృద్ధి కొరకు దేవుని వాక్యమను పాలు కలవు. 1పేతురు 2:3.

తల్లి ఒక్కతే కాని జింకపిల్లలు రెండు. అట్లే మైనవ సంతతి అంతా ఒక్కటేగాని పాతనిబంధన క్రొత్తనిబంధన కాలసంతతి రెండు రకములు. అట్లే భక్తుల తరగతి ఒక్కటే. గాని పాతనిబంధన కాల భక్తులు క్రొత్తనిబంధన కాల భక్తులు రెండు రకములు. దైవగ్రంథమైన బైబిలు ఒక్కటే గాని పాతనిబంధన క్రొత్త నిబంధన అను రెండు భాగములు.

తామరలో మేపు:- 2:16 6:3.

తామర మేత స్థలము ఇందు తామర పద్మములుండును.

తామర అనగా దేవుని సాన్నిధ్యమే. దేవుని అంతరంగములోని మహిమగల మర్మమైన సంగతులను మేసి అందుకొని తెచ్చినవారు పాతనిబంధన ప్రవక్తలు. వీరు మేసిన మేత అంతా పాతనిబంధన గ్రంథము. ఈ గ్రంథములోని సంగతులను దేవుని అంతరంగమునుండల అందుకొని వ్రాసిన మొదటి గ్రంథకర్త మోషే చివరి గ్రంథకర్త మలాకి. క్రీస్తుప్రభుని సన్నిధియందు ఉండల ఆయన అంతరంగములోని మహిమగల సంగతులను మేసినవారు (అందుకొన్నవారు) అపోస్తలులు. వీరు మేసిన మేత అంతా క్రొత్త నిబంధన గ్రంథము. ఈ గ్రంథములోని సంగతులను క్రీస్తుప్రభుని అంతరంగము నుండల అందుకొని వ్రాసిన మొదటి గ్రంథకర్త మత్తయి. చివరి గ్రంథకర్త యోహాను. చివరి గ్రంథకర్తయైన యోహాను ప్రభువు రొమ్మున ఆనుకొని ప్రభువులోని మహిమగల మర్మమైన సంగతులను చూచి విని ప్రకటన గ్రంథమును వ్రాసెను. ఇదే అంతరంగమైన తామరలోని మేపు.

కవలలు:- అనగా ఒకేతల్లికి ఒకేరూపము ఒకే బలము ఒకే స్థితిగల ఇద్దరు పిల్లలు ఈ పాతనిబంధన, క్రొత్త నిబంధన రెండును కవలను పోలినవి. పాతనిబంధన

+ క్రొత్తనిబంధనలోని ఆహారమే వధువు సంఘము కలిగియున్నది. 1. పిల్లలు శాశ్వతమునందు పాలువల్ల పెరుగునట్లు, సంఘమును దేవుడు వాక్యమను పాలువలన పెరుగునట్లు చేసెను. మరియు రెండు పోషణ సాధనములు కలవు. 1. పాతనిబంధన గ్రంథము. 2. క్రొత్త నిబంధన గ్రంథము పాత నిబంధన గ్రంథములో ఛాయా రూపముగా ప్రభువునుగూర్చి ఉన్నది. క్రొత్తనిబంధన గ్రంథములో నిజరూపమున్నది. క్రీస్తుప్రభువుని రూపము చూపు పాత నిబంధన క్రొత్తనిబంధన ఈ రెండును కవలలను పోలియున్నది. మరి రెండు సాధనములు కలవు. బాప్తీస్మము ప్రభుభోజన సంస్కారము. బాప్తిస్మము వలన విశ్వాసికి రక్షణ, నిరీక్షణ, క్రైస్తవసంఘ ప్రవేశమును కలుగును. ప్రభువు భోజన సంస్కారము వలన ఆత్మీయ జీవనవృద్ధి కలిగి, క్రీస్తుప్రభువుని రూపమునిచ్చును. ఈ రెండును కవలలను పోలియున్నవి. మరి రెండు కలవు. 1. ప్రార్థన 2. దైవసన్నిధిలో కనిపెట్టుట విశ్వాసి ప్రార్థనలో తన మనవులను చెప్పుకొనును. దైవసన్నిధిలో కనిపెట్టుట వలన ఆత్మీయ జీవనవృద్ధి దైవసహవాసవృద్ధి కలిగి ప్రభువు కనబడి మాట్లాడుట అను అనుభవము పొందును. ఇవి రెండును (ప్రార్థన దైవసన్నిధిలో కనిపెట్టు) కవలలను పోలియున్నవి. మరి రెండు కలవు. 1) దైవగ్రంథమైన బైబిలు. 2) వ్యాఖ్యానకర్తలు వ్రాసిన గ్రంథములు దైవగ్రంథమైన బైబిలునందు శారీర ఆత్మీయ జీవితములకు అవసరమైన సర్వసంపదలు సమస్త దీవెనలు కలవు. క్రీస్తుప్రభువుని నరరూపమును దైవరూపమును క్రీస్తుసంఘ వధువు రూపమును కలవు.

ఈ గ్రంథములోని వాక్యభావములను ప్రభువువలన అందుకొని వ్రాసిన వ్యాఖ్యాన గ్రంథకర్తలు అనుభవ రూపమును చూపు వ్యాఖ్యాన గ్రంథములును అవసరమే గాన ఈ రెండును కవలలను పోలియున్నవి. మరి రెండు కలవు సంఘమునకు సౌఖ్యమును శ్రమలును, ఇవి కవలలు, ఎందుకనిన సంఘమునకు ఒక సౌఖ్యకాలముండిన, శ్రమకాలములేని యెడల పెరుగుదల యుండదు. శ్రమలు లేని యెడల సంఘమునకు సౌందర్యరూపముండదు. పరలోకపు సంపద ఉండదు. పరలోక అంతస్థు ఉండదు. గాని ఈ రెండును అవసరము గనుక సౌఖ్యము శ్రమ కవలలను పోలియున్నవి. సంఘములు ఇప్పుడు విదేశములవల్ల పోషింపబడుచున్నవి. కాని స్వయముగా పోషణలోనికి రావలయును. ఆది సంఘ స్థాపనకాలమందు (విదేశపోషణ) ప్రారంభమైనది. జనసంఖ్య వృద్ధియైనప్పుడు స్వపోషణ అవసరమైయున్నది. బాల్యమందు పాలు- ఎదిగిన పిమ్మట గట్టి పదార్థములను అవసరమైనట్లు బాల్యమందు విదేశపోషణ ఎదిగిన పిమ్మట స్వపోషణ అవసరము. విదేశపోణష స్వపోషణ ఈ రెండు కవలలను పోలియున్నవి. సంఘమునకు మొదటి పోషణ సాధనము క్రీస్తుప్రభువు. రెండవపోషణ సాధనము బోధకుడు. ఈ ఇరువురు కవలలను పోలియున్నారు. పోషణ అనునది నిత్యము ఉండవలసినది పిల్లలకు ఎప్పుడు ఏమిపెట్టవలెనో అది తల్లికి తెలియును. అట్లే ప్రభువు పూర్వకాల సంఘస్థులకు

వారికర్థమైనంత మట్టుకు వాక్యగ్రంథములోని సామాన్యాహారము వారికందించెను. ఇప్పటికాలమునకు అది చాలదు. కనుక ప్రభువు వాక్యగ్రంథములోని మర్మమైన విషయములను తెలియజేయు చున్నారు. అందుకే ఈ వచనములో ప్రభువు సంఘమునకు గల రెండు పోషణ సాధనములతో శ్లాఘించుచున్నారు.

పైన చెప్పిన రెండేసి రెండేసి చూడగా ఒకటి లేకుండ రెండవది ఉండుటకు వీలుపడదు. గనుక అవన్ని కవలలను పోలియున్నవి. అన్ని కాలములలోను అన్ని మిషనులలోను ఉన్న విశ్వాసులయొక్క అనుభవములు జ్ఞానమును వేరువేరుగా ఉండును గాని దైవభక్తి ఒక్కటే గనుక భక్తిభాగము మనము అంగీకరింపవలసినది.

ప్రియచదువరీ! క్రీస్తుప్రభువు అందించువార్త నందుకొని ఆయన స్వరూప సౌందర్యమునకు మారు దీవెన నీకు కలుగునుగాక.

మహిమగల పెండ్లికుమారుడనైన ప్రభువా! వధువు సంఘమునకు నీ అంతరంగమందు నీవు దాచి ఉంచిన మర్మమైన నీ వాక్యాహారము నిచ్చి సిద్ధపరచునట్లు మమ్మును ఆ వధువు అంతస్థుకు సిద్ధపరచుమని పెండ్లికుమారుడైన యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

“ఎండ చల్లారి, నీడలు జరిగిపోవువరకు గోపరస పర్వతములకు సాంబ్రాణి పర్వతములకు నేను వెళ్ళుదును.” పరమగీ॥ 4:6.

ప్రియుడు ప్రియురాలిని, ఈ అధ్యాయములోని 1-5వచనము వరకు కొనియాడుచుండెను. ప్రియురాలు ఈ స్థితికి తగనని చెప్పి తనను మరుగు చేసికొనుచు, ఈ వచనము పలుకుచున్నది.

ప్రార్థన:- దేవత్వముయొక్క సర్వపరిపూర్ణత నీ శరీరాకారమందు కనబరచిన ప్రభువా! మా శరీరమందు నీ దైవరూపమును పరిపూర్తి చేయుటకు మాతోయుండాలు మాతో మాటలాడుమని సదాసహకారియైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఎండ:- సృష్టిలోని సూర్యుని వలన కలిగిన ఎండ 1:6నందు గల ఎండ, వధువు సంఘమునకు కలిగిన శ్రమ అను ఎండ, విశ్వాసి చేసిన ప్రార్థన త్వరగా నెరవేరనందున కలిగిన ఆవేదన మరియొక ఎండ. ఈ వచనములోని ఎండ, ప్రభువు త్వరగావచ్చుచున్నాడని, వధువు సంఘము కనిపెట్టుచున్నది. ప్రభువు త్వరగా రాకపోవుటయే ఈ ప్రియురాలికి కలిగిన ఎండయైయున్నది. ప్రియుడు వచ్చిన ఎండ చల్లారును. పాతనిబంధన కాల సంఘము ప్రియుని మొదటిరాక కొరకు కనిపెట్టెను. ఆ కనిపెట్టిన పాతనిబంధన కాలపు సంఘపు ఎండ క్రీస్తుప్రభువు నరరూపిగా వచ్చినందున

చల్లారినది. అట్లే ప్రియుడైన ప్రభువు మేఘారూఢుడై వచ్చి ఆయన సంఘమును కొనిపోయినప్పుడు ఈ వధువు సంఘముయొక్క ఎండ చల్లారును.

నీడలు జరిగిపోవువరకు:– 1) 1:7 శ్రమకాలమందు శ్రమపోయి హాయినిచ్చు నీడ. ఇది ప్రభువు మూల వచ్చునది. 2) 2:4 నీడలోని దైవ సహవాసపు నీడ. 3) 2:17లోని ఛాయా రూపములైనవి. నిజస్థితి కానివి ఇవి 4:6. ఈ వచనములోని నీడలు, ఒక్కటే అనగా పాతనిబంధన కాలములోని ప్రవచనములు దర్శనములు వాగ్ధానములు, ఆచారములలోను, క్రీస్తుప్రభువును వారు ఛాయా రూపముగా చూచిరి. క్రీస్తుప్రభువు రాగా, ఈ నీడలు పోయెను. అట్లే, ఈ రెండవరాక కాలమందుగల దర్శనములు, ప్రవచనములు, స్వప్నములు ఇవియు నీడలే. ప్రభువు రెండవమారు వచ్చిన, ఇవి అన్నియు జరిగిపోవును నిజరూపము క్రీస్తుప్రభువే. 2కొరింథి. 3:12.

గోపరస కొండలు:– అనగా పరిమళపు వాసనను తెలుపునది అనగా ఇది స్తుతిని తెలుపు కొండ, కొండను ఈ లోకములో ఎక్కుట ఎంత కష్టమో అట్లే ప్రార్థనా జీవితము కష్టము. ప్రార్థనా పద్ధతి రెండు భాగములు అంటే మొదటి భాగము సాంబ్రాణి కొండలు.

(1) మనో నిదానము:– అంటే అన్నీ మరచి ప్రభుని తలంపే దీక్షతో కలిగియుండుట. ఇది కష్టతరమైనను, ఈ కొండ ఎక్కవలెను కీర్తన. 57:7 హెబ్రీ. 12:2,3.

(2) పాపపుటొప్పుదల లేక పశ్చాత్తాపపు కొండ:– తన పాపములను, లేక వారి పాపములను, కన్నీళ్ళతో ఒప్పుకొనుట, ఎవరికి వ్యతిరేకముగా ఏ పాపము చేసినారో వారివద్ద ఒప్పుకొనుట. ఇది చేదులన్నిటిలో చేదైనది. కీర్తన. 32:5 1యోహాను. 1:7–9 కీర్తన. 32:1,2 కీర్తన. 51వ అధ్యాయము.

(3) వ్రతపు కొండ:– కష్టమైనా సౌఖ్యమైన ప్రార్థన నెరవేరిన నెరవేరకపోయినా క్రీస్తుప్రభువునే హత్తుకొని యుందును అనే వ్రతము కలిగి యుండునది. హబక్కూకు 3:17.

(4) దైవచిత్తమనే కొండ:– తన ఇష్టములన్నీ చంపుకొని, దేవుని చిత్తమును నెరవేర్చుటకై క్రీస్తు ప్రభువును తన హృదయ సింహాసనముపై ప్రతిష్టించుకొనునది. ఉదా:– అబ్రాహాము ఎక్కిన మోరియా కొండ. అపో. కార్య. 22:10,11 రోమా. 12:1.

(5) ప్రార్థన కొండ:– ఇక్కడ సర్వాంశములు అందరికొరకు అన్నిటి కొరకు విసుకక నిత్యము ప్రార్థన చేయుకొండ. లూకా. 18:1 యోహాను 14:14 యెషయా 65:24.

(6) రెండవ భాగపు కొండలు గోపరసపు కొండలు:– ఇవి స్తుతి కొండలు. దేవుని దివ్యలక్షణములను ఎత్తి స్తుతించవలెను. యెషయా 6:3 కీర్తన. 119, 164 ప్రక. 4:8–11 ఉపకారముల కొరకు స్తుతి. కీర్తన. 103:2. అపకార నివారణ స్తుతి.

కీర్తన. 10:9. ఇదే పరిమళ వాసనను పరలోకమునకు పంపు స్తుతికొండ. స్థితికొలది స్తుతి స్తుతికొలది పరలోకపు గతి తెచ్చుకొండ. పరమందు 4 జీవులు, దేవదూతలు, పరిశుద్ధులు, సర్వసృష్టి చేసిన స్తుతులను ప్రకటన 4,5 అధ్యాయములలో చూడగలము. శ్రమలో యోబు స్తుతించిన స్తుతి పరమునకు పరిమళ వాసనగా నుండెను. సంపూర్ణ స్తుతి గీతము ఆంధ్రా క్రైస్తవ 572 "స్తుతియు మహిమయు" అను కీర్తన "గుమగుమ వాసన గొట్టగ ప్రార్థ–నములు స్తుతులు నర్పణములు నాహ్వా–నము దేవునికి స–న్నాహమౌ పరిమ–ళములై యుండవ–లయమునని యనిపించు ॥మంగళ ప్రమోదము॥ తెలుగు క్రైస్తవ కీర్తనలోని 98వ కీర్తన 4వ చరణము.

(7) సహవాసపు కొండ:– కీర్తన. 37:7 యెషయా 40:31. ఎంత సమయమైనను, ఎప్పుడైనను క్రీస్తుప్రభువుతో సహవాసము చేయుటకై ఆయన సన్నిధిలో కనిపెట్టుటను నేర్పు కొండ. ఇక్కడ ప్రభువు మన కొరకు గమనించిన సమస్తము కలిగినవని నిరుకు తెలుపు కొండ. ప్రియుడు ప్రియురాలితో మాట్లాడుకొండ. ప॥గీతము అనుభవమును చూపు కొండ. ఆంధ్రా క్రైస్తవ కీర్తన పుస్తకములోని 347 కీర్తన 3వ చరణము "ముందు నా మనసు దే– వుని కప్పగింతు – నందరి –నీస్మత్తు–ల్యముగా ప్రేమింతున్ – సందేహ రాహిత్య – సరణిలో నిల్చి = పొందబోయెడు ముక్తి భావియందె గాంతు ॥ఆనందమగు ముక్తి॥

భూలోకములోనుండి పరలోకమందున్న దేవుని సింహాసనము వరకు ఎక్కివెళ్ళు కొండలు ఎన్ని ప్రార్థనలు చేసినను, వధువు సంఘముగా తయారుకాలేము గాని, స్తుతికొండ, సహవాసపు కొండ ఎక్కిన తయారు కాగలరు. ఈ స్థితియే సంఘములో తక్కువగా నున్నది.

ప్రతి విశ్వాసి ఈ ప్రతి కొండను ఎక్కిన, మనకు గల ఛాయా రూపములైన నీడలు అంతరించిపోవును. నిజరూపమైన క్రీస్తుప్రభువును మేఘములో కలిసికొనగలము. అందుకే ప్రియురాలు ఎండ చల్లారి నీడలు జరిగిపోవు వరకు గోపరస పర్వతములకు, సాంబ్రాణి పర్వతములకు నేను వెళ్ళుదునని అనుచున్నది. ఈ పర్వతములను ప్రియురాలు ఎక్కిన, ప్రియుడు త్వరగా వచ్చునని ఎరిగి ఇట్లు పలుకుచున్నది.

ఎట్టి స్థితిగలవ్యక్తి అయినను ఈ ప్రార్థనా పద్ధతిని అనుసరించిన యెడల ఇహమందున్న సమస్త శ్రమలను జయించి పరమునకు వధువు రూపములో వెళ్ళగలరు.

ప్రియ చదువరీ! పరిమళ వాసనగల ఈ కొండలనెక్కి వధువు రూపమును అందుకొనగల దీవెన నీకు కలుగును గాక!

ప్రార్థన:– ప్రియప్రభువా! ఎంతకష్ట పరిస్థితియైనా భరించి ఈ పరిమళ వాసనగల కొండలను ఎక్కి నీ సహవాస అంతస్తుగల వధువుగా తయారుకాగల దీవెన దయచేయుమని పెండ్లికుమారుడుగా రానైయున్న యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నా ప్రియురాలా! నీవు అధిక సుందరివి. నీయందు కళంకమేమియు లేదు." పరమ. 4:7.

ప్రియుడు ఈ గీతమునందు అనేకమారులు నా ప్రియురాలా అని సంబోధించుచుండెను. నా ప్రియురాలా అని ఆయన సంబోధించునప్పుడెల్ల ప్రియురాలికి కలిగిన ప్రత్యేక స్థితిని తెలియజేయుచునే ఉన్నారు. పై అధ్యాయములో అనేక మారులు సుందరీ! అని సంబోధించెను కాని ఇక్కడ అధిక సుందరీ అని సంబోధించుచుండెను. ప్రియురాలు ప్రియునితో కలిగిన సహవాసములో అప్పుడప్పుడు మందస్థితిని కలిగియున్నను మరలా దానిని సవరణ చేసికొని సహవాసము వృద్ధిచేసికొన్నది. కనుకనే అనేక స్థలములలో సుందరిగా ఉన్న ఈమె అధిక సుందరిగా ప్రియునికి కనబడుచున్నది. అందుకనే ప్రియుడు అధికసుందరీ అని పిలుచుచున్నారు. ప్రియురాలి యొక్క కళంకములేని రూపము ప్రియునికి కనబడుచున్నది. కనుకనే అధిక సుందరీ అని సంబోధించుచున్నారు. కళంకమనగా పరమగీతమందు పాపమనే ప్రమేయములేదు. కాని అప్పుడప్పుడు తన స్థితిలో చల్లబడుట మందస్థితి కలిగియుండుట కనబడుచున్నది. గాని ఏ విరోధమైన పాపము ఉన్నట్టులేదు. ఈ మందస్థితివల్ల ప్రియురాలు కళను పోగొట్టుకొనుచున్నది. ఇక్కడ తన కళను ప్రియునికి చక్కగా కనపరచినందున నీయందు కళంకమేమియులేదు. కనుక నీవు అధిక సుందరిని అని పలుకుచున్నారు. అధిక సుందరుడైన ప్రభువునుబట్టి ఈ ప్రియురాలికి అధిక సుందరరూపము కలిగినది. కళంకము లేకుండుట అనగా పరిశుద్ధమైనది అని అర్థము. అనగా ఆత్మాహారము, ఈ పరిశుద్ధత ప్రియుని వలన కలిగినది. అంగీకార స్వభావమును కనపరచుటయే, ప్రియురాలికి కళంకములేని స్థితి. అందువల్ల ప్రియుడు నీయందు కళంకమేమియు లేదని పలుకుచున్నారు. కళంకమనగా మరొక అర్థము. దేవుడు పరిశుద్ధుడు గాన నాకెందుకు శోధనలకు సెలవియ్యవలెను? అని అనుటయే కళంకము. శరీర బలహీనతలనుబట్టి అప్పుడప్పుడు ఇట్టి స్వభావము కలుగును. ఎన్ని శ్రమలు వచ్చినను తండ్రిపై మీద నిందమోపని విశ్వాసులకు ఏ కళంకము అంటుకొనదు. అట్టివారే ఏ కలంకము లేనివారు అట్టివారినే ప్రభువు నా ప్రియురాలా! నీవు అధికసుందరివి నీయందు కళంకమేమియు లేదని పలుకుచున్నారు.

ప్రార్థన:- ప్రియ ప్రభువా! నీతో సహవాసము కలిగి కళంకములేని అధిక సుందరరూపమును కలిగియుండుటకు నీ కృపను దయచేయుమని కృపామయుడైన యేసునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"ప్రాణేశ్వరీ! లెబానోను విడిచి నాతోకూడ రమ్ము లెబానోను విడిచి నాతోకూడ రమ్ము. అమాన పర్వతపు శిఖరమునుండియు శెనీరు హెర్మోను శిఖరమునుండియు సింహ వ్యాఘ్రములుండు గుహలుగల కొండలపైనుండియు నీవు క్రిందికి చూచెదవు." ప॥గీ॥ 4:8.

ప్రార్థన:- ప్రియప్రభువా! నీవు పలికిన పలుకులలో నీ ప్రేమచేత మాకు చేసిన సర్వమును కనబడుచున్నది. గనుక ప్రేమగల నీ పలుకులలో నీవు మాకు అగపడునట్లు మాతో మాటలాడుమని కృపగల దేవుని ప్రార్థించుచున్నాము తండ్రీ! ఆమేన్.

ప్రాణేశ్వరీ:- (Spouse, Bride) ప్రియుడు తన ప్రాణముపెట్టి ప్రియురాలిని సంపాదించెను. ప్రియుని ప్రాణముకన్న ప్రియురాలినే ప్రీతికరముగానెంచి ప్రియురాలిని ప్రాణేశ్వరి అని పిలుచుచున్నారు. ఎందుకనగా ప్రియుడు తన ప్రాణము పెట్టినందువల్ల కలిగిన మహిమ ఎట్టిదో ఆ మహిమను ప్రియురాలు తన ప్రాణము పెట్టునంతగా ప్రేమ కనబరచగలిగినదే ప్రాణేశ్వరి. అనాదికాలములోనే ప్రియుడు తండ్రియొక్క అంతరంగమునుండి భూమిమీద తయారయ్యే వధువు సంఘముయొక్క సౌందర్యమునుచూచి, నరుడుగా లోకమునకు వచ్చి అనేక అవమానకరములైన శ్రమలు కలిగినను తండ్రి తనకొరకు సిద్ధముచేసే వధువుయొక్క సౌందర్యమునే చూచుచు శ్రమలను సహించెను. తన వధువుయొక్క ఆత్మీయ సౌందర్యము పెరుగు కొలది ఆయారీతుల ప్రియుడు ప్రియురాలిని సంబోధించుచుండెను.

లెబానోను:- అనగా తెల్లనివి అని అర్థము. (మంచుతో కప్పబడినవి) ఈ కొండలు అనేకచోట్ల అలంకారరీతిగా ప్రశంసించబడెను. ఈ కొండలపైన సువాసన మిగుల మధురమైనది (ప॥గీ॥ 4:11 హోషేయా 14:6). దాని వృక్షములు మిగుల వైభవమును, దాని పుష్పములు అతి సౌందర్యవంతమైన స్థితిని తెలియజేయుచున్నవి. అనగా ఇది లోకము యొక్క సౌందర్యమును చూపుటకు పోల్చబడియున్నది.

లెబానోను విడిచి నాతోకూడరమ్ము:- అనగా లోకధనము, సౌందర్యము, కీర్తి, విద్య, గర్వము ఇవన్నియు విడిచి రమ్మని అర్థము. ఇవన్నియు నీకు పాపశోధనలకు కారణములు. ఇవన్నియు ఆత్మకు హాని, గనుక లోకమును విడిచిరా లోకమును అనగా సృష్టిని విడిచి కాదుగాని లౌక్యమును విడిచిరా! అని అర్థము. దేవుని వలన అనేక వర్తమానములు విన్నను, అనేక అద్భుతములు చూచినను కొందరు లౌకికమును విడిచిపెట్టరు. లోతు కుటుంబము దేవుని వలన పిలువబడిన అబ్రాహాము కుటుంబమును వెంబడించినను, దేవుని వలన కలిగిన మహా అద్భుతములు చూచినను, రాజుల వలన పట్టుబడి చెరలోనికి వెళ్ళిన లోతు కుటుంబము అబ్రాహాము వలన విడిపింపబడిన సమయములో సొదొమరాజు మనుష్యులను నాకిచ్చి ఆస్తి అంతయు నీవే తీసికొనుమని అబ్రాహాముతో అనగా నేను అబ్రాహామును

ధనవంతునిగా చేసితినని నీవు చెప్పకుండునట్లు ఒక నూలు పోగైనను చెప్పులవారైనను నీ వాటిలోనిది ఏదైనను తీసికొనని, చెయ్యి ఎత్తి దేవుని ఎదుట ప్రమాణము చేసిన అబ్రాహాము జీవితస్థితిని ఎరిగినను, సొదొమ నాశనకాలమందు లోతు కుటుంబ రక్షణకొరకు అబ్రాహామును బట్టి దేవదూతలను పంపిన లోతు ఇంటివారు ఇంకా తడువుచేయుచుండగ దేవదూతలు వారిచేతులను పట్టుకొని నాశనము కానైయున్న సొదొమనుండాల బయటికి తీసికొనివచ్చినను, లోతు భార్య దేవుడు చూపించు రక్షణ స్థలము వైపు చూడక నాశనమగుచున్న సొదొమవైపు చూచి, ఉప్పు స్తంభాలమైనట్లు నాశనకరమైన లౌకికమువైపే కొందరుచూచి, నాశనమగుదురు. అందుకే ప్రియుడు లౌకికమను నాశనస్థితిని విడలచిరమ్మనుచున్నారు. దేవుడు అబ్రాహామును నీ దేశమును, నీ బంధువులను, తండ్రుల ఇంటిని విడలచి రమ్మని పిలిచినప్పుడు దేవునిమాట ప్రకారమువచ్చి గొప్ప బలుక్తుడై రాజువలె భాగ్యవంతుడై దైవజనాంగమైన యూదులకు పితరుడై తన కుమారుని బలియిమ్మని దేవుని పరిశోధనకు నిలిచి నా దేవుడే చూచుకొనునని చెప్పి కుమారుని బదులు బలముగల పొట్టేలును దేవునివలన పొంది దేవునికి బలిచేసిన విశ్వాస వీరుడయ్యెను. అబ్రాహామువలె లోకమును పూర్తిగా విడచి దేవునినే వెంబడించిన వారును నేటివరకు అనేకులు కలరు. లౌక్యమును విడలచి నాతో కలసి నడువుము అని ప్రియుడు ప్రియురాలిని పిలుచుచున్నాడు. ఈలాగున రెండుమారులు ఉన్నది. అనగా ఈ విడచివచ్చుట అనునది ఎంత ప్రాముఖ్యమో రెండుమారులు పిలుచుటనుబట్టి తెలియుచున్నది. 1) నాతోకూడ రమ్మని ప్రభువు పిలుచు మొదటి పిలుపు నాతోకూడ నడచుటకు రమ్మని అర్థము. 2) రెండవమారు నాతోకూడ రమ్మని పిలుచుట నాతోకూడ పరలోకమునలో నుండుటకు రమ్మని అర్థము. ఇదే రాకడ పిలుపు. హనోకు దేవునితో నడచి పరమునకు మరణము లేకుండ దేవునితో పరమునకు వెళ్ళెను. అట్లే ప్రియుడైన ప్రభువుతో లోకములో నడచి నడచి రేపు మహిమ మేఘమెక్కి నిత్యము ప్రియునితో మహిమ లోకములో నుండుటకు ప్రియుడు రమ్మని పిలుచుచుండెను. **1) అమాన పర్వతములు:-** ఇది పడమర భాగమును తెలుపునది. **2) శెనీరు:-** దక్షిణ భాగమును తెలుపునది ద్వితీ. 3:3-9). హెర్మోను:- తాబోరనియు (కీర్తన. 39:12) సీయోననియు (కీర్తన) 133:3. హెర్మోననియు యెహోషువ 11:3-9). దీనికిగల పేర్లు ఇది తూర్పున నున్నది. ఇవన్నియు లెబానోను పర్వత భాగములు పర్వత శిఖరములు ఇవి ప్రపంచములోని నాలుగు దిక్కులను సూచించుచున్నవి. అనగా ప్రపంచములోనున్న వారందరిని ప్రభువు పిలుచుచున్నట్లు కనబడుచున్నది (మత్త. 8:11). ప్రభువు 1. తూర్పునుండాల పడమరనుండాల జనులను పిలుచుచున్నారు. ప్రపంచము రెండు గోళములు (1) తూర్పు గోళము (2) పడమటి గోళము అనగా ప్రపంచము అంతటినుండాల జనులను రమ్మనుచున్నారని తెలియుచున్నది. లెబానోనను లౌకికము అనులోకములో ఉన్న శిఖరములనుండాల క్రిందికి రమ్మని ప్రియుడు పిలుచుచున్నారు. లౌకిక శిఖరములు అనగా విద్యా, ఉద్యోగములను, శిఖరములను సౌందర్యము, ధనముల్లు కలిగిన

గర్వము అను శిఖరములను , కులము కీర్తిలున కలిగిన గర్వములను, శిఖరములను దిగిరమ్మని ప్రియుడు పిలుచుచున్నాడు. నాశనమునకు ముందు గర్వము నడచును గనుక నాశనము నుండి తప్పించుకొనుటకు గర్వమును విడచి రమ్మని పిలుచుచున్నాడు. ఎందుచేతననగా ఈ శిఖరములు గల పర్వతములలో సింహవ్యాఘ్రములు ఉండును. వీటివల్ల హాని గనుక శిఖరములను దిగి రమ్మని పిలుచుచున్నారు.

సింహము:- సాతాను (1పేతురు 5:8) గర్జించు సింహమువలె ఎవరిని మ్రింగుదునా అని తిరుగుచున్నాడు. ఈ గర్జించు సింహముయొక్క క్రియలను లయపరచుటకే దేవుని కుమారుడు ప్రత్యక్షమాయెను. ఈ దేవ కుమారుడే యూదా గోత్రపు సింహము. ఈ యూదా గోత్రపు సింహమే విశ్వాసికి లేక వధువుకు శత్రు బలమంతటిమీద అధికారమిచ్చెను (లూకా. 19:20). వధువు పాదముల క్రిందవేసి చితుక త్రొక్కును (రోమా. 16:20). ఇట్టి అధికారముగల వధువు ఎదిరించగా గర్జించు సింహము అను పేరుగల సాతాను పారిపోవును. ఇతడు ఇంత పిరికివాడు అని గుర్తింపగలము (యాకోబు 4:7).

వ్యాఘ్రములు:- 1) క్రూరమృగము (ప్రక. 13:1) ఇతడే అంతెక్రీస్తు. ఇతడు ఏడేండ్ల మహాశ్రమ కాలములో మొదటి 3 1/2 సం॥లలో అధికారమునకు వచ్చి మిగిలిన సంఘమును బహు శ్రమలపాలు చేయును. ఇతడు ఇంక భూమిమీదికి రాలేదు. కాని ఇతని ఆత్మ పనిచేయుచున్నది (1యోహాను 4:3). దీనియొక్క పని ఇప్పుడు జరుగుచున్నది. అనగా నేనే క్రీస్తునని చెప్పుకొనే అనేకులను లోకములో ఏర్పరచినది. అట్టివారు అనేకులు చనిపోయిరి. ఇప్పుడు బ్రతికియున్న వారిలోను ఉన్నారు. వారిలో ఒకరు లారీ. లారీవలె అంతెక్రీస్తు ఆత్మ కలిగి, దైవప్రత్యక్షతగల ఒక విశ్వాసికి కనబడగా అప్పటినుండి ప్రభువు కనబడుట ఆగిపోయెను. ఈ లారీ సంబంధులకులు గుడికి వెళ్ళనక్కరలేదని బోధింతురు. అది విని ఈ విశ్వాసి గుడికి వెళ్ళుట మానివేసెను. విశ్వాస భ్రష్టురాలైనది తరువాత వారి పాస్టరుగారు గుర్తువచ్చి వారియొద్దకు రాగా కొన్ని సంగతులు చెప్పి ప్రార్థింపగా ఆ అంతెక్రీస్తు ఆత్మ ఆ గృహమును విడచి పోయినది.

2) భూమిలోనుండి పైకి వచ్చిన మరియొక మృగము:- అబద్ధ ప్రవక్త. ఏడేండ్ల శ్రమకాలములో చివరి 3 1/2 సం॥లలో వచ్చును. ఇతడు విగ్రహములలో ప్రవేశించి మాటలాడి విగ్రహములే మాట్లాడునవని అనిపించును. దీనియొక్క పని ఇప్పుడు కనబడుచున్నది. అనగా ఈ దినములలో అనేక విగ్రహములను నిలుపుచున్నారు. వీటినిబట్టి చూచినప్పుడు రాకకాలము సమీపించినదని తెలియుచున్నది. వీటివల్ల హాని గనుక వీటిని విడచిరమ్మని అర్థము. గనుక ఈలోకములోని లౌక్యమునకు ఆకారములు వీరే. చివరకు వీలిగతి నాశనమే. వీరిని అనుసరించువారి గతియు అదే. గనుక వీటన్నిటిని విడచి నాతోకూడ ఉండుటకు

రమ్మని ప్రియురాలిని ప్రియుడు పిలుచుచున్నాడు. ప్రియుని వద్ద శాంతి, ఆనందము, సకల విధములైన సౌఖ్యములు, నిత్యజీవము కలవు. ఆంధ్రా క్రైస్తవ కీర్తనలలోని 605 కీర్తన. స్తోత్రము చేయరె సోదరులార అను కీర్తన 3వ చరణములో “కన్నీరుండదు, చావు కష్టములెన్నటి కుండవుగా - కన్నను మన శృం-గారపు బ్రతుకు-లెన్నతరముకాదె॥

క్రిందికి చూచెదవు:- లౌక్యమును పర్వత శిఖరముల మీద ఉండు వారి దృష్టి ఎప్పుడు క్రిందివైపు అనగా లోకమువైపు లౌక్యమువైపు ఉండును. ప్రియునివైపు చూచు వినయ స్వభావము కలవారి దృష్టి ఎల్లప్పుడు ప్రభువువైపును, పరలోకమువైపును ఉండును. పైన క్రీస్తు ప్రభువు దేవుని కుడి పార్శ్వమున కూర్చొనియున్నారు. గనుక మన జీవము క్రీస్తుతోకూడ దేవునియందు దాచబడియున్నది. గనుక పైనున్న వాటిమీదనే మనసు పెట్టుకొనవలెను. గాని భూసంబంధమైన వాటిమీద కాదు (కొలస్స. 3:1-3).

ప్రార్ధన:- ప్రియప్రభువా! లోకసంబంధమైన వాటిమీద నా దృష్టిని నిలుపక పరమందున్న నీవైపే సదా నా దృష్టి నిలుపునట్లు నన్ను నడిపించుమని ప్రాణప్రియుడైయున్న క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ ఆమేన్.

“నా సహోదరీ! నా ప్రాణేశ్వరీ! నీవు నాహృదయమును వశపరచుకొంటివి ఒక చూపుతో నా హృదయమును వశపరచుకొంటివి. నీ హారములలో ఒక దానిచేత నన్ను వశపరచుకొంటివి.” పరమ. 4:9.

ప్రార్ధన:- మహిమజ్యోతియైన ప్రభువా! నీమాటవల్ల జ్యోతులను కలుగజేసిన నీవు మాతో మాట్లాడి మమ్మలను మహిమ జ్యోతులుగా తయారు చేయుమని క్రీస్తుప్రభువు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ప్రియుడైన ప్రభువు ప్రియురాలిని ఆయా రీతులుగా ఇది వరకు సంబోధించెను. ఇక్కడ రెండు బిరుదులతో సంబోధించుచుండెను. 1) సహోదరీ, 2) పెండ్లికుమార్తె. ఈ రెండు బిరుదులను పొందుపరచెను. ఈ రెండు వరుసలకు భేదము కనబడుచున్నది. అబ్రాహాము తన భార్యను సహోదరీ అనిచెప్పెను. అది సరిగానేయున్నది. కాని ఆమె తన భార్య అని చెప్పుకొనలేదు (ఆది. 20:2 20:11,12). ప్రభువు తన సంఘమును సహోదరీ మరియు పెండ్లికుమార్తె అని చెప్పుచున్నారు. ఎందుచేత సహోదరీ అనగానేమి? (హెబ్రీ. 2:16) యేసుప్రభువు మానవ శరీర రక్తములను ధరించుటనుబట్టి మనకు సహోదరుడాయెను. కాబట్టి మనము ఆయనకు సహోదరులమైయున్నాము (యోహాను 20:17నుబట్టి చూడగా నా దేవుడను, నీ దేవుడనునైన తండ్రీ యొద్దకు వెళ్ళుచున్నానని చెప్పెను. అనగా నరావతారుడైన ప్రభువునకును, శిష్యులకును, ఒక్కడే తండ్రి యున్నాడని అర్ధము గనుక మనము సహోదరులమైయున్నాము. కనుకనే సహోదరుల యొద్దకు వెళ్ళి చెప్పుడని ప్రభువు చెప్పెను. (మత్తయి 12:50)ని బట్టి చూడగా దైవచిత్తాను సారముగా చేయువారు మాత్రమే సహోదరులని చెప్పెను. ఈ విషయమునుబట్టి ఆలోచించగా క్రీస్తుయొక్క మానవత్వమును

జ్ఞాపకము చేసికొనగలము. ఎందుకంటే క్రీస్తుయొక్క దైవత్వమును ధ్యానించినచో ఆయన మనకు తండ్రియగును. సంఘము ప్రభువునకు పెండ్లికుమార్తెయైనది. లోకములోని పెండ్లికుమార్తె అంతా పెండ్లి కుమారునిలో చేరును (మత్తయి 19:29)లో ప్రభువు ఏమి చెప్పిరి? తండ్రినైనను, తల్లినైనను సమస్తమును విడచిపెట్టినవాడు నిత్యజీవమును పొందును. సంఘము లోకములోనున్న సమస్త వైభవమును విడచి ప్రభువుతో చేరుచున్నది. గనుక పెండ్లికుమార్తెయైనది (యిర్మీయా 31:32 యెషయా 54:5,6 యెషయా 62:5).

చూపుతో వశపరచుకొనుట:– వ్యాధులనుండి, శత్రుభీతినుండి తప్పించుకొనుట, కష్టములు, కరువులు మొదలగు అపాయములనుండి తప్పించుకొనుట కొరకు శరీరాత్మల రక్షణ మొదలగు అక్కరల కొరకు ప్రార్థన దేవునివైపు చూచుట, ఈ రీతిని దేవుని ఆశ్రయించినవారు లోకమంతటిలో, అన్ని కాలములలో అనేకులు కలరు.

1) ఇది ప్రార్థన చూపు:– బైబిలు గ్రంథమంతటిలోను సంఘ చరిత్ర అంతటిలోను, ఇట్టివారిని అనేకులను చూడగలము. తెలుగు క్రైస్తవ కీర్తనలలోని 90వ కీర్తన, 1వ చరణము. 'ఎన్నాళ్ళుండగ వలె –నింటికి దూరముగా – కన్ను చూడదు నిన్ను – గాని చేరుచునుండు – నేను వచ్చువరకు ॥మహిమ॥ ఈ చరణమునందు దేవునిని కన్ను చూడదుగాని, ప్రార్థన చూచునని గలదు.

2) జ్ఞానచూపు:– 1) లోకజ్ఞానమువల్ల సృష్టిలో ఎక్కడ ఏవి ఉన్నవో అన్నిటిని తెలిసికొనగలరు. 2) ఆత్మీయ జ్ఞానమువలన పరలోక రాజ్యసంబంధమైన వాటన్నిటిని చూడగలుగుచున్నారు.

3) విశ్వాసచూపు:– పాతనిబంధన, క్రొత్తనిబంధన భక్తులందరు దేవునిలోనివి, పరమందున్నవి, వారికి కావలసిన సమస్తము పొందక మునుపే తమ విశ్వాస దృష్టిచేత చూడగలిగినారు. వీరందరూ వాగ్దాన ఫలము పొందక పూర్వమే దూరమునుండి చూచి వందనము చేసిరి (హెబ్రీ. 11:10–13).

4) ధ్యానచూపు:– బైబిలు గ్రంథమంతటిలో దేవుని వాక్యమును, దేవునిని దేవునికి కలిగిన సమస్తమును, ధ్యానించిన ధ్యానపరులు ఎందరో కలరు. వారిలో దావీదు కీర్తన 104:34లో దావీదు ధ్యానించి దేవుడు కలుగజేసిన సృష్టియంతటిలోనికి ప్రవేశించి, తాను స్తుతించి, సృష్టిలో నున్న వాటన్నిటిచేత దేవునిని స్తుతింపజేసిన ధ్యానపరుడు. ఈయనే ధ్యానము వలన గొప్ప స్తుతి గానములను వ్రాసి, ధ్యానము చేసిన గొప్ప ధ్యానపరుడైన భక్తుడు. (కీర్తనలు 148, 149, 150) తన ధ్యానము వలన దేవునిలోనున్న దేవ కుమారుని రూపమును చూచి ఆయన లోకములోనికి రాకముందే లోకమునకు బయలుపరచినారు. ఇది కీర్తనల గ్రంథములో మనము చూడగలము (కీర్తన. 22) తన ధ్యానము వలన క్రొవ్వు, మెదడు దొరికినట్లు తన ప్రాణము తృప్తిపొందుచున్నది, (కీర్తన. 63:4,5) క్రొవ్వు = దేవునిబలము, మెదడు = దేవుని జ్ఞానము.

5) మనము ప్రార్థించిన ప్రార్థనయెక్క నెరవేర్పు కొరకు దేవునివైపు చూచు చూపు:– (కీర్తన. 37:7) ఇక్కడ యెహోవా ఎదుట మౌనముగా కనిపెట్టుట ఇది నెరవేర్పు కొరకైన చూపు (అపో.కార్య. 1:10)లో ఆరోహణమై ప్రభువు వెళ్ళుచుండగా శిష్యులు ఆకాశమువైపు తేరి చూచుచుండిరి. (అపో॥కార్య॥ 1:4)లో వాగ్దానము చేయబడిన పరిశుద్ధాత్మ యొక్క నింపుదల కొరకు కనిపెట్టుట. అనగా ఎదురు చూచుట అనగా దైవ ప్రత్యక్షతకొరకు కృపావరముల కొరకు ఎదురు చూచుట మరియొక చూపు.

6) పైన వ్రాయబడిన వాటికొరకు కాక కేవలము ప్రియుని వైపే ఏకదృష్టితో చూచుట:– (కీర్తనలు 86:11). ఈ రీతిని ప్రభువు వైపు చూచువారి చూపు ప్రభువుయొక్క అంతరంగమును వశపరచుకొనును. దినమునకు కొన్నిగంటలు సేపైనను మోకాళ్ళని మనో నిదానము గలిగి ప్రభువు కొరకు ఎదురుచూచువారు ప్రభువుయొక్క అంతరంగమును వశపరచుకొందురు. ఇది ప్రభువుతో గల సహవాసము ఇక్కడే ప్రియుని యొక్క సర్వశక్తులను సంపూర్ణముగా కలిగి వధువు సంఘముగా తయారు కాగలరు. ఈలాగు ప్రభువును వశపరచుకొన్న వారికి ఈ క్రింది స్థితులు కూడ కలుగునని బైబిలు గ్రంథమునందు చూడగలము.

7) దైవ ప్రత్యక్షతగల చూపు:– బైబిలంతటిలో దర్శన ప్రత్యక్షత కలవారందరూ తమ ప్రత్యక్షత ద్వారా దేవునిని, సమస్తమును చూచిరి (యెషయా 9:6 ప్రక. 1,3) అధ్యాయములు యోహాను ప్రకటన గ్రంథములో పత్మసు ద్వీపములో నుండిన ప్రభువును, ఏడు సంఘముల రూపమును చూచెను.

8) ఆత్మ సంచారపు చూపు:– శరీరము ఉన్నచోటనే ఉండును. గాని ఆత్మ పరిశుద్ధాత్మ వశమై ఎక్కడికైనను వెళ్ళి సమస్తమును చూడగలదు. వినగలదు. యోహాను పరమునకు ఎక్కి వెళ్ళి మూడు లోకముల సంగతిని చూచి వ్రాసెను (ప్రకటన 4:1) పౌలు చెరలో నున్నప్పుడు ఆత్మీయ రీతిని సంఘములను చూచి ఆనందించెను కొలస్సై. 2:5.

హారములలో ఒకదానిచేత వశపరచుకొనుట:– పెండ్లికుమార్తెకు అనేక ఆభరణములు, హారములు ఉన్నట్లు ప॥గీ॥ 1:10నందు ఇదివరకు నేర్చుకొంటిమి. అన్ని రకములైన కృపావరములే ఆభరణములు, అలాగే పెండ్లికుమార్తె యొక్క హారములుకూడ అనేకములు కలవు. వాటిని గూర్చి కూడ ఆ వచనమునందే నేర్చుకొంటిమి. క్రైస్తవ సంఘమునకు అనేక రకములైన హారములు గలవు. వీటన్నిటిలో ముఖ్యమైనది విధేయత దేవుడు నరుడై వధువు సంఘము కొరకు ఆయన పలికిన పలుకులలో, ఆయన చేసిన కార్యములలో, పడిన శ్రమలలో, ఆయనకు కలిగిన అవమానములలో విధేయత చూపించెను (హెబ్రీ. 5:8). ఈలాగు విధేయత చూపగల వారే వధువు అంతస్థు కలవారు. విధేయుడైన ప్రభువు మాదిరిని అనుసరించి విధేయత చూపిన యెడల ఆ విధేయతే ప్రియుడైన ప్రభువును వశపరచుకొనును.

వినయము:– ఒక యవ్వనుడు ఒక కన్యకను పెండ్లిచేసికొనుటకు ఆ కన్యకను చూడవెళ్ళెను. ఆ కన్యకను చూడగా అన్ని విషయములలో విధేయత కుదిగా కనబడెను గాని ఆ యవ్వనుడు ఆ కన్యకను నడుచి చూపించుమనెను ఆ కన్యక నడువగా చూచి ఆమె నడకలో సరిపడునంత విధేయతలేదు. గనుక నేను ఆమెను పెండ్లిచేసికొనను అనెను. అట్లే వధువు స్థితికి తగినంత విధేయతలేని యెడల మనము ప్రియుడైన ప్రభువునకు వధువుగా నుండలేము (హెబ్రీ. 5:9–10) ప్రభువు చెప్పగానే ప్రశ్నింపక పనిచేయువారు విధేయులు.

ఉదా:– అబ్రాహాము, నోవహు, మోషే మొదలుగువారు. వీరు తండ్రి చెప్పినదంతా చేసిరి. ఇది పెండ్లికుమార్తె స్వయముగా సంపాదించిన విధేయత అనే హారము. హారములు మూడు రకములు. 1) ప్రభువువేయు హారము, 2) పెండ్లికుమార్తె స్వయముగా సంపాదించినది. ఇది ప్రభువు చెప్పకపోయినను ఆయన మహిమ కొరకు వధువు సంఘముచేయు పనివలన కలిగిన హారము (లూకా. 10:30) ప్రభువు చెప్పిన మంచి సమరయుని ఉపమానములో (లూకా. 10:30–36). పూటకూళ్ళవానికి ఇచ్చిన దేనారములు వలన సంపాదించినది. ప్రభువు వలన ఈయబడిన హారము. ప్రభువు పూటకూళ్ళ వాని నీవింకేమైన ఖర్చుచేసిన నేను మరల వచ్చినప్పుడు అది నీకు తీర్చెదనని చెప్పెను. ఇంత ఎక్కువగా ఖర్చుచేసిన దానివల్ల కలిగిన హారమే పెండ్లికుమార్తె స్వయముగా సంపాదించిన హారము. 3) బలవంతముగా సంపాదించుకొన్న హారము అనగా ప్రభువు కష్టములు పంపినపుడు లోబడి సంపాదించిన హారము. ఇది అంత మంచిదికాదు. కష్టములద్వారా బాగుపడి, లోబడినవాడు యోనా. మెడవంచని ప్రజలు, అనగా అవిధేయులు ఇశ్రాయేలీయులు మెడవంచేవారు విధేయులు వారే అపోస్తలులు.

ప్రార్థన:– ప్రియ ప్రభువా! నీతో సహవాసము కలిగించుకొని కేవలము నీవైపే ఏకదృష్టితో చూచి, నన్ను నీ వశముచేసికొని, నీ వలన పొందవలసిన హారములనుపొంది వధువుగా తయారగుటకు కృప దయచేయుమని పెండ్లికుమారుడుగా రానైయున్న, క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమెన్.

"సహోదరీ! ప్రాణేశ్వరీ! నీ ప్రేమ ఎంత మధురము ద్రాక్షారసముకన్న నీ ప్రేమ ఎంత సంతోషకరము. నీవు పూనుకొను పరిమళ తైలముల వాసన సకల గంధవర్గములకన్న సంతోషకరము." పరమ. 4:10.

ప్రార్థన:– ప్రేమ ఔదార్యముగల ప్రియప్రభువా! నీ ప్రేమగల పలుకులలో కూడ నీ ప్రేమ మాధుర్య పరిమళమును మేము అందుకొని అనుభవించి ఆనందించుటకు మాతో మాటలాడుమని నీటిని మాటవల్ల మధుర ద్రాక్షారసముగా మార్చిన క్రీస్తుప్రభువు నామమున వేడుకొనుచున్నాము. తండ్రీ! ఆమెన్. ఆయన దైవరూపముగల దేవుడు కనుక నరులను దైవరూపులుగా మార్చి దేవునితో ఏకం చేయటానికి వచ్చిన దేవుడు కనుక ఈ రీతిని సంబోధించెను.

ప్రియుడు ప్రియురాలిని పైవచనమునందు సంబోదించినది. ఇక్కడను, సంబోదించెను. మొదటి అధ్యాయములో సంఘము ప్రభువును ఇట్లు శ్లాఘించుచున్నట్లున్నది. 1) ఆయన ప్రేమ ద్రాక్షారసముకంటె మధురము 2) పరిమళ తైలసువాసనకూడి 3) ఆయన నామము పరిమళ తైలసువాసన 4వ అధ్యాయములో ప్రభువు సంఘము అను అదే రీతిగా శ్లాఘించుచున్నట్లున్నవి. ఓ సంఘమా! నీవు ఒక్క చూపుతో నన్ను వశపరచుకొంటివి. 2) నీ ప్రేమ మధురము. 3) నీ తైలము సువాసనకూడి మొదలగునవి. షరా: ఈ పుస్తకమునిండా ఇట్టిమాటలు కలవు. ప్రభువు సంఘముతో చేసే పనియు సంఘము ప్రభువుచేత చేయించుకొనుపనియు ఉన్నది. మొట్టమొదట పెండ్లికుమారునిగూర్చికాదుకాని పెండ్లికుమార్తెను గూర్చి వ్రాయబడలయున్నది. న్యాయముగా పెండ్లికుమారునిగూర్చి వ్రాయవలసి ఉన్నది. కాని పెండ్లికుమార్తె ముందుగానే శుద్ధి అయిపోయినది. ఆమె స్నానము తైలము, వస్త్రము, నగలు మొదలగునవి ముందుగనే దొరించుకొనెను. పరమగీత సంఘము పెండ్లికుమార్తెగా తయారు కావడము అనేదిలేదు. ఈ గ్రంథమునకు పూర్వమే ఈ సంఘము తయారైనది. అనగా పాపసంహారము నొందెను. వస్త్రము దొరించెను. అనగా ప్రభువు అనుగ్రహించిన వరములను దొరించెను. అనగా ప్రభువు ఇచ్చిన నీతి వస్త్రము దొరించెను. నగలు వేసికొని తైలము పూసికొనెను అనగా సత్క్రియా వ్యాపకములను కలిగియుండెను. ఈపనులన్నీ ప॥గీ॥కు పూర్వమే జరిగెను.

షరా:– ప్రభువు ఇంకా ఎందుకు రాలేదు? అని అనేకులు ప్రశ్నించుచున్నారు. దానికి జవాబు పెండ్లికుమార్తె ఇంకా తయారుకాలేదు. కనుక నేరము పెండ్లికుమారునిదే కాదు కాని పెండ్లికుమార్తెదే. పెండ్లి కుమార్తె తయారైన తరువాత ప్రభువు ఆలస్యము చేయుట ఎన్నడు జరుగదు. ఒకవేళ ప్రభువు ఆలస్యము చేస్తే తయారైన నీవు ఇతరులకు సువార్త అందజేయుటకు కష్టపడలేదని అర్ధము. అందుచేత వారికి సంపూర్ణమైన గడువు కలిగే వరకు నేను రావీలులేదు అని ప్రభువు చెప్పెను. సంఘము ఏ మాటలతో ప్రభువును మెచ్చుకొన్నదో అట్టిమాటలతో ప్రభువుకూడా సంఘమును మెచ్చుకొనుచున్నారు. ఇది చాలా విచిత్రమైన సంగతి. ప్రభువు సంఘమును మెచ్చుకొనుటను బట్టి చూడగా సంఘము పెండ్లికుమార్తెగా తయారైనట్లు కనబడుచున్నది విశ్వాసిలో కొన్ని లోపములున్నప్పటికి అవి సవరణ అయిన పిమ్మట ఉండే స్థితినిబట్టి ప్రభువు మెచ్చుకొనుచున్నారు. ఇది 4వ అధ్యాయములో ఉన్నది.

అదికాదు దిద్దుబాటైన విశ్వాసిని మెచ్చుకొనుటయే ఇందులో ఉన్నది. విశ్వాసిని ప్రభువుచూచి మెచ్చుకొనునప్పుడు అది నిజమని తెలుసుకొన్నప్పటికిని, తగ్గించుకొనును. దీనికే వినయ స్వభావమని పేరు. పెండ్లికుమార్తెకు ఉన్న అలంకారములలో ఇది ఒకటి. నేను పెండ్లి కుమార్తెగా తయారైనానని నీవు చెప్పగలవా? తయారగుచున్నాననియు, ఆటంకములులేని ఎడల ఇదివరకే తయారై ఉందుననియు ఇందులో లేదు కనుక నీవు ఇది కలిగియుండకూడదు. ప్రభువులో

ఉన్న సద్గుణములు సంఘములో కనబడునప్పుడు ప్రభువుకు ఒక నూతనానందము కలుగును. అది ఏదనగా ఆదిలోనే మనుష్యుని నా స్వరూపమందు చేసితిని. ఇప్పుడు ఆ స్వరూపమే సంఘమునకు ఇచ్చియున్నాను. ఇది యేసు ప్రభువుయొక్క స్వరూపము. క్రీస్తుయేసునందు మనము నూతన సృష్టియైయున్నాము అనునది ఇక్కడ నెరవేరును. ఇంకా మనలో పాపముంటే నేను పాపినని ప్రార్ధన చేయవచ్చును అని ఈ పుస్తకములో లేదు. 1) త్రాహిమాం క్రీస్తునాదా 2) దిక్కులేని వాడనో ప్రభో 3) పాపినయ్యా ఈ కీర్తనలు శుద్ధి అయిన తరువాత పాడకూడదు. మీరు పెండ్లికుమార్తెగా తయారగుటకు కాలయాపన చేస్తే ఇక తయారగుట ఎప్పుడు? సంఘముయొక్క ప్రేమ మధుర ద్రాక్షారసమువలె నున్నది. యేసుప్రభువు నాజీరు కనుక ద్రాక్షారసము త్రాగలేదు, కాని సృష్టికర్త కనుక దాని రుచి ఆయనకు బాగుగా తెలియును. సంఘములో ప్రేమ ఉన్నది. ప్రభువులో సంతోషము ఉన్నది. న్యాయా. 9:13లో ప్రేమ, శక్తి, న్యాయము, పరిశుద్ధత మొదలగునవి. క్రీస్తు ప్రేమయై ఉన్నవి. ఇది దేవునియొక్క గుణము దేవునిని మానవులను సంతోషపెట్టునది ద్రాక్షారసము ప్రేమ ఎప్పుడు ఉండునో తక్కిన గుణములు వెంబడించును. ప్రభువును మనము సంతోష పెట్టవలెను గాని, మనుష్యులనందరిని సంతోషపెట్టలేము. ప్రేమ అనగానేమి? ప్రతిబింబ ప్రేమ. మొదట క్రీస్తు మనలను ప్రేమించెను. ఆ ప్రేమతో మనము ఆయనను ప్రేమింపవలెను. మనలను మనము ప్రేమించుకొనుట ప్రేమకాదు. ప్రేమ సహజమైనదికాక క్రీస్తువలన కలిగినది. ప్రేమ ద్రాక్షారసము మొదట చెట్టులో ఉండెను. తరువాత బల్లమీదికి వచ్చును. అనగా ప్రేమ మొదట ప్రభువులో ఉండే ప్రేమ అది పెండ్లికుమార్తె సంపాదించుకొన్నది. ప్రియురాలు నీ ప్రేమ ద్రాక్షా....ఇది సకల గంధవర్గములను మించినది. అంతరంగ భక్తి ప్రేమ, ద్రాక్షారసము ప్రేమను మించినది.

నీవు పూసికొను పరిమళతైలము:– సకల గంధవర్గములకన్న సంతోషకరము పూసుకొను తైలముపై అలంకారము ప్రేమ హృదయము లోనిది. భక్తి అంతరంగములో కలిగియుంటే చాలు. తైలముయొక్క సువాసన పైకి తెలియబడున రీతిని, భక్తి తమ క్రియలద్వారా బయటకు కనబడవలెను. ప్రేమ ఒక్కటే, తైలము చాలా ఉండును. క్రియలు చాలా ఉండును. ప్రేమ, సేవ, ప్రార్థన, ఆదరణ మొదలగు సత్క్రియా వ్యాపకములు కలిగియుండుటే పెండ్లికుమార్తె పూసికొను తైలము. పరిశుద్ధ ప్రవర్తన ఫిలిప్పీ. 4:18లో నున్నట్లు ప్రభువు సేవకై తెచ్చు సమస్త వస్తువులు పరిమళ వాసన నిచ్చు యాగముగా నుండును. యేసుప్రభువు సిలువకు వధించు గొర్రె మౌనముగా నుండునట్లు విశ్వాసులకు ఏవిధముగా నిందలు, అవమానములు వచ్చినను మాట్లాడక మౌనముగా నుండుటయే తైలము తయారు చేసికొనుట.

సకలగంధ వర్గములు:– 1. అన్యులలోని విశ్వాసులు 2. నామక క్రైస్తవులు 3. సత్ క్రైస్తవులు ఈ మూడు రకముల విశ్వాసులను మించిన విశ్వాసము కలవారే పెండ్లికుమార్తె విశ్వాసులు. వీరు హిల్లులవలె దేవుని సంగతులను బయలుపరచును. పెండ్లికుమార్తె విశ్వాసులు ఈ క్రింది పరిమళ సువాసనలు కలిగియుండవలెను.

1. ప్రార్ధనలో తీవ్రత, ప్రార్ధనలో నిశ్చయము. 2. విశ్వాసములో తీవ్రత విశ్వాసములో నిశ్చయము 3. స్తుతిలో తీవ్రత స్తుతిలో నిశ్చయము.

1. తీవ్రత అనగా ప్రార్ధనలో తీవ్రత కలిగి యుండవలెను. అనగా ప్రార్ధన అర్ధరాత్రి రొట్టెడుగిన స్నేహితునివలె పట్టినట్లుండవలెను. ప్రార్ధన సబబుగా మనసాక్షి తృప్తికరముగా నుండుటయు, సంపూర్ణముగా నుండుటయు, తీవ్రతకు సంబంధించినవి ప్రార్ధనలో అనవసరమైన మాటలుండక నిరుకుగా నుండుటయే నిశ్చయత కలిగియుండుట.

ట్రక్కు అడ్డువచ్చిన వాటిని కొట్టివేసి చదునుచేసి ఎలాగు వెళ్ళునో అలాగే విశ్వాసమునకు ఎన్ని ఆటంకములు కలిగినా వాటినన్నిటిని ఛేదించుకొని వెళ్ళవలెను. ఇదే విశ్వాసమునకు తీవ్రత, నమ్మికలో తప్పులేదు. కనుక ఆ నమ్మికలో సంతోషించుట నిశ్చయము. నేను నమ్ముట సరిగానే నమ్ముచున్నాను అని నీకు నిశ్చయము కలిగియుండుట అవసరము. లేని యెడల సరిగా నమ్మలేదు గనుక అవి సరిగా జరుగలేదు అని గ్రహించవలెను.

స్తుతి తీవ్రముగా జరిగినపుడు కలిగిన సంతోషము ఉండుటే తీవ్రము. సంతోషమున్నది గనుక స్తుతి అంగీకరింపబడును అను నిశ్చయము తెలియును.

నీవు చేసిన సత్క్రియలు ప్రార్ధన స్తుతి చూపిన విశ్వాసము. ఇవి సృష్టిలో ఉన్న సకల గంధ వర్గములు పరిమళముకన్న సంతోషకరమని ప్రియుడు ప్రియురాలితో పలుకుచుండెను. చదువరీ! నీ జీవితము, నీ సేవ, నీ విశ్వాస ప్రార్ధనా, స్తుతించు పరిమళ మధురముగా ఉండాలి, వరుడైన క్రీస్తు ప్రభువునకును పరిమళముగను మధురముగానే ఉండునుగాక!

ప్రార్ధన:- ప్రియ ప్రభువా! నీ ప్రేమ మాధుర్యము నీ పావన లక్షణ పరిమళమును నీ ప్రియురాలికిచ్చి కొనియాడుచున్న నీకనేక స్తోత్రము. నీ పరిపూర్ణరూపము కలిగి నీ మెప్పును పొందగుస్థితి కలుగజేయుమని క్రీస్తు పరిమళ నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"ప్రాణేశ్వరీ! నీ పెదవులు తేనియలొలుకు చున్నట్లున్నవి, నీ జిహ్వ క్రింద మధుర క్షీరములు కలవు. నీ వస్త్రములు సువాసన లెబానోను సువాసవలె నున్నది." పరమ. 4:11.

ప్రార్ధన:- మహిమాతిశయ స్తోత్రములు పొందగలిగిన ప్రభువా! నీ మహిమవార్తనందించు మమ్మును, మహిమ రూపులుగా మార్చుమని మానవ రూపములో వచ్చిన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ప్రాణేశ్వరీ:- ప్రియుని హృదయమునకు లేక ప్రాణమునకు ప్రియముగా కనబడుచున్నవి. ప్రియుడు ఈ పాఠమునకు సరిపోయిన ఒక పనిని చేసిరి.

సంఘమునకు తన ప్రాణమునిచ్చిరి గనుక సంఘమంటే యేసుప్రభువునకెంతో ప్రేమ కనుక ఈ ప్రేమను గుర్తించిన ప్రియురాలిని ప్రాణేశ్వరీ అని సంబోధించెను.

పెదవులు:- ప్రియురాలి పెదవులయొక్క రంగునుగూర్చి 4:3 వచనములయందు తెలుపబడెనది. ఇక్కడ రుచినిగూర్చి తెలుపబడెనది. హృదయములో నిండియుండు దానినిబట్టి పెదవులు పలుకును పెదవులనగా పెదవులుకాదుగాని ప్రియుడు చేసిన ఉపకారములను తలంచి తన హృదయములో కృతజ్ఞతా స్తుతిని ప్రియురాలు నింపుకొన్నది. ఈ నింపుకొన్న కృతజ్ఞతా స్థితిని వెల్లడి చేయుటనే ప్రియురాలి పెదవులని ప్రియుడు పలికెను. తండ్రి మన ఆత్మీయ మేళ్ళు పొందిన విశ్వాసులు చెప్పకుండ ఉండలేరు. దీనినే పెదవులని వాడిరి. ప్రభువు మన పొందిన మేళ్ళనుబట్టి ప్రభువును స్తుతించుటయే ఈ పెదవుల సారము. ప్రభువునకు ఆనందము కలుగజేయు అంతరంగ స్తుతినే ప్రియుడు విని ఆ స్తుతినిబట్టి ప్రియురాలి పెదవులు తేనియలొలుకుచున్నట్టుగా ఉన్నవని ప్రియుడు వర్ణించెను.

నీ జిహ్వ క్రింద మధురక్షీరములు కలవు:- ప్రియురాలు నాలుక క్రింద మధుర క్షీరములు కలవు అనగా 1) తేనె 2) పాలు.

సామాన్యస్తుతి:- ఇది పాలువంటిది. ఉపకారములు అనగా 1) సృష్టి 2) దేవదూతలు 3) బైబిలుగ్రంథము 4) క్రీస్తుప్రభువు 5) పరిశుద్ధాత్మ 6) క్రైస్తవ సంఘము 7) మోక్షము. వీటికొరకు ఇహపర సంబంధమైన ఉపకారములను బట్టి స్తుతించుట. అనేక అపకార నివారణ కొరకు స్తుతి. ఈ స్తుతులు పాలుతో పోల్చుచున్నాము. ఈ స్తుతులు వధువు సంఘము యొక్క జిహ్వ క్రింద నున్నవి.

2. మర్మమైన సంగతులలో పరలోకమును ఆనందపెట్టగల స్తుతి తేనెతో సమానము. ఇవి క్రీస్తు ప్రభునియొక్క దివ్య స్వరూపలక్షణములు అనగా 1) ప్రేమ 2) శక్తి 3) జీవము 4) పరిశుద్ధత 5) జ్ఞానము 6) న్యాయము 7) స్వాతంత్ర్యము 8) సర్వవ్యాపకత్వము 9) నిరాకారము 10) అనాది, అనంతము ఈ లక్షణము స్తుతి పెండ్లికుమార్తె యొక్క జిహ్వ క్రింద నున్నది. కనుకనే నీ జిహ్వక్రింద మధుక్షీరములు కలవని ప్రియుడు ప్రియురాలిని గూర్చి పలికెను.

పాలు తేనెలు ప్రవహించు దేశము పాలెస్తీనా, ఈ పాలు తేనెలను అనుభవించేది సంఘము. పాలువలె ఉన్న సామాన్య వర్తమానములను సామాన్యులకు అందింపగలదు. విశ్వాసులకు అందించు వర్తమానములు అనగా మర్మమైన తేనెవంటిది. ఉన్నత విశ్వాసులకు అందింపగలదు. క్రీస్తు ప్రభువు అందరకు చేసిన బోధవేరు, తన పనిద్దరు శిష్యులకు చేసిన బోధవేరు. కనుకనే పరలోక మర్మములు అందుకొనగలరు. పరలోక మర్మములు మీకు అనుగ్రహింపబడియున్నవి. మత్తయి. 13:11 సంఘములోని విశ్వాసులైన కొందరు పాలువంటి సామాన్యమైన సంగతులను

అందుకొనగూరు. కాని తేనెవంటి మర్మమైన మధురసంగతులను అందుకొనలేరు. కాని పెండ్లికుమార్తె మాత్రం పాలు, తేనెలను కలిగియున్నది. అందుకే జిహ్వక్రింద మధుర క్షీరములు కలవని ప్రియుడు ప్రియురాలితో పలుకుచుండెను.

నీ వస్త్రములు సువాసన లెబానోనువలెనున్నది. వధువు సంఘమునకు అనేక వస్త్రములు కలిగినను ఈ రెండు విధములైన వస్త్రములు ముఖ్యమైనవి.

1. నీతివస్త్రము:– ప్రభువు మరణ పునరుత్థానములవలన మనిషిలో ఉన్న చెడు జీవితము అంతయూ అంతరింపజేసి క్రీస్తుయొక్క నీతి జీవితమును దొరింపజేసెను. అనగా మనిషియొక్క మాలిన్యము కనబడకుండ ఉండుటకు నీతివస్త్రమును దొరింపజేసెను. యెషయా 61:3–10 నీతిమంతుడైన ప్రభువును విశ్వసించు వారందరూ నీతిమంతులు II కొరింథి. 5:21.

2. పెండ్లివస్త్రము:– పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువుతో సహవాసము కలిగి ఆయన చెప్పినట్లుచేసి పెండ్లికుమారుని ప్రేమను తలంచి, స్తుతించి ఆయన రాకకొరకు సిద్ధపడు వారికి కలిగిన వస్త్రమే పెండ్లివస్త్రము. సృష్టి అంతటిలో లెబానోను సువాసనకు ప్రసిద్ధి హోషేయ 14:6. అట్లే పెండ్లికుమార్తె వస్త్రములు సువాసన అన్ని వస్త్రములు సువాసనకంటె అధికముగా నున్నవి అని ప్రియుడు పలుకుచున్నాడు. క్రీస్తుప్రభువు మనలను ప్రేమించి పరిమళ వాసనగా నుండుటకు మనకొరకు తనకుతానే దేవుడు బలిగాను, అర్పణముగాను అప్పగించుకొనెను ఎఫెసీ. 2:5. ఆయన ప్రేమ సంఘమునకు పరిమళ వాసనగా నుండెను. క్రీస్తు జ్ఞానముయొక్క సువాసన II కొరింథి. 2:14 ఇక్కడ క్రీస్తుయొక్క జ్ఞానము సువాసనగా ఉన్నది. అనగా క్రీస్తుప్రభువు ఆయన పావనలక్షణములను వధువునకు దొరింపజేసినందున ప్రియుడైన ప్రభువుకు కలిగిన వాసనయే ప్రియురాలు కలిగియున్నది (ప్రకటన 19:8). ప్రక. 19:8లో వస్త్రములు పరిశుద్ధులు నీతిక్రియలు పరిమళ వాసనగు క్రీస్తుప్రభు లక్షణములు ప్రియురాలు దొరించినందున వచ్చిన ఈ నీతి క్రియ, పెండ్లికుమార్తె పూసికొను తైలముతో సమానమని 10వ వచనములో వ్రాసితిమి. అనగా పెండ్లికుమార్తె నీతి క్రియలను వస్త్రముగా దొరించినది. ఆ నీతి క్రియలే పరిమళ సువాసనను తెలుపుచున్నవి. అందుచేతనే ప్రియుడు నీ వస్త్రములు సువాసన లెబానోను సువాసనవలె ఉన్నదని చెప్పెను.

ప్రార్థన:– ప్రియప్రభువా! నీలోమధుర క్షీరములున్నట్లు నీ సంఘ వధువునకును దయచేసినావు మేమును, మధుర క్షీరములు కలిగి నీ పరిమళ వాసనగు పావన లక్షణములు వలన పరిశుద్ధులు నీతిక్రియలను కలిగినవారమై నీ పరిమళవాసనను అందరకు పరిమళింప జేయునట్లు పోయబడిన పరిమళ తైలముతో సమానమైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నా సహోదరీ! నా ప్రాణేశ్వరీ! మూయబడిన ఉద్యానవనము మూతవేయబడిన జలకూపము." పరమ. 4:12.

ప్రార్థన:- జీవజలమైయున్న ప్రభువా! మమ్మును నిత్యజీవమునకై ఊరెడు నీటిబుగ్గగా చేయుటకై మాతో మాట్లాడుమని జలకూపమైయున్న క్రీస్తుప్రభువు నామమును బట్టి వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్ మరనాత.

వధువు సంఘము 10, 11వచనములలో ప్రియుడైన ప్రభువుచేత సహోదరీ! ప్రాణేశ్వరీ అని సంబోధించబడినట్లే ఈ వచనమునందున సంబోధించబడెను. అక్కడ వ్రాయబడిన భావమే ఇక్కడను వర్తించును.

ఉద్యానవనము:- పరమగీతమునందు ఆయా స్థలములలో ఉద్యానవనము సంగతి చూడగలము. షారోను లోయలో పూసిన పుష్పమని తెలియజేసికొన్న ఈ వధువు సంఘమును ఇక్కడ ప్రియుడు ఉద్యానవనముతో పోల్చుచున్నారు. ఉద్యానవనము అనగా రకరకములైన మంచి సువాసనగల పుష్పములుగల వనము. ఈ పరిమళ పుష్పములను చూచినందువల్ల ప్రియునికి కలిగిన ఆనందమును ఈ సంబోధన ద్వారా తెలియజేయుచున్నారు. నూతన యెరూషలేములో నివసించు పరలోక పరదైసులోని పరిశుద్ధులు, భూలోక రాకడ సంఘములోని విశ్వాసులు కలిసిన ఈ పెండ్లికుమార్తెయే ఉద్యానవనము.

ఆదికాలములో ఉన్న ఏదెను ఒక ఉద్యానవనము. ఈ వచనములో దేవుని వాక్యమును పోలిన ఆహారము వృక్షఫలములు, మంచి జ్ఞానమును అన్ని మర్మములను తెలుపునట్టి జ్ఞానవృక్ష ఫలములను నిత్యజీవమునిచ్చు జీవవృక్షఫలములునుగల ఈ ఏదెను వనము ఒక పరదైసనే ఉద్యానవనము. ఆ వనమును తడుపుటకు చెట్లు పచ్చగా పుష్టిగా వాడిపోక ఉండుటకు నాలుగు శాఖలైన ఒక నది కలదు. ఇది ఒక జలకూపము. ఆదాము అవ్వలు పాపములో పడక పూర్వము ఈ వనములో ప్రవేశించి విహరించిరి. ఎప్పుడైతే వారు పాపమలో ప్రవేశించినారో అప్పుడే ఈ వనము మూయబడినది. ఆది. 3:24. అనగా మరలా ఆదాము ఈ వనములో ప్రవేశింపకుండునట్లు దేవుడు ఖడ్గజ్వాలతో ఆ వనమును మూసెను. పాతనిబంధన కాలపు సంఘమే మరియొక ఉద్యానవనము. పాతనిబంధన గ్రంథమే దీని జలకూపము. పెండ్లికుమార్తె సంఘముకూడ ఒక ఉద్యానవనమని ప్రియుడు చెప్పెను. ఈ సంఘమే అసలైన ఉద్యానవనము అనగా ఇందులో విశ్వాసులకు మాత్రమే ప్రవేశము. సామాన్య జనులు అందులో ప్రవేశింపలేరు. ఎందుకనగా అందులోని మర్మమైన విషయములను వారు అర్థము చేసికొనలేరు. వారికి ఇందులో ప్రవేశములేదు కనుక ఇది వారికి మూయబడెను ప్రక. 21:27 మత్త. 13:1 లో ప్రభువు తన శిష్యులకు మాత్రమే మర్మములు అనుగ్రహింపబడునని చెప్పెను. అనగా సామాన్య జనులకు ఈ మర్మములనుగూర్చి చెప్పినను అవి వారికి అర్థముకావు గనుక వారికి ఇవి మూయబడినవి ప॥గీ॥ 4:11ను బట్టి చూడగా వధువు సంఘముయొక్క నాలుక

క్రింద మధురమైన క్షీరములు కలవని ప్రభువు చెప్పెను. అనగా పాలవంటి సామాన్య సంగతులను తేనెవంటి మర్మమైన సంగతులను పెండ్లికుమార్తె సంఘము కలిగియున్నదని అర్ధము. ఈ పెండ్లికుమార్తె వనములోనికి విశ్వాసులు బహుమర్మమైన విషయములను అర్ధము చేసికొనగలిగినవారే.

మూత వేయబడిన జలకూపము:- భూలోక పరదైసు అయిన ఏదెను వనములో ఆ వనమును తడుపుటకు నాలుగు శాఖలైన నది కలదు. అట్లే పెండ్లికుమార్తె సంఘమును ఉద్యానవనమునకు కూడ ఒక జలకూపము కలదు. వారు నిరంతరము ఈ జలకూపము నుండి వాక్యమనే జలమును అందుకొని అందలి మర్మమును గైకొని పుష్టింపగలరు. క్రీస్తు ప్రభువు నుండియే ఈ జలము వచ్చును. యోహాను 4:11-14. ఇక్కడ ఆ సమరయ స్త్రీ ప్రభువుతో యాకోబు బావి లోతైనదని చెప్పెను. అప్పుడు ప్రభువు నేనిచ్చు జలమును త్రాగువారు ఎన్నడు దప్పిగొనరని చెప్పెను ప్రక. 21:6ను బట్టి ప్రభువే ఆ జలకూపముగా కనిపించుచున్నారు. ఆయన నుండి వచ్చు వాక్యమనే జలము మాత్రమే పెండ్లికుమార్తె సంఘములోని విశ్వాసులను పోషించును. ఏదెనునదివలె ఆ జలకూపము నాలుగు శాకలైనవి. ఆ నాలుగు శాఖలే నాలుగు సువార్తలు. 1) మత్తయి సువార్త యూదులకు 2) మార్కు సువార్త రోమీయులకు, 3)లూకా సువార్త క్రీస్తును నమ్ముకొన్న అందరకు 4) యోహాను సువార్త విశ్వాసులైనవారికి అనగా ఈ జలకూపమునుండి ఎవరికందినంత నీరు వారి వారి స్థితిని బట్టి చేదుకొనగలరు.

జలకూపము = లోతైనది జలము = వాక్యము లోతు మర్మము చేదుకొనుట = అర్ధము చేసికొనుట.

మత్తయి 17లో రూపాంతర అనుభవము క్రీస్తు తన శిష్యులలో ముగ్గురు శిష్యులకు మాత్రమే తెలిపెను. ఆ మర్మము ఇతర శిష్యులకు తెలియపర్చలేదు. మరియు ఇతర శిష్యులకు తెలియజెప్పవద్దని ఆ ముగ్గురు శిష్యులకు ఆజ్ఞాపించెను. కనుక ఆ మిగతా శిష్యులకే అది మూయబడినది. ఈ మర్మమును అర్ధము చేసికొనగలిగిన వారే పెండ్లికుమార్తె అంతస్తులోని విశ్వాసులు ఈ మర్మము సామాన్యులకు అర్ధముకాదు. కనుక వారికి ఇది మూతవేయబడిన జలకూపము.

ఇశ్రాయేలీయులకు అర్ధముకాకుండ ఈ మర్మములు మూయబడినవి. వారు క్రీస్తును నమ్మరు కనుక వారికి క్రీస్తు వాక్యము మూతవేయబడిన జలకూపము.

భూలోక పరదైసు పరలోక పరదైసుతో సమానము. క్రీస్తు ప్రభువు మాత్రము ఉద్యానవనమైన పరదైసులో ఉందురు. విశ్వాసులను దర్శించుటకును పెండ్లికుమార్తె సంఘము తయారైనది కనుక ప్రభువు వధువును తీసికొని వెళ్ళును. ఇదే రెండవరాకడ. రెండవ రాకడ తరువాత పరమునకు వెళ్ళిన ఏడు సంఘములలోలవొదికయ సంఘ విశ్వాసులకు ముసుగు ఉండును. ఎందుకనగా వీరికున్న మహిమను మిగతా

అంతస్తులువారు తమ కన్నులతో చూడలేరు. కనుక ఈ ఉద్యానవనమనే సంఘములో ఒక సంఘమునకు ముసుగు ఉన్నది. కనుకనే ప్రియుడు మూయబడిన ఉద్యానవనమని సంబోధించుచుండెను. ఉదా:- మోషే ఇశ్రాయేలీయులలోని వాడేకాని ఆయన కొండమీదనుండి దిగివచ్చునప్పుడు ఆయన ముఖప్రకాశమును ఇశ్రాయేలీయులు చూడలేకపోయిరి. జలకూపమైన క్రీస్తుప్రభువు సంఘములో ఉండి మర్మమైన సంగతులను ఉపదేశించినందువలన సంఘము ఉద్యానవనమైనది, కనుక ప్రభువు సంఘమును ఉద్యానవనమని సంబోధించిరి. మిగతావారికి ఈ మర్మములు అర్ధముకావు కనుక ఈ వధువునకే ఈ అనుభవస్థితి కుదని, మూయబడిన ఉద్యానవనమనిరి.

యోహాను 4:14ను బట్టి చూడగా నేను వానికిచ్చు నీళ్ళు నిత్యజీవమునకై వానిలో ఊరెడి నీటిబుగ్గగా ఉండునని ప్రభువు చెప్పెను. కనుక క్రీస్తుప్రభువువలె సంఘము కూడ జలకూపమైన ప్రభువునుబట్టి మర్మమైన సంగతులను ఇతరులకు బోధింపగలస్థితికి చేరుకొని ఆయన రూపమును సంపాదించుకొన్నది. ఈమె స్థితి ఇతరులకు మరుగైనది కనుక ప్రియురాలిని ప్రియుడు మూతవేయబడిన జలకూపము అని సంబోధించు చున్నారు.

ముగింపు ప్రార్ధన:- ప్రియప్రభువా! నీతో మమ్మును సహవాసులుగా నుంచి నీవు విహరించి ఆనందించు ఉద్యానవనముగా చేసి నీ రూపములు జలకూపముగా చేయుమని త్వరగా వచ్చుచున్న క్రీస్తు ప్రభువు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నీ చిగురు దాడిమవనము వింతైన శ్రేష్టఫలములు కర్పూర వృక్షములు జటమాంసి వృక్షములు." పరమ. 4:13.

ప్రార్థన:- పరలోకపు తండ్రీ! నీ మాటవలన సృష్టిలో చిగురు ఫలవృక్షములు, పరిమళవృక్షములు, కలిగినవి. అట్లే నీ వాక్యము వలన మా జీవితములను ఫలవృక్షములుగను పరిమళ వృక్షములుగను మార్చుమని పోయబడిన పరిమళ వాసనగల యేసునామమున వేడుకొనుచున్నాము ఆమేన్ మరనాత.

నీ చిరుగు దాడిమ వనము:- అన్నికాలములలోను అన్ని లోకములయందు సంపూర్ణ దైవత్వముగల దేవుడు నరుడుగా జన్మించుటకు దావీదు వేరు చిగురైన క్రీస్తుప్రభువునకు వరుడు భూలోక సంఘ వధువునకు ఆయనతోగల సహవాసమునుబట్టి సమానమైన సర్వ వ్యాపకత్వమును సంపాదించుకొన్న భూలోక వధువు సంఘమును చిగురునకు పోల్చెను. యెషయా 11:1 ప్రక. 5:5.

ప్రియుడు ప్రియురాలిని నీ చిగురులు దాడిమ వనము అని సంబోధించుచున్నారు. ఈ వర్ణన వింతైనది. సృష్టిలోని వృక్షమునకు చిగురు చాలా చిన్నదై ఉండునుకాని చిగురే దాడిమ వనము అని అనుచున్నారు. అనగా ఈ పెండ్లికుమార్తె అనే ఈ సంఘముయొక్క చిగురే వనమైతే దాని వృక్షము ఎంతో

పెద్దదై యుండవలెను. ఎందుకిట్లు పోల్చిరి? దీనియొక్క విస్తీర్ణత పరమందు సంపూర్ణముగా కనబడును గాని ఇక్కడ చిగురువలె అగపడుచున్నది. అందుకే లోకములోనున్న మహావిజ్ఞాన వంతులైన లోకస్థులకు దీని సంగతి తెలియదు కాని వధువు సంఘ విస్తీర్ణత ప్రియుడైన క్రీస్తుప్రభువునకే తెలియును కనుక ఇట్లు సంబోధించుచుండెను. దీని విత్తనము అనాది కాలమందే నిర్ణయింపబడియున్నది. జగత్తు పునాది వేయబడకముందే ప్రేమచేత ఆయన క్రీస్తులో మనలను ఏర్పరచుకొనెను ఎఫెసీ. 1:6. ఈ వృక్షము యొక్క వృద్ధి అనంతకాలము వరకు ఉన్నది. □థెస్స. 4:17 ఆదిలోనే ఆదములోనుండి అవ్వను తీసినట్లు రెండవ ఆదామైన క్రీస్తుప్రభువు సిలువలో చీల్చబడి తన ప్రియురాలైన వధువు సంఘమును తననుండి తీసెను. దీనినిబట్టి చూడగా వధువు సంఘరూపము ఆదిలోనే కనబడుచున్నది. కనుక ఈ వధువు సంఘము యొక్క స్థితిని చివరి వరకు చూడగలము. పెండ్లికుమార్తె అనే ఈ వృక్షము యొక్క స్థితి కీర్తన. 1:3నందు చూడగలము. అనగా నిర్ణయమైన ఈ సంఘవధువు పెరుగుదల ఈ భూమిపైనే ఆదినుండి అంతము వరకు ఉన్నది. భూమిమీదనున్న ఈ పెండ్లికుమార్తె సృష్టిలో ఉన్న వృక్షముతో పోల్చుచున్నారు.

ఇది వాక్యమనే నీటియొక్క ఓరను నాటబడియున్నది. ఇది ఈ లోకపు దుస్థితికి దూరముగా నుండి అంతులేని లోతుగల వాక్యము లోనికి తన ధ్యానమనే వేరును (□□□□) ప్రవేశబెట్టి బలమైన ఆహారమును తీసికొని వృక్షమునకు అందించును. కీర్తన. 1:2 ఇదే ధ్యానము వలన ఆకువాడక తనకాలమందు ఫలమిచ్చు ధాన్యవృక్షమైయున్నది. ఇదే నీతిమంతుల సభయను వనమైనది. కీర్తన. 1:5 ఈ వృక్షము తన ధ్యానము వలన వాక్యాహారము తీసికొన్నప్పటికిని పైనుండి వచ్చే పరిశుద్ధాత్మను ప్రార్థన అనే గాలిద్వారా తీసికొని తనలోనుండే మాలిన్యమైన వాటిని వదలివేయుచున్నది. అందుచే ఆకువాడక ఫలమిచ్చు వృక్షమైనది. "ఏకాంత స్థలము" తెలుగు క్రైస్తవ కీర్తనలోని 58వ కీర్తన 18,19 వచనములు.

18) వాక్యాహారము తినని యెడల - బలమాత్మకు లభించుటెట్లు వాక్యగ్రంథములోని దేవుని పలుకు వినక నడుచుటెట్లు ॥ఏకాంత॥

19) దిన ప్రార్థనలు చేయని యెడల - దేవుని శ్వాస పొందుటెట్లు మనసులోని స్వీయశ్వాస- మలినము పోవుటెట్లు ॥ఏకాంత॥

దాడిమ వనము:- నీతిమంతుల సభ అయిన ఈ పెండ్లికుమార్తె ఇక్కడ దాడిమవనముతో పోల్చబడినది. దాడిమవనము యాజకత్వమునకు గుర్తు. ఈ దాడిమవనము యాజక సంతతిని చూపుచున్నది. దానిమ్మపండు యాజక సేవకు సూచన అయియున్నది. దానిమ్మపండుయొక్క స్థితి ప॥గీ॥ 4:3 నందు వివరముగా చూడగలము.

వింతైన శ్రేష్టఫల వృక్షములు:- ఇశ్రాయేలీయులందరు దేవుని సంతతి అయినప్పటికిని అందులో యాజక సంతతియొక్క ప్రత్యేకతవేరు. అట్లే లోకములోని

క్రైస్తవులందరు క్రీస్తునందు కలిగినప్పటికిని వారిలో వధువు సంఘముయొక్క ప్రత్యేకత వింతైన ఫలములను అహరోను కర్రయందు చూడగలము. ఇశ్రాయేలీయుల పితరుల కుటుంబములోని ప్రధానులందరు కర్రలమీద తమ పేర్లు వ్రాసి ప్రత్యక్ష గుడారములోని శాసనము ఎదుట ఉంచగా లేవీవంశపు వాడైన అహరోను కర్ర చిగిర్చి పుష్పించి ఉండెను సంఖ్యా. 17. ఈ ఎండిన కర్ర చిగిర్చి పుష్పించి కాయలు కాయుట వింతేగదా! గనుక ఈ కర్ర వింతైన ఫలవృక్షమైన స్థితి కలిగి యున్నది. ఎండిన కర్ర కాయలు కాయుట వింత, అందులోను ఇశ్రాయేలీయులందరిలో యాజకులయొక్క శ్రేష్టతను చూపినది కనుక శ్రేష్టఫల వృక్షమైనది. అట్లే దైవ సహవాసములో అనుభవరూపము కలిగిన వధువు సంఘము ఈ లోకములో ఎండిన కర్రవలె కనబడినప్పటికి వింతైన ఫలములను కనబరచు వృక్షమునకు పోల్చబడినది. వధువు అనే ఈ వృక్షముయొక్క వింతైన ఫలములను గూర్చి గలతీ. 5:22నందు చూడగలము. ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, ఆశానిగ్రహము, మంచితనము అను ఆత్మఫలములు కల ఈ వృక్షమే వింతైన శ్రేష్టఫలములుగల వృక్షముగా నున్న వధువు సంఘమును పచ్చి మ్రానైన (లూకా. 23:31) క్రీస్తుప్రభువు వింతైన ఫలవృక్షమైయుండి ఎండిన మ్రానుగానున్న బాలలోక సంఘమును వింతైన ఫలవృక్షముగా స్థిరపరచెను. తెలుగు క్రైస్తవ కీర్తనలోని క్రొత్తపుస్తకం 46వ పాట "క్రైస్తవ సంఘమా ఘనకార్యములుచేయు" అను కీర్తనలోని అనుభవరూపము కలిగియున్నదే వధువు సంఘము.

కర్పూర వృక్షములు:- ఇది సాంబ్రాణి చెట్టునుండి తీయబడిన జిగురై ఉన్నది. ప॥గీ॥ 4:6నందున్న సందర్భమును బట్టి సాంబ్రాణి పర్వతము అనగా సాంబ్రాణి చెట్టు మొలిచే పర్వతము. కర్పూరవృక్షము కూడా అదే చెట్టు అని మూల భాషాపదము వలన స్పష్టమగుచున్నది. ఈ వృక్షములు పాలెస్తీనాయందున్నట్లు స్ఫురించుచున్నది.

యాజకులు ధూపవేదికలో సాంబ్రాణిని వేయుదురు. ఇది ప్రార్ధనను సూచించును. ప॥గీ॥ 4:6నందు ఈ పర్వతము ప్రార్ధనా పర్వతమని వ్రాసియుంటిమి. జ్ఞానులు ప్రభువుకు తెచ్చిన కానుకలలో సాంబ్రాణికూడ ఒకటి మత్త. 2:11. అన్ని కాలములలో ఉన్న అందరియొక్క అన్ని విధములైన ప్రార్థనలకు క్రీస్తుప్రభువే నెరవేర్పు అని తెలియజేయుటకు సాంబ్రాణి జ్ఞానులు అర్పించిరి. లోకములో ఉన్న సర్వాంశములను గూర్చి ప్రార్థించు అనుభవము కలిగినదే వధువు సంఘము. నిత్యము దేవుని సన్నిధిలో ప్రార్థించు అనుభవము కలిగియున్నదని తెలుపుటకు వధువు సంఘమును కర్పూర వృక్షముతో పోల్చిరి.

జటామాంసి వృక్షము:- పరిశుద్ధ తైలమునందు వేసిన దినుసు. నిర్గమ. 30:34 ఇదికూడా ఒక చెట్టు బంక. ఇది జటామాంసి అని తెలియజేయబడిన మూలభాషాపదము. మరియు క్రీస్తును అభిషేకించుటకు వాడినదైయున్నది మార్కు.

14:3. బేతనియలో సీమోను ఇంట ప్రభువు భోజనమునకు కూర్చున్నప్పుడు ఒక స్త్రీ మిక్కిలి విలువగల అచ్చ జటామాంసి అత్తరు బుడ్డి తీసికొని వచ్చి పగులగొట్టి అత్తరు ఆయన తలమీద పోసెను. అనగా ఆయనను అభిషేకించెను. క్రీస్తు ప్రభువు సర్వలోక పాపపరిహారము కొరకు ఆయనచేయు యజ్ఞము యొక్క పరిమళమును సర్వలోకమునకు బయలుపరచుటకు ఈ మరియ ఆయనను అభిషేకించెను ఎఫెసీ. 5:2. ప్రభువు ఆయనయొక్క జీవితకాలములో సర్వజనులు చేసిన సమస్త ఉపకారములయొక్క పరిమళమును, వధువును సంపాదించుకొనుటకు కలువరి సిలువలో ఆయనచేసిన యజ్ఞ పరిమళమును తన జీవితములో వ్యాపింపజేసికొని ఈ స్థితిని చూపించునదే పెండ్లికుమార్తె అనగా జటామాంసి వృక్షము నాశనకరమైన జలప్రళయము నుండి దేవుడు తనను తప్పించినందుకు కృతజ్ఞతగా నోవహు అర్పించిన బలిని దేవుడు ఆఘ్రాణించెను ఆది. 8:20,21.

ప్రియుడు పెండ్లికుమార్తెచేయు కృతజ్ఞత స్తుతిని అందుకొని ఆనందించును. ప్రియుడు ప్రియురాలిని ఫలవృక్షములకును పరిమళ వృక్షములకు పోల్చుచుండెను.

ప్రార్థన:- సర్వసృష్టికి ఆదియు అంతమునైయుండి నీ రూపముగల వధువు సంఘమునకు వేరును చిగురునైయున్న ప్రియప్రభువా! మేము నీ పరిపూర్ణ రూపమునకు మార్చబడుటకు నీ జీవితములోని ఫలములను పరిమళమును దయచేయుమని దావీదు చిగురైన యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"జటామాంసియు కుంకుమయు నిమ్మగడ్డియు లవంగపట్టయు వివిధములైన పరిమళ తైలవృక్షములు గోపరసమును అగరు వృక్షములు నానావిధ శ్రేష్ఠ పరిమళ ద్రవ్యములు." పరమ. 4:14.

జటామాంసి:- నిర్గమ. 30:34-38లో సుగంధ ధూప సంభారమునందు ఇది వాడబడునది. దేవుడు యాజకులను కలిసికొను ప్రత్యక్షపు గుడారములోని సాక్ష్యము మందసము నెదుట అతి పరిశుద్ధ మైనదిగా ఇది ఉంచబడియున్నది దైవసన్నిధిలోచేయు పెండ్లికుమార్తె యొక్క అతి పరిశుద్ధమైన స్థితిని తెలుపునది.

కుంకుమ:- పరమగీతమునందున్న పరిమళ ద్రవ్యములలో ఇది ఒకటి. ఈ పదము ఒక్కచోట మాత్రమే కనబడుచున్నది. దీనిని మూల భాషల పదమునందు కరకుమే అందురు. ఇది కుంకుమయొక్క మారు రూపము కావచ్చును. దీనిని హిందూ దేశమునుండి తెచ్చినదనుకొను చున్నారు. ఇది తెలుగు బైబిలు నిఘంటువునందు చూచుచున్నాము. ప్రపంచములోనున్న మిషనులన్నిటిలో ఏ మిషను చరిత్రలో లేని చరిత్ర భారత దేశములో బయలుదేరిన బైబిలు మిషనునందు గలదు. దైవజనుడైన దేవదాసు అయ్యగారికి ఆయన గదిలో దేవుడు గాలిలో బైబిలు మిషను అని తెలుగు అక్షరములలో వ్రాసిచూపెను. ఇది ఏ మిషను చరిత్రలో లేని చరిత్ర గదా! ఎక్కడలేని

దైవసన్నిధానుభావమును ఈ మిషను కలిగియున్నది. ఎన్ని గంటలైనను దైవధ్యానములో ఉండు దైవ ప్రత్యక్షతాయనుభావము ఈ మిషను వారు కలిగియున్నారు. అట్లే ఈ సన్నిధి పరిమళమును తెలుపునది భారతదేశము. గనుక కుంకుమను భారతదేశములోని బైబిలు మిషనుతో పోల్చుచున్నాము.

నిమ్మగడ్డి, లవంగపట్ట:- నిర్గమ. 30:24నందు పరిశుద్ధ తైలమునందు ఉపయోగించిన ద్రవ్యములు వీటిని ప్రతిష్టాభిషేక తైలమునకు వాడిరి కనుక దీనిని ఎవరిని ప్రతిష్టించిన ప్రతిష్టిత కొరకు వినియోగింపబడినది. అట్లే భూమిమీదనున్న విశ్వాస సంతతి పెండ్లి కుమార్తెగా ప్రతిష్టింపబడుటకు పరిశుద్ధాత్మ అను తైలము కావలెను ఇది పరిశుద్ధాత్మకు సూచనయై యున్నది.

వివిధమైన పరిమళ తైలవృక్షములు:- ఈలాగు పరిశుద్ధాత్మ వలన ప్రతిష్టింపబడిన వధువు సంఘము వివిధములైన అనుభావ రూపములను పరిమళింపచేయు వృక్షములను పోలియున్నది.

గోపరసము:- అనగా స్తుతి పరిమళమును అగపరచునది ప॥గీ॥ 4:6.

అగరు వృక్షములు:- సాధారణముగా శరీరమునకు పూసికొను ఒక సుగంధ ద్రవ్యము దా॥కీర్తన. 45:8 సొమె. 7:17 "ఆఖ లోతు" అను దీని హెబ్రీ పదముయొక్క రూపమే అగరు. దీనిని చెట్టునుండి తీయుదురు. ఈ చెట్టు విస్తారముగా వాగుదరిని పెరుగును సంఖ్యా. 24:6. నీకొదేము దీనిని క్రీస్తు శరీరమునకు పూసెను యోహాను 19:39. దీని కొమ్మను కొంతకాలము వరకు భూమిలో ఉంచి తీసిన మరింక పరిమళమిచ్చును. (తెలుగు బైబిలు నిఘంటువు) "నీ భక్తుని కుళ్ళుపట్టనీయవు" దా॥కీర్తన 16:10. శరీరము కుళ్ళుపట్టలేదు. పునరుత్థానుడయ్యెను. అలాగే పెండ్లి కుమార్తె అంతస్తుగల మృతుల గుంపులోనివారు సమాధి చేయబడినను ప్రభావునుబట్టి కుళ్ళిపోని వారును కలరు. ఇట్టి మృతుల గుంపులోనివారు కుళ్ళిపోయినను మహిమ శరీరధారులై రాకడయందు ప్రభావును మధ్యాకాశములో కలిసికొనగలరు. సజీవ గుంపులో వెళ్ళువారికి మరణము లేకుండా మహిమ శరీరధారులైన వారును కలిసికొందురు. కనుక అగరు, పెండ్లికుమార్తె యొక్క శరీరమును కూడా పాడుకాదు అను సంగతిని చూపించుచున్నది.

నానావిధ శ్రేష్ఠ పరిమళ ద్రవ్యములు:- పెండ్లికుమార్తె అంతస్తులోని విశ్వాసులు అందరూ పరిశుద్ధాత్మ వలన కలిగిన వరములు, ఫలములు అనుభావములను నానావిధ శ్రేష్ట పరిమళ ద్రవ్యములను పోలినవారు అనగా ఎవరిలో ఏ స్థితి ఉన్నదో ఆ స్థితియొక్క పరిమళమును పరిమళింపజేయుదురు. కనుక ఈ పాఠమువల్ల నానావిధములైన ఫల వృక్షములను నానావిధములైన పరిమళములను కనబరచునదే పెండ్లి కుమార్తె సంఘమని తెలిసికొందముగాక!

"నా సహోదరీ! నా ప్రాణేశ్వరీ! నీవు ఉద్యాన జలాశయము ప్రవాహ జలకూపము లెబానోను పర్వత ప్రవాహము." పరమ. 4:15.

నా సహోదరీ! ప్రాణేశ్వరీ:- ప్రియుడైన ప్రభువు ప్రియురాలిని పై వచనములందు ఈ రీతిని సంబోధించెను 4:9-12 వచనములయందు దీనిభావమును వివరముగా వ్రాసితిమి.

ఉద్యాన జలాశయము:- జలాశయము = ఊరెడు నీరు కుబావి. దేవుని వాక్యసారము విశ్వాసిలో ఎప్పటికప్పుడే ఊరుచుండును. కనుక వరుసవు రూపముగల విశ్వాసులను జలాశయము అని ప్రభువు సంబోధించు చున్నారు. ఈ ఉద్యానవనము క్రైస్తవ సంఘమున్నచోటు ఈ జలాశయము లేనియెడల ఉద్యానవనమునకు ఘనతరమైన స్థితి ఉండదు. ఆయా కాలములందు ఈలాటి జలాశయమైన భక్తులను ఎందరినో మనము చూడగలము.

ఈ కాలమునందున్న బైబిలు మిషను అను ఈ ఉద్యాన వనమునకు జీవ జలనది దేవదాసు అయ్యగారే అని హిమాలయ పర్వత వాసియైన సెయింట్ థామస్ (□□. □□□□□□) గారు చెప్పిరి. ఒకసారి ఏలూరు సంఘమంతయు దేవాలయములో ఉపవాస ప్రార్థన ఏర్పరచుకొని ధ్యానములో ఉండగా ఈ థామస్ ఋషిగారు ఆత్మరూపిగా వారిమధ్యకు వచ్చి కనబడి ఆయన స్వాల భాషయైన 'లాటిన్'లో మాటలాడిరి. ఇది సంఘమునకు తెలియదు. గనుక ప్రభువా! దీనికి తెలుగులో అర్థము చెప్పుమని ప్రార్థించిరి. అప్పుడు సంఘములోని ఒకరు ఆ భాషను ఆత్మద్వారా తెలుగులోనికి అనువాదము చేసిరి. మొదట ఆ లాటిన్ మాటను పలుకుచు దాని అర్థమును తరువాత తెలిపిరి. "నేను హిమాలయ పర్వతములోని "దెహడా" అనుగుహయందు ఉన్నాను నాతోకూడా 500 మంది ఋషులు ఉన్నారు. 'దెహడా" అనగా "దీవించువారి జీవపు గుహ" అని అర్థము. మీరు పాడే పాటలు మంచివే కాని మీరు పాడుట బాగుగాలేదు అని చెప్పి మీరు ధన్యులు ఎందుకనగా జీవపునది ఒడ్డున ఉన్నారు. ఆ జీవజలనది మీతండ్రిగారైన దేవదాసుగారే" అని పలికిరి. మరియు "ప్రభువు యోహాను 7:38నందు తనయందు విశ్వాసముంచువారి కడుపులోనుండి జీవజలనది పారునని పలుక లేదా అని చెప్పి వెళ్ళిపోయారు. ఎవరు పరిశుద్ధాత్మను కలిగియుందురో వారి అందరిలో నుండి ప్రవాహముల వలె వర్తమానములు వచ్చుచు నుండును. ఆయా స్థితులనుబట్టి ఆయారీతులవారు ఆయాకాలములలో పరిశుద్ధాత్మ ద్వారా సంపాదించుకొన్న వాక్య వర్తమానములను జలాశయములను సంఘమును ఉద్యానవనమునందు దాచియుంచిరి.

తెలుగు క్రైస్తవ కీర్తనలోని 38వ పాట 'పండుగ - పెంతెకొస్తు పండుగ" లోని 5వ వచనము జీవబోధలు చేయగొప్ప - జీవగలుంగును వాక్యమందలి = భావములు ఒక ప్రక్కనుండి ప్రజలకర్థమగుచునుండు ॥పండుగ॥

ప్రవాహ జలకూపము:- ఇది లోతైన బావి అనగా వాక్యములోని మర్మమైన మహిమగల సంగతులను వాక్యలోతు లోనికి దిగి పైకి తెచ్చి ఈ ఉద్యాన వనమంతటికి అందించుటయే ప్రవహింపచేయుట.

ఇశ్రాయేలీయులు అను ఈ ఉద్యానవనమునకు నీరు లేనప్పుడు మోషే దేవునిని ప్రార్థింపగా దేవుడు మోషే నీవు వెళ్ళి ఆ బండతో మాట్లాడుము అని పలుకగా మోషే బండతో మాట్లాడగానే బండనుండి నీరు ప్రవాహముగా లక్షలాది ఉన్న ఇశ్రాయేలీయుల గుడారముల వద్దకు ప్రవహించెను. ఈ జలము దేవుని మాటవల్ల కలిగిన జలము ఇది వారి శరీర జీవితము కొరకు (నిర్గమ. 17:6) అయినా ఆత్మీయ జీవితస్థితి కొరకు దేవుడు ఎన్నో వర్తమానములను ఇశ్రాయేలీయులకు మోషే ద్వారా ప్రవహింపజేసెను. ఆ ప్రవాహజలము మన వరకు ప్రవహించినది. ఈ రీతిని బైబిలు గ్రంథములోని 66 పుస్తకములలోని ప్రతి పుస్తకము వధువు సంఘమనే ఉద్యానవనము కొరకు ప్రవహించిన జలకూపమే. సంఘ కాలములోని భక్తులందరిలో నుండి బయలుదేరిన వాఖ్యాన గ్రంథములన్నియు బైబిలు పుస్తకములోని వాటికంటే పెద్దవి. బైబిలు నుండి వచ్చిన సంఘ చరిత్రలో నుండి వచ్చిన ఈ జలకూప ప్రవాహమంతయు ఉద్యాన వనమను పెండ్లికుమార్తె నుండి వచ్చినదే.

లెబానోను పర్వత ప్రవాహము:- ఉన్న పర్వతములన్నిటిలో లెబానోను పర్వతములు ఎత్తైనవి, అందమైనవి, పరిమళము నిచ్చునవి. ఈ ఎత్తైన పర్వతమునుండి వచ్చే ప్రవాహము ఎక్కువైనది. అన్ని లోకములకు పైన ఉన్న ఉన్నతలోక మనబడిన దేవలోకములోనికి రాక కాలమందు ప్రియునితో కూడా కొనిపోబడిన ఈ వధువు వెయ్యేండ్ల పరిపాలన కాలమందు పైనుండి భూమిమీదకు వచ్చి తనలోని వాక్యమనే ప్రవాహమును వేగముగా లోకమంతటికి ప్రవహింపజేయును. ఎత్తైన లెబానోను పర్వతము ఎలాటిదో అలాగే ఉన్నతమైన దేవుని సింహాసనము వద్ద నుండి వచ్చిన పెండ్లి కుమార్తె కూడా అలాంటి ఉన్నతమైనది.

"ఉత్తరవాయువూ ఏతెంచుము,

దక్షిణవాయువు వేంచేయుము

నా ఉద్యానవనముమీద విసరుడి,

దాని పరిమళములు వ్యాపింపజేయుడి

నా ప్రియుడు తన ఉద్యానవనమునకు వేంచేయునుగాక!

తన కిష్టమైన ఫలములనతడు భుజించునుగాక!" పరమ. 4:16.

ప్రార్థన:- ప్రియప్రభువా! నీవు పలికిన ఉద్యానవనమైన ఏదేను వనమును సృజింతివి. మమ్మును నీకు పరిమళమునిచ్చు మనోహర ఉద్యానవనముగా సిద్ధపరచుటకు మాతో మాటలాడుమని అతి మనోహరుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ అధ్యాయమంతటిలో ప్రియుడు ప్రియురాలితో పలుకుచున్న మాటలున్నవి. ఈ వచనమునందు ప్రియురాలే ప్రియునిగూర్చి మాటలాడుచున్నది.

ఉత్తరవాయువు ఏతెంచుము దక్షిణ వాయువు వేంచేయుము:– ఉత్తర వాయువు దక్షిణవాయువు అనిన ఇక్కడ పరిశుద్ధాత్మయే యోహాను 3:6–8. అపో.కార్య. 2:2నందు వేగముగా వీచు బలమైన గాలి అని ఉన్నది. గనుక ఈ వాయువు పరిశుద్ధాత్మయే భూగోళమునకు ఉత్తరమున పర్వతములు, దక్షిణమున సముద్రములు కలవు. ఉత్తరము నుండి వీచుగాలి పర్వతములనుండి వచ్చును. గనుక వేడిగా నుండును. ఇక్కడ ఉత్తరవాయువు అనగా పాపములను ఒప్పింపజేయు ఆత్మ యోహాను 16:8 అపో॥కార్య॥ 2:38. మనిషి పశ్చాత్తాపపడి పాపములను ఒప్పుకొనుట బహుకష్టతరమైన స్థితి గనుక దీనిని వేడిగాలియైన ఉత్తర వాయువుకు పోల్చిరి. పాపములను ఒప్పుకొంటేనేగాని పరిశుద్ధాత్మ మనిషిలో ప్రవేశింపడు. అపో. కార్య. 2:38. పరిశుద్ధాత్మ వారిలో ప్రవేశించి వారిలో ఉన్న పాపమంతటిని పరిహారము చేయును. అగ్నివలె వారిలో ఒక్కొక్కరిమీద వ్రాలగా వారు ఆత్మపూర్ణులైరి.

దక్షిణము నుండి వీచు వాయువు సముద్రపు గాలి గనుక చల్లగా నుండును. ఈ చల్లనిగాలి విశ్వాసి లోపల ప్రవేశించి నివసించును. యోహాను 14:17. ఆయనే ఆదరణను, ఆనందమును కలిగించును. పరిశుద్ధాత్మ 1కొరింథి. 2వ అధ్యాయములో విశ్వాసికి వరములను గలతీ 5:22ను బట్టి ఆత్మ ఫలములను దయచేయును అని తెలియుచున్నది. అనగా పరిశుద్ధాత్మ విశ్వాసికి అలంకరించు ఆత్మ సంబంధమైన ఆభరణములను ఇచ్చి (1యోహాను 5:2ను బట్టి) పరిశుద్ధాత్మ పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువుయొక్క పోలికగా వధువును మార్చును. ఉత్తరవాయువు వలన సంఘ నిర్మాణము జరిగినది దక్షిణవాయువు సంఘమును ప్రభువుని రెండవ రాకడ కొరకు సిద్ధపరచి మేఘములోనికి కొనిపోవును. పంట తొలకరి వర్షము, కడవరి వర్షము వలన ఏలాగు ఫలించునో (యిర్మియా 5:24) అట్లే క్రైస్తవ సంఘ పరిపూర్ణతకు ఉత్తర వాయువు మరియు దక్షిణ వాయువు అవసరము. పై వాయువు ఒక్కటేగాని, రెండుమారులు వీచును. మొదటిసారి సంఘ ప్రారంభకాలమందు అనగా పెంతెకొస్తునాడు రెండవసారి వీచుట రెండవరాక కాలమందు సిద్ధపరచుట కొరకే.

ఏతెంచుము, వేంచేయుము:– ఈ రెండు మాటలకు ఒక్కటే అర్థము. అనగా పెండ్లికుమార్తె పరిశుద్ధాత్మను రమ్మని ఆహ్వానించుచున్నది. కాని, వేంచేయుమని రెండవ పిలుపును బట్టి చూడగా మొదటి సంఘకాల స్థితి కంటె రెండవ సంఘకాలస్థితి ఉన్నతమైనదిగా కనబడుచున్నది. కనుక సంఘస్థితిని బట్టి పరిశుద్ధాత్మను రెండవసారి అతిగౌరవముతో వధువు ఆహ్వానించుచున్నది.

నా ఉద్యానవనముమీద విసరుడు దాని పరిమళము వ్యాపింపచేయుడు:- పెండ్లికుమార్తె అయిన ఈ ఉద్యానవనము ఆహ్వానించిన పరిశుద్ధాత్మ అనువాయువుని విసరుమని పలుకుచున్నది. అనగా పనిచేయుమని అర్థము. పనిచేయుట అనగా తనలో కలిగియున్న వాక్యపఠన ప్రార్థనస్తుతి, ధ్యానము, సన్నిధి సహవాసానుభవము, మొదలుగు అనుభవములు, వాక్యప్రకటన, కృపావరములు ఆత్మ ఫలములు, మొదలైన వాటియొక్క పరిమళములను అందరికీ తెలియజేయుమని పలుకుచున్నది. వీటిని వెల్లడిలోనికి పరిశుద్ధాత్ముడే తీసికొని రాగలరు కనుకనే ఇట్లు పలుకుచున్నది.

నా ప్రియుడు తన ఉద్యానవనమునకు వేంచేయునుగాక:- ఇప్పటి వరకు పరిశుద్ధాత్ముని పనివల్ల పరిపూర్ణమైయున్న వధువు సంఘము ప్రియుడైన ప్రభువు ఉద్యానవనములోనికి రావలెనని కోరుచున్నది. తన ఉద్యానవనము అనగా క్రీస్తు ప్రభువు దేవుడైయుండి సమస్త మహిమను విడిచిపెట్టి నరుడై, దాసుడై, తన ప్రాణమునుపెట్టి పనిచేసి ఈ ఉద్యానవనమును సంపాదించుకొని అనగా క్రైస్తవ సంఘమును సంపాదించుకొని ఈ ఉద్యానవనముయొక్క ఫలభరితమైన స్థితికొరకు, తన వాక్య విత్తనము ఈ భూమిపై వేసి తన రక్తమను నీరు కట్టి, ఆయన శరీరమను ఎరువువేసి, పరిశుద్ధాత్మ అను గాలిని పంపి, ఫలభరితమైన దానిగా చేసెను. దీనికి కాయు కావలివారను కాపరులనుంచెను కనుక ఈ ఉద్యానవనము ప్రియునిదే కనుకనే ప్రియురాలు ప్రియుని దైవ ఉద్యానవనమునకు ప్రియుడు వేంచేయునుగాక అని ప్రియుని అతిగౌరవముతో ప్రార్థించుచున్నది. గాక అనగా ప్రార్థించుట లేక ఆశించుట ప్రభువు నేర్పిన ప్రార్థనలో నీ రాజ్యము వచ్చును గాక అని పలుకుచున్నాము అనగా ప్రభువు రాజ్యము ఇంకా భూమిమీదకు రాలేదుగాని, వచ్చునని నిశ్చయముగా రావలెనని, కోరుట రెండవమారు ప్రియుడు భూమిమీదకు ఇంకారాలేదు, కనుక రావలెనని ప్రియురాలు కోరుచున్నది. తన ఆశను తెలియచేయుటకు గాక! అని పలుకుచున్నది.

తన కిష్టమైన ఫలములనతడు భుజించునుగాక:- క్రీస్తుప్రభువు శరీరధారిగా తన స్వజనులైన యూదులయొద్దకు వచ్చినపుడు ఆయన స్వజనులైన వారు ఆయనను అంగీకరించలేదు. అందువలన ప్రభువు అనుభవింపవలసిన ఫలములు వారిలో కనబడలేదు యోహాను 1:11,12 నిజమైన ద్రాక్షావల్లియైన క్రీస్తులో నిలిచియుండు తీగెలు, బహుగా ఫలించును. ఈ ద్రాక్షావల్లికి వేరైనవారు బయట పారవేయబడుదురు. ఎండిపోవుదురు యోహాను 15:5,6. ఇట్టి ఫలింపని జనమే యూదా సంతతి. ఈ జనమునకు సాదృశ్యమైన అంజూరపు చెట్టును ప్రభువు చూచినపుడు ఫలములు కలిగిన చెట్టువలె పచ్చని ఆకులు ఉన్నను ఫలములు లేనందున ఇకమీదట ఎన్నడును నీ పండ్లు ఎవరును తినకుందురు గాక! అని చెప్పెను. అది ఇక ఫలింపనే ఫలింపలేదు

గాని ఎండాుపోయెను. ఆచారమునే ఆకూు కువు కాని క్రియాు అనే ఫూమూు యూదూులోలేవు, కనుక యూదూు ప్రబాువును అంగీకరించనందున ప్రబాువు బాుజించుటకు ఆశించే ఆత్మీయ ఫూమూు వారియందు లేనందున ఎండాుపోయిన అంజూరపు చెట్టువలె ఆ జనము పాలెస్తీనా దేశములో లేకుండా చెదరిపోయిరి. ఎండాుపోయిన చెట్టు ఇప్పుడు చిగురించుచున్నది. మత్తయి 24:32. అనగా నానా దేశమూుకు చెదరిపోయిన యూదూుందరు మరలా పాలెస్తీనా దేశము చేరుచున్నారు. ఇది చిగురించుట. వదాువు సంఘము వెళ్ళిపోయిన తరువాత ఏడేండ్ల శ్రమకాుములో వీరు ఫలించుదురు (ప్రకటన 7:9). ఫూము లేని యూదా సంతతి ఎండాుపోయి ఎట్లున్నదో అట్లే ప్రస్తుతకాుమందు నామకార్ధ క్రైస్తవ సంఘస్థితికూడ యుండును. ప్రియుడైన క్రీస్తు ప్రబాువుయొక్క క్రైస్తవ సంఘములోని ఉద్యానవనమనబడాున వదాువు సంఘమువచ్చి, తన కిష్టమైన ఫూమూును బాుజింపవలెనని ప్రియురాు కోరుచున్నది. ఈ వదాువు సంఘమునందు ప్రియునికి ఇష్టమైన అనేక ఫూమూు కువు. అవి అన్నియు ఇక్కడ వ్రాయుటలేదు కాని కొన్ని మాత్రమే వ్రాయుచున్నాము.

□) **మారుమనసూుకు తగిన ఫూమూు:–** ూకా. 3:8 అనేకూు మార్పు చెందుదురు కాని వారిలో ఫూమూు కనబడవు. మారుమనసూు నొందిన వారిమంచి క్రియాును ఫూమూును ప్రబాువుయొక్క ఆకలి తీర్చును, సజీవూ తీర్పు సమయమందు ప్రబాువు తన కుడాువైపున ఉన్నవారితో నేను ఆకలిగొంటిని మీరు నాకు బోజనము పెట్టితిరి అని పలికెను మత్త. 25:35. వీరు ఇతరూుకు చేసినందున ప్రబాువునకు చేసినట్లే అని పలికిరి. మత్త. 25:40. అనగా పేదలైన వారి ఆకలి తీర్చినందున ప్రబాువుయొక్క ఆకలి తీరినదని అర్థమగుచున్నది.

□) **నీతిఫూమూు:–** (2 కొరింథి. 9:10) (యాకోబు 3:17–18) నీతిక్రియలే ఫూమూు నీతిమంతుడైన క్రీస్తును పోలి నడచుకొనుట. అనగా దేవుడు చెప్పిన ప్రతిదానిని నమ్ముటయే నీతి, గూతీ. 3:6. అబ్రాహాము దేవుని నమ్మెను గనుక నీతిమంతుడయ్యెను. నీతిమంతుడైనందున నీతిక్రియాు చేసెను. అనగా దేవుడు చెప్పినది చేసెను కనుకనే దేవుడు అబ్రాహామును చూడవచ్చి అబ్రాహాము ఇంట బాుజించెను. ఆది. 18:8.

c) **ప్రవర్తనా ఫూము:–** (హెబ్రీ. 3:7) వాక్యోపదేశము చేసినవారు ఆ వాక్యమునసుసరించి ప్రవర్తించినారు. కనుక వాక్యోపదేశము వినినవారును వాక్యోపదేశము చేసినవారి ప్రవర్తనా ఫూమును తూుంచుకొని వారు అనుసరించిన విశ్వాసపద్ధతి అనుసరింపవలెను. అప్పుడు వారు చేసిన క్రియాును వీరు చేయుదురు. ఉదా:– ఏలియా చేసిన క్రియాువంటి క్రియాు (అద్భుాతమూు) ఏలియాను అనుసరించిన ఏలిషాుకూడ చేసెను. అబ్రాహాము ననుసరించిన లోతు కూడ అబ్రాహామువలె

దేవదూతలకు భోజనము పెట్టెను (ఆది. 3:9). ప్రభువు సిద్ధపరచినట్లే వారును ఇతరులును సిద్ధపరచినందును తమ ప్రవర్తనా ఫలములను ప్రభువుయొక్క ఆకలి తీర్చినవారైరి.

) **జిహ్వాఫలములు:–** (హెబ్రీ. 13:15) (స్తోత్రము చేయరే సోదరులార అను కీర్తనలో దాత్రిని మన పరమాత్మని వాక్కుల స్తోత్రములో కలిపి) అనగా స్తుతియాగము అనగా పెండ్లికుమార్తెకిచ్చే ఈ ఫలముస్తుతి. బలియాగమైన ప్రియునికి ప్రియురాలు స్తుతియాగమైనది అనగా తనకు తానే పూర్ణముగా ప్రభువునకు స్తుతి అర్పణయైపోయినది. ఇట్లు నిత్యము ప్రియుని స్తుతించుటయే ఈ వధువుయొక్క స్థితి పరమందు నిత్యము స్తుతించు స్థితిని ఇక్కడ ప్రియురాలు కలిగియున్నది. ఈ స్తుతి అనే ఫలములు ఏవనగా 1) ప్రియుని విధేయత వంటి విధేయత ప్రియుడు ప్రియురాలికి ఇచ్చినందుకు స్తుతి.

2) ప్రియుడిచ్చిన పరిశుద్ధత కొరకైన స్తుతి

3) ప్రియుడు చూపిన ప్రేమకొరకు స్తుతి

4) ప్రియుని వలన కలిగినది రక్షణ కొరకు స్తుతి

5) ఆయన స్వరూపమునకు సమానమైన స్వరూపము ప్రియురాలి కిచ్చినందుకై స్తుతి.

6) ఆయన నివాసములో ప్రియురాలికి నివాసమునిచ్చినందునకై స్తుతి.

7) ఆయన ఆసీనుడైన సింహాసనముపై ఆసీనురాలినిగా చేసినందుకై స్తుతి.

8) పెండ్లివిందులో పాలు దయచేసినందుకు స్తుతి.

9) వెయ్యేండ్ల పరిపాలనా కాలములో భూమిమీద ఆయన చేయు పరిపాలనలో పరిపాలించు రాణిగా ప్రియురాలిని చేసినందుకు స్తుతి.

10) ఆ పరిపాలన కాలమందు రాజైన ప్రభువు ప్రధాన యాజకుడై యుండును గనుక ప్రియురాలికి యాజకత్వము నిచ్చినందుకు స్తుతి.

ఇవే ప్రియురాలు ప్రియునికిచ్చు జిహ్వా ఫలములు వీటిని భుజించుటకే ప్రియుడు ఈ ఉద్యానవనమునకే వేంచేయును. అట్టి స్థితిని కలిగియున్నదని తెలుపుటకు లెబానోను పర్వత ప్రవాహముతో పోల్చిరి.

ప్రార్థన:– ఓ పరిశుద్ధాత్ముడా! నీ పావన వాయువును మాపైకి పంపి మాలో నీవు ఉంచిన భావన పరిమళమును వ్యాపింపజేయుము. మరియు ఫలభరితమైన వనముగా సిద్ధపరచి ఈ ఫలములు మా ప్రియుడైన ప్రభువు ఆనందముతో అనుభవించునట్లు సిద్ధపరచుమని వధువు సంఘ పరిమళ వాసనగా నుండుటకై ప్రాణ సమర్పణ చేసిన ప్రియుడైన క్రీస్తు నామములో వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

5వ అధ్యాయము

పై అధ్యాయమునందు ప్రియుడు ప్రియురాలి రూపమును వర్ణించెను. ఈ అధ్యాయమునందు 1) పెండ్లికుమారుని జవాబుతో ప్రారంభించబడినది. ఎడబాపువలన కలిగిన శ్రద్ధ, పెండ్లికుమార్తె తృప్తిపడుట. అందుచే పెండ్లికుమారుడు ఇతరులను ఆదరించుటకు ప్రయాసపడుట, 2–5 వచనములవరకు కలదు. పెండ్లికుమారునికై వెదకుచున్న పెండ్లికుమార్తె 6–8వరకు కలదు. యెరూషలేము కుమార్తెలు పెండ్లికుమార్తెను ప్రశ్నించుచు మాటలాడుచున్నారు. 9వ వచనము. పెండ్లికుమార్తె జవాబు క్రీస్తు ప్రభువు మనకు ఏమైయున్నారో వర్ణించుచు జవాబిచ్చుట 10–16 వరకు కలదు.

విశ్వాసమును అభివృద్ధి చేసికొనుటకే ఈ పుస్తకము వ్రాయబడినది. 33 సం॥లు 6 మాసములు యేసుప్రభువు తన శిష్యులతో అన్ని పనులలోను అన్ని సమయములలోను కలిసియుండెను. ఎప్పుడును ఎడ బాసిలేరు. ఒక్కచోటనే ఉన్నారు. శరీరముతోనే ఉన్నారు. పునరుత్థానమైన తరువాత 40 దినములు అప్పుడప్పుడు కనబడుచు, అంతర్ధానమగుచుండెను. మధ్యమధ్య వారికి ఇవ్వవలసినవి ఇచ్చుచుండెను. ఇదివరకు 33 1/2 సం॥లలో ప్రభువు వారికి కనబడుటలో ఉద్దేశ్యమేమి? 1) వారికి విశ్వాసము కలిగించుటకు 2) వారి విశ్వాసమును వృద్ధి చేయుటకును, ప్రభువు వారికి కనబడుట వలన వారి విశ్వాసమును వృద్ధిచేయుటకును, ప్రభువు వారికి కనబడుటవలన వారి విశ్వాసము పెరుగుచుండవలెను. 40 దినములలో ప్రభువు అప్పుడప్పుడు కనబడుటలో ఉద్దేశ్యమేమి? నేను కనబడకపోయినను మీరు విశ్వాసము కలిగియుండుడి, సిద్ధముగా నుండుడి, పెరుగుచు నుండండి. ఈ సంగతులే పరమ గీతము మొదటినుండి చివరివరకు ఉన్నవి. ఒకసారి కనబడుట, ఒకసారి కనబడకపోవుట, ఒకసారి మాటలాడుట, ఒకసారి మాటలాడకపోవుట అనునది జీవముగల బలమైన విశ్వాసము కలిగించుటకునైయున్నది. నలుబది దినములు అయిన తరువాత ఆయన కనబడనే కనబడడు. గాని ఒకమాట అన్నాడు. నేను సదాకాలము మీతో ఉన్నాను అనెను. ఆయన వారి సహకారుడై వారితో పనులు చేయించుచుండెను. ఎవరైన ఒకరు విశ్వాసమును బలపరచుకొనవలెనంటే ఈ పుస్తకమును చదువవలెను. ఆయన కనబడిన, కనబడకపోయిన, మాటలాడిన, మాటలాడకపోయిన ఆయన ఉన్నారను విశ్వాసము కలిగియుండవలెను. పరమగీతములో ప్రియుడా! రమ్ము అని ప్రార్థించినట్లు యెరూషలేము కుమార్తెతో నా ప్రియుడు మీకు కనబడినాడా? అని అడిగెను. తరువాత కావలి వారి నడిగెను. తరువాత ప్రార్థన చేసికొనెను. అప్పుడాయన ఆమెకు కనబడి అంతర్ధానమయ్యెను. ఇది మనోహరమైన నాటకము. ఇది సొలొమోను జ్ఞానమునకు ప్రత్యక్షమైనది.

"నా సహోదరీ! ప్రాణేశ్వరీ నా ఉద్యానవనమునకు నేను ఏతెంచితిని. నా జటామాంసిని నా గంధవర్గములను కూర్చుకొనుచున్నాను. తేనెయు, తేనె పట్టును భుజించుచున్నాను క్షీరసహిత ద్రాక్షారసము పానము చేయుచున్నాను. నా సఖులారా! భుజించుడి లెస్సగా పానము చేయుడి స్నేహితులారా! పానము చేయుడి." పరమ. 5:1.

ఇది వరకు 4వ అధ్యాయములో చివరి వచనమునందు సంఘము ప్రభువును రమ్మని కబురు పంపెను. ఎస్తేరు రాజు గారిని విందుకు రమ్మని కబురు పంపినట్లు ఇక్కడ ప్రియురాలు తన ఉద్యానవనములోని విందుకు రమ్మని ప్రియునికి ఆహ్వానము పంపినది.

1) సహోదరీ, నా ప్రాణేశ్వరీ:- న్యాయముగా సంఘము ఆయన బిడ్డ సహోదరీ పెండ్లికుమార్తె అగును. ఆయన భూలోకములో నున్నప్పుడు సహోదరీ, మరల ఆయన రెండవసారి వచ్చినప్పుడు పెండ్లికుమార్తె. సహోదరి అనుటలో కుటుంబపు బంధుత్వమును కలిపెను. ప్రాణేశ్వరీ అనుటలో తనలో చేర్చుకొనుటను తెలియజేయుచున్నది. ఇది మహిమ బంధుత్వమును కనబరచుచున్నది. పరమ గీతమంతట నా, నీ, అతడు అని ఉన్నది. ఆఖరులో మన అని ఉన్నది. భేదమేమిలేదు. అంతా ఒకటే అని తెలియుచున్నది. మన అని అనకపోతే ఆమె చింతించును. ఎంత పెడసరపు మాట అన్నాడో అని విచారించును. మన అనుటలో ఇక్కడ పెండ్లికుమార్తె రూపము కనబడుటలేదు. ఆయనతో మిళితమైపోయినది. గనుక నా ప్రాణేశ్వరీ, నా సహోదరీ నా ఉద్యానవనము అని పలుకుచున్నారు. నేను మీయందును, మీరు నాయందును ఉన్నామని ఆ దినమున గ్రహింతురు (యోహాను 14:20) అనుమాట ఇక్కడ సరిపోయినది. (అనగా ప్రభువులో మనము, మనలో ప్రభువు లీనమగుట) ఇప్పుడు తద్ధర్మకాలము **(□□□□□□□ □□□□□)** అనగా అన్ని కాలములయందు ఒకేరూపమును తెలియజేయుచున్నది.

2. నా ఉద్యానవనము:- ఇశ్రాయేలు వంశము సైన్యములకు అధిపతియగు యెహోవా ద్రాక్షాతోట. యూదా మనుష్యులు ఆయనకు ఇష్టమైన వనము (యెషయా 5:7)లో చూచుచున్నాము. ప్రభువైన క్రీస్తే నిజమైన ద్రాక్షావల్లి, ఐగుప్తునుండి తెచ్చిన ద్రాక్షావల్లి, తెచ్చి దేవుని కుడిచేతిలో నాటిన మొక్క యూఫ్రటిస్ వరకు విస్తరించిన ద్రాక్షావల్లి (కీర్తన. 80:8-11-15). యూదా జనాంగమే దేవుని ఉద్యానవనము. ఇది కారు ద్రాక్ష కాసినట్లు (యెషయా 5:4)లో చూచుచున్నాము. ప్రభువైన క్రీస్తే నిజమైన ద్రాక్షావల్లి. (యోహాను 15:1-8). ఈ ద్రాక్షావల్లినుండి వచ్చి లోకమంతట వ్యాపించిన క్రైస్తవ సంఘమే వనము. ఇందు పెండ్లికుమార్తె అంతస్థుగల విశ్వాస సమూహమే ఈ ఉద్యానవనము. ఇది ప్రియుడైన క్రీస్తుప్రభువు నుండి వచ్చినది. గనుక ప్రియుని ఉద్యానవనమే. ఎస్తేరు బానిసపిల్ల గాని అహష్వేరోషు అను రాజును కలిగినందున

ఈమెకు ఒక ఉద్యానవనము కలదు. అనగా వష్తి రాజాజ్ఞకు లోబడనందున రాణిగా తొలగింపబడెను. గనుక రాజ నగరమునందు ఉండుటకు అర్హత లేనిదాయెను. అట్లే యూదులు క్రీస్తుప్రభువు ఆజ్ఞకు లోబడనందున ఆయన రాజ్యమునకు అర్హత లేనివారాయెను. ఎస్తేరు ఏ రీతిని రాణిస్థానమును అలంకరించెనో అట్లే అన్యులనుండి వచ్చిన క్రైస్తవ సంఘము రాణి స్థలమును అలంకరించెను. ఈ క్రైస్తవ సంఘమే క్రీస్తు ప్రభువునకు ఉద్యానవనమైనది. ఎస్తేరు రాజునకు విందుచేసిన స్థలము ఉద్యానవనము. ఈ వనము అహష్వేరోషువలన ఎస్తేరునకియ్యబడినదే. గనుక ఇది రాజునదే. అట్లే క్రీస్తు ప్రభువు వలన కలిగిన క్రైస్తవ సంఘము క్రీస్తుప్రభుని ఉద్యానవనమే. గనుకనే నా ఉద్యానవనమునకు నేను ఏతెంచితినని పలికెను.

3. ఏతెంచితిని:- పైవచనములో ప్రియుని ప్రియురాలు వేంచేయుమని పలికినది. గనుక ఈ వచనమునందు ప్రియుడు వేంచేసి ఏతెంచితినని పలికెను. ప్రియురాలు ప్రియుని అప్పుడప్పుడు రమ్మని పిలుచుచుండును. ఉదా:- ఎస్తేరు రాజును విందుకు రమ్మని పిలిచి రాజుగారితో మనవిచేసి తన జనాంగమైన యూదులను రక్షించుకొన్నది. ఇట్లు రక్షించుకొననియెడల రాణియైనను ఈమెకూడ నాశనమగును. అట్లే పెండ్లికుమార్తెకూడ క్రైస్తవ సంఘమైన తన జనమును ఆయా కాలములు యందు సంభవించు అపాయకరమైన స్థితులనుండి రక్షించు కొనుటకు ప్రియుని తనయొద్దకు రమ్మని పిలుచుచుండును. రక్షించుకొనని యెడల పెండ్లికుమార్తెకూడ నాశనమగును. గనుకనే ప్రియుని అప్పుడప్పుడు తన ఉద్యానవనమునకు వేంచేయుమని పిలుకుచుండెను.

4. నా జటామాంసిని, నా గంధవర్గములను కూర్చుకొనుచున్నాను:- ఇవి పరిమళ సువాసనను తెలియజేయునవి. ప్రభువుయొక్క రూపము ఆయన నామము పరిమళమే (ప॥గీ॥ 1:3). పెండ్లికుమార్తె ఆయన నామమును ధరించుకొని ఆయన రూపమునకు మార్చబడుచున్నది (మార్కు. 14:3). క్రీస్తుప్రభువు శిరస్సుపై అచ్చజటామాంసి అత్తరు పోసినందున అక్కడి వారందరు ఆ పరిమళమును కూర్చుకొన్నారో అట్లే ప్రభువు ఆమె అంతరంగమునందుగల ప్రేమను కృతజ్ఞత అను పరిమళములను కూర్చుకొనెను. ప్రభువుయొక్క రూపలక్షణములు ప్రేమ, జీవము, పరిశుద్ధత, జ్ఞానము, న్యాయము, శక్తి స్వాతంత్ర్యము, సర్వవ్యాపకత్వము, ఈ రీతిని ఆయన పావనలక్షణములన్నియు పరిమళ వాసనగలవి గనుకనే ఆయనను కలిగిన వధువుకూడ ఇట్టి పరిమళ వాసన గలిగియున్నది. క్రీస్తు మిమ్మును ప్రేమించి పరిమళ వాసనగా నుండుటకు మనకొరకు తన్ను తాను దేవునికి అర్పణగాను బలిగాను అర్పించుకొనెను. అలాగుననే మీరును ప్రేమగలిగి నడచుకొనుడి (ఎఫెసీ. 5:2). క్రీస్తు ప్రేమవల్ల కలిగిన పరిమళము వధువు కలిగియున్నదని తెలియుచున్నది. సంఘము జ్ఞానపు వాసనగా, జీవపు వాసనగాను నున్నదని తెలియుచున్నది. (2కొరింథి. 2:14-16). ఈ రీతిని వధువు ప్రియునియొక్కలక్షణములను ధ్యానించి

ఆ లక్షణ రూపమునకు మార్చబడుచున్నది. ఈ పావన లక్షణ రూపమును కూర్చుకొనుటకే ప్రభువు ఉద్యానవనమునకు వచ్చెను. ఆయన పావన లక్షణ పరిమళమును ఆయన నామము దొరించిన వధువే అన్ని లోకములకు, అన్ని కాలములకు అందరకును వ్యాపింపచేయుచున్నది. ఈ పరిమళ వాసనగల నామమును దొరించిన వధువు జటమాంసిగల పరిమళమును, గంధవర్గములను, స్తుతులను ప్రియుని కొరకు సమకూర్చినది. ఆయనకు కలిగిన లక్షణరూపములగు గంధవర్గములను, వాటివల్ల కలిగిన జటామాంసి పరిమళమును వధువు సంపాదించుకొని దానిని ప్రియునికి అందించినందున నా జటామాంసిని, నా గంధవర్గములనను కూర్చుకొనుచున్నాను అని ప్రియుడు పలుకుచున్నాడు.

5) తేనెయు తేనెపట్టును, భుజించుచున్నాను:- తేనె మధురమైనది. ప్రియునియొక్క వాక్యమే తేనెకంటెను, జుంటితేనె ధారల కంటెను మధురమైనది (కీర్తన. 19:10). ప్రియురాలి పలుకు పలుకు తేనెవలె మధురమైనది. ప్రియురాలికి కలిగిన శ్రమానవభావే తేనెపట్టు. ఆ శ్రమానుభవములో నుండా ప్రియురాలి పలుకు పలుకే తేనెవంటిది. సద్భక్తితో బ్రతుకనుద్దేశించు వారందరు హింస పొందుదురు (2తిమోతి 3:12). భక్తునికి శ్రమ ఆశ్రమము. శ్రమలే సంపూర్ణమైన దైవ మానవునిగా చేయును.

శ్రమలుపకారం - శ్రమలేహారం -శ్రమలాత్మకు శృంగారం శ్రమలవల్లనే సకలస్వనీతి - సమసిపోవును గాన - శ్రమలయందే సంతోషించుము.

“మానవుడు శ్రమలు పొందక దైవమానవుడెటు కాగలడు” ఇది తెలుగు క్రైస్తవ కీర్తన పుస్తకములోని 63వ. కీర్తనలో కలదు. శ్రమే భక్తునికి తేనెపట్టు వంటిది. శ్రమానుభవములోనుండా వచ్చు పలుకులే తేనెవంటివి. ఉదా:- దేవదాసు అయ్యగారు మహాశ్రమలో నుండగా ప్రభువువచ్చి అయ్యగారి మంచముమీద కూర్చున్నారు. అప్పుడు అయ్యగారు ప్రభువుతో ప్రభువా! ఈ శ్రమతీసివేయుమని అడిగిరి. అందుకు ప్రభువు “ఉహూ!” అనిరి. అనగా తీసివేయను. అప్పుడ అయ్యగారు ప్రభువా! ఈ శ్రమ ఉండుట వలన నీ ఏర్పాటు ఏదో ఉన్నది. తీసివేయుమని అడుగుట వలన నీ ఏర్పాటునకు అడ్డువచ్చినట్టే. గనుక రాగరాగ నీ ఏర్పాటుకు అడ్డురానా? అని ఎందుకు తీసివేయలేదు అనే తలంపు రాకుండ దుప్పటి ముసుకు పెట్టుకొని పండుకొన్నాను అన్నారు. అనగా శ్రమయొక్క గొప్పతనము ఏదో ఉన్నదని గమనించి దేవుని ఏర్పాటుకు అడ్డురానని పలికిన పలుకు మధురమైన తేనెకాదా? లోకమునకు చేదుగాని పరలోకమునకు మధురము. భక్తుడైన యోబు బిడ్డలు సమస్తముపోయినను యెహోవా ఇచ్చెను, యెహోవా తీసికొనెను అని పలికిన పలుకు పరలోకమునకు మధురమైనది కాదా? ఇట్టి మధురమైన అనుభవములు కలిగిన తేనెపట్టువంటి స్థితి పెండ్లికుమార్తెలో కలదు. అందుకే ఆమె పెండ్లికుమార్తె. వాటిని భుజించుటకే ప్రియుడు వచ్చియున్నానని పలుకుచున్నాడు. భుజించుట అనగా విని ఆనందించుట వినుటయే తినుట.

6. క్షీరసహిత ద్రాక్షారసము పానము చేయుచున్నాను:– క్షీరము అనగా పాలు = వాక్యము. (1పేతురు 2:3). ద్రాక్షారసము = ప్రేమ (ప॥ గీ॥ 1:2) దేవుని వాక్యమును మనము ధ్యానము చేసిన యెడల దానినిండ ప్రియుని ప్రేమే కనబడును. వాక్యధ్యానము వలన ప్రియుని ప్రేమనుబట్టి అనేక గీతములు వ్రాసిరి. గనుక నీ జిహ్వ క్రింద మధురర క్షీరములు కలవు (ప॥ గీ॥ 4:11) అని కలదు. ఈ పరమగీతమునందులు వాక్యమంతయు ప్రియుని ప్రేమనే తెలియజేయుచున్నది. గనుక ప్రియురాలు ఈ వాక్యమును తన ధ్యానములో ధ్యానించి, ప్రియునియొక్క ప్రేమగీతములను అనేకములను వ్రాయుచునేయున్నది. లోకములోనున్న అన్ని బాషలలో ఎన్నెన్నో గీతములు వ్రాయబడలనవి. వీటిని వినుటకే ప్రియుడు వచ్చి వినుటయే పానము చేయుట. పెండ్లికుమార్తెకు కలిగిన వరములను ఫలములను చూచి ఆనందించుచున్నాడు.

7. సఖులారా, భుజించుడి లెస్సగా పానము చేయుడి, స్నేహితులారా! పానము చేయుడి:– సఖులారా! అనగా ప్రియుడు దేవదూతలను పిలుచుచున్నాడు. పిలిచి ఉద్యానవనమును చూపించి అచ్చట కూర్చుండబెట్టి మనుష్యునికి కలిగిన మార్పు, ఆత్మఫలములు, ఆత్మవరములను, దూతలకు చూపి ప్రభువు ఆనందించును. వీటివల్ల మనిషికి కలిగే సంతోషముకంటే ప్రభువునకే ఎక్కువ సంతోషము కలుగును. ప్రభువు దూతలను భూమిమీదికి తీసికొని వచ్చి ప్రియురాలి యొక్క స్థితిని చూపించి దూతలకు తెలియజేయును. పరమందుకూడ తెలియజేయును. మనుష్యులయెదుట ఎవరు నన్ను ఒప్పుకొందురో పరలోక దూతల ఎదుట వారినిగూర్చి ఒప్పుకొందును (ప్రక. 3:5). భూలోకములో జరుగుచున్న సన్నిధికూటమునకు పరలోకదూతలు, పరలోక పరిశుద్ధులు, భూలోక భక్తుల ఆత్మలను ప్రభువు తీసికొని వచ్చును. ఈ కూటములోని విశ్వాసులను గూర్చి ఆయన తీసికొని వచ్చిన వారందరికి ప్రభువే తెలియజేయును. సఖులు అనగా దూతలు స్నేహితులు అనగా అనుభవ శాలురైన పరిశుద్ధులు. వీరు ప్రభువునకు స్నేహితులు. అబ్రాహాము దేవుని స్నేహితుడు (యాకోబు 2:23). సన్నిధి కూటములోనివారి అనుభవ సంబంధమైన స్థితులను, వరములను, ఫలములను భుజించుడనియు వారుచేయు స్తోత్రగానములను పానముచేయుడి అనగా వినుడనియు పలుకుచున్నారు. లెస్సగా పానము చేయుడని పలుకుచున్నారు. ఈ పెండ్లి కుమార్తె యొక్క అనుభవ అంతస్థులు స్తోత్రగీతములను లెస్సగా అనగా (ఎక్కువగా) వినుడని పలుకుచున్నారు.

ప్రియుడైన ప్రభువు నీవద్దకువచ్చి నీ అనుభవమును చూచి ఆనందించు దీవెన నీకు కలుగునుగాక! ఆమేన్.

ప్రార్థన:– ప్రియప్రభువా! నీ ఉద్యానవన వనాంతస్థ అనుభవములోనికి నన్ను నడిపించుము. ఈ ఉద్యానవనములోని నీ పావన సుక్షణ పరిమళమును తెలియజేయు స్తుతులు నాకు నేర్పించుము. శ్రమానుభవములు భక్తులయొక్క

మాదుర్యమైన సారాంశములోనికి నన్నును ప్రవేశపెట్టుము. నీ వాక్యమును ధ్యానముచేసి అందున్న మాదుర్యమైన ప్రేమను కీర్తింపగు స్థితిలోనికి నడుపించుము. నీతోను, దూతలుతోను, పరిశుద్ధులుతోను, సహవాసము దయచేయుమని ప్రాణ ప్రియుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నేను నిద్రించితినేగాని నా మనసు మేలుకొనియున్నది. నా సహోదరీ! నా ప్రియురాలా! నా పావురమా! నిష్కళంకురాలా ఆలకింపుము. నా తలమంచుకు తడిసినది నా వెంట్రుకలు రాత్రి కురియు చినుకులకు తడిసినవి. నాకు తలుపు తీయుమనుచు నా ప్రియుడు వాకిలి తట్టుచున్నాడు." పరమ. 5:2.

ఈ వచనములో మొదటను, చివరను ప్రియురాలు నిద్రావస్థలో నుండు పలికిన మాటలు కలవు. మధ్యభాగమంతయు ప్రియుడు ప్రియురాలిని మేల్కొల్పుటకు పలికిన పలుకులు గలవు.

నేను నిద్రించితినేగాని నా మనసు మేలుకొని యున్నది:- వధువు సంఘము శరీరముతో లోకములో నున్నది. ఈ క్రైస్తవ సంఘకాలమంతయు రాత్రికాలమునకు పోల్చబడినది. (మార్కు 13:36) ఇంటి యజమానుడు అకస్మాత్తుగా వచ్చి మీరు నిద్రపోవుట చూచునేమో! గనుక మెలకువగా నుండుడు అని 36వ వచనములో గలదు. ప్రియుడు వధువుయొక్క పెరుగుదల కొరకు ఎంతగా మాటలాడుచున్నను ప్రియురాలు నిద్రించుచున్నట్లు ఈ వచనమునందు చూచుచున్నాము. 1) రాత్రికాల నిద్ర. సృష్టిలోని సకల జీవుల విశ్రాంతి కొరకు. 2) ఆదామునుండి అవ్వను తీయుటకు ఆదాము యొక్క గాఢనిద్ర (ఆది. 2:21). 3) పాప ఫలితపు నిద్ర. బలము తొలగుటకు (న్యాయాధి. 16:19). 4) రక్తసిక్తమైన ప్రభువును చూడలేని గెతేసమనే తోటలోని శిష్యుల నిద్ర (లూకా. 22:44-46). 5) కావలివారు మేము నిద్రించుచుండగా ప్రభువును శిష్యులు మోసికొనిపోయిరని చెప్పిన అబద్ధపు నిద్ర (మత్తయి 28:13). 6) ప్రభువునుబట్టి మరణమే నిత్రగా మార్చబడిన నిద్ర (మత్త. 9:24 1థెస్స. 4:13, 14). 7) పెండ్లికుమారుని కొరకు ఎదురుచూచు కన్యకల నిద్ర (మత్తయి 25:5). ఇది పై నిద్రలవంటి నిద్రకాదు.

సంఘముయొక్క నిద్రావస్థ అనగా సంఘమునకు ప్రభువునందు ఆతురతగల మందస్థితి. ఉదా:- కొబ్బరి ముక్క కొరకు పిల్లవాడు ఏడ్చి, ఏడ్చి ఆ తలంపుతోనే నిద్రపోవును. నిద్రపోయినను కొబ్బరిని గురించిన తలంపు బిడ్డకుపోదు. అట్లే ప్రియుని సంఘము నిద్రలోనున్నను నా మనసు మేల్కొనియున్నది అని పలుకుచున్నది. ప్రభువునందుగల తలంపుపోలేదు. ప్రతి విశ్వాసికి కలుగు శోధన ఇంతసేపు కనిపెట్టినాను గాని ఆయన వచ్చుటలేదు అని విసుగుదలలోనికి వెళ్ళి, స్నానముచేసి,

బట్టలు మార్చుకొని, చెప్పులు తీసివేసి, తలుపువేసికొని పెండ్లికుమార్తె నిద్రించినది. అంతలో ప్రియుడు వచ్చెను. మనకిష్టమైన సమయములో మనకోరిక ఆయన నెరవేర్చుటకాదు. ఆయనకు ఇష్టమైన సమయములో ఆయన వచ్చును. అందుకు కారణము ఆయన వివరించెను. ఉదా:- ఒక విద్యార్థి పరీక్ష పేపరులోని మొదటి ప్రశ్న తెలియనందున ఆ ప్రశ్న పత్రమును చింపివేసెను. ఎవరికి నష్టము? అలాగే ఓపికతో ప్రభువు వచ్చువరకు, జవాబిచ్చువరకు కనిపెట్టవలెను, గాని నిరాశలోపడి మందస్థితిలోనికి వెళ్ళరాదు. వెళ్ళిన మేల్కొనుట కష్టతరమైయుండునని దీనినిబట్టి తెలియుచున్నది. ప్రియురాలు మందస్థితిలోనికి వెళ్ళినను ప్రియునిపైనున్న అభిమానము పోలేదు. అయినను ప్రభువు ప్రియురాలి యెడలగల ప్రేమను తెలియజేయుటకు కోపపడక కఠినముగా మాటలాడక మంచి బిరుదులతో నిదురపోయిన సంఘమును మేల్కొలుపుచుండెను.

2) నా సహోదరీ! దైవ త్రిత్వములోనున్న మన మనిషియైన దేవకుమారునిబట్టి ఆదాము కలుగజేయబడెను. ఆదామును బట్టి అందరము దేవకుమారులము. పాప పతనమునుబట్టి ఆదాము దేవకుమారత్వమును పోగొట్టుకొనినందున దేవత్రిత్వములోనున్న మన ప్రభువైన క్రీస్తు మనవలె మానవశరీర రక్తమాంసములలో పాలివాడై మానవులతోకూడ మానవుడుగా నుండి దేవత్వములోని మానవ రూపముగల అసలైన మానవునిగా మార్చుటకే మన సహోదరుడాయెను. గనుకనే సంఘవధువును సహోదరిగా నెంచి సహోదరీ! అని సంబోధించెను.

ప్రియురాలు:- ప్రియుడైన ప్రభువు మానవ సంతతి నుండి వచ్చిన వధువు సంఘమును తన అంతరంగవాసినిగా చేసికొని ప్రియునితో సమానరూపముగల ప్రియురాలినిగా మార్చెను. గనుకనే ప్రియురాలా! అని సంబోధించెను.

నా పావురమా! ప్రియురాలితో ఏకమైన ప్రియుడు ప్రియురాలిని పావురముగా మార్చెను. ప్రభువుపై పరిశుద్ధాత్మ పావురముగా వ్రాలి ప్రభువును దహించు అగ్నిగా మార్చెను. అందుకని ప్రభువు మహిమగల అద్భుతకార్యములెన్నో చేసెను. అట్లే ప్రియురాలికి ఆయన ఆత్మనిచ్చి ప్రభువువలె ఎన్నో మహిమగల అద్భుతకార్యములను చేయించెను. కనుకనే సంఘమును పావుర రూపమునకు మార్చెను. ప్రియురాలు పావురము కాకపోతే రాకకాలములో ఎగిరివెళ్ళి ప్రియునితో ఏకము కాలేదు. గనుకనే పావురముగా మార్చి నా పావురమా! అని పిలుచుచుండెను.

నిష్కళంకురాలా:- ప్రభువు శరీరరీతిగా లోకములోనుండి ఆయన జన్మములో, జీవితములో, మాటలలో, చూపులో, ఉనికిలో, వినికిలో, ఆయన చేసిన కార్యములన్నిటిలో కళంకములేని నిష్కళంకరూపియై ఆయన సంఘమునకును, ఆయనవలె నిష్కళంక రూపము నిచ్చెను. ఆ నిష్కళంక రూపము సంఘమునకు రాకపోయిన నిష్కళంక రూపియైన క్రీస్తునందు ఏకముకాలేదు. గనుక సంఘమును నిష్కళంకురాలా! అని పిలిచెను.

ఆలకింపుము:- ప్రియుడు ప్రియురాలికి కలిగిన స్థితిని కనబరచుచు ప్రియురాలియొక్క అనుభావ అంతస్థును ఎత్తి చక్కనిమాటలతో బుజ్జగించినను ప్రియురాలు తలుపు తీయనందున ఆయనకు కలిగిన శ్రమస్థితి ఎట్టిదో తెలియపరచుటకుగాను ఆలకించుమని ప్రియురాలితో పలుకుచుండెను. ఆలకించుము అని పలుకుటకు కారణము ప్రియురాలు ప్రియునిగూర్చి వినవలసిన ముఖ్యమైన విషయము చెప్పుచుండెను. గనుకనే ఆలకించుమని పలికెను.

నా తల మంచుకు తడిసినది:- కలువరి సిలువపైనున్న క్రీస్తు ప్రభువునకు వేయబడిన ముండ్లకిరీటమువల్ల ఆయన తలయు, తల వెంట్రుకలును రక్తముతో తడిసినవి. నిద్రించుచున్న పెండ్లికుమార్తెకు ఈ స్థితిని తెలియజేయుచున్నాడు. ఈ యవస్థ ఆ ఒక్క కాలమునకు మాత్రమే సంబంధించియున్నది.

4. నా వెంట్రుకలు రాత్రి కురియు చినుకులకు తడిసినవి:- ఆయన శిరసునుండి కారుచున్న రక్తపుధారలు ఆగకుండ కారుచునే యున్నవి. ఈయవస్థ ఎల్లప్పుడు అనగా అన్నికాలములకు సంబంధించి యున్నది. గనుక ఈ చినుకులు కడవరి వరకు కురియుచునేయుండును. ప్రభువునకు సంఘము వలన ఈ యవస్థ ఎప్పుడును ఉండును. ఈ రెండును అవస్థలకు ప్రభువు ఎప్పుడును విసుగుకొనకుండ అనుభవించుచునే యుండును. ఉదా:- లోకపాపముల కొరకు కల్వరిగిరిపై వధింపబడిన గొఱ్ఱెపిల్ల. అది ఒకస్థితి రెండవది వధింపబడినట్లుండిన గొఱ్ఱెపిల్ల. ఇది ఎప్పటికిని (ప్రకటన 5:6). విశ్వాసుల బలహీనతలనుబట్టి పునరుత్థానమైన తరువాతకూడా ప్రభువునకు గాయములున్నవి. నీ వ్రేలు ఇటుచాచి నా ప్రక్కలోనుంచుము (యోహాను 20:25-27). కలువరి సిలువలో రక్తపుధారలు కారినవి. ఇప్పుడును శిరసునుండి చినుకులుగా రక్తము కారుచున్నదని ప్రియుడు ప్రియురాలితో చెప్పుచుండెను.

5. నాకు తలుపు తీయుమనుచు నా ప్రియుడు వాకిలి తట్టుచున్నాడు:- లవొదికయ సంఘములో ప్రభువు తలుపు వెలుపల నిలిచి తలుపు తీయుమని తట్టుచున్నట్టు ఇక్కడ నిద్రించుచున్న ప్రియురాలు లేచి తలుపు తీయునట్లు ప్రభువు తట్టుచుండెను. "హృదయమనెడు తలుపునొద్ద యేసునాధుండు" అను కీర్తనలో జాలిచేత తన హస్తములు చాచియున్నాడు = మిమ్మునాలిగింనము సేయగోరి యనిశము కనిపెట్టు ॥హృద॥ తట్టుచు ఆయన జీవితమంతటిలో వర్షధారలువలె కలిగిన శ్రమ అంతయు పెండ్లి కుమార్తెకు అర్థమగుటకై ఈ సిలువపై కలిగిన శ్రమను తెలియజేయు చుండెను. నేను నీకొరకు ఇంత శ్రమపడియున్నాను. గనుక నీవెందుకు తలుపు తీయవు? అని తలుపు తట్టుచుండెను. క్రీస్తు ప్రభువు జీవితములో కలిగిన ప్రతిస్థితికి మానవులనేకులు తమ హృదయ ద్వారములను తెరచుచున్నారు. సిలువ శ్రమ చరిత్రను బట్టి ఎట్టివారైనను వారి హృదయ ద్వారమును తెరచి ప్రభువును అంగీకరించుచున్నారు. మానవుడు ఎప్పుడో ఒకప్పుడు ఆయన స్వరమును విని, తమ హృదయద్వారమును

తీయుదురు. గెతేసుమనెలో ప్రభువు శిష్యులతో మీరు శోధనలో ప్రవేశింప కుండునట్లు మెళుకువగానుండి ప్రార్థించుమని చెప్పి ప్రార్థించుటకు వెళ్ళి ఆయన వేదనపడి మరింత ఆతురముగా ప్రార్థించగా ఆయన చెమట నేలను పడుచున్న గొప్ప రక్త బిందువులవలె ఆయెను (లూకా. 22:44-46). ప్రభువు రక్తసిక్తమై వచ్చినను వారు ప్రభువు ముఖము చూడక మత్తులోనేయుండిరి. అట్లే ఇక్కడ వధువు ప్రభువుచెప్పిన మాటలు విన్నను లేవక కలువరించుచు సాకులు చెప్పుచుండెను.

ప్రార్థన:- ప్రభువా! మందస్థితిలోనికి వెళ్ళిన ప్రియురాలు నీవెంత ప్రేమగా మాటలాడి మందస్థితిలో నుండి లేపుటకు ప్రయత్నించినను లేవక అనేక సాకులు చెప్పుచున్నది. గనుక అట్టిమందస్థితిలోనికి ఏ సమయమందైనను, ఏ స్థితిలోనైనను వెళ్ళకుండునట్లు కాపాడుము. నీరాక పర్యంతము మెళుకువగా నుండి నిన్ను మహిమ మేఘములో కలిసికొను భాగ్యము దయచేయుమని ప్రేమరూపియైన వరుడైన క్రీస్తుప్రభువు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

“నేను వస్త్రము తీసివేసితిని నేను మరల దానిధరింపనేల? నా పాదములు కడుగుకొంటిని నేను మరల వాటిని మురికిచేయనేల?” పరమ. 5:3

ప్రార్థన:- ప్రియప్రభువా! మందస్థితిలోనుండి లేవక సాకులు చెప్పుచున్న ప్రియురాలిని నీవు గద్దించక ప్రియురాలిని మేల్కొల్పుటకై నీవు ఎట్టి కష్టములను పొందుచున్నావో అను సంగతిని ఆమెకు తెలియజేసి ఆమెను నీ ప్రేమకల మాటలతో నీ తట్టు ఆకర్షించి సిద్ధపరచినట్లు మమ్మును నీ తట్టు ఆకర్షించి సిద్ధపరచుటకై మాతో మాటలాడుమని క్రీస్తుద్వారా వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

సొలొమోను మహారాజు పాపముచేసి మార్పునొంది గొప్ప భక్తిలోనికి వచ్చిన తరువాత అప్పుడప్పుడు ప్రభువు తన జ్ఞానమును ఉపయోగించి ఈ పుస్తకమును వ్రాయుమనెను. అందుకు సొలొమోను నేను పాదములు కడుగుకొన్నాను. వాటిని మురికిచేయనేల? అనుచున్నాడు.

ప్రియుడు నిద్రలోనున్న వధువు సంఘమును మేల్కొలుపుటకు బుజ్జగించి చక్కని సంబోధనతో ప్రియురాలిని పిలుచుచుండెను. ప్రియురాలు నిద్రావస్థలో నుండి కలువరించుచు నేను వస్త్రము తీసివేసితిని. మరల దానిని ధరింపనేల? పాదములు కడుగుకొంటిని. నేను మరలా వాటిని మురికి చేయనేల? అని సాకులు చెప్పుచున్నది. రాక కొరకు సిద్ధపడుట కష్టతరమైన పనియైయున్నది. గనుకనే ఇట్టి సాకులు చెప్పుచున్నది. పాపవిసర్జన చేయుట రక్షణకైపాటుపడుట, వాక్యభావము నెరిగి సువార్తను ప్రకటించుట. ఈ మొదలైన పనులు సులభమైనవి కావుగదా! ఇవే సులభము కానియెడల రాకడకు సిద్ధపడుట ఇంక కష్టతరము. గనుక ఈ సంగతి నెరిగి ఈ సాకులు చెప్పుచున్నది. ఆత్మీయస్థితిలో ఉన్నతానుభావములోనికి వెళ్ళినవారు మందస్థితిలోనికి వెళ్ళిన తిరిగి యధా స్థితిలోనికి వచ్చుట కష్టము. మందస్థితిలోనికి

వెళ్ళిన వారిని యదాస్థితిలోనికి తెచ్చుటే కష్టతరమైన ఎడల పూర్తిగా పడిపోయిన వారిని తిరిగిలేపుట ఇంక కష్టము అని దీనిద్వారా తెలియుచున్నది. మందస్థితి కాదుగాని ఆత్మీయ స్థితిలో పూర్తిగా పడిపోయినవారు తిరిగిలేచుట కష్టము (□□పేతురు 2:20,21). తిరిగి యదాస్థితిలోనికి తెచ్చుటకు ప్రభువు ఎంత కష్టపడినారో ఈ వచనములో చూచుచున్నాము. మందస్థితిలో నున్న వారిని యదాస్థితిలోనికి తెచ్చుట ఇంత కష్టమైన యెడల ఆత్మీయస్థితిలో ఉన్నత స్థితి కలిగి పడిపోయిన వారిస్థితి ఎంత అసాధ్యమో ఈ వచనమునందు చూచుచున్నాము (హెబ్రీ. 6:4-6). ప్రియుడు వచ్చుట ఆలస్యము చేసెనని వధువు కునుకు చెందెను. అనగా అలిగెను. అలుగక పూర్వమున్న స్థితిలోనికి మరలా వచ్చుటకు బద్ధకించుచు ఇన్ని మిషలు చెప్పుచున్నది. ఈ ఉపమానము కేవలము లౌకిక సంబంధమైనది. అయితే అక్షరార్థము ఇక్కడ పనికిరాదు. మరియు పేతురు రూపాంతర పర్వతముమీద నిద్రావస్థలో నుండి ప్రభువునకు, మోషేకు, ఏలియాకు పర్ణశాలలు కట్టుదునని పలికినట్లు వధువు పలుకుచున్నది. గనుక వాటిని మనము విని, విననట్లుండవలెను. ప్రభువుకూడ అట్లు విని, విననట్లుండినందున పర్ణశాలలు కట్టలేదు. నేను మరలా మొదటి చురుకుదనపు స్థితిలోనికి రావలెనంటే ఎంతోకష్టము అని అనుచున్నది. ఎంత కష్టము అనగా మరలా బట్టలు వేసికొనుట, కాళ్ళుకడుగుకొనుట అనుస్థితి నిద్ర తీరనపుడు మేల్కొనుట ఎంతకష్టమో ఇదికూడ అంతకష్టము. ఈ వచనములో నున్నట్లు ఈ రాకకాలమునందున్న క్రైస్తవ సంఘము వధువుయొక్క అంతస్థులోనికి వచ్చుటకు అనేకసాకులు చెప్పుచున్నది. అందుకనే మోషేను అరణ్యములో పొదబాగములో దేవుడు కలిసికొని పిలిచి, ఐగుప్తులో శ్రమాగ్నిలో కాలుచున్న ఇశ్రాయేలీయుల యొద్దకువెళ్ళి వారిని విడిపించి వాగ్దాన దేశమైన కనాను దేశమునకు తోడుకొని వెళ్ళుమని సెలవిచ్చెను. మోషే వెళ్ళుటకు ఇష్టపడక అనేక సాకులు చెప్పెను. దేవుడు పొదవద్ద మోషేను పదమనగా మోషే తన అంతరంగములోని వధనుబట్టి అనగా ఐగుప్తులో ఐగుప్తీయుని చంపిన వధనుబట్టి ఈ పొదవద్ద తనసాదనంతటిని చెప్పుకొనెను. అయినను దేవుడు మోషేను పద అనెను. ఇదంత నిజమే గదా! మోషే ఇంత సొద చెప్పుకొన్నను మోషేను ఐగుప్తునకు పంపి ఇశ్రాయేలీయులను బయటికి రప్పించినందువల్ల యూదా జనాంగములో నుండి లోకమును రక్షించుటకు యేసుక్రీస్తను నామమున దేవమానవుడు వచ్చి లోక రక్షణార్థమై సిలువ మరణమునొంది లోకమును రక్షించెను. మోషే వెళ్ళనియెడల లోకమునకు ఈ రక్షణ కార్యములేదు. అనగా ఆచార ప్రకారము గుడికివెళ్ళి కానుకలిచ్చి పండుగచేసి క్రైస్తవనామము కలిగి ఉంటే చాలును గాని పశ్చాత్తాపపడి, ప్రభువునొద్ద పాపములొప్పుకొని, క్షమాపణపొంది ఆ పాపస్థితిలోనికి మరలా వెళ్ళక పరిశుద్ధాత్మను పొంది, ఆత్మవరములు ఫలములు సంపాదించుకొని శ్రమయైనను, హింసయైనను కరువైనను శత్రుత్వమున్నను వీటన్నిటిని సహించుచు క్రీస్తుకొరకు పరిశుద్ధముగా జీవించి, సాక్షిగా నుండి ప్రభువుతో

సహవాసము కలిగించుకొని, ఆయనను చూచుచు, ఆయన మాట వినుచు పరలోక వాస్తవ్యులతో సహవాసానుభవము కలిగి, రెండవ రాకడ కొరకు సిద్ధపడుట కష్టమని ఎరిగి ఇట్టిస్థితిలోనికి వచ్చుట కష్టమని చెప్పి అనేక సాకులు చెప్పి వధువు అంతస్థునకు రాకుండ తప్పించుకొనుచున్నది. పైన సాకులు చెప్పిన వధువు సంఘమును ప్రభువు మరలా ప్రోత్సహించి యదార్థస్థితిలోనికి తీసికొని వచ్చుటకు ఈ వచనములో ఎంతగా ప్రయాసపడుచున్నారో తెలియుచున్నది. అట్లేఈ రాక కాలమందును ప్రయాసపడక వధువుయొక్క అంతస్థునకు తీసికొని వచ్చును. అట్లే రెండవరాక కాలములోని సంఘము ఎన్నిసాకులు చెప్పినను ఆ సంఘమును ప్రభువు వధువుగా సిద్ధపరచుటకు తన సాకులనుండి విడిపించి వధువుగా సిద్ధపరచవలెను. అట్లు సిద్ధపడని యెడల ప్రభువు రెండవమారు వచ్చుట జరుగదు. ప్రభువు రెండవమారు రానియెడల సంఘమునకు శాంతి, రక్షణ ఉండదు. అందుకనే సాకులు చెప్పువారందరిని ప్రభువు సవరించి సిద్ధపరచుచున్నారు.

"తలుపు సందులో నాప్రియుడు చెయి ఉంచగా నా అంతరంగము అతని యెడల జాలిగొనెను. " పరమ. 5:4.

వధువు తలుపు తీయుటకు వరుడు అనేక ప్రయత్నములు చేసినను వధువు తలుపు తీయలేదు. కనుక వధువు వరుడు తన హృదయములోనికి రానీయనపుడు అనగా ఇష్టముఉండక రానీయనపుడు ఆయన బలవంతముగా ప్రవేశించుటయే తలుపు సందులో చెయ్యిపెట్టుట. తరువాత పనులు సులువు అగును. ప్రభువును చూచిన పదిమంది శిష్యులలో తోమాలేనప్పుడు ప్రభువు మాకు కనబడినారని తోమాతో చెప్పగా తోమా నేను ప్రభువు గాయములలో వ్రేలుపెట్టి చూచి నమ్ముదుననెను. తోమాకు ప్రభువును చూడవలెనని ఆశ తన హృదయములోని అడుగు పొరలో ఉన్నది. అందుకే శిష్యులు మరల కూడుకొనగా వారిలో తోమా కూడా ఉండెను. ఆశలేకపోతే నమ్మనని చెప్పిన తోమా కూటమునకు రాకుండానే యుండును. తోమాలోనున్న ఆశను ప్రభువు చూచి తలుపు వేసి ఉండగనే ప్రభువు శిష్యుల మధ్యకువచ్చి కనబడి తోమా నీ చెయ్యి ఇటుచాచి నా ప్రక్కలో నుంచి అవిశ్వాసివికాక విశ్వాసివై యుండుమని అతని పలుకుద్వారా తోమా హృదయములోని అవిశ్వాసమును తొలగించెను. అంతరంగములోని ఆశ అనుతలుపు సందులో ప్రభువు చెయ్యిపెట్టినట్టుండెను. తోమాకు ప్రభువుయెడల జాలి కలిగి హృదయ ద్వారము తెరచెను. గనుక ప్రభువు యెడలగల ఆశనుబట్టి నా ప్రభువా నా దేవా అనెను (యోహాను 20:26-28). తోమా పాలెస్తీనా దేశమునుండి ఇండియా దేశము వచ్చి గొప్ప సేవచేసెను. ఆయన సమాధి మద్రాసులో ఉన్నది.

సౌలు (అనబడిన పౌలు) యూదులు స్తెఫనును రాళ్ళతో కొట్టి చంపినపుడు స్తెఫను బట్టలకు సౌలు కావలియుండెను. స్తెఫను కనబరచిన జ్ఞానము, స్తెఫను

కనబరచిన ధైర్యము, స్తెఫనుయొక్క ముఖప్రకాశత అక్కడ నున్న వారందరూ చూచినట్లు సౌలు చూచెను. ప్రభువును సిలువపై చంపుచున్నవారిని ప్రభువుచూచి తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరెరుగరు గనుక వీరిని క్షమించుమని ప్రార్థించెను. అట్టి ప్రార్థనయే స్తెఫనుకూడా చేసెను. యూదులు స్తెఫనును రాళ్ళతోకొట్టి చంపుచున్నప్పుడు స్తెఫనులోని క్రీస్తుప్రభువు ప్రేమరూపమును సౌలుచూచెను. సౌలు బహు కఠినముగా సంఘమును హింసించిననూ స్తెఫనులోని క్రీస్తుప్రభుని ప్రేమరూపము సౌలులో దాగియుండెను. గనుకనే సౌలునకు ప్రభువు ప్రత్యక్షమాయెను. ప్రత్యక్షముకాగానే సౌలు మారిపోయెను. ప్రభువు కొరకు గొప్పపని చేసెను (అపో.కార్య. 9:3-27). సౌలు లోకములోనున్న అన్యజనాంగమునకు గొప్ప సువార్తికుడై సిలువయొక్క విలువనునొక్కి తన సువార్తలో బోధించెను. స్తెఫను ప్రభువు కొరకు చిందించిన రక్తపు విలువ పౌలుయొక్క రక్షణ ద్వారా తెలియుచున్నది. సౌలు క్రీస్తుప్రభువునకు విరోధముగా నున్ననూ దేవుని యెడల సౌలునకు కలిగిన ఆశనుబట్టి సౌలు హృదయమును తెరచెను. తెరచినందున తాను సేవించుచున్న దేవుడే క్రీస్తు ప్రభువని అర్థమాయెను. సౌలునకు దేవుని యెడలగల ఆశ అను తలుపు సందులో క్రీస్తుప్రభువు చేయిపెట్టి సౌలునందు క్రీస్తుప్రభువు ప్రవేశించెను. గనుక ప్రభువు జాలి నొందకలిగిన పన్నిద్దరు అపోస్తలులవలె ప్రత్యేక అపోస్తులుడుగా ఐరోపా ఖండమంతటిలో గొప్ప సేవ చేసెను.

సిక్కుల జాతికి చెందిన సాధుసుందరసింగు అను బాలుడు క్రీస్తునుగూర్చి తెలియనప్పుడు క్రీస్తుమతము పశ్చిమదేశమువారి మతమని బైబిలును చించి తగులబెట్టెను. ఆ తరువాత అసలు సృష్టికర్తయైన దేవుడెవరని తెలిసికొనుటకు అనేక ప్రయత్నములు చేసెను. తుదకు దైవధ్యానము వలన కనుగొనవలెనని ప్రయత్నించి ఆయన కనబడుచు మాటలాడుచున బ్రతుకుదును. ఆయన కనబడుచు మాటలాడని యెడల చనిపోదునని తీర్మానించుకొని దైవధ్యానములోనికి వెళ్ళెను. పిమ్మట ఆయన ఇష్ట దేవతలను, దేవుండ్లను పిలిచెనుగాని ఎవరు ఆయనకు కనబడలేదు. మాట్లాడలేదు. సుందరుడు సర్వసృష్టికర్తయైన దేవుడవు నీవుంటె నాకు కనబడుచు మాటలాడుమని ప్రార్థించెను. అప్పుడు సిలువ వేయబడిన క్రీస్తు ప్రభువు కనబడెను. కనబడగానే సుందరసింగు ప్రభువుతో నేను నిన్ను పిలువలేదనెను. అప్పుడు ప్రభువు "ఓ సర్వసృష్టికర్తా" అని నీవు పిలిచావు. ఆ సృష్టికర్తను నేనేనని ప్రభువు చెప్పగా, సుందరుడు ప్రభువా! నిన్ను నాశనము చేయబూనుకొనిన నన్ను ప్రేమించి కనబడినావు. గనుక నా జీవితకాలమంత నిన్నే సేవించెదనని, ప్రభువును సుందరసింగు ఆయన హృదయములో చేర్చుకొనెను. నేటివరకును ప్రభువు సుందరసింగు హృదయములోనే ఉండెనుగాని ఆయనలోనుండి వెళ్ళిపోలేదు. ప్రభువు అంటే సుందరునికి ఇష్టములేకపోయినను నిజము తెలిసికొన్న పిదప ప్రభువునే హత్తుకొనునని ఎరిగి సుందరసింగునకు ప్రత్యక్షమాయెను. ప్రభువు యెడల సుందరసింగ్‌నకు జాలికలిగి

తన సమస్తమును విడిచి త్యాగియై హిమాలయ పర్వతములో ధ్యానము చేసిన ధ్యానపరుడు, మన ఆంధ్రాకు కూడా వచ్చి అనేక స్థలాలలో ఆయన అనుభవములు చెప్పిరి. ఇప్పుడు కైలాసఋషి ఉన్న గుహలో ఉన్నారు. వారిరువురు ప్రభువు వచ్చువరకు అక్కడ ఉందురు. సుందరసింగ్ అంతరంగములో నిజదేవుడెవరో తెలిసికొనవలెనను ఆశ ఉన్నది. ఆ ఆశయే తలుపుసందు అందునుబట్టి ప్రభువు ఆయనలో ప్రవేశించినారు. సుందరుడు లోకమంతా తిరిగి ఆయన సాక్ష్యమును ప్రభువు సాన్నిధ్య అనుభవములను తెలిపిరి.

"మనిషిలో మడుగంత చెడుగున్నను ఇసుకరేణువంత మంచి ఉన్నయెడల ప్రభువు ఆ మనిషిని రక్షించును."

"నా ప్రియునికి తలుపుతీయ లేచితిని నా చేతులనుండియు నావ్రేళ్లనుండియు జటామాంసిగడలయొద్ద స్రవించెను." పరమ. 5:5.

ప్రియునికి తలుపుతీయ లేచితిని:– ప్రియురాలు మందస్థితిలో నుండి నా ప్రియుడు వాకిలి తట్టుచున్నాడు అని పలుకుచున్నది. ఇక్కడ ప్రియుడు అని పలుకుట అలవాటుతో కూడిన పలుకైయున్నది. అలవాటు పలుకువలన ప్రియునికి సంతోషములేదు. ప్రియురాలికి ప్రయోజనము లేదు. ఈ వచనమునందు ప్రియుని యెడల జాలిగొని నా ప్రియునికి తలుపు తీయలేచితిని, అనే ఈ పలుకు ప్రియురాలి అంతరంగములో నుండి వచ్చిన పలుకు గనుక ప్రియునికి సంతోషము. ప్రియురాలికి సంతోషము కార్యసాధకమైనది తాను ప్రియునికై చేయతలంచిన పనిని చేయుటకై తన హృదయాంతరంగములో కలిగిన స్థితినిబట్టి పనిచేయ ప్రారంభించినది. గనుక ఎన్ని ఆటంకములున్నను తానుచేయబూనిన పనిని పరిపూర్తిచేయును.

ప్రియురాలు బద్ధకము చేతను, మందముచేతను, ప్రియుని యొక్క ప్రయత్నములన్నిటిని వినక పరుండి ఉన్నది. ఇట్టి ప్రియురాలిని మేల్కొల్పుటకు ప్రియుడు ప్రియురాలిని చక్కని ప్రేమగల మాటలు పలికి లేపుటకు తన ప్రేమను కనబరచినను ప్రియరాలు అనేక సాకులుచెప్పి లేచుటకు నిరాకరించెను. అయినను ఆయన జ్ఞానశక్తిని బట్టి ప్రియురాలు లేచువరకు ప్రియునియొక్క జీవము ప్రియురాలితో గోజాడి ప్రియురాలిని లేపుటకు పావన ప్రభువు ఆయన శ్రమస్థితిని కనబరచినను ప్రియురాలు మేల్కొననందున ఆయన స్వాతంత్ర్యమును బట్టి ప్రియురాలి అంతరంగము లోనికి తన చెయ్యినుంచి ప్రియురాలిని లేపుటకు ప్రయత్నించగా అప్పుడు ప్రియురాలికి న్యాయకర్తయైన ప్రియుని యెడల జాలి కలిగినందున తలుపు తీయలేచెను. ప్రభువైన క్రీస్తు ఎట్టిపాపినైనను రక్షించుటకు ఆయన శక్తినంతటిని వినియోగించి రక్షించును అని తెలియుచున్నది. రక్షించి ఆయన పావనలక్షణరూపమును ఇచ్చి ప్రియురాలినిగా చేసికొని ఆయనలో ఏకము చేసికొనుటకు ఆయన పావనలక్షణము వినియోగించునని

తెలియుచున్నది. గనుకనే ఈ స్థితినెరిగి మేల్కొనియున్న ప్రియురాలు నా ప్రియునికి తలుపుతీయ లేచితినని పలుకుచున్నది. తీయుటకైలేచి గడియ తీసినది గడియ తీస్తేనేగాని తలుపురాదు. ఇక్కడ గడియ అనగా బద్ధకించి తలుపు తీయకుండుట అనే అడ్డగడియ ఇప్పుడు ప్రియుడు ప్రియురాలియొక్క అంతరంగములో గల ఇష్టము నెరిగి ప్రియురాలు తలుపు తీయుటకు ప్రియుడు ప్రియురాలి అంతరంగములో చేయి ఉంచెను. అప్పుడు ఆమె లేచి తలుపు తీసెను. ఇప్పుడు ప్రియురాలు ప్రియునికి తలుపు తీయుటకు తన ఇష్టమును కొట్టివేసికొని ప్రియుని ఇష్టమునకు సమ్మతించి తలుపు తీయలేచినది. తనలోనున్న తన ఇష్టము అను అడ్డుగానున్న ఘడియను తీసివేసినది. తీసివేయగా తనచేతులనుండియు, వ్రేళ్ళనుండియు జటామాంసి స్రవించినది అనగా తన ఇష్టమును కొట్టివేసికొని ప్రియుని ఇష్టప్రకారము చేయుటకు పని ప్రారంభించినది గనుకనే ఆమె చేతులనుండి, వ్రేళ్ళనుండి ఈ పరిమళము వ్యాపించినది.

నా ఇష్టమిదిగో ఇది నీ ఇష్టముగజేయ – నా ఇష్టమిక కాదది = నా ఇచ్ఛయున్నట్టే – నా హృదయమిదిగో నీ – కేయియ్యది రాజ కీయ సింహాసనమౌ ॥తనువు॥

ఎట్టి అనుభవస్థితిగల విశ్వాసియైన తన ఇష్టమును కొట్టివేసికొని ప్రియుని ఇష్టమునకు ఒప్పుకొని పనిచేయ పూనుకొనిన ఆ పనిలో పరిమళము స్రవించును. అప్పుడు ఎటువంటి కష్టతరమైన పనియైనను, ఆగకసాగును. దైవచిత్తము నెరవేర్చుట చేదుగా నున్నను సాగించిన, సర్వ కార్యములలో ఇది శ్రేష్టకార్యమగును. అబ్రాహాము తన కుమారుని దేవుని కొరకు బలివేయుట బహుచేదైన కార్యము అయినప్పటికిని అబ్రాహాము తన ఏక కుమారుని బలివేయుటకు వెనుక తీయక సాగించి నందున విశ్వాసులందరికి తండ్రియాయెను. అందుకే ప్రభువు పేద లాజరు చనిపోయి అబ్రాహాము రొమ్మున ఆనుకొనెనని పలికెను. ఇదే దైవచిత్తము యొక్క శ్రేష్టత. ప్రియుడైన ప్రభువు తండ్రి చిత్తమును నెరవేర్చుటకు సమ్మతించి పనిచేసినందున ఆయన చేతులు, పాదములు, శిరసు ఆయనప్రక్క ఆయన శరీరమంతయు గాయము లాయెను. ఆయన శరీరములోనున్న ప్రతిభాగము నుండి రక్తము కారుచున్నను, ఆయన చేతులలోనుండి వ్రేళ్ళమీదుగా ఆయన పాదముల నుండి వ్రేళ్ళమీదుగా రక్తము స్రవించెను గదా! ఈ రక్తధారలకన్న మించిన పరిమళములేదు. ఈ పరిమళస్థితిని తెలియపరచుటకే ఒక స్త్రీ జటామాంసి అత్తరు ప్రభువు శిరస్సుపై పోసినది. ఇది క్రీస్తుప్రభువుయొక్క శ్రమ, మరణ, భూస్థాపనము తెలియపరచునదనిగలదు. అందుచేత ప్రభువు శరీరమును సమాధి చేయుటకు ముందు నికోదేము తెచ్చిన 150 శేర్లు ఎత్తు జటామాంసి అత్తరు ఆయన శరీరమునకు పూసెను. యోహాను 19:40 లూకా. 23:56. సర్వలోక రక్షణార్థమైన సువార్త ఎక్కడెక్కడ

ప్రకటింపబడునో అక్కడెల్ల ఈమె అత్తరుపోసి ప్రభువును అభిషేకించిన కార్యము ఘనముగా చెప్పబడెను. (మత్తయి. 26:13).

చేతులనుండియు, వ్రేళ్లనుండియు జటామాంసి స్రవించుట.

1. చేతులనుండి:- ఒక స్త్రీ పరిసయ్యుని ఇంట భోజనము చేయుచున్న ప్రభుని పాదములను కన్నీళ్ళతో కడిగి తలవెంట్రుకలతో తుడిచి అత్తరుపూసెను. ఇది ఆ స్త్రీమూల ప్రభువునకు చేతులతో చేసినపని (లూకా. 7:36-38) ఈ పనిమూల ప్రభువునెడల ఆమెకు కలిగిన ప్రేమ, ప్రభువునకు ఆమె యెడల కలిగిన ప్రేమ, కనబడుచున్నది. ఈ ప్రేమవల్ల జరిగినపని ఆమె చేతులనుండి స్రవించిన పరిమళమును కనబరచుచున్నది. ప్రియురాలి చేతులనుండి జటామాంసి స్రవించెనని తెలుపుటకు ఈమె పని తెలియజేయుచున్నది.

వ్రేళ్ళు:- బేతనియలో కుష్ఠరోగియైన సీమోను ఇంట ప్రభువు ఉన్నప్పుడు ఒక స్త్రీ మిక్కిలి విలువగల అత్తరు బుడ్డి తీసికొని ఆయన యొద్దకు వచ్చి ఆయన భోజనము చేయుటకు కూర్చుండగా దానిని ఆయన తలమీద పోసెను. ఈ పని చేతులవేళ్ళ ద్వారా జరిగినపని. ప్రియురాలి వేళ్ళనుండి జటామాంసి స్రవించెనని తెలుపుటకు ఈ పని తెలియుజేయు చున్నది. ప్రభువునకు ఇష్టమైన పని ప్రియురాలు చేసినప్పుడెల్ల ప్రియుని చిత్తమును గడియలపై ప్రియురాలి పనియొక్క పరిమళము వ్యాపించుచునే యుండును. ప్రభువు యొక్క శిరస్సుపై అత్తరుపోయుట ప్రభువునకు ఇష్టము. ఇతరులకు ఇష్టములేదు. ప్రభువు ఇష్టమును గడియపై ఈ పరిమళము వ్యాపించినది. గడియతీయుట తన ఇష్టమును కొట్టివేసి ప్రభువు ఇష్టమునకు లోబడుట.

పరిమళములు:- 1) ప్రార్థనా పరిమళము 2) స్తుతి పరిమళము 3) సేవా పరిమళము 4) సాక్ష్యార్థమైన పరిమళము 5) సత్ప్రవర్తనయను పరిమళము 6) దైవసహవాస పరిమళము. ప్రియురాలికి జాలి కలుగగానే తన ఇష్టమును కొట్టివేసికొని ప్రియుని ఇష్టమునకు సమ్మతించగానే తనకు కలిగిన ఆటంక కరమైన విషయములన్నియు తీసివేయబడుటకు తన చేతులతో పని చేసినందున ఆటంకములు అంతరించినవి తన పనిమూల పరిమళము కలిగినది.

ప్రార్థన:- నోవహువేసిన బలిమూల నోవహుయొక్క కృతజ్ఞత తను ఇంపైన సువాసనగా నాఘ్రాణించిన ప్రియప్రభువా! నీకొరకు చేయు సేవను, చేయుప్రార్థనా స్తుతులను, నీ సహవాస ధ్యానమును, పరిమళ సువాసనగా అంగీకరించుమని పోయబడిన పరిమళ తైలనామము గల క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నా ప్రియునికి నేను తలుపుతీయునంతలో అతడు వెళ్ళిపోయెను. అతనిమాట వినుటతోనే నా ప్రాణము సొమ్మసిల్లెను. నేనతని వెదకినను అతడు కనబడకపోయెను నేను పిలిచినను అతడు పలుకలేదు." పరమ. 5:6.

ప్రార్థన:- ప్రియ ప్రభువా! మగ్ధలేని మరియతో నీవు మాటలాడగా ఆమె కన్నులు తెరచి నిన్ను చూడగలుగునట్లు చేసిన నీకు స్తోత్రము. మా కన్నులు తెరువబడగా నిన్ను చూడగల్గునట్లు మాతో మాటలాడుమని ప్రేమ స్వరూపియైన క్రీస్తునామున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

నా ప్రియునికి నేను తలుపు తీయునంతలో అతడు వెళ్ళిపోయెను. పరమ గీతమునందు ప్రియుడు ప్రియురాలు అను పలుకులు ఆదినుండగా చివరి వరకు అన్నివేళలు, అన్ని విషయములలో చూడగలము. ప్రియుని చూచుటకు అడ్డుగానున్న తలుపును ప్రియురాలు తీసెను.

పై వచనములో ప్రభువు ప్రియురాలిని తలుపు తీయుమని పిలిచినను, తలుపు తీయక అనేకసాకులు చెప్పినది అయినను ప్రభువు తన శ్రమానుభావమును ప్రియురాలికి వినిపించినను తలుపు తీయలేదు. ప్రియుడు తలుపు సందులోనుండగా చేయి ఉంచగా ప్రియురాలి అంతరంగము ప్రియుని యెడల జాలిగొనెను జాలిగొని తలుపుతీసెను 1) గది తలుపు (అపో॥కార్య. 12:13). ఇది మనుష్యులు వేయగలరు, తీయగలరు. 2) మది తలుపు దీనిని ప్రభువు తీయును. ప్రభువు మనిషితో మాట్లాడగా, సిద్ధముచేసి తీయును (లూకా. 24:45). ఇక్కడ ప్రభువు లేఖనములను ఉపదేశించి వారి మనసులను సిద్ధముచేసి, లేఖనములను గ్రహించునట్లుగా వారి మనసులను తెరిచెను. 3) హృది తలుపు (అపో॥కార్య. 16:14). పై వచనములో ప్రభువు తలుపు తీయుమని పిలిచినను, తలుపు తీయక అనేక సాకులు చెప్పినది. ప్రభువు వాక్యము వలన హృదయము తెరువబడెను. జాలిగొని తలుపు తీసెను (ప॥గీ॥ 5:5) ప్రియురాలి అంతరంగములో తలుపు తీయవలెనని ఆశ ఉన్నది, గాని తీయలేకపోవు చున్నది. గాన ప్రియురాలి అంతరంగములో చేయి ఉంచగా తలుపు తీసెను. ఎవరైనను తలుపు తీయవలెనంటే ప్రియుని సహాయము లేనిదే తీయలేరు.

ప్రియురాలు తలుపు తీయగానే ప్రియుడు కనబడకుండ వెళ్ళి పోయెను:- ప్రియుని యెడల ప్రియురాలికి గల ప్రేమ ఇంక వృద్ధి యగుటకును, వెదకి ప్రియుని కనుగొనుటకును, ఇది ప్రియురాలికి కలిగిన తరుణము. ప్రియుడు వెళ్ళిపోగానే ప్రియురాలి ప్రాణము సొమ్మసిల్లెను. 3వ అధ్యాయమునందు ప్రియురాలు మందగిలి ప్రియుని కనుగొనువరకు ప్రయాసపడలునది. ప్రయాసపడగా వెనుకటి సహవాసస్థితి సంపాదించు కొన్నది. అట్లే ఈ అధ్యాయములో తనకు గల మందస్థితిని అంతరించి గొప్పస్థితి కలుగుటకే ప్రియుడు కనబడక పోయెను. 3వ అధ్యాయములో మందస్థితి

కలిగి, మరలా ప్రయాసపడాు 4వ అధ్యాయములో ప్రియునిచేత కొనియాడబడుట స్థితిని సంపాదించుకొన్నది. అట్లే ఈ వచనములో ప్రయాసపడునందువల్ల గొప్పస్థితిని సంపాదించుకొన్నది. అందువలననే యెరూషలేము కుమార్తెలు (5:9)లో స్త్రీలలో అతిలోక సుందరివగుదానా! అని కొనియాడుచున్నారు. ప్రియునియొక్క విశేషమేమో ప్రియురాలు ఈ అధ్యాయమునందు తెలియజేసినది. ప్రియురాలు సొమ్మసిల్లు వరకు వెదకి నందువల్ల కలిగిన ఫలితము ఇది.

నేను అతనిని వెదకినను అతడు కనబడకపోయెను. నేను పిలిచినను అతడు పలుకలేదు:– పాత నిబంధన కాల సంఘములోని పరమ గీతము వ్రాయబడనప్పటికిని కలిగిన ప్రత్యక్షత అంతే సరిపోవును గనుక ప్రియురాలు వెదకినను కనబడలేదు పిలిచినను పలుకలేదు.

ఆదాము హవ్వలు పాపపతనమునకు ముందు దేవుని సహవాసము గలిగి దేవుని చూచి దేవునిమాట వినిరి. వారు దైవాజ్ఞ మీరినందున దేవుని ప్రత్యక్షతను చూడగలిగిరి. అప్పటినుండియే దైవప్రత్యక్షత ప్రారంభమైనది (దర్శనము) ఆ తరువాత దేవునిని కలిగిన ఆయన పిల్లలందరు ఎవరియొక్క స్థితికొలది వారు దైవ ప్రత్యక్షత కలిగియున్నారు. మోషే దేవుని స్వరూపమును నిదానించి చూచెను (సంఖ్యా. 12:8). మోషే బండసందులోనుండి దేవుని మహిమ చూచెను (నిర్గమ. 33:22). ఇదియు దైవ ప్రత్యక్షతయే. ఏ నరుడు దేవుని ముఖముచూచి బ్రతుకడు (నిర్గమ. 33:20). ఎవరును ఎప్పుడైనను దేవుని చూడలేదు గాని తండ్రి రొమ్మున నున్న అద్వితీయ కుమారుడే ఆయనను బయలు పరచెను (యోహాను 1:18). ఈయనే తండ్రిని కనబరచెను. (యోహాను 14:9). ప్రభువు శరీరధారిగా నున్నప్పుడు అందరూచూచిరి. ప్రభువు సిలువ మరణము పొంది పునరుత్థానుడైన తరువాత ఆరోహణము వరకు అనేకులకు కనబడిరి. 40 దినములలో కాలక్రమమున మొదట మగ్ధలేని మరియకు (యోహాను 20:11–18) కనబడెను మాట్లాడెను. 2) మరొక మరియకు కనబడెను (మత్తయి 28:8–10). 3) ఎమ్మాయి వెళ్ళుచున్న శిష్యులకు కనబడెను (లూకా. 24:13,33). 4) పేతురునకు కనబడెను (లూకా. 24:34,35). 5) తోమా లేనప్పుడు పదిమంది శిష్యులకు ప్రభువు కనబడెను (యోహాను 20:24,25). 6) పదునొకండుమంది శిష్యులు ఉండగా తోమా సందేహమును తీర్చుటకు ప్రభువు కనబడుట (యోహాను 20:26–29). 7) గలిలయ సముద్రమునొద్ద ప్రభువు 7గురు శిష్యులకు కనబడుట. యోహాను (21:1–14). 8) ఐదువందలకంటె ఎక్కువైనవారికి కనబడుట (1కొరింథి. 15:6). 9) పేతురు ప్రేమను పరీక్షించుట (యోహాను 21:15–23). 10) గలిలయలో కొండపై 11 మందికి కనబడి గొప్ప ఆజ్ఞను ఇచ్చెను (మత్త. 28:16–20 మార్కు 16:15–18 లూకా. 24:41–49). 11) ప్రభువు ఆరోహణమైనప్పుడు (మార్కు 16:19,20) లూకా. 24:50–53 అపో.కార్య. 1:9–10) ఆరోహణమైన తరువాత స్తెఫనునకు (అపో.కార్య. 7:55–56) పౌలు

గారికి కనబడెను (అపో.కార్య. 9:3-9 9:27 22:14 □□ కొరింథి. 12:1-3). ప్రకటన గ్రంథమును ప్రభువు యోహానుచేత వ్రాయించుటకు పత్మసు ద్వీపములో ప్రభువు అగుపడుట (1:12-20). ప్రకటన గ్రంథములో యోహాను పరమందు ఉన్నవన్నియు భూమిమీద ఉన్న సంఘమూ స్థితియు, సమస్తమును చూచెను. దూతలను, పరిశుద్ధులను, పెండ్లికుమార్తెను చూచెను. సాతానును, పిశాచములను, అంతెక్రీస్తును, అబద్ధ ప్రవక్తను, దురాత్మలను, సాతాను చెర, పాతాళములోని హేడెసూ నరకమును చూచెను. బైబిలు గ్రంథములో ఆదికాలమునుండి ప్రకటన గ్రంథము వరకు దేవుడు ఆయావారికి, ఆయాకాలములందు ఆయా రీతిని ప్రత్యక్షమైనట్టు గ్రంథమంతటిలోను చూచుచున్నాము. గ్రంథములోని ప్రత్యక్షతయు, ప్రభువును అద్దములో చూచినట్టు చూచుట. ఆ ప్రత్యక్షత కాలమునుబట్టి, చూచువారి స్థితినిబట్టి ప్రభువుయొక్క ప్రత్యక్షత ఉన్నట్టు గమనించగలము. ప॥గీ॥ 5:6లో ప్రియురాలికి ప్రియుడు ప్రత్యక్షమైనస్థితి కొంచెమే. అప్పటికాలమందు ప్రియురాలి స్థితికి సరిపోవునంత ప్రత్యక్షత ఇందులో చూచుచున్నాము. అందుకనే ప్రియురాలు ప్రియుని చూచుటకు తలుపు తీసినను ప్రియుడు కనబడనందున అతనిమాట వినుటతోనే సొమ్మసిల్లెను. అప్పటికి ఆ స్థితి సరిపోయినది. సంఘము పరమునకు వెళ్ళిన తరువాత ప్రభువును ముఖాముఖిగా చూచును (1కొరింథి. 13:12). ఆదినుండి ప్రభుని జన్మము వరకు దైవ ప్రత్యక్షత ఎక్కువైనది. ప్రభుని ఆరోహణము నుండి రెండవరాక వరకు దైవప్రత్యక్షత వృద్ధిపొందుచునే ఉన్నది. రెండవరాకకాలు సమీపమునకు ఇంకా ఎక్కువగును. భూమిపైనుండి రెండవ రాకడలో వెళ్ళిన సంఘమే అనంత కాలము మహిమ నుండి అధిక మహిమకు వెళ్ళుచుండెను.

ప్రార్థన:- ప్రియప్రభువా! అన్ని ఉన్నను, నిన్ను చూచు కన్ను నీ మాట వినగల చెవిలేనియెడల పెండ్లికుమార్తెగా సిద్ధపడలేము గాన పెండ్లికుమార్తెగా సిద్ధపడుటకుగాను మాకు కనబడండి. అందరికి కనబడండి. మాతో మాటలాడండి అందరితోను మాటలాడండి. అని పెండ్లికుమారుడుగా త్వరగా రానైయున్న క్రీస్తు నామమున వేడుకొను చున్నాము తండ్రీ ఆమేన్.

"పట్టణములో తిరుగు కావలివారు నాకెదురుపడి నన్నుకొట్టి గాయపరచిరి. ప్రాకారము మీది కావలివారు నాపై వస్త్రమును దొంగిలించిరి." పరమ. 5:7.

ప్రార్థన:- జ్ఞానివైన ప్రభువా! పామరులైన నీ శిష్యులతో మాటలాడి పారమార్థిక జ్ఞానముగల ప్రజ్ఞావంతులైన పండితులనుగా మార్చిన ప్రభువా! నీవు నాతో మాటలాడి మమ్మును ఆ రీతిగానే మార్చుమని పెండ్లికుమారుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

పై వచనములో ప్రియురాలు ప్రియుడు కనబడాలి మాటలాడవలెనని ప్రయాసపడాలి వెదకుచున్నది. 3వ అధ్యాయము 2వ వచనములో ప్రియురాలు ప్రియునికొరకు వెదకుచుండగా పట్టణమునందు సంచరించు కావలివారు ఎదురుపడగా మీరు నా ప్రాణప్రియుని చూచితిరా? అని అడిగినది. వారు సమాధానమేమియు చెప్పలేదు. ఈ వచనమునందు కావలివారిని ప్రియునిగూర్చి ఏమియు ప్రశ్నించకపోయినను ప్రియురాలిని కొట్టి గాయపరచి, వస్త్రములను దోచుకొనిరి. ప్రియురాలు తన అనుభావ రూపమును బట్టి ముందు ప్రశ్నించిన ఆ ప్రశ్నను బట్టి ఈ ప్రియురాలి యెడల కష్టమున్నట్లు ఇక్కడ అర్థమగుచున్నది.

1) కావలివారు:- 3వ అధ్యాయము 3వ వచనములో కావలి వారినిగూర్చి వ్రాసియుంటిమి. కావలి వారనగా పట్టణములో సంచరించి పట్టణమును కాయుకాపరులు. వీరు లోకరీతియైన కాపరులు. ఇక్కడ కాపరులు అనగా క్రైస్తవ సంఘమును కాయు కాపరులు ఈ వచనములో రెండు రకములైన కాపరులు కలరు. 1) పట్టణములోని కావలివారు 2) ప్రాకారముమీది కావలివారు. క్రైస్తవ సంఘములో అనేక రకములైన కావలివారు కలరు. అనగా విద్యావంతులు, గొప్ప హోదా కలవారు. ఇతర దేశములకు వెళ్ళి వచ్చినవారు గొప్ప ధనసహాయము కలిగినవారు, రేడియోలో ప్రసంగించువారు సంఘములు లేకపోయినను ఆయా స్థలములలోనికి వెళ్ళి ప్రసంగించువారు, పేదలైనవారు, విద్యా విహీనులు, లోకములో వారికేమియు లేకపోయినను దేవునిపై ఆధారపడాలి జీవించువారు.

ప్రాకారము మీది కావలివారు:- 1) రక్షణ అంతస్థు ఎరుగని కావలివారు. 2) రక్షణ అంతస్థు ఎరిగిన కావలివారు 3) మహిమ అంతస్థు నెరిగిన కావలివారు. విద్య, ధనము, హోదా కలిగి అంతరంగ అంతస్థు లేనివారై ఉండాలి ఇతరులు నెవ్వరినీ లెక్కచేయనివారు అనగా సంఘములో మహిమ అంతస్థు కలిగిన విశ్వాసులైనవారిని శరీర రీతిని కొట్టుట, ఇతరులచేత కొట్టించుట అనుస్థితి గలిగిన కాపరులును కలరు. ఆత్మీయ రీతిని పెండ్లికుమార్తెను కొట్టి గాయపరచిరి అని ఈ వచనములో నున్నది. కొట్టుట అనగా విశ్వాసులను దూషించుట అనగా పెండ్లికుమార్తె అంతస్తు. వీరికి సరిపడనందున సంఘకాపరులు నిందింతురు. ఉదా:- అన్నా ప్రార్థన ఏలీకి బోధపడనందున మత్తురాలని నిందించెను. ప్రభువుతోగల సహవాస ధ్యానము ఎరుగని కాపరులకు ఇట్టి అనుభావము గలవారిని నిందించుచు దూషించును.

3. దూషించుట:- విశ్వాసియొక్క స్థితి అర్థముకానందున నిందించి దూషింతురు (యిర్మియా 18:18) మాటలతో కొట్టుదము రండాలి గర్వమును అసహ్యమును అగపరచుచు నీతిమంతులమీద కఠోరమైన మాటలు పలుకుదురు. ఇదే కొట్టుట (కీర్తన. 31:18). ఈ కడవరి కాలములోని పేరొందిన కాపరులు అనుభావ అంతస్థు కలిగిన విశ్వాసుల యొక్క అనుభావ అంతస్థునుగూర్చి వినరు.

తెలిసికొనరు, గాని వారు ప్రసంగ పీఠముమీద అట్టి అనుభవస్థితిగల వారిని దూషింతురు.

4) గాయపరచుట:- 1) పాపమువలన మానవునికి గాయము (యెషయా 1:6) మానవుని పాపము మానవుని యొక్క అంతరంగ వస్త్రమును దోచుకొని గాయపరచెను (లూకా. 10:30). 2) మానవుల పాపములవలన ప్రభువైన క్రీస్తు గాయపరచబడెను (1పేతు. 2:24). 3) మానవుని అవిశ్వాసమువలన ప్రభువునికి గాయము (యోహాను 20:26,27). 4) ఆత్మీయ గాయము (యోబు 24:12). 5) ద్రాక్షతోట కావలివారు యజమానుడు పంపిన దాసుని కొట్టిగాయపరచిరి (లూకా. 20:12). యూదా సంఘమును కాయుకాపరులు దేవుడు పంపిన దాసులను గాయపరచిరని ప్రభువు ఈ ఉపమానము చెప్పెను. గాయపరచుట అనగా అంతరంగమునకు నొప్పికలిగించు మాటలను పలుకుట అనగా పెండ్లి కుమార్తెకు కలిగిన అనుభవ అంతస్థు అంతయు వట్టిదే అని అనేకులమధ్య పలుకుట వారికి కలిగిన అనుభవ ఆ స్థితినిబట్టి వారితో నుండకుండ వారిని దూరపరచుటకు వెలివేయుటయే కాపరులుచేయు గాయము. ఉదా:- గొప్ప అనుభవ అంతస్థుగల స్తెఫను ప్రభువును చూచుచున్నానని చెప్పినందున దేవుని జనమని చెప్పుకొను యూదులు చెవులు మూసికొని అతనిని రాళ్ళతో కొట్టి గాయపరచి చంపిరి (అపో.కార్య. 7:58,59). క్రైస్తవ సంఘములోని ఉన్నత అంతస్థును ఎరుగక, క్రైస్తవ సంఘములో మా వంటి ఘనులు లేరని చెప్పుకొని పెండ్లికుమార్తెయొక్క అనుభవమును గూర్చి హేళన చేయుచు అవమాన పరచువారే. పెండ్లికుమార్తెయొక్క వస్త్రమును దోచుకొను ప్రాకారముమీది కావలివారు. వస్త్రమనునది సంఘముయొక్క సత్క్రియలవలన సంపాదించుకొన్న నీతియైయున్నది. అట్టినీతిని అపార్థము చేసికొని అనీతి అని ప్రకటించువారే వస్త్రమును దొంగిలించువారు ప్రాకారము మీదనున్న కావలివారు సంఘమును కాపాడుటకు బదులుగా అపహరించుట ఎంత హేయమైన కార్యమై యున్నది? సంఘమునకు రెండు విధములైన అపకారములు కలవు.

1) గాయపరచబడుట 2) అపహరింపబడుట

పెండ్లికుమార్తెయొక్క అంతస్థు మహిమ గలది. మహిమాంతస్థుగల కాపరులకే ఈ పెండ్లికుమార్తెయొక్క వస్త్రమును గూర్చి తెలియునుగాని ఈ అంతస్థు నెరుగని రక్షణ అంతస్థుగల కాపరులకు, అసలు రక్షణయే ఎరుగని కాపరులకు ఈ వస్త్రమును గూర్చి తెలియదు గనుక అపార్థము చేసికొని ఇదంతయు వట్టిదని ప్రకటించుచున్నారు. అట్టివారే వస్త్రమును దోచుకొనువారైయున్నారు. ఆదాము, హవ్వలు సాతాను వలన మహిమ వస్త్రమును పోగొట్టుకొనిరి (ఆది. 3:11) బాటసారి పాపమను దొంగలచేతికి దొరికినందున వారు బాటసారి వస్త్రమును దోచుకొనిరి (లూకా. 10:30) సాతానునకైనను, పాపమునకైనను పెండ్లికుమార్తె యొక్క వస్త్రమును దోచుకొను శక్తిలేదు. కనుక ఎవరును దోచుకొనలేరు గాని కాపరులు దోచుకొనిరి. అనగా

వారును దోచుకొనలేరు గాని మహిమ వస్త్రము కలిగిన పెండ్లికుమార్తెను వస్త్రములేదని చెప్పి హేళనచేసి ప్రకటించుటయే దోచుకొనుటయై యున్నది.

ప్రార్థన:- ప్రభువా! చేనును కాయుటకు కంచెవేసిన కంచెయే చేనును తినివేసినయెడల ఇక చేనికి కావలియేది? అట్లే కావలివారు సంఘమును కాయుటకు నియమింపబడినవారైయుండి పెండ్లికుమార్తె అంతస్థు దోచుకొన్నయెడల ఇక సంఘమునకు రూపమేది? ప్రభువా! సాతానైనను, పాపమైనను, లోకమైనను తుదకు మతగురువులైనను పెండ్లి కుమార్తెయొక్క వస్త్రమును దోచుకొనకుండ కాపాడుమని గొర్రెల మంచికాపరియైన యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"యెరూషలేము కుమార్తెలారా! నా ప్రియుడు మీకు కనబడినయెడల ప్రేమాతిశయముచేత నీ ప్రియురాలు మూర్ఛిల్లెనని మీరతనికి తెలియజేయునట్లు నేను మీచేత ప్రమాణము చేయించుకొందును." పరమ 5:8.

ప్రార్థన:- ప్రియప్రభువా! నిన్ను నీ నామమును, లోకమునకు వివరముగా బయలుపరచునది నీ వాక్యమే గనుక నీ ప్రేమ స్వరూపము మాకు బయలుపడుటకు మాతో మాటలాడుమని నీ నామమంతటికంటె నీ వాక్యమును గొప్పచేసిన వాక్యమైయున్న యేసునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ప॥గీ॥ 2:5నందు యెరూషలేము కుమార్తెలను సంబోధించి ప్రియురాలు ప్రేమాతిశయముచేత మూర్ఛిల్లినట్లు పలికినది. తిరిగే ఈ యెరూషలేము కుమార్తెలనే సంబోధించి అట్లే పలుకుచున్నది. 2:4నందు ప్రియుడు ప్రియురాలిని విందుశాలకు తోడుకొనిపోయి తన ప్రేమనే ధ్వజముగా ఎత్తినందున ప్రియురాలు ప్రియునియొక్క అనాది కాలమునుండి అనంతకాలమువరకు నున్న ప్రియుని ప్రేమను స్మరించి మూర్ఛిల్లినది. 2:5నందునున్న ప్రేమాతిశయము, మూర్ఛిల్లుట, అను అంశములపైనున్న వివరమును ఇక్కడను వాడుకొనుటకు చూడుడి.

ఇక్కడ ప్రియురాలు ప్రేమాతిశయముచేత మూర్ఛిల్లుటకు గల కారణమేమనగా ప్రియురాలు ప్రియునిచూచి, ప్రియునిమాట వినవలె ఆశతో పట్టణమంతయు వెదకి, వెదకి కావలివారిచేత కొట్టబడినను గాయపరచబడినను, వస్త్రము దోచుకొనబడినదని తెలిసినను, ప్రియుని మీదనున్న ప్రేమను స్మరణచేసి, పెరగనిచ్చి, తననుతాను పరిపూర్ణముగా మరచి ప్రియునినే కలవరించుచు మూర్ఛిల్లినది. యెరూషలేము కుమార్తెలారా నా ప్రియుడు మీకు కనబడిన యెడల నా స్థితిని తెలియజేయుడి అని పలుకుచున్నది. యెరూషలేము కుమార్తెలు సామాన్య స్థితిగలవారు అనగా రక్షణస్థితి గలవారు. ప్రియురాలియొక్క స్థితి ప్రభువునియొక్క రెండవరాకను తెలియజేయు స్థితి (మహిమస్థితి), మహిమస్థితి గలిగిన ప్రియురాలు వెదకినను

కనబడని ప్రియుడు రక్షణాంతస్థు గువారికి కనబడునా? కనబడకపోయినను ప్రియుని యెడల ఈ పెండ్లికుమార్తెకు కలిగిన ప్రేమయొక్క మహోన్నతస్థితి దీనివల్ల తెలియుచున్నది. యోహానును కాగే నూనెలో వేసినప్పుడు ఆయన తన శ్రమవైపు చూడలేదు. కాని ప్రభువుయొక్క ప్రేమను స్మరించుచున్నందున ఆ ప్రేమాతిశయమునుబట్టి కాగుచున్న నూనె ఆయననేమియు చేయలేకపోయెను. తుదకు ఆయనకు కలిగిన శ్రమలు మరణము ఆయనకు లోబడిపోయినవి.

"స్త్రీలలో అతిలోక సుందరివగుదానా వేరు ప్రియునికన్న నీ ప్రియుని విశేషమేమి? నీవు మాచేత ప్రమాణము చేయించుకొనుటకు వేరు ప్రియునికన్న నీ ప్రియుని విశేషమేమి." పరమ. 5:9.

ప్రార్థన:- అతి సుందరుడవైన ప్రభువా! నీ అతిసుందర రూపము వధువు సంఘమునకు కలుగుటకు నీ కరుణగల మాటలే సాధనము. గనుక మాతో మాటలాడుమని అతిశ్రేష్ట నామముగల క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

స్త్రీలలో అతిలోక సుందరి అని ప్రియుడు ప్రియురాలిని 5:9నందు పిలుచుచున్నారు. ప్రియురాలు ఈ వచనభాగములోనికి వచ్చునప్పటికి ఎందుకు అతిలోక సుందరియైనదో ఈ మొదటి ఐదు అధ్యాయములలోని సంగతిని పరిశీలించిన తెలియును. ప్రియుడు ప్రియురాలిని ఇక్కడ నారీమణీ! సుందరీ! అని సంబోధించుచున్నారు.

స్త్రీలు అనగా క్రైస్తవ సంఘములలో అనేక రకములైన సౌందర్య ఆత్మీయానుభవములు కలిగిన క్రైస్తవ సంఘములు. వీరిలో అతిలోకస్థితి కలిగినది పెండ్లికుమార్తె సంఘమే. ఎందుకనగా ప్రియునితో కలిగిన సహవాసానుభవమునుబట్టి ప్రియుని చూచుచు, ఆయన స్వరము వినుచున్నది. గనుక ప్రియునియొక్క విశేషమును ఈమె చెప్పగలదు. మిగతా స్త్రీలకు ఇట్టి అనుభవస్థితి లేదు గనుక ప్రియునియొక్క విశేషము వారికి తెలియదు గనుకనే స్త్రీలు ఈమె పై ఈ ప్రశ్న వేయుచున్నారు. ప్రియుని విశేషమును ఎరిగిన ప్రియురాలు గనుక ఈ అధ్యాయములో ప్రియుని విశేషమును చక్కగా వర్ణించినది.

1. స్త్రీలలో అతిలోక సుందరి:- ప॥గీ॥ 1:8లో నారీమణీ! సుందరీ అని ప్రియునిచే పిలువబడినది. నారీ! అనగా నరుడైన ఆదాములోనుండి తీయబడినందున నారీ అయినది (ఆది. 2:22,23) ఈ గీతములో ప్రియుడు నారీమణీ! అని ప్రియురాలైన సంఘమును సంబోధించుచుండెను. క్రీస్తుప్రభువు దేవుడుగానున్న యెడల ఆయనకు ప్రియురాలు ఉండదు. గనుక దేవుడు నరుడైనాడు నారీ అను సంఘమును ఆయనలోనుండి తీయుటకు నరుడైనాడు. ఈయన క్రీస్తు యేసను నరుడు (1తిమోతి 2:5). ఈయనే రెండవ ఆదాము (1కొరింథి. 15:45). మొదటి ఆదామునుండి

నారీ తీయబడునట్లు రెండవ ఆదాము అయిన క్రీస్తునుండి సంఘమను నారీ తీయబడునది సిలువలో (అపో॥కార్య. 20:28). ఈ రీతిని నారీ అనబడునవారు క్రీస్తు ప్రభువునకు అనేకులు కలరు. ఇది (1:8) వివరములో చూడవచ్చును. గాని ఇక్కడ నారీ అని చెప్పబడిన వారందరిలో శ్రేష్టమైనది. ఈ వధువు సంఘమే. గనుక నారీమణి అని పిలువబడినది.

సుందరీ:- సుందరీ! సుందరుడైన క్రీస్తునుండి తీయబడినది గనుక సుందరియైనది. ఆదాము సుందరుడు ఆదామునుండి తీయబడిన అవ్వ సుందరియైనది. అట్లే సుందరుడైన క్రీస్తునుండి తీయబడిన సంఘమును ప్రియురాలు సుందరమైనది. ఇక్కడ సుందరీ అని ఉన్నది. అయితే 5:9లో అధికసుందరీ అని పిలువబడినది. పెండ్లికుమారుడైన క్రీస్తు అధిక సుందరుడు (కీర్తన. 45:2). అట్లే పెండ్లికుమార్తెయైన సంఘము అధిక సుందర స్థితిలోనికి రావలెను. నరుడైన క్రీస్తు ప్రభువు శ్రమవలన పెండ్లికుమారుడయ్యెను. ఆదాము నరుడు నరునిలో నుండి తీయబడిన నారీయైన అవ్వనుబట్టి ఆదాము పెండ్లికుమారుడైనట్లు క్రీస్తుప్రభువు ఎంత గొప్ప దేవుడైనను నరుడైనాడు. ఎందుకనగా ప్రియురాలైన పెండ్లిసంఘము ఈయనలోనుండి తీయబడుటకే పెండ్లికుమార్తె తీయబడవలెనంటే సిలువ శ్రమను భరింపవలెను. శ్రమ అనుభవించినందువల్ల, ప్రభువు పెండ్లి కుమారుడును, ఆయనలోనుండి వచ్చిన సంఘము పెండ్లికుమార్తె అయినది. సుందరుడైన క్రీస్తుప్రభువు అధిక సుందరుడైన పెండ్లికుమారుడు కావలెనంటే సిలువ శ్రమననుభవించెను. అట్లే సుందరియైన ప్రియురాలు అధిక సుందరియైన పెండ్లికుమార్తె కావలెనంటే శ్రమను అనుభవింపవలెను. శ్రమననుభవించుచున్న ప్రియురాలిని చూచి ప॥గీ॥ 2:2నందు బలురక్కసి చెట్లలో వల్లీపద్మము కనబడుచున్నట్లు స్త్రీలలో నా ప్రియురాలు కనబడుచున్నది. ప్రియురాలికి కలిగిన శ్రమానుభవమును చూడవలెనన్న 2:2లోని భావమును చదువవలెను. ప్రియుడైన ప్రభువు శ్రమవలన విధేయత నేర్చుకొనెను (హెబ్రీ. 5:8). ఇందువలననే ఆయన సంపూర్ణ సిద్ధిపొందెను (హెబ్రీ. 5:9). దేవుని ధర్మశాస్త్రము వలన మానవ సంతతి సంపూర్ణ సిద్ధిపొందలేదు కాని క్రీస్తుప్రభువు శ్రమవలన సంపూర్ణ సిద్ధి పొందెను (హెబ్రీ. 7:11,19). అనగా పెండ్లికుమార్తెయొక్క అంతస్థునకు సిద్ధమైనది. దేవుడైన క్రీస్తుప్రభువు నరుడై శ్రమనొంది విధేయతగల పెండ్లి కుమారుడైనట్లు సంఘముకూడా విధేయతగల పెండ్లికుమార్తె కావలెనంటే శ్రమనొందవలెను (రోమా. 8:17). ఎందుకనగా క్రీస్తుప్రభువు పొందిన గాయములలో పెండ్లికుమార్తెకు కావలసిన సకల విధములైన అనుభవములు, ఆభరణములు కలవు. వీటిని సంపాదన చేసికొనుటకు పెండ్లికుమార్తె తన శ్రమానుభవములో క్రీస్తుప్రభువు యొక్క శ్రమానుభవమును తలంచి ధ్యానింపవలెను. అప్పుడు పెండ్లికుమార్తెకు కలిగిన శ్రమఫలమును అందుకొనగలదు. అందుకొని ఈ రీతిని అనుభవింపగలదు (రోమా. 8:17 2కొరింథి. 4:18 ఎఫెసీ. 3:13). తెలుగు క్రైస్తవ కీర్తనల పుస్తకములో

63వ కీర్తనలో 1,6,8,9 చరణములు కనకము కొలిమిలో కాలినందున మేలిమియగునట్లు విశ్వాసికి దైవరూపము రావలెనన్న శ్రమలననుభవింపవలెను. శ్రమలు విశ్వాసికి ఉపకారము. శ్రమలే హారము, ఆత్మకు శృంగారము శ్రమలవలన సకలుస్వనీతి అంతరించును. గాన శ్రమలయందే సంతోషించుచున్నది. శ్రమల మార్గమే విమల మార్గము. శ్రమలు సంపూర్ణమగు దైవ మానవునిగా చేయును. శాంతికలిగి, కాంతిపొందుటకు శ్రమలే విశ్వాసికి ఆశ్రమము. ఇట్టి అనుభవము భక్తులందరికి గలదు. యోసేపు కనాను తన తండ్రి యొద్దనే ఉన్నయెడల రాజై రాజ్యపరిపాలన చేయడు. అమ్మివేయబడి శ్రమనొంది నందున రాజ్యసింహాసనముపై రాజై, రాజ్యమేలెను. యోసేపు శ్రమలు ఐగుప్తీయులకు స్వజనులకు, ఉపకారములైనవి గదా! యోసేపు హారము దొరించుటకు శ్రమలే సాధనములైనవి. మరియు శత్రువులను క్షమించి ప్రేమించిన క్రీస్తుప్రభుని రూపము యోసేపు శ్రమలో కనబడుచున్నవి. పెండ్లికుమార్తె లోకములో శ్రమానుభవములోనుండి మహిమలోనికి వెళ్ళిన పెండ్లికుమారుని ధ్యానించుచు మురియుచున్నది. తెలుగు క్రైస్తవ కీర్తనల పుస్తకములోని 90వ కీర్తన మహిమ లోకంబునకు మళ్ళినావా! మహిలోనన్‌బెట్టి ప్రభువా – ఇహమందు పరవాసినై ఇంటికెడముగా విహరించుచుందు నా విహితులెవరన శ్రమలే ॥మహిమ॥ పరమునకువచ్చి నీవు, నేను ఎన్నడు ఎడబాయకుండ ఉండి ముచ్చటలాడుచు మురియుచు నుందుమని పెండ్లికుమార్తె ఇహమందే మురియుచు ఆనందిచుచున్నది. ఇట్టి స్థితిగలవారే పెండ్లికుమార్తె. ఇట్లు శ్రమలోనున్న పెండ్లికుమార్తెను పెండ్లికుమారుడు చూచి బలురక్కసిచెట్లలో వళ్ళీపద్మము కనబడుచున్నట్లు స్త్రీలలో నా ప్రియురాలు కనబడుచున్నదని మురియుచుండెను. శ్రమలేనిదే పెండ్లివరుసలేదు. ఈ శ్రమలవలననే ప్రియురాలు అధిక సుందరియగును. అందుకే స్త్రీలు స్త్రీలలో అధిక సుందరియని సంబోధించుచు ప్రశ్నించు చున్నారు. సాతాను యోబును ఎంతగా బాధించినను సహించి సాతానుపై జయమొంది దేవమానవుడుగా పేరొందెను. ఈ దేవమానవుడైన యోబు యొక్క జయము సిలువ శ్రమనొంది సాతానును సంపూర్ణముగా జయించిన దేవమానవుడైన క్రీస్తునకు ముంగుర్తుగా నున్నది. పాతనిబంధన కాల సంఘమైనను, క్రొత్తనిబంధనకాల సంఘమైనను పెండ్లికుమారుడైన క్రీస్తు రూపము కనబరచుటకు శ్రమే సాధనము. పరిశుద్ధుడైన పౌలు 'నేను క్రీస్తును పోలి నడుచుకొన్న ప్రకారము మీరును నన్ను పోలి నడచుకొనుడి' (1కొరింథి. 11:1) అని చెప్పిన పౌలునకు క్రీస్తురూపము వచ్చుటకు శ్రమలే సాధనము. గనుక పెండ్లికుమార్తెయైన సంఘమునకు పెండ్లికుమారుని రూపము రావలెనంటే పెండ్లికుమార్తెకు శ్రమ కావలయునని తెలియుచున్నది. 1:8నందు నారీమణీ, సుందరియైన ప్రియురాలు 2:2నందు ప్రియురాలు శ్రమల వలన స్త్రీలలో అధిక సుందర రూపమును దొరించుచున్నది. ప్రియురాలియొక్క సుందరరూపమును ప్రియుడైన ప్రభువు 4వ అధ్యాయమునందు వర్ణించుచుండెను. యూదా మతమను తల్లి ప్రియుడైన క్రీస్తుప్రభువునకు వేసిన ముండ్ల

కిరీటమే పెండ్లికుమారుడగుటకు కారణమైనస్థితిని చూచుటకు ప్రియురాలు 3:11 నందు పిలువబడునది. ప్రియురాలికి వరునియెడల జాలి కలిగినట్లు 5:4నందు కనబడుచున్నది. ప్రియురాలి చేతులనుండియు, వ్రేళ్ళనుండియు జటామాంసియొక్క ప్రవాహము 5:5లో కనబడుచున్నది. ప్రియురాలు ఇట్టి స్థితులలో తయారగుచు 5:9నందు అధిక సుందరిగా కనబడుచున్నది. ప్రియుని వలన ప్రియురాలికి కలిగిన అధికస్థితిని చూచి బలురక్కసి చెట్లలో వల్లీ పద్మము కనబడుచున్నట్లు స్త్రీలలో నా ప్రియురాలు కనబడుచున్నది అని ప్రియుడు పలుకుచుండెను. ఈ వచనమునందు ప్రియురాలు బలురక్కసి చెట్లమధ్యనున్నది అనగా శ్రమల మధ్యలో నున్నదని. 2:2 నందు వ్రాసితిమి.

2. వేరు ప్రియునికన్న నీ ప్రియుని విశేషమేమి? ఆయా కాలములలో ఆయామతములలో ప్రియులనబడువారు కలరు గనుకనే ఈ స్త్రీలు ప్రియురాలిని వేరు ప్రియునికన్న నీ ప్రియుని విశేషమేమని ప్రశ్నించుచున్నారు. వారి ప్రియునిగూర్చి వారికి తెలియవచ్చును గాని ఈ అతి సుందరియైన ప్రియురాలియొక్క ప్రియునిగూర్చి వారికి తెలియదు గనుకనే ప్రశ్నించుచున్నారు.

1. ప్రియునిగూర్చి వ్రాయబడిన గ్రంథమే గ్రంథరాజమైన బైబిలు ఈ గ్రంథముయొక్క విశేషము. అదృశ్యదేవునియొక్క అంతరంగములోని అనాదికాలమునుండి అనంతకాలమువరకు ఉన్న ఆయన కార్యక్రమమును అన్నిలోకములలో నున్న సమస్తమును తెలియజేయునది. దేవుడు సర్వవ్యాపియై యున్నట్టు ఈ గ్రంథమును సర్వవ్యాపకత్వమును కలిగియున్నది. ఈ గ్రంథరాజమును లేకుండ చేయుటకు ఆయాకాలములలోని బలాఢ్యులు, రాజులు పూనుకొనిరి. గాని వారెవ్వరు గెలువలేకపోయిరి. వారును లేకపోయిరి. గాని ఈ గ్రంథరాజమే నిలిచి యున్నది. ఇట్టి గ్రంథరాజములో లిఖింపబడిన ప్రియుడు ప్రియులందరి కంటె అతి శ్రేష్టుడని, అతి సుందరియైన ప్రియురాలు చెప్పుచున్నది. గ్రంథ రాజములో అతి శ్రేష్టుడైన ప్రియుని గూర్చి తెలియజేయు పరలోక ప్రతి బింబమైన క్రైస్తవ సంఘమునకు ప్రియుడైన క్రీస్తుకు కలిగిన శ్రమలవంటి అనేకమైన శ్రమలు కలిగినను, వృద్ధినొందుచు లోకమంతటను వ్యాపించి ప్రియుడైన క్రీస్తు చేసిన ఉపకారములవంటి ఉపకారములు చేయుచు, ప్రియుని రూపమును కనబరుచుచు, ప్రియుని రాకకొరకు సిద్ధపడి చూచుచున్న సంఘముయొక్క విశేషము వేరు ప్రియులకు కలిగిన స్త్రీలకంటె శ్రేష్టమైనది. (ఈ రీతిని ప్రియుని గూర్చియు, ప్రియునిగూర్చి వ్రాయబడిన గ్రంథమును గూర్చియు, ప్రియుని నెరిగి ప్రియునిగూర్చి ప్రకటించు సంఘమును గూర్చియు కలిగిన విశేషమును చెప్పగలిగినవారే క్రైస్తవ సంఘములోని వధువు సంఘము).

2. అనాది దేవుడును, (కొలస్స. 1:15-17 ఎఫెసీ. 1:6 1పేతురు 1:20) అసలైన దేవుడును (యోహాను 20:26-28 అపో॥కార్య॥ 20:28 రోమా. 9:5 తీతు. 2:13 1యోహాను 5:20), సృష్టికర్తయునైన (యోహాను 1:1-5

కొలొసు. 1:15,16) దేవుడు మానవ రక్షణార్థమై పాపములేని అసలైన గొప్ప మనిషిగావచ్చి మానవపాప పరిహారము కొరకు సిలువలో మరణమై మరల బ్రతికివచ్చి మనిషిని రక్షించుటకై సర్వలోక రక్షకుడాయెను (మత్తయి. 11:28 యోహాను. 12:32 మార్కు. 16:15). ఈయన దేవమానవుడు, మనుష్యుడు గనుక మరణము నొందెను. దేవుడు గనుక తిరిగి బ్రతికెను. కనుకనే అన్నిలోకములలో నున్న అందరిచేత ఆరాధింపబడుటకు తగినవాడు ఈయనే (ఫిలిప్పీ. 2:9-11), గనుక అన్ని నామములకంటె పై నామము గలవాడాయెను. గనుకనే ఈ నామము చేతనే ఆకాశము క్రింద ఇయ్యబడిన మరి ఏ నామమున రక్షణ పొందలేము అపో॥ కార్య॥ 4:12). ఈయన రక్షించిన క్రైస్తవ సంఘమును వధువుగా మార్చి ఆయన నివాసమైన మహిమలోకములోనికి తీసికొని పోనైయున్న వరుడు ఈయనే (యోహాను. 3:28,29 మత్తయి 25:6,10) ఇదే ప్రియుని విశేషము.

ప్రార్థన:- ప్రియ ప్రభువా! గ్రంథరాజమైన నీ బైబిలు గ్రంథ విశేషమును, అతిశ్రేష్టనామముగల నీ నామ విశేషమును, అతి సుందర రూపముగల నీ వధువు సంఘరూప విశేషమును అనుదినము అందరకును అందింపగల స్థితిని దయచేయుమని అన్ని నామములకు పై నామమైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నా ప్రియుడు ధవళవర్ణుడు రత్నవర్ణుడు. పదివేలమంది పురుషులలో అతని గుర్తింపవచ్చును." ప॥గీ॥ 5:10.

ప్రార్థన:- నీ మాటచేత లోయలోని ఎముకలకు జీవమును ఇచ్చిన ప్రభువా! నీ రూపముగల వధువు సిద్ధపడుటకు మాట్లాడుచున్న నీవు మాతోను మాట్లాడుమని పెండ్లికుమారుడైన యేసునామమున వేడుకొను చున్నాము తండ్రీ! ఆమేన్.

పై వచనములో వేయబడిన ప్రశ్నకు ప్రియుని యొక్క విశేషమును ఎరిగిన అధిక సుందరియైన ప్రియురాలు ప్రియుని అధిక సౌందర్య రూపమును ఇట్లు వర్ణించుచున్నది.

1. ధవళవర్ణుడు:- అనగా (తెలుపు) ఇది పరిశుద్ధతకు గుర్తు. కనుక ఈయన ధవళవర్ణుడు (పరిశుద్ధుడు), ఈయన ధవళవర్ణుడు మాత్రమే కాదుగాని.

2. రత్నవర్ణుడు:- అనగా ఆయన రక్తవర్ణుడు రక్తము ఎరుపురంగు. ఈయన ఎంత పరిశుద్ధత కలిగిన దేవుడైనను, మానవ రక్షణ కొరకు రక్తము చిందింపవలెను. కనుక రక్తము కలిగిన మనిషిగా లోకములో జన్మించెను. ఈయన మనిషి ఈయనలో రక్తమున్నది. గనుక ఈయన రత్నవర్ణుడని సంఘము పలుకుచున్నది. ఈయన దైవత్వముగల పరిశుద్ధ దేవుడు. మానవత్వము గల మనిషి కనుక మానవ రక్షణ

కొరకు చనిపోయెను. దేవుడు గనుక తిరిగి లేచెను. గనుక ఈయన ధవళవర్ణుడు. రత్నవర్ణుడని సంఘము పలుకుచున్నది. తన రక్తమును ధారపోసెను.

1. ఆయన దేవుడైయుండగా మనుష్య జన్మమునెత్తుటకు ఒప్పుకొనెను. ఇది ఒక విధముగా రక్తము ధారపోయుటయే ప్రాణమర్పించి రక్తము ధారపోయుటకంటె ఇదే గొప్పకష్టము.

2. సాతాను శోధించుటకు రమ్మనిన స్థలములన్నిటిలోనికి ప్రభువు వెళ్ళెను. ప్రభువు వెళ్ళి దానిని జయించెను. ప్రభువు వెళ్ళని యెడల ప్రభువు ఓడిపోయినట్టే. గనుక వెళ్ళి జయించెను. ఇదియు రక్తము ధారపోయుటయే.

3. ప్రభువునకు సృష్టిలోని మానవులవలన, దయ్యములవలన, శిష్యులవలన, అన్నిటివలన బాధకలిగినను వీటన్నిటిని జయించెను. గనుక ఇదియు రక్తము ధారపోయుటయే. ఈ బాధ నొందుటయే. రక్తము చిందించుట. గనుక ఈయన రత్నవర్ణుడు. జయించినందున ధవళవర్ణుడు అన్నిటికంటె, అందరికంటె గొప్పవాడైయున్నాడు. గుడారములో 3 భాగములు 1. ఆవరణము 2. పరిశుద్ధస్థలము 3. అతి పరిశుద్ధ స్థలము.

1. ఆవరణము:- బలివేసి రక్తము చిందించు స్థలము. ఇది మోషేకాలము. అనగా పాతనిబంధన కాలము.

2. పరిశుద్ధ స్థలము:- ఆరాధన, సంఘము ఇది మనకాలము.

3. అతిపరిశుద్ధ స్థలము:- దేవుడు, యాజకుడు ఉండు స్థలము. సంఘము క్రీస్తుప్రభుని బలివలన శుద్ధియై ఆరాధన స్థలములోనికి వెళ్ళినది. తరువాత రాకకొరకు సిద్ధపడుటకు దైవసన్నిధిలోనికి వెళ్ళవలెను. అదే అతి పరిశుద్ధస్థలము. అనగా నూతన యెరూషలేము. (రాకడకాలము) రక్తము చిందించిన ప్రభువు వలన పాపపరిహారమొంది రక్షణ పొందగలము. గాని రాకడలో వెళ్ళలేము. రాకడకు సిద్ధపడిన యెడల రాకడలో వెళ్ళగలము. అనగా నూతన యెరూషలేములోనికి చేరుదుము. అక్కడ మనము మహిమ శరీరధారులమై ఉందుము. యేసుప్రభువు మహిమ మనశిరసు మొదలు అరికాలివరకు నిత్యము ప్రవహించుచుండును. యేసుప్రభువు రక్తము వలననే ఇహమందు జీవించగలము పరమందు చేరగలము.

పదివేలమంది పురుషులలో అతనిని గుర్తింపవచ్చును:- అతి సుందరమైన ప్రియుని ఎరిగిన ప్రియురాలు ఆయనను పరిపూర్ణముగా తన అనుభవములో ఎరుగును గనుక పదివేలమంది పరుషులు ఉన్నను వారందరిలో ప్రియుని గుర్తింపగలను అని పలుకుచున్నది. యూదుల బోధ పాతనిబంధనలో ఉన్నది. క్రీస్తుప్రభుని బోధ క్రొత్త నిబంధనలో ఉన్నది. యూదులు బోధించిన బోధకంటె క్రీస్తు ప్రభుని బోధ ఎక్కువ శాస్త్రుల యొక్కయు, పరిసయ్యుల యొక్కయు నీతికంటె మీ నీతి అధికము కానియెడల మీరు దేవుని రాజ్యములో ప్రవేశింపనేరరని ప్రభువు బోధించెను. పదియవవంతు

ఇచ్చుట యూదుల నీతిగాని క్రైస్తవులు వారు వర్ధిల్లిన కొలది ఇయ్యవలెనని ఉన్నది. క్రీస్తు శాస్త్రములో తలంచితేనే పాపమని ఉన్నది. దీనినిబట్టి యూదుల బోధలకంటె క్రీస్తు ప్రభువుని బోధలు ఎక్కువైనదిగా కనబడుచున్నది. బైబిలు గ్రంథము ఇతర గ్రంథములకంటె ఎందులో ఎక్కువైనది, ఋజువు పరచవలెను. అట్లు ఋజువు పరచనియెడల ఏమి ప్రయోజనము? క్రైస్తవ సంఘము అనేక చీలికలు కలిగియున్నను ఇతర మతములకంటె ఎక్కువని నిరూపించవలెను. అట్లు చేయనియెడల క్రైస్తవ మతమును అంగీకరించినను ఏమి ప్రయోజనము? క్రీస్తును గురించియు, ఆయన గ్రంథమును గురించియు, క్రైస్తవ మతమును గురించియు అనేక గురుతులు ఋజువులుగా నున్నవని ఇదివరకే పండితులు తెలియజేసిరి. మరియు మీరు ఊరుకుంటే ఈ రాళ్ళు కేకలు వేయునని ప్రభువు పలికిన వాక్యమొకటి చాలును ప్రభువు పలికినట్లు బైబిలు చరిత్ర జరిగిన దేశములలో పురాతనమైన రాళ్ళను త్రవ్వితీయుచున్నారు. వాటిమీద బైబిలులోని చరిత్రలు చెక్కబడియున్నవి. ఇదే రాళ్ళు కేకలు వేయుటయైయున్నది. ఈ భూమి క్రీస్తు మతసాక్ష్యమై బైబిలు చరిత్రగల రాళ్ళను క్రక్కివేయుచున్నది. రేపు సముద్రము మృతులను క్రక్కివేయును. సృష్టియావత్తును దేవునిపనినిగూర్చి సాక్ష్యమిచ్చెను (ప్రక. 20:13). క్రీస్తు మత సాక్ష్యగ్రంథములను చదువుడి.

1) విశ్వాస అనుభవము చొప్పున ఇచ్చు సాక్ష్యములు 2) అవిశ్వాసులు తప్పనిసరిగా ఇచ్చు సాక్ష్యములు. ఉదా:- బైబిలు వ్రాతగల రాళ్ళు 3) సృష్టియిచ్చు సాక్ష్యము. ఈ సాక్ష్యార్ధమైన విషయములను మీరు పరీక్షించిన పదివేలమంది రక్షకులని పిలువబడిన వారిలో క్రీస్తుప్రభువే రక్షకుడు. అట్లే పదివేల మత గ్రంథములలో బైబిలు గ్రంథమే గొప్ప గ్రంథము. పదివేల మతములలో క్రైస్తవ మతమే గొప్పదని ఋజువగును.

ప్రార్ధన:- ప్రియప్రభువా! నీగొప్పతనమును నీగ్రంథముయొక్క గొప్ప తనమును, నీ మతముయొక్క గొప్పతనమును ఎక్కడైనను, ఎప్పుడైనను, ఎవరికైనను ఋజువు చేయగలిగిన అనుభవజ్ఞానులనుగా మమ్మును సిద్ధపరచుమని పామరులను ప్రజ్ఞావంతులైన పండితులుగా చేసిన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"అతని శిరస్సు అపరంజి వంటిది. అతని తలవెంట్రుకలు కాకపక్షములవలె కృష్ణవర్ణములు అవి నొక్కులు, నొక్కులుగా కనబడుచున్నది." పరమ. 5:11.

ప్రార్ధన:- నీ మాటవలన పాపులను పరిశుద్ధులుగా చేసిన తండ్రీ మేమును పరిపూర్ణ పరిశుద్ధత లోనికి వచ్చునట్లు మాతో మాట్లాడుమని అపరంజివంటి శిరస్సుగల క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ ఆమేన్.

ఈ వచనమునందు ప్రియురాలు ప్రియునియొక్క తలను తల వెంట్రుకల మహిమ స్థితిని వర్ణించుచున్నది.

1. అతని శిరసూ అపరంజివంటి బంగారమును పుటమువేయగా మష్టుపోయి మేలిమి బంగారమగును. దీనిని అపరంజి అందురు. లోకములోని బంగారమునకు మష్టు ఉన్నది. గాని ఈ అపరంజి శిరసూ యే మష్టులేనిది సముద్రమును కాుగజేసిన దేవుడే శిరస్తైయున్నాడు. సమస్తము ఈయనవానవనే కలిగినది. ఈయన లేకుండా ఏదియు కాుగలేదు (యోహాను.1:2 కొలుసు. 1:18). ఈయనే సర్వసృష్టికి శిరసూ. ఈయన అదృశ్య దేవుడైనను, మనుష్యుడైనను సమస్త మానవాులకు ఈయనే శిరసాుయి ఉన్నాడు. ఈయన లోకములో మనిషిగా జీవించినది 331/2 సంవతూరమూు మాత్రమే. ఈ 331/2 సంవతూరమూ జీవితమే శిరసూ. ఈ 331/2 సం॥ు జీవితమంతటిలో కలిగిన శోదాునూనన్నిటిని జయించుచు వచ్చెను. కనుక ఈయన జీవితము అపరంజివంటి శిరుసూుకాుది (ఎఫెసీ 1:22 4:16 5:23) సంఘమునకు శిరసూ క్రీస్తు. క్రీస్తుయిన శిరసూునుండాు సంఘము వచ్చినది. దీనికి ఆయనే శిరసూ.

1) ఈయన జీవితమంతయూ దాువళవర్ణుడు. ఆయన శరీర దాురియై జీవితాంతము సిుువలో రక్తము దాురపోసినందున రత్నవర్ణుడు. ఆయన పునరుత్థానుడైనందున అపరంజి వంటివాడు మరియు పునరుత్థాను డైనందున శిరసాుయియున్నాడు. మృతూులో నుండాు లేచుటలో ఈయనే మొదటివాడు. కనుక పునరుత్థానుడైన వారికందరికీ ఈయనే శిరసూ. గనుక ఈయన సంఘమునకు శిరసౌుయున్నాడు. ఆయన ఆరోహణమై సింహాసనమందు ఆసీనుడై ఉన్నాడు గనుక మరింత అపరంజి శిరసౌుయున్నాడు. ఈయన పెండ్లికుమారుడైవచ్చి పెండ్లికుమార్తెయైన ఆయన సంఘమును నూతన యెరూషలేములోనికి కొనిపోవును. గనుక ఈయన మరింత అపరంజి శిరసౌుయున్నాడు. 1000 ఏండ్లు బాూమిమీద రారాజుగా పరిపాులన చేయుటకై సంఘవదాువుతో రానైయున్నాడు. ఈ 1000 ఏండ్ల పరిపాులనకు శిరసూ క్రీస్తుప్రబాువే కనుక మరింత అపరంజి శిరసౌుయున్నాడు.

2. అతని తాువెంట్రుకాు కాక పక్షమూువలె కృష్ణవర్ణమూు:– దీని అర్థము నాుపు అనితెుుపుటకు ఇట్లు వాడాురి. మరియు ప్రబాువు పరిశుద్ధుడు గనుక ఆయన ప్రతి అవయవము పరిశుద్ధమైనది. ఆయనను గూర్చి దేనిని పోల్చినను పరిశుద్ధమైనదై ఉండును. ప్రియురాు ప్రియుని యొక్క తాువెంట్రుకాు న్లునివని వర్ణించుచున్నది. ఈ నాుపు సృష్టిలోనిది. కనుక పవిత్రమైనది (యోబు 38:9) బాూమికి దేవుడు గాడాంధాుకారమును పొత్తిగుడ్డగా సృజించెను.

ఉదా:– సృష్టిలోని న్లునేరేడు పండు నాుపు, కాకి రెక్కాు నాుపు. దేవుడు సృజించినవి పరిశుద్ధమైనవి. వీటికి చెడు అర్థము చెప్పుటకు వీుులేదు. సాుదాురణముగా నాుపు శ్రమాుకు, కష్టమూుకు, పాుపమూుకు, మరణమునకు దయ్యమూుకు ముంగుర్తె ఉన్నది. అయితే ఈ వాక్యములోని నాుపు ప్రబాువునకు పోల్చినందున అది పవిత్రమైన నాుపు అని గుర్తైయున్నది. సృష్టిలోని నాుపు

పవిత్రమైనది మనము కల్పించిన నలుపు అపవిత్రమైనది. 3) యేసుప్రభువునకు కలిగిన నలుపు వెంట్రుకలు ఆయన యవ్వన రూపమును తెలుపుచున్నది. ఆయన నరరూపమును తెలుపుచున్నది. ఆయన శిరసులు అపరంజి, ఈ అపరంజి వృద్ధాప్యమును తెలుపును. అనగా ఈయన యవ్వనుడును, వృద్ధుడును, అయినట్లు చెప్పబడి ఉన్నది. కానీ ఆ అర్ధము చెప్పకూడదు. మరియొక అర్థము చెప్పవలెను. అపరంజి శిరసులు కలిగిన ఈయన బహుకాలమునుండి ఉన్న ఆయన అని తెలుపుచున్నది. అనగా అనాది కాలమునుండి ప్రభువు ఉన్నారని తెలియుచున్నది. దాని. 7:9నందు మహావృద్ధుడు కూర్చుండెను అని ఉన్నది. ఇది ఆది తండ్రియైన దేవునికి సంబంధించిన మాట. ఆ మాట ప్రభువునకు వాడబడి వచ్చినప్పుడు తండ్రి ఉన్నప్పటినుండి ఈయన ఉన్నారని చెప్పబడి ఉన్నది. నేనే ఆదియై ఉన్నాను అని యేసుప్రభువు చెప్పినమాట జ్ఞాపకమునకు తెచ్చుకొనవలెను. అనగా ఈయన అనాది కాలమునుండి ఉన్న దేవుడై యున్నాడని ఈ అపరంజి శిరసునుబట్టి తెలియుచున్నది. గాని ఈయన తలవెంట్రుకలు నల్లగా ఉన్నందుబట్టి దైవరూపము ఎప్పుడును యవ్వనరూప సౌందర్యమును కలిగి ఉన్నది. కాని వృద్ధాప్యము ఉండదు. భూమిమీదనుండి వెళ్ళిన పెండ్లికుమార్తె అనంతకాలము వరకు యవ్వన రూపమునే కలిగి ఉన్నది. దీనినిబట్టి ఈయన యౌవ్వనుడని అర్థమగుచున్నది. ఈయన ఎప్పుడు యౌవ్వనుడే. ఆయన నరరూపములో నున్నప్పుడు యవ్వనమంతుడుగానే ఉండి మానవ రక్షణ కార్యక్రమమును సంపూర్తి చేసెను. గనుక ఎప్పుడును రక్షింపగలిగిన యౌవ్వన వంతుడుగానే యుండెను. ఈయన శ్రమలబట్టి ఒడలిపోక విచారము బట్టి ముసలివాడు కాక నిత్యమును యవ్వన వంతుడుగానే ఉండెను. హెబ్రీ. 13:8నందు యేసుప్రభువు నిన్న నేడు నిరంతరము ఎప్పుడును ఒకేరీతిగా నున్నాడని ఉన్నది. మానవులకు అనాది కాలమునుండి ఉన్న దేవుడుగా నున్నాడు ఇది అపరంజి శిరసును తెలియజేయుచున్నది. మానవ రక్షణార్థమై వచ్చి యవ్వనుడుగానే వచ్చి రక్షణ కార్యములు చేసినందున మానవులందరినీ రక్షించుటకు శక్తిగల యవ్వనుడైన రక్షకుడుగా నున్నాడు. ప్రభువు అపరంజివంటివాడు. అనగా అనాది పురుషుడు నలుపు వర్ణమును బట్టి చూడగా ఈయన అనంత పురుషుడుగా నున్నాడు. ఈయన అనంత కాలమున్నను యవ్వన రూపమును కలిగిన ఆయనే అనాది అనంత రూపము కలిగిన ఆయన కనుకనే అపరంజి శిరసును నల్లని వెంట్రుకలు కలిగిన దివ్య సుందరుడని పెండ్లికుమార్తె వర్ణించుచున్నది. అనాది కాలమునుండి ఉన్నను వృద్ధుడుకాదు. అనంతకాలము వరకు ఉన్నను ఈయన వృద్ధుడు కాదు. కాని అన్నికాలములలో నున్నను ఒకే రీతిగా నున్న పెండ్లికుమారుడు.

3. అవి నొక్కులు, నొక్కులుగా కనబడుచున్నవి:- క్రీస్తు ప్రభువు నాజీరు కనుక ఆయన పుట్టువెంట్రుకలు తీయలేదు. ఈయన వెంట్రుకలు నొక్కులు నొక్కులుగా ఉన్నవి. ఆయనయొక్క మహిమ రూపము ఈ వెంట్రుకలే తెలియజేయుచున్నవి. అనగా

అతిసుందర రూపమును తెలుపుచున్నవి. సముద్ర కెరటములు నొక్కలు నొక్కలుగా కనబడును. అట్లే ఈయన తలవెంట్రుకలకు కలిగిన నొక్కలు నొక్కలు కలిగిన మహిమ రూపమును ప్రకటన 4:6నందు కలగాజు సముద్రము తెలుపును. ఆయన మహిమ అనాది కాలమునుండాలు బాలలోకము వరకును బాలలోకమునుండాలు పరలోకము వరకును పరలోకమునుండాలు అనంతకాలము వరకును ఈయన మహిమ కెరటములవలె నొక్కలుగా ప్రవహించుచునేయుండును. తలవెంట్రుకలు దువ్విన యెడల రాలిపోవును గాని ఈయన మహిమ ఎన్నడును రాలిపోవునది కాదు. ఎప్పుడును మహమతోనే ప్రకాశించుచుండును.

ప్రార్థన:– మహిమ రూపుడైన ప్రభువా! నీ మహిమ ఎప్పుడునూ తరుగనిది. నీ మహిమ దూతలకు సృష్టికి మానవులకు నిత్యము ఇచ్చుచున్నను నీ మహిమ తరుగనిదై ఉన్నది. కనుక స్తోత్రములు. ఆ నిత్యమహిమలో నీ రూపముగల పెండ్లికుమార్తెను ఉంచే తరుగని మహిమను ఇచ్చుచున్నావు గాన అట్టి మహిమతో మమ్మును అలంకరించుమని క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

“అతని నేత్రములు నది తీరములందుండు గువ్వలవలె కనబడుచున్నవి. అవి పాలతో కడుగబడలనట్లున్నవి. అవి చక్కగా తాచిన రత్నములవలె ఉన్నవి.” పరమ. 5:12.

వీరు పెండ్లికుమార్తెగా తయారగుటకే ప్రభువు వచ్చుట ఆలశ్యము చేయుచున్నారు. పాత నిబంధనవారు ప్రభువు కొరకు చూచి యున్నారు. క్రొత్త నిబంధన వారుకూడా చూచుచున్నారు.

చూపు:– నదీతీరము నిర్మలమైనది విశాలమైనది. అట్లే దేవుని యొక్క అనాది, అనంతకాలముల యోచన విశాలమైనది. నిర్మలమైనది. నదీ తీరమందలి గువ్వ ఈ అనాది, అనంతకాల దేవుని యోచనలనంతటిని చూచుచున్న దేవుని దివ్యజ్ఞాన దృష్టిని గువ్వలకు పోల్చియున్నారు. పెండ్లి కుమారుడు పెండ్లికుమార్తె కన్నులను గువ్వ కన్నులకు పోల్చియున్నారు. పెండ్లికుమారుని కన్నులు గువ్వ కన్నులకు పోల్చబడెను. అనగా పెండ్లి కుమార్తె దృష్టి పరిమితి గలది. అనగా కొంతమట్టునకే చూడగలదు. పెండ్లి కుమారుని దృష్టి పరిమితిలేనిది. అన్నిటిని, అన్ని కాలములలోనున్నవాటిని, అన్ని లోకములలోనున్న వాటిని, అన్నిటిని ఏకకాలములో చూడగలిగిన విశాలమైన దృష్టియైయున్నది. పావురము గువ్వ. పవిత్ర పక్షులలోనివి గనుక గువ్వ పవిత్రమై యున్నట్లు నీ కన్నులు పవిత్రమైనవి అని చెప్పుటకు గువ్వకుపోల్చబడలనవి. అవి పాలతో కడుగబడలనట్లున్నవి. పాలు తెలుపు గనుక పరిశుద్ధతకు గుర్తు. ప్రభువుయొక్క కన్నులు పావనమైనవి. ఆయన దృష్టిని వేరేవాటితో కడిగి పవిత్రపరచవలసిన అవసరములేదు. గాని నీ కన్నులు పవిత్రమైనవి అని మరొకమారు చెప్పుటకు పాలతో కడుగబడలనట్లున్నవి అని పెండ్లికుమార్తె పలికినది. పాలవలన తెలుపు (ఆది. 49:12 విలాప 4:7) దేవుని కనుదృష్టి దుష్టత్వము

చూడలేనంత నిష్కళంకమైనది (హబక్కూకు 1:13). ప్రభువుయొక్క దృష్టి అట్టిది అని అనేకమందికి అనుభవముకాదు గదా! లోకస్థులు తమకు ఇష్టము వచ్చిన పాపము చేయుచుండగా దేవుడు ఊరుకొన్నాడనియు నరులు బాధపడుచుండగా ఏమియు సహాయము చేయకుండ ఊరుకొన్నాడనియు అవిశ్వాసులు చెప్పుకొనుచున్నారు. పరమ గీతములో ఉన్న పెండ్లికుమారుని దృష్టియని పెండ్లికుమార్తె యొక్క అనుభవమై యున్నది. దేవుని దృష్టిని మనము అపార్థము చేసికొనకూడదు.

గువ్వ తన నీడను నీటిలో చూచుకొని ఆనందించును అని గువ్వను గూర్చి తెలిసిన అనుభవజ్ఞులు చెప్పుచున్నారు. ప్రియురాలు ప్రియుని కన్నులను గువ్వకు పోల్చుటకు ఇది మరియొక కారణమైయున్నది. ప్రియుడైన ప్రభువు పరమందుండగా భూమిమీదనున్న తన సంఘమును చూచుచుండగా ఆయనరూపు, ఆయన కళలే సంఘములో కనబడుచుండుట చూచి ఆనందించుచున్నందున ఆయన కన్నులను పెండ్లికుమార్తె గువ్వలకు పోల్చెను. పెండ్లికుమారుడు పెండ్లికుమార్తె వైపే చూచి పెండ్లికుమార్తెలో తనకళ కలిగి యున్నందున చూచి ఆనందించుచుంటే మరి పెండ్లికుమార్తె పెండ్లి కుమారుని వైపే చూచి ఆయన కళను సంపాదించుకొని ఆనందింపవలెను. ఏదెను తోటలో నున్న ఆదాము అవ్వలను దేవుడు చూచుటకు ప్రతి దినము వచ్చుచుండెను ఆదాము అవ్వలు దేవుని చూచుటకు వారును ఆయన యొద్దకు వచ్చుచుండిరి. ఎందుకనగా తన రూపమందు చేయబడిన ఆదాము అవ్వలలో నున్న దేవరూపమును చూచుటకు దేవుడు వచ్చి చూచి ఆనందించుచుండెను. అట్లే వచ్చిన దేవునిలోని వారి రూపమునుచూచి ఆనందించు చుండిరి. ఇదే దేవునికిని, వారికినిగల సహవాస సమయము (ఆది. 3:8).

అవి చక్కగా తాచిన రత్నములవలె నున్నవి:- ప్రియురాలు ప్రియుని కన్నులను ఇక్కడ చక్కగా తాచిన రత్నములవలె నున్నవని పలుకుచున్నది. లోకములో రత్నములు ఎంతో విలువైనవి. సుందరమైనవి. గనుకనే పెండ్లి కుమార్తె నివసించు నివాసమైన నూతన యెరూషలేమును అమూల్యమైన నానావిధ రత్నములతో అలంకరించెను (ప్రక. 21:19). ప్రియురాలు నివాసముండు పట్టణమే ఇంత అలంకరణ కలిగినదై యున్నయెడల అన్నిటికి అలంకారమునిచ్చే పెండ్లికుమారుడైన ప్రభువు ఇంకెంత అమూల్యమైన సుందరుడో ఆయన కన్నులు ఇంక ఎంత అమూల్యమైన సౌందర్యము గలవో మనము వర్ణించలేము.

తాచిన రత్నము:- తాచిన (బంగారములో పొదగబడిన) రత్నము లెట్లు కదలవో అట్లే ప్రియుని కన్నులు ప్రియురాలివైపు కదలక తాచిన రత్నములవలెచూచుచున్నవి.

పెండ్లికుమార్తె పెండ్లికుమారుని కన్నులు తాచిన రత్నములవలె అటు, ఇటు కదలక స్థిరముగా నుండి అవి నావైపునకే చూచుచున్నవని చెప్పుచున్నది. నేనైతే ఎల్లప్పుడు నీవైపు చూచుటలేదు గాని నీవైతే నావైపు ఎల్లప్పుడు చూచుచున్నావని

హుకుచు మెచ్చుకొనుచున్నది. అట్లే పెండ్లికుమార్తె నేత్రములు తాచిన రత్నములవలె ప్రియునివైపు చూడవలెనని ప్రియుడైన ప్రభువు కోరుచున్నాడు. రాబోవు కష్ట దినములలో మన నేత్రములు లోకమువైపునకు, శరీరము వైపునకు, సాతాను వైపునకు, శ్రమల వైపునకు చూడక యేసుప్రభుని వైపునకే చూడవలెను. ప్రియురాలికిట్టి విశ్వాస నేత్రములుండవలెనని ప్రియుడైన ప్రభువు కోరిక. ఇట్టిచూపుగలవారే కత్తి, బాంబు మొదలైన వాటినుండి తప్పించుకొందురు. మేఘము ఎక్కగలరు. స్పెయిన్‌లో ఒక ప్రార్థన కూటము వారు ఒక ప్రక్కన యుద్ధము జరుగుచున్నను భయపడక ప్రభువువైపునకే చూచుచు ధైర్యముగా నుండిరి. చివరకు వారు ఏ హానియు పొందలేదు. అట్లే మనకును విశ్వాసపు చూపు ఉండవలెను. ప్రభువు ఆరోహణమైనప్పుడు క్రిందనున్న 11మంది శిష్యులు ఆరోహణమై వెళ్ళుచున్న ప్రభువువైపునకే చూచుచుండిరి. అయితే పరలోకమునుండి ఇద్దరు మనుష్యులు వచ్చి ఆరోహణము వైపు చూచుచున్న శిష్యులయొక్క దృష్టిని మరల్చిరి. కనుక మనము ఏ మంచివైపునకుగాని చెడువైపునకుగాని చూడక, ఆయన రాకడ వైపునకే చూడవలెను. యేసుప్రభువుయొక్క రూపురేఖలు సంఘమునకు ఏర్పడితేనే గాని యేసుప్రభువువచ్చి సంఘమునకు నా రూపము వచ్చినదా! అని చూచుచున్నారు. మనము పరలోకమునకు వెళ్ళిన తరువాత సంఘములో ఆయన రూపము ఉండును. మన స్వంతపోలిక ఉండును. ప్రభువుయొక్క పోలికకూడా ఉండును. సంఘములో ఆయన రూపురేఖలు ఏర్పడినవా, లేదా అని ప్రభువు సంఘమువైపు చూచుచున్నారు. మనము సైతాను శరీరము, లోకమువైపు చూడక తాచిన కండ్లవలె ఆయన రూపురేఖలు మనకు ఏర్పడును.

ప్రార్థన:- ప్రియప్రభువా! నీ దృష్టి ఎటువైపునకు లేకుండ పెండ్లి కుమార్తెవైపే ఉన్నది. అట్లే మా దృష్టికూడ లోకములోనున్న మంచివైపునకు గాని చెడువైపుగాని మర్చుబడక నీవైపే నిలిచి నీ రూపమును పూర్ణముగా సంపాదించుకొను అనుభవము దయచేయుము, మరియు పేతురు నీవైపు చూచుచు నడచి వచ్చుటకు నీ దృష్టి, పేతురును సముద్రముమీద నడిపించుటకు మార్గమైనది. అట్లే ఈ లోకములో నున్న సమస్త కీడునుండి నీవద్దకు సాగివచ్చుటకు మా దృష్టిని నీ దృష్టిలో ఏకముచేసి నిన్ను మహిమలో కలిసికొనే అనుభవదీక్ష దయచేయుమని వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

“అతని చెక్కిళ్ళు పరిమళ పుష్పస్థానములు సుగంధ వృక్షములచేత శోభిల్లు ఉన్నత భూభాగములు అతని పెదవులు పద్మములవంటివి. ద్రవ్య రూపక జటామాంసివలె అవి పరిమళించును.” పరమ. 5:13.

ప్రార్థన:- అనాది అనంతకాలములలో జ్ఞానపరిమళమును పరిమళింపజేయుచున్న జ్ఞానరూపివైన తండ్రీ! నీజ్ఞాన పరిమళమును అందుకొని అనుభవించు జ్ఞాన సంపన్నులుగా మమ్మును చేయుటకై మాతో మాట్లాడుమని జ్ఞానులకు మరుగుచేసి పసిబాలురకు బయలు పరచినావని పలికిన క్రీస్తునామమున

వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్. ఈ వచనమునందు ప్రియురాలు ప్రియునియొక్క చెక్కిళ్ళను, పెదవులను వర్ణించుచున్నది.

చెక్కిళ్ళు పుష్పస్థానములు:- 5:13లోని చెక్కిళ్ళు పుష్పస్థానములై యున్నవి. ఇది చిత్రమైన వర్ణన. ఈ వచనములోని వర్ణనలు రెండు. అవేవనగా 1) పరిమళపుష్ప స్థానములు, 2) సుగంధ వృక్ష స్థానములు. లోకస్థులైన కవీశ్వరులయొక్క వర్ణనలో ఈరెండు వర్ణనలు ఉన్నట్టు కనబడవు. ఇవి బైబిలులోనే ఉన్నట్టు కనబడుచున్నవి. ఈ వర్ణనలు తూర్పుఖండ దేశస్థులైనవారి వర్ణనలు. అయినప్పటికినీ మన ఆంధ్రప్రదేశ కవీశ్వరులలో ఉన్నట్టు కనబడవు. ఇవి ప్రత్యేకముగా సొలొమోనుగారి యొక్క శైలి అని చెప్పవచ్చును. రాజు మందిరములలో పుష్పములకును, సుగంధ ద్రవ్యములకును కొదువలేదు. ప్రభువుయొక్క దృష్టి విశ్వాసులకు ఆనందము కలిగించునదై యున్నదికదా! ఆ విధముగానే పుష్పస్థానములు కవీశ్వరుల దృష్టికి ఆనందము కలిగించునవై యున్నవి. ఈ వచనములో ప్రభువుయొక్క చెక్కిళ్ళు వర్ణింపబడియున్నవి. ప్రభువు పరలోకములో నున్నట్లును, ఆయన భూమిమీదనున్న సంఘమును చూచుచున్నట్లును, ఆ చూపును సంఘము మెచ్చుకొన్నట్లును ఉన్నది. ఆ విధముగా ఈ పదమూడవ వచనములో ఆయన చెక్కిళ్ళు చూచి ఆనందించుచున్నట్లు ఉన్నది అనగా ఆయన యొక్క ముఖవర్చసు చూచి ఆనందించు చున్నది. ప్రభువు తన నేత్రములతో మిక్కిలి ఆశగా సంఘమువైపు చూచుచున్నారు గనుక సంఘము కూడా ఆయనవైపు చూచుచున్నది. మరియొక సంగతి ఏమనగా ప్రభువు తన సంఘమును చూచుటకు మాత్రమేకాక చూపుటయు కలిగియున్నది. ఇది గుర్తింపవలసిన గొప్పవిషయము. వాక్యములోని వర్ణన బహు విడ్డూరమైన వర్ణన తక్కినచోట్ల ఇట్టి వర్ణనలేదు. సంఘమునకు తన ముఖబింబమునుకూడా చూపించుచున్నారు. ఉయ్యాలలో నున్న బిడ్డవైపు తల్లి తన ముఖమును చూపించునపుడు ఏమి జరుగును? బిడ్డకూడ తల్లివైపు చూచినవ్వుట కదులుట జరుగును. ఎత్తుకొనుమని చేతులందించుట ఏడ్చుటయు జరుగును. ఆ విధముగానే పరలోకమునుండి భూలోకములోని సంఘమును ప్రభువు చూచుచున్నప్పుడు సంఘమునకు ఉద్రేకమును, ఉజ్జీవమును, ప్రేరేపణయు కలుగును ఇది ఒక లోతైన అనుభవమని గ్రహింపవలెను. మీటింగులలోను, ప్రార్థనా సమయములలోను, వారంతటవారే నవ్వుకొందురు. దీని అర్థమేమి? వారి దర్శననేత్రమో అనుభవ నేత్రమో ఏదో ఒక వస్తువునో, మనుష్యులనో దేవదూతలనో చూచుచున్నట్లు మనము అర్థముచేసి కొనవలయును. ఇది నిజము ప్రయాణికులకు పుష్ప వనము కనబడగా ఆకర్షణ కలుగును. దుఃఖసమయములో సహితము అవి సంతోషమును కలిగించును. మరియు పరిమళముగా నుండును. అట్లే ఆత్మీయమైన అనుభవశాలికి క్రీస్తుయొక్క ముఖబింబమువల్ల నూతనానుభవము కలుగును.ఇది దర్శనము కాదు. అనుభవము క్రీస్తుయొక్క ముఖబింబము అనుభవము ద్వారా చూచి ఆనందించునట్టి స్థితి నేడు సంఘమంతటికి రావలయును.

1. చెక్కిళ్ళు పరిమళ పుష్పస్థానమునకు పోల్చబడినవి:- అనగా చెక్కిళ్ళుకూడా ముఖబింబములో ఒక భాగమేకదా! ప్రభువు తన ముఖ బింబమును సంఘమునకు చూపించినాడని అర్థము. చూపించుటతోనే సంఘము ఆహా! నా ప్రభువుయొక్క ముఖబింబములోని చెక్కిళ్ళు ఎట్లు పరిమళ పుష్పస్థానములుగా నున్నవో! అని పలుకును. ఈ వాక్యములోనున్న వర్ణన పువ్వులుకాదు. పువ్వుల పరుపు తోటలో, బజారులో, రకరకముల పువ్వులు చక్కగా పేర్చబడి ఉండును. అవి ఇప్పుడు సంఘమునకు జ్ఞాపకమునకు వచ్చి ప్రభువుయొక్క చెక్కిళ్ళు ఆలాగున్నవని వ్రాయబడినవి. పురుషులకంటే స్త్రీలకు పువ్వులంటే మరింత ఇష్టము, అవసరము. స్త్రీలే పువ్వులు ఎక్కువుగా వాడుదురు. జపాను దేశము పువ్వులకు ప్రసిద్ధికెక్కిన పువ్వులయొక్క పరుపు కొద్దిగా పైకి ఉబికినట్లుగా నుండును. 2. మరియొక సంగతి ఏదనగా సుగంధ ద్రవ్యములు, ఉన్నత భాగములు రెండూ ఎత్తయిన వస్తువులే. ఇవి ఈ వచనములో ఉదహరింపబడినవి యేసుప్రభువు తన ముఖబింబమును కొద్దిగా కనబరచినను, సంఘమునకు గొప్ప సంతోషము కలుగును. తళుక్కుమని అంతర్థానమైననూ ప్రభువును నేను చూచితినని చెప్పుకొనును. ప్రభువు సంఘమునకు తన ముఖబింబమును రెండు విధములుగా బైలుపరచును.

1) ఉద్రేకము 2) పరిమళము. పువ్వులను కండ్లతో చూచినప్పుడు నేత్రోత్సవము కలుగును. సుగంధ ద్రవ్యములు చూచినప్పుడు అది కలుగదు గాని మనస్సునకు హాయిగా నుండును. విశ్వాసి ఆత్మీయమైన రమ్యమును చూచినప్పుడు నేత్రోత్సవము కలిగియుండును. మరియు ఆత్మలో ఉద్రేకము కలిగినప్పుడు మనస్సునకు ఆనందము కలుగును. విశ్వాసికి కంటికి కనబడు వాటివల్లను, ఆత్మలో అనుభవించువాటివల్లను సంతోషము కలుగును. విశ్వాసికి బహిరంగ ఆనందము అనగా పుష్పానందము అంతరంగ ఆనందమనగా సుగంధ ద్రవ్య ఆనందమును ప్రభువు కలిగించునని దీనిభావము. ఈ వాక్యము యొక్క భావము పుష్పములు ముద్దయునూ, సుగంధ ద్రవ్యములు ముద్దయు బియ్యపు రాసులంత గొప్పవికావు. అయిననూ అవి కలిగించు సంతోషము తక్కువ కాదని తెలుసుకొనవలయును. మనకు దూరముగానున్న పుష్పముల పరిమళము గాలివల్ల తెలియును. అట్లే క్రీస్తు ప్రభువులోని మహిమ మనకు పరిశుద్ధాత్మ మూలన తెలియగలదు. రెండు ఉన్నత స్థలములు కలవు. 1) పుష్పస్థానము 2) సుగంధ స్థానము. ఇవి ఉన్నతముగా ఉన్నందున అందరును గుర్తించునవైయున్నవి. ప్రభువు తన ముఖమును సంఘమునకు మరుగుచేయక కనబరచును అనే సంగతిని ఇక్కడ జ్ఞాపకము తెచ్చుకొనవలయును.

3. అతని పెదవులు పద్మములవంటివి:- (చిరునవ్వు) పెదవులు నోటికి సంబంధించినవే. గనుక మాటకు కూడా సంబంధించియున్నది. మాటలాడునని అర్థము. ప్రభువు సంఘముతో మాటలాడునని ఇక్కడ తెలియు చున్నది. గాని దానికంటే ముఖ్యమైనది మరియొకటి ఈ వాక్యములో గలదు. పద్మములనుగూర్చి

ఉదహరింపబడునారు మరియొకటని గ్రహింపవలయును. పద్మములు నీటిపుష్పములైయున్నవి. పుష్పములకు రంగులుండకమానవు. పరిమళముండక మానదు. పెదవులను గురించి తలంచినప్పుడు రంగును, పరిమళమును జ్ఞాపకమునకు వచ్చును. పెదవి రంగునకును, శరీరముయొక్క రంగునకును బేధాలుముండవచ్చును. అయితే ఒకరిని చూచిగాని, ఒకరి సంగతి వినిగాని సంతోషించునప్పుడు, చిరునవ్వు నవ్వుచుండగా పెదవులకు మరింత తేజసులు కనబడును. పైనుండాలు ప్రభువు తేరిచూచుచుండగా సంఘముయొక్క హృదయములో క్రీస్తుయొక్క విషయమై అభిమానము కనబడుచున్నది. అట్టి అభిమానమును చూచి ప్రభువు చిరునవ్వు నవ్వును. ప్రభువునుగూర్చి సంఘము శ్లాఘించునపుడుకూడ చిరునవ్వు నవ్వును, మరియు సంఘము ప్రభువు నిమిత్తము శ్రమపడుచు, సహించునపుడు కూడ ఆయన చిరునవ్వు నవ్వును ప్రభువైన యేసూ త్వరగా రమ్మని ప్రార్థించుచు గొప్ప ఆతురత కనబరచినపుడు కూడ ఆయన చిరునవ్వు నవ్వును. అట్టి చిరునవ్వు నవ్వు సమయములో సంఘము ఆయన ముఖమువైపు చూచి క్రీస్తుయొక్క పెదవులు పద్మములు వంటివి అని ఇతరులతో చెప్పుచున్నది. అనగా పుష్పములు రంగుగలవై యున్నవని చెప్పుచున్నది. ప్రభువు నీవైపుచూచి చిరునవ్వు నవ్వుచున్నారా? లేక ఆయాసపడుచున్నారా? అని విశ్వాసులందరికీ వేయవలసిన ప్రశ్నయై యున్నది. సంఘము ఆయన పెదవులను పద్మములకు పోల్చుటకు ఇదే కారణము. అంతేకాక జటామాంసివంటి పరిమళముగలవని జటామాంసి పరిమళమునకు ఆయన పెదవులు పోల్చబడలునవి. పెదవులు పరిమళమునకు పోల్చబడుట విడ్డూరముగానే ఉన్నది. ఇది అర్ధము చెప్పుటకు వీలులేని వాక్యము. పై పంక్తిలో పుష్పములు రంగునుగూర్చి ఉన్నది. గనుక దిగువ పంక్తిలో పుష్పమునకుండు మరియెక్కువలక్షణములు పేర్కొనుట సబబుగానే యున్నది. గాలివీచకపోయినప్పటికిని పుష్పములయొక్క అందము కనిపించక మానదు. అయితే గాలి వీచినగాని పుష్పముల పరిమళము తెలియదు. అట్లే పరిశుద్ధాత్మ అను ఆత్మీయగాలి విసిరితేనేగాని పరలోక సంబంధాలమైన క్రీస్తు పరిమళము మనవరకు వ్యాపించదు. పై పంక్తిలో ప్రత్యక్షత కలదు. క్రింది పంక్తిలో వ్యాపించుట అనగా ప్రకటనకలదు. జటామాంసి యొక్క పరిమళము పుష్పములు పేర్చినప్పటికిని పరిమాణముకంటే ఎక్కువగా నుండును. గనుక ఇది ఉదహరింపబడలునది.

ప్రార్థన:– ప్రియప్రభువా! పరిమళ పుష్పస్థానములైన నీ చెక్కిళ్ళను సుగంధాలవృక్షములు చేత శోభిల్లు నీ మోమును చూడగలస్థితిని గ్రహింపగల జ్ఞానమును దయచేయుము. పద్మములవంటి నీ పెదవులనుండాలు పలుకు పలుకులను వినగల స్థితిని ఆ పలుకుల నుండాలు జటామాంసివలె పరిమళించుచున్న పరిమళమును అందుకొని ఆనందింపగల అనుభవ స్థితిని దయచేయుమని వరుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"అతని కరములు తార్షీషు రత్నభూషితమైన స్వర్ణగోళమువలె ఉన్నవి. అతని కాయము నీలరత్న ఖచితమైన విచిత్రమగు దంతపు పనిగా కనబడుచున్నది." పరమ. 5:14.

ప్రార్థన:- ప్రియప్రభువా! పౌలునకు నీ స్వరము వినిపించి, నీ స్వరూపమునకు మార్చినట్లుగా మమ్మునుకూడా నీ స్వరూపమునకు మార్చుటకు మాతో మాటలాడుమని పెండ్లికుమారుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

అతని కరములు తర్షీషు రత్నభూషిత స్వర్ణ గోళమువలె నున్నవి:- ప్రభువుయొక్క చేతులు మెరుగురాయి పొదిగింపబడిన బంగారు ఉంగరమువలె నున్నవి. లోకములో ఏ కవీశ్వరుడును ఇట్లు వర్ణించడు. ఈ పోలిక బాగుండలేదు. ఆయన చేతులు 1) బంగారము 2) మెరుగు రాయికులది. 3) గుండ్రముగా నున్నది. ఉంగరమునకు పోల్చబడినది. ఇతర కవీశ్వరులు పోల్చినట్టు పోల్చిన యెడల ఇతరులతో సమానమైనదేగాని వేరుకాదు. ఇది విడ్డూరమైన పోలిక. గనుక ఇది మహాదాశ్చర్యకరమైన మాట. సొలొమోను గొప్ప జ్ఞాని. గనుక ఇట్లు పోల్చుటలో గొప్ప అర్థమున్నదనమాట. మనము ప్రభువు చేతులను ఉంగరమునకు పోల్చకముందు అవి ఎట్లున్నవో మన అనుభవములో ఎరిగి ఉండవలెయును. తరువాత పోల్చవలెయును. ఆయన చేతులు గుండ్రముగా ఉండే ఒక వస్తువునకు, మెరుగురాయికి పోల్చబడినవి. దీనినిబట్టి ఉంగరము దేనికో ఒకదానికి పోలికయై యుండును. ఈ అనుభవము ఎప్పుడో ఒకప్పుడు రాకడకు ముందు సంఘమునకు రావలెయును.

గుండ్రము:- పెండ్లికుమార్తె తయారైనప్పుడు ప్రభువువచ్చి చేతులు చాచి సంఘమును కౌగలించుకొనును. సొలొమోను రాజు ఈ సంగతిని తన విశ్వాసనేత్రముతో చూచి, జ్ఞాన నేత్రముతో గ్రహించియున్నాడు. శుద్ధియై పోయిన సంఘము యెహోవాను గూర్చిన జ్ఞానమును సంపాదించుకొందుము. రండను వాక్యము చదివినందున జ్ఞానము వృద్ధియగును. వాక్యము నేర్చుకొన్నందున విశ్వాసము వృద్ధియగును. (నేత్రములు) వీనిలో ఎక్కడైనను కళంకముంటే వాక్యమువల్ల శుద్ధియైపోవును. తప్పిపోయిన కుమారుని తండ్రి కౌగలించుకొన్నట్లు మనలను ఆయన కౌగలించుకొనును. ఇది సంపూర్ణస్థితియందే. ఇదే పరమగీతములో కనబడుచున్నది. తప్పిపోయిన కుమారుడు మారు మనసు పొందినపుడు విశ్వాసి అయినాడు. శుద్ధి అయినాడు (మత్తయి 11:28). బంగారము విలువగలది. మెరిసేది అందరికీ ప్రియమైనది. బంగారము దాచుకొందురు గాని ఎక్కడబడితే అక్కడ పడవేయరు ఎవరు మారుమనసు పొందియున్నారో వారికే యేసుప్రభువుయొక్క చేతులు గుండ్రముగా నున్నవను అనుభవము వచ్చును.

2. బంగారము:- (యోబు. 12:10 కీర్తన. 19:1). సమస్తమును గూర్చినది (బంగారము) ఆయన ఆకాశమునందు సూర్యచంద్ర నక్షత్రములను కలుగచేసెను.

ఆయన చేసినపని నా నిమిత్తమై (పనిముద్దా? పాటముద్దా? అని సామెతగాుదు) ఆయనపని బంగారము ఆయనచేయి బంగారము ఆయన చేతుాు కుష్టరోగిని ముట్టెను. పేతురు అత్తను చేయిపట్టి లేవనెత్తెను ఆశీర్వదించెను. విదవరాలి కుమారుని పాడెాముట్టెను. చిన్నపిల్లాును చేతులెత్తి ఆశీర్వదించెను. ఈ పనుాన్నిటిని చేసినప్పుడు ఆయన చేతుాు బంగారమువలె ప్రకాశించెను. ప్రతివిశ్వాసి ఆయన చేతుానుగూర్చి ఇట్లు సాక్ష్యమిచ్చును.

యేసుప్రబాువు చేయు కార్యముాు రెండు విధాముాు. 1. దైవకార్యము 2. కృపాకార్యము. 1) సూర్య, చంద్ర నక్షత్రముాను కాుగజేయుట (దైవకార్యము) ఆయన ఇక్కడ తండ్రాుగా నుండును. 2) మనిషికి మారుమనసూ విశ్వాసము, జ్ఞానము, బాక్తి మార్గములో నడువగాు శక్తినిచ్చుట (ఇది కృపాకార్యము) కృపాకార్యములో ఆయన రక్షకుడుగా నుండును. ఆయన ఈ కార్యముాను చేసినందున ఆయన చేతుాు బంగారమని సంఘము ప్రబాువును మెచ్చుకొనుచున్నది. సంఘము ప్రబాువునకు ఏమి చేయవలెను? 1) సాక్ష్యమియ్యవలెను 2) అనుబావమును పొందవాుయును 3) కృతజ్ఞత కలిగి ఉండవాుయును.

3. మెుగురాయి:- తర్షీషు రత్నపుటుంగరము స్వయముగా ప్రబాువునకుకాుదు. ఆ ఉంగరమును సంఘము స్వయముగా ప్రబాువునకు పెట్టింది. ఉంగరము పరలోకములోనిది. మెుగురాయి బాూలోకములోనిది బాూలోకములోనున్న రత్నముాన్నిటిలో తర్షీషు రత్నము విుువైనది. తర్షీషు రత్నమనగా బాూలోకములోనిదని తెలియుచున్నది. ప్రబాువు బాూలోకమునకు రాకముందు సంఘము కృతజ్ఞత అను రాయి ప్రబాువునకు పెట్టును. అది పెట్టుకొని ప్రబాువు బాూలోకములోనికి వచ్చును. సంఘము పెట్టిన రాయిని గూర్చి ప్రబాువు పరలోకములో చెప్పుకొనును. ప్రబాువునుగూర్చి సంఘమునకు కలిగిన అనుబావమంతయు మెుగు రాయివంటిది. ప్రబాువు మేఘములోనికి వచ్చినప్పుడు ఆయన సంఘమును కౌగలించుకొనును. మనము మేఘము లోనికి వెళ్ళకపూర్వము మన చేతుాుపని ఆయునకు సమర్పింపవలెను. 1) అనుబావము కలిగినవారు 2) కృతజ్ఞత కలిగినవారు. 3) సాక్ష్యమిచ్చువారు. వీరే సజీవుాుగాను, మృతుాుగాను, ఎత్తబడుదురు. 1) తప్పిపోయిన కుమారుని తండ్రాు ఇంటిలోనుండాు బయటికి వచ్చెను. అట్లే ప్రబాువు పరలోకము నుండాు మేఘములోనికి వచ్చును. 2) కౌగలించుకొనును. 3) నూతన యెరూషలేములోనికి తీసికొనివెళ్ళును. తప్పిపోయిన కుమారుడు వచ్చినప్పుడు తండ్రాు తన మనసూలో ఇట్లు అనుకొని ఉండవచ్చును. ఎంతదూరము నుండాు వచ్చినాడో, ఎన్నాళ్ళకు వచ్చినాడో అనుకొనును. ఎంతదూరమునుండాు వచ్చినదనగా తప్పిపోయిన కుమారుడు పాపదాస్యముగాు దుస్థితిలోనుండాు తండ్రాు కౌగిలిలోనికి వచ్చి శుద్ధియై తండ్రాుకి కలిగిన సమస్త స్వాస్థ్యములోనికి వచ్చివేసినట్లు పెండ్లాుకుమార్తె కూడ పాపపు దుస్థితి గాు పాపదాస్యము అను ఈ బాూలోకమునుండాు వరుడైన క్రీస్తుప్రబాువు

సంపాదించిన సమస్త స్వాస్థ్యము గల పరలోకపు నూతన యెరూషలేములోనికి వచ్చివేసినది. 1) ప్రియుని వంటి పరిశుద్ధ ప్రవర్తన. 2) ప్రియునివంటి ప్రార్థన. 3) ప్రియునివంటి సాక్ష్యము. 4) ప్రియునివంటి ప్రేమయు 5) ప్రియునివంటి కృతజ్ఞత. 6) ప్రియుని వంటి సేవ. 7) ప్రియునివంటి శ్రమ. కలిగి ప్రియునియొక్క పరిపూర్ణ రూపము సంపాదించుకొన్నదని తెలియజేయును.

కాయము:- ఉదరము ఇది దంతపు పనిగా నున్నది. దంతపు పని అనగా విలువగలది అని అర్థము. సాధారణముగా దంతపుపనిని గూర్చి మాట్లాడునప్పుడు ఇది నగిషీపని చిత్రమైనపని అని మాట్లాడుకొందురు. విశాఖపట్టణము దంతపుపనికి ప్రసిద్ధి చెందినది. భాగ్యవంతులు అక్కడనుండి దంతపు వస్తువులు తెప్పించుకొందురు. కొందరి మేడలలోను, కొందరి గదులలోను వస్తువులు దంతపుపని గలిగినవిగా నుండును. అట్లే ప్రభువు యొక్క కాయము దంతమునకున్న లక్షణములు కలదని గ్రహించు కొనవలయును. కాయము అనగా ఇక్కడ ఉదరము అని అర్థము. (అది అసలు భాషలో ఉదరమనే ఉన్నది) ఏదైన ఒక జాలిగల సంగతి విన్నప్పుడు ఏమందుము? కడుపు తరుగుకొనిపోయినది అని అందుముగదా? నిజముగా ఉదరమనే నా దీని అర్థము హృదయమునందు జాలి కలిగినప్పుడు శరీరమంతయు పులకించును. అందుచేతనే కాయమని చెప్పబడలనది. ప్రేగులు తరుగుకొని పోయినవనగానేమి? జాలి కలిగినది అని అర్థము. ప్రభువునకు సంఘము యెడల జాలిగల హృదయమున్నదని వర్ణించుటకు కాయమని ఉపయోగింపబడలనది. హృదయమనునది మనిషియొక్క అంతర్భాగమున నున్నవాటిలో ముఖ్యమైనది. దానిని మనిషిలోనుండి తీసివేసిన యెడల నేత్రములువల్లను, ఏమి ప్రయోజనము? హృదయమే ముఖ్యమైనది. హృదయమునుబట్టియే తక్కిన భాగములకు విలువకలదు. పైన ఉన్న భాగములగు నేత్రములు, ముఖబింబము, చేతులు, పెదవులు అనువాటి వర్ణన తరువాత వ్రాసిన భాగము హృదయమే! హృదయమను భాగములో శరీరముయొక్క సమస్త భాగములపని ఇమిడి యున్నది. ఇది సరిగానున్న యెడల అంతయు సరిగానుండును. దీనినిబట్టి అన్నిభాగములకు విలువకలదు. పైకి కనబడు శరీరమునుగూర్చి మనము మాట్లాడునప్పుడు అన్ని భాగములకు ఉపమానములుగా నున్న అంతరార్థములకు వెళ్ళినదే కదా! కన్ను అనగా కన్నుకాదు చెయ్యి అనగా చెయ్యికాదు అని మాట్లాడుకొన్నాము కదా ఒక అర్థములో. అంతర్భాగము, ఇది మరియొక అర్థములో ఉపమానము అని వాక్యమునుబట్టి గ్రహించుకొనవలెను. దీనంతటికిని క్లుప్త వివరము ఏమనగా సంఘమునెడల ప్రభువునకు గలజాలి గట్టిది. అనగా మారనిది విలువైనది. అనగా మెచ్చుకొనదగినది. ఎందుకా! ఇంత జాలి! అని అనుకొనదగినది.

నీలరత్న ఖచితమైనది. అనగా ఒకచోట దాగియుండనిది ప్రకాశించునది. అందరికి కనబడునది. మరియు ఎల్లప్పుడు ఒకేచోట ఉండునది. అనగా మాటలలో

జాలిగాను, చూపులో దయారసము గుదిగాను, చేతులో దీవెనగుదిగా నుండు హృదయములో మాత్రము కఠినముగా నుండునదని అర్థము. ఒక్కొక్క స్థలములో ఒక్కొక్కరీతిగా ఉండునదని అర్థముగదా! జాలి అనునది పెదవులమీదనేగాని హృదయములో చెకుముకిరాతివలె నుండకూడదు. నీలము అనునది హృదయములో ఒకవిధముగను, మాటలో ఇంకొక విధముగను ప్రకాశించునది కాదు. ప్రభువుయొక్క జాలి ఇట్లున్నది. ఈ వాక్యములో మనము ప్రేమను జ్ఞాపకము చేసికొనుటలేదు. జాలిని జ్ఞాపకము చేయుచున్నాము.

ప్రభువు ఆలస్యము చేయుచున్నారు. నేను ఇంకెన్నాళ్ళు కనిపెట్టవలెను? అని సంఘము అనుకొనుచున్నందువల్ల ప్రభువు జాలిపడు చున్నారు. అందుచేతనే ఆయన కాయము జాలిగలది. అనుకొనుచున్నాము దూరమునుబట్టియు, ఆలశ్యమునుబట్టియు, జాలిపడవలసిన విధులగుదు. ఈ వచనమునందు హృదయమను అర్థమును భావించుకొనవలయును. దంతపు పని అనగా దంతముతో కప్పబడలనది. అనగా ఒక వస్తువులోహము అమరియున్నప్పుడు పైకప్పు దంతపు పనిగా నున్నది కదులనిది. పాడు చేయబడనిది. కాపుదలలో నున్నదని అర్థము. బెదరని నిత్యమగు ~లక్షణమునకు ముంగుర్తుగా నున్నది.

ప్రార్థన:- మహిమ రూపుడవైన ప్రభువా! నీవలెనే జీవించుటకును, నీవలెనే బోధించుటకును, నీవలెనే ప్రార్థించి స్తుతించుటకును, నీవలెనే ప్రేమించుటకును, నీవలెనే క్షమించుటకును, నీవలెనే సహించుటకును, నీవలెనే జయించుటకు నీవలెనే దీవించుటకును, నీవలెనే కృతజ్ఞత కలిగి యుండుటకును, మమ్మును సిద్ధపరచుమని దీనస్వరూపుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"అతని కాళ్ళు మేలిమి బంగారు మట్లయందు నిలిపిన చలువరాతి స్తంభములవలె నున్నవి. అతని వైఖరి లెబానోను పర్వతతుల్యము అది దేవదారు వృక్షములంత ప్రసిద్ధము." పరమ. 5:15.

ప్రార్థన:- నీ మాటవల్ల పేతురును సముద్ర అలలపై నడిపించిన ప్రభువా! మేమును ఈ లోకములోని శ్రమలపై నడచి నీ మహిమ మేఘములో చేరుటకు మాతో మాటలాడుమని అద్భుతకరుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఇది ప్రభువుయొక్క పాదముల వర్ణన. ఇచ్చట కాళ్ళు స్తంభములకు పోల్చబడలనవి. స్తంభములను మాటకు అర్థమేమి? వేటిమీద మంటపములు ఉండునో అవే స్తంభములు. స్తంభములు పడిపోయిన అంతయు పడిపోయినట్లే ప్రభువు యొక్క పాదములు ఎందుకు స్తంభములకు పోల్చబడలనవి? ప్రసంగి. 5:1లో ఏమున్నదో తెలియునా? నీవు దేవాలయమునకు వెళ్ళునప్పుడు నీ కాలుచూచుకొనుము. కాలు అనుమాట ప్రవర్తన

అని తెలుగు బైబిలులో తర్జుమా చేయబడెనది. ఇదే నిజమైన అర్థము. కాలు అనగా నడక. అనగా ప్రవర్తన. పై వాక్యములో ప్రభువుయొక్క నేత్రములు మొదలుగునవి వర్ణించబడెనవి. ఇక్కడ పాదములు వర్ణించబడియున్నవి. మంచిచూపు చూచినను నడక అనగా ప్రవర్తన సరిగా లేకపోతే అంతయు సున్న అందుచేత కాళ్ళు వర్ణింపబడెనవి. యేసుప్రభువు ఎన్నో విషయములలో గొప్పవాడై యున్నను, ప్రవర్తనలో గొప్పవాడైయుండకపోతే వరుడై యుండనేరడు. ఒక పెద్దమనిషి ఒక యౌవనస్తుని చూచి ఫలాన కన్యకను నీవు వివాహమాడుట మంచిదని నా సూహాయైయున్నదని చెప్పెను. ఆ యౌవనస్థుడు ఒక బల్లమీద ఒక సున్న పెట్టెను. ఆమె సౌందర్యవంతురాలని చెప్పగా మరియొక సున్న చుట్టెను. ఈ సున్న చుట్టకముందు ఒక గీతగీచియుంచెను. చివరకు ఆమె గుణవతి అని చెప్పెను. అప్పుడు ఆయన ఆ ఒకటి తీసికొనివచ్చి ఆ సున్నలకు ఎడమచేతివైపున నుంచెను. ఇది మీరు మొదటే చెప్పినట్లయితే ఇది నేను మొదటే వ్రాసియుందును. అప్పుడది వెయ్యియగును (1000) ఆ సున్నలకు విలువ వచ్చియుండును. ఒకటిని కుడా ప్రక్కను వ్రాసిన లాభము లేదు. (విలువలేదు) అట్లే ఎన్ని మంచి కళలున్నప్పటికిని సద్గుణమను కళలేనిదే నిష్ప్రయోజనము.

క్రీస్తు ప్రభువు ఒక్కడే:- రక్షకుడు అని ఋజువు పరచేపని విశ్వాసులకు తప్పనిదైయున్నది (ప॥గీ॥ 5:9). వేరు ప్రియునికన్న నీ ప్రియుని విశేషమేమి? అను ప్రశ్నవంటి ప్రశ్న క్రైస్తవులకు వేయబడియున్నది. తక్కిన అవతారపురుషులకంటె తక్కిన మహోపకారములకంటె క్రీస్తుప్రభువు దేనిలో ఎక్కువ? అను ప్రశ్న క్రైస్తవులకు వేయబడియున్నది. దానికి జవాబు (ప॥గీ॥ 5:10-16) వరకు నున్నది. ఈ 5:10-16ను బట్టియే నాలుగు సువార్తలలోని చరిత్రను ఎత్తికొని బైబిలు విద్యార్థులు ఋజువు పరచవలసియున్నది. ఆయన వర్ణన వేరు. ఆయన పాటవేరు, ఆయన హృదయము వేరు. ఆయన ప్రవర్తన, అంతయువేరే అని 5:10-16 వరకు ఉన్నది. సంగతంతయు ఋజువు చేయగలవారే బైబిలు పండితులు అనబడుదురు. కాళ్ళు స్తంభములకు పోల్చుటలో ఒక విశేషమున్నది. శరీరమంతయు కాళ్ళమీదనే ఆధారపడి యున్నది. కాళ్ళలో సత్తువలేనప్పుడు కాళ్ళతోపాటు శరీరమంతయు చతికిలపడవలసినదే. ప్రయోజనములేదు. పేతురు, యోహాను, యాకోబు అనువారు సంఘమునకు స్తంభములని చెప్పబడిరి. వీరు ప్రభువు వెళ్ళిపోయిన తరువాత ప్రవేశకాలములో సంఘమునకు స్తంభములుగానుండిరి (గలతీ. 2:9). చదువరీ! నీవు సంఘములో ఏ విషయములో స్తంభముగానున్నావు? ఇది ఎప్పుడైనా ఆలోచించినావా? ఇప్పుడైనా ఆలోచించి నీలోనున్న ఆత్మశక్తిని బట్టి త్వరలో ఒక స్తంభముగా ఏర్పడుము. ఎన్ని శ్రమలు, తుఫానులు వచ్చినను పడకుండా ఉండే స్తంభముగా ఉండుము. జయించువారిని దేవమందిరమునకు స్తంభములుగా నిలిపెదనని

ప్రభావు చెప్పినమాట జ్ఞాపకముంచుకొనండాు (ప్రక. 3:12) మనము భూమిమీదనున్న సంఘములో ముఖ్యస్తంభాలుగా నున్నయెడల పరలోకమందును ఉందుము. క్రైస్తవ సంఘము సత్యమునకు స్తంభమును ఆధారమునైయున్నది. (1తిమోతి 3:15)లోని సంగతి ఆలోచించుడాు. స్తంభములో సత్తువలేని యెడల సమస్తమును పడిపోవును. కాళ్ళలో సత్తువలేని యెడల మనుష్యులు పడిపోవుదురు. ప్రవర్తనలో సరిలేనియెడల జీవితములో పడిపోవుదురు. ఆ మధ్య బర్మా నుండి యుద్ధభీతితో పారిపోయి వచ్చిన స్త్రీలు కొందరు అసాయం కొండలు ఎక్కలేక తమ బిడ్డలను మోయలేక ఆ కొండలమీదనే పారవేయగా ఆ పిల్లలు క్రిందికి దొర్లి చనిపోయిరి. కాళ్ళలో సత్తువలేక బిడ్డలను పారవేయవలసి వచ్చెను. గనుక ప్రవర్తన సరిలేనియెడల మనకున్న సమస్తమును పారవేయవలసి వచ్చును. గనుక ప్రవర్తన అన్నిటికంటె ముఖ్యము. బంగారము, చులువరాయి ప్రవర్తన పైకికూడ అవసరము.

అతని వైఖరి లెబానోను పర్వత తుల్యము అది దేవదారు వృక్షములంత ప్రసిద్ధము:– పెండ్లికుమార్తె ఆయన అవయవములను ఒక్కొక్కటి వర్ణించి చివరిగా ఆయన వైఖరిని వర్ణించుచున్నది. ప్రభావును గూర్చిన వర్ణనలన్నియు వాక్యము వినుటవల్లను, సబోధలు నేర్చుకొన్నందునను, అనుభవమువల్లను, విశ్వాసులు తెలిసికొన్నారు. లెబానోను పర్వతము ఎత్తైనది. లెబానోను కొండలమీద నిత్యము మంచు ఉండును. గనుక అవి తెల్లగా కనబడును. అందుచేత వాటికాపేరు వచ్చినది. లోకములో అనేకమంది రక్షకులనబడువారున్నారు. వారందరిలో ఈయన పొడుగుగా నున్నాడు. మిక్కిలి ఎత్తైనవాడు. ఎవ్వరికీ లేని సద్గుణములు ఈయనకున్నవి. లోకములో మనము మెచ్చుకొనదగిన వారిలో మంచిలక్షణములు ఏవో నాలుగో ఐదో ఉండును. వాటికంటె మంచి గుణములు ఈయనలో ఎన్నో గలవు. ఈయన చరిత్ర అందరి చరిత్రకంటె గొప్పది. కొండవలె ఆయన స్థిరమైన వాడు. కదల్చబడని వాడు. కొండ అన్ని విధములైన దెబ్బలకు తాళుకొనును. ఏ ఆజ్ఞకు సంబంధించిన పాపినైనను ఆయన దగ్గరకురాగా చేర్చుకొనును గాని త్రోసివేయడు. ఆయన పనిలో ఆయన స్థిరుడైయున్నాడు. దేవదారుచెట్టు తిన్నగా నుండును. దీనినే ఠీవి అందురు. 2) నున్నగా ఉండును. రాజనగరులలో ఉండదగినది.

ఠీవికి కారణము:– ఆరోగ్యము, ఉద్యోగము, ధనము, మొదలుగునవి కాని ముఖ్యముగా యధార్థమే దీనికి కారణము. లోకసంబంధమైన ఠీవి. దైవ సంబంధమైన ఠీవి దేవుడు దేవుడుగా నున్నప్పుడు మనము వర్ణించకూడదు. మనవర్ణన చాలదు గాని దేవుడు మనిషియై యున్నప్పుడు కూడ అవే గుణములు కలవాడై యున్నాడు. గనుక ఇప్పుడు వర్ణించవలెను. నాలో పాపమున్నదని మీలో ఎవరు స్థాపించగలరు? ఇది ప్రభావుయొక్క రాజఠీవియై యున్నది. ఈ మాట ఆయన నెరిగిన వారియొద్ద అనెను. ఒకరును మాటలాడలేదు. లెబానోను పర్వతము వలెను దేవదారు వృక్షమువలెను ఆయన స్థిరమైనవాడు. ఎత్తైనవాడునైయుండెను. ప్రభావుయొక్క కీర్తి అంతట వ్యాపించెను.

ఇప్పుడు ప్రపంచమంతటా ఎన్నో దేశములైయున్నవి. ఆయా దేశములు యందంతట ప్రభువుయొక్క చరిత్ర బోధింపబడుచున్నది. ఈ రీతిగా ఆయన చరిత్ర ప్రసిద్ధికెక్కెను. యేసుప్రభువు ఠీవిగా నుండెను. స్థిరముగా నుండెను. ఆయనలక్షణములు సంఘములో కనబడవలెను. ఆయన సత్ప్రవర్తన సంఘమునకు కలిగిన తరువాత సంఘములోకూడ నాలో పాపమున్నదని ఎవరు నిరూపించగలరు? అని అనవచ్చును. ఈ ఠీవి చివరకు స్థిరమైపోవును.

"అతని నోరు అతిమధురము. అతడు అతి కాంక్షణీయుడు యెరూషలేము కుమార్తెలారా! ఇతడే నా ప్రియుడు ఇతడే నా స్నేహితుడు." పరమ. 5:16.

ప్రార్థన:- నాకిష్టమే నీవు శుద్ధుడవు కమ్మని పలికి కుష్టురోగిని శుద్ధిచేసిన ప్రభువా! మేమును పరిపూర్ణ పరిశుద్ధులమగుటకు మాతో మాటలాడుమని పరిశుద్ధుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

అతని నోరు మధురము:- ఈ వాక్యములోని అభిప్రాయము ముందు వాక్యములో ఒక విధముగా వచ్చియున్నది. నోటి ముద్దులతో అతడు నన్ను ముద్దుపెట్టుకొనునుగాక! రెండు వాక్యములలోని సంగతి ఇక్కడ జ్ఞాపకమునకు వచ్చుచున్నది. వీటిని గురించిన సంగతి వచ్చినప్పుడెల్లా అతి సమీప సహవాసమని అర్థము చేసికొనవలెను. ఇది మిక్కిలి గొప్ప ప్రేమను చూపించు వాక్యమైయున్నది. ఇక్కడ పెండ్లికుమార్తె పెండ్లికుమారునిచూచి అతి మధురమని వర్ణించుచున్నది. అతి మధురమనగా అతిప్రేమ అని అర్థము. ఆయన మాటలు ముద్దుమాటలు. ప్రేమ మాటలైయున్నవి. పిల్లలు ముద్దుగా మాటలాడునప్పుడు తల్లులు ఆ మాటలు విని ముచ్చటపడి ముద్దు పెట్టుకొందురు గదా! తల్లులకు పిల్లలు ఎప్పుడు ముద్దుగా నుందురో చెప్పుకొనండి? నంగి నంగి మాటలాడునప్పుడే ప్రభువుయొక్క మాటలు పాతనిబంధన భక్తులు అనుభవించేయున్నారు. దేవుడు పలికిన మాటలే పాత నిబంధన భక్తులు ప్రజలకు వినిపించియున్నారు. అవి విని ప్రజలు సంతోషించి యున్నారు. అట్టిది తెలుగులో ఒకమాట ఉన్నది. ఏదనగా అతని మాటలు తియ్యని మాటలు. మాటలు తియ్యగా నుండవుగాని వినసొంపుగా నుండుటనుబట్టి అలాగందుము. దుఃఖములో ఆదరణ మాటలు, కష్టస్థితిలో నిర్భయపు మాటలు, ఆనందస్థితిలో ప్రేరేపణ వాక్యములు దేవుడు తన ప్రవక్తల ద్వారా వినిపించుట పాతనిబంధన భక్తులు అనుభవమైయున్నది. ఇది మన అనుభవముకూడ అయి ఉన్నది. ఒక మనుష్యుడు ఒక స్నేహితుని చాటున ఉండి మాటలాడగా రూపము కనబడకపోయినను ఫలాన మనిషి మాటలాడుచున్నాడని తెలిసికొందుము. ప్రభువు మనతో మాటలాడునప్పుడు అట్లేయుండును. ఆ విశ్వాసికి బహు మధురముగా నుండును. ఓ విశ్వాసీ నీకెప్పుడైనా అట్టి అనుభవము కలిగినదా? ఈ వాక్యమునకుగల రెండు అర్థములు వివరము

ఇదివరకే చెప్పబడుయున్నది. మొదటిది అతి సామీప్య సహవాసము, రెండవది ఆనందకరమైన హుకు విశ్వాసియైన తరువాత ప్రభువుయొక్క మాట వినకుండునా? గొర్రెపిల్లయైన తరువాత గొల్లవాని స్వరము వినకుండునా? గుర్తుపట్టక పోవునా? నా గొర్రెలు నా శబ్దము వినును అని వ్రాయబడలేదా? పెండ్లికుమార్తె పెండ్లికుమారుని స్వరము వినకుండునా?

అతడు అతి కాంక్షణీయుడు:- నా కోరికలన్నియు తీర్చగలవాడు. అనగా నేను కోరుకొనదగినవాడు అని అర్థము. అనగా నేను ఏమి కోరుకొందునో అదినాకు ఇవ్వగల సమర్థుడు. నా కోరికలకు సంతుష్టి అనుగ్రహించువాడు. లోకములోని కన్యక నేను కోరుకొనుచున్న నగలన్నియు మీ అబ్బాయి నా కొరకు చేయించిన సమ్మతించెదనని, కోరుకొనుచున్నానని కబురు పంపును. అతడు అన్నియు చేయించగలడని తిరిగి కబురు పంపవలెనని అతికాంక్షణీయురాలై యుండును. మరియు నీవు కోరిన వాటికంటె ఎక్కువ నగలు చేయించగలను అని అతడు కబురు పంపిన యెడల అతి కాంక్షణీయుడైయుండును. ప్రభువు కూడ సంఘముయొక్క కోరికలు తీర్చువాడైయున్నాడు. సంఘము ఎరుగని బహుమానములు కూడా ఇచ్చువాడైయున్నాడు. ఎరుగనివి అనుభవింతుము త్వరలో అక్కడకి వెళ్ళుదుము గదా! దర్శనవరము గలవారు ఇట్టి అనుభవము పొందగలరు.

యెరూషలేము కుమార్తెలారా:- ఈ మాటకు అర్థమేమి? నా ప్రభువు యెరూషలేము గుడిలో బోధించినను, పట్టణపు ఇండ్లలో బస చేసినను, పుర వీధులలో సంచరించినను ఆయన ఎటువంటివాడో నీకు తెలియనే తెలియదు. నాకు అనుభవము వలన తెలిసినది. అందువలననే ఆయన నోరు అతి మధురమను మాటలు అనగలుగుచున్నాను. మీరు పరిశుద్ధ పట్టణమగు యెరూషలేములో జన్మించిన నివాసులు అయినప్పటికిని ఆయనను గూర్చి ఉన్నదంతయు మీరు తెలిసికొనలేరు అని వారిని గేలి చేయుటకు యెరూషలేము కుమార్తెలారా అని సంబోధించినది. గేలి అనగా అపహాస్యము కాదు. వారికి కూడా ఇటువంటివాడని బోధించుచున్నది. యెహోవా ఉత్తముడని కీర్తనల గ్రంథములో నున్నది. అనేకులు బాహ్య సంఘములో నుండి ప్రభువునుగూర్చి అనేక సంగతులు విన్నప్పటికిని యెరూషలేము కుమార్తెల అనుభవము వారికిలేదు. నీ ప్రియుని విశేషమేమని అడుగువారైయున్నారు.

ఇతడే నా ప్రియుడు:- పైన చెప్పబడిన గుణలక్షణములను బట్టి ఆయనయందు నాకు ప్రేమ కలిగెను. ఇది బహిరంగమైన సంగతికాదు. అంతరంగమైన సంగతియైయున్నది. అనగా ప్రభువునందు విశ్వాసులకు కలుగు ప్రేమ బయటికి కనబడక పోవచ్చును. లోపల మాత్రమే ఉండును. బయటికి చెప్పుకొనరు (బిడియము). ఇంత అంతరంగ భక్తి. ఇది చాలా గొప్పది. ప్రభువువల్ల లేక ప్రభువునుబట్టి విశ్వాసికి కొన్ని కష్టములు వచ్చినను, విశ్వాసి ప్రభువునందు తనకుగల ప్రేమను పోగొట్టుకొనడు. పెండ్లికాక పూర్వము పెండ్లికుమారునివల్ల పెండ్లికుమార్తెకు కొన్ని కష్టములు వచ్చినను

ఆమెకు పెండ్లికుమారునిపై నిజమైన ప్రేమ కలిగియున్నయెడల అది ఎంతమాత్రముపోదు. అదే నిజమైన ప్రేమ. ఇదే సంసారమును నిలువబెట్టు ప్రేమయైయున్నది.

ఇతడే నా స్నేహితుడు:- ఎందరు ఎన్ని మాటలు అన్నను ప్రభువును గూర్చి వ్యతిరేకమైన మాటలు ఎన్ని పలికినను విశ్వాసికి ప్రభువుమీదనున్న ప్రేమపోదు. అందుచేతనే సంఘమునకు పెండ్లికుమార్తె అను పేరు వచ్చినది. ఇతడే నా ప్రియుడు. నా స్నేహితుడు అనుమాట ప్రియురాలి అంతరంగ భక్తిని తెలియజేయుచున్నది. అయితే స్నేహితుడు (బిరుదు) అనుమాటనుబట్టి ఆమెయొక్క ప్రేమ బహిరంగముగా కనబడుచున్నది (బిరదు). ప్రియుడను మాటలో ఒకగొప్ప బేధమున్నది వినండి. ఒక కన్యక ఒకే యౌవ్వనుని ఎందుకు ప్రేమించెను? అతని గుణలక్షణములు. వైఖరి బాగున్నందువలననే ప్రేమించి పెండ్లిచేసికొన్నది. పెండ్లిచేసికొన్న తరువాత అతనిలో బేధము కనబడుచున్నది. అందరు ఆయన మంచివాడని అనుచున్నారు. భార్య మాత్రము అనుటలేదు. ఎందుచేతననగా సంసారములో ఏదో లోటు కనబడుచున్నది. కొన్ని విషయములలో భర్త భార్యతో ఏకీభవించుటలేదు. ఇది గొప్ప లోపము. కాబట్టి అతడు ప్రియుడే కాని స్నేహితుడుకాడు. కొన్నిటిలో సమ్మతించనంత మాత్రమున ప్రియుడు కాకపోలేదు. కాని స్నేహితుడు మాత్రముకాదు. సాధారణముగా స్నేహితుడనుమాట స్త్రీలు వాడరు. స్నేహితుడనగా సహాయము చేయువాడు. ఒక మనిషి సహాయము చేయనప్పుడు అంతడెంత మంచివాడైతేనేమి? (స్నేహితుడేకాడు) సహాయము చేయనప్పుడు ఎంత బంధువైతే మాత్రము ఏమి లాభము? సహాయము చేయు స్నేహితుడే గొప్ప యేసుప్రభువు ప్రాణము ధారపోయుటనుబట్టి తన స్నేహమును పూర్తిగా కనబరచినారు. సంఘము ప్రభువునకు స్నేహితుడని బిరుదునిచ్చుచున్నది. ప్రభువు అనేకమంచి లక్షణములు కలిగిన వాడగుటచేత నా ప్రియుడై యున్నాడు. మరియు ఆ లక్షణములకు తగినట్టుగా ఆయన నాకు అన్ని విధములా తోడ్పడువాడైయున్నాడు. గనుక ఆయన నా స్నేహితుడైయున్నాడు. సద్గుణములు గలవాడైనప్పటికిని సహాయము చేయని యెడల ఆయన సద్గుణములవల్ల ప్రయోజనమేమి? సహాయముచేసిన సద్గుణములకు తగినట్టు స్నేహితుడైయుండును. గనుకనే ప్రభువు నా ప్రభువు నా ప్రియుడు. నా స్నేహితుడైయున్నారని వధువు పలుకుచున్నది.

ప్రార్థన:- అతి మధుర వాక్కులు ప్రియప్రభువా! దైవత్వము గలనీవు మానవత్వములోనికి వచ్చి మమ్మును దైవ స్వరూపములు వారినిగా మార్చి నీకు కలిగిన సమస్తమును ఇచ్చి ప్రియురాలినిగా చేసికొన్న నీకు స్తోత్రము. నీవు మాకెట్లు ప్రియుడవో, మాకెట్లు స్నేహితుడవో, మేము గుర్తించి, నీయందు జీవించునట్లు కృపదయచేయుమని అతికాంక్షణీయుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

6వ అధ్యాయము

పరమగీతము చదువునప్పుడు శుద్ధియైన సంఘముతో ప్రభువు సంభాషించుచున్నట్లు ఇందు చూడగలము. బైబిలులోని ఇతర పుస్తకములు చదువుచున్నప్పుడు పాపస్థితి, పరిశుద్ధస్థితి, జ్ఞాపకమునకు వచ్చునుగాని, ఈ గ్రంథము పరిశుద్ధ స్థితిని చూపును. 4వ అధ్యాయములో సంఘమునకు పరిశుద్ధస్థితి కనబడుచున్నది. 5వ అధ్యాయములో కళంకము అనగా ప్రభువు సంఘమునకు కనబడకుండ వెళ్ళిపోయినందున కనబడలేదు అనే ఆలాపన సంఘమునకు కలదు. ఇది పాపకళంకము కాదుగాని ప్రియునిపై గల ఆలాపన 6వ అధ్యాయములో పరిశుద్ధస్థితి. 4వ అధ్యాయములో సంఘముయొక్క సుగుణములు సంగతి కేవలము సంఘమునకు సంబంధించినట్లు చెప్పబడినది. అయితే 6వ అధ్యాయములో ప్రభువునకు సంబంధించినట్లు చెప్పబడినది. 4వ అధ్యాయములోని గుణములు 1) ప్రభువువల్ల అనుగ్రహింపబడినవి. 2) అన్ని ఆమెలోనున్నవే అవి ప్రభువుయొక్క ఆస్తిగా నున్నవి. అవి ఎంత సంఘ ఆస్థియైనను కేవలము యేసుప్రభువు స్వీకరించిన ఆస్తియైయున్నది. పెండ్లికాకముందు వధూవరులు నావి అందురు. పెండ్లియైన తరువాత మనవి అందురు. 6వ అధ్యాయములో నా అనిగాని, మన అనిగాని కనబడదు. గాని నా పావురము ఒక్కతే అను మాటలో వధువు వరునియొక్క ఆస్తి అయిపోయినట్లు కనబడుచున్నది. 6వ అధ్యాయములో ఉన్న ఈ గుణములన్నియు పెండ్లి కుమార్తెకు ఉపయోగకరముగా నున్నట్లు కనబడుచున్నవి.

"స్త్రీలలో అతిలోక సుందరివగుదానా, నీ ప్రియుడు ఎక్కడికి పోయెను? అతడే దిక్కునకు తిరిగెను? మనముపోయి అతని వెదకుదమురమ్ము."

పరమ. 6:1.

ప్రార్థన:- పావనరూపియైన ప్రభువా! మా హృదయమును నీ వాక్కుతో నింపి, ఆవగింజంత చిరుపాపమైనను లేనట్టి పవిత్ర వధువుగా మార్చుటకుగాను మాతో మాటలాడుమని దేవవాక్యైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

పరమ గీతములో 5:9నందు సామాన్య క్రైస్తవ సంఘము. వధువు సంఘమును స్త్రీలలో అతిలోక సుందరివగుదానా! వేరు ప్రియునికన్న నీ ప్రియుని విశేషమేమి? అని ప్రశ్నింపగా: ఈ శ్రేష్టవధువు ప్రియునియొక్క రూప విశేషమును పరమ గీతము 5:10-16 వరకు చక్కగా వర్ణించి చెప్పియున్నది. ఇట్టి వర్ణనను వినిన ఈ సామాన్య సంఘము ఈ వచనము నందును స్త్రీలలో అతిలోకసుందరివగుదానా అని సంబోధించుచున్నది.

స్త్రీలలో అతిలోక సుందరివగుదానా:- నారీమణీ, సుందరీ! ప్రియురాలా, నా ప్రియురాలా, నా సహోదరీ, నా ప్రాణేశ్వరీ అని ప్రియుడు ప్రియురాలిని సంబోధించుచున్నారు. ఈ సంబోధనా స్థితినిబట్టి ప॥గీ॥ నందుగల వధువు

సంఘముయొక్క రూపము ఒక అధ్యాయములో నున్న స్థితికంటె మరొక అధ్యాయములో నూతనమైన రూపము హెచ్చుగా కనబడుచున్నట్లు చూచుచున్నాము. సామాన్య సంఘము అనుభవములేని ఆచారమును కలిగియున్నది గాని ఆత్మీయ అనుభవము లేనిది గనుక ప్రియునిగూర్చి అంతగా తెలియదు. వధువు సంఘమైతే ప్రియునియొక్క స్థితిని అనుభవములో హెచ్చుగా ఎరుగును. గనుక ప్రియునిగూర్చి చక్కగా వర్ణించి యున్నది. గనుకనే సామాన్య సంఘము వధువు సంఘమును స్త్రీలలో అధిక సుందరివగుదానా అని సంబోధించుచున్నది.

నీ ప్రియుడు ఎక్కడికి పోయెను:- అని వధువు సంఘమును ప్రశ్నించుట చూడగా వధువు సంఘమునకే ప్రియుడుగాని, సామాన్య సంఘమునకు ప్రభువు ప్రియుడు కానట్టు కనబడుచున్నది. మరియు ప్రియుడు ఎక్కడికి పోయినదియు వధువునకే తెలియునుగాని సామాన్య సంఘమునకు తెలియనట్లు ఇక్కడ అర్థమగుచున్నది. ప్రభువు శరీరధారిగా భూమిమీదికి వచ్చి మానవ రక్షణ కొరకు చేయవలసినవన్నియు చేసి పరమునకు వెళ్ళుచు నేనుండు స్థలములో మీరును ఉండునట్లు స్థలము సిద్ధపరచ వెళ్ళుచున్నాను. నేను మరల వచ్చి నాయొద్ద మీరుండుటకు తీసికొని పోవుదునని ప్రభువు పలికిన సంగతి గ్రంథములో నున్నది. సామాన్య సంఘము ఎరుగును గనుక రాకను గూర్చిన ప్రశ్నను వీరిక్కడ అడుగుటలేదు. గాని ప్రియునికి, ప్రియురాలికి కలిగిన స్థితినిబట్టి ప్రియుడు ఎక్కడెక్కడికి పోయి ఏమేమి చేయునో ప్రియురాలు ఎరుగును. గనుక అట్టి ప్రియురాలిస్థితిని ఎరిగిన ఈ సామాన్య సంఘము ప్రియుడు ఎక్కడికి పోయెనని ప్రియురాలిని ప్రశ్నించుచున్నది.

అతడు ఏ దిక్కునకు తిరిగెను:- పరమునకు వెళ్ళిన ప్రభువు తిరిగి వచ్చునని భూలోక సంఘము ఎదురుచూచుచున్నది. ఈలోకమునకు వచ్చిన నీతి సూర్యుడైన క్రీస్తుప్రభువు సిలువలో అస్తమించెను. సిలువలో అస్తమించిన నీతి సూర్యుడైన ప్రభువు తూర్పు దిక్కునుండి వచ్చునని క్రైస్తవ సంఘము నిరీక్షించుచున్నది. ఎట్లనగా క్రైస్తవ సంఘము దేవాలయమును నిర్మించి తూర్పున ఆరాధన జరిగించువారు ఉండునట్లును ఆరాధనలో పాల్గొను సంఘము తూర్పువైపు చూచుచు పడమర దిక్కునకు కూర్చుండు నట్లును ఏర్పాటుచేసిరి. మరియు క్రైస్తవ సమాధులున్న స్థలమును చూడగా సమాధి చేయబడిన వారి శిరస్సును పడమటి దిక్కుననుంచి సమాధి చేయుదురు. ఎందుకనగా యేసుప్రభువు రెండవమారు వచ్చినప్పుడు తూర్పునుండి వచ్చుననియు వచ్చిన ప్రభువును పునరుత్థానులైనవారు కన్నులు తెరువగనే ప్రభువే ముందు కనబడునని ఇట్లు చేయుచున్నారు. ప్రియునికి, ప్రియురాలికి కలిగిన సహవాసమునుబట్టి ప్రియుడు ఏ దిక్కునకు తిరిగినది తనకంటె ఎక్కువగా ఆ ప్రియురాలికి తెలియునని ప్రియురాలైన వధువు సంఘమును సామాన్య సంఘము ఇట్లు ప్రశ్నించు చున్నది. ఈ వచనములోని ప్రశ్నలకు సమాధానము ప్రియురాలు రెండవ వచనమునందు చెప్పుచున్నది.

మనముపోయి అతని వెదకుదమురమ్ము:– అడుగుడి మీకియ్యబడును. వెదకుడి దొరుకును. తట్టుడి తీయబడునని ప్రభువు చెప్పినట్లు రెండువేల సంవత్సరములనుండి క్రైస్తవ సంఘము ప్రభువును అడిగే స్థితిలోనే ఉన్నది. గాని ప్రభువును కనుగొనే అనుభవము లోనికి రాలేదు. పరమగీతార్ధములో ప్రియుని వెదకి కనుగొన్న ప్రియురాలి స్థితిని మనము చూచుచున్నాము (ప॥గీ॥ 3:1–4) అడిగి కావలసిన ఈవులను పొందుట సులభమేగాని ఈవులనిచ్చు దాతను వెదకి కనుగొనుట కష్టము. ఇక్కడ వెదకుదము రమ్మని సామాన్య సంఘము వధువు సంఘముతో పలుకుచున్నది. ఎందుకనగా వెదకి కనుగొనిన ప్రియురాలితో కలిసి వెదకిన యెడల సామాన్య సంఘము కూడ ప్రభువును కనుగొనగలదు. వెదకి, వెదకి ప్రియుని కనుగొని తనను కనిన తల్లియొద్దకు కొనిపోయినది. అట్లే మనమును ప్రభువును వెదకి కనుగొనిన అనుభవము గలవారితో సహవాసము గలిగి ప్రభువును వెదకిన దొరుకును. వధువు సంఘమైన ప్రియురాలు ప్రియుడైన ప్రభువును వెదకి, కనుగొని, ఆయననుచూచి, ఆయనమాట విని, ఆయనతో సహవాసము హెచ్చు చేసికొనినందున ఈ వధువు సంఘస్థితి ఎంత సౌందర్యమైనదో తెలిసికొన్న సామాన్య సంఘముకూడా వెదకి ప్రభువును కనుగొన్న ఉన్నతస్థితిలోనికి రాగలనని ఎరిగి వెదకుదము రమ్మని పలుకుచున్నది.

ప్రార్ధన:– ప్రియ ప్రభువా! ఆచార సంఘ రూపములో నుండక అనుభవ అంతస్థుగల స్థితిలోనికి వెళ్ళుటకు నిన్ను కనుగొని నీ సహవాసములో వృద్ధినొందగల కృప దయచేయుదుమని వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"ఉద్యానవనమునందు మేపుటకును, పద్మములను ఏరుకొనుటకును నా ప్రియుడు తన ఉద్యానవనమునకు పోయెను. పరిమళ పుష్పస్థానమునకు పోయెను." పరమ. 6:2.

ప్రార్థన:– ప్రధాన కాపరివైన ప్రభువా! మేపేరూపు గనుక నీ రూపము కలుగుటకు మమ్మును నీ వాక్యముతో మేపుమని అతి సుందర రూపుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

పై వచనములో సామాన్య సంఘము వధువు సంఘముపై వేసిన ప్రశ్నకు అతిసుందరరూపియైన ఈ వధువు ఈ వచనమునందు జవాబిచ్చుచున్నది. ఈ వధువు సంఘము ఇదివరకు అనగా ప॥గీ॥ 5:6–8 వరకు చూచిన వధువు సంఘము యెరూషలేము కుమార్తెలారా! నా ప్రియుడు మీకు కనబడిన యెడల నేను ప్రియుని వెదకి వెదకి మూర్ఛిల్లినను కనబడలేదు. నా ప్రియుడు మీకు కనబడిన యెడల ఆయనతో మీరు చెప్పుడి అని పలికెను. ఈ వచనమునందు చూచిన యెడల ప్రియుడు ఎక్కడ నున్నది, ఏమి చేయుచున్నది వారికి తెలియజేయుచున్నది.

ఉద్యానవనమునందు మేపుచుండెను:- ఈ ఉద్యానవనమునుగూర్చి 4:16నందును, 5:1నందును వివరింపబడెను. వనము క్రైస్తవ సంఘము. ఉద్యానవనమే వధువుసంఘము. ఎందుకనగా లోకములోని ఉద్యానవనము లోనికి రాజులు మాత్రమే వచ్చెదరు. అచ్చట జలాశయము, వాసననిచ్చు పుష్పములు, ఫలభరితమైన వృక్షములు కలిగియుండును. అట్లే వధువు సంఘమనే ఉద్యానవనములో 4:15లో ప్రవాహ జలకూపము, 4:16లో పరిమళములు, తనకిష్టమైన ఫలములు, మరియు పరిమళమును వ్యాపింపజేయు పరిశుద్ధాత్మ అను వాయువును తేనే, తేనెపట్టు, జటామాంసి, క్షీరసహిత ద్రాక్షారసము కలవు. ఇదే ఉద్యానవనము. ఏదెను తోట ఉద్యాన వనము. ఈ ఉద్యానవనములో దేవుడును, ఆదాము, హవ్వలును సహవాసము కలిగి ఉన్నందున ఇది ఉద్యానవనమైనది. పెండ్లికుమారుడైన ప్రభువును, పెండ్లికుమార్తెయైన సంఘమును కలిసి భూమిపై సహవాసము చేయుచోటే అసలు ఉద్యానవనము. ఈ ఉద్యానవనము క్రైస్తవ సంఘమను వనములోనున్న అన్నిటిని మించిన ఉద్యానవనము. పరలోకపు నూతన యెరూషలేమే వెయ్యేండ్ల పరిపాలనా కాలమందు భూలోకము ఉద్యానవనమైయుండును.

మేపుట:- పై అధ్యాయములో ప్రియుడు ఈ ఉద్యానవనములోని ఫలములను భుజించుటకు వచ్చెను. అనగా ఈ వధువు సంఘముయొక్క ఫలభరితమైన అనుభవములుగల పనులను చూచుటకు వచ్చెనుగాని ఇక్కడ మేపుటకు వచ్చెను. సామాన్య సంఘమునకు గలమేత కీర్తన. 23:1లో నున్నట్లు మేత పచ్చిక. అనగా సామాన్యమైన సంగతులను నేర్పుట. వీటిని సామాన్యమైన బోధకులు బోధింపవచ్చును గాని ఈ ఉద్యానవనమనబడిన వధువు సంఘమునకు మేపుమేత ప్రభువే స్వయముగా మేపును. మరియు పరలోకపు పరిశుద్ధులును మేపుదురు. భూలోకములో ఆత్మసంచార వరము కలిగిన భక్తులును మేపుదురు.

ఉదా:- కైలాసమహర్షి, సాధుసుందరసింగ్ క్రీస్తుప్రభువు శరీర ధారిగా నుండి బోధించినపుడు ప్రజలందరికి బోధించెను. ఇవి అందరికీ సంబంధించినవి గాని శిష్యులకు బోధించునపుడు మర్మమైన వాటిని బోధించెను. కనుకనే పరలోక రాజ్యమర్మములను తెలిసికొనుట మీకు అనుగ్రహింపబడినదని ప్రభువు పలికెను (మత్తయి. 13:11). మరియు ప్రభువు వారికి మర్మమైన సంగతులను తెలియజేయుట మాత్రమే గాక మహిమగల అనుభవములనుకూడా వారికిచ్చెను. ఉదా:- రూపాంతర కొండమీద ప్రభువు శిష్యులైన వారికి పరలోక పరిశుద్ధులైన మోషే, ఏలీయాలను కనబరచెను. వారును, ప్రభువు మాటలాడిన సంగతులను వినునట్లు చేసెను (మత్తయి. 17:1-8 □□ పేతురు1:16-18).

నా ప్రియుడు పద్మములను ఏరుకొనుటకు తన ఉద్యానవనమునకు పోయెను:- ఉద్యానవనము ప్రియునిదే అని ఇక్కడను, 4:16నందును ప్రియురాలు

హెచ్చరించుచుండెను. 5:1నందు ప్రియుడు ఈ ఉద్యానవనము ఆయనదే అని నా ఉద్యానవనమునకు నేను ఏతెంచితిని అని హెచ్చరించుచున్నాడు. ఈ ఉద్యానవనమునకు ప్రియుడు పద్మములను ఏరుకొనుటకు వెళ్ళెను.

పద్మములను ఏరుకొనుట:– ఇది సంతోషమును తెలియజేయునది. ఉద్యానవనము ప్రియునికి అనేక రకములైన ఆనందములను కలుగజేయునది. ప్రియుడు ఈ ఉద్యానవనమైన పెండ్లికుమార్తెను మర్మమైన సంగతులతో మేపినందున ఈ ఉద్యానవనములో ప్రియునికి ఆనందము కలుగజేయు అనేకరకములైన మహిమగల అనుభవములు దొరికినవి. వాటినిచూచి ఆనందించుటకే వెళ్ళెను. ఇదే ఏరుకొనుటయు, భుజించుటయునైయున్నది.

పరిమళ పుష్పస్థానములు:– ప్రియురాలు ప్రియునియొక్క లక్షణములను పలురకములైన పుష్పములకు పోల్చి ఆయన సౌందర్యమును వర్ణించుచున్నది నీ చెక్కిళ్ళు పరిమళ పుష్పస్థానములని వర్ణించుచున్నది. (5:13). సౌందర్యమును చూపించునవి చెక్కిళ్ళే. అందమైన బిడ్డనుచూచి ఎంచచక్కగా నున్నదని చెక్కిళ్ళు ముద్దు పెట్టుకొందురు. మరియు పెదవులు పద్మములు ఆ పద్మములకు పోల్చబడిన పెదవులనుండి వచ్చు పలుకులు ద్రవరూపక జటామాంసివలె పరిమళించుచున్నవని ప్రియురాలు పలుకుచున్నది. ప్రియురాలు ప్రియుని పెదవులను, లక్షణములను పద్మములకు పోల్చి ఆయన సౌందర్యమును వర్ణించుచు ఆయన పెదవుల నుండి వచ్చు మాటలను స్రవించు జటామాంసి అత్తరుతో సమానమని చెప్పుచున్నది. అట్లే ప్రియునియొక్క రూపమును సంపాదించుకొన్న ప్రియురాలి యొక్క వరములను ఫలములను చూచి ఆభరణముచేత నీ చెక్కిళ్ళును, హారములు చేత నీ కంఠమును శోభిల్లుచున్నవని ప్రియుడు పలుకుచుండెను (ప॥ గీ॥ 1:10). ఈ వరములవల్ల, ఫలములవల్ల పెండ్లికుమార్తెకు కలిగిన స్థితులే పరిమళ పుష్పస్థానములు.

1) ప్రార్థన:– స్తెఫనును శత్రువులు రాళ్ళతోకొట్టి చంపుచుండగా ప్రభువు తండ్రి సింహాసనమునొద్ద నిలువబడి ఉన్నట్లు చూచుచున్న ఈ ప్రత్యక్షత అనుభవ స్థితియే పద్మము. శత్రువులు ప్రభువును చంపుచున్నప్పుడు చేసిన ప్రార్థనవంటి ప్రార్థన స్తెఫను చేసెను. ఇదియే పరిమళము (అపో.కార్య. 7:60).

2) స్తుతి:– ఇశ్రాయేలీయులు ఎర్ర సముద్రమును దాటి ఆవలి ఒడ్డెక్కి శూరుడైన దేవునిగూర్చి గొప్ప స్తుతి గానముచేసిరి. ఎర్ర సముద్రము పాయలై ఆరిన నేలను నడచుట ఏ స్తుతి అను పద్మము.

3) విశ్వాసము:– షద్రక్కు, మేషక్కు, అబెద్నెగో అను ముగ్గురు రాజు చేయించిన విగ్రహమునకు నమస్కరింపనందున అగ్నిగుండములో వారిని పడవేయుటకు రాజాజ్ఞ ఆయెను. ఆ యాజ్ఞకాలమందు రాజునకుగాని, అగ్నికిగాని భయపడక మా దేవుడు

సజీవుడు. ఈ యగ్ని గుండమునుండాు మమ్మును రక్షించును. ఒకవేళ రక్షింపక పోయినను ఈ విగ్రహమునకు మేము నమస్కరింపమని పలికిరి. ఇది వారి విశ్వాసస్థితి. వారిని అగ్నిగుండములో వేసినను వారి దేవుడు వారితో అగ్నిగుండములో సంచరించినందున వారికి ఏ హానియు కలుగలేదు. ఈ స్థితియే పుష్పము. వీరి దేవుడే దేవుడు అని రాజు మొదలు రాజ్యములోని వారందరు పలుకుటయే పరిమళము.

4) సువార్త:– కందాకేమంత్రి రథముపై వెళ్ళుచుండగా దేవుని ఆత్మ ఫిలిప్పును కొనిపోయి ఆయనను కలుసికొన్నట్లు చేసెను. వాహనము కలిగినవారికంటె వాహనములేని ఫిలిప్పు వేగముగా వెళ్ళి కందాకే మంత్రిని కలుసికొనిన స్థితియే పుష్పము. దీనివల్ల కందాకే మంత్రి సువార్తవిని బాప్తిస్మము పొందుటయే పరిమళము. ఈ రీతిని పరిశుద్ధాత్ముడు అన్ని కాలములలోనున్న భక్తులైన వారికి ఇచ్చిన అనుభవ పుష్పములు అనేకములు గలవు. వాటివల్ల కలిగిన పరిమళములు అనేకములు. ఇట్టి పరిమళ పుష్ప స్థలములకు వెళ్ళి ఆనందించుట ప్రియునికి ఇష్టము. ప్రియుడైన ప్రభువు పద్మములను ఏరుకొనుటకు పరిమళ పుష్పస్థలమైన తన ఉద్యానవనమునకు పోయెను.

ప్రార్థన:– ప్రభువా! మా యాత్మీయస్థితి నీకానందనము కలిగించు పరిమళ పుష్పస్థలముగా నుండునట్లు మమ్మును స్థిరపరచుమని క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నేను పద్మములలో మేపుచున్న నా ప్రియునిదానను. అతడును నా వాడు." పరమ. 6:3.

ప్రార్థన:– ప్రియప్రభువా! మీరు నన్ను వెంబడించుడి అని పలికిన నీ ఒక్కమాటే అపోస్తులులైన వారిని ఆకర్షించి నీలో ఏకముచేసికొన్నది. అట్లే నీతో మేము మాతో నీవు ఏకమగుటకు మాతో మాటలాడుమని తండ్రితో ఏకమైయున్న క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ప్రియురాలు ఇట్లు చెప్పుటకు కారణము:– నీవు ఎక్కడ మేపబడుచున్నావు. నీవు ఎవరి మనిషివి? అని ఎవరో ఒకరు అడిగి ఉండవలెను. అందుకని ప్రియురాలు నేను పద్మములలో మేపుచున్న నా ప్రియునిదానను. నేను మేపబడుచున్నాను గాని నాయంతట నేను మేయుటలేదు. అతడును నావాడు అని పలుకుచున్నది. ఈ ప్రశ్నవేసిన వారు పద్మములలో మేపబడనివారైయున్నారు.

పై వచనములో పచ్చికవేరు, పద్మములువేరు అని వ్రాసియున్నాము. పచ్చిక నేలపై నున్నది. పద్మములు నీటిపై నున్నవి. పచ్చికను మేపుట సులువు. గొర్రె నేలపై పచ్చిక మేయుట సులువు కాని నీళ్ళపైనున్న పద్మములను మేయుట గొర్రెపిల్లకు కష్టము. పచ్చిక మేసిన యెడల కడుపు నిండును, బలము వచ్చునుగాని పద్మములలో తేనె, ఉప్పొడి, విత్తనములు, రంగు సువాసన అన్ని ఉన్నవి. గాని పచ్చికలో ఇవేవియులేవు.

మేపే కాపరి నీళ్ళపై నడుచి గొర్రెపిల్లను కూడా నీళ్ళపై నడుచిపించి మేపవలెను. ఈ లోకములోనున్న ఏ కాపరియు ఇట్లుచేయుట కష్టము. గాని ఈ ప్రియురాలు అనుగొర్రె పిల్లను మేపు ప్రియుడైన కాపరి నీళ్ళమీదనున్న పద్మములను మేపుచున్నారని ప్రియురాలు పలుకుచున్నది. ప్రభువైన క్రీస్తు మానవ రూపములో భూమిమీద నుండగానే నీళ్ళమీద (సముద్రముమీద) నడచివచ్చెను. నడచి వచ్చుచున్న ప్రభువును పేతురు చూచి ప్రభువా! నీవే అయితే నీళ్ళమీద నడుచి నీయొద్దకు వచ్చుటకు సెలవిమ్మని ఆయనతో అనెను. ఆయన రమ్మనగానే పేతురు దోనెదిగి యేసునొద్దకు వెళ్ళుటకు నీళ్ళమీద నడుచెను. ప్రభువుతో నున్న పేతురునకే ఈ అనుభవమున్నది. గాని మిగిలినవారికి లేదు. అట్లే క్రైస్తవ సంఘములో నున్న వధువు సంఘమునకు మాత్రమే ఈ విధమైన అనుభవములు కలిగియుండును. గాని మిగిలినవారికి లేవు. ఇట్టి అనుభవము పేతురునకు ప్రభువువైపు దీక్షతో చూచినందున కలిగినది. అట్లే దీక్షతో మనో నిదానము కలిగి ప్రభువువైపు చూడగలవారికే, ఆయనతో సహవాసము చేయువారికే ఇట్టి మహిమగల అనుభవములు వచ్చును. ఈ రెండు మాటలును నిబంధన మాటలైయున్నవి. ఈ మాటలు పెండ్లికుమారుని మాటలుకావు. పెండ్లికుమార్తె మాటలైయున్నవి. ప్రియుడు ప్రియురాలి కొరకు చేసిన పనులన్నిటినిబట్టి చూడగా ప్రియుడు ప్రియురాలివాడైనాడు. ప్రియుడు చేసిన వాటన్నిటిని ప్రియురాలు అంగీకరించుటనుబట్టి ప్రియురాలు ప్రియునిదైనది. ప్రియుడు చెప్పవలసిన మాటలు ప్రియురాలే (సంఘము) చెప్పుచున్నది. ఈ వాక్యము ప॥గీ॥ మొదటినుండు అంతము వరకు పనికి వచ్చునని చెప్పవచ్చును. పెండ్లికుమార్తె కొన్ని ఏండ్ల క్రిందట ఎంత సమర్పణ చేసినను, మందగిలిన తరువాత ఆ సమర్పణ మరలా చేయవలసి యున్నదని దీనివలన కనబడుచున్నది. ఇది ప్రభువునకు మిక్కిలి సంతోషకరమైన మాట. నేటి కాలమందు విశ్వాసుల సంఘము ఈ స్థితిలోనే చేరుచున్నది. నిబంధన మాటలలో సంఘము యొక్క చిన్నగడసరి తనము కనబడుచున్నది. నీవు నాదానవైయున్నావని ప్రభువు చెప్పకపోయినను విశ్వాసమునుబట్టి నేను నీ దాననైయున్నానని ప్రియురాలు చెప్పుచున్నది. ఇట్లు పలుకుట పెండ్లికుమార్తెలక్షణములలో ఒక లక్షణమైయున్నది. ఇది ప్రియునికిని, ప్రియురాలికిని కలిగిన ఏకత్వమును తెలియజేయు వాక్యమైయున్నది. ఇది ఒక విధముగా సాక్ష్యవాక్యమై యున్నది. ఈ రెండు మాటలు సామాన్యమైన స్నేహితులును, బంధువులును, పరిచయముగలవారును పలుకు మాటవలె కనుపించుటలేదు. గాని వధూవరుల ఐకమత్యమును చూపించుమాటలుగా కనిపించుచున్నవి. ప్రియుడు నావాడు, నేను ప్రియుని దానను అను ఈ వాక్యభాగము ప॥గీ॥ 2:16 నందు వ్రాయబడియున్నది.

ప్రార్థన:- ప్రియ ప్రభువా! మమ్మును నీ సహవాసమునందుంచి నీవిచ్చు మహిమానుభవములను కలిగియుండుటకు మాకు నేర్పి, మేము నీవారముగాను, నీవు మావాడవుగాను ఉండగలుగునట్లు సిద్ధపరచుమని క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నా సఖీ! నీవు తిర్సా పట్టణమువలె సుందరమైనదానవు. యెరూషలేమంత సౌందర్యవంతురాలవు. టెక్కెములు నెత్తిన సైన్యమువలె భయము పుట్టించుదానవు." పరమ. 6:4.

ప్రార్థన:- ఆశ్చర్యకరుడవైన ప్రభువా! సజీవులమై నీరాకడలో కలిసికొనుటకు స్థితి మాకు కలుగునట్లు మాతో మాటలాడుమని సజీవుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ప్రియుడైన ప్రభువు ఈ వచనమునందు ప్రియురాలియొక్క సౌందర్యమును పట్టణములకు పోల్చి ఈ సంఘవధువుయొక్క భీకరత్వమెట్టిదో పలుకుచుండెను.

నా సఖీ:- ప్రియురాలిని ప్రియుడు రాజులయేలు సుందర పట్టణమునకు పోల్చినందున ఆ పోలికకు సరిపోవునట్లు నా సఖీ అని సంబోధించుచుండెను. తిర్సాపట్టణము అనగా హాయిగా నుండుట రమ్యముగా నుండుట, తిర్సా సెలోపెహాదు కుమార్తె తన స్వంత గోత్రికులను వివాహము చేసికొనినందున స్వంత గోత్రికులలోని భూభాగము ఈమెకు కలిగినది. తిర్సా అనుపేరు రాజుల కాలములో ఒక పట్టణమునకు ఉన్నది. (యెహోషువ 12:24). ఈ తిర్సా పట్టణము ఇశ్రాయేలు రాజ్యములోని షోమ్రోను ప్రధాన పట్టణము, దీని తర్వాత తిర్సా రెండవది, షోమ్రోను అను రాజధాని విడిచిపెట్టి తిర్సాపట్టణమువెళ్ళి విశ్రాంతి నొందుట, రాజ్యమేలుట వాడుకగా నుండెడిది. తిర్సాపట్టణము అనగా హాయిగా నుండుట రమ్యముగా నుండుట అని అర్థము. రాజైన క్రీస్తుప్రభువు హాయినిచ్చు రమ్యమైన పట్టణములో విశ్రాంతిపొందును. గనుక అనుభవమును తెలుపుటకు తిర్సాపట్టణమునకు పోల్చిరి. రాజైన క్రీస్తుప్రభువు పరిపాలనా స్థానము పరలోకపు యెరూషలేము. ఇశ్రాయేలు రాజులకు షోమ్రోను ఎట్లు రాజ్యపాలనకు ప్రధాన పట్టణమో, అట్లే ప్రభువైన క్రీస్తునకు పరలోకపు యెరూషలేము ప్రధాన పట్టణము. షోమ్రోను పట్టణమునుండి ఇశ్రాయేలు రాజులు విశ్రాంతికొరకు, రాజ్యపాలన కొరకు తిర్సాపట్టణము వచ్చినట్లు రాజైన క్రీస్తు ప్రభువు ప్రధాన పట్టణమైన నూతన యెరూషలేమునుండి వెయ్యేండ్ల పరిపాలనా కాలమందు రమ్యముగా సిద్ధపరచిన భూమిమీదకి వచ్చి రాజ్యపాలన చేయును. అందుకనే పైనున్న యెరూషలేమునుండి రాజైన క్రీస్తు ప్రభువుతో భూలోక రాజ్యములోనికి పరిపాలనకై వచ్చిన వధువు సంఘమును తిర్సా పట్టణమునకు పోల్చియున్నారు.

యెరూషలేము:- ఆదికాండము 14వ అధ్యాయములో షాలేముగా చెప్పబడి తరువాత యెరూషలేముగా పిలువబడిన దావీదు కాలములో ఈ పట్టణము ప్రసిద్ధిచెంది లోకమంతటిలో ప్రఖ్యాతిగాంచినది. ప్రభువు కాలములో మరియెక్కువ వృద్ధిలోనికి వచ్చినది. మనకాలములో ప్రపంచ పత్రికలన్నిటిలోనికి వచ్చియున్నది. శాంతిపురమైన యెరూషలేమును లోకమంతటికి శాంతినిచ్చు క్రైస్తవ సంఘమునకు పోల్చిరి.

యెరూషలేము ఎట్లు ప్రసిద్ధిలోనికి వచ్చినదో అట్లే క్రైస్తవ సంఘము మొదట ఇద్దరుగా ప్రారంభింపబడి 12,70, 120, 3000 ఈ ప్రకారము వృద్ధిలోనికి వచ్చి కోట్లకొలదిగా పెరిగినది. సంఘముయొక్క సౌందర్యము యెరూషలేము పట్టణముయొక్క సౌందర్యమువలె బహిరంగములోనికి వచ్చినది. యెరూషలేములో సైన్యము జండాలు, ఆయుధములు, పట్టణముచుట్టు ప్రాకారము, వాటి గుమ్మములు ఈ విధముగా భద్రపరచబడియున్నవి. గనుక శత్రుభీతిలేదు. యెరూషలేము చుట్టు పర్వతములు కాపుదల ఉన్నది. గనుక పట్టణమునకు భయములేదు. యెరూషలేము యొక్క గుమ్మములు గట్టివి. అక్కడ న్యాయ సింహాసనమున్నది. దాని నిమిత్తము ప్రార్థించువారు కలరు. దానిలో నెమ్మది కలదు. ఇది పెండ్లిసంఘమైన క్రైస్తవ సంఘమునకు ముంగుర్తైయున్నది. ఇదే రీతిగా సంఘములో 1) దేవునివాక్య గ్రంథమున్నది. 2) దేవాలయమున్నది. 3) ఉపదేశకులున్నారు. 4) సంస్కారము ఉన్నది. 5) గొప్ప గొప్ప వాగ్దానములున్నవి (పర్వతములవలె). 6) దేవదూతలు ప్రార్థనలున్నవి గనుక ఎన్ని శత్రుపటాలమున్నను, తుఫానులున్నను, సంఘమునకు భయములేదు. ఎందుకనగా ఏ ప్రకారము దావీదు యెరూషలేములో గద్దె వేసికొని కూర్చున్నారో అట్లే సంఘములో క్రీస్తు ప్రభువు ఉన్నారు. సంఘములో విజయ జండాలు అనేకమున్నవి. హెబ్రీ. (11వ అధ్యాయము) విశ్వాసులు ఎత్తిన జండాలు లోకప్రసిద్ధికెక్కినవి. ఇంత సౌందర్యము పెండ్లికుమార్తెకున్నదని వ్రాయబడియున్నది.

తిర్సా యెరూషలేములో ఉన్న లక్షణములు:- క్రైస్తవ సంఘములో నున్నవి. తిర్సా, యెరూషలేములకు కలిగిన సౌందర్యము సంఘము కలిగియున్నది. ఈ రెండు పట్టణముల సౌందర్యము ఆ కాలపు ప్రజలకు తెలియును. నేటికాల చరిత్రనుబట్టియు, భూగోళ శాస్త్రమును బట్టియు, వార్తా పత్రికలను బట్టియు, యెరూషలేము సంగతులు అందరికి తెలియును. తిర్సా పట్టణము యొక్క సంగతులు అందరికి తెలియును. యెరూషలేము పట్టణ సౌందర్యము యెరూషలేమునకున్నది. తిర్సా పట్టణము యొక్క సౌందర్యము తిర్సా పట్టణమునకున్నది. దేనికున్న సౌందర్యము దానికున్నది. ఈ రెండింటి సౌందర్యములు పెండ్లికుమార్తె సంఘమునకు పోల్చబడినవి. గనుకనే తిర్సా పట్టణమువలె సుందరమైనదానవు. యెరూషలేము పట్టణమంత సౌందర్య వంతురాలవు అని వధువు సంఘమును ప్రియుడైన ప్రభువు వర్ణించుచుండెను.

టెక్కెములనెత్తిన సైన్యమువలె భయము పుట్టించుదానవు:- టెక్కెము అనగా జయమునకు సూచన ఎత్తుట అనగా సంఘ జయము దాగిలేదు.

జండావలె ఎత్తబడి లోకప్రసిద్ధిలోనికి వచ్చినది. యెరూషలేములో భద్రతలు ఉన్నవని శత్రువులకు తెలియును. అందుచేత వారికి భయము. ఆ విధముగానే సంఘములోకూడ దిట్టములైన కట్టడములున్నవి. అందువలన నరులలోని శత్రువులకును, వాయుమండలములోని శత్రువులకును భయమే, బెదురే, మరియు

గౌరవము, ప్రభావము, మహత్తు, గంభీరత. ఇవన్నియు కలిగియుండుట చూడగా అంధకార శక్తులకు భయము కలుగును. ఉదా:- కత్తి, తుపాకి, పటాలపు కవచము కలిగి బహురీవిగా నడువగల గంభీర ముఖముగల ఒక సిపాయి మనకెదురు పడినపుడు అతడు మనలనేమియు అనకపోయినను మనలనేమియు చేయకపోయినను మనకు భయమే. ఎందుచేత? అతని ఆకారమే గంభీరముగా కనబడినందున అట్లే తండ్రి అనుగ్రహించిన సర్వవిధాయుధములను, ఆత్మీయ కవచమును, సంఘము లోకము ఎదుట కనబరచినప్పుడు లోకమునకు భయము కలుగును (ఎఫెసీ. 6:13-18) సంఘములో క్రీస్తుప్రభువు ఉన్నారు. గనుక క్రైస్తవ సంఘమును గూర్చి ఇతరులు చెప్పుకొనేటంత గౌరవ కారణము, గంభీరకారణము సంఘము కలిగి ఉండవలెను. మనము పత్రికలు అచ్చువేయగానే సంతోషమా? మనపత్రికలు చిన్నాభిన్నముగా ఖండించగల క్రైస్తవులు పండితులున్నారు. క్రైస్తవులమీదికి మనము చొరవగా వెళ్ళకూడదు. ఎందుకనగా వారు చాలమంది ఉన్నారు. వారు అడ్డము రాగలరు. ఏ పని తలంచుకొన్నను వారు చేయగలరని ఇతరులు చెప్పుకొనగల సమర్ధతయును, గుణమును, సత్ప్రవర్తనయును సంఘమునకుండుటయే భయము పుట్టించుటయై యున్నది. పాతాళలోక ద్వారములు సంఘము ఎదుట నిలువబడనేరవని ప్రభువు చెప్పినమాట జ్ఞాపకము చేసికొనుడి (మత్తయి. 16:18) సంఘమునకు అటువంటి శక్తులు ప్రభువు అనుగ్రహించియున్నారు. వాటిని సంఘము వాడుకొనుట లేదు. వాడుకొన్న యెడల అన్యులందరు భయపడుదురు. ప్రభువు సంఘమునకు అన్ని వాగ్దానములు, అన్ని శక్తులు, అన్ని కళలు, అన్ని వరములు సంపూర్ణ స్వాతంత్ర్యము ఇచ్చివేసియున్నారు. ఇచ్చినను సంఘము వాటిని వాడనందున సంఘములో ప్రభావము కనబడలేదు. ఆయుధములు గలవానిని చూచిన వారు భయపడుదురుగాని అతడు వాటిని వాడుటలేదని తెలిసినప్పుడు వారు భయపడరు. ప్రభువు చెప్పినట్లు పరిశుద్ధాత్మను పొంది వరములను సంపాదించుకొని, బాగుగా పనిచేసినయెడల సంఘముయొక్క శక్తి కనబడును. అప్పుడు వారినిచూచి ఇతరులు భయపడుదురు. సంఘము దేవునికి భయపడినప్పుడు, అది ఇతరులుచూచి వారు సంఘమునకు భయపడుదురు. యెషయా 8:13 యాకోబు 4:7 మత్త. 10:28 యెషయా 8:2లో నున్నట్లు వారు భయపడు దానికి భయపడకుడి దానివలన దిగులు పడకుడి అన్యులు కరువు, విషపురుగులు, క్రూరమృగములు, గాలి తుఫానులు, దయ్యములు, శకునములు, శత్రువులు ఈ మొదలుగువాటికి భయపడుదురు. అయితే వీటికి మనము భయపడరాదు. గాని దేవునికి మాత్రమే భయపడవలెను.

1. సంఘముయొక్క ఆకారము గంభీరముగా నుండవలెను. పత్రికలు పంచుట, మత కూటములు పెట్టుట, సువార్త ప్రకటించుట మొదలైనవి.

2. సంఘముయొక్క అంతరంగస్థితి ఆత్మనుపొంది శక్తిగలిగి యుండుట, వరములు పొందుట.

3. దైవ వాగ్దానములను ఆశ్రయింపవలెను.

4. ఎల్లప్పుడు దేవునికి భయపడుచు జీవించుట, దేనికి భయపడకుండుట. ఇదే టెక్కెములనెత్తి భయము పుట్టించునదైయున్నది.

ప్రార్థన:– ప్రియప్రభువా! లోకములోనున్న వేటికిని భయపడక, నీకు భయపడుచు నీవిచ్చిన కృపావరములను వాడుకొని జీవించిన యెడల సంఘ వధువునకు సౌందర్యము కలుగును. అట్లుచేసి సుందర వధువుగా నుండుటకు సిద్ధపరచుమని క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నీ కనుదృష్టి నామీద ఉంచకుము. అది నన్ను వశపరచుకొనును. నీ తల వెంట్రుకలు గిలాదు పర్వతముమీది మేకలమందను పోలియున్నవి." పరమ. 6:5.

"నీ పలువరుస కత్తెరవేయబడినవియు, కడుగబడిన యప్పుడే పైకివచ్చినవియునై జోడు జోడు పిల్లలు కలిగి ఒకదానినైనను పోగొట్టుకొనక సుఖముగానున్న గొఱ్ఱెల కదుపులను పోలియున్నవి" పరమ. 6:6.

"నీ ముసుకుగుండ నీ కణతలు విచ్చిన దాడిమ ఫలమువలె అగపడుచున్నవి." పరమ. 6:7.

5,6,7 వచనములలోని వివరము 4వ అధ్యాయము 1–3 వచనములలో కలదు.

నీ కనుదృష్టి నామీద ఉంచకుము. అది నన్ను వశపరచుకొనును. దీనికి సంబంధించిన సంగతికూడా 4:9నందు కలదు.

1. తలవెంట్రుకలు:– (6:5 సామెతలు 16:31) జయించిన వారికి కిరీటములున్నట్లు వధువు సంఘము పాపమును పాప ఫలితములను జయించినందువలన కిరీటమున్నది. ఈ కిరీటము జయమును చూపించు చున్నది. నెరసిన వెంట్రుకలు వృద్ధులకు కిరీటము (సామె. 16:31) అని ఉన్నది. పరిశుద్ధతగల సంఘమునకు ఈ వెంట్రుకలు జయసూచకములై యున్నవి. అందుకే ప్రియుడు తలవెంట్రుకలను మెచ్చుకొనుచున్నాడు.

2. దంతములు:– (6:6) 1) ఆహారమును బాగుగా నమలుటకు పనికి వచ్చును. 2) ఇది తెల్లగా శుభ్రముగా నుండును. ఈ రెండు స్థితులు కలిగినవే దంతములు. దేవుని వాక్యమును బాగుగా అర్థము చేసికొని అనుభవించుట బాగుగా నమలుటకు సూచనగా నున్నది. బైబిలు గ్రంథములోని ఏ వాక్యమునైనను కొంతమట్టుకు అర్థము చేసికొనవచ్చును. గాని పరమగీతమును అర్థము చేసికొనుట కష్టము. గనుక దానిని నమలుటకు అనేకులకు ఇష్టముండదు.

3. నేత్రములు:- (6:5) చూపు బాగున్నది. అనగా పరిశుద్ధమైనవి. మహిమగులవి, ప్రియుడైన ప్రభువును చూడగలిగినవి.

4. కళలు:- వర్చసు అంతా బాగున్నది. అనగా జీవితమంతయు బాగున్నదని ప్రభువు చెప్పవలెను.

5. ముసుగు:- (6:7) నమ్రత, వినయమునకు గుర్తు. ఆడంబరముగా నుండరు. పెండ్లి సంఘమును ప్రభువు ఇట్లు మెచ్చుకొనుచున్నారు. 1) నీ చూపు బాగున్నది. 2) విజయవంతముగా నున్నది. 3) నీ దంతములు బాగున్నవి. 4) నీ జీవితమంతయు బాగుగా ఉన్నది.

"అరువదిమంది రాణులును ఎనుబదిమంది ఉపపత్నులును లెక్కకు మించిన కన్యకలును కలరు." పరమ. 6:8.

ప్రార్థన:- ప్రభువా! సామాన్యులైన నీ శిష్యులతో మాట్లాడి వారిని పండ్రెండు గోత్రములకు తీర్పరులుగా చేసిన నీవు మమ్మును రాజవంశస్థులుగా చేయుటకు మాతో మాటలాడుమని రారాజైన క్రీస్తునామమున వేడుకొను చున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనములో మూడు విధములైన కన్యకల గూర్చి. ఆత్మీయ రీతిని క్రీస్తుకాలములో కడుగబడిన అందరు కన్యకలుగా పోల్చబడిరి. క్రైస్తవ సంఘములోని వారు ఏ మెట్టు వారైనను పవిత్రులే. గనుక కన్యకలే. బాహ్యలోకములో పెండ్లిచేసికొననివారు కూడా ఆత్మీయ స్థితిలో పరలోకమందు కన్యకలైయున్నారు. మరువవద్దు. బాహ్యలోకమందు వృద్ధులు కూడా పరలోకములో కన్యకలే. బాహ్యలోకములో ఆత్మీయరీతిగా కన్యకలే. పరలోకమందు మోక్షరీతిగా కన్యకలు మరియు పరలోకమందు దేవదూతలవలె నుందురు. కాబట్టి స్త్రీ, పురుష బేధములేదు. స్త్రీ, పురుషస్థితి లేదు. అది మాత్రమేగాక బాహ్యలోకములో కూడా ఈ బేధములేదు. (6:9). ఈ బేధములేని భావమును ఇక్కడే అభ్యాసింపవలెను. ఇక్కడ స్త్రీ పురుషులను స్థితి ఉండును. గాని వీరు స్త్రీలు, వీరు పురుషులు అను అనుభవము ఉండకూడదు. ఇదే పరలోకపు ఛాయ.

రాణులు, ఉపపత్నులు, కన్యకలు:- వీరు మూడు గుంపులుగా నున్నారు. ఉదా: పూర్వకాలమందున్న రాజులు దేశదేశములందున్న రాజులను వారియొద్దకు పిలిచినప్పుడు వారు రాజభవనములో కూర్చున్నప్పుడు రాణులు, రాజులు మిక్కిలి దగ్గరగా కూర్చుందురు. ఆ తరువాత ఉపపత్నులు కూర్చుందురు. ఈ ఉపపత్నులు రాజుగారి భవనములోనే ఉందురు. పిమ్మట దేశ దేశములనుండి వచ్చిన కన్యకలు కూర్చుందురు. ఇది పట్టణ రాజులకు గౌరవము. రాణులు తక్కువమందియుందురు. అందుకని అరువదిమంది రాణులని వ్రాసిరి. ఉపపత్నులు, కన్యకల సంఖ్యకంటె రాణుల సంఖ్య తక్కువ అని తెలుపుటకు ఇట్లు వ్రాసిరి.

ఎనుబదిమంది ఉపపత్నులు:– అనగా వీరు రాణులు సంఖ్యకంటే ఎక్కువైనను కన్యకలు సంఖ్యకంటె తక్కువ.

లెక్కకు మించిన కన్యకలు:– ఈ సంఖ్యలో ఒకరికంటె ఒకరు ఎక్కువైనను, తక్కువ సంఖ్యయొక్క విలువ ఎక్కువైయున్నది. ఎక్కువ సంఖ్యయొక్క విలువ తక్కువైయున్నది. ఇది ఆత్మీయ స్థితిని తెలుపుచున్నది. ఉదా:– బడిలోని పిల్లలు 5వ తరగతిలో తక్కువమంది ఉందురు. 1వ తరగతిలో ఎక్కువమంది ఉందురు. 1వ తరగతికంటె 5వ తరగతి విలువలో ఎక్కువ. యెరూషలేము దేవాలయములో మూడు భాగములు గలవు. 1) ఆవరణము 2) పరిశుద్ధ స్థలము 3) అతిపరిశుద్ధ స్థలము అనగా (1) ఆవరణములో ప్రజలుందురు. (2) పరిశుద్ధ స్థలములో యాజకులుందురు. (3) అతిపరిశుద్ధ స్థలములోనికి సంవత్సరమునకు ఒక్కమారే ప్రధాన యాజకుడు వెళ్ళును. ఆవరణములోనున్న ఇశ్రాయేలీయులు ప్రజలందరికంటె యాజకులసంఖ్య తక్కువైనను, యాజకుల విలువ ఎక్కువ. యాజకులు అనేకమంది ఉన్నను, ప్రధాన యాజకుడు ఒక్కడే ఉన్నాడు. యాజకుల విలువ కంటే ప్రధాన యాజకుని విలువ ఎక్కువ. ఈ భావమును తెలుపుటకే ఇక్కడ 60 మంది రాణులు 80మంది ఉపపత్నులు, లెక్కకు మించిన కన్యకలు గలరని ఆత్మీయ స్థితిని తెలిపిరి. అనగా ఒకరి ఆత్మీయ స్థితికంటె ఇంకొకరి ఆత్మీయ స్థితి ఎక్కువ. మత్తయి సువార్త 13వ అధ్యాయములో నూరంతలు, అరువదంతలు, ముప్పదంతలు పంట అని గలదు. ఇది క్రైస్తవ సంఘములోని పంటను సూచించుచున్నది.

60మంది రాణులు:– రాక కాలములో మధ్యాకాశములోని క్రీస్తు ప్రభువుని మహిమ మేఘములోనికి కొనిపోబడు క్రైస్తవ సంఘములోని అతి శ్రేష్ఠగుంపైన పెండ్లికుమార్తెయే నూరంతల పంట. ఇది అరువది మంది రాణులని చెప్పబడిన వారికి పోల్చబడిన స్థితియైయున్నది. ఇది పెండ్లికుమార్తె లేక రాణివరుస. గనుక పరలోకములోని నూతన యెరూషలేములో సింహాసనములపై కూర్చుందురు.

80మంది ఉపపత్నులు:– పెండ్లికుమార్తె పరమునకు వెళ్ళిన తరువాత 7ఏండ్లు భూమిపై మహాశ్రమలు కలుగును. ఈ శ్రమకాలములో రక్షణ స్థితిలోనికి వచ్చువారు అనేకులు గలరు. యూదులలోను, అన్యులలోను అనేకులు వచ్చెదరు. ప్రక. 7:10–17. వీరే ఆరువదంతల పంట. ఇక్కడ ఈ పాఠమునందుగల ఎనుబదిమంది ఉపపత్నులకు పోల్చబడిన పంటయై యున్నది. వీరి నివాసము నూతన యెరూషలేము కాదుగాని మోక్షముతో ఒక భాగమైయున్నది. దానినే రక్షితుల మోక్షమందురు.

లెక్కకు మించిన కన్యకలు:– 7 ఏండ్ల శ్రమకాలాంతమున హర్మెగెద్దోను యుద్ధము జరుగును. ప్రభువు సాతానును చెరలో బంధించి అంతెక్రీస్తు, అబద్ధ ప్రవక్త, దయ్యములను నరకములోవేసి, భూమ్యాకాశములను నూతనముగా మార్చి ఈ భూమిపై క్రీస్తు ప్రభువు వెయ్యి ఏండ్లు రాజ్యపాలన చేసి సర్వలోకమునకు సువార్త ప్రకటించును.

ఈ వెయ్యేండ్ల చివర సజీవులకు, మృతులకు తీర్పుచేయును. వెయ్యేండ్ల పాలనలో ఎందరు క్రీస్తు ప్రభువును అంగీకరింతురో వారందరిని రక్షించును. దానికే ముప్పదంతలపంట. ఈ మార్చబడిన భూమి మోక్షములో ఒక భాగమైయుండును. దీనిలో వారు నివాసముందురు. దీనినే లెక్కకు మించిన కన్యకలకు పోల్చిరి. క్రీస్తుప్రభువు నందు విశ్వాసముంచిన వారందరు ఈ మూడు గుంపులలోనికి వత్తురు. రాణులుగను, ఉపపత్నులుగను, కన్యకలుగను, ఉండి వారి వారి స్థానములలో క్రీస్తుప్రభువును వారి వారి స్థితుల ప్రకారము కలిగియుందురు.

ప్రార్థన:– ప్రియ ప్రభువా! నీ రెండవ రాక కాలమునకు సమీపములోనున్న మమ్ములను నీరాకతో, మహిమ మేఘములో కలిసికొను రాణి అంతస్థునకు మమ్మును సిద్ధపరచుమని యూదులను, ఇతరులను రాజ్యపాలకులుగా చేయుటకు వచ్చుచున్న క్రీస్తు రాజుపేర వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నా పావురము నా నిష్కళంకురాలు ఒక్కతే. ఆమె తన తల్లికి ఒక్కతే కుమార్తె కన్నతల్లికి ముద్దుబిడ్డ. స్త్రీలు దానిచూచి ధన్యురాలందురు. రాణులు, ఉపపత్నులు, దానిపొగడుదురు." పరమ. 6:9.

ప్రార్థన:– శూన్యమైనదానిలో నుండి సుందరసృష్టిని కలిగించుటకు పలికిన ప్రభువా! మమ్మును మహిమ పావురముగా మార్చుటకు మాతో మాటలాడుమని నిత్యము సర్వసృష్టితో మాటలాడుచున్న దేవుని సృష్టికి ఆదియునైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియుడు ప్రియురాలిని చూచి కళంకము లేని పావన పావురముగా మెచ్చుకొనుచుండెను.

ఒకే సంఘము:– దీనిలో మూడు భాగములున్నవి. 1) పావురము. 2) నిష్కళంకురాలు 3) ఒక్కతే కుమార్తె. ప్రభువు మన సంఘమునకు ఈ మూడు బిరుదులు ఇయ్యబడెను. ఎంత ధన్యురాలు?

పావురము:– ఈ పావురమును గూర్చి పరమగీతమంతటిలోను చూడగలము. పరమ. 2:12నందు పావురముయొక్క స్వరమును గూర్చియు 2:14నందు ఎగిరే పావురముయొక్క క్రియను గూర్చియు చెప్పబడి యున్నది. 5:12లో పావురము యొక్క నేత్రములను గూర్చి వ్రాయబడి యున్నది. 1:15లో కూడ పావురముయొక్క నేత్రములను గూర్చి వ్రాయబడి యున్నది. 5:2నందు నిష్కళంకపావురమని సంబోధింపబడియున్నది. అట్లే 6:9లో కూడ పావురము నిష్కళంకురాలని వ్రాయబడియున్నది. గాని సంబోధన లేదు. ఇదే భేదము. 5:2లో సంఘము కొంత మందస్థితిలో నున్నది. ఇక్కడ అదిలేదు. 5:2నందు సంఘము

మందస్థితిలో నున్నందున సంఘమునకు సంతోషములేదు. గాని ప్రియునికి సంతోషమున్నది. గనుకనే పావురమా! అని పిలిచెను. 6:9లో ఉబాయయూకు సంతోషమున్నది. ఎందుకనిన 5:6లో ప్రభాయువు కనబడలేదని చింత ఉన్నప్పటికిని 6:3లో అతడు నావాడని చెప్పుటను బట్టిచూడగా ప్రియురాలియొక్క చింతపోయినది. కాబట్టి 6:9లో ఉబాయయూకు సంతోషము కూదు. దీనిలో ఒక్కతే అను ఒక్క మాట మాత్రమే చేర్చబడూనది. సంఘము చింతలో నున్నప్పుడు ప్రభాయువు పావురమా! అని పిూచుట హూన సంఘమునకు ఉద్రేకము కలిగించిరి. ఆ ఉద్రేకముయొక్క ఫూము నేటి పాఠములో నున్నది. పావురము అనగా పరిశుద్ధాత్మ అని మనము నేర్చుకొంటిమి. పరిశుద్ధాత్మయే సంఘమును పెండ్లికుమార్తెగా సిద్ధము చేయుచున్నందున సంఘము పావురముగా మార్చబడవలెను. అప్పుడు సంఘము పావురముగా ఎత్తబడును. ఇదివరకు పావురమును గూర్చిన మాటలో కళంకము లేనిదని ఉన్నది. గాని సంపూర్తి లేదు. అనగా చెడు అర్ధములేదు. ఏూనగా మా అబ్బాయి చదువుకొనుచునే ఉన్నాడు. గాని ఇంక చదువు పూర్తికాలేదు. అట్లే సంఘము ఒకదరినుండూ సంపూర్తి యగుచునే ఉన్నది. సంపూర్ణమైనస్థితి వచ్చువరకు సిద్ధపరచుచునే ఉండును. సిద్ధమైన తరువాత ఈ సంఘమనే పావురము పరిశుద్ధాత్మ పావురముతో ఏకమై పరమునకు తుర్రున ఎగిరిపోవును. అంతవరకు సంఘము తన స్వంత పనిమీద, సువార్త పనిమీద ఎగురుచునే ఉండును. బండ సందూలోను, పేటు బీటూలోను, సంచరించుచునే ఉండును. (2:14).

పైన వ్రాసిన మూడు మాటూలో 'నా' అనునది ముఖ్యమైనది:- అనగా నా పావురము, నా నిష్కళంకురాూ, నాకు ఒక్కతే 'నా' అనునది హక్కుగూ మాటగా నున్నది. పై వచనమూలో పావురము ఎగురుట, ఆశ్రయించుట, కూయుట అని ఉన్నది. గాని సంపూర్ణత పావురముగా లేదు. అయితే 6:9నందు నా పావురమూను మాటనుబట్టి సంపూర్ణత కనబడుచున్నది. పావురము ఇంత కాూమునుండూ అనేక శ్రమూలో నున్నను పావురముగానే ఉన్నది. చెడులేదు. వజ్రము పెంటమీద నున్నను వజ్రము వజ్రమే. అట్లే విశ్వాసికి ఎన్ని కష్టమూు వచ్చినను పిశాచి ఎన్నిరీతూ బాయయము పెట్టినను తన ఆత్మీయస్థితి మానదు, మారదు. పరిశుద్ధాత్మ యొక్క ూక్షణమూు సంఘములోనికి వచ్చును. ఆత్మపావురము యొక్క ూక్షణమూన్నీ సంఘపావురమునకు వచ్చినవి. గనుక ఎగురుటకు సిద్ధమాయెను.

నిష్కళంక పావురము:- సంఘము పరిశుద్ధాత్మ పావురము వ్లూ పావురమైనప్పటికిని, ఎంత పరిశుద్ధాత్మ బాప్తిస్మము పొందినప్పటికిని లోకములో యున్నందున కళంకము కొద్దిగానైనను అంటుకొనకుండా ఉండదు. అయినప్పటికిని ఆమె నిష్కళంకురాలే. ఎందుకనగా ప్రభాయువును ఎదుర్కొను సమయమునకు ఆ కళంకము పూర్తిగా పోయినది. సంఘముయొక్క కళంకస్థితి ఈ పుస్తకములో ఎత్తుటలేదు. ముగింపు

స్థితినే ఎత్తుచున్నాడు. పూర్తిచేయువాడు ఆయనే. పూర్తికాలేము అని అనగలుమా? సంఘము నిరుత్సాహపడును గాని ప్రభువు నిరుత్సాహపడరు. పేతురు పడునని ప్రభువునకు తెలియును గాని పేతురునకు తెలియదు. పేతురు లేచును. గొప్పపని చేయునని ప్రభువునకు తెలియును. గనుకనే మీ సహోదరులను బలపరచుమని చెప్పెను. అదేవిధముగా ఈ గ్రంథములో మేకపిల్లలను మేపుమని పెండ్లి సంఘముతో చెప్పినట్లు వ్రాయబడునది (ప॥గీ॥ 1:8) ప్రభువు నిరీక్షణనుబట్టి పేతురు లేచెను. గొప్ప పనిచేసెను. ఈ కాలాంతమందు పెండ్లికుమార్తె లేచును. గొప్ప పని చేయును. సంఘము నిష్కళంక స్థితిలోనికి వచ్చునని ప్రభువునకు తెలియును గనుక నిష్కళంకురాలని వర్ణించెను.

సంఘము ఒక్క సంఘమే:– ఈ సంఘము ఒక్కటే అనుమాటలోను, ఒక్కతే కుమార్తె అను మాటలోను, ముద్దుబిడ్డ అనుమాటలో ఇమిడియున్నది. ఈ మూడుమాటలు ఒకే అర్థమును తెలుపుచున్నవి. ఒకే సంఘము ఎట్లు ఒకటై యుండును? దైవారాధనచేయు సంఘములు బైబిలులోకములో అనేకములు కలవు. సభలు కూడా అనేకములు కలవు. తుదకు వీటన్నిటినుండి పెండ్లికుమార్తె అని పిలువబడు ప్రత్యేక సంఘము ఒకటి వచ్చును. ఇది ఈ సంఘములో గుప్తమైయున్నది. ఇది ప్రభువు రెండవ రాకడలో బహిరంగములోనికి వచ్చును. అంతకుముందు కొద్దిగా వచ్చునుగాని స్పష్టముగా కనబడదు.

ఒక్కతే ముద్దుబిడ్డ:– క్రైస్తవ సంఘమునకు ఒక్కతే ముద్దు బిడ్డ. సంఘములన్నిటిలోనుండి బయలు వెడలిన పెండ్లికుమార్తె సంఘమే.

స్త్రీలు దానిని చూచి ధన్యురాలందురు:– ఈ పెండ్లి సంఘమును రక్షితులుగా నున్న స్త్రీలందరు చూచి ధన్యురాలందురు.

రాణులు, ఉపపత్నులు దానిపొగడుదురు:– 6:8నందు రాణులు పెండ్లికుమార్తె సంఘమనియు, రక్షితులు అనగా అరువదంతలు పంట. రక్షితులు మోక్షములో నున్నవారు వీరిని ఉపపత్నులుగా పోల్చితిమి. ఈ ఉపపత్నులు రాణిని కొనియాడుదురు.

రాణులు:– ఎస్తేరు రాణి వష్తిరాణి. ఎస్తేరు రాణిని అందరు పొగడుచున్నారు. తన స్వజనులైన యూదులను మరణస్థితి నుండి తప్పించి నందున ఎస్తేరు అందరిచేత కొనియాడబడునది. తుదకు వష్తిమల్లుకూడా కొనియాడబడి యుండవచ్చును. ఆవాదికయ సంఘ అంతస్థులోని పెండ్లికుమార్తెగా నున్న ఈమె క్రీస్తుప్రభువు జయించి తండ్రి సింహాసనముపై కూర్చున్నట్లు ఈ ఆవాదికయ సంఘమైన పెండ్లికుమార్తె జయించి ప్రభువు సింహాసనము నందు కూర్చొనియున్నది (ప్రక. 3:21). ఈమె వెయ్యేండ్ల పరిపాలనా కాలములో రారాజైన క్రీస్తుతోకూడ బైబిలుమీదికి రాణిగా వచ్చును. ఈమెను మిగతా ఆరు అంతస్థులలోనివారు కొనియాడుదురు (ఏడేండ్ల శ్రమకాలములో) క్రీస్తుప్రభువు కొరకు హతసాక్షులైనవారును పునరుత్థానులైన క్రీస్తుప్రభువుతో వెయ్యేండ్ల

పరిపాలనలో పరిపాలింతురు. ఈ పరిపాలించువారు కూడా రాణివరుసలోనివారే. కాని లవొదికయ అంతస్థులో వెళ్ళిన రాణులతో సమానులు కాదు. లవొదికయ అంతస్థులో వెళ్ళిన రాణులను, 7ఏండ్ల శ్రమ కాలములో హతసాక్షులై పరిపాలనకు వచ్చిన రాణులైన వీరు కొనియాడుదురు (ప్రక. 20:4-6).

ప్రార్థన:- ప్రియప్రభువా! నీ పావనాత్మతో నింపి క్రైస్తవ సంఘమునకు ముద్దుబిడ్డయైన వధువు సంఘ అంతస్థునకు మమ్మును సిద్ధపరచుమని మహిమరాజైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"సంధ్యారాగము చూపట్టుచు చంద్రబింబమంత అందముగలదై సూర్యుని అంత స్వచ్ఛముగను కళలునుగలదై వ్యూహితసైన్య సమభీకర రూపిణియునగు ఈమె ఎవరు?" పరమ. 6:10.

ప్రార్థన:- ఈ గీతమునందు వధువునకు నీ కళలుద్దుటకు మాటలాడుచున్న ప్రభువా! మాకును నీ సుందర కళలుద్దుటకు మాతో మాటలాడుమని నీతిసూర్యుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

పరమ. 3:6నందు ఇదేమి? అని సంఘ వధువును చూచి ఆశ్చర్యపడునట్లు ఈ వచనమునందు ఈ సంఘముయొక్క సౌందర్య రూపమును చూచి ఈమె ఎవరు? అని ఇతరులు పలుకుచుండురి.

సంధ్యారాగము చూపట్టుచు:- ఉదయమున కనబడు కొద్దిపాటి ఎండ, లేక ప్రొద్దుపొడుపు ఎండ. సాయంకాలమున ప్రొద్దుకుంకు సమయమున కనబడు ఎండ. దీనిని సంధ్యారాగమందురు. చూపట్టుచు అనగా కనబరచుచు లేక చూపించుచు అని అర్థము.

ప్రొద్దుపొడుపుటెండ సౌఖ్యముగను, ఇష్టతరముగాను ఆనందము గాను ఉండును. ఎందుకనగా చీకటి గతించి పగటి రాజ్యములో ప్రవేశింతురు. అట్లే క్రీస్తును మొదట తెలిసికొన్నప్పుడు రాత్రికాల చీకటివలెనున్న వారి పాపపు జీవితముపోయి నీతి సూర్యునికాంతి కలుగగానే కొద్దిపాటి అనుభవము వచ్చును. నీతి సూర్యునియొక్క కాంతిలో సహవాసములో దినదినము వృద్ధిపొందగా కాంతిగల, ఆనందకరమైన అనుభవము కలుగును. నీతి సూర్యుడైన క్రీస్తుప్రభువు నరరూపిగా లోకమునకు వచ్చునను వాగ్ధాన కాలము సంధ్యారాగం వంటిది. అబ్రాహాము, మోషే మొదలు ప్రవక్తలు వచ్చువరకు ఈ సంధ్యారాగము యొక్క కాంతి హెచ్చయినది. ఆ నీతి సూర్యుని జన్మకాలమే సంధ్యావేళ. అక్కడనుండి ప్రభువుయొక్క జీవితాంతము వరకు ఈ కాంతి ఇంక హెచ్చయినది. నీతిసూర్యుడైన ప్రభువునుబట్టి క్రైస్తవ సంఘము ప్రారంభమైనది. ఈ ప్రారంభకాలము సంధ్యారాగము వంటిది. అప్పటినుండి ఈ క్రైస్తవ సంఘము ఈ నీతిసూర్యుని సహవాసములో పెరిగి వృద్ధిపొందుచున్నది. యోబు.

38:12-15. వరకు ఉన్నట్టు 1) ఈ అరుణోదయము భూమి దిగంతముల వరకు వ్యాపించును. 2) అది దుష్టులను తనలో నుండకుండ దులిపివేయును. 3) నీతి సూర్యుడు 4) మార్పు కనబడును. 5) క్రీస్తుప్రభువు పెట్టిన సద్గుణములు బయలుపడును. స్వనీతి వెలుగుపోవును. దుష్టబాహువు విరగగొట్టబడును. అట్లే క్రీస్తును కలిగిన ప్రతి విశ్వాసి ఈ విధముగా పూర్తిగా ఆత్మీయరీతిగా అందముగా నుండును. దీనినే సంధ్యారాగమందురు.

చంద్రబింబమంత అందముగలదై:- అనగా సూర్యునివలన చంద్రునికి కాంతి వచ్చును. దానినే వెన్నెల అందురు. ఇక్కడ వధువు సంఘము చంద్రబింబమునకు పోల్చబడలనది. చంద్రుడు సూర్యకాంతిని తీసికొని లోకమునకు ప్రకాశత నిచ్చుచున్నట్లు నీతిసూర్యుని కాంతిని క్రైస్తవ సంఘము తీసికొని ఆ కాంతిని కనబరచుచున్నది. చంద్రబింబము 15 దినములు హెచ్చుచుండును. 15 దినములు తగ్గుచుండును. అట్లే భూమిమీదనున్న విశ్వాసియొక్క జీవితముకూడా ఉన్నది. గనుకనే చంద్రబింబమునకు పోల్చబడలనది. ఇక్కడనున్న చంద్రబింబమను క్రైస్తవ సంఘము క్రీస్తు ప్రభుని కాంతిని తీసికొని ప్రకాశించుచున్నది. కనుకనే చంద్రబింబమంత అందము గలదని పోల్చిరి. ఈ చంద్రబింబముయొక్క కాంతి చల్లగను, తెల్లగను, అందముగాను, హాయిగను ఉండును. అట్లే క్రైస్తవ సంఘకాంతియునుండును. ప్రకటన 12వ అధ్యాయములోని స్త్రీ క్రైస్తవ సంఘము. ఆమె సూర్యుని ధరించుకొనెను. ఆమె పాదముల క్రింద చంద్రుడును, శిరస్సుమీద పండ్రెండు నక్షత్రముల కిరీటమును ఉండెను. క్రైస్తవ సంఘవధువు నీతిసూర్యుడైన క్రీస్తును ధరించుకొనెను. ఈ వధువు లోకమను చంద్రుని తన పాదములక్రింద త్రొక్కెను. ఈమె క్రైస్తవ సంఘములోని 12 గుంపులను పోలిన విశ్వాసులను కిరీటముగా ధరించుకొన్నది. ప్రక. 12వ అధ్యాయములోని చంద్రుడు లోకమునకు పోల్చబడలనది. ప్రకటనలోని (12 అధ్యా॥) వధువు క్రీస్తునే పూర్తిగా ధరించుకొన్నందున ఈ లోకముతో నిమిత్తములేదు, గనుక లోకమను చంద్రుని తన పాదముల క్రింద త్రొక్కెను. అయితే పరమ గీతములోనున్న చంద్రుడు వధువు సంఘమునకు పోల్చబడెను. ఈ వధువు సంఘము క్రీస్తుతో సహవాసమును హెచ్చుచేసికొని క్రీస్తుప్రభువులోని కాంతిని సంపాదించుకొని సుందరమైన చంద్రబింబమైనది.

సూర్యుని అంత స్వచ్ఛతయును, కళయునుగలదై:- (మలాకీ. 4:2 మత్త. 17:2 ప్రక. 1:16) నీతి సూర్యుడైన క్రీస్తు ప్రభువుతో సహవాసము కలిగి సుందరమైన చంద్రకళను తెచ్చుకొన్న ఈ వధువు ఇంకా హెచ్చయిన సహవాసమునుబట్టి నీతి సూర్యునియొక్క కళను కూడా తెచ్చుకొన్నది. క్రీస్తు ప్రభువు నీతి సూర్యుడైయున్నాడు (న్యాయాధి 5:31 మత్త. 13:43). క్రీస్తు స్వరూపము మీయందు ఏర్పడు పర్యంతము మీ విషయమై మరల నాకు ప్రసవ వేదన కలుగుచున్నది. (గలతీ. 4:19) ఈ రీతిని అపోస్తులుడైన పౌలు క్రీస్తు రూపమును సంపాదించుకొనెను. నేను క్రీస్తును పోలి నడచుకొన్న ప్రకారము

మీరు నన్ను పోలి నడచుకొనుడు (1కొరింథి. 11:1) మన దీన శరీరమును తన మహిమగల శరీరమునకు సమరూపము గలదానిగా మార్చును (ఫిలిప్పీ. 3:21) ప్రభువునే పోలియుందుము (1యోహాను 3:2) ప్రభువుయొక్క పోలికను ధరింతుము (1కొరింథి. 15:49) క్రీస్తు ప్రభువు తన సంఘమును ప్రేమించి అది కళంకమైనను, ముడతయైనను అట్టిది మరిఏదైనను లేక పరిశుద్ధమైనదిగాను, నిర్దోషమైనదిగాను, మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువబెట్టుకొనవలెనని (ఎఫెసీ. 5:27). క్రీస్తుప్రభువు ఆయన స్వరూపమును సమముగా సంఘమునకిచ్చెనని పై వచనములలో చూచుచున్నాము. అందుకే క్రీస్తు ప్రభువు నీతిసూర్యుడైనట్లు వధువు సంఘము సూర్యుని కళగల రూపమును సంపాదించుకొన్నది. స్వచ్ఛమైన కళ కావలెననిన వాక్యమును పూర్తిగా చదువవలెను. విడువవలసిన వాటిని విడువవలెను పొందవలసిన వాటిని పొందవలెను. ఇచ్చిన శక్తులను వాడుకొని ప్రభువుతో సహవాసము వృద్ధిచేసికొని ఆయనను చూచి ఆయన స్వరమును విని, శ్రమ అయినను కష్టమైనను, కరువైనను ప్రియునిపైగల ప్రేమను వృద్ధిచేసికొని ఎప్పుడును ఆయన తలంపే కలిగియుండవలెను. క్రీస్తుప్రభువు మానవత్వములో ఉండి దేవుని దివ్యలక్షణములను, కళను, కనపరచునట్లు వధువు సంఘము కూడా ఆయన చూపిన కళలనే కనపరచవలెను. ఉదా:- ప్రభువు తనను చంపుచున్న శత్రువులను క్షమించుటకై ప్రార్థించినట్లు స్తెఫనుకూడ తన్ను చంపుచున్న శత్రువులను క్షమించెను.

వ్యూహితసైన్య సమభీకర రూపిణి:- పంక్తులుగా తీర్చి యుద్ధమునకు సిద్ధపరచబడిన సైన్యము. క్రీస్తుప్రభువు గెత్సేమనె తోటలో ప్రభువు పేతురుతో నేను తండ్రిని వేడుకొన్నయెడల పండ్రెండు వ్యూహముల సైన్యముకంటె ఎక్కువమంది దూతలను నాకు పంపునని చెప్పెను. పరలోకమందు వ్యూహపరచబడిన సైన్యము దూతలైయున్నారని చూచు చున్నాము. వారితో సమానమైన సైన్యముగా పెండ్లికుమార్తెను పోల్చుచున్నారు. పరలోకపు సైన్యము భూలోకపు శత్రువులకు ఎలాగు భయము పుట్టించునో అట్లే వ్యూహపరచబడిన సైన్యమైన ఈ వధువు భయము పుట్టించునదై యున్నది. ప్రభువు వేడుకొనిన ఒక్క పనికే 12 వ్యూహముల సైన్యము వచ్చునని పలికిరి. 1 వ్యూహము అనగా ఆరువేలమంది యోధులు 12 వ్యూహములకు 72 వేల యోధులు అయిన ఆదామునుండి రెండవరాక వరకు అన్ని దేశముల నుండి తయారై వెళ్ళిన, తయారగుచున్న ఈ సైన్యము ఎంతో, ఎవరును లెక్కింపలేరు. సైన్యముయొక్క భీకరరూపము సాతానుకు, పిశాచములకు, అంతెక్రీస్తుకు, అబద్ధప్రవక్తకు, దయ్యములకు వాటి అనుచరులందరికి భయము పుట్టించు భీకరరూపము గలిగిన వ్యూహపరచబడిన సైన్యమైన వధువు సంఘమే.

ప్రార్థన:- ప్రియప్రభువా! నీ పరిపూర్ణ రూపము కలిగి మా శత్రువైన సాతాను, పిశాచములకు భయము పుట్టించు వారినిగా మమ్మును సిద్ధపరచుమని సర్వసైన్యములకు సైన్యాధిపతియైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"లోయలోని చెట్లు ఎట్లున్నవో చూచుటకు ద్రాక్షచెట్లు చిగిర్చెనోలేదో దాడిమ వృక్షములు పూతపట్టెనో లేదో చూచుటకు నేను అక్షోట వృక్షోద్యానవనమునకు వెళ్ళితిని." పరమ. 6:11.

ప్రార్థన:- జుంటితేనె ధారలకంటె మాధుర్యమైన వాక్కుగల ప్రభువా! నీ మధురవాక్కును మాకందించుమని మహిమగల యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియుడు ఉద్యానవనమైన ప్రియురాలిని చూడవచ్చెను. 4:16నందు ప్రియురాలు ప్రియుని ఉద్యానవనమనబడిన (క్రైస్తవ సంఘమనే) ఉద్యానవనమునకు రమ్మని కోరుచున్నది. 5:1 6:2నందు కూడ ఉద్యానవనమును గూర్చి కలదు.

లోయ:- అనగా శ్రమ. విశ్వాసియొక్క జీవితములో ఈ లోయ కాలముండక మానదు. ఒక్కొక్క మారు ఎన్ని ప్రార్థనలు చేసినను ప్రభువు విననట్టు కనబడును. దీనిని నిశ్శబ్దకాలము అనికూడ అనవచ్చును (హబక్కూకు 1:2). ఒకప్పుడు విశ్వాసి ప్రార్థింపగానే ఆదరణ, ధైర్యము, విశ్వాసాభివృద్ధి, కలుగును. మరియు ఆయన దర్శనముకూడ కలుగును. నెరవేర్పు కలుగును. అయితే ఒక్కొక్క సమయమందు ఎంతపట్టుదలతో, ఎన్నాళ్ళు ప్రార్థించినను ఏమియు అనుభవము కలుగదు. ఈ స్థితికి ఈ వచనములో లోయ అనుపేరు వచ్చినది. లోయ అనునది ఈ ప్రక్కను, ఆ ప్రక్కను కొండలుండుట వలన మూయబడియుండును. ఆరుబయట నున్నంత బహిరంగముగా నుండదు. అంత కాంతి కూడా ఉండదు. అనేకమార్లు విశ్వాసి ఇట్టి లోయలో నడిపింపబడును. అప్పుడు దిగులు దిగులుగా నుండును. గాడాంధకారపు లోయలో నేను సంచరించుచున్నానని కీర్తన. 23:4లో ఉన్న సంగతి ఇక్కడ జ్ఞాపకమునకు వచ్చుచున్నది. లోయ అనుమాటకు విశ్వాసియొక్క జీవితములో నిశ్శబ్దకాలమనియు, కష్టకాలమనియు అర్థమగును. నేను కష్టము అనుభవించుచుండగా ఆయన నా దగ్గరలేరు అని అనుకొనుట విశ్వాసియొక్క లక్షణముకాదు. నేను లోయలో సంచరించియున్నను నీవు నాకుతోడై యున్నావు గనుక ఏ అపాయమునకు భయపడను అని కీర్తన. 23:4నందే ఉన్నది.

కీర్తన. 31:24లో యెహోవా కొరకు కనిపెట్టువారలారా! మీరందరు మనసున ధైర్యము వహించి నిబ్బరముగా నుండుడి అని ఉన్నది. ఇది నిశ్శబ్దకాలమునకు తగిన వాక్యమైయున్నది. నేను తరచుగా కనబడి, మాట్లాడినందుననే, నా విశ్వాసి వృద్ధిపొందుట ధైర్యముగా నుండుట? నేను సంఘము నిమిత్తమై అదివరకు చేసిన పని అంతయును వట్టిదేనా? ప్రభువు ఈ రీతిని పలికినట్టు భావించుకొనవలెను. నేటికాలమందు మన అనుభవము కూడ ఇట్టిదైయున్నది. దావీదు మహారాజు తన జీవితములో ఈ శ్రమానుభవము గల లోయలో

సంచరించినందువలన భూమిమీద దేవరాజ్య స్థాపనచేయు రాజైయున్నాడు ప॥గీ॥ 2:1లో నేను లోయలోపుట్టు పద్మము వంటిదానను అని ఉన్నది. అనగా లోయలో పెరుగు పుష్పమునకు కాపుదల ఉన్నది. దీనిభావము 2:1నందు చూచిన తెలియును.

లోయలోని చెట్లను చూచుటకు:- ఈ లోయలోని చెట్లను, వాటి ఫలితములను, చూచుటకు ప్రియుడు వెళ్ళియున్నారు. ప్రియుడు వెళ్ళి చూచెదనని ఉన్నది. ఆయనవెళ్ళి చూడకపోయిన తెలియదా? తెలియునుగాని బైబిలు మానవ భాషలో వ్రాయబడినందున ఇట్లు వ్రాయుట అవసరము దీని భావమేమనగా సంఘము తెలిసికొనుటకు ఇట్లు వ్రాయబడినది. ఆది. 18:21లో ఈ శైలి ఉన్నది. నేను దిగిపోయి నా యొద్దకు వచ్చిన ఆ మొర చొప్పుననే వారు సంపూర్ణముగా చేసిరో లేదో చూచెదను. ఆయన వారి దగ్గరకువెళ్ళి చూచినందున వారు తెలిసికొనిరి.

ద్రాక్ష, దానిమ్మ, అక్షోట వృక్షములు:- ఇవి మూడు రకములు. వీటి ఫలితములు కూడ మూడు విధములుగా నున్నవి. అట్లే క్రైస్తవ సంఘమను ఈ ఉద్యానవనములో నున్న విశ్వాసులయొక్క అనుభవములు మూడు రీతులుగా నున్నట్లు తెలియుచున్నది.

ద్రాక్షవల్లులు చిగుర్చుట:- చిగుర్చుట అనగా విశ్వాసులలో అనేక నూతనానుభవములు చిగురువలె కనబడును. ముందు మనుష్యుడు తన పాపముల విషయములో పరిశుద్ధాత్మ ద్వారా పరితాపము నొంది, పాపములను ఒప్పుకొని పాపపరిహారము నొందిన తరువాత కలుగునట్టి అనుభవములే ఈ చిగురునకు పోల్చబడినవి. 1) ప్రార్ధన అనగా ఇష్టము లేనివారు మార్పుచెందిన తరువాత ప్రార్థించకుండ ఉండలేరు. 2) వాక్యములు ఆసక్తిగలిగి తీవ్రముగా చదువుదురు. 3) తనకు కలిగిన మేళ్ళకై స్తుతింతురు. కీర్తనలు పాడుదురు. 4) తన జీవితములోనికి పాప సంబంధమైన కళంకము రాకుండా జాగ్రత్తగా నుందురు. 5) బోధ వినుటకు శ్రద్ధ కలిగియుందురు. ప్రభువును గూర్చి తమకు తెలిసిన విషయములను ఇతరులకు చెప్పుటకై ఆశింతురు. 6) తోటి విశ్వాసుల సహవాసము కలిగియుండిరి ఆరాధనాది కార్యక్రమములలో పాలుపొందుచు దైవదీవెన కోరి కానుకలిత్తురు. 7) ప్రభువు వద్దనుండి జవాబు పొందుటకు కనిపెట్టుకొని ఉందురు. ఇవన్నియు చిగురులకు పోల్చబడియున్నవి. ఈ అనుభవములు గలవారే చిగురించినవారు.

2. పుష్పించిన దానిమ్మ వృక్షములు:- పై అనుభవములకంటె ఎక్కువైన అనుభవములు కలిగి ఉండుటయే ఈ స్థితికంటె గొప్పది. పరిశుద్ధాత్మను పొందుట, పరిశుద్ధాత్మచేత నింపబడుట, పరిశుద్ధాత్ముని చేత వెలిగింపబడుట, పరిశుద్ధాత్మునిచేత నడిపింపబడుట, పరిశుద్ధాత్మచేత కృపావరములు కలిగి, కృపావరములు వాడుకొని నూతనానుభవములను సంపాదించుకొనుట ఇట్టి అనుభవములే క్రైస్తవ సంఘములో పుష్పముల వంటివి. పుష్పములయొక్క రంగు, పరిమళము, ఆనందమును కలిగించునట్లు పై అనుభవము వలన సంఘమునకు ఆనందము కలుగును.

3. అక్షోట వృక్షములు:- (యెహెజ్కేలు 31:8) అనగా మనవాడుకలో నున్న అక్షోట కాయలు. ఇవి ఫలములు. విశ్వాసియొక్క అనుభవములోగల ఫలములకు పోల్చబడినవి. ప్రభువునకును, విశ్వాసికిని కలిగిన సహవాస అనుభవమునందు విశ్వాసి ప్రభువును చూచుట, ప్రభువు మాటవినుట జరుగును. ఇట్లు సహవాసము పెరిగినకొలది పరలోకదూతలు, పరిశుద్ధులు, భూలోక పరిశుద్ధులు కనబడుట మాట్లాడుట కూడ జరుగును. ఇట్టి సహవాస అనుభవములో కలుగు అనుభవములే ఫలములకు పోల్చుచున్నాము. ద్రాక్షదానిమ్మ, వృక్షముల స్థితికంటె అక్షోట వృక్షముల స్థితి గొప్పది. అందుకనే దీనికి అక్షోట వృక్షోద్యానమను పేరు వచ్చెను. ఉద్యానవనమునుగూర్చి 4:12 4:16 5:1 6:2నందు చూడగలము. అక్కడ ఈ ఉద్యానవనమును గూర్చిన విషయములు గలవు. ఆ అనుభవములుగలవు. ఆ అనుభవములను మించిన అనుభవము ఈ ఉద్యానవనమునందు కనబడుచున్నది. అందుకనే ఈ ఉద్యానవనమునకీ పేరు కలిగినది.

ప్రార్ధన:- ప్రభువా! ఉద్యానవనము వలన మాకు ఎట్టి హాయి, ఆనందము కలుగుచున్నదో అట్లే మా ఆత్మీయ జీవితమును వృద్ధిచేసి నీకు హాయిని, ఆనందమును కలిగించు ఉద్యానవనముగా మమ్మును సిద్ధపరచుమని యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"తెలియకయే నా జనులలో ఘనులగువారిరథములను నేను కలిసికొంటిని." పరమ. 6:12.

ప్రార్ధన:- అల్పులను ఘనులుగా మార్చిన ప్రియప్రభువా! మమ్మును ఘనులుగా మార్చుటకు మాతో మాటలాడుమని అన్ని నామములకంటె ఉన్నత నామధారియైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనము ప్రియుడైన ప్రభువు ప్రియురాలైన సంఘమును గూర్చి పలుకుచుండెను.

తెలియకయే:- ప్రియునికి తెలియదా? తెలియునుగాని ఆయా సమయములలో తెలిసినను, తెలియనట్టు మాట్లాడిన సంగతి మనము చూచుచున్నాము. ఉదా: 1) యోసేపు ఐగుప్తులో యువరాజుగా నున్న కాలమందు తన సహోదరులు యోసేపునొద్దకు వచ్చినప్పుడు యోసేపు ఎవరో ఆయన సహోదరులకు తెలియదుగాని యోసేపునకు తెలియును. తెలిసినను యోసేపునకు తెలియనట్టు మీరెవరని తన సహోదరులను ప్రశ్నించెను. ఎందుకనగా తాను యోసేపని వారికి తెలియకుండుటకు ఇట్లు ప్రశ్నించెను. యోసేపని వారికి తెలిసిన ఎడల వారు ధాన్యము కొరకు మరల యోసేపు నొద్దకు రారు. రానియెడల తన సహోదరులకు తన తండ్రిలు ఇంటివారికి ఆహారముండదు. అదివారికి నష్టము. గనుక యోసేపు తన ప్రేమ సహోదరులకు అర్ధమగువరకు తనను బయలు పరచుకొనలేదు.

అట్లే క్రీస్తు ప్రభువు పునరుత్థానుడైన తరువాత ఎమ్మాయికి వెళ్ళు శిష్యులను కలిసికొని యెరూషలేమునందు జరిగిన సంగతులను ఎరిగియుండియు తెలియని వానివలె ఆయన మీరు నడచుచు ఒకరితో నొకరు చెప్పుకొనుచున్న ఈ మాటలేమని అడిగెను (లూకా. 24:17) ఇట్లు ప్రభువు తెలిసినను తెలియనట్లు సంభాషించు (ప్రశ్నించు) విషయము ఈ చరిత్రను బట్టి తెలియుచున్నది. అట్లే ఈ గీతములోని "తెలియకయే" అనుమాట కూడ తెలిసియుండియు తెలియకయే అని పలుకుచున్నది.

ఘనులు:– రాజ్య విషయములలో, విద్యలో, ఉద్యోగములో, దానములో, జ్ఞానములో, లోకవిషయములో అనేక రీతులైన ఘనులు కలరు. ఇక్కడ ఈ ఘనులను గూర్చి ప్రియుడు పలుకుటలేదు గాని నా జనులలో ఘనులెవారని పలుకుచున్నారు. నా జనులు అనగా దేవుడు తమకు దేవుడుకాగల జనులు దాసులు. ఆయన తనకు స్వాస్థ్యముగా ఏర్పరచుకొను జనులు వీరే దాసులు, ఘనులు (కీర్తన. 33:12 1పేతురు. 2:9).

1. యోసేపు:– ఐగుప్తు దేశములో బానిసగానున్నను ఐగుప్తు దేశమంతటిని కరువులోనికి వెళ్ళకుండ కాపాడి, సమృద్ధిగా ఆహారమును సమకూర్చుటకు దైవాత్మగల జ్ఞానసంపన్నుడు. ఈయనే ఐగుప్తు దేశమంతటిలోను ఘనుడు.

2. మోషే:– ఏ దేశజనులును జయింపలేని బలమైన సామ్రాజ్యము గల ఐగుప్తుదేశములోనుండి ఏ ఆయుధామునైనను వినియోగింపక, దైవశక్తిచేత బానిసలైన ఇశ్రాయేలీయులను విమోచించిన ఘనుడు.

3) దావీదు:– యెహోవా యుద్ధములుచేసి భూమిమీద దేవ రాజ్యమును స్థాపించిన ధీరుడైన రాజైన దావీదు ఘనుడు.

అపోస్తులు:– విద్యలేని పామరులైన అపోస్తులు దేవ కుమారుడైన క్రీస్తు ప్రభువును వెంబడించినందున పరలోకరాజ్య పట్టణమునకు పునాదులైన ఘనులైరి.

9. యోహాను:– భూమిమీదనే ఉండి, పరలోకమునకు ఎక్కిపోయి పరలోకము యొక్క మహిమ సౌందర్యమును లోకమంతటికిని చూపుటకు ప్రకటన గ్రంథమును వ్రాసిన ఘనుడు. ఇట్టి ఘనులు పాత నిబంధన, క్రొత్త నిబంధన సంఘకాలమందును, నేటికాలమందును అనేకులు కలరు.

రథములు:– పూర్వకాలమందు రాజులు యుద్ధములకు వినియోగించిన రథములు (నిర్గమ. 14:7). ఏలీయాను పరమునకు కొనిపోయిన అగ్నిరథము (2 రాజులు 2:11) పత్మసు ద్వీపములోనున్న యోహాను యొక్క ఆత్మను పరమునకు కొనిపోయిన రథము పరిశుద్ధాత్మయే (ప్రక. 4:2) దేవుని రథములు 2 రాజులు6:17 7:6 కీర్తన. 68:17 వ్రాయబడిన ఈ రథములయొక్క పనిని బైబిలు గ్రంథమునందు చూడగలము. క్రీస్తుప్రభువు ఆరోహణ సమయమందు క్రీస్తుప్రభువును పరమునకు కొనిపోయిన మేఘమే పెండ్లికుమార్తెను పరమునకు తీసికొని వెళ్ళుటకు

పెండ్లికుమారునిగా మధ్యాకాశములోనికి తీసికొని రానైయున్న ఈ షెఖీనా మేఘమే ఒక రథము. పెండ్లి కుమార్తెను కొనిపోవు రథములు (1థెసు. 4:17) ప॥గీ॥ 6:12లోని రథములు. ఇదివరకు తర్జుమాలో రథములని వ్రాసిరి. గాని ఈ పాఠమునకు ఈ కాలములో రేకెట్లని వాడిన సరిగా సరిపోవును. విశ్వాసులయొక్క హృదయములో నున్న కోరికలును, ఆలోచనలును, పరమునకు కొనిపోవునట్టి ప్రార్థనా స్తుతులే రథములైయున్నవి. పైనుండి దేవుని జవాబులును కొని తెచ్చునవి గనుకనే రథములకు పోల్చిరి. పైనున్న ప్రభువును, దూతలును, పరిశుద్ధులును విశ్వాసులయొద్దకు తీసికొని వచ్చునవి. గనుకనే రథములనబడినవి. వధువు సంఘమును పరమునకు తీసికొని వెళ్ళుటకు వరుడైన ప్రభువును మహిమ మేఘముమీదికి తీసికొనివచ్చు ప్రార్థనా స్తుతులే రథములై యున్నవి. ప్రభువైన యేసూ రమ్ము అను ప్రార్థనయే అసలైన రథము.

తెలుగు బైబిలులో ఘనులగు వారి రథములు అని ఉన్నది. ఇంగ్లీషు బైబిలులో అమ్మీనాదాబు రథములు అని ఉన్నది (నిర్గమ. 6:23) అమ్మీనాదాబు అనగా హెబ్రీ భాషలో ఘనుల అర్థము.

(□□□ □□□□ □ □□□ □□□□□ □□ □□□□ □□□□ □□ □□□□ □□□ □□□□□□□□□□ □□ □□□□□□□□□).

కలిసికొనుట:– భూమిమీదనుండి విశ్వాసులయొక్క మనవులు పరమునకు వెళ్ళుచుండగా పరలోకములో నుండి వాటి జవాబులు ఇచ్చుచుండును. ఈ రెండును కలిసికొనును ఇదే కలిసికొనుట.

1) ఏలీయా ప్రార్థించగా ఏలియా ప్రార్థన, ఏలియా వేసిన బలిని దహించుటకు దేవునివద్దనుండి బలిపీఠము మీదికి అగ్నిని తీసికొని వచ్చినది (1రాజులు. 18:38).

2) వర్షములేని కాలమందు ఏలియా ప్రార్థింపగా ఏలియా యొక్క ప్రార్థన వర్షమును భూమిమీదికి తెచ్చినది (1రాజులు 18:41–46).

3) ఆది సంఘము అత్యాసక్తితో ప్రార్థింపగా ఆ ప్రార్థన పరమందున్న దేవుని యొద్దకు వెళ్ళి దేవునివద్దనున్న దూతను తీసికొనివచ్చి పేతురు ఉన్న గదిలోనికి వచ్చి పేతురుయొక్క బంధకములను విడిపించి పేతురుకొరకై ప్రార్థించుచున్న సంఘమునొద్దకు తీసికొనివచ్చెను. (అపో.కార్య. 12:5–16).

ప్రార్థన:– ప్రియప్రభువా! అనేక ప్రార్థనలు చేసి వాటియొక్క నెరవేర్పును పొందగలిగిన వారినిగా సిద్ధపరచుము. నీ వారినిగా నుండుటకు మమ్మును సిద్ధపరచుము. నీవు ఏర్పరచుకొన్న ఘనులలో మేమును ఘనులుగా నుండుటకు మమ్మును సిద్ధపరచుమని యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"షూలమ్మీతీ, రమ్ము రమ్ము మేము నిన్ను ఆశతీర చూచుటకై తిరిగిరమ్ము, తిరిగిరమ్ము. షూలమ్మీతీయందు మీకు ముచ్చట పుట్టించునదేది? ఆమె మహనయీము నాటకమంత వింతయైనదా?" పరమ. 6:13.

ప్రార్థన:– మహిమాస్వరూపియైన ప్రభువా! నీవు మమ్మును నీ మహిమ మేఘములోనికి ఆకర్షింపబడునట్లు అవసరమైన మాటలు మాతో మాటలాడుమని నిత్యజీవపు మాటలుగల క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియుడు ప్రియురాలియొక్క వింతైన సౌందర్య స్థితిని చూపుటకు రమ్మని పిలుచుచున్నారు. షూలమ్మీతీ రమ్ము రమ్ము, షూలమ్మీతీ అన్నను, షూనేమి అన్నను ఒక్కటే అని తెలుగు నిఘంటువునందున్నది. షూనేము అనగా రెండు శాంతి పురములు. షూలమ్మీతీ షాలేముపుర నివాసి గనుక ఆమెకు షూలమ్మీతియనుపేరు వచ్చినది (ఆది. 14:18 కీర్తన. 76:2 యెహోషువ. 10:1–3). షాలేము అనగా సమాధానము. ఇదే తుదకు యెరూషలేము అయినది. యెరూషలేము అనగా సమాధానస్థలము లేక శాంతి పురము. షూలమ్మీతీయనగా సొలోమోను సంబంధించిన స్త్రీ అని అర్థము. సొలోమోనుయొక్క నామెచరణ ఈ పేరులో వినబడుచున్నది (లేవీ. 24:11) అట్లే క్రీస్తు ప్రభువునుబట్టి విశ్వాసులకు క్రైస్తవులని పేరు కలిగినది.

యెరూషలేము 1) భూలోక యెరూషలేము 2) పరలోకపు యెరూషలేము. దావీదు ఏలిన భూలో యెరూషలేము. క్రైస్తవ సంఘమే ఒక యెరూషలేము. ఇదే క్రీస్తుప్రభువు పనిచేసిన భూలోక యెరూషలేము. క్రైస్తవ సంఘమను యెరూషలేము ఇదే ఇందు తయారైన పెండ్లికుమార్తెను పరలోక యెరూషలేములోనికి పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువు తీసికొని వెళ్ళును. భూలోక యెరూషలేము అను సంఘము ఎన్నికష్టములు వచ్చినను నెమ్మది, శాంతి, సమాధానము కలిగియుండును. పరలోకములోనున్న యెరూషలేములో అంతా శాంతియే ఉండును. భూలోక శాంతిపురములో నున్న ఈమె రేపు పరలోక శాంతి పురములో నుండును.

రమ్ము, రమ్ము:– రమ్ము అని అనగా పెండ్లికుమార్తె అనుభవములోనికి రమ్మని ప్రియుడు పిలుచుచున్నాడు (దైవసన్నిధిలో సహవాసములోనికి రమ్మని ఒకసారి రమ్మని పిలుచుటకు అర్థము) రెండవసారి రమ్మనగా భూలోకములో పలువిధములైన శ్రమలు, అవమానములు కలిగియున్న నీకు పూర్ణశాంతిలేని షూలమ్మీతీ అను వధువు సంఘమును, పరలోకపు నూతన యెరూషలేమునకు రమ్మని పిలుచుచుండెను.

మేము నిన్ను ఆశతీర చూచుటకై తిరిగిరమ్ము:– తిరిగిరమ్ము అనగా భూమిమీదనున్న వెయ్యేండ్ల పరిపాలనకు ఎదురుచూచు ప్రజలను, సర్వసృష్టియును పిలుచుటయునైయున్నది. ఒకసారి రమ్ము అనుపిలుపు మనుష్యులదియు, రెండవసారి తిరిగిరమ్ము అను పిలుపు సృష్టియొక్క పిలుపునై యున్నది.

1. క్రైస్తవ సంఘమునకు ముగ్గురు బిడ్డలు. 1) ఎత్తబడిన మగశిశువు అనగా నూరంతల పంటయైన పెండ్లికుమార్తె. 2) శ్రమకాలమునందు

రక్షింపబడునవారు అరువదంతలు పంటగా ఫలించినవారు. 3) వెయ్యేండ్ల పరిపాలనలో క్రీస్తును నమ్మిన రక్షితులు. ముప్పదంతలుగా ఫలించువారు ఈ వెయ్యేండ్ల పరిపాలనలో రక్షింపబడేవారు వధువు సంఘమును భూమి మీదికి తిరిగి రమ్మని పిలుచువారు. 2) (రోమా. 8:19-22). పరమునకు వెళ్ళిన వధువు సంఘముయొక్క రాకకొరకు సృష్టి ఎదురుచూచుచున్నది. పైకి వెళ్ళిన ఈ వధువు సంఘము భూమిపైకి వచ్చిన సృష్టిక్షయాధీన దాశ్యములోనుండి విడుపింపబడును. గనుకనే ఈ వధువు సంఘము కొరకు సృష్టి ఎదురు చూచుచు ప్రసవవేదనపడి ప్రార్థించుచున్నది. గనుక ఇక్కడ పరమునకు వెళ్ళిన వధువు సంఘమును తిరిగి రమ్మని పిలుచుచున్నది.

ఆశతీర చూచుటకు:- ఈ వధువుయొక్క వైభవమును కనబరచుటకే వరుడైన ప్రభువు భూమిపైకి తీసికొనివచ్చి వధువుయొక్క సౌందర్యమును సృష్టికిని, సృష్టిలోని వారికిని వెయ్యేండ్లు కనబరచును. అప్పుడు సృష్టియు, సృష్టిలోనివారును, ఆశతీర చూతురు. వధువు సంఘము భూమిపై నున్నప్పుడు శ్రమలో, శోధనలో నుండి సిద్ధపడుచున్నది. ఆ సంఘముయొక్క వైభవము ఇప్పుడు ఎవరికిని తెలియదు. గాని అప్పుడు వెయ్యేండ్లు అందరికి, అంతటికిని తెలియును. ప్రియుని కొరకు అలంకరింపబడి, నూతన యెరూషలేమను పరిశుద్ధ పట్టణమునుండి భూమిపైకి దిగివచ్చును (ప్రక. 21:2-9). తెలుగు క్రైస్తవ కీర్తనలలో 47వ కీర్తన 6వ చరణము. వధువు యొక్క స్థితిని వెయ్యేండ్లు ఆశతీర చూతురు.

షూలమ్మీతీయందు మీకు ముచ్చట పుట్టించునది ఏది?:- దేవుని స్వరూపము సృష్టియందును, మానవులయందును, దూతలయందును, లోకమునకు వచ్చిన క్రీస్తుప్రభువునందును ఉన్నది. ఈ దైవస్వరూపమును ఆదాము హవ్వలు పాపప్రవేశమునకు ముందు బాగుగా కనబరచిరి. అట్లే దేవకుమారుడైన క్రీస్తుప్రభువు లోకమునకు వచ్చి దేవస్వరూపమును చక్కగా కనబరచెను. ఆ స్వరూపమునే సంఘమునకు సంపూర్ణముగా అద్దెను. ఈ దేవస్వరూపమును క్రీస్తుప్రభువు కనబరచినట్లే వదువు సంఘము కూడా పూర్ణముగా కనబరచును. ఈ దైవ స్వరూపమైన క్రీస్తు స్వరూపమును సంఘము పూర్ణముగా కనబరచునది. గనుకనే వీరికి ముచ్చట పుట్టించునదియై యున్నది. ఆదాము హవ్వలు దేవుని స్వరూపమును సృష్టికి కనబరచి సృష్టికి ముచ్చట కలిగించినట్లు వధువు సంఘముకూడ క్రీస్తు ప్రభువునందుగల దైవస్వరూపమును కనబరచి సమస్తమునకు ముచ్చట పుట్టించును. ఇదియే భూమికిని, పరమునకును ఆనందదాయకమైనది. ఇదియే షూలమ్మీతీయందు మచ్చుట పుట్టించునది.

ఆమె మహనయీము నాటకమంత వింతైనదా?:- మహయీము = రెండు సేనలు. యాకోబు తన మామయొద్ద కలిగిన శ్రమలన్నిటిని జయించి తన స్వదేశమునకు వచ్చునప్పుడు దూతలసేన ఆయనను ఎదుర్కొన్నది. దీనినే మహనయీము అనిరి. మహనయీము ఇశ్రాయేలీయుల పట్టణములలో నొకటి ప॥గీ॥ 6:13ను బట్టిచూడగా సొలోమోను వింతయైన మహనయీము నాటకము వ్రాసినట్లు తెలియుచున్నది. యాకోబు

పద్దనరాము వెళ్ళుచుండగా ఒంటరిగా దారిలో పండుకొన్నప్పుడు పరలోకపు దూతలసేన యాకోబును చూడవచ్చిరి. తిరిగి యాకోబు తన సంతతితో స్వదేశమునకు వచ్చుచునప్పుడును, యాకోబును ఎదుర్కొనిరి. అనగా దేవుని పిల్లలయొక్క సహాయార్థము దూతలు పనిచేయుచున్నట్లు తెలియుచున్నది. క్రీస్తుప్రభువు జన్మించినప్పుడు పరలోకపు దూతలసేన భూమిపైకి దిగివచ్చి క్రీస్తుప్రభువును చూచి, ఆయన శుభవార్తను ప్రకటించి, స్తోత్రగీతములను పాడిరి. క్రీస్తుప్రభువు శోధనను జయించిన తరువాత దూతలువచ్చి ఆయనకు పరిచర్యచేసినట్లు మత్తయి. 4:11నందు చూచుచున్నాము. భూమిపై పాపి మారుమనస్సు పొందిన యెడల దూతల ఎదుట సంతోషము కలుగునని ప్రభువు లూకా. 15:10నందు పలికెను. షూలమ్మితీ అను ఈ వధువుస్థితి మహనయీము నాటకమంత వింతయైనదా? అని చూచుచున్నాము. ఇది వింతైనదే. ఎందుకనగా భూమిమీద నుండి పరమునకు వెళ్ళు ఈ వధువు రెండు సేనలు కూడి. ప్రభువు తన శిష్యులను రూపాంతరమప్పుడు కొండమీదికి తీసికొనివెళ్ళెను. రూపాంతరము పొందినప్పుడు ఆ కొండకు ప్రభువు తీసికొనివెళ్ళిన ముగ్గురు శిష్యులు, భూలోకపు సేన, పైనుండి మోషే, ఏలియాలు ఈ రూపాంతర కొండపైకి వచ్చిరి. ఇది పరలోకపు సేన. ఈ భూలోకపు సేన, ఆ పరలోకపు సేన కలిసికొన్న ఈ స్థలమే మహనయీము 1) ప్రభువును ఎదుర్కొనుటకు మృతులైన విశ్వాసులందరు బ్రతికి మధ్యాకాశములో పెండ్లికుమారుని చేరుదురు. ఇది ఒక సేన. 2) సజీవులైన విశ్వాసులందరు మరణము లేనివారై మహిమకు మార్చబడి పెండ్లి కుమారుడైన క్రీస్తు ప్రభువును కలిసికొను రెండవసేన. ఇది మహనయీము. పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువు పెండ్లికుమార్తెను ఎదుర్కొనుటకు మధ్యాకాశములోనికి వచ్చినప్పుడు దూతలందరు ఆయనతో కలిసివత్తురు. ఇది ఒకసేన. ఈ పెండ్లికుమార్తె మృతులు, సజీవులైన వీరు ఒక సేనయై పెండ్లికుమారుని మధ్యాకాశములో కలిసికొందురు. 1) దూతలసేన 2) వధువు సంఘసేన, ఇదే మహనయీము. ఇంతకన్న గొప్ప వింతయైన నాటకము మరియొకటిలేదు. పరలోకవాసియైన ప్రభువు భూమిపైకి వచ్చి పాపులైన మానవులను పావన సంఘముగా సిద్ధపరచి, పరలోకమునకు తీసికొనివెళ్ళి, పరలోకమును, భూలోకమును ఏకముచేసెను. ఇదే గొప్ప వింతయైన నాటకమువంటిది. పరలోకపు పరిశుద్ధులు దూతలు, భూలోకపు విశ్వాసులు కలిసికొను సహవాసపు చోటైన దైవసన్నిధియే మహనయీము. ఇట్టి మహనయీము అనుభవము కలిగి రెండవ రాకడయను మహనయీమునందు ప్రవేశించు దీవెన మీకు కలుగును గాక!

ప్రార్థన:– ప్రభువా! నీ పిలుపు విని, నీ సహవాసమందు పెరిగి, నీ స్వరూపము మాలో కనపరచుచు, నీకును అనేకులకును ఆనందము కలిగించు మహనయీమువంటి అనుభవములు కలిగినవారమై నీ రెండవ రాక కాలమందు నిన్ను కలిసికొని పరలోకపు నూతన యెరూషలేమునందు నీతో నిత్యము జీవించుస్థితిని దయచేయుమని పెండ్లికుమారుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

7వ అధ్యాయము

"రాజకుమార పుత్రికా, నీ పాదరక్షలతో నీవెంత అందముగా నడుచుచున్నావు! నీ ఊరువులు శిల్పకారి చేసిన ఆభరణ సూత్రములవలె ఆడుచున్నవి" పరమ. 7:1.

ప్రార్థన:- సర్వభూమికి రాజువైన ప్రభువా! మేము రాజతీవి గలిగి నీ కుమారులుగా, నీ కుమార్తెలుగా మార్చబడుటకు మాతో మాట్లాడుమని రాజులకు రాజైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

పై అధ్యాయములలో ప్రియురాలికి కలిగిన ఆయా స్థితులనుబట్టి ప్రియుడు ఆయా రీతులుగా సంబోధించినట్లు చూచియున్నాము. గాని పై అధ్యాయములలో ఎక్కడలేని సంబోధన యిక్కడ చూచుచున్నాము. గనుక ప్రియురాలి స్థితి యిక్కడ మహా ఉన్నతముగా నున్నట్లు గ్రహించుచున్నాము. రాజకుమార పుత్రికా! దేవుడే మహా రాజు (కీర్తన 47:2,7) ఆయన కుమారుడైన క్రీస్తు ప్రభువే రాజ కుమారుడు. ఈ రాజకుమారుని సంఘమే రాజకుమార పుత్రిక వరుడైన క్రీస్తు ప్రభువుయొక్క దయనొందిన స్త్రీలు అనగా క్రైస్తవ సంఘములోని వారు అనేకులున్నారు గాని అందు రాజకుమార్తెలు ఉన్నారు. ఈ రాజకుమార్తెలే వధువు సంఘము. గనుకనే రాజకుమార పుత్రికా! అని సంబోధించబడినది. ఆదిలో సృజింపబడిన ఆదాము హవ్వలే యీ సంఘమైయున్నారు (కీర్తన 45:9). ఆది సంఘమునందు ప్రారంభింపబడిన యీ సంఘమే (రాజకుమార పుత్రిక) ఆదాము హవ్వలు. ఆదామునుండి హవ్వ తీయబడుటనుబట్టి పుత్రికైనది. దేవుడు ఆదాముకు జతచేయుటను బట్టి భార్యయైనది. అట్లే ప్రభువునుండి సంఘము వచ్చెను, గాన పుత్రిక, గాని ప్రియురాలైనది. రెండవరాక కాలమైన చివరిదికయ సంఘకాలము వరకు యీ రాజకుమార పత్రికయొక్క రూపమును ఆయాకాలములలో మనము చూడగలము. దేవుడు మంటినుండి ఆదామును తీసెను. ఆదామునుండి హవ్వను తీసెను. హవ్వనుండి పితామహులు, వారినుండి జనాంగములు, వారినుండి యేర్పాటు జనము, వారినుండి యూదులు, వారినుండి క్రీస్తుప్రభువు. ప్రభువునుండి క్రైస్తవసంఘము, క్రైస్తవసంఘమునుండి పెండ్లికుమార్తె వచ్చెను. ఈమె రాజకుమార పత్రిక.

పాపపతనము, తరువాత ఆదాము హవ్వలు రాజకుమార పుత్రిక వరుసను పోగొట్టుకొనరి. అయినను వారు రాజకుమార పుత్రికవరుస గలవారైరి. ఎందుచేతననగా వారు పాపమునందు ప్రవేశించినను దేవుడు వారిని విడిచిపెట్టక వారికి ప్రత్యక్షమై వారి పాప పరిహారము చేయు రక్షకుని పంపితునని ఆది. 3:15 నందు వాగ్దానముచేసెను. ఈ పాప పరిహారము చేయుటకు రానైయున్న యీ రక్షకుని వారు ధ్యానించి వారి అపరాధములను పరిహారము చేసికొని, రాజకుమార పుత్రికలు

వరుసలోనికి వచ్చిరి. ఇట్టి స్థితి దైవధ్యానమునుబట్టి కలుగును. ఆదాము తరువాత 7వ వాడైన హనోకు మరణము లేకుండా ఆరోహణమైనందున యీ రాజకుమార పుత్రిక వరుస ఉన్నట్లు తెలియుచున్నది (ఆది. 5:24). అట్లే రాజకుమార పుత్రికలు కావలెనన్న ప్రతివారును తన పాపములకొరకు పశ్చాత్తాపపడి, ప్రభువునెదుట నొప్పుకొని, క్షమాపణనొంది, యికను యే లోపములోనికి ప్రవేశింపక, జీవించుటయే పునర్జన్మనొందుట (యోహాను 3:3). ఇది రక్షణస్థితికి సంబంధించినది. పూర్ణ సమర్పణ చేసి తన విషయములన్నిటిని ప్రభువునకు చెప్పుకొని దేవుని దివ్యోపకార్యములను, అపకార నివారణోపకార స్థితిని, దేవుని దివ్య స్వరూపలక్షణములను తలంచి స్తుతించి, ఆయన సహవాసానుభవములో పెరుగుచు, పావనాత్మయొక్క పూర్ణస్థితిని కలిగినయెడల అట్టివారు ఏకాలములోని వారైనను రాజకుమార పుత్రికలు కాగలరు. అయితే దేవుని పిల్లలు అప్పుడప్పుడు తప్పిపోవుట జరుగును. **పెండ్లికుమార్తె వరుసలో జన్మించుట సులభమే. కాని పెండ్లికుమార్తెగా తయారగుటకు చాలాకాలము పట్టును.** శరీరాభివృద్ధి, జ్ఞానాభివృద్ధి పొందవలెను గనుక ఆలస్యమగును.

పాదరక్షలు:– శరీరమును కాపాడేవి, సమాధానము అను లక్షణమును పెండ్లికుమార్తె కలిగి ఉంటే శ్రమలలో రక్షింపబడి మేఘమెక్కగలదు (ఎఫెసీ 6:15). సువార్త పనికొరకు సిద్ధపడు స్థితికి పాదరక్షలు అనిపేరు. యేసుప్రభువు యేమి బోధించినారో, యేవి చేసినారో, యెట్టిమాదిరి చూపినారో యీ మూడు కలిసి సువార్త. సువార్త విన్నందున భక్తిగా నడుచుటకు శక్తి కలుగును. ఆ భక్తిని బట్టి సువార్త ప్రకటించుటకు స్థితి కలుగును. ఐగుప్తులో ఇశ్రాయేలీయులకు ఐగుప్తునుండి కనాను దేశమునకు సాగుటకు స్థితి కలుగగానే, ధైర్యవంతులై పాదరక్షలు ధరించి కనానుకు ప్రయాణముచేసిరి. అట్లే సంఘమునకు స్థితి కలుగగానే సువార్త ప్రకటించుటకు బయలుదేరును. రక్షణ సువార్త, మహిమ సువార్త యీ రెండు కలిసి సంపూర్ణ సువార్త. సువార్త బాగుగా నేర్చుకొన్నవారు నిర్భయము గలవారై, సత్ప్రవర్తన కలిగి జీవించగలరు. ఇట్టి స్థితి దైవభక్తి వలననే కలుగును. ఇట్టి సత్ప్రవర్తన కలిగి సువార్త ప్రకటించు వారి పాదములు "ఎంతో సుందరమైనవి. ఎంతో అనగా గిరులపై ఎంతో అందమైనవి. సతతంబు పరమ జనకు ప్రేమనుదెల్పు సంతసమందుచు సరిగ ప్రకటనజేయ అంతటను బనిబూని ప్రభునత్యంతముగ ప్రకటించి వసుధాన నంతమగు శుభవార్త జాటెడు వింతయగు బోధకుల పాదములు లెంతో" సువార్త కలిగియున్నవారు, సువార్త ప్రకారము సిద్ధమైనవారు, సువార్త ప్రకటించకుండ ఉండలేరు. లోకములో చెప్పులు వేసికొని ఠీవిగా నడతురు. అట్లే సంపూర్ణ సువార్త జోడు తొడుగుకొనినవారు ఆత్మీయముగా అంత ఠీవిగా నడుతురు. (యెహెజ్కేలు 16:10,14) లోని స్థితి వచ్చుసరికి సంఘము పూర్తిగా అనుభవములోనికి వచ్చినదైయున్నది. అందుకే ఠీవిగా నడువగలదు. ఎంత ఠీవిగల సువార్త జోడువేసికొన్నను, పాపశోధన వలన పడిపోవుదురు. పడినవారు పడినట్లుండక ఆ సువార్తవలన లేతురు. ఇట్టి మహిమగల

సువార్త ప్రకటించువారు నూతనమైన మర్మములను గ్రహించి, అనుభవించుచు యితరులకు చెప్పకుండ ఉండలేరు. ఈలాగు చెప్పువారి పాదములు సుందరమైనవి. ఈ సుందర అనుభవముగల వధువు యొక్క స్థితినిచూచి ప్రకటించు ప్రకటననుబట్టి వరుడు నీపాదరక్షలతో నీవు ఎంత అందముగా నడుచుచున్నావని ప్రియుడు ప్రియురాలితో పలుకుచున్నాడు ప॥గీ॥ 6:1 స్త్రీలలో అధికసుందరి అను అంతస్థులోనికి ప్రియురాలు వచ్చినందున యీ యందమును చూచి ప్రియుడు ప్రియురాలిని ఆకర్షించెను.

నడక:- ప్రియుడైన క్రీస్తుప్రభువు దేవుడైయుండియు, నరుడుగా లోకములోనికి వచ్చి ఎవరూ, ఎన్నడూ నడువని నడక నడచి చూపి నన్ను వెంబడించుడి అని పలికి యీ రీతిని ఆయనను వెంబడించిన వారందరిని ఆయనవలె సుందరమైన నడకగల వారినిగా చేసెను. ప్రియుడు యీ రీతిని నడచెను.

1) వాక్యముతో:-లూకా 11:28 8:21
2) ప్రేమతో:- ఎఫెసీ 5:2 కొలస్స 3:12-15 రోమా 8:37
3) సత్యముతో:- 3యోహాను 1:3,4 2కొరింథి 13:8
4) విశ్వాసముతో:- 2కొరింథి 5:6 హెబ్రీ 11:13 1కొరింథి 13:13.
5) ఆత్మతో:- గలతీ 5:16,25
6) జీవముతో:- రోమా 6:4,22
7) ఆయనకు తగినట్టు:- కొలస్స 1:12.

ఇట్టి నడకగల పెండ్లికుమార్తె మేఘమెక్కి ప్రియునితో పరమందు ఉండగలరు.

ఊరువులు:- అనగా పూర్తియైన కాళ్లు, ఎఫెసీయులకు వ్రాసిన ఉత్తరమునందు ఒక స్వరూపము కనబడుచున్నది. అది క్రైస్తవసంఘ శరీరస్వరూపము ఎఫెసీ 4:16లో క్రీస్తుప్రభువు శిరస్సై ఉన్నాడనియు, క్రైస్తవ సంఘము ఆయన శరీరమైయున్నదనియు తెలియుచున్నది. అవయవములు అనగా ప్రత్యేకమైన విశ్వాసులు. ప్రతి అవయవమునకు యితర అవయవమునకు లేని పని కలదు. విశ్వాసులకు కూడా అలాగుననే పనియున్నది. ఒక్కొక్కరికి ఒక్కొక్క వరము, ఒక్కొక్క పనియుకలదు. ఈ ఒక్కొక్కరు శిరస్సయిన ప్రభువు వద్దనుండి బలము పొందుదురు. అన్ని అవయవములు యెట్లు ఉపయోగకరములో అట్లే విశ్వాసులందరు తమ తమ వరముల మూలముగా కలిగిన పనినిబట్టి ఉపయోగకరములై యున్నారు. శరీర అవయవములలో కాళ్ళు ఉన్నట్లు సంఘమను శరీరమునందు కూడ సత్ప్రవర్తన కలిగిన విశ్వాసులు కలరు. వారే ఊరువులవంటి వారు (1కొరింథి. 12:14).

శిల్పకారి:- బంగారు పనివారు నగలు చేయునప్పుడు ఆ నగకు సంబంధించిన అలంకారములు ఒకదానితో నొకటి పొందిక కలిగి యుండునట్లుగా చేయుదురు. అట్లే సృష్టికర్త మన శరీర అవయవములను నిర్మించియున్నారు. ఆ రీతిగానే సంఘమునకుకూడ ఒకరికొకరు పొందిక కలిగియుండునట్టి విశ్వాసులు

కూరు. బాహ్యమీదనున్న నిజ విశ్వాసూలు ఏ మిషనువారైనను కలిసికొని మాటలాడునప్పుడు వారు ఏకీభావము గలవారైయుందురు. కాళ్ళను, చేతులను, ఏప్రకారము యెడముగా నున్నప్పటికిని, ఒక్క శరీరమునకే హత్తియున్నవో ఆ ప్రకారముగానే పరిశుద్ధులైనవారు సంఘమునకు హత్తియుందురు. శరీర పరిస్థితిని బట్టి, స్థలభేదమును బట్టి వేరుగా నున్నప్పటికిని వారు క్రీస్తు ప్రభువును పూజించుటలో ఏకభావము గలవారైయుందురు. విశ్వాసూలలో సామాన్యులైన వారు మాత్రమే భేదములు ఎంచుకొందురు గాని ఉన్నతానుభావము గల విశ్వాసూలు భేదముగా నుండరు. ఎట్లనగా పాదములు లెక్కకు రెండైనను నడక ఒక్కటే. ఒక కాలు ఒక మైలు నడచిన రెండవకాలు నడువకుండ ఊరుకొనునా? రెండవకాలు వచ్చువరకు మొదటికాలు మైలురాతివద్ద కాచుకొని ఉండునా? ఇట్లు యెన్నడును జరుగదు. రెండును ఏకకాలమున ఐక్యతతో పనిచేయునట్టి నేర్పుతో అవి చేయబడలనవి.

ఆభరణ సూత్రములు:- పైన చెప్పబడలనట్లు శిల్పకారి చేసిన బంగారు నగలు. ఇవి అవయములకు అలంకరింపబడునవి. ఈయాభరణ సూత్రములే మూల సిద్ధాంతములు. శరీరమంతయు ఎట్లు కాళ్ళమీద ఆనుకొని యున్నదో అట్లే సంఘము మూలసిద్ధాంతములు మీద ఆనుకొనియున్నది. సంఘములోనుండల మూలసిద్ధాంతములను తీసివేసిన యెడల సంఘము పడలపోవును. ఈ మూలసిద్ధాంతములు బోధించు దైవభక్తులలో ముఖ్యులు అక్కడక్కడ ఉందురు. వారు పడలపోయిన యెడల సంఘము పడలపోవును. గనుక వారైనను, వారి మూలసిద్ధాంతములైనను పడకుండునట్లు దైవాత్మ కాపాడుచుండును. పరిశుద్ధాత్మనిద్వారా భక్తులైనవారు నిర్ణయించిన మూల సిద్ధాంతములు అను ఆభరణ సూత్రములను అనుసరించి, సత్ప్రవర్తనను ఊరువులు గలదై సువార్తపాదునైన సిద్ధమనసును జోడుకలిగి అందముగా నడుచుచున్న యీ వధువు రాజకుమార పుత్రికరూపము గలదిగా నున్నది. బైబిలు మిషను ఆరాధనలో వారభోదిని అను ప్రత్యేక బోధలుగల సిద్ధాంతములను చదవండల.

ప్రార్థన:- ప్రభువా! సత్ప్రవర్తన గలిగి నీ సహవాసమునందు జీవించుచు రాజకుమార పుత్రికరూపము గలవారినిగా మార్చుమని వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

"నీ నాభీదేశము మండలాకార కలశము

సమ్మిళిత ద్రాక్షారసము దానియందు వెలితిపడకుండునుగాక

నీ గాత్రము పద్మాలంకృత గోధుమరాశి" ప॥గీ॥ 7:2.

1)నాభీ:- శరీరమునకంతటికి మధ్యస్థనము ఉదరము. ఉదరమునకు మధ్యస్థనము నాభీ (బొడ్డు) తల్లిగర్భములోనున్న బిడ్డ జీవించుటకు తల్లిరక్తము బిడ్డ నాభీనుండల బిడ్డయొక్క శరీరమంతటికి వెళ్ళును. అయితే తల్లినుండల బిడ్డను వేరుచేయుటకు మంత్రసాని బిడ్డయొక్క నాభీ సూత్రమును కత్తిరించును. ఈరీతిని

యూదా మత సంఘము అన్యాక్రాంతమైన అమోరీయులు, హిత్తీయులతో సంబంధము కలిగించుకొని లౌకికస్థితి కలిగియున్నందున దేవుడు యూదా జనముయొక్క ఆత్మీయ జీవితస్థితిని వృద్ధిచేసి ఆత్మీయరీతిగా ప్రియురాలైన పెండ్లికుమార్తెనుగా చేయుటకు దేవుడు యూదా మత సంఘమును లౌకిక సంబంధమైన నాభీ సూత్రమును కోసివేసి పెండ్లికుమార్తెగా తయారుచేసెను (యెహెజ్కేలు 16:1-14). అట్లే క్రైస్తవ సంఘమునకును, లోకమునకును గల లౌకికసంబంధమును ప్రభువు వదలించవలెను. లోకమునుండి సంఘమును ప్రభువు తన రక్తముతో శుద్ధిచేసి ఆయన నామమును దొరింపజేసెను. ఇది ఆత్మీయరీతిగా స్నానము. ఆత్మభాషలో నాభీ సూత్రమును కోసివేయుటయైయున్నది. విశ్వాసులైనవారు లోకముతో ఏ విధమైన సంబంధము కలిగించుకొనకూడదు. వారు ఎంత లోకములో జన్మించినను లోకముయొక్క సంబంధమును వదలించుకొంటేనేగాని దేవుని ప్రజలు కానేరరు.

2) దేశము:- అనగా శరీరము, ఈ శరీరమే క్రైస్తవసంఘము శరీరములోనికి నాభీద్వారా ఆహారము వెళ్ళినట్లు క్రైస్తవ సంఘమనే శరీరమునకు క్రీస్తు ప్రభువునుండి వచ్చు సమస్త శక్తులు, స్థితులు, వరములు, అంతరంగమను ఉదరములోనికి వచ్చు మార్గమే నాభీసూత్రము. క్రీస్తు ప్రభువునకు శరీరము కలదు. అది మంటి శరీరము కాదుగాని మహిమగల మన్నావంటి శరీరము. ప్రభువు శిష్యులకు కడవరి రాత్రి ప్రభుభోజన సంస్కార కార్యక్రమము జరిగించు శిష్యులతో మీరు తీసికొని తినుడి. ఇది నా శరీరము అనెను (మత్తయి 26:26). క్రైస్తవ సంఘమను యీ శరీరము క్రీస్తుప్రభుని శరీరమును తీసికొనుట ద్వారా క్రీస్తుప్రభువును, క్రైస్తవ సంఘమును, యిహమందే ఏకమైయుందురు. పరమందు నిత్య యేకత్వమునకు యిదేస్థానము. మనము శరీరమును, దేశమును విడిచి నూతన యెరూషలేమను దేశమును ప్రవేశింపవలెను. ప్రభువు శరీరముయెంత విలువైనదో, నూతన యెరూషలేమను దేశము అంత విలువైనది. మీదేశము యొక్క (శరీరము) మధ్యస్థానము నాభి పరలోకమనే దేశముయొక్క మధ్యస్థానము ప్రభువే సంఘమును నా శరీరములోనికి వచ్చినయెడల మీరు నాలోనికి వత్తురు.

3) మండలాకారము:- అనగా గుండ్రము భూమిగుండ్రము, ఆకాశము గుండ్రము, సూర్యుడు గుండ్రము, చంద్రుడు గుండ్రము, దేశమైయున్న శరీరములో ఉదరముగుండ్రము. నాభీకూడగుండ్రము, ఈ గుండ్రమే అన్నిటికి కళ తెచ్చునది. భూమి ఆకాశమునకు, ఆకాశము భూమికి కళ. సంఘములోనుండి కళగల సంఘము తయారుకావలెను. అట్లే పెండ్లికుమార్తెకూడ భూమిమీద గుండ్రముగానే నున్నది. ఆకారములేని దేవునిలోనుండి ఆకారము కలిగిన ప్రభువును కలిగి ప్రభువులోనుండి పెండ్లికుమార్తె ఆకారములేని అనుభవములు అను ఆభరణములు దొరించినది.

4) కలశము:- అనగా పాత్ర. నీ నాభీ గుండ్రని పాత్రవంటిదై యున్నది. పాత్రయనునది ద్రాక్షారసమునుగాని, మందునుగాని పోయుటకు వీలుగానుండు

ఒక సాధనము లేక పనిముట్టు. అట్లే సంఘముయొక్క అంతరంగము ఆయా విధములైన ఆత్మీయ వరములు, ఫలములతో నింపబడిన పాత్రయైయున్నది.

5) సమ్మిళిత ద్రాక్షారసము:– అనగా మిశ్రమము చేయబడిన ద్రాక్షారసము. నాభీ కోయబడినప్పుడు మాన్పుటకు యీ సమ్మిళిత ద్రాక్షరసము అవసరము (1) బాగుపడుటకు (2) మంచిస్థితిలోనికి వచ్చుటకు యిది అవసరమైయున్నది. ఈ రెండు మంచిస్థితిలో పెరుగుటకును, దైవభయము కలిగి జీవించుటకును అవసరమైయున్నవి. లోకము, సంఘమునకుగల సంబంధమును తెగకోసినప్పుడు బాధ అనునదియు వెనుకటి సంబంధమనునదియు పరిహారము చేయుటకు సమ్మిళిత ద్రాక్షారసముండవలెను. ఇదే క్రీస్తుతోగల సహవాస సంబంధము, మరియు యిది దేవునికి సూచనయైయున్నది. దేవుడైన క్రీస్తుప్రభువు నేను నిజమైన ద్రాక్షావల్లిని (యోహాను 15:1). ద్రాక్షావల్లి క్రీస్తు ప్రభువునకు పోల్చబడినది. ద్రాక్షవల్లినుండి ద్రాక్షరసము ఎట్లు వచ్చినదో ద్రాక్షవల్లియైన క్రీస్తునుండి ఆయన రక్తము వచ్చినది. ఇది మానవ పాపపరిహారము కొరకు క్రీస్తుప్రభువు తన రక్తమును చిందించెను (1యోహాను 1:7). ఆయన తన శరీర రక్తములను యిచ్చు సమయమున రొట్టెను యిచ్చుచు యిది నా శరీరము, పుచ్చుకొని తినుము, ద్రాక్షారసమును యిచ్చుచు యిది నా రక్తము పుచ్చుకొని త్రాగుమని చెప్పెను (మత్తయి 26:26–29). ఇక్కడ ద్రాక్షారసము ప్రభువు రక్తమునకు పోల్చబడినది. మంచి సమరయుని చరిత్రలో చూచిన గాయములనొందిన బాటసారి బ్రతుకుటకును, గాయములు మానుటకును, మంచి సమరయుడగు క్రీస్తు ప్రభువు నూనెను, ద్రాక్షారసమును పోసికట్లుకట్టెను (లూకా 10:34). పాపియొక్క పాపపరిహారము కొరకును, రక్షణ కొరకును, సజీవుడగుటకును, యీ నూనె ద్రాక్షారసము అవసరము. ఇదియే సమ్మిళిత ద్రాక్షారసము. ద్రాక్షారసముతో నూనె సమ్మిళితము చేయబడినది. ఈ నూనె పరిశుద్ధాత్మకు గురుతు. ఈ ద్రాక్షారసము ప్రభువుయొక్క రక్తమునకు గుర్తు. మన ప్రియ ప్రభువైన క్రీస్తునందే పావనాత్మయు, పరిశుద్ధమైన రక్తమును కలదు. ఎందుకనిన ఈయన దేవుని స్వరూపియైయుండి మానవ రూపమును ధరించెను (ఫిలిప్పీ 2:5–7). గనుక ఈయనే మానవత్వమును, దైవత్వమును, సమ్మేళనము చేసి ధవళవర్ణుడు, రత్నవర్ణుడని (ప॥గీ॥ 5:10) బిరుదుపొంది మానవులను దైవస్వరూపులనుగా చేసి పెండ్లికుమారుడుగా మధ్యాకాశములోనికి వచ్చి భూమిపై నున్న పెండ్లికుమార్తెను ఆయనలో ఏకము చేసికొనును ఇదే సంఘమును ఆయనతో సమ్మేళనము చేయుట ఈ సమ్మేళనము కొరకే ఆయన సమ్మిళిన ద్రాక్షారసము అవసరము.

6) వెలితి పడకుండ:– సామె. 3,7,8 నందు దేవునియందు భయము, భక్తి, కలిగియుండుట దేహమునకు, ఆరోగ్యము, ఎముకలకు సత్తువ అని కలదు. ఇంగ్లీషు బైబిలులో It shalla be health to thy novel అని కలదు. novel అనగా నాభీ. క్రీస్తు ప్రభువునందు కలిగిన భయము, భక్తి తగ్గకుండ పెరుగవలెను.

లోకముతో గూ సంబంధాము యేమియులేకుండ క్రీస్తుప్రభాువుతోగూ సహవాసము కలిగి ప్రభాువు వచ్చు పర్యంతము (1కొరింధి. 11:25, 26) ప్రభాువుయొక్క శ్రమ, మరణమూును జ్ఞాపకముచేసికొని ఆయన శరీరరక్తమూును పుచ్చుకొనుచు, పరిశుద్ధాత్మ హూన ఆత్మపూర్ణులై ఉన్నయెడూ సమ్మిళిత ద్రాక్షారసము వెలితిపడదు (ఎఫెసీ 5:19). ఆంధ్రాక్రైస్తవ కీర్తన పుస్తకములోని 243వ కీర్తన 4వ చరణములో

"పరిశుద్ధాత్మ లేనిదే జీవములేని బ్రతుకు బ్రతుకే బ్రతుకు కాదది
దురితేచ్ఛూను గొప్ప యురూుందగిలి భాక్తి
తరిగిపోవుట కద్ది దొరకనందున సుమ్ము ॥పరిశుద్ధాత్మ॥

7) గాత్రము:- ఇచ్చట ఉదరము అని అర్ధము 4వ అధ్యాయములో ప్రియుడు ప్రియురాలిని శిరసూునుండూ వర్ణించుట కూుదు. ఈ అధ్యాయములో ప్రియురాలినిగూర్చి వర్ణించుట, పాదమూ దగ్గర ప్రారంభించి యిప్పటికి పాదమూు, కాళ్ళు, నాభి వర్ణించిరి. ఆ నాభీ అంటుకొనియున్న భాగము ఉదరము. ఈ ఉదరమునే గాత్రము అని యిక్కడ వ్రాయబడూునది. ఇంగ్లీషు బైబిులో Belly అని గూుదు. నీ గాత్రము పద్మాలంకృత గోధుమరాశికి అనగా ప్రియుడు ప్రియురాలి గాత్రమును రకరకములైన రంగూు కలిగి, పరిమళ వాసననిచ్చు పద్మమూుతో అలంకరింపబడూున గోధుమరాశికి పోల్చెను. ఈయాహార పదార్ధమూు బాలకరమైన పుష్టినిచ్చునవి మాత్రమేకాక సౌందర్యమునుకూడ యిచ్చునవని తెలియుచున్నది. ఈయాహార పదార్ధమూును నిలువచేసిన స్థానమే సంఘముయొక్క గాత్రస్థానము. ఈ ఉదరమను గాత్రస్థానము చక్కదనమునిచ్చు బాలమైన ఆహారము కలిగియున్నందుననే స్వరమను గాత్రముకూడ బాగుగానుండును. ఆదియందు దేవుడుసకల జీవూలకు, మానవూలకు సర్వసృష్టిలో ఆహారమును సృజించి ఏదెను తోటను ఆహార పదార్ధమూును నిలువచేయు గది లేక స్థానముగా నుంచెను. దేవుడు కలుగజేసిన యీ సుందర ఆహారమును తినిన ప్రతిజీవికి దేవుడూచ్చిన సుందరకళ తగ్గకుండ నిలిచియున్నది. అట్లే సంఘముయొక్క కళ తగ్గకుండ నిలకడగా నుండుటకు సంఘముయొక్క ఉదరములో బాలకరమైన యీ సుందర ఆహారము కలదు. ప్రియుని చెక్కిళ్ళు పరిమళపుష్ప స్థానములై యున్నట్లు (ప॥గీ॥ 5:13) ప్రియురాలియొక్క చెక్కిళ్ళు కూడ పుష్టికలిగి పరిమళ పుష్పస్థానములైయుండునట్లు సంఘముయొక్క యీయాహారము అమర్చబడూుయున్నది.

1) ఉదరము అనగా మన శరీరములోని ఒక భాగము
2) లౌకిక అర్ధము యేదనగా భోజన పదార్ధమూుంచబడూున గది లేక స్థానము.
3) సంఘార్థమేదనగా యేర్పాటు, కట్టడూు (లేక ధార్మసూత్రమూు)
    (ఎ) సంఘముయొక్క ఆత్మీయ జీవితమునకు సంబంధించినవి.
    (బి) సంఘముయొక్క క్షేమాభివృద్ధి కొరకు ఏర్పరచబడూున మరికొన్ని ఉపయోగ సాధానమూు.

1) శరీరముయొక్క సమస్త అవయవములు పోషింపబడుటకు ఆరోగ్యము కలిగియుండుటకు బలము కలిగి పుష్టినొంది సమస్త కార్యములను చేసికొనుటకు సాధనము ఉదరమునందుగల బలమైన ఆహారమే.

2) రకరకములైన ఆహార పదార్థములుంచబడును గది (Store Room)

3) (ఎ) సంఘ ఆత్మీయ జీవితవృద్ధి కొరకు ఆదివారపు ఆరాధనలు, బాప్తీస్మములు, ప్రభుబోజన సంస్కార కార్యక్రమము, పరిశుద్ధాత్మ బాప్తీస్మము, పరిశుద్ధాత్మని వరములు, ఫలములు కలిగి యుండుటకు కూటములు, ఉపవాస ప్రార్థనా కార్యక్రమములు, దైవోపదేశములు, దైవసన్నిధిలో కనిపెట్టుట, దైవప్రత్యక్షతలు కలిగియుండుట, పెండ్లికుమార్తెయొక్క అంతస్థునకు సిద్ధపడుటకొరకైన పద్ధతులు, సంఘక్షేమాభివృద్ధి కొరకు కానుకలు, యిట్టి కార్యక్రమములన్నియు క్రమముగా జరుగవలెను. ఇట్టివి లోపించిన ఆత్మీయజీవితస్థితి క్షీణించును గనుక సంఘముయొక్క ఉదరములో సంఘ ఆత్మీయాభివృద్ధికి యివన్నియు కలవు

బలయపడరాదు క్రీస్తువిశ్వాసి......అను పాటలో

పాటలు ప్రార్థన – వాక్యపఠనము – దాటియౌ శుభవార్త ప్రకటనలు

దీటగు కానుకల్ – తెచ్చు సమర్పణ నీటుగజేసిన నిలబడగలవు

లోటులేక యీ యాచారములను మేటియనగ – నీవుచేయుచుండగ

వీటినెల్ల నడ్డగించి నిజముగ దాటిమీదికి కీడురాగలదా

॥భయపడ॥

బి) బైబిలు గ్రంథమును లోకములోని భాషలన్నిటిలోనికి తర్జుమాచేసి, ఆ భాషలన్నిటిలోను బైబిలును అచ్చువేయుట, వ్యాఖ్యాన గ్రంథములు వ్రాయుట, మతబోధకులను సిద్ధపరచుట, దేవాలయములు నిర్మించుట, పాఠశాలలు స్థాపనచేయుట, వైద్యశాలలు, ఆశ్రయ స్థానములు, సర్వక్షేమాభివృద్ధి కొరకు దైవప్రార్థనలు చేయుట, నరమాంస భక్షకులకు సువార్త ప్రకటించుట దైవిక స్వస్థతశాలలు స్థాపనచేయుట, ముద్రాక్షరశాలలు స్థాపించుట, పత్రికలు పంచుట, సువార్త ఓడలు, విమానములపై కారులలో, బసులలో, రేడియోలలో టెలివిజనులలో, సువార్తను ప్రకటించుట, ఆదివారపు బడులు (Sunday) యిట్టి ఏర్పాట్లన్నియు సంఘముయొక్కయు, లోకముయొక్కయు క్షేమాభివృద్ధికొరకు క్రీస్తు ప్రభువు యెట్లు ఉపకారియై పనిచేసినారో ఆయన సంఘమైన క్రైస్తవ సంఘముకూడ యిట్టి ఏర్పాట్లు కలిగియున్నది. ఈలాగు అనేకులు చేయ మొదలుపెట్టిరి గాని సంపూర్ణముగా సాగించలేక పోవుచున్నారు. ప్రభువు ఈ ఏర్పాట్లనన్నిటిని చూచి యివి చాలా యింపుగా సొంపుగా నున్నవని సంఘమును మెచ్చుకొనుచున్నట్లు యీ వచనమునందు చూచుచున్నాము.

"నీ యిరు కుచములు జింకపిల్లలయి తామరలలో మేయు ఒక కవలను పోలియున్నవి" ప॥గీ॥ 7:3.

ప్రార్థన:- మహిమరూపియైన ప్రభువా! మీ మహిమరూపము మాకు పరిపూర్ణముగా కలుగుటకై మాతో మాటలాడుమని మనోహరుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమెన్.

ప॥గీ॥ 4:5నందు పలికిన పలుకులే ప్రియుడు యీ వచనమునందును పలికెను. సంఘముయొక్క ఉదరములో సంఘమునకు కావలసిన ఆహారమున్నట్లు ప॥గీ॥ 7:2 నందు చూచితిమి. సంఘము ఆహారమును అనుభవించుటకు గల స్థానము యీ వచనమునందు గలదు. దైవవాక్యము వలన ఆత్మీయమైన ఆహారము సంఘమునకు లభించుటవలన పోషణ జరుగుచున్నది. ఈ వాక్యాహారము వలననే శ్రమలోని సంఘమునకు గొప్ప ఆదరణ కలుగుచున్నది. ప॥గీ॥ 4:5నందు ప్రియుడు ప్రియురాలిస్థితి బాగుగా నున్నందున్న ప్రియురాలిని చక్కగా వర్ణించెను. ఈ వర్ణనయే 7:3 నందు ప్రియుడు మరల వర్ణించెను. ఎందుకనగా ప్రియురాలు ప॥గీ॥ 5:3-6వరకు మందస్థితిలోనికి వెళ్ళినది. ఈ మందస్థితి పాపస్థితికాదు. గాని ప్రభువు యెడల చనువైన ప్రేమనుబట్టి కలిగినది. ఆ చనువు యెట్టిదనగా మార్త తన సహోదరుడు చనిపోయిన తరువాత ప్రభువు వచ్చినప్పుడు ప్రభువా! నీవు యిక్కడ ఉండలనయెడల నా సహోదరుడు చావకుండును (యోహాను 11:21) అని చనువుతో పలికెను. ప్రభువు ఆమెతో మహిమగల సంగతులే చెప్పెను. మార్త ప్రభువుమీదనున్న చనువైన అభిమానమును పలికినందున ప్రభువు కోపపడలేదు. తప్పుగాను భావింపలేదు. ఇక్కడ కలిగిన మందస్థితి కూడ యిట్టిదే గనుక యిది తప్పుకాదు. గనుకనే 4:5 నందుగల వర్ణన మరల యిక్కడ వర్ణించెను. గనుకనే యిది పాపస్థితి కాదు. అది పాపస్థితి అయిన యెడల 4:5నందుగల స్థితి ఇక్కడ ఉండదు. ఈ స్థితి మారలేదు.

కవల:- అనగా పోషణ, ఆదరణ, సమానమని అర్థములో (యాకోబు 2:16) ఇట్లు వ్రాయుచున్నాడు జాలిపడలనను, ఆదరించవలెను. జాలిపడల ఆదరించకపోతే యేమిలాభము? గనుక జాలి, ఆదరణ ఈ రెండు సమానము రెండు అవసరమే. ఈ వచనముయొక్క భావమును 4:5నందు వివరించితిమి గనుక చదువండల.

"నీ కంఠారరము దంతగోపుర రూపము
నీ నేత్రములు జనపూర్ణమైన హెష్బోను పట్టణమున నున్న
రెండు తటాకములతో సమానము
నీ నాసిక దమస్కు దిక్కునకు చూచు లెబానోను
శిఖరముతో సమానము" పఃగీః 7:4.

ప్రార్థన:- తండ్రులయందు నేను, నాయందు తండ్రు, మీయందు నేను నాయందు మీరు యేకమైయుందుమని పలికిన ప్రభువా! ప్రియురాలైన సంఘము నీతోయేకమై జీవించుటకు అవసరమైన వార్తను అందించమని నిత్యనవాసియైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ప్రియుడు ప్రియురాలియొక్క మెడను కన్నులను నాసికను, యీ వచనమునందు వర్ణించుచుండెను.

కంఠారరము:- (మెడ) మానవ శరీరమును, శిరస్సును కలుపునది కంఠారరము. అట్లే క్రీస్తు ప్రభువను శిరస్సును, సంఘమను ఆయన శరీరమును (కొలస్స 1:18) కలుపునది విశ్వాస, నిరీక్షణ ప్రేమ యను యీ కంఠారరమే (1కొరింథి. 13:13).

దంతగోపుర రూపము:- దంతము అనగా తెలుపు, పవిత్రమైనది, బలమైనది, విలువైనది. ప్రియుని రక్షణ సముదాయములో పవిత్రత విలువైనది. అట్టి విలువయే ప్రియురాలను కలిగియున్నది శిరస్సుయొక్క రంగును, శరీరముయొక్క రంగును, ఒకటేనని కంఠారరము చూపును. అట్లే ప్రియునియొక్క పవిత్రరూపమును ప్రియురాలియొక్క పవిత్ర రూపమును ఒకటేనని దంతరూపముగల యీ కంఠారరము చూపుచున్నది.

గోపురము:- ఇది బలమైనదియు, స్థిరమైనదియునై యున్నది. అట్లే యీ కంఠారరరూపము పవిత్రమైనదే కాక విశ్వాసములో బలమైనది, స్థిరమైనదియునైయున్నది. ఎన్ని శ్రమలు కలిగినను, కదలక స్థిరతను చూపించునది. అందుకే గోపురమునకు పోల్చబడినది. ఇది ఎత్తైనది. అట్లే భూమిమీదనున్న సంఘముయొక్క నిరీక్షణ ఉన్నత లోకములో నున్న ప్రభువుపైనున్నది. గనుక యీ కంఠారరముయొక్క నిరీక్షణ యింతైయున్నదని అనగా యింత యెత్తైనదని తెలియుచున్నది (హెబ్రీ. 1:10) శిరస్సైయున్న క్రీస్తుప్రభువును, శరీరమైయున్న సంఘమును యేకముచేయునది కంఠారరమను ప్రేమయే. అనగా ప్రియుని ప్రేమ, ప్రియురాలి ప్రేమ, ఒకరినొకరిని యేకముచేయునది యీ ప్రేమయే (ఎఫెసీ 4:16) గనుకనే పవిత్రత, విశ్వాసము, నిరీక్షణ, ప్రేమ, యీ నాలుగింటిని చూపునదే యీ కంఠారరము. ప్రియురాలియొక్క కంఠారరము ఇట్టిది గనుకనే ప్రియుడు ప్రియురాలిని యీ రీతిని వర్ణించుచుండెను.

నేత్రములు:- జనపూర్ణమైన హెష్బోను పట్టణమున నున్న రెండు తటాకములతో సమానము.

హెష్బోను:- కొండమీద కట్టబడిన ప్రసిద్ధ పట్టణము. ఇది మారుమూల నున్నను యీ పట్టణమునకు రహదారియని అర్థము. ఈ పట్టణము షీహోనునకు రాజుగారి పట్టణమైయున్నది. యిది మారుమూలనున్న పట్టణమైనను చెరువుల గూడి గనుకను, ఇశ్రాయేలీయులచరిత్రలోనికి వచ్చినందు వలనను, బహిరంగమైనది. ఈ పట్టణమును గూర్చి మొదటి సంఖ్యాకాండములో వినుచున్నాము. గనుక యిది బహు పురాతనమైన పట్టణము (సంఖ్యా. 21:25) (ద్వితీ. 2:24) చివరగా ఈ పట్టణము పేరు నెహెమ్యా కాలములో కనబడుచున్నది (నెహెమ్యా 9:22) ఇశ్రాయేలీయులు స్వాధీనపరచుకొన్న చిన్నచిన్న రాజ్యములలో యిది ఒకటి.

సొలోమోను యొక్క దృష్టికి ఆ రెండు చెరువులు నిర్మలమైన ఉదకము గల శృంగార తటాకములైయున్నవి (ప॥గీ॥ 7:4) గనుక సొలోమోను వీటిని పరమగీతములోనికి తీసికొనివచ్చెను. ఆ చెరువులు శుభ్రముగాను, తేటగాను నున్నవి. ఇశ్రాయేలీయులనుగూర్చి ఒక మాట చెప్పబడియున్నది. బాహ్యలోక జనాంగములలో ఇశ్రాయేలీయుల జనాంగము మిక్కిలి స్వల్పమైనది. అయినను ఈ జనాంగములో యేసుప్రభువు జన్మించినందును, వీరిచరిత్ర బైబిలు గ్రంథములో నుండుట వలనను, వీరికి కలిగిన శ్రమలను బట్టియు, వీరి చరిత్ర పరిశుద్ధమైన బైబిలు గ్రంథములో నుండుటను బట్టియు, పరిశుద్ధుడైన ప్రభువు ఈ జనాంగములో జన్మించుటను బట్టియు, ఈ జనాంగము పరిశుద్ధమైనదని సొలోమోనురాజు యెరిగి హెష్బోను పట్టణములోని నిర్మలమైన జలముగల తటాకములకు పోల్చుచున్నాడు. సొలోమోను ఈ తటాకములను పెండ్లికుమార్తెయొక్క నేత్రములకు పోల్చెను. ఎందుకనగా హెష్బోను పట్టణములోనున్న ఈ తటాకములయెట్లు నిర్మలమును, పవిత్రతను కలిగియున్నవో అట్లే ఈ వధువు సంఘముయొక్క దృష్టి పవిత్రమైన, నిర్మలమైన దృష్టియని తెలియజేయుటకు ప్రియుడు ప్రియురాలి దృష్టిని వర్ణించెను. పట్టణము జనముతో నింపబడినట్లును, ఈ తటాకములు జలముతో నింపబడినట్లును, వధువుయొక్క నేత్రములు పరిశుద్ధతతో నింపబడియున్నవి.

చూపు:- నరునియొక్క చూపు కళంకమైనది. నరునియొక్క స్వభావమెట్టిదో చూపులోనే తెలియును. ఉదా:- జడ్జిగారు కోర్టులో వాంగ్మూలము తీసికొనునప్పుడు నేరస్థునియొక్క కండ్లవైపు చూచుచుండును. క్రీస్తుప్రభువు సంఘముయొక్క సమస్త పాపములను శుద్ధీకరించినందున సంఘముయొక్క దృష్టి పావనముగా మారినది. ఉదా:- పేతురు ప్రభువును ఎరుగనని బొంకెను. ప్రభువు పేతురుపై కనికరపడి పేతురువైపు చూచెను (లూకా 22:61) పేతురుకూడ ప్రభువువైపు చూచెను. ప్రభువుయొక్క చూపు పేతురుయొక్క స్థితిని మార్చివేసినది. గనుక పేతురు సంఘమునకు బండపై పునాది వంటివాడయ్యెను. ప్రభువు సంఘమును మార్చినందున లోకమువైపు, లోకభోగములవైపు, పాపమువైపు, చూచుటమానివేసి, ప్రభువువైపు, ప్రభువు వాక్యమువైపు, ప్రభువు సేవవైపు, పరలోకపు నూతన యెరూషలేము తట్టు

చూచుచున్నది. ఇదే నిర్మాలత్వము. పెండ్లికుమార్తె అంతస్తుగల విశ్వాసులు దినమునకు కనీసము ఒక గంటయైనను ప్రభువు సన్నిధిలో మౌనముగాకలిగి అన్ని మరచి ప్రభువునే తలంచుకొని ఆయనవైపు చూచుచు కనిపెట్టెదరు. అప్పుడు విశ్వాసియొక్క దృష్టి పావనమై ప్రభువును, దూతలను, పరిశుద్ధులను, పరలోకమును చూడగలదృష్టి కలుగును (మత్తయి 5:8). క్రమముగా వారు మాటలాడు మాటలను వినగల స్థితియును కలుగును (మత్తయి 13:9). ఈరీతిని ప్రభువువైపు చూచు అభ్యాసము కలిగి ఉన్నందున వారి ముఖము ఎల్లప్పుడును ప్రకాశమైన తేజస్సుగానుండును. వారిదృష్టి మహిమవైపే ఆకర్షింపబడి పెండ్లికుమార్తెయొక్క రూపము కలిగియుందురు. కాబట్టి హెష్బోను పట్టణములోనున్న చెరువులవంక బాటసారులు ఎట్లు సంతోషముతో చూచిరో అట్లే సంఘముయొక్క దృష్టివైపునకు ప్రభువుచూచి ఆనందించుచున్నారు. అట్టి సంఘములను సామాన్య విశ్వాసులు చూచి ఆనందించుచున్నారు. ఇట్టిస్థితి సంఘమునకు యెప్పుడువచ్చునో అప్పుడు ప్రభువువచ్చి సంఘమును నూతన యెరూషలేమునకు తీసుకొని వెళ్ళును. ఇట్టి స్థితి యిప్పుడు లేకపోయినను ఆయన వచ్చు ఘడియలో యిట్టి స్థితికలు పెండ్లికుమార్తె (సంఘము) సిద్ధమౌను. ఆ సంఘమును ప్రభువు తీసికొనివెళ్లును. ఇట్టి నిర్మలమైన చూపుగల ప్రియురాలి నేత్రములను ప్రియుడు హెష్బోను తటాకములకు పోల్చి వర్ణించెను.

నీ నాసిక దమస్కు దిక్కునకు చూచు లెబానోను శిఖరముతో సమానము

లెబానోను:- వాగ్దత్త భూమియైన పాలెస్తీనాలో ఒక భాగము. ఈ పర్వతములు తెల్లని మంచుతో కప్పబడినవి. ఇందొక శిఖరము చాలా ఎత్తైనది. ఆ శిఖరము దమస్కు వైపునకు చూచుచున్నది. దీనిని పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె యొక్క నాసికకు పోల్చెను. పర్వతములు అనేకములు ఉన్నను, పర్వత శిఖరము ఎత్తైనది. అట్లే లోకములో అనేకములైన సంఘములున్నను అందు శిఖరమునకు పోల్చబడిన వధువు సంఘము కలదు. ఈ లెబానోను పర్వత శిఖరము వాగ్ధాన దేశములోనున్నది. ఈ వాగ్ధాన దేశములో వాగ్ధాన జనమైన యూదులు కలరు. వాగ్ధాన గ్రంథమైన పరిశుద్ధ గ్రంథము (బైబిలు) కలదు. ఇది పైనున్న నూతన యెరూషలేము పట్టణమునకు గుర్తు. ఇందు వాగ్ధాన రక్షకుడైన క్రీస్తుప్రభువు కలరు. ఈ అయిదు అంతరార్ధములు దమస్కు పట్టణమునకు లేవు. దమస్కు పట్టణము లోకమునకు గుర్తు. లేక లోకమునకు పోల్చబడినది. ఈ శిఖరము ఏలాగున దమస్కువైపునకు చూచుచున్నదో అట్లే పెండ్లి సంఘముయొక్క చూపు లోకమువైపునకు చూచుచున్నది. ఎందుకనగా పర్వత శిఖరమువలె సిగ్గుపడక లోకమువైపునకు చూడవలెను. ఎందుకనగా సంఘము ప్రభువుమూన సర్వ ఆయుధాలములతో అలంకరింపబడినది, గనుక ధైర్యముగా చూచును, గాని ప్రక్కకు చూడదు, క్రిందకు చూడదు, భయపడదు. వాగ్ధాన పట్టణస్థులు మాత్రము ధైర్యముగా చూడగలరు. సైతానును, లోకమును, సమస్తమును ప్రభువు ఎట్లు జయించగలిగినారో అట్లే వీరును జయించుదురు.

ఈ పాఠముయొక్క ముఖ్యాంశములు:- 1) సంఘము శుద్ధియైనది 2) పరిశుద్ధ రీవిగలిగి లోకశ్రమలలో అడ్డుపడక నడుచును. అట్లు నడుచుచు నేను మేఘమెక్కుదును. మన నూతన యెరూషలేము నుండి వెయ్యేండ్లు పరిపాలనకు వచ్చెదనను రీవితో సంఘము నేడే నడుచును.

బాహిక సంఘ దివ్యలక్షణములు:- 1) లోకమును లెక్కచెయ్యదు. 2) మంచిని పసికట్టును. 3) చెడుగును తెలిసికొనును. నాసిక వాసనను పసికట్టినట్లు సంఘమునకు మంచి, చెడ్డలను పసికట్టగల జ్ఞానమున్నది. యేసుప్రభువు మన కాలములో వచ్చునని స్థిరముగా నమ్మి సిద్ధపడును. దమస్కు అను లోకములో ప్రభువు కనబడుట మాటలాడుట అనునవి కలవు. ఉదా:- 1) సౌలు సంఘమును హింసించుటకు దమస్కునకువెళ్ళగా ప్రభువు సౌలునకు కనబడి సౌలా! సౌలా! నన్నెందుకు హింసించుచున్నావు? అను స్వరము విని సౌలు మారిపోయెను (అపో.కార్య. 9:3-5). గనుక మార్పుచెందువారు దమస్కను లోకములో ఉన్నారు. ఇట్టి స్థితి దమస్కను లోకములో నున్నది. 2) దమస్కు వంటి లోకములో శ్రమ ఉన్నను అననీయలాంటి దైవ భక్తులున్నారు. ప్రభువు యీ అననీయకు దర్శనమందు కనబడి సౌలు ప్రార్థించుచున్నాడు, సౌలు దృష్టిపొందునట్లు నీవు వెళ్ళి అతని తలపై చేతులుంచినట్లు సౌలు చూచుచున్నాడని ప్రభువు అననీయకు చెప్పెను. సజీవుడుగానున్న భక్తుని సజీవుడుగానున్న విశ్వాసి చూచుట అనుస్థితి దమస్కువంటి యీ లోకములోనున్నది (అపో. 9:1-12). 3) అననీయవెళ్ళి ప్రార్థించగా సౌలునకు దృష్టి కలిగెను (స్వస్థత) మరియు పరిశుద్ధాత్మను పొందినవాడై బాప్తీస్మమునుకూడ పొందెను (అపో. 9:17-18). సౌలు దమస్కులో కాపురముండి యీయనే క్రీస్తని ఋజువుపరచుచు దమస్కులోనున్న యూదులను కలవరపరచెను (అపో 9:22). 1) ప్రభువు కనబడి మాట్లాడుట 2) మార్పుచెందుట 3) శ్రమ ఉన్నను భక్తి కలిగియుండుట 4) సజీవులైన దేవుని పిల్లలు దర్శనములో ఒకరినొకరు చూచుకొనుట 5) ప్రార్థించినందువల్ల స్వస్థత నొందుట 6) పరిశుద్ధాత్మను పొందుట, 7) బాప్తీస్మము పొందుట 8) ప్రభువునుగూర్చి సాక్ష్యమిచ్చుట అను స్థితులన్నియు దమస్కులోగలవు. గనుకనే పెండ్లికుమార్తె దమస్కువంటి యీలోకమువైపు చూచుచున్నది. మరియు పైన వ్రాయబడిన లక్షణములన్నియు దమస్కులో నున్నవి గనుక దమస్కు అని వ్రాయబడెను.

"నీ శిరసులు కర్మెలు పర్వతరూపము
నీ తలవెండ్రుకలు ధూమ్రవర్ణముగలవి.
రాజు వాటి యుంగరములచేత బద్ధుడగుచున్నాడు" ప॥గీ॥ 7:5.

ప్రార్థన:- సంఘమునకు శిరసైయున్న ప్రభువా! నీవు మాట్లాడిన ఏలియావంటి ప్రార్థనాపరులుగా మార్చుమని ఆమేన్ అయియున్న క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియుడు ప్రియురాలియొక్క శిరరసూను, తువెంట్రుకును వర్ణించుచుండెను.

నీ శిరసూ కర్మేు పర్వతమువంటిది:- అనగానేమి? పర్వతము తాను ఉన్న బూమివైపుచూడదు. అలాగే సంఘము తాను జన్మించిన లోకమువైపు చూడదు. కర్మేు కొండ దిగువను మధ్యోదరా సముద్రము ఉన్నది. సముద్రము తరంగముుచేతను, గాలిచేతను, ధ్వనిచేతను, అ్లకల్లోముగానుండును. ఈ పర్వతము సముద్రము వైపుకూడ చూడదు. అనగా కష్టముుతోను, ఆపదుుతోను, అ్లరుుతోను, నిండుుయున్న నరజీవితమును సంఘము చూడగు కొండ యెప్పుడును ఆకాశమువైపే చూచుచుండును. కొండుతట్టు నాకన్నులెత్తుచున్నానను వాక్యమును యిప్పుడు నన్ను చుట్టుకొనియున్న నా శత్రువుుకంటె ఎత్తుగా నా తు యెత్తబడును (కీర్తన 27:6) అను వాక్యముు జ్ఞాపకము చేసికొనవలెను. మరియొక సంగతి ఏమనగా ఈ కర్మేు కొండ ఇశ్రాయేలీయుు చరిత్రలో ప్రసిద్ధికెక్కిన కొండయైయున్నది. ఇక్కడనే ఏలియా వర్షము నిమిత్తము ప్రార్థన చేసి సముద్రముమీద మేఘమున్నదో, లేదో చూడుమని తన సేవకుని ఏడు పర్యాయముు పంపెను (1రాజుు 18:43-46) ఇది చక్కగా కూర్చుండు స్థుము. కర్మేు కొండ ప్రసిద్ధికెక్కిన ప్రార్థన కొండయైయున్నది. ఇది సంఘముయొక్క గొప్ప పనియైయున్నది. సంఘమే ప్రార్థనగు కర్మేు కొండయైయున్నది. ఇక్కడ గమనించవుసిన రెండు సంగతుు యేవనగా: 1) సంఘము పరలోకముతట్టు చూచుట 2) ప్రార్థించుట, కష్టముువైపు, శత్రువుువైపు, అనగా సముద్రమువైపు, బూమివైపు చూడకూడదుగాని పరమందున్న పెండ్లికుమారునివైపే చూడవలెను. కర్మేు కొండపైకే చూచుచున్నట్లు పెండ్లికుమార్తె సంఘము కూడ పైనున్న పెండ్లికుమారునివైపే చూచుచున్నది. అందుచేత ప్రబువు సంఘమును కర్మేు కొండకు పోల్చి చెప్పుచు మెచ్చుకొనుచున్నాడు. కర్మేు అను కొండకు పార్కు అని అర్థము. అనగా ఉద్యానవనము అని అర్థము. సంఘమనే శరీరమునకు క్రీస్తు ప్రబువు ఏలాగు శిరసైయున్నాడో జ్ఞాపకము తెచ్చుకొనవలెను. ఇక్కడ శిరసూ అని ఉన్నది. దీనిని ప్రబువు శిరసూ అనికాదు, ఇక్కడ మరియొక అర్థముకూడు. సంఘములో ఒక పెదిరిగారిని అయ్యా! మీరే యీ సంఘమునకు శిరసై యున్నారని అందుము. మిషనంతటికి పెద్దనుకూడ శిరసూ అందుము గనుక సంఘమును నడుపించే నాయకుుకు శిరసూ అనిపేరు. క్రీస్తు అనే శిరసూనుబట్టి వీరికిని శిరసూ అనుపేరు వచ్చినది. క్రీస్తు వైద్యుడు ఆయన శిష్యుును వైద్యులే. క్రీస్తు గొర్రెుకాపరి. ఆయన శిష్యుును గొర్రెు కాపరులే. క్రీస్తు మతబోధకుడు. ఆయన శిష్యుుకూడా బోధకులే. క్రీస్తు శిరసైయున్నాడు. ఆయన శిష్యుుకూడా శిరసైయున్నారు. తెుగులో దళపతి అందుము. ఒక్కొక్క సంఘమునకు ఒక్కొక్క దళపతి యుండవలెను. ఒక్కొక్క దళపతికి సంఘస్తుందరికి శిరసూ ప్రబువే.

3) అయ్యా! మీరు మాకందరకు ఒక కొండలాగున్నారు అని కొందరు అధికారులనుగూర్చి చెప్పుకొందురు ఇది గొప్పతనమునకు గుర్తు. గనుక గొప్పగా చెప్పుకొందురు. కర్మెలు పర్వతమును గూర్చి అక్కడ జరిగిన సంగతిని బట్టి ఇశ్రాయేలీయులు గొప్పగా చెప్పుకొనుచున్నారు. క్రైస్తవులమైన మనము గొప్పగా చెప్పుకొనుచున్నాము. పెండ్లికుమార్తెను తయారుచేసే వారుకూడా దిట్టమైనవారై యుంటారు, గనుక కర్మెలు పర్వతమునకు పోల్చబడినారు.

4) ఇశ్రాయేలీయుల సంఘమంతటికిని ఏలియా కాలమందు ఏలియా శిరస్సుగానున్నాడు. ఎందుకనగా ఆయన ప్రవక్త. ఆహాబు రాజు రాజ్యమునకు అధిపతి. ఏలీయా సంఘమునకు అధిపతి. మా రాజువలన కాదు, మూడు సంవత్సరముల కరువుతీరే వర్షము కర్మెలు కొండపై ఏలియా చేసిన ప్రార్థన వలన వచ్చినది (1రాజులు 18:14-16) అని ఇశ్రాయేలీయులు చెప్పుకొనుటకు వీలైనది. మరియొక సంగతి ఏమనగా సొలోమోను కాలములో సంఘమునకు, రాజ్యమునకు అధిపతి యెవరు? సొలోమోనే, సొలోమోను ఎందులో ప్రసిద్ధికెక్కెను? జ్ఞానములోను, కవిత్వములోను, ప్రసంగములోను ప్రసిద్ధికెక్కెను.

ఆ కవిత్వములో ఒకటి పరమగీతము. కర్మెలు పర్వతమును వాడుటలో ఏలియాను ఎన్నుకొనుచున్నాము. సంఘముయొక్క నాయకులను ప్రభువు కర్మెలు పర్వతమని పోల్చిన సంగతి బయలుపెట్టుటలో సొలోమోనును ఎన్నుకొనుచున్నాము. ఏలియా సంగతితినిబట్టియు సొలోమోను ఉదహరించిన సంగతిని చూడగా సంఘము కర్మెలు పర్వతమువంటిదే. ఎందుకనగా సంఘనాయకులు సంఘముయొక్క ఉపయోగార్థము ప్రార్థించుచున్నారు. సొలోమోనువలె జ్ఞానమును ఉపదేశించుచున్నారు. ప్రార్థనయును, జ్ఞాన బోధయును, స్తుతిగానమును జరిగే స్థలము ప్రభువునకు కర్మెలుగా అనగా ఉద్యానవనముగా నుండకమానదు. సంఘమునకు నేడే ఒక ప్రార్థనపరుడును, ఒక జ్ఞానబోధకుడును, అవసరమే. ప్రార్థన అనగా నెరవేరే ప్రార్థన. జ్ఞానబోధ అనగా లేనిపోని బోధకాదు. ఖచ్చితమైన బోధ. పెండ్లికుమార్తె తల కర్మెలు పర్వతమునకు పోల్చబడినది (1రాజు 18:19-46) ఎక్కడ ఏలియా ప్రార్థనచేసి రుజువులు చూపించెను గ్రంథ రుజువు ఏలియా దేవుడే దేవుడనిరి. ప్రార్థనారుజువు పైనుండి దైవాగ్ని వచ్చి యజ్ఞవేదికను దహించెను. ప్రవర్తనా రుజువు ఆహాబు రథముకంటె ఏలియాముందే యెగిరివెళ్ళెను. ఈకాలాంతమందు యిట్టి రుజువులు చూపగలవారే పెండ్లిసంఘము (యెషయా 45:14).

నీ తల వెంట్రుకలు ధూమ్రవర్ణముగలవి:- ఇదివరలో శిరస్సు అనుమాటకు సంఘాధికారులని అర్థము చెప్పుకొన్నాము. శిరస్సు శరీరమునకు పైగానున్నది. అయితే వెంట్రుకలు తలకు పైగా నున్నది. అలాగైతే వీటి అర్థమేమి? అనగా వెంట్రుకలుకూడా ఒక విధమైన అధికారులే. అలాగైతే అధికారులు ఇద్దరు 1) శిరస్సు 2) వెంట్రుకలు ఎందుకనగా శరీరమునకు పైగానున్నవి. గనుక సంఘముయొక్క అధికారులు

రెండుగుంపులైయుండవలెను. శిరసూ శరీరమునకు తనకు యెట్లు సంబంధోము కలిగియున్నదో అలాగే మొదటి సంఘాదొుకారులైన పొదుర్లకును, సంఘమునకును సంబంధోము కలిగియుండవలెను. ఈ సంబంధోము శిరసూనకును, శరీరమునకుగు సంబంధోము వంటిది. 3) ఇది వెంట్రుకొుకును, శిరసూనకును గు సంబంధోము వంటిదై యున్నది. మొదటి గుంపు పని అంతరంగమైన పని, రెండవది బహిరంగమైన పని, శిరసూనుండొు సంఘము సంబంధోము కలిగియున్నది పోషింపబడుచున్నది. వెంట్రుకొు పైకి ఎట్లు అందముగా కనబడుచున్నవో అట్లే పనివారియొక్క పనికూడ అందముగా కనబడును. వెంట్రుకొు దొూమ్ర వర్ణముగువి. అది దీని అర్ధమునకు సరిపడలేదు. అయితే వీని అర్ధమేమి? సంఘాదొుపతియైన శిరసూనకు సహాయకూు వెంట్రుకొు, శిరసూలో వెంట్రుకొు మొుచును. వెంట్రుకొు మొుచుట శిరసూయొక్క పనియైయున్నది. అట్లే సంఘాదొుకారూ పని పైకి కనబడునదై యుండవలెను. వెంట్రుకొులేని యెడూ తొు బోడొుదైయుండును. అట్లే సంఘాదొుకారూపని సంఘములో లేనియెడూ సంఘము బోడొుదైయుండును, గనుక సంఘాదొుకారుల్లొప్పుడును పనిచేయుచుండవలెను. శిరసూ పనియొక్క ఫలితము వెంట్రుకొు, ఆ విదొుముగానే సంఘాదొుకారూయొక్క పని వెంట్రుకొువలె పైకి కనబడవలెను. ఒక రైతుయొక్క పొుము విరగపండొునపుడు ఆ రైతును మనము చూడకపోయినను పనినిచూచి మెచ్చుకొందుము. అట్లే వెంట్రుకొు బొుగము సంఘాదొుకారియొక్క దివ్యమైన పనికి సంబంధొుంచిన బొుగము.

వెంట్రుకొుయొక్క సొగసు రెండు బొుగమూు 1) దొూమ్ర వర్ణన (Purple Colour). 2) ఉంగరమూు. ఈ రెండును వెంట్రుకొుకు అందమిచ్చును. అందుచేత సంఘమును విడొుచిపెట్టలేకపోవుచున్నాడు. బద్ధుడు అనుమాటకు ఇదే అర్ధమైయున్నది. శరీరము మిక్కిలి అందమైనదిగాను, శిరసూ గొప్పదిగాను, అందమైనదిగా నున్నప్పటికిని వెంట్రుకొు లేనియెడూ చూడసొంపుగా నుండదుగదా! సంఘమెంత మంచిదైనను సంఘాదొుకారులెంత మంచివారైనను, పనియొక్క ఫలితములేనిచో ఎవరు మెచ్చుకొనగూరు? పనే ముద్దు, పొటే ముద్దు అను సొుమెతనుబట్టి మంచివారైనను పనికూడ మంచిదై యుండవలెను. కన్యక ఎంత అందమైనదైనను, ఎంత మంచిదైనను, ఎంత తెలివిగొుదైనను వెంట్రుకొు లేనియెడూ ఆ బోడొుపిల్ల అని అంటారు. గురువు గుమ్మటములాగ ఉంటాడు గాని పనిలేదు, పొటలేదు అని ఎంతమందిని గూర్చి చెప్పుకొంటారు? సొుపొటుకేగాని మరి యేపొటుకు పనికిరాదు అందురుగదా! నీలిరంగు, దొూమ్రవర్ణమనగా నేమి? పై చూపూకుకూడ పని బాగుగా నుండవలెను. ఆహా! చేనురంగు ఎంత బాగుగానున్నది? దొాన్యము మంచిదే. అలాగే సంఘముయొక్క పనికూడ బాగుగా నుండవలెను. సొుదొారణముగా వెంట్రుకొు నీలిరంగుగా నుండవు. సొలోమోను కొుకన్యకొుకు నీలిరంగు వెంట్రుకొున్నవేమే తెలియదుగాని

ఒకటిమాత్రము ఊహించగలము. కన్యకల శిరసున దొరించు పిన్నులు, తైలము, పువ్వులు, వీటినిబట్టి వెంట్రుకలుకూడా నీలిరంగుగా నున్నవని వర్ణించెనేమో?

ఉంగరములు:– అనగా పట్టుకొనేవి. అనగా త్రాడును పట్టుకొని వదలనివి, అబ్షాలేము తలవెంట్రుకలు అందమైనవి. ఉంగరములుగలవి. గనుక మస్తకి వృక్షమునకు చుట్టుకొని విడిచిపెట్టలేదు (2సమూ. 18:9) నా సంఘము ఎంత చక్కగానున్నది. ఎంత మంచి పనిచేయుచున్నది! సువార్తికులు అన్నము తక్కువైనను, జ్ఞానము తక్కువైనను, నామీదనున్న ప్రేమచేత ఎంతచక్కగా పనిచేయుచున్నది? అందమును, మంచితనమును, జ్ఞానమును మాత్రమేగాక పనిని చూపిస్తే నేను సంఘమును విడిచిపెట్టలేక పోవుచున్నాను. ఎందుకనగా ప్రక్కబడి వెళ్ళే మనిషిని ఉంగరము బట్టకు గ్రుచ్చుకొని వెళ్ళనీయనట్లు సంఘము చేయుచున్న పని రకరకములుగా కనబడి వెళ్ళలేకపోవుచున్నాను అని ప్రభువు అన్నట్లుగా నున్నది.

"నా ప్రియురాలా, ఆనందమైనవాటిలో
నీవు అతి సుందరమైనదానవు
అతి మనోహరమైనదానవు" ప॥గీ॥ 7:6.

ప్రార్థన:– దేవమానవుడైన తండ్రీ! మీరు పలికి ఆకాశమందు మీ మహిమకళను సృష్టి అంతటిలో మీ జీవకళను కలిగించిన మీరే మాతో మాటలాడి మీ దేవకళను మాలో కలిగించుమని దేవత్వముయొక్క సర్వపరిపూర్ణత మీ శరీరమందు నివసింపజేసిన మహిమ పెండ్లికుమారుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియుడైన ప్రభువు సమస్తములో అతి సుందరమైనదానవు అతి మనోహరమైనదానవు అని ప్రియురాలిని గూర్చి పలుకుచుండెను. అతి సుందరము పై అలంకారమును చూపునది. అతి మనోహరము అంతరంగ సౌందర్యమును చూపునది. అతి మనోహరమనగా మనసునకు హారమువంటిది. దేవుడు కలుగజేసిన సృష్టిలోని పక్షులు, జంతువు, చేపలు, పువ్వులు ఇవన్నియు ఆనందకరమైనవి. ఆనందకరమైన వాటన్నిటిలో ప్రియునికి అతి సుందరమైనదియు అతి మనోహరమైనది ఉన్నది. ఆకాశములో తన మహిమ కళను చూపు జ్యోతులను చేసెను. భూమిపైనున్న సృష్టి అంతటిలో తన జీవకళను చూపు సమస్తమును చేసెను. ఆయన దేవకళనుచూపు ఆదామవ్వలను కలుగజేసెను. అందువలననే ఇది మిక్కిలి మంచిదిగా ఉన్నదని ఆనందించెను. దేవుడు కలుగజేసిన ప్రతీది ఆనందకరమైనదే. ఈ ఆనందకరమైన దానిలో దేవుడు తన పోలిక చొప్పున ఆదామును కలుగజేసెను. ఆదామే సృష్టి అంతటిలో అతి సుందరుడు. అతి సుందరుడైన ఆదామను వరునినుండి హవ్వను వధువును తీసెను. ఈ వధువైన హవ్వే అతిమనోహరము. ఎందుకనగా వారిద్దరు కారుగాని ఒక్కరే. ఆ ఏకత్వమే అతిమనోహరము. దేవుడు కలుగజేసిన సమస్తముకంటె ఆదామునకు హవ్వే

ఆదాముయొక్క మనస్సునకు అతి సుందరస్థితిని అతి మనోహరస్థితిని పోగొట్టుకొనినందున మొదటి ఆదాము పోలికను రెండవ ఆదామైన క్రీస్తువచ్చి ఆదాము నుండు ఏరీతిని హవ్వనుతీసి ఆదాముకు హారముగాజేసెనో అట్లే రెండవ ఆదామైన క్రీస్తుప్రభువునుండు క్రైస్తవ సంఘమునుతీసి వధువు రూపమునకు మార్చి వరుడైన క్రీస్తుప్రభువుయొక్క మనస్సునకు హారముగా వేసెను. అందువలననే ఇహపరములయందు వరుడైన క్రీస్తుప్రభువే అతిసుందరుడు. అతి సుందరుడైన క్రీస్తునుండు వచ్చిన వధువు సంఘమే అతి సుందరమైనది. అతిసుందరుడైన క్రీస్తుప్రభువుతో రేపు మధ్యాకాశమందు ఏకముకానై యున్నది. గనుక అతి మనోహరమైనది.

అబ్రాహాము తన కుమారుని పెండ్లిచేయుటకు పెద్ద సేవకుడైన ఎలియాజరుద్వారా ఈ కార్యక్రమమును పరిపూర్ణముచేసెను. ఇస్సాకు పెండ్లి మనప్రభువైన క్రీస్తు పెండ్లికి ముంగుర్తుగా ఉండెను. ఈ పెండ్లి ఆనందకరమైన వాటన్నిటిలో అతి సుందరమును అతి మనోహరమైనదియునైయున్నది. దేవుడు తన ఏక కుమారుని సర్వలోక రక్షణకొరకు బలియిచ్చినట్టు, అబ్రాహాము తన ఏకకుమారుని దేవునికి బలియిచ్చినట్టు దేవుడు తన ఏక కుమారుని సర్వలోక రక్షణకొరకు బలి యిచ్చెను. ***బలియైన ఇస్సాకు పెండ్లికుమారుడైనట్టు బలియైన క్రీస్తు ప్రభువే పెండ్లికుమారుడు.*** అబ్రాహాము తన స్వజనులలోనుండు పెండ్లికుమార్తెను తీసికొనివచ్చుటకు పెద్ద సేవకుడైన ఎలియాజరును పంపినట్టు తండ్రియైన దేవుడు తన ఏకకుమారుడైన క్రీస్తుప్రభువునకు వధువును తనకిష్టమైన జనమును వధువుగా చేయుటకు పరిశుద్ధాత్మని పంపెను. అబ్రాహాము పెద్దసేవకుని మాత్రమేగాక తనతోటి సేవకులనుగూడ పంపెను. అట్లే ఈ దినములలో దేవుడు పరిశుద్ధాత్మను మాత్రమేగాక తోటి సేవకులను పోలిన పరిశుద్ధులనుగూడ పంపుచుండెను. ఎలియాజరు ప్రార్థించి రిబ్కాను కనుగొన్నట్టు పరిశుద్ధాత్మడు ప్రార్థించి పెండ్లికుమార్తె వరుసలోనికి రావలసిన వారిని కనుగొనుచుండెను. ఎలియాజరునకు సేవకులకు ఒంటెలకు నీళ్ళుపోసిన రిబ్కాకు నగలు యిచ్చినట్లు ఇప్పుడు పరిశుద్ధాత్ముడు ప్రభువు కొరకై సేవచేయు సేవకులకును వరములు ఇచ్చుచుండెను. నగలను కలిగిన రిబ్కా మా యింటివద్ద మీకు వసతిగలదు అని తీసికొని వెళ్లినట్లు ఈ దినములలో పరిశుద్ధాత్మునికి పరలోక వాస్తవ్యులకు మాగృహమందు నివాసమున్నదనిచెప్పి విశ్వాసులు సన్నిధిగదిని నిర్ణయముచేసి రిబ్కా ఆతిథ్యమిచ్చినట్లు, వీరును ఆతిథ్యమిచ్చుచున్నారు. రిబ్కా యింటికి వెళ్లిన ఎలియాజరు ఆ యింటివారందరిని కూర్చుండబెట్టి తానువచ్చిన పని ఏదోచెప్పి అబ్రాహామును గూర్చియు దేవుడు అబ్రాహామును ఆశీర్వదించిన ఆశీర్వచనములను గూర్చియు అబ్రాహామునకు కలిగిన సమస్త వైభవములను గూర్చియు అబ్రాహాము ఆశీర్వచనములన్నిటికి కారకుడైన తనకుమారుడైన ఇస్సాకును గూర్చియు చెప్పినట్లు ఈదినములలో పరిశుద్ధాత్ముడు పరలోకపు తండ్రియైన దేవునిగూర్చియు పరమందు ఆయనకు కలిగిన భాగ్యమునుగూర్చియు అన్ని ఆశీర్వచనములకు కారకుడైన

పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువును గూర్చియు విశ్వాసులు సన్నిధిలో నివాసమందు తెలియజేయుచుండెను. ఎలియాజరు రిబ్కాను ఇస్సాకునకిచ్చి పెండ్లిచేయుటకు నిర్ణయము తీసికొన్నట్లు ఈదినములలో పరిశుద్ధాత్ముడును విశ్వాసులైనవారు పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువును పెండ్లికుమారుగా అంగీకరించుటకును వీరు పెండ్లికుమార్తెగా ఉండుటకును ఈ నిర్ణయము పరిశుద్ధాత్ముడు తీసికొనుచుండెను. ఎలియాజరు వెండినగలను, బంగారు నగలను, వస్త్రములను పెండ్లికుమార్తెయైన రిబ్కాకుఇచ్చెను. సహోదరునికి తల్లికి విలువగల వస్తువులను ఇచ్చెను (ఇది క్రైస్తవసంఘములో ప్రస్తుతము పెండ్లికుమార్తె ఇంటివద్ద ప్రదానము జరుగుచున్న కార్యక్రమములలో ఇది జరుగుచున్నది). పెండ్లికుమార్తెయొక్క అంతస్థుకు తయారగుచున్న విశ్వాసులకు పెండ్లికుమార్తె యొక్క రూపము కలుగుటకు పరిశుద్ధాత్ముడు ఆభరణములను వస్త్రములను ఇచ్చి పెండ్లికుమార్తెగా అలంకరించు చుండెను. రిబ్కా యింటివారు పెండ్లికుమార్తెయైన రిబ్కాను పది దినములు వారితో ఉండవలెనని కోరెను. ఎలియాజరు యెహోవా నా ప్రయాణమును సఫలము చేసెను గనుక నాకు తడవు కానీయక నన్ను పంపించుడనెను.

అట్లే తయారైయున్న వధువునను ఆపుచేయుటకు ఉద్దేశించి పలుకు నామకార్థ క్రైస్తవులు కూడ 'ఇప్పుడు కాదు' అని పలుకుచుండిరి. ప్రయాణమును దేవుడు సఫలముచేసి ఉంచెను, గనుక తడవు కానీయవద్దని పరిశుద్ధాత్ముడు పలుకుచుండెను. పెండ్లికుమార్తెయైన రిబ్కా ఇష్టమును కనుగొనగా వెళ్ళుటకు ఆమె సిద్ధమే అని పలికెను. నగలు ధరించుటకు సిద్ధమే అని పలికెను. చాటునకు పోలేదు, సిగ్గుపడలేదు. అట్లే ప్రభువు రాకకొరకై సిద్ధపడేవారుకూడా ప్రభువు విషయములన్నిటిలో సిద్ధముగానుండిరి సిద్ధము ప్రభువా! అని చెప్పవలెను. సిద్ధమైయున్న రిబ్కాను పెండ్లికుమారుని ఇంటినుండి వారుతెచ్చిన ఒంటెలమీద పెండ్లికుమారుడైన ఇస్సాకునొద్దకు తోడుకొనివెళ్ళెను. అట్లే పరిశుద్ధాత్ముడు, పరలోక దూతలు పెండ్లికుమార్తె సంఘమైన వధువును మేఘములమీద పెండ్లికుమారుని వద్దకు తీసికొనివెళ్ళుదురు. పెండ్లికుమారుడైన ఇస్సాకు పొలములో పెండ్లికుమార్తెను ఎదుర్కొనినట్లు పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువు పెండ్లికుమార్తెయైన సంఘమును గౌరవించి ఎదుర్కొనుటకు మధ్యాకాశములోనికి వచ్చును. రిబ్కా ఇస్సాకులు పొలములోకలిసికొని శారా గుడారములోనికి వెళ్ళినట్లు పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువును పెండ్లికుమార్తెయైన వధువు సంఘమును, పరలోకపు నూతన యెరూషలేములోనికి వెళ్ళిపోవుదురు. ఇస్సాకునకు తల్లియైన శారా గుడారమెట్టిదో క్రీస్తుప్రభువునకు తల్లియైన యూదా మతసంఘము ఏర్పరచుకొన్న యెరూషలేము అట్టిది. ఇప్పుడు అబ్రాహాము ఇంటిలో ఉన్న వాటన్నిటిలో వారందరిలో ఇస్సాకే అతి సుందరుడు. ఈ అతి సుందరుడైన ఇస్సాకు పెండ్లిచేసికొనిన వధువైన రిబ్కాయే అతి సుందరమైనది. అతిసుందరమైనది మాత్రమేగాక ఇస్సాకుయొక్క అంతరంగమునకు అతిమనోహరమైనది. ఎందుకనగా

అబ్రాహాము ఇంట ఎందరున్నను ఎన్ని ఉన్ననూ, తల్లియైన శారానుగూర్చి దు:ఖనివారణ పొందలేదు. రిబ్కా ఇస్సాకునకు భార్యగా చేయబడినప్పుడు దు:ఖ నివారణపొంది రిబ్కాను ప్రేమించెను. అందువలన ఇస్సాకునకు రిబ్కా అతిమనోహర మైనదాయెను. అట్లే క్రీస్తుప్రభువునకును సంఘము ఆయనతో ఏకమగుటవలన తాను ప్రయాసపడిన ప్రయాసఅంతయు, ఆ ప్రయాసవల్ల కలిగిన వేదనంతయు నివారణ అగుటకు భూలోకము నుండి క్రీస్తుప్రభువు లోనికి వెళ్ళిన పెండ్లికుమార్తెయే సాధనమైనది గనుక క్రీస్తుప్రభువునకు పెండ్లికుమార్తె అతిసుందరమైనది, అతి మనోహరమైనది.

"నీవు తాళవృక్షమంత తిన్ననిదానవు
నీ కుచములు గెలలవలె నున్నవి" ప॥గీ॥ 7:7.

ప్రియుడు యీ వచనమునందు ప్రియురాలిని తాళవృక్షమునకు పోల్చి వర్ణించుచుండెను.

తాళవృక్షము:- అనగా ఈతచెట్టు, తాటిచెట్టు, కొబ్బరిచెట్టు, ఖర్జూరపుచెట్టు ఇవి అన్నికలిసి తాళవృక్ష జాతియందురు. ఇవి వేడి ప్రదేశములయందేగాని చలి ప్రదేశములయందుండవు. ఇండియా, పాలెస్తీనా, దక్షిణ అమెరికా మొదలైనవి వేడిగల ప్రదేశములు గనుక ఇక్కడ అవి మొలచును. శీతల ప్రదేశములవారు వీటినిచూచి బహుగా ఆనందింతురు. 5వ జార్జి చక్రవర్తిగారు ఓడమీదనుండి యీ తాళవృక్షములనుచూచి ఎంతో ఆనందించిరి (తూర్పున ఒక మునసబుగారు తాటిచెట్టునకు, కొబ్బరి చెట్టునకు గల వివాహమును ఒక పాటగా వ్రాసెను). ఇవి రెండును ఉపయోగకరములైనవే. పాలెస్తీనా తూర్పు దేశములలో ఒకటి గనుకను, పరమగీతము వ్రాసినస్థలము గనుకను తాళవృక్షము ఉదహరింపబడినది. శృంగారముగా కనబడుటలోను, ఉపయోగకరమైన వాటిలోను, ఇది ప్రసిద్ధికెక్కెను గాని ఈ పంక్తిలో అదిలేదు. తిన్నగా అనుమాటను యెత్తుకొనెను గనుక ఇవి ఎత్తుకొనలేదు. సంఘము తిన్నగా నున్నదని చెప్పబడినది. అనగా ఏ తప్పులేకుండా యదార్ధముగా, సరియైన దారిలోనుండుట. సంఘము శుద్ధియైనది గనుక తిన్నగానున్నది. నీవు మహాతిన్నగా నున్నావా? అందురు. తిన్నగా అనగా మంచిప్రవర్తన గలిగి ఉండుట అని అర్ధము. తాటిచెట్టు తిన్నగా బలముగానున్నను, వాలంతయు ఆకాశము తట్టు ఉన్నది. ***అలాగే సంఘము బలముగాను, పరిశుద్ధముగాను నున్నప్పుడు పరలోకమువైపే చూచును గాని ఈలోకమువైపు చూడదు.*** ఇట్టి చూపునుబట్టియే ప్రభువు సంఘమును తాళవృక్షమునకు పోల్చెను. తాళవృక్షము ప్రజలవలన ప్రేమింపబడినదై యున్నది. ఎందుకనగా వీటిలో ఏమియు తీసివేయవలసినవి లేవుగాని అన్నియు ప్రజలకు ఉపయోగకరములుగానే నున్నవి. అట్లే వధువు సంఘము అన్ని విషయములలోను అనగా ఇహ, పరములకు ప్రయోజనకరమైనదిగా నున్నది.

క్రీస్తుప్రభువు శరీరాత్మల రక్షకుడు, పోషకుడు, వైద్యుడు, మోక్షదాత. క్రీస్తుప్రభువు మనిషి, దేవుడైయుండి ఎట్లు ఉపకారియై యున్నాడో అట్లే ఆయన నామమందు స్థాపించిన క్రైస్తవసంఘమును సర్వలోకమునకు ఉపకారియైయున్నది. అన్న వస్త్రములకు ఆశ్రయస్థానములను ఏర్పాటుచేసి విద్య, నాగరికత, వివిధ వృత్తులను నేర్పి, దేశదేశములలో దేవవాక్యమును చాటించుటకు ఏర్పాటుచేసి, బైబిలుగ్రంథమును సర్వభాషలలోనికి మార్చి, మనుష్యులను తినే మానవులనుకూడ మార్చివేసెను. కుల, మత, భేదములనెంచక అందరిని చేరదీసినది క్రైస్తవసంఘమే. క్రైస్తవులలో లోపములున్నను క్రీస్తుప్రభువు మహిమను వెల్లడిచేయుచు, అన్నిదేశములలో క్రైస్తవసంఘస్థాపనచేసి, సంఖ్యలో వృద్ధికలిగి, రచనలలో, రాజ్యములలో, కవితలో, విద్యలో, వైద్యములో, నవశుచిలో, చేతిపనులలో, సేవలో, శ్రమలు సహించుటలో ఎక్కువగానున్నదే క్రైస్తవమతము. క్రీస్తుప్రభువు సర్వసృష్టిని కలుగజేసి మానవులకు దానముగా నిచ్చినట్లు క్రీస్తుప్రభుని రూపమును చూపు క్రైస్తవ సంఘముకూడా నేటి ప్రపంచములో వాడుకొను బహువిధములైన సాధనములను కల్పించి లోకమునకు దానముచేసెను. ఉదా:- ముద్రాక్షరశాలలు, అచ్చుయంత్రములు, గ్యాస్‌లైట్లు, విద్యుద్దీపములు, కార్లు, ట్రైన్లు, సైకిళ్లు, విమానములు, స్టీమర్లు, కళాశాలలు, వైద్యశాలలు, మైక్రోస్కోపులు, టెలిగ్రాములు, టెలివిజన్లు, గ్రామఫోనులు, బ్రాడ్‌కాస్టులు, కండ్ల అద్దాలు, ఎకురేలు, కలములు, మందులు, మరలు, గడియారములు, ఫోటోగ్రాపులు ఇంకా అనేకములు గలవు.

ఇరుకుచములు:- అనగా గెలలు అనగా ఫలితములు. అట్లే సంఘముయొక్క తిననితనమునుబట్టి, దారారుడ్యము అనగా బలమును, మంచిభలములు కలిగియున్నది. గనుక ప్రభువునకు ఇష్టమైయున్నది. పండ్లు పనియొక్క ఫలితమునకు గురుతైయున్నవి. ఇద్దరి పనులు ఇందులో కనబడుచున్నవి. వర్షము, గాలి, ఎండ, వీటిని పంపుట సృష్టికర్తపని. వాటిని అందుకొని అనుభవించుట గెలలు వేయుట చెట్టుయొక్క పని. అట్లే సంఘము దైవవాక్యము మూలన పోషింపబడుచు దైవాత్మనింపుదల కృపావరములు కలిగి ప్రభువుతో కలిగిన సహవాసముమూలన భలములు కలిగినదైయున్నది. మొదటి ఫలితము ముంజెలు అనగా లేతకాయలు రెండవ ఫలితము పక్వమునకు వచ్చిన పండ్లు. సంఘములో రెండు రకముల విశ్వాసులు ఉన్నారు. 1) ముంజెలవంటి లేత విశ్వాసులు 2) పండ్లవంటి అనుభవశాలురు. ఈ రెండు రకముల విశ్వాసులను చూచి ప్రభువు ఆనందించును. ఈ మాట యిదివరకు వచ్చినప్పుడు సంఘముయొక్క పోషణశక్తి అని నేర్చుకొన్నాము (ప॥గీ॥ 4:5). ఇక్కడ ప్రభువు ఆనందించుట అని అర్థము. చెట్లను నాటిన యజమాని టెంకవేసిన గెలలను, ముంజెలను, పండ్లను చూచి ఆనందించడా? అట్లే సంఘమును స్థాపించిన ప్రభువు లేత విశ్వాసులను, అనుభవముగలవారిని చూచి ఆనందించును.

"తాళవృక్షము నెక్కుదు ననుకొంటిని
దాని శాఖలను పట్టుకొందుననుకొంటిని
నీ కుచములు ద్రాక్షగెలవలెనున్నవి
నీ శ్వాసవాసన జల్దరుఫల సువాసనవలె నున్నది" ప॥గీ॥ 7:8.

తాళవృక్షము నెక్కుదుననుకొంటిని:– అనగా ఈ తాళవృక్షమునకున్న ఫలమును భుజించుటకు గల కోరికను ప్రభువు తెలియజేయుచున్నారు. ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము, ఆశానిగ్రహము (గలతీ. 5:22-23) ఇవి సంఘమునకు గల ఆత్మీయ ఫలములు. భుజించుటకు అనగా ఈ ఫలములవలన కలుగు ఆనందమే భుజించుట (రోమా 14:17).

దానిశాఖలు:– గెలలను మెచ్చుకొన్నట్లే కొమ్మలనుగూడ ఆయన మెచ్చుకొనుచున్నారు. కొమ్మలవలన ఉపయోగమేమి? వాటివలన నీడ ఉండును. ప్రభువు నీడను ఆశించుచున్నారు. అవి సంఘములోనుండల వచ్చినవే గనుక మెచ్చుకొనదగినవే. ఇక్కడ రెండు సంగతులు జ్ఞాపకమునకు వచ్చుచున్నవి. 1) పండ్లు. ఇవి తినుటకు ఉపయోగకరమైనవి. 2) నీడ. ఇది విశ్రాంతిని జ్ఞాపకము తెచ్చేది. మరియొక సంగతికూడ జ్ఞాపకము వచ్చును. భూమిమీద క్రీస్తు స్థాపించిన సంఘము ఒక్కటేగాని దానికి శాఖలు, కొమ్మలు ఉండును. భూగోళమంతా తిరిగి చూచినయెడల ఐరోపా క్రైస్తవుల పనులు, ఫలితములు వేరుగా నుండును. అలాగే ఆఫ్రికా, టిబెట్టు, లంకలోనున్న వారిపనులు, ఫలితములు వేరుగానుండును. భూసంచారము చేయువారికి ఈ ఫలితములు తెలియును.

మరియొక సంగతి జ్ఞాపకము వచ్చుచున్నది. సంఘము ఒక్కటేగాని మిషనులు అనేకములు. ప్రతి మిషనులోనూ ప్రభువు ఉన్నారు, విశ్వాసులు ఉన్నారు. ఇక్కడ ప్రభువు చెప్పిన ఉపమానము (మత్తయి 13:31,32) గలదు. ఆవగింజ చిన్నదేగాని అది పెరిగి పెద్దచెట్టయి శాఖలు, ఉపశాఖలు కలిగి వ్యాపించును. అనగా లోకమందంతట క్రైస్తవ సంఘముయొక్క నీడ వ్యాపించినది అని అర్థము. క్రైస్తవసంఘము యెరూషలేములో ప్రారంభమైనప్పుడు లోకమంతటిలో లేదుగాని నేటికాలమందు క్రైస్తవసంఘము మహావృక్షమై శాఖోపశాఖలుగా విస్తరించి, లోకమంతట వ్యాపించియున్నది గనుక దీనియొక్క నీడకూడ లోకమంతట వ్యాపించియున్నది. ఈ నీడక్రిందకు లోకములోని అన్ని జనాంగములవారు వచ్చి శరీర, ఆత్మీయ మేళ్ళనుపొంది ఆనందించుచున్నారు. తుదకు ఆకాశపక్షులుకూడ వచ్చి ఆ కొమ్మలయందు నివసించుచున్నవి. అనగా క్రైస్తవేతరులైనవారు అనేకులు ఈ క్రైస్తవ సంఘ సంస్థలలో ఉద్యోగముచేసి మేళ్ళు పొందుచున్నారు. అనగా క్రైస్తవ సంఘమనే ఈ వృక్షము క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు కూడా ఆశ్రయమునిచ్చి విశ్రాంతిని కలిగించుచున్నది. ఇది ప్రభువునకు సంతోషకరమైనదే.

ఈ క్రైస్తవసంఘము థియాలజీ కాలేజీలను స్థాపించి బైబిలు విద్యను నేర్పుచున్నది. థియాలజీ అనగా దైవసన్నిధిలో అభ్యాసమును నేర్పగలిగినది. దైవసన్నిధి అనగా దేవుడు మనిషికి కనబడుట, మనిషి దేవునికి కనబడుట. దేవుడు మనిషితో మాట్లాడుట. మనిషి దేవునితో మాట్లాడుట. దేవుడు ప్రశ్నించగా మనిషి జవాబిచ్చుట, మనిషి ప్రశ్నించగా దేవుడు జవాబిచ్చుట. ఇట్టి అనుభవము కలిగినదే దైవసన్నిధి (నిర్గమ 3వ అధ్యా॥). అనగా బైబిలు గ్రంథమునందున్న దేవుడు భక్తులకు, ప్రజలకు కనబడి, మాటలాడి ఆయన బైలుపరచవలసిన వాటిని బయలుపరచుట అను ఈ అనుభవమును థియాలజీ కాలేజీలు కలిగియుండవలెను. ఇట్టి అనుభవము కలిగియున్నదే థియాలజీ కాలేజీ. అట్లు కనబడి, మాట్లాడి, బయలుపరచవలసిన వాటిని బయలుపరచు అభ్యాసమునకు ఈ కాలేజీలు సిద్ధము చేయనందున 'పరలోక రాజ్య మర్మములెరుగుట మీకు అనుగ్రహింపబడియున్నది' అను ఈ వాక్యముయొక్క అనుభవము సంఘమునకు దూరమైనది. ***ఎన్ని విద్యలున్నను, దైవసన్నిధి విద్యలేనియెడల రెండవరాకడలో ప్రభువును మేఘములో కలిసికొనలేము.***

పట్టుకొందుననుకొంటిని:– ఎక్కుటకును, పట్టుకొనుటకును ప్రభువు ఆశించుచున్నారని అర్థము. అనగా ఇవి కోరికను తెలియజేయు మాటలు. 1) ఎక్కుట, పండ్లు తినుటకే. 2) పట్టుకొనుట, నీడను ఆశ్రయించుటకే. సంఘము ఎక్కడ పనిచేయుచున్నదో అక్కడ ఫలము కలుగుట మాత్రమే కాక ప్రభువునకు విశ్రాంతి కలుగుచున్నది. లోకమంతటిలోనున్న ఈ సంఘశాఖలయొక్క నీడను విశ్రాంతినొందుటకే ప్రభువు ఆశించుచున్నారు. క్రైస్తవసంఘము లోకమంతటికి ఉపకారముగా నున్నది. వీటివల్ల పాపులు, పేదలు, దిక్కులేనివారు అనేకమంది ప్రజలు విశ్రాంతి పొందుచున్నారు. ఇట్టివారు విశ్రాంతి నొందుట ప్రభువుచూచి, ఆయనే విశ్రాంతి నొందినట్లు ఆనందించు చున్నారు. మిక్కిలి అల్పులైన ఈ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి గనుక నాకు చేసితిరని నిశ్చయముగా మీతో చెప్పుచున్నానని ప్రభువు పలికిరి (మత్తయి 25:40).

ప్రభువునందు గొప్ప సన్నిధి అనుభవములు బరంపురములోని డా॥ ఆత్మనమ్మగారి సన్నిధి కూటస్థులు ఒకదినము కూడుకొని దైవసన్నిధిలో స్తుతించుచుండగా ప్రభువు ఆయాసపడుచు ఈ కూటములోనికి వచ్చిరి. ఈ కూటస్థులు వచ్చిన ప్రభువునుచూచి 'ప్రభువా! ఎందుకు ఇంత ఆయాసపడుచున్నారని' అడిగిరి. అప్పుడు ప్రభువు– 'నేను లోకమంతట సంచారముచేసి వచ్చుచున్నాను. నాకు ఎక్కడ విశ్రాంతిలేదు. ఇక్కడే నాకు విశ్రాంతి కలదని' చెప్పిరి. గనుక దైవసన్నిధిపరులవద్దనే ప్రభువునకు విశ్రాంతి, ఆనందము కలదు.

ద్రాక్షగెలలు:– 'పైన తాళవృక్షముయొక్క గెలల పోలికయున్నది కదా! మరల ద్రాక్షగెలల పోలిక నుదహరించుట మంచిదికాదు, అవసరములేదని' మనకు తోచవచ్చును. అయితే ఈ గెలలలో తారతమ్యము కలదు. మొదటిది సామాన్యమైనది,

రెండవది మహా ఎక్కువైనది. ఎందుకనగా రుచిలో ద్రాక్షపండ్ల యొక్క రసము అనగా ద్రాక్షరసము ఎక్కువ రుచిగలది, బలకరమైనదియునైయున్నది. అందుచేతనే ద్రాక్షరసము రాజులయొక్క విందులో నుండును. ఎస్తేరుకాలములోను, దానియేలు కాలములోను, కనాను వివాహములోను, ద్రాక్షారసమును గూర్చి చదువుకొనుచున్నాము. ద్రాక్షరసము ఘనమైనదికూడాను. ఎందుకనగా విందులో గొప్ప వస్తువులలో ఇది ఒకటి. మరియు సంతుష్టిపరచు గుణము దీనిలోనున్నది. మరియు ప్రభు భోజన సంస్కారవిందులో ద్రాక్షారసము ప్రభువుయొక్క రక్తమునకు సూచనగా వాడబడుటనుబట్టి ఇది మరింత ఘనమైనదైయున్నది. మరియు ప్రభువును ద్రాక్షావల్లికి పోల్చి చెప్పుటనుబట్టి ఇది మిక్కిలి ఘనమైనదైయున్నది (యోహాను 15 అధ్యా॥), ప్రభువు దృష్టిలో సంఘము ప్రీతికరముగాను, తనను సంతుష్టిపరచునదిగాను నున్నది. ఒక్కగెలలో అనేకమైన పండ్లుండును. ఆలాగే సంఘముచేయు ఒక్కొక్క పనిలో దేవునికి ఇష్టమైన అనేక మంచి ఫలితములుండును.

నీ శ్వాసవాసన జల్దరు ఫలసువాసనవలె నున్నది:- పాలెస్తీనాలోని అరణ్యములలో జల్దరువృక్షము శ్రేష్టమైనదైయున్నదనుటకు, ప్రభువును ఈ వృక్షమునకు పోల్చి ప॥గీ॥ 2:3నందు వ్రాయబడలయున్నది. జల్దరు ఫలము ఎక్కువైన సువాసనగలదని ఇక్కడ చూచుచున్నాము. సాధారణముగా ప్రతి పండు మంచి వాసనగలదై యుండును. అట్లే ప్రతి విశ్వాసి చేయుపని సువాసనగలదై యుండును. సువాసన అనునది ఎక్కడ ఉన్నదో అక్కడనే ఉండదు, ఇల్లంతయు వ్యాపించును. అట్లే విశ్వాసి చేసేపని దాగియుండదు. అది వెల్లడిలోనికి రాకమానదు. అప్పుడు దగ్గరనున్న వారికి తెలియకమానదు. అట్లే విశ్వాసి ఏదైనా ఒకమంచి పని చేసినయెడల సంబంధము గలవారికి, లేనివారికి కూడ తెలియును. ఇదే సువాసన అని చెప్పబడలనది.

శ్వాస:- కాళ్ళు, చేతులు, సమస్త అవయవములు, శరీరము, చేయబడలన పిమ్మట ఏమందుము? బొమ్మ అందుము. అయితే దేవుడు తన శ్వాస అనగా ఊపిరి పోసినప్పుడు నరుడు మనిషియైనాడు. జీవాత్మ ఊదగా నరుడు జీవముగలవాడాయెను. అన్నీ ఉండల శ్వాస లేకపోతే ఏమీప్రయోజనములేదు. సంఘమునకు పై ఆచారములు ఉండల జీవము లేకపోతే నిష్ప్రయోజనము. ఈ వాక్యములో సంఘముయొక్క జీవమునుగూర్చి చెప్పబడలనది. ఒక చెట్టుయొక్క (మాను, బెరడు, ఫలము, ఆకు, అన్నీ ప్రయోజనమే, చెట్టులో జీవముంటేనే ఉపయోగము. అట్లే సంఘముచేసే పనులన్నియు జీవముగలిగిచేసినపుడు ప్రభువుకు ప్రీతికరముగా నుండును. దేవుడు ప్రతిదినము విశ్వాసికి జీవము పోయుచుండును (నాకింత ప్రోత్సాహనందముల్.....) విశ్వాసికి ఏదైనా ఒక కష్టమువస్తే ఉన్న ఊపిరి తగ్గిపోవును. గనుక దినదినము ప్రభువు ఊపిరిపోయుచుండును.

శ్వాస అనగా ప్రార్థన, స్తుతి మొదలైనవి. ప్రార్థన చేయునప్పుడు, ఒప్పుదల ద్వారా మనలో ఉండకూడని వాటిని విడిచిపెట్టుదుము. మరియు స్తుతించుటద్వారా

దేవునియొద్ద నుండా ఊపిరి పీల్చుకొందుము. ఈరెండును ప్రభువునకు చాలాఇష్టము. నోవహు బలి వేసినప్పుడు 'దేవుడు ఆఘ్రాణించెను' అని వ్రాయబడియున్నది. ఏమి ఆఘ్రాణించెను? గొఱ్ఱెపిల్ల కాల్చబడినపొగా? అదికాదు. నోవహుచేసిన ప్రార్థన, సమర్పణ, స్తుతి, మొదలైనవి. గొఱ్ఱెపిల్ల అనగా యేసుప్రభువే సరియైన గొఱ్ఱెపిల్ల. ఆయన పేరునుబట్టి ఏదిచేసినా అది తండ్రికి అంగీకారమే. ఈ రెండు శ్వాసలు మనిషికి ఎట్లు అవసరమో, అట్లే సంఘముచేయు రెండుపనులు అవసరమే. గనుక విశ్వాసి ప్రతిదినము దేవుని సన్నిధిలో కొంత సమయము గడుపవలెను.

"నీ నోరు శ్రేష్ఠద్రాక్షారసమువలె నున్నది,
ఆ శ్రేష్ఠద్రాక్షారసము నా ప్రియునికి మధుర పానీయము.
అది నిద్రితుల యధరములు ఆడజేయును" ప॥గీ॥ 7:9.

ప్రార్థన:- అతిమధురమైన వాక్కుగల ప్రభువా! మీరు పలికి మా జీవితమును, మమ్మును, మధుర పానీయముగా నుండునట్లు చేయుమని అతిసుందరుడైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియుడు ప్రియురాలియొక్క నోరు అతి శ్రేష్ట ద్రాక్షారసమునకు పోల్చి, ఆ శ్రేష్టద్రాక్షారసము ప్రియునికి అతి మధుర పానీయముగానున్నట్లు వర్ణించి, ఆ మధురపానీయస్థితి నెరుగని వారి అధరములను అది ఆడజేయునని పలుకుచుండెను.

నీ నోరు శ్రేష్ఠద్రాక్షారసమువలె నున్నది:- ద్రాక్షావల్లియైన క్రీస్తుప్రభువుయొక్క నోరు అతిమధురమైనది. ఈ అతిమధురమైన నోటిమాటవల్ల నీరు మధురమైన ద్రాక్షారసమైనది. మాటవలన నీరే మధుర ద్రాక్షారసమైన యెడల ఆయన పలుకులింకెంత మధురమో వర్ణింపలేము. ఈ ప్రియుని మాటలు పాపులకు, రోగులకు, ఆపదలోనున్నవారికి, మృతులకు ఎంతో మధుర ద్రాక్షారస పానీయమయ్యెను. తుదకు సిలువపై మహాఘోర శ్రమవలన రక్తధారలు కారుచున్నను, 'తండ్రీ వీరేమి చేయుచున్నారో వీరికి తెలియదు గనుక వీరిని క్షమించుమని' 'ఆయన నోటివెంట అతిమధుర ద్రాక్షారసపానీయమును పోలిన పలుకులు వెలువడెను. శ్రమవలన పెండ్లికుమారుడుగా చేయబడిన ప్రియుడైన ప్రభువు పలికిన పలుకులను విని తనహృదయమందు భద్రముచేసికొన్న ప్రియురాలి నోరుకూడ శ్రేష్ట ద్రాక్షారసమువలెనున్నది.

అందుకనే ప్రియుడు ప్రియురాలి నోటిని నీ నోరు శ్రేష్ట ద్రాక్షారసమువలె నున్నదని పలికెను. తన హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును (మత్తయి 12:34). ప్రియురాలి హృదయములో ప్రియునిగూర్చిన పలుకులు నిండియున్నవి. గనుక ప్రియురాలు ప్రియునిగూర్చియే మాట్లాడును. ప్రియుడును, ప్రియురాలిని గూర్చియే మాట్లాడును. ద్రాక్షారసము రాజుగారి

బూవనములో నుండును. **అట్లే పెండ్లికుమార్తె ప్రస్తుతవన దేవుని సన్నిధిలో నుండును.** బంగారము– బొగ్గుల మధ్యను, ఊదే గాలిమధ్యను, అగ్నిమధ్యను తయారగును. ***అట్లే పెండ్లికుమార్తె శ్రమాగ్ని మధ్యను, జ్ఞానకాంతి మధ్యను, పరిశుద్ధాత్మ అగ్నిమధ్యను, శ్రమలమధ్యను, సదుపాయములు మధ్యను తయారు కావలెను.*** పరలోకపు పరిశుద్ధులయెదుటను, దేవదూతల యెదుటను, దేవుని యెదుటను తయారుకావలెను. మరియు లోకస్థుల యెదుటను, లోకములోనుండు అసహ్యమైన వాటి యెదుటను, దయ్యముల యెదుటను తయారుకావలెను. బాధించేవాటన్నిటిని తీసివేసి, కావలసిన వాటన్నిటిని సమృద్ధిగా ఇచ్చి దేవుడు కాపాడుట, పోషించినయెడల పెండ్లికుమార్తె తయారుకాగూడదా? ఈ ప్రశ్నకు అందరు ఎవరి ఇష్టము వచ్చినట్లు వారు జవాబు చెప్పుకొనవచ్చును. అయితే, శ్రమలు లేనిదే పెండ్లికుమార్తె తయారుకాలేదు. దేవుడు శ్రమలు రానియ్యకపోతే మనము ఆయనకు దక్కము.

మహినియేసే మహాశ్రమపొంది మహిమకు వెళ్ళెనుగాదె
మహిమకోరని మనుజుడెవ్వడు – మర్యాదగ నెవడుచ్చు
శ్రమలులేక స్వర్గములేదు ॥మానవుడు॥

ఇట్టి అనుభవము కలిగిన పెండ్లికుమార్తె నోరు మధుర ద్రాక్షారసము వలెనున్నది. ఈమె ఇట్టి అనుభవములో మాట్లాడునందున ప్రియునికి మధుర ద్రాక్షారసమువలెనున్నది, గనుకనే ప్రియుడు ప్రియురాలియొక్క నోటిని గూర్చి వర్ణించుచుండెను.

ప్రియునికి మధురపానీయము:– ఒకరు మారేడుపండు తినివస్తే, వారు ఏపండు తిన్నది వారు చెప్పకపోయినను మనము తెలిసికొనగలము. అట్లే యేపండు తినివచ్చినను తెలిసికొనగలము. అలాగే విశ్వాసులు తమ అనుభవములనుగూర్చి వివరముగా చెప్పకపోయినను వారిమాటలవలన, పాటలవలన, బోధలవలన, స్తుతులవలన, సంభాషణవలన, అనగా తన నోటిమాటలన్నింటివలన వారి ఆత్మీయ అంతస్థును తెలిసికొనగలము. ఇదే ద్రాక్షారసమును పోలియున్నది. యేసుప్రభువుకూడా అట్టివాడే. ఆయన మాటలవలన దేవుడని తెలిసికొన్నారు. పరమగీతములో శ్రమలసంగతి లేదుగాని అనుభవ సంగతి ఉన్నది గనుక వీటినిబట్టి చూచిన, 'సంఘము ముందునకు గొప్ప స్థితిలోనికి వచ్చును'. అనగా శ్రమలులేని స్థితిలోనికి వచ్చునని తెలియుచున్నది. మలాకీ 3:16లో రెండు సంగతులున్నవి. మొదటిది విశ్వాసులు మంచిసంగతులు ఒకరితో నొకరు మాట్లాడుట. రెండవది తండ్రిచేసిన ఉపకారములను తలంచుకొని స్మరించుట. ఈ స్మరణ విషయమును ప్రభువు ఆలకించి ఒక రికార్డు తయారుచేయును. దీనిని ప్రభువు పరలోకములో మనకు చూపును. ఈరీతిని ప్రభువు పిల్లలు ఒకరితోనొకరు సంభాషించుకొని, పెండ్లికుమారుని ప్రేమను స్మరించుకొనుటయే ప్రియునికి మధురపానీయము.

1) ఆదిసంఘము అత్యాశక్తితో ప్రార్థించగా పేతురు బందీకమును ఊడిపోయి సంఘమునొద్దకు వచ్చెను. ఈ ప్రార్థన ప్రభువునకు మధుర పానీయముకాదా!

2) స్తెఫను రాళ్లతో కొట్టబడి చంపబడుచున్నప్పుడు, రాళ్ళతోకొట్టి, చంపుచున్న శత్రువులను చూచి, 'ప్రభువా! ఈ దోషము వీరిమీద మోపవద్దని' ప్రార్థించెను. ఈ ప్రార్థన ప్రభువునకు మధుర పానీయము కాదా!

3) నెబుకద్నెజరు రాజు, తాను నిలువబెట్టిన విగ్రహమునకు మ్రొక్కని వారిని మండుచున్న అగ్నిగుండములో వేయుదునని ఆజ్ఞాపించినపుడు ఆ ముగ్గురు బాలురు రాజుగారితో రాజా! మా దేవుడు అగ్నిగుండములో నుండి రక్షింప శక్తిగలవాడు. ఒకవేళ రక్షింపకపోయినను ఈ విగ్రహమునకు మేము మ్రొక్కమని పలికిన విశ్వాసదీక్షగల పలుకు ప్రభువునకు మధురపానీయముకాదా! ఈ ముగ్గురు బాలురు అగ్నిగుండములో వేయబడినను, వారు అగ్నిగుండములో కాలకుండ వారిదేవుడు వారితో అగ్నిగుండములో తిరిగెను, గనుక ఏహానియు కలుగలేదు. వారితో నున్న దేవునిని రాజుగారు మొదలు కూలివాని వరకు "ఇశ్రాయేలీయుల దేవుడే గొప్ప దేవుడని ఒప్పుకొనిరి" ఈ పలుకే రాజుగారు మొదలుకొని కూలివాని వరకు నున్నవారందరి అధారములను ఆడజేసినది.

4) పౌలు, సీలలను గాయపడునట్లు కొట్టి చెరసాలలోనుంచగా ఆరాత్రి పౌలు, సీలలు కీర్తనలు పాడినందున చెరసాల తలుపులు తెరువబడెను. ఈ కీర్తనలు దేవునికి మధురపానీయముకాదా! ఈ మధుర పానీయమునకు జైలు అధికారి యింటివారందరు మార్పునొంది బాప్తీస్మము నొందిరి. ఇది వారి యధారములను ఆడజేసినది.

5) దేవదాసు అయ్యగారు అనారోగ్యముతో బాధపడుచుండగా ప్రభువువచ్చి కనబడెను. అప్పుడు అయ్యగారు ప్రభువుతో 'నా జబ్బు తీసివేయుమని' అడిగిరి. అప్పుడు ప్రభువు "ఉహు" అని అనిరి. అనగా జబ్బుతీసివేయను అనిఅర్థము. అప్పుడు దేవదాసు అయ్యగారు– 'ప్రభువా ఈ జబ్బు ఉన్నందువలన నీ ఏర్పాటు ఏదో ఉన్నది. గనుక వెళ్ళగా వెళ్ళగా నీ ఏర్పాటునకే అడ్డురానా? అడ్డురాను' అనిచెప్పి ఎందుకు తీసివేయలేదను తలంపురాకుండ ఊరుకొనిరి. ఇది ప్రభువునకు మధుర పానీయము కాదా!

అయ్యగారు బైబిలులోని ఒక వాక్యము తీసికొని ప్రభువునకు ఆ వాక్యముపై ప్రసంగముచేసిరి. ప్రభువు విని సంతోషించిరి. ఇది ప్రియునికి మధురపానీయము కాదా!

దేవదాసు అయ్యగారు చేసిన ప్రార్థనలు, స్తుతులు, బోధలు అనేకములు గలవు. వాటిలో దైవలక్షణములస్తుతి ఒకటి. ఒక లక్షణములోనే అన్ని లక్షణములు ఉన్నవనిచూపించి స్తుతించిరి. ఈ స్తుతి ఇప్పటికి ఎక్కడ, ఏకాలములోను లేనిది. **మరణావస్థలో నున్నవారికొరకు చేయవలసిన అసాధ్యస్థితిగల స్తుతి చేయుటకూడ వీరు నేర్పిరి.** దీనిని మేము వాడినందున మరణావస్థ స్థితిలోనున్న వారుకూడా స్వస్థత

నొందిరి. మిక్కిలి అవసరమైనప్పుడు, సమయము లేనప్పుడు పరలోకమునకు రిపోర్టుచేయండూ అని నేర్పిరి. ఈ రిపోర్టు చేయుట అనునది మేము వినియోగించి మేలు పొందితిమి. ఇవన్నియు ప్రియుడైన ప్రభువునకు మధుర పానీయములుకావా! ఒక దినమున నేను (జి. సమూయేలు) ధ్యానములో నుండగా సాధుసుందరసింగ్ గారు వచ్చి, నా బోధలు, వ్రాతలు ప్రజల అనుభవములో లేవుగాని మీ తండ్రిగారైన దేవదాసు అయ్యగారియొక్క బోధలు, వ్రాతలు ప్రజల అనుభవములోనికి వచ్చినవి అని పలికిరి. మరియు అయ్యగారు ప్రసంగించుచుండగా వ్రాసికొనే నేను ఆనందముతో నిండా వ్రాసికొనే పుస్తకములను అక్కడ పెట్టివేసి, వెళ్ళి అయ్యగారిని కౌగలించుకొని ముద్దు పెట్టుకొనవలెననునంతటి సంతోషము కలిగెడిది. ఇది ప్రియునికి మధురపానీయము కాదా! మరియు అయ్యగారు ఈ సూక్ష్మ ప్రార్థనను వ్రాసిరి.

దేవా! నాకు కనబడుము – నాతో మాట్లాడుము.

దేవా! అందరికి కనబడుము – అందరితోను మాట్లాడుము.

అను ఈ ప్రార్థనయొక్క నెరవేర్పును అనేకులు కలిగియున్నారు. అనగా ప్రభువు కనబడుట, మాట్లాడుట అను అనుభవమును అనేకమందిలో చూచుచున్నాము. మరియొక దినమందు ఏలూరు సంఘమంతయు ఉపవాస ప్రార్థన చేయుచుండగా హిమాలయములందు సజీవుడైయున్న "థామస్" అను ఒక ఋషిగారు కనబడి, మేము ఐదువందలమందిమి (500) ఒక గుహలో నున్నాము. ఆ గుహపేరు "దెహడా" అనగా జీవించువారియొక్క జీవపుగుహ అని చెప్పిరి. 'మేము పాటలు పాడేటప్పుడు పరలోకమందున్న వారు ఎంతో సంతోషిస్తారు. మీ పాటలు మంచివేగాని మీరు సరిగా పాడుటలేదు' అనిచెప్పి ***అయినను మీరు ధన్యులు. ఎందుకనగా మీరు జీవజలనది ఊటవద్దనున్నారు. ఆ జీవజలనది ఊట మీ తండ్రిగారైన దేవదాసు అయ్యగారే.*** ఎందుకనగా నాయందు విశ్వాసముంచువాని కడుపులో నుండి జీవజలనదులు ప్రవహించును (యోహాను 7:38) అని ప్రభువు పలుకలేదా!" అని చెప్పిరి. ఇవన్నియు ప్రియుడైన ప్రభువునకు మధుర పానీయములు కావా? శ్రేష్టద్రాక్షారసముకాదా!

నిద్రితులు:– ఆత్మానుసారమైన విషయములపై మనసునుంచక శరీరానుసారమైన వాటిపై మనసునుంచు అవిశ్వాసులైన వారందరు నిద్రితులే (రోమా. 8:5–6). ఆత్మీయ విషయములో వీరు మృతులే. ఇట్టివారే నిద్రితులు.

అధరములు ఆడజేయును:– అనగా హృదయములను ఆడజేయును. ఒకని హృదయమందు నిండియుండు దానినిబట్టి నోరు మాటలాడును (మత్తయి 12:34). అనగా హృదయమునకు, నోటికి సంబంధమున్నది. ఆత్మానుసారమైన వాక్యముతో, విశ్వాసుల హృదయము నింపబడియున్నందున వారు ఆ వార్తనే పలుకుదురు. లోకానుసారులు లోకవిషయములనే మాటలాడుదురు. పెండ్లికుమార్తెయొక్క

హృదయమునిండ మహిమ సంగతులే ఉండును. దైవ విషయములవైపు తిరుగక, లౌకికవిషయములతో నిండియుండునట్టి హృదయములను దైవసంబంధమైన విషయములవైపు త్రిప్పి ఆడజేయును. అనగా శ్రేష్టద్రాక్షారసమువలెనున్న ప్రియురాలి నోటనుండి వచ్చు మధురపానీయమైన పలుకులు వినిన అవిశ్వాసులు, విశ్వాసులతో ఏకీభవించి అభిషేకించుటవలన వారి హృదయములు ప్రియునివైపునకు తిరిగి, ఈ మధురపానీయము వారి అంతరంగములలోనికి చొచ్చి వారి జీవితములను మార్చివేయును. ఇట్టి సమయమునందు వారి హృదయములలోనుండి వచ్చు ప్రార్థన, స్తుతి వారి అంతరంగములను, పెదవులను ఆడజేయు చున్నది. ప్రియునితో సహవాసము గలిగిన ప్రియురాలి నోటినుండివచ్చు మధురపానీయము వంటి వార్త, సాక్ష్యము, ప్రార్థన, స్తుతి ప్రియునికి మధురపానీయమును, నిద్రితులైన అవిశ్వాసుల యొక్క అధరములను ఆడజేయునదియునై యున్నది. అందుకే ప్రియుడు ప్రియురాలియొక్క నోటిని శ్రేష్టద్రాక్షారసమునకు పోల్చియున్నాడు. ఆ పలుకులే శ్రేష్టద్రాక్షారసమైన మధురపానీయము.

"నేను నా ప్రియునిదానను

అతడు నాయందు ఆశాబద్ధుడు" ప॥గీ॥ 7:10.

ప్రార్థన:- ఆశాబద్ధుడవైన ప్రభువా! నీ రూప లావణ్యములుగల వారమై నీలో ఏకమగుటకు మాతో మాట్లాడుమని, అన్నికాలములలో ఏకరీతిగా నున్న క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియురాలు మాట్లాడుచున్నది. ప్రియురాలు ప్రియుని హక్కు అయి ఉన్నట్లు ఇరువురియొక్క స్థితినిగూర్చి ప్రియురాలే పలుకుచున్నది. ప॥గీ॥ 2:16నందు, 6:3 నందు కూడ ఈ వచనమునందు గల మాటలనే ప్రియురాలు పలుకుచున్నది. ఈ వచనమును చూచిన సంఘము మరింత సహవాసము చేయుచున్నట్లును, విశ్వసించుచున్న సంఘము మరింత విశ్వసించుచున్నట్లును, సిద్ధపడుచున్న సంఘము మరింత సిద్ధపడుచున్నట్లును తెలియుచున్నది. పై వచనములలో ప్రియుడు ప్రియురాలియొక్క రూపమును వర్ణించెను.

1) నేను నా ప్రియునిదానను:- ప్రియుడు ప్రియురాలిని ఈ రీతిని వర్ణించెను. (1) నీవు రాజకుమార పుత్రికవైయున్నావు (2) నీ పాదరక్షలు బాగుగానున్నవి (3) నీవు బాగుగానడుచుచున్నావు (4) నీవు మండలాకార కులశమైయున్నావు (5) నీవు ఆభరణసూత్రమైయున్నావు (6) నీవు వెలితిపడని ద్రాక్షారసము కలిగియున్నావు (7) నీ గాత్రము గోధుమరాశి (8) నీ వక్షస్థలము బాగుగానున్నది (9) నీకు గోపుర రూపమున్నది (10) నీ నేత్రములు తేటగానున్నవి (11) నీ నాసిక శిఖరమును పోలియున్నది (12) నీ శిరసులు కర్మెలు పర్వతరూపము కలిగియున్నది (13) నీ తలవెంట్రుకలు బాగుగానున్నవి (14) నీవు తిన్నగానున్నావు (15) నీకు జీవమున్నది. ఈ 15 వర్ణనలను చూడగా సంఘము సిద్ధమైనట్లు

కనబడుచున్నది. ఇది సంఘముగూర్చి ప్రభువిచ్చిన సాక్ష్యము. ఈ 15 సాక్ష్యములు విన్న తరువాత సంఘము స్వభావసిద్ధముగా, నేను నా ప్రియునియొక్క సంఘమైయున్నానని చెప్పక తప్పదు. మనలో ఎవనికైన ప్రభువు కనబడి నీవు సిద్ధముగానున్నావు గనుక ఎత్తబడుదువని చెప్పిన ఎక్కువ సంతోషమా? మనుష్యులు చెప్పిన ఎక్కువ సంతోషమా? ప్రభువు ఆలాగు చెప్పుట మీకు యిష్టమేనా? ఆయన మరియొక విశ్వాసికి కనబడి నీవు ఇంకా సిద్ధముగాలేవు అంటే ఏమిచేయును? మొదటి విశ్వాసి వెంటనే నేను ప్రభువుయొక్క విశ్వాసినైయున్నానని కృతజ్ఞతతో చెప్పును. రెండవ విశ్వాసి దేవుని సన్నిధిలోనికి వెళ్ళి నన్ను కూడ సిద్ధపరచుము తండ్రీ! అని ప్రార్థించును. 1కొరింథి 7:35లో 'సన్నిధానవర్తనులై యుండుడని' యున్నది. దీని అర్థమేమి? మనము దేవుని సన్నిధికి వెళ్ళి దిద్దుబాటు చేయించుకొనవలెను. **ఇది చాలకష్టమైన పని.** ప్రభువు బైబిలులో అనేకులనుగూర్చి మంచి సాక్ష్యమిచ్చెను. మోషే, పేతురు, మగ్ధలేనే మరియ, సమరయ స్త్రీ, యోహాను మొదలైనవారు. ఆయన మనలనుగూర్చి ఏమిచెప్పునో వినగోరువారు ఆయన సన్నిధిలో నుండవలెను.

దైవసన్నిధి

ప్రార్థన క్రమము:

1) మోకాళ్ళని కన్నులు మూసికొని, చెడ్డ సంగతులనుగాని, మంచి సంగతులనుగాని తలంపక క్రీస్తుప్రభువును మాత్రమే తలంచుకొనండి (యోబు 11:13 కీర్తన 57:7 హెబ్రీ. 12:2).

2) తలంపులోను, మాటలోను, క్రియలోను గల పాపములు ఒప్పుకొనండి (కీర్తన 32:5 1యోహాను 1:9).

3) నాకు తెలిసిన పాపములు ఇకమీదట చేయకుండ ప్రయత్నింతును అని ప్రమాణముచేయండి (కీర్తన 119:112 నెహెమ్యా 10:29-32).

4) నాకు కలిగియున్న శరీరమును, ప్రాణమును, ఆత్మను నా సమస్తమును నీకు స్వాధీనము చేయుచున్నానని చెప్పండి (ఆది. 22:2 రోమా 12:1-5).

5) క్రీస్తుప్రభువు తొలగించిన కష్టములను, క్రీస్తుప్రభువు చేసిన మేళ్ళను తలంచుకొని ఆయనను స్తుతించండి. ఆయన లక్షణములను తలంచి స్తుతించండి (కీర్తన. 107:2, 19-21 ప్రక. 15:3-4).

6) మీ కోరికలన్నియు చెప్పుకొని అడుగవలసినవన్నియు అడగండి (యోహాను 14:14 యెషయా 65:24).

7) ఇప్పుడు ఆయన జవాబుకొరకు కనిపెట్టండి (కీర్తన 37:7 యెషయా 40:31).

కనిపెట్టు క్రమము:

1) కనిపెట్టు గదిలో మనోనిదానము కలిగియుండుము. అనగా చెడు తలంపులు గాని, మంచి తలంపులుగాని జ్ఞాపకము చేసికొనకుము. తండ్రి, కుమార, పరిశుద్ధాత్మలు మనయెదుట నున్నారు అను ఒక్క తలంపు మాత్రమే చివరివరకు యుండవలెను. ఇదే నీవు ఇక్కడ చేయవలసిన గొప్ప పని యత్నించుము.

2) 'ఎన్నో రోజులనుండి కనిపెట్టు గంటను, వాడుకొనుచున్నాను, నాకేమియు అనుభవము కలుగలేదని అనుకొనుచున్నావు'. అట్లు కనిపెట్టుటయే నీకు కలిగిన మొదటి భాగ్యముగాదా!

3) ***కనిపెట్టు గంట వాడుకగల వారితో మాటలాడిన అన్ని సంగతులు నేర్చుకొనగలవు*** (కీర్తన 25:3 27:14, 37:7, 65:1, 69:3, 106:3, 69:6, యెషయా 40:31, 64:4 హబకూకు 2:1-3 అపో. 1:4 ఆది. 40:8 సామె 20:22 యెషయా 30:18 8:17, 49:23 యిర్మియా 14:22 విలాప. 3:26 జెఫన్యా 3:8 జెకర్యా 11:11 లూకా 2:25, 12:36 రోమా 8:25.

కనిపెట్టుట వలన తొలగు కీడులు:-

1) బోధ వినుట అనిష్టము 2) పాపము ఒప్పుకొనుట అనిష్టము 3) పాపములు విసర్జించుట అనిష్టము (పాపములు చేయుటయందు ఆశ వదలకుండుట) 4) పాపమును గెలువలేని బలహీనత 5) బైబిలుచదువుట అనిష్టము 6) ప్రార్థన చేయుట అనిష్టము 7) సువార్తను ప్రకటించుట అనిష్టము 8) విశ్వాసము లేనిస్థితి 9) నిరాశ 10) విసుగుదల 11) అసూయ 12) విలులేని స్థితి ఇవి తొలగును.

కనిపెట్టు సమయమున కలుగు భాగ్యములు:-

1) ఒకరికి పాపము ఒప్పుకొను వాలు కుదిరెను 2) ఒకరికి ప్రార్థన ధోరణి కలిగెను 3) ఒకరికి స్తుతిచేయు ప్రవాహము వచ్చెను 4) ఒకరికి దర్శనవరము లభించెను. ***పూర్వీకులైన ప్రవక్తలు దేవుని సన్నిధిలో ఎంతోసేపు కనిపెట్టుటవలన గొప్పగొప్ప ప్రవచన గ్రంథములను వ్రాయగలిగిరి. దేవుని అభిప్రాయములు తెలిసికొనగలిగిరి.*** కనిపెట్టిన పిమ్మట ప్రార్థించినాము అను సంతోషము మాత్రమేగాక దేవుడు జవాబిచ్చినాడు అను సంతోషముకూడ కలుగును. ప్రార్థనలో కనిపెట్టువాడుక సంఘములో సంఘనాయకులు ప్రవేశపెట్టినయెడల సంఘముయొక్క విశ్వాసము, ఆనందము ఎంతో వృద్ధియగును. అన్నియు పరిష్కారమగును. కఠిన ప్రశ్నలన్నిటికి జవాబు దొరుకును. ప్రభువురాక మిగుల సమీపమని నమ్మువారు, సిద్ధపడుట కొరకు కనిపెట్టు సమయము ఒక గొప్ప సాధనమని మా తాత్పర్యము. కనిపెట్టుగంట సర్వమతములవారికిని ఉపయోగమే. ఈ విధముగా అనేక భాగ్యములు కలుగును. ఎన్ని భాగ్యములో, అన్ని వివరింపలేము. మేము వ్రాసినవి తక్కువ అయినను మీ అనుభవములో ఎక్కువగా కలుగునని గ్రహింపగలరు.

(1) ఆత్మవశము ప్రక 1:10, **(2) దైవప్రత్యక్షత.** ఎ) దర్శనము ఎఫెసీ 3:3, బి) స్వరము 1సమూ. 3:10, అపో. 9:3, సి) వ్రాత 1దిన 28:19, దాని. 5:24, యోహాను 8:6, డి) స్వప్నము ఆది 37:9, మత్తయి 1:20, 2:13, ఇ) ఊహ అపో. 15:28,29, నెహెమ్యా 2:12, **(3) ఆత్మ సంచారము** ప్రక. 4:1,2, కొలి. 2:5, 2రాజు. 5:26.

<u>దైవసన్నిధి క్రమము:-</u>

'దేవా! నాకు కనబడుము, నాతో మాట్లాడుము దేవా! అందరికి కనబడుము అందరితో మాట్లాడుము. అందరికి నీ విషయములు తెలియజేయుము. నా ప్రశ్నలకు జవాబుచెప్పండి' అని మరియొకమారు ప్రార్థించండి. అప్పుడు ఏమి జరుగునో కనిపెట్టండి. క్రైస్తవులలో కొందరు ప్రతిదినము కొంతసేపు దైవధ్యానములో ఉండవలసిన మీటింగు పెట్టుకొనుచున్నారు. ఆ మీటింగులలోనికి 1) ఒకరోజు క్రీస్తుప్రభువు వచ్చి కనిపించును. చెప్పవలసిన సంగతులు చెప్పును. అడుగు ప్రశ్నలకు జవాబులిచ్చును (యోహాను 20:26,28). 2) ఇంకొకనాడు దేవదూతలలో ఒకరిని పంపును. ఆ దూత కనబడి వర్తమానము చెప్పును. అడిగిన ప్రశ్నకు జవాబు వినిపించును (అపో. 10:3,4). 3) మరియొకనాడు పరలోక భక్తులలో ఒకరిని పంపించును. వారు కనబడి చెప్పవలసిన సంగతులు చెప్పును. అడుగు ప్రశ్నలకు జవాబులిచ్చును (మత్తయి 17:3 1సమూ 28:12-17). 4) వేరొకనాడు ఆయన భూలోక విశ్వాసులలో ఒకరి ఆత్మను పంపును. ఆయాత్మ నరరూపములో కనబడును. సంగతులు చెప్పును. అడిగిన ప్రశ్నలకు జవాబులు వినిపించును (అపో. 9:12 16:9,10 23:9). 5) ఇంకను మరియొకనాడు పాతాళలోకములోని మృతులలో ఒకరిని పంపును. ఆ మృతులు మోక్షమునకు వెళ్ళనివారు. ఆ ఒకరు కనబడుదురు. సంగతులు చెప్పుదురు. అడిగిన ప్రశ్నలకు జవాబులు వినిపింతురు. ఇది సంఘకాల భక్తుల అనుభవము. 6) తుదకు ఒకభూతమును రానిచ్చును. భూతము కనబడును, సంగతులు చెప్పును. అడిగిన సంగతులకు జవాబు వినిపించి వెళ్ళిన తరువాత క్రీస్తుప్రభువు వచ్చి, మీరు భూతము పలికిన మాటలు నమ్మకుడి భయపడకుడి అనిచెప్పి ఆదరించును. యాకోబు 4:7 (లూథరుగారు, సుందరసింగు గారు, అయ్యగారు ఇట్టి దైవప్రత్యక్షతలు కలిగి, అపవాదిని ఎదిరించి, పారద్రోలినవారై యున్నారు). షరా: బైబిలులోని వాక్యములు అర్థములు క్రీస్తు ప్రభువు చెప్పును. ఇది దైవపూజయైయున్నది. ఇద్దరు, ముగ్గురు నా నామమున ఎక్కడ కూడియుందురో, అక్కడ నేను ఉందునని ప్రభువు చెప్పినమాట మాకు ఆధారము. క్రీస్తు ప్రభువు ఏదైనా చూపవచ్చును. మీరు కోరినప్పుడెల్ల సంస్కార భోజనము వడ్డించును. బైబిలులోని విశ్వాసులకు ఆయన కనబడిన విధముగానే నేడును విశ్వాసులకు కనబడును. ఒకానొకప్పుడు అవిశ్వాసులకు కూడ కనబడి మాటలాడును. లోకములోనున్న ఏ మతస్థులైనను సన్నిధికూటము పెట్టుకొనవలెనని మాకోరిక.

క్రీస్తుపేరు ఇష్టములేనివారు ఓదేవా! సృష్టికర్తా మాకు కనబడూ మాటలాడుమని ప్రార్థింపవచ్చును.

సన్నిధియందె అన్నియు పరి-ష్కారమగును తెలిసికొనుము =

సన్నిధిలో నీవున్నయెడల - సన్నిధి నీలో ఉండును సుమ్మీ ॥ఏకాంత॥

3) అతడు నాయందు ఆశాబద్ధుడు:- నా ప్రియుడు నాయందు ఆశాబద్ధుడు. సంఘము ప్రభువుయొక్క హక్కు అయి ఉన్నట్లు కనిపించుచున్నది. ఆశాబద్ధుడు అనగా ప్రభువు నాయందు ఆశగలవాడని అర్థము. అనగా మార్చుటకు వీలులేని ఆశగలవాడు. ప॥గీ॥ 5:15నందు ప్రియురాలికి ప్రియుడు అతికాంక్షణీయుడుగా నున్నాడు. అనగా ప్రియురాలు కోరుకొనినవాడును, ప్రియురాలియొక్క కోర్కెలన్నియు తీర్చగల సమర్థుడునై యున్నాడు. గనుక అతికాంక్షణీయుడు అనగా కోరదగినవాడుగా నున్నాడు. ***ప్రియురాలు కోరిన వాటికంటె ఎక్కువ ఇయ్యగలిగినవాడు గనుకనే అతికాంక్షణీయుడు.*** ఇట్టి అతికాంక్షణీయుడైన ప్రభువు ప్రియురాలి యెడల ఆశాబద్ధుడైయున్నాడు. ఎందుకనగా ఆయనతో సమానమైన రూపమునకు మార్చుటకు ఆశగలవాడు. తండ్రియందు కుమారుడు, కుమారునియందు తండ్రియు, ఏకమైయున్నలాగున తన ప్రియురాలినికూడ త్రిత్వములో ఏకముచేసి యుగయుగములు ఆనందించుటకు ఆశగలవాడైయున్నాడు. గనుకనే నాయందు ఆశాబద్ధుడని ప్రియురాలు పలుకుచున్నది.

“ నా ప్రియుడా, లెమ్ము రమ్ము,

మనము పల్లెలకు పోదము,

గ్రామసీమలలో నివసింతము ” ప॥గీ॥ 7:11.

ప్రార్థన:- మానవరూపములో వచ్చిన మహిమ రూపుడవైన ప్రభువా! మానవరూపము కలిగినమేము, మహిమ రూపివైన నీతో చనువుగలవారమై జీవించుచు, మహిమరూపధారులమై యుండుటకు మాతో మాట్లాడుమని నిత్యసహవాసియైన క్రీస్తునామమున వేడుకొను చున్నాము తండ్రీ! ఆమేన్. పై వచనమునందు వలెనే ఈ వచనమునందును ప్రియురాలే మాట్లాడుచున్నది.

నా ప్రియుడా:- 1) ఆయన విశ్వాసులకు అందరికంటె మనోహరుడైయున్నాడు. 2) శిల్పికి ఆయన ముఖ్యమైన మూలరాయియై యున్నాడు. 3) జ్యోతిశాస్త్రజ్ఞునికి ఆయన నీతిసూర్యుడైయున్నాడు. 4) రొట్టెల వర్తకునికి ఆయన జీవపు రొట్టెయైయున్నాడ.ు 5) ఖజానా దారునికి ఆయన వెండి, బంగారపు నాణెమునైయున్నాడు. 6) ఇండ్లు కట్టువారికి ఆయన నిశ్చయమైన పునాదియై యున్నాడు. 7) వడ్రంగికి ఆయన ఇంటిద్వారమైయున్నాడు. 8) వైద్యునికి ఆయన గొప్ప వైద్యుడైయున్నాడు. 9) విద్యాపరులకు ఆయన గొప్ప ఉపాధ్యాయుడై యున్నాడు.

10) వ్యవసాయదారులకు విత్తువాడును, పంట యజమానుడై యున్నాడు. 11) పుష్పాపేక్షులకు ఆయన చెక్కిళ్ళు పరిమళ పుష్ప స్థానమైయున్నవి. 12) భూగర్భశాస్త్రజ్ఞునికి ఆయన తరతరాల రాతిబండయై యున్నాడు. 13) తోటమాలికి ఆయన నిజమైన ద్రాక్షచెట్టై యున్నాడు. 14) ఆభరణ వర్తకునికి ఆయన గొప్ప వెలగల ముత్యమై యున్నాడు. 15) వకీలునకు ఆయన ఆలోచనకర్తయు, శాసనకర్తయు, తండ్రియొద్దగ్గర మనపక్షముగా వాదించు వాడునైయున్నాడు. 16) పత్రికాధిపతికి ఆయన మహా సంతోషకరమైన సువర్తమానమైయున్నాడు. 17) పరోపకారికి ఆయన విలువైన బహుమానమైయున్నాడు. 18) తత్వశాస్త్రజ్ఞునికి ఆయన దేవుని జ్ఞానమైయున్నాడు. 19) ప్రసంగీకునికి ఆయన నూతనమైన జీవవాక్యమై యున్నాడు. 20) రైలు ప్రయాణీకునికి ఆయన నూతన జీవ మార్గమైయున్నాడు. 21) రాతి పనివానికి ఆయన జీవపురాయియై యున్నాడు. 22) సేవకులకు, నిరీక్షితులకు ఆయన ఆదరణకర్తయై యున్నాడు. 23) నరమాత్రులకు ఆయన మాదిరిగల నరుడైయున్నాడు. 24) ఆత్మజీవనపరులకు ఆయన మాదిరిగల ఆత్మజీవన కాపరియై యున్నాడు. 25) దైవదర్శనము కోరువారికి ఆయన దేవుడైయున్నాడు. 26) నిస్సత్తువగలవారికి ఆయన జీవమైయున్నాడు. 27) మరణించిన భక్తులకు ఆయన పునరుత్థానమైయున్నాడు. 28) పిల్లలకు ఆయన తల్లిదండ్రులకు లోబడే బాలుడైయున్నాడు. 29) సత్ప్రవర్తనపరులకు ఆయన మాదిరిగల యౌవనవంతుడై యున్నాడు. 30) యుద్ధ భటులకు ఆయన సైతానును గెలిచిన విజయుడైయున్నాడు. 31) సత్యము తెలిసికొనవలెనని కోరువారికి ఆయన సత్యమైయున్నాడు. 32) న్యాయము దొరకనివారికి ఆయన న్యాయమైన న్యాయాధికారియైయున్నాడు.

మరియు సర్వములో సర్వమైయున్న పెండ్లికుమారుడు పెండ్లికుమార్తె కంటికి పైన చెప్పబడిన వర్ణనల కంటె మనోహరుడై యుండుటనుబట్టియు, ఈ అధ్యాయమునందు సంఘముయొక్క వర్ణన పై వచనములలో నుండుటను బట్టియు ప్రభువు మరింత పరిచయుడయ్యెను. అందుచేత ప్రియుడా! నా ప్రియుడా! అని సంబోధించుచున్నది. నాయందు ఎంతో ఇష్టమున్నది గనుక నన్నీరీతిని వర్ణించుచున్నాడని సంతోషించి, ఇదివరకు పిలిచినట్టుగా ఇప్పుడును నా ప్రియుడా! అని పిలుచుచున్నది. నా ప్రియుడా! అని 1:7లో పిలిచినట్టు కనబడుచున్నది. ఈ కడవరి మాటలలో నా ప్రియుడా! అని మిక్కిలి స్పష్టముగా చెప్పుచున్నది. అయితే ఒకటవ అధ్యాయము మొదలు 7వ అధ్యాయము వరకు ప్రభువే సంఘమును నా ప్రియురాలా! అని తరచుగా పిలిచినట్లు చదువుచున్నాము. సంఘమైతే తక్కువసార్లు నా ప్రియుడా! అని పిలిచెను. గాని ఎక్కువ పర్యాయములు ప్రియుడని ఉదహరించెను. ప్రభువు సంఘమును మెచ్చుకొన్నప్పుడెల్లను ఒక సంగతి జ్ఞాపకమునకు వచ్చుచున్నది.

మనము బంధువులు ఇంటిలో పిల్లలను అనేక పర్యాయములు పిలిచి ముచ్చటించితేనేగాని వారు మనలను వరుసపెట్టి పిలువరు. అట్లే ప్రియుడైన ప్రభువు సంఘ వధువును నా ప్రియురాలా! అని వరుసపెట్టి పలుమారులు పిలిచినందున చనువుగలిగి నా ప్రియుడా! అని పలుకుచున్నది.

లెమ్ము రమ్ము:- అని సంఘము చెప్పుచున్నది. సంఘము ప్రభువును 'లెమ్ము రమ్ము' అనగల రెండవ స్వాతంత్ర్యమును సంపాదించినది. భూమిమీదనున్న విశ్వాసులయొక్క దృష్టిలో యేసు ప్రభువు ఎట్లున్నారు? ఆయన పరలోకములో సింహాసనముమీద కూర్చున్నట్లు చూచుచున్నారు. నేటి సంఘము ఈ పిలుపే పిలుచుచున్నది. "యేసుప్రభువా! రెండువేల సంవత్సరములు నీవు సింహాసనము మీద కూర్చుని ఉన్నావు. ఈ పాటికి లెమ్ము, మహిమ మేఘములోనికి రమ్ము, నన్ను తీసికొని వెళ్ళుటకు రమ్ము" అని అనుచున్నది. రమ్ము అని అనక మునుపు తనకు ఉన్న ప్రేమచొప్పున ప్రియుడా అనుచున్నాది. ఎందుచేతననగా సంఘముమీద తనకున్న ప్రేమను ప్రభువు మొదటివచనమునుండి 9వ వచనమువరకు వెల్లడించెను. ఇంత గొప్ప ఐకమత్యత సంఘమునకు, ప్రభువునకును వచ్చినది.

నేటి సంఘము ఈమాట అనేక పర్యాయములు అనుచున్నది గాని ఇంకా నెరవేరలేదు. పరమగీతమంతటిలో సంఘము ప్రభువును రమ్మనుమాటే కనబడుచున్నది. *ప్రేమలు కలిసిన పిమ్మట రమ్మనక మరేమనగలదు?* పొమ్మనునా? విసుగుకొనునా? అది అసాధ్యము గదా! మరియొకసంగతి ఇక్కడ గుర్తించవలెను. ప్రభువు దూరముగా నున్నను ఆమె ప్రభువుయొక్క సన్నిధిలోను, తలంపులోను, ధ్యానములోను నున్నది గనుక ప్రభువును రమ్మని పిలుచుచున్నది. ఆమె వచ్చినందుననే ప్రభువును రమ్మనుచున్నది.

ఉదా:- ఒక గ్రామములో ఆదివారము ఉదయము సంఘము రాబట్టి పాదిరిగారిని రమ్మని కబురుచేయుదురు. అట్లే సంఘవధువు ప్రభువు సన్నిధిలోనికి వచ్చినది గనుక ప్రభువును రమ్మని పిలుచుచున్నది. ప్రభువు ప్రతిదినము వచ్చుచున్నారు. కాని సంఘమునకు దానితో సంతుష్టిలేక రెండవరాకడ తీరున రమ్మని పిలుచుచున్నది. పరమగీతములో సంఘముయొక్క ఆలాపన మొదటి రాకడనుగూర్చిన ఆలాపన, మరియు సంఘముయొక్క ఆలాపన మొదటి రాకడను గూర్చిన ఆలాపన, మొదటి రాకడ తీరునుబట్టి రెండవరాకడ గ్రహించుచున్నాము.

1) 'నా' అను మాటలో హక్కు కనబడుచున్నది.

2) ప్రియుడా! అనుమాటలో ప్రేమ కనబడుచున్నది.

3) లెమ్ము, రమ్ము అనుమాటలో ఎక్కువ పరిచయమున్నట్టు కనబడుచున్నది. పరిచయము కలుగజేసికొనేవారే రాకడకు సిద్ధము కాగలరు. సంగతులు నేర్చుకొనేవారు

ప్రభువును వెంబడించేవారు, పరిచయములేనివారు. గనుక పేతురువలె దూరముగా వెంబడించువారైయున్నారు. దూరముగా వెంబడించినందున ప్రభువును ఎరుగనని పలికెను (మత్తయి 26:58). యోహాను చనువుగా వెంబడించినందున ప్రభువుయొక్క సిలువయొద్దకు వెళ్ళగలిగెను. అక్కడ ప్రభువు తనతల్లిని యోహానుకు తల్లిగా అప్పగించెను.

మనము పల్లెలకు పోదము:- ఈ రెండు పంక్తులును సహవాసమును గురించియు, కలిసి పనిచేయుటను గూర్చియు, కలిసి ప్రయాణము చేయుటను తెలియజేయుచున్నవి. ఇదివరకున్న వాక్యములలో ఇది అంతగాలేదు. ఇదివరకు సహవాసమున్నది. ఇప్పుడు అన్ని విషయములలో కలిసి ఉండుటను గూర్చి ఎక్కువగా ఉన్నది. ప్రభువుతో సహవాసము చేయువారు పట్టణములయందును, పల్లెలయందును ఉన్నారు. పల్లెలలోనున్నవారు విద్యావంతులు, జ్ఞానవంతులు కాకపోయినను వారు విశ్వాసానుభవములో శక్తిమంతులైయున్నారు. వారి ప్రార్థనలవలన అనేక నెరవేర్పులు కనబడుచున్నవి. ప్రభువు వారికి సహకారుడై వారితో కలిసి పనిచేయుచున్నట్టు వారి అనుభవములలో చూచుచున్నాము. ప్రభువు వారికి కనబడి మాట్లాడుచున్నట్లు పల్లెలలో అనేకులు చెప్పుచున్నారు. వీరు ప్రభువునకు ఇష్టులైయున్నారు. గనుక వారిని చూడవెళ్ళవలెనని ప్రియురాలు ప్రియునితో పలుకుచున్నది. ***ప్రభువుయొక్క తీరు అంతా సంఘమునకు వచ్చివేసినది.***

ప్రభువు చుట్టుపట్లనున్న గ్రామములన్నియు తిరుగుచు బోధించుచుండెను (మార్కు 6:6) అందువలన ప్రభువునకు ఇష్టులైనవారు గ్రామములలో అనేకులు కలరు. 1) యెరూషలేమునకు గార్ధభాసీనుడై జయోత్సాహముతో వెళ్ళుటకు అవసరమైన గాడిదపిల్ల బేతని, బేత్పగేకు ఎదురుగానున్న గ్రామములోనిది (మత్తయి 21:2). 2) సమరయ స్త్రీ ప్రభువుతో సుకారను గ్రామములోని బావియొద్ద సంభాషించి, తన జీవితమును మార్చుకొని, తన గ్రామవాసులందరిని ప్రభువునొద్దకు తెచ్చెను. వారు ప్రభువు మాటవిని ప్రభువు నిజముగా లోకరక్షకుడని నమ్ముచున్నామని సాక్ష్యమిచ్చిరి (యోహాను 4:5-41). 3) పల్లెటూరివాడైన కురేనీయుడైన సీమోను ప్రభువుయొక్క సిలువను కల్వరిగిరి వరకు మోసికొనివచ్చెను. పట్టణములో అనేకులు గొప్పవారు ఉన్నను, ఈ పల్లెటూరి కురేనీయుడైన సీమోనే ప్రభువునకు ఈ పరిచర్య చేసినందున ప్రభువునకు ఇష్టుడయ్యెను. ప్రభువుయొక్క సేవలో పల్లెటూళ్ళలో ఇట్టివారనేకమంది ఇష్టులు కలరు. ఇట్టిస్థితియే వధువు సంఘమునకు వచ్చినందున ప్రియునితో పల్లెలకు పోదమని పలుకుచున్నది.

గ్రామసీమలలో వసింతము:- అరణ్యవాసులై అనాగరికులైన ప్రజలు ఉన్న పల్లెలు అనేకములున్నవి. తూర్పుగోదావరిజిల్లాలోని అరణ్య ప్రాంతములో అనాగరికులైన ప్రజలు కలరు. వీరు తమ దేవతలకు మనుష్యులను బలి ఇచ్చుచుండిరి. ఇట్టివారియొద్దకు తూర్పు గోదావరి జిల్లా బైబిలుమిషను పనివారిలో కొందరిని రెవ.

యన్. సుదర్శనరావుగారు సేవకొర్కై పంపినందున, వారు అక్కడ సేవచేసి తిరిగివచ్చిరి. అక్కడకూడ ప్రభువు నెరిగినవారు కొందరున్నట్టు వారిసేవమున తెలియవచ్చినది.

ఇట్టి గ్రామసీమలో నివసింతము రండని పెండ్లికుమార్తె పెండ్లికుమారునితో పలుకుచున్నది. ఎట్టి భయంకరమైన స్థలమైనను ప్రభువు సంఘముతో కూడ కలిసి నివాసమున్నందున భయములేదు. పెండ్లికుమార్తె సహవాస అనుభవమునుంచి పరిచయముగల చనువు గలిగి, ప్రియునితో ఏకమై నివసించి, తనపనిని ప్రియునికి చూపించుచున్నది. అనగా ప్రభువు– "ఒకడు నన్ను ప్రేమించినయెడల వాడు నామాట గైకొనును. అప్పుడు నా తండ్రి వానిని ప్రేమించును. మేము వానియొద్దకు వచ్చి వానియొద్ద నివాసముచేతుము" (యోహాను 14:23). సంఘము ప్రభువుతో నివాసముండు అంతస్థులోనికి వచ్చియున్నది. ఇట్టి అనుభవము కలిగినవారే ప్రభువును మధ్యాకాశములో కలిసికొని, నూతన యెరూషలేమునందు పెండ్లి విందులో నుందురు.

వరుడు వధువునొకటే గనుక – త్వరగా నిజమనుచున్నది
త్వరగలో ఇద్దరు దంపతులుగ – బరుగుచుండ్రనుచున్నది
నిరుకు బ్రతుకనుచున్నది – నిరుకు నిరుకనుచున్నది ॥వధువు॥

ఇట్టివారే క్రీస్తుప్రభువుతో కూడ భూమిపై వెయ్యేండ్ల పరిపాలనలో పరిపాలకులుగా నుందురు (ప్రక. 21:3). **బైబిలుమిషనులోనున్న పల్లెగ్రామములయందు జరుగు సేవా సాక్ష్యములు:**

1) కడపజిల్లా బద్వేలు తాలూకా చినకేశంపల్లి గ్రామవాసిని బేరి యేసమ్మ. ఈమె హిందువుగాను 3 సం॥లు పిచ్చిదిగా ఉన్నది. ఈమెకు కన్నులు కనబడవు, ఆమెకు ఒకదినమందు ప్రభువు కనబడి, నేను నీ దేవుడను, యేసుప్రభువును అని పలికెను. అప్పుడు యేసమ్మ నీవు నా దేవుడవైతే నన్ను బాగుచేయుము అనెను. అనగా ప్రభువు ఆమెను బాగుచేసెను. విద్యలేని ఈమెద్వారా ప్రభువు ఎన్నో అద్భుతములుచేసెను.

2) తూర్పుగోదావరిజిల్లా, క్రొత్తపేట తాలూకా ఆత్రేయపుర గ్రామమునందు మొసలి దావీదు అను ఒక బైబిలుమిషను సేవకుడు ఉండెను. ఈయనకు విద్యలేదు, గాని గొప్ప దైవ ప్రత్యక్షతకుడు. అనేక దయ్యములను వెళ్ళగొట్టెను. ఒకసారి వేరొక మిషను పనివాడు ఒకాయన అక్కడికివచ్చి, 'బైబిలుమిషనువారు హేడెసులో బోధ ఉన్నదని ప్రకటించుచున్నారు. ఇది అబద్ధము అక్కడ బోధలేదని ప్రభువు నాకు చెప్పినాడని' పలికెను. అప్పుడు దావీదుగారు హేడెసులో బోధ ఉన్నదని మాకు, లేదని మీకు ప్రభువు చెప్పునా? దీని నిరుకు తెలిసికొందము రమ్మని దావీదుగారు ఆ బోధకుని పిలిచి వారిద్దరు ప్రార్థనలోనుండగా, కొంతసేపటికి ఒక భయంకరమైన భూతమువచ్చి, ఆ సేవకుని ప్రక్క నిలువబడుట దావీదుగారు దర్శనములోచూచి ప్రభువా ఇతని కన్నులు తెరువుమని ప్రార్థించి, హేడెసులో బోధలేదని నీకు చెప్పిన

నీ దేవుడు వచ్చి నీ ప్రక్కన నిలిచినాడు చూడుమని ఆ బోదొకునికి చెప్పెను. అప్పుడు బోదొకుడు ఆ బొభూతమునుచూచి బొయపడొ పెద్దకేకవేసెను. ఆ గ్లుంతుకు అనేకొవచ్చి చూచిరి. తరువాత తొపుతీయగా అతడు అక్కడనుండొ వెళ్ళి ఇకయెన్నడు ఆ గ్రామమునకు రాలేదు. దావీదుగారు ఇట్టి అనేక అనుబొవమొను కలిగియున్నారు. ఇట్టి అనుబొవసొక్ష్యమొ బైబిొమిషనులో అన్ని పల్లెొయందు అనేకమొ గొవు. ఇక్కడ మాదిరికి రెండొంటిని మాత్రమే వ్రాసియున్నాము.

" పెందొకడ లేచి ద్రాక్షావనమొకు పోదము

ద్రాక్షవొల్లొ చిగిరించెనో లేదో

వాటి పువ్వొ వికసించెనో లేదో

దాడొమచెట్లు పూతపట్టెనో లేదో

చూతము రమ్ము

అచ్చటనే నా ప్రేమసూచనొ నీకు చూపెదను " ప॥గీ॥ 7:12.

ప్రార్థన:- పెండ్లికుమారుడవైన ప్రబొవా! నీవు మాతో నివసించి, మేము నీకు చూపు ప్రేమసూచనొ బాగుగా చూపుటకు మాతో మాట్లాడుమని సదా మీతో నున్నానని సెొవిచ్చిన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందుకూడా ప్రియురాొ ప్రియునితో మాటలాడుచున్నది.

పెందొకడ లేచి:- ప్రయాణముచేయువారు పెందొకడలేచి ప్రయాణము చేయుట లోకములోని వాడుక. అట్లే పెండ్లికుమార్తె అంతస్థు గలిగిన విశ్వాసొ పెందొకడనే అనగా తెల్లవారుజామున మూడు గంటొకే లేచి శుద్ధిచేసికొని మోకాళ్ళొని, 'మనొను ప్రేమించుచు తన రక్తమువొన మనపొపమొనుండొ మనొను విడొపించిన వానికి మహిమయు, ప్రబొవమును, యుగయుగమొ కొగునుగాక' అని స్తుతించి, ప్రబొవా! నీ ఆత్మతో నన్ను నింపి, నీ ఆత్మతో నన్ను శుద్ధీకరించి, నీ యాత్మతో నన్ను నడొపించుము అని ప్రార్థించి ఒకగంటయైన కనిపెట్టువాడుక కలిగియుందురు. ఆ తరువాత వాక్యము చదువుకొనుట, ప్రార్థించుట మొదొగు కార్యమొ చేయుదురు. ఇట్టి పనొచేయు అొవాటు పెండ్లికుమార్తె కలిగియున్నది. గనుకనే పెందొకడ లేచి అని పలికినది.

క్రీస్తుప్రబొవునందు ఎవరికి అదొకమైన ప్రేమ, గౌరవము, విధేయత, సహవాసము కొదో అట్టివారే ఈ గ్రంథమును చదువగొరు. వారికే ఇది రుచించును. తక్కినవారికి ఇది రుచించదు. ఈ వాక్యములో మూడు విషయమొ కనబడుచున్నది. పెండ్లికుమార్తె పెండ్లికుమారునికి 1) తన నివాసస్థొమును, దానికి సంబందొంచిన 2) తన ప్రేమను 3) తాను ఇవ్వవొసిన బహొమానమొ చూపించుటకు పిొచుచున్నది.

షరా:- పెండ్లికుమార్తె ఎత్తబడుట పిమ్మట పెండ్లికుమారుడు ఆమెకు పై మూడింటినే చూపించును. 1) పరలోకమును తన నివాసస్థలమును 2) తాను భూలోకములో చూపిన ప్రేమను 3) పరలోకములోని ఆయన ఇవ్వబోవుచున్న బహుమానములను చూపించును, సంఘము భూమిమీదనున్నప్పుడు ఈ మూడింటిని ప్రభువునకు చూపినందున, ఇప్పుడు పరమందు ప్రభువు సంఘమునకు ఈ మూడింటిని చూపుచున్నారు. భూమిమీద సంఘము చూపనిచో పరమందు ప్రభువు చూపరు. మనిషి నిమిత్తమై సృజించినదంతయు పెండ్లికుమార్తెకు మరుగుచేయక చూపును. నా తండ్రి ఇంట అనేక నివాసములు కలవని ప్రభువు చెప్పినవాటిని పెండ్లికుమార్తె చూచి స్వతంత్రించుకొనును. పల్లెలయందు, గ్రామసీమలయందు, పెండ్లికుమార్తె బోధించి ప్రభువుయొక్క ప్రేమను చూపినందున కలిగిన సేవాఫలితమును చూపించుటకు పెందలకడ లేచి ప్రియుని తోడుకొనిపోయెను (మార్కు 1:38). పల్లెటూరిలోని సేవాఫలమే బాగుగానున్నట్టు దీనివలన అర్థమగుచున్నది. ప్రభువు పట్టణములలో, పల్లెలలో సేవచేసినను పల్లెటూరిలోని సేవాఫలమే ప్రభువుయొక్క శ్రమకాలమందు సహాయపడెను. అనగా సిలువ మోయుచున్న క్రీస్తుప్రభువు యొక్క సిలువను మోయుటకు పల్లెటూరివాడైన కురేనీయుడైన సీమోనే ఉపయోగపడెను. ఇట్లే సంఘకాలములో ప్రభువుయొక్క సేవ పల్లెలలో ఘనముగా, బలముగా జరిగెను. నేటివరకును జరుగుచునే యున్నది.

ద్రాక్షవల్లులు చిగురించుట, వాటి పువ్వులు వికసించుట:- చిగురు క్రొత్త విశ్వాసులకు, పువ్వు పాత విశ్వాసులకు పోల్చబడినది. పాత నిబంధనలోని యూదా సంఘమునుకూడ దేవుడు ద్రాక్షవల్లికి పోల్చెను (కీర్తన 80:8). క్రొత్త నిబంధన సంఘమునుకూడ ద్రాక్షవల్లికే పోల్చెను. ద్రాక్షావల్లి క్రీస్తుప్రభువు. ద్రాక్షావల్లినుండి వచ్చిన తీగెలు సంఘము (యోహాను 15:4). క్రీస్తుప్రభువును గూర్చి విని, విశ్వసించిన సంఘము ద్రాక్షవల్లియే. ఈ ద్రాక్షవల్లి చిగిరించుట అనగా పాత వాటిని వదలివేసి నూతనమైన చిగురు కలిగియున్నట్టు క్రైస్తవసంఘము తనకు కలిగియున్న పాతజీవితమును విడిచి, నూతన జీవితము జీవించుటయే చిగిరించుట. చిగురించుట పుష్పించుటకే. ఎంత చిగుర్చినను పుష్పించని యెడల ఆకులే కనబడును. పుష్పించుట అనగా పరిశుద్ధాత్మ నింపుదల కలిగిన జీవితము పరిమళించుచు, ప్రకాశించు జీవితము. దీనినుండియే ఫలములు కలుగును. అవే ఆత్మఫలములు.

దాడిమచెట్లు పూతపట్టుట:- ద్రాక్షావల్లులు చిగిరించి పూతపట్టెను గనుక ఇవి క్రొత్తచెట్లకు పోలికగానున్నవి. అయితే, దాడిమచెట్లు పుష్పించుటే ఉన్నది. గనుక ఇవి పాతచెట్లకు పోలికగానున్నవి. అనగా సంఘములోనున్న క్రొత్తవారిని, పాతవారిని వారికి కలిగిన అనుభవములను చూపించుటకే పెండ్లికుమార్తె పెండ్లికుమారుని వనమునకు తీసికొని వెళ్ళినది. ప్రారంభదశలోనున్న చెట్లు అనగా ప్రారంభదశలో నున్న విశ్వాసులను, అంతకుముందే అనుభవము కలిగి ఉన్న విశ్వాసులను వారికి

కలిగిన అనుభవములోనున్న వ్యత్యాసము చూపుటకే ద్రాక్ష, దానిమ్మ వనములకు తీసికొనివెళ్ళెను. సొలొమోను దేవాలయ స్తంభములపై దానిమ్మఫలములను చెక్కించెను. యాజకుల వస్త్రములమీద అనగా అంగీలు అంచులపై కుట్టించెను (నిర్గమ 28:33 1రాజులు 7:18,42 2రాజులు 25:17) వీటినికూడ ఇక్కడ విశ్వాసులకు పోల్చిరి. ద్రాక్ష ఒకరకమైన విశ్వాసులు, అనగా రక్షితులు. దానిమ్మ మరియొక రకమైన విశ్వాసులు అనగా రక్షితులు. ఈ రెండు రకములవారు ప్రారంభదశలో నున్నవారు. అయినను చెట్ల ఫలితములలో తేడా ఉన్నది. ఈరెండు రకములను రక్షితులనే సూచించుచున్నవి. ఉదా:- ప్రభువు చెప్పిన విత్తనముల ఉపమానములో మంచినేలను పడిన విత్తనములు 100 అంతలు, 60 అంతలు, 30 అంతలుగా ఫలించెను. నేల ఒక్కటేగాని ఫలితములు వేరు. అనగా వీరు రక్షితులే. నూరంతలు రక్షితులు. వీరు పెండ్లికుమార్తె అంతస్తుగలవారు. అరువదంతలువారు రక్షితులు. వీరు ఏడేండ్ల శ్రమకాలములో రక్షింపబడినవారు. ముప్పది అంతలు, వీరు వెయ్యి సంవత్సరముల పాలనలో రక్షింపబడిన రక్షితులు. ఈ మూడు గుంపులవారు రక్షితులే. గాని అంతస్థులలో వ్యత్యాసమున్నది. అట్లే ద్రాక్ష, దానిమ్మ ఇవి వృక్షములేగాని వాటి ఫలితములలో తేడా ఉన్నది.

అచ్చట ప్రేమ సూచనలు చూపుట:- సంభాషణలో ప్రేమ ఎందుకు చూపలేదనగా అక్కడ తన నివాసస్థలము, పని, పనియొక్క ఫలితము లేదు గనుక చూపలేదు. ప్రేమసూచనలు చూపుటకుగాను తన నివాసములోనికి, తన పనియొద్దకు, తన పనియొక్క ఫలితమున్న దగ్గరకు రమ్మని పిలిచెను. పెండ్లికుమార్తె ప్రభువునెట్లు ప్రేమించినదో, ప్రభువు పెండ్లికుమార్తెను ఎట్లు ప్రేమించినారో ఈ ప్రేమ సూచనలు తన నివాస స్థలమందే చూపును. పెండ్లికుమార్తె తానుచేసిన పనియైన విశ్వాసులను ఎట్లు ప్రేమించినదో, ఆ విశ్వాసులు పెండ్లికుమార్తెను ఎట్లు ప్రేమించినారో ఇక్కడే తెలియును. ప్రభువును ప్రేమించువారే ప్రభువుయొక్క ప్రేమను ఎరుగుదురు. ప్రభువు అందరిని ప్రేమించుచున్నారు గనుక ప్రభువు ప్రేమను ఎరిగినవారు ఎట్టివారినైనా ప్రేమించగలరు. యోసేపు తన అన్నదమ్ములకు తన ప్రేమను చూపవలెనన్నయెడల దేవుడు తనను దీవించి, హెచ్చించిన ఐగుప్తునకే వెళ్ళవలెను. తన సహోదరులు ఐగుప్తునకు వెళ్ళినందున యోసేపు తన ప్రేమను చూపకలిగెను (ఆది. 45:1-5) సొలొమోను యొక్క వైభవమును చూడవలెననినా, యెరూషలేమునకు వెళ్ళవలెను. షేబాదేశపు రాణి సొలొమోను వైభవమునుగూర్చి విని సంతోషించెను. వెళ్ళి చూచి, విన్నదానికన్న ఎక్కువ చూచితినని చెప్పెను (2దిన. 9:5). అట్లే పెండ్లికుమార్తెయొక్క పనియొద్దకు ప్రభువు వెళ్ళితేనేగాని పనియొక్క ఫలితము చూడగలరు. భూమిమీద ఉన్న సంఘము ప్రభువుయొక్క మహిమను గూర్చి సంతోషించుచున్నది గాని పరమునకు వెళ్ళిన తరువాత గాని ఆ మహిమస్థితిని పూర్తిగా తెలిసికొనలేదు. ప్రభువు ప్రేమించిన ప్రేమ, ఆయనప్రేమ వలన కలిగిన భాగ్యము భూమిపైనున్న దానికన్న

ఎక్కువ పరమందు చూచుచున్నానని హెచ్చుకును. మనము సేవచేసి అనేకులను ప్రభువు తట్టు త్రిప్పిన ప్రభువును మన పనియొద్దకు రమ్మని పిలువగలము. గొప్పరాజును పల్లెలకు రమ్మని పెండ్లికుమార్తె పిలుచుచున్నది. అనగా ప్రియురాలికి ప్రియునియందుగల చనువునుబట్టి తన పనిని చూచుటకు రమ్మని పిలుచుచున్నది. ప్రభువుచూపు ప్రేమయెదుట మన ప్రేమయెంత! పరలోకము యెదుట మన నివాసమెంత! ఆ బహుమానములు యెదుట మన బహుమానమెంత!

ఎందుచేత ఈ పాపిపై – ఇంత ప్రేమ యుండగలదో =
డెందము గ్రహింపలేదు వందనమిమ్మానుయేలా ॥నీకు॥

"పుత్రదాత వృక్షము సువాసన నిచ్చుచున్నది
నా ప్రియుడా, నేను నీకొరకు దాచియుంచిన
నానావిధముల శ్రేష్ఠఫలములు పచ్చివియు, పండువియు
మా ద్వారబంధములమీద వ్రేలాడుచున్నవి" ప॥గీ॥ 7:13.

ప్రార్థన:– అన్నికాలములలో మహిమ నొందుచున్న ప్రభువా! మీరు మాతోమాట్లాడి మమ్మును ఘనులనుగా స్థిరపరచి, మా సేవ మీకు పరిమళవాసనగా నుండునట్లు ఆశీర్వదించుమని పోయబడిన పరిమళ తైలనామమైన క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు కూడ ప్రియురాలే పుత్రదాత వృక్షముయొక్క సువాసనను గూర్చి మాట్లాడుచున్నది. (Mandrake = పుత్రదాత వృక్షము) కప్పువృక్షమని అర్థమిచ్చు ఒక హెబ్రీబాషా పదముయొక్క బాషాంతరముగా దీనిని పుత్రదాత వృక్షమని తెనిగించిరి. (ఆది 30:14 ప॥గీ॥ 7:13) దీనిని ఔషధముగా ఉపయోగించిరి.

పుత్రదాత వృక్షము సువాసననిచ్చుచున్నది:– ఈయన రూప నామములు లేని అనాది దేవుడు. మన నిమిత్తమై రూప నామములు కలవాడాయెను. మన నిమిత్తము మానవ రూపముకలిగి యేసుక్రీస్తను పేరు ధరించెను. నీవు పూసికొను పరిమళతైలము సువాసనగలది అను ఈ వాక్యమే ఈయన పేరునకు తగియున్నది. ఎందుకనిన నీపేరు పోయబడిన పరిమళ తైలముతో సమానము అని ప॥గీ॥ 1:3 నందు గలదు. జగత్తు పునాది వేయబడకమునుపే క్రీస్తునామములో తండ్రి మనలను ఏర్పరచుకొనెను (ఎఫెసీ 1:6).

1) ఈ నామ పరిమళము అనాదియందే సువాసనగలదిగా చూచుచున్నాము. ఈ పుత్రదాత వృక్షము యొక్క పేరు అనాదియందే చూచుచున్నాము. 2) ఆదిలో నరులు ఈ పరిమళ వాసనగల క్రీస్తుప్రభువుతో దినము సహవాసముచేసి సువాసనను

అనుభవించిరి. వీరు అపరాధమునందు పడగనను ఆయన వీరిని రక్షించుటకుగాను (ఆది. 3:15) నందు రక్షణ వాగ్దానమును బయలుపరచెను. ఇదే ఆది మానవుడు అనుభవించిన సువాసన. పుత్రదాత వృక్షమునకు ఆది ఇదే. 3) జలప్రళయము తరువాత నోవహు కుటుంబమునకు వ్యాపించిన సువాసన (ఆది. 9:26,27) షేముద్వారా ఈ సువాసన వ్యాపించినది. 4) అబ్రాహాము ఈ వృక్షములో ఒక కొమ్మ (ఆది. 12:3) సర్వవంశములు అబ్రాహామునందు ఆశీర్వదింపబడగనందున, ఈ పరిమళము అబ్రాహాముద్వారా వ్యాపించెను. 5) యాకోబులో ఈ దైవనక్షత్రము ఉదయించెను (సంఖ్యా 24:15). ఈ వృక్షములోని మరియొక కొమ్మయైన యాకోబుద్వారా ఈ సువాసన కలిగెను. 6) యూదాలోనుండి పాలకుడైన క్రీస్తుప్రభువు జన్మించుట ద్వారా యూదాలో ఈ పరిమళము వ్యాపించెను (ఆది. 49:10). ఈ పుత్రదాత వృక్షమను ఈ వంశ వృక్షము ఎంతో పెద్దది. అవన్నియు ఇక్కడ వ్రాయుటలేదు. 7) మొద్దయిన యెష్షయినుండి చిగురించిన చిగురైన క్రీస్తుప్రభుని పరిమళము దావీదుద్వారా వ్యాపించినది. 8) కన్యక గర్భవతియై కుమారుని కనును. ఆయనకు ఇమ్మానుయేలను పేరుపెట్టుదురు (యెషయా 7:14) ఇమ్మానుయేలనగా దేవుడు మనకు తోడని అర్థము. దేవుడు మనకు తోడను పేరుగల క్రీస్తుప్రభుని పరిమళము, కన్య మరియయందు జన్మించుట ద్వారా యూదులకును, అన్యులకును వ్యాపించెను. ఈ సువాసన అందరకు వ్యాపించెను (లూకా 2:17,18 మత్తయి 2:9-11).

నా ప్రియుడా! నేను నీకొరకు దాచివుంచిన నానావిధ శ్రేష్ట ఫలములు:- పై రెండు వచనములలో చిగురును, పుష్పములను కనబరచిన ప్రియురాలు ఈ వచనమునందు శ్రేష్టఫలములను చూపుచున్నది. ఈ శ్రేష్ట ఫలములు పాతనిబంధన, క్రొత్తనిబంధన సంఘకాలములోను ఉన్న శ్రేష్ట ఫలములను కనబరచుచుండెను. బైబిలు గ్రంథమునందు, సంఘచరిత్రయందు, రాక కాలమైన మనకాలమందు, అనేకమంది భక్తులను చూడగలము. బహువిధములైన అనుభవములుగల శ్రేష్టఫలములను హెబ్రీ. 11వ అధ్యాయమునందు చూడగలము. వీరియొక్క ఆయుష్కాలము ముగిసినందున వీరి ఆత్మలు పరదైసులో దాచబడియున్నవి.

పచ్చవియు - పండువియు:- అనగా అనుభవములో సామాన్య స్థితిగల విశ్వాసులు పచ్చివానికి పోల్చబడిరి. వీరు రక్షణాంతస్తుగలవారు. ఉన్నతానుభవముగల విశ్వాసులను పండిన ఫలములకు పోల్చిరి. వీరు రాకడ అంతస్థుగల విశ్వాసులు. ***భూమిపైనున్న విశ్వాసులు ఎట్టివారైనను పచ్చివాటికి పోల్చబడిరి.*** అనగా ఇంకా పూర్ణముగా తయారుకాలేదు. గనుకనే భూమిమీదనున్నారు. పూర్ణముగ తయారైనవారు పరదైసునకు వెళ్ళుదురు. హనోకు, ఏలియాలు వారికి మరణములేకపోయినను, పూర్ణముగా తయారైనవారు గనుకనే పరమునకు వెళ్ళిరి.

ద్వారబంధాలమూ మీద వ్రేలాడుచున్నవి:- ద్వారబంధాలమూలు 1) బాప్తీస్మమే ఒక ద్వారబంధాలము. లోకములోనున్న మానవులైన వారిని విశ్వాసులుగా తయారుచేసి, బాప్తీస్మమను ద్వారముగుండ క్రైస్తవ సంఘములో ప్రవేశపెట్టుట.

బహిరంగ సంఘమునకు - పరిశుద్ధ బాప్తీస్మమే ద్వారము =
ఇహలోకమందున ఈ మార్గమున్ - మహామహిమగ భావించుడాలు
దైవసహవాసమున్ గాంచుడాలు ॥ఘనపర్చుడీ॥

2) ప్రభువుయొక్క మరణమే ఒక ద్వారము:- అనగా ప్రభువు చనిపోగానే చనిపోయిన మృతులు బ్రతికిరి (మత్తయి 27:52). 3) ఆయన పునరుత్థానము ఒక ద్వారము (1కొరింథి 15:20,21). 4) ప్రభువుయొక్క ఆరోహణము ఒకద్వారము (ఎఫెసీ 4:8). ప్రభువు మొదటి రాకకొరకు ఎదురుచూచి చనిపోయిన భక్తులందరు ప్రభువు చెప్పినట్లు అబ్రాహాము రొమ్మున ఆనుకొని ఉన్నారు (లూకా 16:22). వీరు పాతాళలోకములోని అబ్రాహాము రొమ్ము అను పరదైసులోనుండాలరి. వారికి విమోచనము కలుగుటకై ప్రభువుకొరకు కనిపెట్టుచుండాలరి. చెరలోనున్న వారికి విడుదల (లూకా 4:17-19). అనగా వీరు పాతాళలోకమందు గల పరదైసునందు కలరని (1సమూ. 28:13-14)ను బట్టి తెలియుచున్నది. అనగా సమూయేలు ప్రవక్త భూమిలోనుండాలు వచ్చెనుగాని ప్రభువు వచ్చిన తరువాత ప్రభువుయొక్క ఆరోహణము ద్వారా పాతాళలోకములో చెరలోనున్న ఆత్మలను పరలోకమునకు తీసుకొని వెళ్ళెను (ఎఫెసీ 4:8). 5) భూలోక విశ్వాసులు మరణముద్వారా పరదైసునకు వెళ్ళుదురు. విశ్వాసుల మరణమే ఒక ద్వారము.

సరిగానుండాలు భోజనము గైకొనుచున్న - నరకమను రెండవ మరణములేదు
= మరికొన్నాళ్ళకు వచ్చు - మరణము పరలోక పురమునకుద్వారమై మరణమనిపించదు ॥ప్రభు॥

6) క్రీస్తుప్రభుని రెండవరాకడే ఒక ద్వారము: క్రీస్తుప్రభువు పరలోకమునుండాలు మధ్యాకాశమునకు పెండ్లికుమారుడుగా వచ్చును. అప్పుడు మృతులైనవారు లేచి ప్రభువును మధ్యాకాశములో కలిసికొందురు. సజీవులైనవారు మహిమకు మార్చబడాలు, మధ్యాకాశములోని ప్రభువును కలిసికొని పరలోక నూతన యెరూషలేములోనికి వెళ్ళుదురు. నూతన యెరూషలేమను పట్టణములోనికి యెరూషలేము పట్టణ ద్వారములద్వారా ఈ పెండ్లికుమార్తె వెళ్ళును (1థెస. 4:16-17 1కొరింథి 15:50-52 ఆది. 28:17 ప్రక. 4:1).

పరలోకపు నూతన యెరూషలేమునకు పండ్రెండు గుమ్మములు కలవు. ఎవరు ఏ గుమ్మముద్వారా వెళ్ళుదురో, వారు వెళ్ళుటయే ఆ గుమ్మముపై వ్రేలాడుట. అనగా ఏ ద్వారముద్వారా వెళ్ళినవారిని ఆ గుమ్మము చూపించును. అదే వ్రేలాడుట (ప్రక. 21:12).

8వ అధ్యాయము

"నా తల్లియొద్ద స్తన్యపానము చేసిన యొక సహోదరునివలె
నీవు నాయెడలనుండలేన నెంతమేలు!
అప్పుడు నేను బయట నీకు ఎదురై
ముద్దులిడుదును
ఎవరును నన్ను నిందింపరు" ప.గీ. 8:1.

ప్రార్థన:- ప్రభువా! నిన్ను అంతరంగ భక్తితో ఆరాధించు ప్రియుడవుగాను, బహిరంగముగా నీయెడల ప్రేమను చూపించగల స్నేహితుడవుగాను, నన్నెవరును నిందింపనట్టి పవిత్రమైన సహోదర ప్రేమనుగల సహోదరుడవుగాను, నాతో నుండగల స్థితిని దయచేయుమని నా సహోదరీ, ప్రాణేశ్వరీ అని సంబోధించుచున్న క్రీస్తునామమునుబట్టి వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ గీతమంతటిలో పెండ్లికుమార్తె ఆలాపన వేరుగానున్నది గాని ఈ అధ్యాయములో చూచినయెడల, దాచుకొనని ప్రేమను కనబరచు చున్నది. ఈ వచనములో ప్రియురాలు ప్రియుని ముద్దుపెట్టుకొన్నట్టుగా కాదుగాని సహోదరుని ముద్దుపెట్టుకొన్నట్టుగా ముద్దుపెట్టుకొనుటకలదు. ఇదే మరుగులేని ప్రేమ.

1. తండ్రికి మనకుగల వరుస సృష్టికర్త (ఇదొక వరుస)
2. పెండ్లికుమారుడు (ప్రభువు) మనరూపమున 33 1/2 సం॥లు పనిచేసెను ఇది అన్నా, చెల్లెలు వరుస అనగా క్రీస్తుప్రభువు మన మనుష్యుడని చూపునది. అనగా మన సహోదరుడు.

(1) గర్భములో ప్రభువు ఉండుట : మత్తయి 1:18 లూకా 1:31.
(2) పుట్టుట : మత్తయి 1:16,25 2:2 లూకా 2:7-11.
(3) రక్తమాంసములు గలవాడైయుండుట : యోహాను 1:14 హెబ్రీ. 2:14.
(4) ఛేదన సంస్కారము పొందుట (సున్నతి) : లూకా 2:21 నామకరణము పొందుట : లూకా 2:22.
(5) ఆయన ఎదుగుచు వెంపొందుచుండుట : లూకా 2:40,52.
(6) ఏడ్చుట : లూకా 19:41 యోహాను 11:35.
(7) ఆకలిగొనుట : మత్తయి 4:2 21:18 మార్కు 11:13.
(8) దప్పిగొనుట : యోహాను 4:7 19:28.
(9) నిద్రపోవుట : మత్తయి 8:24 మార్కు 4:38.
(10) అలసియుండుట : యోహాను 4:6.
(11) దు:ఖపడుట : మత్తయి 26:38 లూకా 22:44.

(12) దెబ్బలు తినుట : మత్తయి 26:67-68 లూకా 22:6.

(13) అవమానములు సహించుట : లూకా 23:11.

(14) కొరడాదెబ్బలు : మత్తయి 27:26 యోహాను 19:1.

(15) సిలువ మ్రానుమీద వేయుట : లూకా 23:33 22:16.

(16) మరణమగుట : యోహాను 9:30.

(17) పాతిపెట్టబడుట : మత్తయి 27:59,60 మార్కు 15:46.

(18) పాపము తప్ప అన్నిటిలో మనుష్య పోలికయందున్నాడని ఎంచబడుట : యోహాను 8:46 18:38: అపో.కార్య. 3:22 ఫిలిప్పీ 2:7,8 హెబ్రీ. 2:17 4:15 7:26-28 1పేతురు 2:22 1యోహాను 3:24.

(19) ఇంద్రియములు కలవాడు : యోహాను 20:27 1యోహాను 1:1,2.

(20) అంతయు తెలియదనుట : మత్తయి 24:36 మార్కు 13:32.

(21) పునరుత్థానుడైన దేవుడు : లూకా 24:5-8.

సీ॥ మనవలె శిశువాయె మనవలె బాలుజియించె - మనవలె పెరిగెను
మన మనుజుడె
మనవలె మసలెను మనవలె నాలసెను - మనవలె నిద్రించె
మన మనుజుడె
మనవలె వినగలిగె మనవలె చూచెను - మనవలె మాట్లాడెను
మన మనుజుడె
మనవలె దొరియించె మనవలె బసకోరె - మనవలె జతకోరె
మన మనుజుడె

గీ॥ పాపశోధాన పగవారి - బాధాలహాని
పరుల సుఖదు:ఖములుపాలు - బడసె తుదకు
మరణమొందె గావున మన - మానవుండె
ఇదియె క్రీస్తుప్రభులుని - ఇహచరిత్ర.

3. **పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తె ఇదొక వరుస.** ఇవి లోకసంబంధాలమైన వరుసలుకావు. నాతల్లియొద్ద స్తన్యపానము చేసిన ఒక సహోదరునివలె నీవు నాయెడలనుండాలన ఎంతమేలు. యూదమతమనే తల్లియొద్ద స్తన్యపానముచేసినది ఎవరనగా పాతనిబంధాలన జనాంగము. యెహోవా అను దేవుని నామమును వ్యర్థముగా నుచ్చరించిన యెడల వారికి శాపము కలుగునని ఎరుగుదురు. గనుకనే రానైయున్న మెసీయా దేవుడుగా కాక, మానవపోలిక కలిగి తన సహోదరుడుగా రావలెనని కోరుచు, నా తల్లియొద్ద స్తన్యపానముచేసిన ఒక సహోదరునివలె నీవు నా యెడలనుండాలన ఎంతమేలు? అని హలుకుచున్నది. అందుకనే ప్రభులువు దేవుడుగా కాక మనిషిగా జన్మించెను. మన మనిషి అని పైన వ్రాసిన వివరములో

చూచుచున్నాము. యూదా జనమే ప్రభువు తల్లి. పితరులు వీరివారు, శరీరమునుబట్టి క్రీస్తు వీరిలో పుట్టెను (రోమా 9:5). గనుక పాత నిబంధనకాల జనముయొక్క తల్లి యూద మతము. ప్రభువుయొక్క తల్లికూడ యూదమతమే. ప్రభువు మన శరీరమును ధరించెను, రక్తమును ధరించెను, మన స్వభావమును ధరించెను. (పాపముచేయని స్వభావము) (హెబ్రీ 2:15,16).

స్తన్యపానము చేయుట:- 1) ఎనిమిదవ దినమందు ప్రభువునకు సున్నతిచేయుట, నామకరణము చేయుట (లూకా 2:21-24). 2) ప్రతి తొలిచూలి మగబిడ్డను దేవాలయమునకు తీసికొని వచ్చి ప్రతిష్ఠించుట (లూకా 2:24). అట్లే ప్రభువు 40వ దినమందు ప్రతిష్టింపబడెను. 3) ప్రభువు యూదుల వాడుకచొప్పున పస్కాపండుగను ఆచరించుటకు యెరూషలేమునకు వెళ్ళుట (లూకా 2:41-42). 4) ప్రభువు వాడుక చొప్పున సమాజమందిరములోనికి వెళ్ళి, తననుగూర్చి ప్రవచింపబడిన ధర్మశాస్త్ర భాగమును చదువుట (లూకా 4:16). ఈ ఆచారములను ప్రభువు ఆచరించుటయే యూదామతమను తల్లియొద్ద స్తన్యపానము చేయుట.

బయట ఎదురై ముద్దులిడుదును:- 1) మరియ ఎలీసబెతునకు వందనము చేయగా, మరియయొక్క వందనవచనము వినగానే, ఎలీసబెతు గర్భములోని శిశువు గంతులువేసెను. గర్భములోనున్న శిశువైన ప్రభువునుగూర్చి గంతులు వేయుటే, ముద్దులిడుట. 2) సుమెయోను దేవాలయములో ప్రభువు నెత్తికొని నాధా! అని ఉచ్చరించి తన సంగతి చెప్పుకొనుటే ముద్దులిడుట (లూకా 2:29). 3) పరలోకమునుండి యేసుప్రభువు శిశువుగా జన్మించి, పశువుల తొట్టిలో పొత్తిగుడ్డలతో చుట్టబడి, పరుండబెట్టబడెను. ఈ వార్త పొలములోనున్న మందకాపరులకు, దేవదూత తెలియజేసెను. వారు యేసుప్రభువును ఎదుర్కొనుటకై బేత్లెహేము తొట్టియొద్దకు వెళ్ళి ఆ శిశువునుచూచి తమతో చెప్పబడిన మాటలన్నియు తెలియజేయగా, అందరు ఆశ్చర్యపడిరి (లూకా 2:10-20). వారు ప్రభువును మహిమపరచుచు స్తోత్రముచేసి తిరిగివెళ్ళిరి. ఇదే ముద్దులిడుట. 4) ప్రభువు దేవాలయములోనికి రాగానే అన్న అను ఒక ప్రవక్త్రి ఆ ఘడియలోనే లోపలికి వచ్చి దేవుని కొనియాడి, యెరూషలేము విమోచనకొరకు కనిపెట్టుచున్న వారందరితో ఆయననుగూర్చి మాటలాడుచుండెను (లూకా 2:38-39). ఇదికూడ ముద్దులిడుటయే. 5) పస్కా పండుగలో చిన్నవాడైనను పండితులమధ్య ఆయన అగపరచిన ప్రజ్ఞకును, ప్రత్యుత్తరములకును, అందరూ విస్మయమొందిరి. ఇదికూడ ముద్దులిడుటయే (లూకా 2:47). అట్లే యేసుప్రభువుయొక్క జన్మము మొదలు ఆరోహణము వరకు ఆయన పలికిన పలుకులకు, ఆయనచేసిన అద్భుతములకు, శ్రమలో, ఆయన కనబరచిన సహనమునకు, ఆయన మరణ పునరుత్థానములకు, ఆరోహణమునకు లోకమెంతో ఆయనకు ముద్దులిడవలెను. మనిషిగానే ఉన్నాడు గాని మహిమగల కార్యములు చేసెను. అందువలననే యూదా జనాంగమునకు ఎంత ధన్యత? ఎంతగా స్తుతింపవలెను?

ఎవరు నన్ను నిందింపరు:- 1) మోషేలాంటి ప్రవక్త ఇశ్రాయేలీయులు దేవునిచూచి, అరణ్యమందు వారిని నడుపించి, వారికి దేవునిని కనబరచి, దేవుని అందించే ఏర్పాట్లన్నీ గావించి కనాను దేశము చేర్చెను. 2) ఇశ్రాయేలీయులను శపించుమని బాలాకురాజు బిలామును పిలువగా, శపించక దీవించెను. 3) గొప్పరాజులను నిర్ణయము చేసి, గొప్ప ప్రవక్తలను నిర్ణయించి ప్రభువు ఎక్కడ పుట్టినది తెలియజేసెను. అందువల్ల ఇశ్రాయేలీయులు వృద్ధియైరి గాని 10 గోత్రములవారు చెరగొని పోబడిరి, తిరిగిరానందున వారి విశ్వాస నిరీక్షణ అంతరించినందువల్ల ప్రభువు రాలేదని అనేకులు నిందించిరి. వారును నిరాశపడిరి. ఆ కాలమందు సుమియోనువలె నిరీక్షించినవారును గలరు (లూకా 2:25). నిరీక్షించు పాతనిబంధనకాల భక్తులు ప్రభువా! మీరు మా జనాంగములో జన్మించిన యెడల మా నిందపోవునని అనుచుండిరి. ప్రభువు ఈ జనాంగమందు జన్మించినందున, ఎవరు నన్ను నిందింపరని పాతనిబంధన కాల సంఘము పలుకుచుండెను.

నా తల్లియొద్ద స్తన్యపానము చేసిన ఒక సహోదరునివలె నీవు నా యెడల నుండిన ఎంత మేలు! క్రీస్తుప్రభువు యూదులలో నుండి వచ్చినట్లు, క్రీస్తును వెంబడించిన అపోస్తలులుకూడ (సంఘము) యూదులలో నుండే వచ్చిరి. గనుక క్రైస్తవసంఘము క్రీస్తుప్రభువునకు సహోదరులే. ఆయన ఎంత గొప్ప దేవుడైనను, శరీరధారిగా లోకములోనికి వచ్చెను (యోహాను 1:4) దీనినిబట్టి మన సహోదరుడే.

క్రీస్తుప్రభువు పునరుత్థానుడైనందున తన దైవత్వమును కనబరచవలెను. తన దైవత్వమును కనబరచకుండ మానవత్వమునే కనబరచి, అపోస్తలులయొక్క అవిశ్వాసమును, నిరాశను, పరిహారముచేసి ఆయన ఆరోహణమై పరమునకు వెళ్ళినపప్పుడు కూడ ***మానవ శరీరాకారముతోనే పరమునకు తండ్రియొద్దకు చేరెను.*** ఇది అపోస్తలులు చూచిరి (అపో.కార్య. 1:9-11) అనగా రెండవమారు ప్రభువు వచ్చునప్పుడు మానవరూపములోనే వచ్చి సంఘమును కొనిపోవును. గనుక నీవు నా తల్లివద్ద స్తన్యపానము చేసిన సహోదరునివలెనున్న ఎంతమేలో! అని పెండ్లికుమార్తె పలుకుచుండెను.

పై అధ్యాయములలో ప్రియుడు అని సంబోధించినది గనుక ప్రియురాలికి బిడియముగల మరుగైన ప్రేమగలదు. ఈ వచనములో సహోదరునియెడల గల దాచుకొనని బహిరంగ ప్రేమ కనబడుచున్నది. గాన ఎక్కడైన ఎప్పుడైన బిడియము లేకుండ ప్రభువును ముద్దు పెట్టుకొనగలదు. ముద్దు పెట్టుకొనినను ఎవరును ఏమియు అనుకొనరు. అందుకే ప్రియురాలు నా సహోదరుడుగా నున్నయెడల ఎంతమేలు అని పలుకుచున్నది.

ఇతడే నా ప్రియుడు, ఇతడే నాస్నేహితుడు (ప॥గీ॥ 5:16) ప్రియుడనునది అంతరంగ భక్తిని తెలియజేయు బిరుదైయున్నది. స్నేహితుడనునది ఆ ప్రేమను యితరులకు బహిరంగముగా చూపించు బిరుదైయున్నది. అన్నిటిలో ప్రియురాలితో

లోకములో ఏకీభావించుటలేదు. కాబట్టి అతడు ప్రియుడేకాని స్నేహితుడుకాదు. అన్నిటిలో సమ్మతించనంత మాత్రమున ప్రియుడు కాకపోడు, గాని స్నేహితుడుకాదు. ఆపత్కాలములో అడ్డుపడువాడే స్నేహితుడు. యేసుప్రభువుయొక్క స్నేహము మన నిమిత్తము సంపూర్తిగా కనబరచెను. సమస్తమును తన ప్రాణమును మన నిమిత్తము ధారాపోసెను. గనుక సంఘము ఆయనకు స్నేహితుడు అని బిరుదునిచ్చెను. ప్రభువు వివిధ లక్షణములు గలవాడగుటచే తనకు ప్రియుడైయున్నాడు. మరియు ఆ లక్షణములకు తగినట్లుగా నాకు సకల విధములు సహాయము చేయును. గనుక స్నేహితుడైయున్నాడు. పైన చెప్పినట్టు 1) ప్రియుని ప్రేమ 2) స్నేహితుని ప్రేమకంటె 3) సహోదరుని ప్రేమయే మిక్కిలి అవసరమని ప్రియురాలు ఇక్కడ పలుకుచున్నది. ఉదా:– కర్ణాటకలో రాజవంశములో నుండి వచ్చిన ఒక క్రైస్తవ విశ్వాసి ప్రభువునకు, ఆమెకు కలిగిన గొప్ప అనుభవమును గూర్చి తెలిపిరి. ఆమెను ప్రభువు తన ప్రియురాలుగా చేసికొన్నానను గురుతునకు నాకు సూత్రమునుకూడ కట్టిరి అని చెప్పెను. అట్టి ఆమెవద్దకు ప్రభువువచ్చి నులుమంచముమీద కూర్చుని ఆమెనుకూడ కూర్చుండమని చెప్పెను. కాని అట్లు కూర్చుండుటకు ఆమె ఒప్పుకొనలేదు. ఈమె పెండ్లిఅంతస్థు కలిగిన ప్రియురాలే గాని ప్రేమలో కొంచెము బిడియము పడునది. తన సహోదరుడనే ప్రేమ ఆమె కలిగిఉంటే కూర్చుండుటకు బిడియపడదు. ***ఇట్టి బిడియపడని ప్రేమగలవారే పెండ్లికుమార్తె.*** వారే పెండ్లికుమారునియెడల సహోదర ప్రేమగలవారు.

నేను బయట నీకు ఎదురై ముద్దులిడుదును:– బయట అనగా భూలోకము పైనున్న మధ్య ఆకాశమే. ప్రియుడు పరలోకమునుండి మధ్యాకాశములోనికి పెండ్లికుమారుడుగా రాగానే, ప్రియురాలు భూలోకమునుండి పెండ్లికుమార్తెగా మధ్యాకాశములోనికి ప్రియుని ఆకర్షణనుబట్టి వెళ్ళి, ఆయనను ఎదుర్కొని ముద్దులిడుదునని పలుకుచున్నది. ఈ గీతము మొదటి అధ్యాయముయొక్క ప్రారంభములోనే ప్రియురాలు, ప్రియుడు నోటిముద్దులతో నన్ను ముద్దుపెట్టుకొనును గాక! అని పలికెను. ప్రియుడు ప్రియురాలిని ఆయా సమయములలో ముద్దు పెట్టుకొని కన్నీరు తుడిచి, ఆదరించి పెండ్లికుమార్తెగా తయారుచేసెను. తయారైన ఈ పెండ్లికుమార్తె మధ్యాకాశములో తన ప్రియుని ముద్దుపెట్టుకొనుచున్నది. ***ప్రియుడు ప్రియురాలిని కౌగలించుకొనగానే ప్రియురాలే ముద్దుపెట్టుకొనును.*** ఎందుకనగా లోకములోనున్న పలువిధములైన శ్రమలనుదాటుకొని ప్రియునిలో ఏకమైపోయినది గనుక ప్రియురాలే ముద్దుపెట్టుకొనుచున్నది.

ఎవరు నన్ను నిందింపరు:– ప్రభువురాడని నిందించు నిందితులు.

1) నాస్థికులు:– వీరు దేవుడు లేరనుచున్నారు గనుక దేవుని గూర్చినదేదియు లేదని కొట్టివేయుచున్నారు. అలాగే రెండవ రాకడను కూడ కొట్టివేయుచున్నారు గనుక ప్రభువు రాడనుచున్నారు.

2) అవిశ్వాసులు:– వీరు క్రైస్తవులుకారు. వీరు బైబిలులోని కొన్ని సంగతులు నమ్ముదురు కొన్ని సంగతులను నమ్మరు. బైబిలులోని రక్షణ సంకల్పనను నమ్మరు, గనుక రాకడనుకూడ నమ్మరు, ఒప్పుకొనరు గనుక వారు ప్రభువు రాడని చెప్పుచున్నారు.

3) క్రైస్తవ సంఘములోని బాహ్య సంఘములవారు:– క్రీస్తు ప్రభువు త్వరగా వచ్చెదనని చెప్పినమాట నిజమేగాని దానికి ఆత్మీయ అర్ధముకలదు. మరియు మనము ప్రార్థించునపుడెల్ల ఆయన వచ్చును. ఆయన వచ్చునుగాని శరీరాకారముతో రాడు. అమాయకులైన భక్తులు లోతైన సంగతులు గ్రహించలేక యేసుప్రభువు మహిమ శరీరముతో వచ్చునని భ్రమపడుచున్నారని చెప్పుదురు. ఆ వాక్యమునకు ఆత్మీయ అర్ధము కలదని చెప్పుదురు గనుక వీరును ప్రభువు రాడని చెప్పుచున్నారు.

4) మిశ్రమ విశ్వాసులు:– వీరు కొన్ని దినములు విశ్వాసముతో నుందురు, కొన్ని దినములు అవిశ్వాసముతో నుందురు. వీరును క్రైస్తవులే. కావలసిన సుఖము, సంతోషము ఉన్నప్పుడు విశ్వాసముండును. అప్పుడు యేసుప్రభువు వచ్చునని అందురు. కష్టములు వచ్చినప్పుడు విశ్వాసము నుండాలు తొలగిపోయి, ఆయనరాడు అందురు. 'ప్రభువువచ్చునను' ప్రసంగము విన్నప్పుడు వస్తారు అందురు. 'రారు' అనే ప్రసంగము విన్నప్పుడు రాడు అందురు. గనుక వీరును ప్రభువురాడని చెప్పుచున్నారు.

5) అజ్ఞానులు:– వీరి భాష చిత్రమైన భాష. ఆయనవచ్చునని కొందరు అంటున్నారు. రారని మరికొందరు అంటున్నారు. మధ్యనున్నాము ఏమియు చెప్పలేకపోవుచున్నాము. మాములుగా భక్తిగా ఉంటాము, అది చాలును అనుకొందురు. రారు, వస్తారు అంటారు గాని ఈ రెండు కలిపితే రారు అనేవారే.

6) విశ్వాసులు:– వీరు భక్తులు, వీరు హృదయ విశ్వాసులు గాని బైబిలు బాగుగా తెలియదు. ప్రభువు వస్తానని చెప్పినారు గనుక తప్పకవస్తారు గాని ఎప్పుడు వస్తారో చెప్పలేము. గనుక రెండు కలిసి రారు అన్నచోటికే వస్తారు. ఊరిలోనికి నూనెకొరకు వెళ్ళిన 5గురు కన్యకలు పెండ్లికుమారుడు ఇప్పుడే రాడనుకొని వెళ్ళిరి. అప్పుడే వచ్చుననుకొనిన ఊరులోనికి వెళ్ళరు. తుదకు వీరిభావమేమనగా 'అప్పుడే రాడు' గనుక వీరును ప్రభువు రాడని చెప్పుచున్నారు. 'ప్రభువు ఆలస్యముగా వచ్చుననేవారు', అసలే రారని చెప్పేవారు ఇరువురు ప్రభువు రాడని చెప్పేవారే.

7) పెండ్లికుమార్తె:– 'నేను సజీవులగుంపులో తప్పక ఎత్తబడుదును' అనుటయే వీరి విశ్వాసము. ప్రభువా! నీవు త్వరగా వచ్చినయెడల ఈ నిందలన్నియు ఆగిపోవును గనుక "త్వరగా రమ్ము" అని సంఘము ప్రియుడైన ప్రభువును పిలుచుచున్నది.

తేదీ రాకకున్నదన్న – లేదులేదనుచున్నది =

తేదీ అపుడు తెలియునన్న – తెలియ నగునను చున్నది

కాదు ఇపుడనుచున్నది – తేదీ తేదియనుచున్నది ॥వధువు॥

“నేను నీకు మార్గదర్శినౌదును
నా తల్లియింట చేర్చుదును
నీవు నాకు ఉపదేశము చెప్పుదువు
సంబారార సమ్మిళిత ద్రాక్షారసమును
నా దానిమ్మపండ్లరసమును నేను నీకిత్తును” పు॥గీ॥ 8:2

ప్రార్థన:- ప్రియ ప్రభువా! నీవాన ఉపదేశము నొంది, అధిక విశ్రాంతి గలిగి, నీకు మార్గదర్శులమై, కృతజ్ఞతగల మధురపానము నీకిచ్చుటకై మాతో మాటలాడుమని ద్రాక్షారసముకన్న మధుర ప్రేమగల క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

సామె. 9:2,5 3:9,10 నిర్గమ 28:33 39:24 ద్వితీ. 8:8 2దిన. 3:16.

నేను నీకు మార్గదర్శినౌదును:- అనగా మార్గమును చూపుదును. సమరయ స్త్రీ ప్రభువును కనుగొని తన గ్రామవాసులందరికి చూపించెను. 1) పరలోకమునుండి ప్రభువు భూమిపై నరుడుగా జన్మించినప్పుడు ప్రభువును గూర్చి మనుష్యులకు తెలియదు గనుక పరమందున్న దూతలే ప్రభుని జన్మమును గూర్చి తెలియజేసిరి (లూకా. 2:8-12) ‘దావీదు పట్టణమందు ప్రభువైన క్రీస్తు శిశువుగా జన్మించి, పొత్తిగుడ్డలతో చుట్టబడి, ఒక తొట్టిలో పరుండబెట్టబడి యుండుట. మీరు చూచెదరని తెలియజేసెను’ గాన ఇక్కడ మొదట దూతలే ప్రభువునకు ముందు మార్గదర్శకులైరి. 2) తరువాత మంద కాపరులు ప్రభువునుచూచి సంతోషించి అందరకు తెలియజేసిరి. వీరును మార్గదర్శులే. 3) ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱెపిల్ల అని బాప్తీస్మమిచ్చు యోహాను ప్రభువునుగూర్చి తెలియజేసినందున యోహాను మార్గదర్శి (యోహాను 1:29). 4) అపోస్తులులే ప్రభువునకు మార్గదర్శకులైరి. 5) నతానియేలునకు ఫిలిప్పు మార్గదర్శి (యోహాను 1:45) ఇంక యిట్టివి ఎన్నోకలవు. పాతనిబంధన కాల సంఘ వధువు ప్రభువునకు మార్గదర్శిగా నుండి ఆయనను గూర్చి అనేకులకు తెలియజేసెదననుచున్నది. ఎట్లనగా ప్రభువా! నీవు లోకములో నరరూపిగా జన్మించినయెడల అనగా, త్వరగా వచ్చిన యెడల నేను నీకు మార్గదర్శినౌదునని పలుకుచున్నది. అట్లే రెండవ రాకడవరకు పెండ్లికుమార్తె సంఘమే ప్రభువునకు మార్గదర్శిగా నుండును. ఎట్లనగా సంఘమునకు ప్రభువును చూపించుట ప్రభువును సంఘమునకు చూపించుట ఈ రెండుపనులు చేయుచున్నది. ప్రభువు వచ్చి సంఘమును పరమునకు తీసికొనివెళ్ళి ఏవేవి చూపించునో, ఏవేవియిచ్చునో వానిని తెలియజేయును. ప్రభువువచ్చు రెండవరాకడ సూచనలన్నిటిని బైబిలు గ్రంథములోనున్న వాటిని గుర్తించి, లోకములో ఎక్కడ ఏ రీతిని జరుగుచున్నవో తెలిసికొని, సంఘమునకు తెలియజేయును. ఇవన్నియు జరుగుచున్నవి గనుక

ప్రియుడా! త్వరగా రమ్ము. ఎంతకాలము పరమందు ఉంటావు! నిన్ను అందరకు చూపింతును గనుక త్వరగా రమ్ము అని పిలుచుచున్నది.

నాతల్లి యింట చేర్చుదును:- సొలోమోనుకు తల్లి, యూదులకు తల్లి, క్రీస్తుప్రభువునకు తల్లి యూదుల మతమే. కావున ప్రభువు వచ్చిన యెడల ప్రభువును కనుగొని, తల్లియైన యూదామతము నొద్దకు తీసికొని వెళ్ళి అనేకులకు చూపింతును, నా తల్లి యింట చేర్చుదును అని పెండ్లికుమార్తె పలుకుచున్నది. పెండ్లికుమార్తె సంఘమునకు క్రైస్తవ సంఘమే తల్లి. 3వ అధ్యాయములో పెండ్లికుమార్తె పెండ్లికుమారుని కొరకు రాజవీధులలో, సంత వీధులలో వెదకినను దొరకలేదు. తుదకు సంఘకాపరుల యొద్దకు వెళ్ళి నా ప్రియుడు మీకు కనబడెనా? అని ప్రశ్నించగా ఆ ప్రశ్నకు వారేమియు సమాధానము చెప్పనందున, వారిని విడచి మరికొంత దూరముపోగా ప్రియుడు దొరికెను. ఆ ప్రియుని గట్టిగా పట్టుకొని, తన తల్లియింటికి తోడుకొని పోయెను. అనగా క్రైస్తవ సంఘములోనికి తోడుకొనిపోయెను. ఏ విశ్వాసియైనను ప్రభువును కనుగొనిన యెడల తనను కనిన తల్లియైన సంఘములోనికే తోడుకొనివెళ్ళును. మొదట పెండ్లికుమార్తె నేర్చుకొని, ఆ పిదప సంఘములోని వారికి నేర్పును, నేర్చుకొనునట్లు చేయును. ఉదా:- (యోహాను 4:29,42) సమరయ స్త్రీ బావినొద్ద మెస్సీయ ఎవరో తాను కనుగొని, తాను చేసినవాటన్నిటిని ప్రభువు తెలియజేయగా విని, నేను చేసిన వాటన్నిటిని నాకు తెలియచేసిన మెస్సీయాను నేను కనుగొన్నాను అని సుఖారను తన గ్రామస్థులకు తెలియజేయగా, ఆ గ్రామములోని వారందరు వచ్చి ప్రభువు చెప్పిన సంగతులు విని, ఈయన నిజముగా లోక రక్షకుడని తెలిసికొని నమ్ముచున్నామనిరి. యూదామతము దాగుడుమతము క్రైస్తవమతము సర్వలోకమునకు ప్రకటన మతము.

నీవు నాకు ఉపదేశము చెప్పుదువు:- (యెషయా 54:13) దేవుడైయున్నను నరుడుగా వచ్చి దేవత్వమును తన మానవత్వములో కనబరచి (యోహాను 18:12), "తండ్రి ఏమిచేయుచున్నారో అదే నేను చేయుచున్నాను, తండ్రి ఏమి పలుకుచున్నారో అదే నేను పలుకుచున్నాను (యోహాను 14:9-11), తండ్రియు నేనును ఏకమైయున్నాము. నన్ను చూచినవాడు తండ్రిని చూచియున్నాడు. నా తండ్రియింట అనేక నివాసములు కలవు. మిమ్మును అక్కడికి తోడుకొని వెళ్ళుదును" అని చెప్పిన ఆయన తాను ఉన్న స్థలములోనే తన సంఘమును ఉంచును. ఈలాటి ఉపదేశము కొరకే సంఘము ఆశించును. ప్రియునికొరకు కనిపెట్టుచున్నది గనుకనే నీవు నాకు ఉపదేశము చెప్పుదువు అని పలుకుచున్నది. ప్రభువు పెండ్లికుమార్తె సంఘమునకు మర్మమైన మహిమగల సంగతులు చెప్పును. అందుకనే పెండ్లికుమార్తె సంఘము దైవసన్నిధిని నియమించుకొని (లూకా 10:38-42), ప్రభువు పాదములయొద్ద కూర్చొని అనేక సంగతులు వినుచుండెను. ఉదా:- మార్త తన గృహములోనికి

ప్రభువును చేర్చుకొన్నందున తన సహోదరియైన మరియ ప్రభువు పాదములయొద్ద కూర్చొని అనేక సంగతులు వినుచుండెను. వినని మార్తతో ప్రభువు మరియు ఏర్పరచుకొనిన ప్రభు పాదసన్నిధి ఉత్తమమైనది, అవసరమైనది. అది ఆమెయొద్ద నుండి తీసివేయబడదని ప్రభువు పలికెను. ***గనుక క్రైస్తవ సంఘములోని అన్ని క్రమములకన్న దైవసన్నిధి క్రమము గొప్పది.*** ఇదే అందరును కలిగియుండవలెను. వేరే కార్యక్రమములలో ప్రభువు తన సేవకులద్వారా మాటలాడును గాని యిక్కడ తానే స్వయముగా మాటలాడును. గనుకనే నీవు నాకు ఉపదేశమును చెప్పుదువని పెండ్లికుమార్తె చెప్పుచున్నది. రిబ్కా పెండ్లికుమార్తెయై, పెండ్లికుమారుని యొద్దకు వెళ్ళుటకు నేను సిద్ధమేనని పలికెను. ఇట్లు పలుకుటకు కారణము అబ్రాహాము యింటనుండి వచ్చిన ఎలియాజరు తెలియజేసిన సంగతులను బట్టియే. *అట్లేసన్నిధి కూటములలోనికి ప్రభువు, పరిశుద్ధులు, దూతలు, ప్రవక్తలు, ఋషులువచ్చి మాటలాడుచున్నారు. ఎందుకనగా సంఘము పెండ్లికుమార్తెగా మార్చబడుటకే.*

సంబార, సమ్మిళిత ద్రాక్షారసము నేను నీకిత్తును:- పాతనిబంధన సంఘము, ద్రాక్షారసమును, దాడిమ ఫలరసములను యూదామత సంబంధమైన పనులకు ఉపయోగించినట్లు తెలియుచున్నది. దేవుని దివ్యలక్షణములను, విశ్వాసులయొక్క గుణ లక్షణములకును, వీటిని పోల్చినట్లు ప॥గీ॥ మనకు చూపుచున్నది. సంబార సమ్మిళిత ద్రాక్షారసము అనగా పలువిధములైన పదార్ధముల కలయిక అని అర్ధము. నీ సన్నిధిని సంపూర్ణ సంతోషములుండు. గనుక ఆనందభరితనై నీ సన్నిధియను నీడక్రింద కూర్చొని, ప్రియునియొక్క ఉపకార సాధనములను అనగా భూమి, ఆకాశము, జ్యోతులు, పక్షులు, జంతువులు, జలచరములు, పంటలు, ఫలములు, ఖనిజములు, దైవగ్రంథమైన బైబిలు, రక్షకుడైన ప్రభువు, పరిశుద్ధాత్మ వరములు, ఫలములు, పరమందున్న సమస్త ఈవులు, క్రైస్తవ సంఘము, మోక్షము అను ఉపకార సాధనములను, అపకార నివారణ సాధనములను, స్వస్థి స్థితులను ప్రియునియొక్క దివ్యలక్షణములైన ప్రేమ,జీవము, శక్తి, జ్ఞానము, పరిశుద్ధత, న్యాయము, స్వతంత్రత, సర్వవ్యాపకత్వము, విశ్వాస్యత అనువాటిని ఎంచి కృతజ్ఞతతో ప్రేమపూరితమైన స్తుతియాగము వలన కలిగిన సంతోషముతో 'ద్రాక్షారసముకన్న, సకల గంధవర్గములకన్న నీప్రేమ ఎంత సంతోషకరమని' పలికిన ప్రియునికి స్తుతి చెల్లించుటయే సమ్మిళిత ద్రాక్షారసమును ఇచ్చుట. ఈ స్తుతి స్థితినిచ్చి ప్రియునికి కలిగిన సమస్తమును మనము సంపాదించు కొనగలము.

నా దాడిమ ఫలరసమును నేను నీకిత్తును:- ఈ దాడిమఫలము సౌందర్యముగలది, రుచిగలది. ప్రభువుయొక్క జీవితము సౌందర్యమైన రుచిగల జీవితము గనుకనే దీనికి పోల్చుచున్నాము. ఈ దాడిమ ఫలము నుండి రసముతీసి, త్రాగు పానీయముగా (షర్బత్తు) చేయుదురు. అనగా మన ప్రభువైన క్రీస్తు గెత్సేమనె

వనమునందు, కల్వరిగిరియందు చిందించిన రక్తమువలన పెండ్లికుమార్తె సంఘమునకు దాడిమ ఫల సౌందర్యము వచ్చినదని, ప॥గీ॥ 4:3 6:7 నందు చూచుచున్నాము. ప్రభువు సంఘమునకు దాడిమ ఫలరసమువంటి పావన రక్తమునిచ్చి సౌందర్యముగల పెండ్లికుమార్తెగా తయారుచేసెను. ఈ పెండ్లికుమార్తె తనలోని రసమును అనగా క్రీస్తురూపమును పోలిన దాడిమ ఫలరసమును తిరిగి పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువునకు ఇచ్చుచున్నట్లు ప॥గీ॥ 8:2 నందు చూచుచున్నాము. ఈ రుచిగల స్థితి వధువునకు వచ్చుటకు ఈ వధువు ప్రియుడైన క్రీస్తుప్రభువు యొక్క పాదసాన్నిధ్య సహవాసము విడిచిపెట్టక, యిట్టి సహవాసము కలిగిఉన్నందున కృతజ్ఞత కలిగి, కన్నీరు విడుచుటవలనను, తన తనువంతటిని ప్రియునికి ప్రతిష్ఠించుట వలనను, తన స్వరముతో పరరాజైన ప్రియునిగూర్చి నిరంతరము పాడుట వలనను, తన పెదవులతో మహనీయమైన పరిశుద్ధవార్త పరిపూర్ణముగా ప్రకటించుటవలనను, తనకు కలిగిన వెండి బంగారములైనను, మరియేదైనను ప్రియుని యిష్టప్రకారముగా వాడుటవలనను, తన యిష్టమును ప్రియుని యిష్టమునకు ఒప్పగించుకొని, తన హృదయమును ప్రియునికి సింహాసనముగా వేయుచు, నిరంతరము ప్రియునివశమై ఉన్నతమైన ప్రేమను ధారాపోయుచున్నది. తన జీవితమును సజీవయాగముగా సమర్పించినందువల్ల కలిగిన ఈ సారమును పెండ్లికుమార్తె ప్రియునికి ఇచ్చుచున్నది. గనుకనే నా దాడిమ ఫలరసమును నేను నీకిత్తును అని పలుకుచున్నది.

పాట:- నా హృదయంబులోనికి - నా ప్రభువ రమ్మయా!
నీ మ్రాను మోసెదన్ ప్రభు రక్తంబు తుడిచెదన్
నీ రక్తమే నా యాత్మకెంతో హాయిని జీవమునిచ్చెను
నాయాత్మన్ నీకర్పింతును నా ప్రభువ రమ్మయా! ॥వనము॥

దాడిమచెట్టు పండు (Pomegranate) ఆదినుండి యీ చెట్టు పాలస్తీనా యందున్నట్లు బైబిలులో అనేక సూచనలు గలవు (సంఖ్యా 13:23 20:5 ద్వితీ. 8:8 1సమూ. 14:2 యోవేలు 1:12 హగ్గయి 2:19). ఈ ఫలమును సౌందర్యమునకు దృష్టాంతముగా వాడిరి (ప॥గీ॥ 4:3 6:7) దానిమ్మపండు విత్తనములచే నిండియున్నను అది బహు రుచిగలదై చల్లదనమును కలిగించును. ఈ పండ్లు చక్కనివి గాన వీటిరూపమును దేవాలయమునందు చెక్కిరి. సొలొమోను కట్టించిన దేవాలయము ముందరనున్న రెండుస్తంభములు మీద రెండు వరుసలలో నూరేసి దానిమ్మపండ్లు వ్రేలాడునట్లు కట్టిరి (1రాజు. 7:20 2రాజు. 25:17 2దిన. 3:16) ప్రధాన యాజకుడు ధరించు ఏఫోదు నిలువుటంగీ క్రింది అంచులపై అలంకారార్థమై వీటిని తగిలించిరి (నిర్గమ. 28:33).

“అతని యెడమచెయ్యి నా తలక్రింద నున్నది అతని కుడిచెయ్యి నన్ను కౌగలించుచున్నది” ప॥గీ॥ 8:3

ప్రార్థన:– ప్రియ ప్రభువా! భూమిపై నీ ప్రేమకౌగిలి అను సన్నిధిని నిత్యముంచి, రేపు మధ్యాకాశములో నీ కౌగిలిలోనికి చేరుటకుగాను తయారగుటకై మాతో మాటలాడుమని మహిమగల యేసు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియురాలు తన ప్రియుని కౌగిలిలో నున్నట్లు పలుకుచున్నది. ఇదే వచనము ప॥గీ॥ 2:6నందును గలదు. గనుక దీని భావమును అక్కడ చదవండి. అయినను ఇక్కడ కూడ కొంచెముగా వ్రాయుచున్నాము. ప॥గీ॥ 2:6 నందు ఉన్న సంగతియే 8:3 నందుకూడ ఉన్నది, ఎందుకనిన ప్రియుని కౌగిలిలో ప్రియురాలు ఉండుట ప్రారంభించినది మొదలు చివరివరకు ప్రియుని కౌగిలిలోనే యున్నదని తెలియగలందులకు ప॥గీ॥ 8:3నందు కూడ ఆ మాటలే గలవు.

అతని యెడమచెయ్యి నా తలక్రిందనున్నది, కుడి చెయ్యి నన్ను కౌగలించు చున్నాడు:– తల్లిబిడ్డను ప్రక్కలో పరుండబెట్టుకొనునపుడు తన యెడమచెయ్యి బిడ్డయొక్క తలక్రింద పెట్టును, బిడ్డ తల్లి యెడమచేతి మీద ఆనుకొనును. కుడిచేతితో చప్పళించుట వలన బిడ్డ ఆదరణ పొందును. తల్లిమెల్లగా వత్తిగించుకొని వెళ్ళినయెడల, బిడ్డ తలక్రింద తల్లిచేయి లేదనియు, రెండవచేతితో చప్పళించుట (జో కొట్టుట) లేదనియు గ్రహించి ఏడ్వనారంభించును. **యేసుప్రభువు సంఘమును ఒకచేతితో పడిపోకుండ కాపాడును, మరియొక చేతితో ప్రేమసూచకమైన పని కనబరచుచు ఆదరించును.** కాపాడుటయు, పర్వాలేదు నేనున్నానని ఆదరణ చెప్పుటయు, ప్రభువుచేయు రెండు గొప్ప పనులైయున్నవి. కీర్తనల 23 అధ్యాయములో దుడ్డుకఱ్ఱ, దండము ఉదహరింపబడినవి.

గొఱ్ఱెలకాపరి, తన కొంకి కఱ్ఱతో మేతవేసి గొఱ్ఱెలను మేపి, అడవి జంతువులు రాకుండ తన మందను కాపాడును.

ఆలాగే పెండ్లికుమారుడైన క్రీస్తుప్రభువు, తన రాజదండముతో రాజవంశపు పెండ్లి సంఘమును నడిపించును.

మీదపడునట్టి శోధనలున్ – నాదరికి రానీక దండము
నన్ను లాగుచును – నా–కాదరణయౌను గనుక
॥నాకేమి కొదువ॥

"యెరూషలేము కుమార్తెలారా,
లేచుటకు ప్రేమకు ఇచ్ఛాపుట్టువరకు
లేపకయు, కలతపరచకయు నుందుమని
నేను మీచేత ప్రమాణము చేయించుకొందును" ప॥గీ॥ 8:4.

ప్రార్థన:– కరుణామయుడవైన ప్రభువా! ఎన్ని కలతలు, ఎన్ని ఆటంకములు ఉన్నను నీ సన్నిధిలో నిత్యముండుటకై మాకు నేర్పుటకు మాతో మాటలాడుమని మాటమాన సముద్రపు అలలను ఆపుచేసి అపోస్తలుల అంతరంగములను శాంతిపరచిన యేసునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియురాలు యెరూషలేము కుమార్తెలతో మాటలాడాలు కలత పరచవద్దని ప్రమాణము చేయించుకొనుచున్నది. ఇదే సంగతి ప॥గీ॥ 2:7నందు గలదు. అక్కడ లేళ్ళనుబట్టి, యిర్రులనుబట్టి ప్రమాణము చేయించుకొనుచున్నదని ఉన్నది. అయినను ఈ రెండు వచనములలోని సంగతి ఒక్కటే, పైన 2:7లో వ్రాసినది యిక్కడ వ్రాయుటకు గల కారణము ప్రియురాలు సన్నిధిలు ప్రారంభించినది మొదలు చివరి వరకును సాగించుచునే యున్నదని తెలియుచున్నది.

పాతనిబంధనలో యెరూషలేము కుమార్తెలు అనగా సామాన్య సంఘముతో సీయోను కుమార్తె అనగా పెండ్లిసంఘము ప్రమాణము చేయించుచున్నది ఏమని? ప్రేమకు యిష్టమగు వరకు 1) లేపవద్దు 2) కలతపరచవద్దు అనగా ఆత్మీయ జీవితవృద్ధి కొరకు అమూల్యమైన సంగతులు నేర్చుకొను సమయములో ప్రభువు సహవాసములో నున్నప్పుడు లేపువారున్నారు. మంచి అనుభవమును చెడగొట్టువారున్నారు. గనుక లేపినా, కలతపరచిన ప్రేమకు యిష్టమయ్యే వరకు, అనుభవించేవరకు మధ్యను ఎవరులేపినా లేవను అని సంఘము అనవలెను మధ్యలో యెవరులేపినా ప్రభువునకు, సంఘమునకు కష్టమే గనుక ప్రమాణము చేయుమని బ్రతిమాలుచున్నది. ఏమని ప్రమాణము? మీ యిర్రులను బట్టియు, లేళ్ళను బట్టియు లేపకయు, కలతపరచము అని ప్రమాణము చేయుమని అడుగుచున్నది. లేళ్ళు దుప్పులు యెరూషలేములో ఘనముగా, ప్రియమైనవిగా నుండెడివి. ఈ జంతువులను ఈ పట్టణవాసులు ప్రేమతో పెంచుకొనువారు, లేడి కొంచెము సడలికి (సవ్వడి–శబ్దము) బెదిరిలేచి పరుగెత్తును అప్పుడు మీకెంతకష్టము? మేముకూడ లేళ్ళవంటివారముకామా? మమ్మును మీరు లేపితే మాకెంత కష్టమని పెండ్లిసంఘము సామాన్య సంఘముతో చెప్పుచున్నది. ఇదే వచనము ప॥గీ॥ 3:4నందుకూడ కలదు.

"తన ప్రియునిమీద ఆనుకొని
అరణ్యమార్గమున వచ్చునది ఎవతె?
జల్దరువృక్షముక్రింద నేను నిన్ను లేపితిని
అచ్చట నీ తల్లికి నీవిమున ప్రసవవేదన కలిగెను
నిన్ను కనిన తల్లి యచ్చటనే ప్రసవవేదన పడెను" ప॥గీ॥ 8:5.

ప్రార్థన:- ప్రియప్రభువా! మీమీద మేము ఆనుకొను జీవించిన జీవితముయొక్క రూపము అనేకులకు కనబరచుటకై మేము ఆయత్త పడునట్లు మాతో మాట్లాడుమని పెండ్లికుమార్తెను మహిమలోనికి కొనిపోవుటకై వచ్చుచున్న మహిమ పెండ్లికుమారుడైన క్రీస్తు నామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు పెండ్లికుమారుడు పెండ్లికుమార్తెతోగాని, పెండ్లికుమార్తె పెండ్లికుమారునితోగాని లేక యెరూషలేము కుమార్తెలతోగాని సంభాషించినట్లు లేదుగాని యితరులే పెండ్లికుమార్తెయొక్క వైభవానుభవమును చూచి ఆశ్చర్యపడుచున్నట్లు కనబడుచున్నది.

తన ప్రియునిమీద ఆనుకొనుట:- ప్రియురాలైన సంఘము ప్రియుడైన క్రీస్తుప్రభువుమీద ఆనుకొనెను. యూదుల పితామహుడైన అబ్రాహామును దేవుడు పిలువగానే సమస్తమును విడిచి దేవునిమీద ఆనుకొని, దేవుడు చూపించు ప్రతిస్థలమునకు వెళ్ళెను. అప్పుడు అనేక శ్రమలు, శోధనలు కలిగినను సహించి జయించి సాగిపోయెను. అందువలన గొప్ప మహారాజుగా జీవించెను (ఆది. 23:6). ఈరీతిని దేవునిపై ఆనుకొని 100 సం॥లు వయసులుగల అబ్రాహాము వాగ్దాన కుమారుడైన ఇస్సాకును కనెను. ఆ వాగ్దానకుమారుని బలివేయుమని దేవుడు సెలవియ్యగా ఏమి బాధపడక దేవుడు చెప్పిన కొండమీదకు తన కుమారుని తీసికొనివెళ్ళి కట్టి కట్టెలపై పెట్టి బలివేయుటకు కత్తి ఎత్తెను. పరలోకమునుండి దేవదూతవచ్చి అబ్రాహామా! అబ్రాహామా! అని అతనిని పిలిచి, యీ చిన్నవానిమీద చెయ్యివేయకుము. ఒక్కడైయున్న నీకుమారుని నాకియ్య వెనుదీయలేదు, గనుక నీవు దేవునికి భయపడువాడవని యిందువలన నాకు కనబడుచున్నదనెను (ఆది. 22:11,12) అబ్రాహాము తన కుమారుని కత్తియెత్తి బలివేయకముందే, అబ్రాహాము మనసులో దేవునికి బలివేసెను. ఎట్లనగా నా కుమారుని బలివేసి కట్టెలకు అగ్నిపెట్టినపుడు నా కుమారుడు కాలి ధూళియైపోవును అప్పుడు నా దేవుడు ఇస్సాకు! అనిపిలిచి ఆ ధూళిలో నుండి నా కుమారుని లేపి నాకు యివ్వగలడని నమ్మెను (హెబ్రీ. 11:19) గనుకనే అబ్రాహాము ముందే దేవునికి బలివేసెను, అందుకే అబ్రాహామునకు విశ్వాసులకు తండ్రియను బిరుదువచ్చెను. ఎందుకనగా అతని విశ్వాసమెంత ఉన్నదో దేవుడు దానినంతటిని ఒక కొండగా వేసెను. అబ్రాహాము తన విశ్వాసమునుబట్టి యీ కొండ శిఖరమెక్కెను, అందువలననే ఇస్సాకును

బలివేయుటకు ‘మోరియా దేశములోని’ కొండశిఖరమెక్కెను. ఈ రీతిని ఇశ్రాయేలీయులు దేవునిపై ఆనుకొని మోషే చెప్పిన మాటలనుబట్టి ఐగుప్తునుండి కనాను దేశమునకు ప్రయాణముచేసిరి. ప్రయాణకాలమందు దేవుడు యీ ఏర్పాటు సంతతిమధ్య గొప్ప (ఎన్నో) అద్భుతములు చేసెను. దేవుడు వారికి రాత్రికాలమందు అగ్ని స్తంభరూపమున వెలుగునిచ్చి పగటివేళ మేఘస్తంభరూపముద్వారా నీడనిచ్చి, ఆకాశమునుండి మన్నాను కురిపించి ఆహారమునిచ్చి లక్షలాది ప్రజలకు బండలోనుండి నీటినిచ్చి కోరినప్పుడు పూరేళ్ళనిచ్చి వారిని పోషించి నడిపించెను. 40 సం॥లు నడచినను వారి బట్టలు మాయలేదు. వారిచెప్పులు తెగలేదు. వారిశక్తి తగ్గలేదు. ఆయుధములు లేకపోయినను ప్రార్థనాయుధము ద్వారా వారి శత్రువులను జయించిరి. దేవుని సన్నిధి వారితోకూడ నుంచి, వారితో మాట్లాడుచు వారి ప్రయాణమును కొనసాగించెను. ఈ 40 సం॥లలో వారికి కలిగిన అనుభవములు గొప్పవి, బానిసలు యోధులైరి, యాజకులైరి, ప్రవక్తలైరి, అందువలననే అరణ్యమార్గమునందు యివన్నియు జరిగెను.

అరణ్యమనగా వారి స్వంతసిద్ధమైన దేదియులేదు గాని స్వంత దేవునిమీదనే ఆనుకొన్నందున అరణ్యము అరణ్యముగాలేదు. గాని, వారి జీవితము హాయిగానున్నది. వారి ప్రయాణమునకు ప్రారంభమునందే ఎర్రసముద్రమును పాయలుచేసి, ఆరిననేలను నడిపించి, శూరులై గొప్ప ఆయుధములు కలిగిన ఐగుప్తీయులను, వారి రథములను ఎర్రసముద్రములో ముంచివేసినందున శత్రువులైన ఐగుప్తీయులు ఆగిపోయిరి. ఇశ్రాయేలీయులైన వీరి ప్రయాణము సాగిపోయినది. ఇందువలన దేవునిపేరు మ్రోగిపోయినది. అందువలన వీరి ప్రయాణములో మహాద్భుత మహిమచూచిన సకలదేశ ప్రజలు తన ప్రియునిమీద ఆనుకొని అరణ్యమార్గమునవచ్చు పాతనిబంధన కాల సంఘవధువును చూచి ఈమె ఎవరు? అని పలుకుచున్నారు. అట్లే ప్రభువుయొక్క శిష్యులు విద్యలేని పామరులైనను, ప్రభువును హత్తుకొని మహాద్భుతకరమైన జీవితమును అనగా ప్రభువుయొక్క రూపమును చూపించుచు విద్యలేని ఈ పామరులకు యీ పాండిత్యమెక్కడిదని అనేకులు ఆశ్చర్యపడిరి. ప్రభువువలెనే మహాద్భుతములు చేసి మృతులను సహితము బ్రతికించి, సజీవుడైన ప్రభువును వారి బ్రతుకులలో చూపించుచు, ప్రభువే వారికి కనబడి, సహకారియైయుండి వెనువెంట జరుగుచు వచ్చిన సూచక క్రియలవలన వాక్యమును స్థిరపరచుచుండెను (మార్కు 16:20). ప్రభువువలెనే వీరును హతసాక్షులైరి. వీరి జీవితమును చూచి సర్వలోకములోని వారందరు క్రైస్తవులైపోయిరి. క్రొత్తనిబంధనలోని వధువు సంఘము వీరితోనే ప్రారంభమైనది. సంఘప్రారంభమునుండి యిప్పటివరకు క్రైస్తవసంఘముచేసిన మహిమ గల కార్యములు మరెవ్వరును చెయ్యలేదు గనుక సంఖ్యలో ఎక్కువ, ఎన్ని ఆటంకములున్నను సాగుటలో ఎక్కువ, విద్యలోను, వైద్యములోను, దానములోను, రాజ్యములోను, వీటన్నిటిలోను ఎక్కువే. సకల ప్రజలను

ప్రేమించుటలోను, సహాయపడుటలోను, ఎవరు కనిపెట్టలేని గొప్ప గొప్ప యంత్రములును, మందులును, మరలును, కనిపెట్టుటలోను ఎక్కువే ప్రభువుతో సహవాసము గలిగి వధువు సంఘరూపమునకు సిద్ధమగుచూ, ప్రభువువచ్చి రెప్పపాటులో మహిమ మోక్షమునకు తీసికొని వెళ్ళునని ప్రకటించుటలోను ఎక్కువే. ఇట్టికార్యములను చూచి లోకము తన ప్రియునిమీద ఆనుకొని, అరణ్యమార్గమునందు వచ్చు ఈమె ఎవరు? అని ఆశ్చర్యపడుచున్నారు.

క్రైస్తవసంఘమా – ఘనకార్యములుచేయు – కాలము వచ్చెను తెలుసునా –

క్రీస్తుప్రభువు నీ క్రియలమూలంబుగ–కీర్తి పొందునని తెలుసునా –

కీడునోడింతువు తెలుసునా–కిటుకు విడగొట్టుదువు తెలుసునా ॥క్రైసవ॥

దేవుడు1938వ సం॥ము దేవదాసు అయ్యగారికి రాజమండ్రిలో గాలిలో మహిమగల తెలుగు అక్షరములతో బైబిలుమిషను అని చూపించి స్థాపనచేసిరి. దైవజనులు బ్యాంకులుండిలయు దేవునిమీదనే ఆనుకొని జీవించిరి. ఈ మిషనులో పనిచేయువారు కూడ ఆపద్ధతినే దేవునిమీద ఆనుకొని పనిచేయవలెనని నేర్పిరి. ఆ రీతిగనే పనిచేయుటకు స్వస్థత కూటములను, దైవసన్నిధి కార్యక్రమములను ఏర్పరచి సిలువసొమ్ము, నిరుకురాబడి లేకపోయినను అనేక సంఘములను స్థాపనచేసి లక్షల విలువగల దైవమందిరములను కట్టుచు ఆంధ్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, కర్ణాటక రాష్ట్రములలో పనిచేయుచు, బొంబాయి, ఢిల్లీ, హైదరాబాదు, ఆయా మహాపట్టణములలో బైబిలుమిషను సంఘములను స్థాపించి, పని సాగించుచున్నది. ప్రభువు మహిమగల కార్యములెన్నో చేయుచున్నారు. ప్రతి సంవత్సరము యితర రాష్ట్రములలోని ముఖ్యపట్టణములకు వందలకొలది ప్రజలువెళ్ళి "బైబిలుమిషను సువార్త యాత్ర" ద్వారా బైబిలుమిషను పనిని ఎత్తి చూపించుచున్నారు. ప్రతి సంవత్సరము జనవరినెలలో మహాకన్వెషన్‌పెట్టి వచ్చు వేలాది ప్రజలకు ఆహారము వడ్డించి మీటింగులను సాగించుచున్నారు. *1988వ సం॥ములో గోల్డెన్ జూబ్లీ చేసిరి. ఆ జూబ్లీకి లక్ష యిరువదివేలకు పైగా ప్రజలు వచ్చిరి.* వచ్చిన వారందరికి 7 దినములు ఆహారము వడ్డించి కార్యక్రమమును జరిగించిరి. ఈ "గోల్డెన్ జూబ్లీకి" అప్పటి మన రాష్ట్ర గవర్నరైన "కుముద్‌బెన్‌జోషి" గారు వచ్చి, చక్కని ఉపదేశమునిచ్చి అక్కడ జరుగు కార్యక్రమములన్నిటిని చూచి ఆశ్చర్యపడిరి. తన ప్రియునిమీద ఆనుకొని అరణ్యమార్గమందు వచ్చు ఈమె ఎవరు? అని బైబిలుమిషనును చూచి వారుకూడ పలుకుచుండిరి.

జల్దరు వృక్షముక్రింద నేను నిన్ను లేపితిని:– పాతనిబంధన సంఘమైన ఇశ్రాయేలీయులే జల్దరు వృక్షము. ప॥గీ॥ 2:3లో జల్దరు వృక్షమనగా ప్రియుడైన ప్రభువే. అతని నీడ అనగా దైవ సన్నిధే అని ప॥గీ॥ 2:3నందు వ్రాసితిమి. ఈ జల్దరు వృక్షమైన ప్రభువు ఏర్పాటు జనమైన ఇశ్రాయేలీయులతో మొదటినుండి

ఉన్నారు. అందువలననే ఇశ్రాయేలీయులకు ఎన్ని శ్రమలున్నా వారు విస్తరించి మిక్కిలి ప్రబలిరి (నిర్గమ. 1:20). దేవుడు వారితో ఉన్నను, దేవుడు వారికి కనబడి మాట్లాడినట్లు వారికి తెలియదు, మోషే వచ్చిన తరువాత దేవుడు కనబడి మాట్లాడుట అనువిషయము ప్రజల అనుభవములోనికి వచ్చినది. అనగా యీ జల్దరు వృక్షమైన ప్రభువు ఆయన నీడయైన దైవసన్నిధి మొదటే ఉన్నది. ఆ ఉన్న సంగతిని మోషే పెద్దవాడై మిద్యాను దేశమువెళ్ళి, అక్కడ మందలను మేపుచుండగా దైవసన్నిధిని మోషేకు పొద భాగములో పూర్ణముగా చూపించెను. పొద ఉన్నది. పొదలో అగ్ని ఉన్నది. ఆ అగ్నివలన పొద కాలిపోలేదు. ఈ సంగతిని చూచుచున్న మోషే ఆ పొద యేలకాలిపోలేదో అని పొదను చూచుటకు సమీపింపగా అగ్ని మధ్యనున్న పొదలోనుండి దేవుడు మోషే, మోషే యిది పరిశుద్ధ స్థలము నీ చెప్పులు విడువుము అనిచెప్పి ఐగుప్తులో శ్రమాగ్నిలో నున్న ఇశ్రాయేలీయులను గూర్చి దేవుడు చెప్పి వారిని నా వాగ్దాన దేశమైన పాలెస్తీనా దేశమునకు తీసికొని వెళ్ళుమని మోషేకు దేవుడు సెలవిచ్చెను (నిర్గమ. 3:1-10). మోషేకు ఈ దర్శనము చూపుటకుగల కారణమేమనగా "ఇశ్రాయేలీయుల యొక్క శ్రమ మోషేకు బాగుగా అర్ధమగుటకై చూపించెను". పొద అనగా దేవుని జనాంగమైయున్న ఇశ్రాయేలీయులు పొదలో అగ్నిమండుట అనగా ఐగుప్తీయులవల్ల ఇశ్రాయేలీయులకు కలిగిన అగ్నివంటి శ్రమ పొదవలె ఉన్న అగ్ని మధ్య అనగా శ్రమమధ్యనున్న ఇశ్రాయేలీయులు కాలిపోలేదు. అనగా నాశనముకాలేదు. ఎందుకనగా వారు శ్రమమధ్య ఉన్నను, తమ పితరులైన వారి దేవుడగు యెహోవా వారిమధ్య ఉండెను. అనగా జల్దరు వృక్షమైయున్న క్రీస్తురూపముగలిగి ఆ వృక్షపు నీడయైన దైనసన్నిధిలో వారిని ఉంచెను. ఆ సంగతినే దేవుడు మోషేకు ఈ దర్శనములో చూపెను ఎందుకనగా ఇశ్రాయేలీయుల విడుదల కాలము సమీపించెను. అందుకే మోషేను పంపి ఇశ్రాయేలీయులను విమోచించెను. అట్లే క్రైస్తవ సంఘమునకు మన కాలమందే విమోచన అని అర్ధమగుచున్నది. ఆయా భక్తులు తమకాలములయందు క్రొత్త విషయములను బయటికితెచ్చిరి. అట్లే దైవజనుడైన దేవదాసు అయ్యగారు ఈ కడవరి కాలములో బైబిలుమిషనును పరమునుండి భూమిమీదకు దించెను. బైబిలుమిషనుయొక్క అర్ధము ఈ వచనములో చూడగలము. ప్రభువే స్వయముగా దైవజనునియొద్ద పొందినది.

అందరికి కనబడి మాట్లాడుదు-ననుటయె ఈ మిషను విశ్వాసము

= కొందరి బోధలు వేరుగనుండును - అందుకే మాట లాడను నేను ॥మనో॥

అనగా ఈకాలమందు ప్రభువు కనబడి మాట్లాడుచు దైవసన్నిధి కార్యక్రమములను ఏర్పరచుచున్నారు. ఇది దైవసన్నిధి కాలము. మోషేయొద్దకు దైవసన్నిధి దిగిరాగానే ఐగుప్తునుండి ఇశ్రాయేలీయులను విడిపించి 40సం॥లు దైవసన్నిధి క్రింద నడిపించి వాగ్ధానదేశమునకు చేర్చెను. అట్లే ఈ దినములలో ప్రభువు కనబడి మాట్లాడువారందరు దైవసన్నిధి క్రమమును ఏర్పాటుచేసికొని

దైవసన్నిధిలో తర్ఫీదుచేసి మోషే కనాను చేర్చినట్లు, మధ్యాకాశములోనున్న పెండ్లికుమారుడైన క్రీస్తునొద్దకు పెండ్లికుమార్తెను పోలిన విశ్వాసులను చేర్చుదురు.

లేపుట:– అనగా ఈ దైవసన్నిధి చాయ కలిగినందుననే ఇశ్రాయేలీయులు దేవునికి మొర్రపెట్టిరి. ఎన్ని శ్రమలున్నా సహించిరి. ఓర్పుకలిగి ఇకను మేము ఈ దేశములోనుండము. మా పితరుల దేశమునకు వెళ్ళిపోదుము అని విశ్వసించిరి. తమ పితరుల దేశమునకు వెళ్ళిపోయినట్లే నిరీక్షించిరి. ఈ రీతులన్నియు కలిగియుండుటకు శ్రమలోనున్న ఇశ్రాయేలీయులు లేపబడిరి. తుదకు వారియొక్క విశ్వాసానుభవమును బట్టి ఐగుప్తులోనుండి లేచి కనాను చేర్చబడిరి. అందుకనే జల్దరు వృక్షముక్రింద నేను నిన్ను లేపితిని. అనగా ఈలాటి అనుభవములు కలిగి కనాను చేర్చబడుటకే లేపబడెను. అట్లే క్రైస్తవసంఘము లేపబడుచున్నది. క్రైస్తవసంఘము తన జీవితములో మార్పు కలిగి నూతన జీవితమును జీవించుచు పరిశుద్ధాత్మ యొక్క ప్రభావము కలిగి వరములను, ఫలములను సంపాదించుకొని క్రీస్తుప్రభువుయొక్క సహవాసానుభవములో పెరుగుటకు దైవసన్నిధిని ఏర్పరచుకొని ప్రతిదినము ప్రభువుతో, దూతలతోను, పరిశుద్ధులతోను, యిహమందున్న ఆత్మసంచార అనుభవము కలిగిన సజీవులైన పరిశుద్ధులతోను, సహవాసము గలిగి పెండ్లికుమార్తెకు కావలసిన అనుభవమును, అంతస్థును, ఆభరణములను, వస్త్రములను, సంపాదించుకొని పెండ్లికుమార్తెగా తయారగుటకు ప్రియునివలన లేపబడుచున్నది. ఎన్ని శ్రమలున్నా ప్రియునివైపే దీక్షగొని ప్రియునితో గల సహవాసమును యెడబాపులేకుండ చూచుకొనుచున్నది. జల్దరు వృక్షము క్రింద నేను నిన్ను లేపుచున్నానని ప్రియుడు ప్రియురాలితో పలుకుచున్నాడు.

అచ్చట నీతల్లికి నీవలన ప్రసవవేదన కలిగెను:– అచ్చట అనగా ఐగుప్తులో ఇశ్రాయేలీయుల సంఘమునకు ప్రసవవేదన కరమైన శ్రమ కలిగెను. ఆ శ్రమే లేకపోతే ఐగుప్తీయులవల్ల కలిగిన స్థితినిబట్టి ఇశ్రాయేలీయులు ఐగుప్తీయులుగా మారుదురు. ఇశ్రాయేలీయులైన దేవునిజనము లోకములో నున్న యే జనముతోను సంబంధములేకుండ తన దేవుడైన యెహోవాతోనే సంబంధము కలిగియుండుటకుగాను శ్రమయే సాధనము, శ్రమలేనియెడల తన దేవునిపై ఆధారపడు స్థితి ఉండునదికాదు. మరియు తన వాగ్దానదేశమైన పాలెస్తీనా దేశమునకు వెళ్ళవలయునను ఆశ ఉండదు. ఇష్టము ఉండదు. ఈ ప్రసవవేదన కరమైన శ్రమ ఉన్నందువలననే దేవునికి మొర్రబెట్టుట మానలేదు. ఆ మొర్రవల్ల శ్రమ శ్రమగానుండక మేలుకరముగా నున్నది. శ్రమవల్ల నాశనముకావలసినది, కాని దేవునికి మొర్రపెట్టినందున వారు నాశనముకాక వృద్ధియైనారు. వారికి కలిగిన శ్రమవలననే మోషేలాంటి ధీరుడు జన్మించగలిగినాడు. ఆ శ్రమవల్లనే మోషే క్షేమకరమైన స్థితిగలిగి, రాజగృహములో పెంచబడి, సకలవిద్యలు నేర్చుకొనగలిగినాడు శ్రమ ఏ రాజగృహములోనుండి మగపిల్లలను హతము చేయుమని ఆజ్ఞ వచ్చినదో ఆ రాజగృహములోనికే మోషేవెళ్ళి సకల విద్యలు నేర్చుకొనుటకు

సాదృశ్యమైనది. తుదకు మిద్యానుదేశమునకు తీసికొనివెళ్ళి దైవప్రత్యక్షతగల అనుభవములో ప్రవేశపెట్టుటకు శ్రమయే సాదృశ్యమైనది. గనుకనే ఇశ్రాయేలీయుల సంఘమైన తల్లికి ప్రసవవేదన కలిగినది. అందుకనే ప్రియుడు పాతనిబంధన సంఘమైన ప్రియురాలితో అచ్చట నీ తల్లికి నీవలన ప్రసవవేదన కలిగెను, అని పలుకుచుండెను. అట్లే క్రొత్తనిబంధనలోని వధువు సంఘమునకు తాను జన్మించి పెరుగుచున్న లోకములో ప్రసవవేదన కరమైన స్థితిలేకపోతే తన ప్రియునితో సహవాసము కలిగి మహోన్నత పురమైన నూతన యెరూషలేమునకు వెళ్ళుటకు యిష్టపడక ఈ లోకమను తల్లియొద్ద ఉండాల లోకములోనే మిళితమైన పోవును. క్రైస్తవసంఘమునకు శ్రమ కలుగుటవలన విశ్వాసమందును, నిరీక్షణయందును ప్రార్థనాది స్తుతులయందును, పరిశుద్ధతయందును తయారగుటకును శ్రమయే సాదృశ్యము. అనగా ఐగుప్తులోనున్న ఇశ్రాయేలీయుల సంఘమను తల్లి ప్రసవ వేదనపడెను. ఎందుకనగా ఈ ప్రసవవేదనకరమైన నొప్పులు లేనియెడల బలాఢ్యులైన ఆరులక్షల యోధులు ఐగుప్తునుండి బయటకురారు. గనుకనే నిన్ను కన్నతల్లి అచ్చటనే ప్రసవవేదన పడెను అని పలికెను. ప్రియురాలితో నిన్ను కన్నతల్లి అచ్చటనే ప్రసవవేదన పడెనని పలుకుచుండెను.

"ప్రేమ మరణమంత బలవంతమైనది
ఈర్ష్య పాతాళమంత కఠోరమైనది
దాని జ్వాలలు అగ్నిజ్వాలా సమములు
అది యెహోవా పుట్టించు జ్వాల
నీ హృదయముమీద నన్ను నాముద్రాక్షరముగా ఉంచుము
నీ భుజమునకు నాముద్రాక్షరముగా నన్నుంచుము" ప॥గీ॥ 8:6.

ప్రార్థన:- ప్రియుడవైన ప్రభువా! ద్రాక్షారసముకన్న మధురమైన నీ ప్రేమ మరణముకంటె బలముగలదై పాపిని రక్షించినందున నీ ప్రేమరూపమును వధువు సంపాదించి ఈర్ష్యగలదై అనగా పౌరుషముగలదై ప్రియునిమీద నున్న ప్రేమను విడువనిదై యుండగల దానినిగా చేసిన ప్రేమగల ప్రభువా! నీకు వందనములు. నన్నును అట్టి స్థిరమైన (కఠోరమైన) ప్రేమగలదానినిగా చేయుమని ప్రేమయై యున్న క్రీస్తునామమున వేడుకొనుచున్నాను తండ్రీ! ఆమేన్.

ఈ వాక్యములో పెండ్లికుమారుని ప్రేమ, పెండ్లికుమార్తె ప్రేమ ఉన్నది.

1. ప్రేమ మరణమంత బలవంతమైనది:- 1) ప్రభువుని ప్రేమ ప్రభువును పరలోకములో ఉండనీయలేదు 2) ప్రభువుని ప్రేమ భూలోకములోనూ ఉండనీయలేదు (ఎ) ఉండవలసిన చోట ఉండనీయలేదు. (బి) భూమిమీదకూడ ఉండకూడని వారితో ఉంచెను. 2) ప్రభువు పెండ్లికుమార్తెను సంపాదించుకొనుటకు ప్రాణసమర్పణ చేసెను.

అట్లే పెండ్లికుమార్తె లోకభోగములను విడిచి ఎన్ని కష్టములు వచ్చినను తుదకు మరణమువచ్చినను, ప్రియునిమీదగల ప్రేమను విడువదు. శిష్యులు సమస్తమును విడిచి ప్రభువును వెంబడించి మరణము వచ్చినను ప్రభువును విడువలేదు. అట్లే సమస్తమును విడిచి పెట్టుటకు ఎవరు ఆనందింతురో అట్టివారికి శ్రమలు విస్తరించును ప్రభువు ప్రేమ మరణము వచ్చినను విడువలేదు, గనుక యీ ప్రేమ మరణముకంటె బలవంతమైనది. అట్లే పెండ్లికుమార్తెకూడ మరణకరమైన స్థితి వచ్చినను ప్రియునిమీద ప్రేమను విడువదు గనుక ప్రేమ బలముగలది. అట్లే శిష్యులకు ప్రభువు మీదనున్న ప్రేమ హతసాక్షులైనను విడువలేదు. రోమా 8:35 నందు క్రీస్తు ప్రేమ నుండి మనలను యెడబాపు వాడెవడు? శ్రమయైనను, బాధయైనను, హింసయైనను, కరువైనను, వస్త్రహీనతయైనను, ఉపద్రవమైనను, ఖడ్గమైనను మనలను ఎడబాపునా?.... మన ప్రభువైన క్రీస్తుయేసునందలి దేవుని ప్రేమనుండి మనలను ఎడబాపనేరవని రూఢిగా నమ్ముచున్నాను (రోమా 8:35-39).

2) ఈర్ష్య పాతాళమంత కఠోరమైనది:- ఈర్ష్య - పౌరుషము అనగా పెండ్లికుమార్తెకు ఎన్ని అడ్డులు వచ్చినను నేను పాతాళమునకు వెళ్ళినను, ఈ వరుడైన ప్రభువును విడువను. అనగా ప్రేమయొక్క క్రియ ఈ రోషమును, పౌరుషమును తెలుపుచున్నది. ఇది పరిశుద్ధమైన రోషము (నిర్గమ 20:5) దావీదు చిన్నవాడైనను తన దేవునిమీదను ఏర్పాటు జనమైన ఇశ్రాయేలీయులమీదను ఉన్న ప్రేమనుబట్టి పౌరుషము గలవాడై బలాఢ్యుడైన అన్యుడైన గొల్యాతును హతముచేసెను (1సమూ 17 అధ్యా) ఏర్పాటురాజైన దావీదును హతము చేయవలెనని సౌలు ఈర్ష్యనుచూపి (పగ వహించి) దావీదుతో పోరాడి తనను, తన కుటుంబమునంతటిని నాశనము చేసికొనెను. సౌలువల్ల దావీదు అరణ్యముపాలై అనేక ఆపదలు పొందినను, అనేకమార్లు మరణమునకు గురియైనను, సౌలు తనచేతికి దొరికినను, దేవునిచేత అభిషేకింపబడిన వానిని చంపకూడదని దేవునిమీదను, అభిషిక్తుని మీదను ఉన్న ప్రేమగల పౌరుషమును బట్టి అభిషిక్తుడైన సౌలును ముట్టుకొనలేదు (1సమూ. 24:1-6).

ప్రార్థన మెట్ల పుస్తకములో 3వ మెట్టు తీర్మానపు మెట్టు. ఈ తీర్మానములో ప్రభువా! నిన్నే హత్తుకొందును. నా ప్రార్థన విన్నా వినకపోయినా నిన్ను విడిచిపెట్టను నేను పాతాళమునకు పోయినను నరకమునకు వెళ్ళినను, నిన్ను విడువను ఇదే నా వ్రతము అని కలదు.

సాధు సుందరసింగుగారు ప్రభువా! నీవు ఉంటే నాకు చాలు, మోక్షమిమ్మని నిన్ను అడుగను, మోక్షము వద్దనగా నేను నరకమునకు పోదును. నీవే కావలెనని కోరుకున్నాను గనుక నేను నరకములో నున్నను నా వద్దకు నీవు వస్తావు అప్పుడు ఆ నరకము మోక్షమగును. ఇదే నా వ్రతము, తీర్మానము (కీర్తన. 73:25) అనగా ఈర్ష్య పాతాళముకంటె కఠోరము. పాతాళమే కఠోరమైనది గాని పెండ్లికుమార్తె యొక్క తీర్మానము ఇంకా కఠోరమైనది.

దాని జ్వాలలు అగ్నిజ్వాలా సమములు:- 1) తండ్రి ప్రేమ సృష్టిలో 2) క్రీస్తు ప్రభువుని ప్రేమ సిలువలో 3) పరిశుద్ధాత్ముని ప్రేమ కుమ్మరింపులో కనబడుచున్నది. సిలువ, మరణ, పునరుత్థానము, బోధలు మొదలగు వాటిలోను ప్రేమ కనబడుచున్నది. అగ్నికి పనిలేనప్పుడు అగ్నిగానే ఉండును. గాని అది ఊదినప్పుడు జ్వాలకనబడును. అట్లే ప్రేమనుబట్టి క్రియలు వచ్చినవి, గాన అగ్నియొక్క పనిజ్వాల, ప్రేమయొక్క పని జన్మము, బోధలు, శ్రమ, సిలువ, రక్తప్రవాహము. అగ్ని ఊదకపోతే అట్లే యుండును. ప్రేమించుటకు ఎవరో ఒకరు లేకపోతే ప్రేమహృదయములోనే ఉండిపోవును. సువార్తలలో ప్రభువుయొక్క ప్రేమ, ప్రేమయొక్క క్రియలును గలవు. అనగా అగ్ని, అగ్నియొక్క జ్వాలలును కనబడును. ఇదంతయు సువార్తలలో బయలుపడినది. ప॥గీ॥లలో నుండు ప్రేమ, సువార్తలలో నుండు ప్రేమ ఒకటికాదు. ప॥గీ॥లో ప్రేమ ఉన్నదిగాని అది సువార్తలలో బయలుపడినది. ఆయన మోక్షములో నున్నప్పుడు ప్రేమ ఉన్నది, భూలోకములో ఆయన ప్రేమను కనబరచినారు. పొయ్యిలో అగ్ని, యిండ్లు కాలినప్పుడు (గడ్డివాము) అగ్ని, అగ్గిపెట్టెలోని అగ్ని వేరుగా నుండును. అనగా జ్వాలలు వేరువేరుగా నుండును. ప్రభువుచేసిన కార్యములు పెండ్లి కుమార్తెకూడ చేయవలెను. ఆయన భూమిమీదకు రాకపూర్వము పెండ్లికుమారుడు యెట్లు చేయును? 1) పాత నిబంధన కాలము 2) సువార్త కాలము 3) సంఘకాలము. ప్రభువునకు మనసులో సంఘమున్నది గనుక పై కథ అంత జరిపిననారు. మనది సంఘకాలాభి వృద్ధికాలము, యూదుల సంఘము పెండ్లికుమారుని ప్రేమను వర్ణించినారు. ప్రభువు పెండ్లికుమార్తె ప్రేమను వర్ణించినారు గనుక ఆయన వచ్చినప్పుడు ఆయనతో వెళతాను పెండ్లికుమారుడుగా వచ్చి మహిమలోనికి తీసుకొని వెళ్ళుటకు వచ్చుచున్నాడు అని పెండ్లికుమార్తెయు సిద్ధముగా నుండవలెను. పెండ్లికుమార్తె పడుట, లేచుట అను అవకతవకలున్నియు మానవలెను. ఇట్లున్న యెడల సిద్ధపడలేదు. సిద్ధపడినప్పుడు ప్రేమ, క్రియ ఉండును. ఎన్ని శ్రమలున్నా విసుగుకొనదు (రోమా 8:35) నున్నట్లు హింసయైన, కరువైన, మరియేదైనను ప్రాణప్రియుడైన క్రీస్తు ప్రేమ నుండి ఎడబాపలేదు. ఈ స్థితిలోనికి వచ్చువరకు ప్రభువు ఊరుకొను చున్నారు. పాపములు క్షమించమంటే యింక సిద్ధముగాలేదన్న మాట. పెండ్లికుమార్తె తయారై తానున్న గదిలోనే ప్రభువునుగూర్చి ఆనందించుచు ఉండును. ఇప్పుడు అందరు తయారుకాలేరు. కొందరు తయారుకాలేరు. తయారైనవారు ప్రభువు సహవాసములో నుందురు. ప॥గీ॥లో సహవాసమును గూర్చి ఉన్నది. అప్పుడు ప్రభువు రాలేదుగదా!

1) నేను యుగాంతముల పర్యంతము మీతో ఉన్నాను (మత్తయి 28:20). 2) యిద్దరు ముగ్గురు ఉన్న స్థలములో ఉన్నాను (మత్తయి 18:20). 3) ప్రభువు మనకు సహకారియై పనిచేయును గదా! (మార్కు 16:20). ఆయన ఉన్నారనుకొని సహవాసము చేయుము. పెండ్లికుమార్తె సిద్ధపడి యున్నది. గనుక ప్రేమను ఆర్పజాలదు. యేసుప్రభువునందు సంఘమునకు ప్రేమ ఎందుకున్నదంటే 1) సువార్తలలో ఆయన

క్రియలన్ని చూచినది 2) సంతోషమెందుకున్నది? శుద్ధి చేయుచున్నాడనియు, నన్ను తీసికొని వెళ్ళుననియు 3) విశ్వాసము. ఈ మూడు ఉంటే సహవాసము కుదురును. ఈ మూడింటిలో ఏదైనా ఒకటి తక్కువైతే ప్రభువు చెంతకురారు గనుక సహవాసమునకు లోటు కలుగును. ఈ మూడు సంపూర్ణముగా కలిగియుండువారే సహవాసభాగ్యము కలిగియుందురు. వాక్యమువల్ల ఈ మూడునులభించును. పరిశుద్ధాత్మ సహవాసమువల్లనే దైవసహవాసములభించును. అగ్నిజ్వాల ఆయా స్థలములకు వ్యాపించినట్లు పరమందున్న తండ్రిలో ఏకమైయున్న ప్రియుడైన ప్రభువుయొక్క ప్రేమజ్వాల పరమునుండి పాతాళము వరకు అంతటను వ్యాపించియున్నది. వ్యాపించి వధువును సంపాదించుకొని ప్రియునియొక్క రూపమునకు సిద్ధము చేస్తుయున్నది. గనుకనే దాని జ్వాలలు అగ్నిజ్వాలా సమములని పలుకుచున్నాడు.

పరమగీతములోనున్న పెండ్లికుమార్తెయొక్క కోరికలు:- 1) యేసుప్రభువు నరరూపముతో రావలెను. 2) నాకే దర్శనమీయవలెను 3) నాతోనే మాట్లాడవలెను 4) నన్ను ముద్దుపెట్టుకొనవలెను. నన్ను ముద్దుపెట్టుకొననీయవలెను 5) నా ప్రేమను అంగీకరించవలెను, నన్ను ప్రేమించవలెను 6) చాటుననుండి మాట్లాడుట, దేవదూతలుద్వారా, ప్రవక్తలుద్వారా మాట్లాడుట పనికిరాదు. ఆయనే స్వయముగా రావలెను. ముఖాముఖిగా మాట్లాడవలెను. ఆయన నాతో కలిసిమెలిసి ఉండవలెను అని అనుచున్నది (సహవాసము) ఆయన ఆలస్యముగా రాకూడదు. లేడిపిల్లవలె రావలెను అనుచున్నాది. పరమగీతమంతయు ఒక్కమాటలో చెప్పవలెనంటే ఉభయులు సహవాసములో ఉండిపోవలెను. పాతనిబంధన కాలములోనైన, క్రొత్తనిబంధన కాలములోనైన, సంఘకాలములోనైన ఈ ప్రేమజ్వాలను పుట్టించునది యెహోవాయే.

నీ హృదయముమీద నన్ను నామాక్షరముగా నుంచును. నీ భుజమునకు నన్ను నామాక్షరముగా నుంచుము:- సంఘము తన హృదయము మీదను, భుజముమీదను నామాక్షరముగా నుండుమని ప్రభువును ప్రార్థించెను. 1-7 అధ్యాయముల వరకు తనను ప్రేమించిన కథను జ్ఞాపకము చేసికొని, గ్రహించి, ఇప్పుడు నేను ప్రేమించిన ప్రేమను ఆయన విడిచిపెట్టకూడదు. నేనును విడిచిపెట్టకూడదు అని తీర్మానించుకొని ఈ మనవి చేయుచున్నది. ఎందుకనగా పెండ్లికుమార్తె యేనాటికైనను తాను తొలగిపోదునేమోననుకొని ఈ మనవి చేయుచున్నది ప్రేమ అనునది హృదయములో నున్నది. గనుక నన్ను నీ హృదయములో నివాసముగా ఉండునట్లు చేయుము, అని ఈమె అనుభవముగల ప్రార్థన చేసినది. 1) హృదయములో నివాసము కోరుచున్నది. 2) స్థిరముగా నుండునట్లును, 3) ముద్రగా నుంచుమని ప్రార్థించెను. నేను నా శక్తినిబట్టి ప్రేమను, విశ్వాసమును, శ్రద్ధను అధికము చేసికొందును గాని ఒకవేళ ఏవిషయములోనైనను తగ్గిపోదునేమో గనుక నన్ను నీ హృదయములో, నీ భుజములమీదను నామాక్షరముగా నుంచుము అని ప్రార్థించుచున్నది. ఇది గొప్ప పట్టుదలగల మనవి దీనిలో రెండు గొప్ప సంగతులున్నవి.

1) హృదయము:- ప్రేమ, విశ్వాసము మొదలగునవి తగ్గిన యెడల ప్రభువునకు, సంఘమునకు, ఐక్యతలో తగ్గింపు కలుగును సంపూర్ణమైన ప్రేమకు తగ్గింపు అనునది అసలు కలుగదు. ప్రేమకు తగ్గింపు ఉంటే ఐక్యతకు తగ్గింపు ఉండును. గనుక యిటువంటి తగ్గింపు పెండ్లికుమార్తెకు ఉండకూడదు. తగ్గింపులు రెండు 1) పాపమునుబట్టి 2) ప్రేమనుబట్టి (ఇది పెండ్లికుమార్తెకు).

2) సహవాసము:- ప్రభువు సంఘము దగ్గరకురావలెను. సంభాషించవలెను సంఘముకూడ అట్లే ప్రభువు దగ్గరకు రావలెను. ఎందుకనగా ప్రార్థన, మనవులకొరకు కాదు అలాగైతే అది సహవాసము కాదు, గాని ప్రభువునొద్ద కూర్చుండాలి ప్రభువుతో అక్కడ విశ్వాసులున్నారు దారిలో నిన్నుగూర్చి విని అంగీకరించినవారు అని చెప్పగా ప్రభువుకూడ నీవు త్వరగా పరలోకమునకు వస్తావు. పరిశుద్ధులుకూడ నీ కొరకు చూచుచున్నారు అని సంభాషించుకొందురు ఇదే సహవాసము. రెండు హాలులున్నవి 1) ప్రార్థన హాలు 2) సహవాసపు హాలు. ఈ సహవాసపు హాలునకు పెండ్లికుమార్తె వెళ్ళును. ఇదే ప్రభువునకు యిష్టము.

ఐక్యత:- ప్రభువునెడల ప్రేమ తగ్గగానే ఐక్యత తగ్గును

1) హృదయము - ఐక్యత, సహవాసము 2) ముద్ర - నివాసము, స్థిరత.

భుజము అనగా బరువు మోయునది. పూర్వకాలమందు ఇశ్రాయేలీయుల భారమంతయు యాజకులు ఎట్లు ఎత్తికొనిరో అట్లే పెండ్లికుమార్తె సంఘ భారమంతయు ప్రభువుమోయును అనగా శరీర విషయములోను, ఆత్మవిషయములోను, సంఘభారమంతయు ఎత్తుకొనును హృదయము అనగా లోపల అంతరంగ రక్షకుడవు లేక ప్రేమగలవాడవుగ కనబడుచున్న నీవు భుజము అనగా బయటకూడ ప్రేమాస్వరూపిగా కనబడుము అను గొప్ప కోరికను కనబరచుచున్నది. పెండ్లికుమార్తెకూడ లోపల, బహిరంగముగాకూడ భక్తికలిగియుండవలెను. ఇక్కడ పెండ్లికుమార్తె సంఘమునకు ప్రభువుతో సహవాసము చేయుటకు గొప్ప సందు దొరికినది. ఎందుకనగా తన భారమంతయు ప్రభువు ఎత్తుకొనెను గనుక.

"అగాధాసముద్రజలము ప్రేమను ఆర్పజాలదు
నదీప్రవాహములు దాని యుంచివేయజాలవు
ప్రేమకై యొకడు తన స్వాస్థ్యమంత ఇచ్చినను
తిరస్కారముతో అతడు త్రోసివేయబడును" ప॥గీ॥ 8:7.

ప్రార్థన:- ప్రభువా! అగాధా సముద్రజలమువంటి విస్తారమైన కష్టములు, శ్రమలు వచ్చినను పెండ్లికుమార్తెకు పెండ్లికుమారుని యందుగల ప్రేమను ఆర్పజాలవు. మరియు ప్రభువునెడల ప్రేమలేక చేసిన కార్యముగాని, ఆ వ్యక్తిగాని, అంగీకరింపబడవు గనుక ప్రభువా! నీయందు స్థిరమైన ప్రేమగల వానినిగా నన్ను చేయుమని ప్రేమతో త్వరగా పెండ్లికుమారుడుగా రానున్న క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

1) ప్రభువునకు ఉన్నంత ప్రేమ సంఘముకూడ కలిగి యుండవలెను 2) నదీప్రవాహములు ముంచివేయజాలని, అగాధాల జలములు ఆర్పివేయజాలని ప్రేమయై యుండవలెను. 3) దూరముగా కాక దగ్గరనుండి ప్రేమించే ప్రేమయై యుండవలెను. 4) వారిచేత వీరిచేత కబురు పంపే ప్రేమకాక నీవే స్వయముగా మాట్లాడే ప్రేమయై యుండవలెను. దర్శన ప్రేమయై యుండవలెను. నిరీక్షణ ప్రేమయై యుండవలెను. కొందరు కొన్నాళ్ళు ప్రేమించి ఆగిపోవుదురు. అనగా అప్పుడు, యిప్పుడు ప్రేమిస్తే బాగుండదని ఇది ప్రేమలేక కాదుగాని, కొన్ని పర్యాయములు కొందరియెడల ప్రేమతగ్గును. పరమ గీతములోనున్న ప్రేమ ఈ రెండింటివంటిదికాదు. ఎల్లప్పుడు ఒకే విధముగానుండును. నదీప్రవహించును నదీప్రవాహము గొప్పది, సముద్రము అనగా గొప్ప అగాధము, ఎన్ని పర్యాయములు ప్రభువునెడల మన ప్రేమను లేకుండచేయు నదీ ప్రవాహములు, సముద్రపు పొంగువంటి శ్రమలు, ఆటంకములు వచ్చినను, నిజముగా అవి పెండ్లికుమార్తె ప్రేమను ఆర్పజాలవు. అనుదినము ప్రవహించే ప్రేమను అనుదినము ప్రవహించే నది ఆర్పజాలదు.

మిక్కిలి గొప్పదైన ఈ ప్రేమ తనకంటె చిన్నదైన సముద్రము వలన ఆర్పబడదు. అది యెహోవా పుట్టించు జ్వాల యెహోవా నదికంటెను, సముద్రముకంటెను గొప్పవాడు గనుక ఆర్పజాలవు. జ్వాల అనగా మంట జ్వాల అనగా నాలుక, జ్వాల అనగా పరిశుద్ధాత్మ కుమ్మరింపు ఇది ప్రభువు వలన పంపబడినది. గనుక ఆర్పజాలదు. ఒకవేళ పెండ్లికుమార్తె చిన్న పొరపాటు చేసిన ప్రభువా! క్షమించుము అనును గాని ప్రేమలో లోటు ఉండదు. పెండ్లికుమార్తె ప్రభువా! నన్ను క్షమించుమని అనదు. **ఎందుకనిన ఆమె తెలిసిన తప్పుచేయదు. అందుకనే ఆమెకు కన్యక అనిపేరు.** ఒకవేళ ఏదైనా చిన్నపొరపాటుచేస్తే అది ప్రేమలేని కారణమునగాదుగాని శక్తిలేని కారణమువలననైయుండును. మరియు అజ్ఞానముచేత చేసియుండ వచ్చును. ఈ మాటలు అన్నందువలన ప్రేమ తగ్గినదిగదా! అని ప్రశ్నవేయవచ్చునా? ఈ పొరములో వేయకూడదు. ఏదైనా ఒక చిన్నపొరపాటు చేయవచ్చునేమో గాని ప్రేమతగ్గించుకొని పొరపాటు చేయదు. మొత్తముమీద యిది అసాధ్యమైన పని. జ్వాల అనగా తండ్రి కలిగించు జ్వాల పెంతెకొస్తు దినమున పరిశుద్ధాత్మ కుమ్మరింపు అగ్ని నాలుకలవలె వ్రాలెను అని వ్రాయబడియున్నది. ఆత్మ కుమ్మరింపు కలిగిన మీదట అదివరకు విశ్వాసములోనున్న ప్రేమకు ఎక్కువబలము చేరును గనుక శోధనకు లొంగదు. ఇట్టి ప్రేమ పెండ్లికుమార్తె సంఘములో ఏర్పడువరకు ప్రభువు వచ్చుటకు వీలులేదు. అందుచేతనే మనము త్వరపడవలెను. క్రైస్తవమతముయొక్క మూలసిద్ధాంతము ప్రేమ. అన్నిలక్షణములు కలిగియుండియు ప్రేమలేనియెడల అంగీకరించుటకు వీలులేదు. తోలు బొమ్మకు అన్ని ఉన్నవిగాని క్రిస్మస్ బాలిక యెడల ప్రేమలేదు. చాలమంది క్రైస్తవులట్లున్నారు. జరిగిన కథ ఒక పిల్ల బొమ్మను ముద్దుపెట్టుకొనినది కాని తిరిగి బొమ్మ పిల్లను ముద్దుపెట్టుకొననందున

ఆ బొమ్మను పారవేసినది. ప్రేమ ఎంత ముఖ్యమైనది కాకపోతే సొలోమోను దానినిగూర్చి పోలికలు వ్రాసినాడు? అవి ఏవనగా అగ్ని, జ్వాల, నది, సముద్రము, ఆర్పదు ముంచదు అనునవి పోలికుడ పోలికలు చెప్పినాడు. ప్రేమలేనివాడు గంటవంటివాడు, తాళమువంటివాడు అని 1కొరింథి 13 అధ్యాయములో వ్రాసినాడు. 1) ప్రభువు దూరముగా నున్నప్పటికిని 2) ఆలస్యముచేసినప్పటికిని 3) ఉత్తరమివ్వనప్పటికిని 4) దర్శన మివ్వనప్పటికిని, సంఘ ప్రేమ ఆగదు. ఆరిపోదు. పెండ్లికుమార్తెకు పెండ్లికుమారుని యెడల ప్రేమను అగాధ జలములవంటి శ్రమలుగాని, నదీ ప్రవాహములుగాని, ఆటంకములుగాని ఆర్పజాలవు అని తెలియు చున్నది.

ప్రేమకై తన స్వాస్థ్యము, పొలము, సామాను, బ్యాంకులో సొమ్ము ఇవి అన్నియు పెండ్లికుమార్తె పెండ్లికుమారునికి బహుమతిగా యివ్వవలెను. ఇది బహిరంగమైన స్వాస్థ్యము. ప్రేమ అంతరంగమైన స్వాస్థ్యము అనగా 1) బైబిలు చదువుట 2) ప్రార్థించుట 3) వాక్య బోధ 4) వరములు 5) సేవ 6) పరలోకమునుండి రాబోసినవి. ఈ రెండు విధములైన స్వాస్థ్యములు ప్రభువునకు స్వాధీనము చేయవలెను. ఒకటియిచ్చి ఇంకొకటి ఇవ్వకపోతేలేదు. ప్రభువా! నీ యిష్టానుసారముగా వాడుకొనుము అని చెప్పవలెను. పొరపాటు కూడ మన ఆస్తే గనుక ఇవన్నియు ప్రభువునకు సమర్పణ చేసిన తరువాత యివన్నియు నాకు అక్కరలేదని ప్రభువు అనునా? అనవచ్చును గాని వీటన్నిటికంటె ప్రేమనుయిస్తే అంగీకరించును. అన్నిటినీ యిచ్చి ప్రేమను యివ్వకపోతే ప్రయోజనములేదు. ప్రేమలేకపోతే ఇవన్నీ చేయుదురా? ప్రభువు పెండ్లికుమార్తె దగ్గరనుండి యివన్నీ కోరుచున్నాడు అనగా ప్రేమ, గౌరవము వట్టి గౌరవమేకాదు గాని ప్రేమకూడ ఉండవలెను. పెండ్లికుమార్తె పెండ్లికాకముందు పేరంటాండ్లవద్ద కూర్చొని యుండును. పెండ్లియైన తరువాత పెండ్లికుమారుని యొద్ద కూర్చుండును. పేరంటాండ్రు వారికి తగిన గౌరవము, మర్యాద కానుకలు, పొందుదురు గాని పెండ్లికుమారునియొద్ద కూర్చుండరు. ఇతరుల ప్రేమకు, పెండ్లికుమార్తె ప్రేమకు తేడాకలదు. కన్యక ప్రేమవేరు పెండ్లికుమార్తె ప్రేమవేరు ప్రేమ యెప్పుడు క్రియచేయును? ఆస్తిలేకపోయినా ప్రేమ ఉంటే ప్రభువు అంగీకరించును. పెండ్లికుమార్తె పెండ్లికిపూర్వము తల్లిదండ్రులను, అన్నదమ్ములను, తదితరులను ప్రేమించును, గాని పెండ్లియైన తరువాత వారు దూరముగా నుందురు. పెండ్లికుమారుని మీద ప్రేమ దగ్గరగా నుండును.

ప్రేమయొక్క పొడవు శాశ్వత కాలముండును. యేసుప్రభువు ఎన్ని సంవత్సరములు మోక్షములో నుందురో అన్ని సంవత్సరములు ఈ ప్రేమ ఉండును. బాలలోకములో మరణము వరకు ఆ ప్రేమ ఉండును గాని మరణ సమయమున పరీక్షవచ్చును. ఆ ప్రేమ పరలోకమునకు చాలలేదని వారికి తెలుసును, గనుక ప్రభువు గొప్పబాధ, శ్రమను, జబ్బును పంపును. అప్పుడు ఈ బాలలోకమును,

లోకప్రేమను మరచిపోవును. ప్రభువే జ్ఞాపకముండును. ప్రభువు ఆ ప్రేమను వారికిచూపి వారిని పరలోకమునకు తీసికొనిపోవును. అప్పుడు సంపూర్ణమగును. కొందరికి అంతగా ప్రేమ ఉండదు. అట్టివారికి యింకా కొంచెము కాలము వ్యవధి యిచ్చును. అప్పుడు సిద్ధపడుదురు. ఒకడు ప్రేమకై తన స్వాస్థ్యమంతయు యిచ్చినను ప్రభువు యెడల తనకు ప్రేమలేనప్పుడు తానును, తాను యిచ్చినవియు తిరస్కరింపబడుదురు అనగా అంగీకరింపబడరు (1కొరింథి 13 అధ్యా॥)

"మాకొక చిన్న చెల్లెలు కలదు
దానికి ఇంకను వయసు రాలేదు
వివాహకాలము వచ్చినప్పుడు
మేము దానివిషయమై యేమి చేయుదుము?" ప॥గీ॥ 8:8.

ప్రార్థన:- వరుడవైన ప్రియప్రభువా! నీ ప్రియసంఘమును నీ సన్నిధియందుంచి, నీరూపమును అద్ది నిన్ను మధ్యాకాశములో వధువుగా యెదుర్కొనగలిగిన స్థితిని ఇచ్చిన నీకు వందనములు. అయితే ఇకను వధువుగా సిద్ధపడని (వయసురాని) సంఘము కలదు. అట్టి మా సహోదరియైన సంఘము కొరకు మేమేమి చేయవలెనో నేర్పించుమని వరుడై త్వరగా మేఘముమీద రానైయున్న క్రీస్తునామమున వేడుకొను చున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు వధువుసంఘము వివాహ అంతస్థుకు సిద్ధపడని కన్యక గూర్చి పలుకుచున్నది. వధువు సంఘము భూమిమీద తయారై ప్రభువురాక కాలమందు ప్రియుని మధ్యాకాశములో కలిసికొని పరమందున్న నూతన యెరూషలేమునకు వెళ్ళును. మిగిలిన సంఘము మిగిలిపోవుదురు. ఒకరు ఎత్తబడుదురు, ఒకరు మిగిలిపోవుదురు (మత్తయి 24:40,41) ఎత్తబడిన సంఘము నూరంతల పంటకు పోల్చబడినది. అనగా వధువు సంఘము. మిగిలినవారు ఏడేండ్ల శ్రమకాలములోనికి వెళ్ళి శ్రమలననుభవింతురు. ఆ ఏడేండ్ల శ్రమకాలములో రక్షింపబడినవారు అరువదంతల పంటకు పోల్చబడిరి వీరు రక్షితులు. ఏడేండ్ల శ్రమకాలము అయిపోయిన తరువాత వెయ్యేండ్ల పరిపాలనా కాలము వచ్చును. ఈ పాలన కాలములో ప్రభువును, ప్రభువుతో వెళ్ళిన వధువు సంఘమును, భూమిమీదికి వచ్చి వెయ్యేండ్లు పరిపాలన చేయుదురు. ఈ వెయ్యేండ్లు పరిపాలనకాలమందు రక్షింపబడినవారు ముప్పదంతల పంటకు పోల్చబడిరి. వీరును రక్షితులే ఏడేండ్ల శ్రమకాలములో రక్షింపబడిన రక్షితుల నివాసమునకును వెయ్యేండ్ల పరిపాలన కాలములో రక్షింపబడిన రక్షితుల నివాసమునకును వ్యత్యాసముండును. ఇట్టి తయారుకాని తన సహోదరిని చూచి, వారికి సంభవించు భయంకరమైన శ్రమనెరిగిన వధువు సంఘము తనకు సహోదరిగానున్న కన్యకకు పెండ్లివయసు రాలేదు గనుక ప్రభువు రాక కాలమందు మధ్యాకాశములో కలిసికొనలేదనియు ఏడేండ్ల శ్రమ అనుభవింపవలసి వచ్చుననియు

ఎరిగి దాని విషయమై మేమేమి చేయవలెనని బాధపడుచున్నది. వధువుగా సిద్ధపడుటకు కావలసిన విషయములన్నియు చెప్పినను, అందుకొరకు ప్రార్థించవలసినవన్నియు ప్రార్థించినను, సిద్ధపడనందున వధువు తన సహోదరి విషయమై మిక్కిలి బాధపడుచున్నట్లు పలుకుచున్నది. దావీదు కీర్తన 45:10-11నందు రక్షితులెవరో, వధువు సంఘమెవరో, రాణియెవరో తెలియుచున్నది.

1) తండ్రి - కుమార్తె 2) వరుడు - వధువు 3) రాజు - రాణి.

కుమారీ! నీ స్వజనమును, నీ తండ్రి ఇంటిని మరువుము, విడువుము, మారుమనస్సు పొందుము, విశ్వాసముంచుము, రక్షణ నందుకొనుము. క్రైస్తవసంఘము ఇక్కడ ఆగిపోయినది. ఈరాజు నిన్ను రక్షించిన రక్షకుడైన రాజు, విశ్వాసము కలిగించురాజు. యేసు రక్షకుడా! నన్ను రక్షించినావు చాలు అని సంఘము అనుచున్నది. నిన్ను రక్షించిన ఆయన రాజు. ఈయన నీరాజు, నీ ప్రభువు నీ సౌందర్యమును కోరినవాడు. కోరినవాడా? అనుగ్రహించినవాడా? కోరిక తీరకపోతే అనుగ్రహించడు. మారుమనస్సు అందుకొన్న విశ్వాసీ, రక్షణనందుకొన్న విశ్వాసీ, నీవు ఒప్పుకొంటే సౌందర్యమును అనుగ్రహిస్తాడు. బండ ఒప్పుకొంటే శిల్పి బండకు ఆకారముతెస్తాడు. సంపూర్ణముగా ఒప్పుకొన్నప్పుడే అనగా అప్పగించుకొన్నప్పుడే బండకు రూపము తెస్తాడు. శిల్పి గనుక బండ లోబడవలెను. నీ క్షేమమునుకోరి సౌందర్యమును ఇవ్వవలెను గనుక ఒప్పుకొనవలెను. రాణిగా తయారుచేయవలెనను అసలు కోరికయున్నది. కోరినవాడు గనుక అంగీకరించుము. అప్పుడు వధువు అవుతావు, నీవు విధేయత గలిగి లోబడితే వధువు అవుతావు. నాకుమారీ! అని తండ్రి అనుచున్నాడు. కుమారీ అనే పిలుపుదగ్గర ఉంటావా? లేక వధువై వరుని రూపములోనికివస్తావా? ఈ చిక్కులు, ఈ తిప్పలు, ఈ యవస్థలు నాకువద్దు అక్కడే ఉంటాను, తండ్రికి కుమార్తెనైయుంటాను. అంతే చాలుగాని వధువు దగ్గరకు రావలెనంటే రూపము రావలెనంటే చెక్కబడవలెను. పెండ్లికుమార్తె ఆలస్యము చేయుచున్నది. పెండ్లికుమారుడు సిద్ధమైనాడు. యోహానుగారు ధ్యానములోనున్నను, మనిషిగానున్నాడు గనుక దర్శనము ఎంతతేటగా వచ్చినను గుర్తించలేదు. తండ్రి కుడిపార్శ్వమున విజ్ఞాపన చేయుచున్నను, ఎంత మనుష్యకుమారుడుగా తయారగుచున్నాడు. తల్లిగర్భములోనున్న శిశువు బ్రతికి బయటికి రావలెనంటే అవయవనిర్మాణము పూర్తికావలెను. అట్లే పెండ్లికుమారుడుగా రావలెనంటే వరునిరూపము పూర్తి కావలెను. ఇక్కడ సంఘమునకు వధువు రూపము రావలెను. గనుక మీరందరు వధువుగా తయారుకావలెను. వధువు కావలెనంటే సన్నిధికావలెను. యేసు ప్రభువునకు తండ్రి కుడిపార్శ్వము కావలెను. రక్షణ పొందిన విశ్వాసికి రూపమునుచెక్కు దైవసన్నిధి కావలెను. అజ్ఞానముతో కూడిన అహంభావముతో మాట్లాడవద్దు సుమా! ఎంతగొప్ప భక్తుడైనను సన్నిధి లేకపోతే వధువుకాలేదు. భక్తిగానున్న భక్తుడు సేవచేశాడు గనుక సేవకుడు. ప్రార్థన చేసాడు గనుక

ప్రార్థనాపరుడు అనిపించుకొంటావు. వధువు తయారైనది. వరుడైన ప్రభువు వచ్చారు. ఇరువురు కలిసి నూతన యెరూషలేమునకు వెళ్ళి అక్కడ ఏడు సం॥లు ఉండవలెను. అక్కడ విందు జరుగును. విచిత్రమైన పనిగల వస్త్రములను ధరించుకొని వధువు రాజునొద్దకు తేబడుచున్నది. అక్కడ ఏడు సం॥లలో రాణీ రూపమువచ్చును. తండ్రి గనుక కుమారిరూపము. ఇది లేకపోతే తండ్రి నాకుమారీ అనడు. ఆ కుమార్తెకు తండ్రిరూపము లేకపోతే ఎవరిబిడ్డో! అంటాడుగాని, నా కుమారి అని అనడుగదా! ఆరాధనలో హెచ్చుపొందుట, అన్నీ ప్రార్థనలో హెచ్చుపొందుట ఇవన్నీ కుమారిరూపము. తండ్రి వచ్చుచున్నాడని లేదు. వరుడు వచ్చుచున్నాడని ఉన్నది గనుక పైనున్న అనుభవముల కలిగిన కుమారి వధువు అనుభవములోనికి రావలెను. పెద్దపిల్లవానికి చిన్నపిల్లను చేస్తే సరదాగా మాట్లాడతాడా? అలాగే సంఘమా! జాగ్రత్త! ఆయన వయసుల వచ్చిన వరుడు. దీనినిబట్టి వయసువచ్చిన సంఘమే వధువు సంఘము. వయసురాని సంఘము రక్షణ సంఘమని తెలియుచున్నది.

రాజ్యసంబంధముగా ప్రభువు వచ్చు కాలము యిదే. దానియేలు 2వ అధ్యాయములో నున్న అన్యరాజుల పరిపాలనా స్థితిపోయి దేవుని రాజ్యపాలన వచ్చును. ఈ విగ్రహమునంతటిని దంచివేసిన రాయి ప్రభువైన క్రీస్తు (1కొరింథి 1:4) గనుక ఆయన రాజ్యము ఈకాలమందే జరుగునని తెలియుచున్నది దీనినిబట్టి మన ప్రభువైన క్రీస్తు మన కాలమందే వచ్చునని తెలియుచున్నది (మార్కు 13:32,37)ను బట్టి చూడగా ప్రభువు ఇందు నాలుగు రజాములలో ఏదో ఒక రజామున వచ్చును. మూడు రజాముల కాలము అయిపోయినది. మనకాలము 4వ రజాముకాలము. ఇదే తెల్లవారురజాము కాలము అనగా నీతిసూర్యుడైన ప్రభువు వచ్చుకాలము దీనినిబట్టి ప్రభువు మనకాలమందే వచ్చునని తెలియుచున్నది. మత్తయి 13వ అధ్యాయములో ప్రభువు 7 ఉపమానములను తెలియజేసిరి. అందు 6 ఉపమానముల కాలము అయిపోయినది. మనమున్న కాలము 7వ ఉపమానమైన వల ఉపమానకాలము. ఈ సువార్త వల లోకమంతట వేయబడలనది. ప్రభువు వచ్చి వేయబడిన వలను లాగగా అందుపడిన మంచి చేపలను పరమునకు చేర్చును. మిగిలినవాటిని భూమిమీద పడవేయును. ఈ నెరవేర్పుకాలము మనకాలమే. ప్రకటన 2,3 అధ్యాయములలో 7 సంఘములను గూర్చి ఉన్నది. మొదటి శతాబ్ధము మొదలుకొని 19వ శతాబ్దమువరకు ఉన్న 6 సంఘకాలములు అయిపోయినవి. ఇప్పుడు మనమున్న కాలము లవొదికయ సంఘకాలము. ఈకాలమందు సిద్ధపడిన వారిని ప్రభువు పరలోక సింహాసనమునొద్దకు తీసికొనివెళ్ళును. దీనిని బట్టి చూచిన మనమున్న కాలమే ప్రభువుయొక్క రెండవరాక కాలమని తెలియుచున్నది. లోకములో జరుగుచున్న ఆయా గురుతులనుబట్టి చూడగా ప్రభువు రెండవమారు వచ్చుటకు

జరుగవలసిన గురుతులన్నియు అయిపోయినవి. అందుకే వధువు సంఘము ప్రభువు రాకకొరకు కనిపెట్టుచున్నది. రేపో,మాపో ప్రభువు వచ్చి వధువు సంఘమును పరమునకు తీసికొనివెళ్ళును. అందుకే సంఘము ఇట్లు పాడుకొనుచున్నది.

గురుతులను ప్రవచనములను – గుణియించు చున్నది
= సరిగ నున్నవి రెండుననుచు – మురియుచునే యున్నది
తరచు తరచుచున్నది – సరియె సరియనుచున్నది ॥వధువు॥

ఈ రీతిని తయారైన వధువు సంఘము తయారుకాని తన సహోదరియైన రక్షణ సంఘమునుగూర్చి వివాహకాలము వచ్చినప్పుడు మేము దాని విషయమై ఏమి చేయుదుమని పలుకుచున్నది.

"అది ప్రాకారమువంటిదాయెనా?
మేము దానిపైన వెండి గోపురమొకటి కట్టుదుము.
అది కవాటమువంటిదాయనా?
దేవదారు పలకతో దానికి అడ్డులను కట్టుదుము" ప॥గీ॥ 8:9.

ప్రార్థన:– ప్రియ ప్రభువా! వధువుగా సిద్ధపడని సామాన్య సంఘమును వధువుగా సిద్ధపరచుటకు ప్రాకారములవంటి అనేక అనుభవములను కలిగిన వధువు సంఘము పరమునకు ఎక్కి వెళ్ళుటకు సాధనమైన ప్రార్థనమెట్ల అనుభవమును అందు చివరిమెట్టయిన దైవసన్నిధి సహవాసభాగ్యము నేర్పి వధువుగా సిద్ధపడు స్థితిని చూపింతునని పలుకుచున్నది. ఇట్టి పనిని నీ ప్రియురాలైన వధువు సంఘము ద్వారా నేర్పించి మహిమపొందుమని వరుడైన క్రీస్తునామమున వేడుకొను చున్నాము తండ్రీ! ఆమేన్.

వధువు సంఘము సామాన్య సంఘమును ఉన్నతానుభవము లోనికి తెచ్చుటకై పలుకుచున్నది.

ప్రాకారము:– దావీదు పురమునకు కలిగిన కోట లేక ప్రాకారము (2సమూ. 5:7-9 1దిన. 11:5-7). 1) ఇశ్రాయేలీయులు కనాను దేశమును జయించక పూర్వమే ప్రాకారములుగల పట్టణములుండెను (సంఖ్యా 13:28 ద్వితీ 9:1). 2) యెరికో పట్టణమునకుగల ప్రాకారము (యెహోషువ 6:1). 3) సొలొమోను కట్టించిన ప్రాకారము (1రాజులు 3:1 9:15). (ఎ) వధువు సంఘముయొక్క నివాస పట్టణమైన నూతన యెరూషలేముయొక్క ప్రాకారము పండ్రెండు పునాదుల గలది (ప్రకటన 21:14). దేవుడు భూమికి నీటిపై పునాదివేసెను (కీర్తన 24:2). (బి) క్రీస్తుప్రభువు తన రక్తముమీద సంఘమునకు పునాదివేసెను. (అపో. 20:28 1పేతురు 1:19 ప్రక. 5:10). (సి) అపొస్తలుల రక్తముమీద పరలోక పట్టణ పునాదులు గలవు (ప్రక. 21:14). (డి) బైబిలు మిషను పునాది గాలిపై వేసెను. దేవుడు యం. దేవదాసు

అయ్యగారికి గాలిలో వ్రాసి చూపించెను. (ఇ) యోబు కుటుంబముచుట్టు దేవుడు వేసిన (కంచె) ప్రాకారము (యోబు 1:10) దేవుడు తన విశ్వాసూ చుట్టు కాపుదూ గూ ప్రాకారమునుంచువాడని తెలియుచున్నది.

క్రైస్తవ సంఘమునకు గూ ప్రాకారమూు:– 1) దైవగ్రంథములోని వేూవేూ వాగ్దానములే ఒక కంచె లేక ప్రాకారము 2) ప్రబూువుయొక్క రక్తమే ఒక ప్రాకారము. 3) నీవే స్వయముగా దైవ వాగ్దానమూుపై ఆనుకొని దీవెనకొరకై దిట్టముగ ప్రార్థించు ప్రార్థనలే ఒక ప్రాకారము. 4) పాటూు, ప్రార్థన, వాక్యపఠనము, సువార్త ప్రకటన, ఇచ్చు కానుకూు, చేయు సమర్పణ, లోటులేకుండ చేయు యీ ఆచారములే ఒక ప్రాకారము. 5) దినదినము ఘనూుగు బూక్తూుచేయు విజ్ఞాపనలే ఒక ప్రాకారము. 6) ఆత్మపూర్ణులైన కోట్లకొూది గూ సైన్యమూు దూతలే ఒక ప్రాకారము. వీరు నీకొరకు ఉంచబడూున కావలివారు. 7) బూూలోకములో శ్రమూుననుబూవించి, జయించి పరమునకు వెళ్ళి చేయు ప్రార్థనలే ఒక ప్రాకారము. 8) మానవ హృదయములో నిండాుయుండూ బోధూుచేయు పరిశుద్ధాత్ముడే ఒక ప్రాకారము. 9) దేవుడే నరుడై యెన్నో హింసూుపొంది ఎక్కడలేని మృతిచెంది, బ్రతికి పరమునకెక్కి తండ్రూ కుడూుపార్శ్వమందుండూ చేయు రక్షకుని చక్కని విజ్ఞాపనలే ఒక ప్రాకారము. 10) సృష్టికర్తయైన తండ్రూ విడువక చూపించు కృపయే ఒక ప్రాకారము (కీర్తన 8:5–9). 11) దేవుని పిల్లూు చేయు స్తుతులే ఒక ప్రాకారము. 12) దేవుని పిల్లూకు కూుగు శ్రమానుబూవమే ఒక ప్రాకారము. అనేక రకములైన ప్రాకారమూు గూదే వధూువు సంఘము. ఈ విధూములైన ప్రాకారమూు గలిగిన వధూువు సంఘమే లోకమునకు ఒక ప్రాకారము.

మేము దానిపైన వెండూుగోపురమొకటి కట్టుదుము:– పరమగీతము నందు అనేక గోపురమూును చూచుచున్నాము.

1) దావీదు కట్టించిన జయగోపురము:– యెహోవా యుద్ధమూును చేసి జయమును సంపాుదించి దేవరాజ్యమును చూపు సీయోను పురమును దానికాపుదూ కొరకై కోటను కట్టించెను. ఆ కోటపై జయమును చూపించు గోపురమును కట్టించెను (1సమూ. 5:7–9 2దిన. 11:5–7 ప॥గీ॥ 4:4).

2) విశ్వాస గోపురము:– ప్రబూువును, సంఘమును, ఒకటేయని చూపునది విశ్వాసమే. ఈ విశ్వాసము (హెబ్రీ. 11వ అధ్యాయము) నందు విశ్వాసవీరూ యొక్క విశ్వాసమును చూడగూుము అదే విశ్వాస గోపురము.

3) నిరీక్షణ గోపురము:– అబ్రాహాము బూూమిమీదనుండూ పరమందు కట్టుచున్న పూనాదూుగూ పట్టణము కొరకు ఎదురుచూచెను. ఈ రీతిని విశ్వాసూుందరు ఎదురుచూచిరి. ఇదే నిరీక్షణ గోపురము.

4) ప్రేమ గోపురము:– అనగా దంతగోపురము (పరమగీతము 7:4). ఈ

వచనముయొక్క భావము చూడగా ఇది తెలువైనది, గట్టిది, పరిశుద్ధమైనది, అరుదుగా దొరుకునదియునైయున్నది. విశ్వాసమను కందరము శిరస్సైయున్న ప్రభువును, శరీరమైయున్న సంఘమును కలుపునది విశ్వాసమని వ్రాసితిని. ఇక్కడ దంతము తెలువను చూపించు చున్నది, గనుక సంఘమునకు ప్రభువునకు గల సంబంధమును చూపించునది ప్రేమ. వధువు సంఘము ఇదివరకే పై గోపురములు నన్నిటిని నిర్మాణము చేసినట్లు తెలియుచున్నది. యీ గీతముయొక్క ముగింపునకు వచ్చుసరికి వెండిగోపురము నిర్మించుచున్నది.

5) వెండి గోపురము:- అనగా యిది పవిత్రమైనది. అది సహవాసము లేక సన్నిధి గోపురము. నేను పరిశుద్ధుడనైయున్నట్లు మీరును పరిశుద్ధులై యుండుడని వ్రాయబడినట్లు (లేవి. 11:44) మనమును పరిశుద్ధులము కావలెనంటే పరిశుద్ధుడైన ప్రభువుతో మనము సహవాసము చేయవలెను. మనసహవాసమైనతే తండ్రితోను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుతోను ఉన్నది (1యోహాను 1:3) ప్రభువుయొక్క దివ్యస్వరూపము, ఆయన దివ్యలక్షణములు, వరములు, దీవనలు, సమస్తము కావలెనంటే ఆయనతో సహవాసము కలిగియుండవలెను. **"దైవసన్నిధి సహవాసమనగా"- ప్రభువు మనకు కనబడుట మనము ప్రభువునకు కనబడుట, ప్రభువు మనతో మాట్లాడుట, మనము ప్రభువుతో మాట్లాడుట, ప్రభువు మనపై ప్రశ్నించుట మనము ప్రభువుపై ప్రశ్నించుట, ప్రభువు మనకు సమాధానము చెప్పుట మనము ప్రభువునకు సమాధానము చెప్పుట.** ప్రభువు మనలను యెక్కడికైన తీసికొని వెళ్ళును. మనము ప్రభువును యెక్కడికైన తీసికొని వెళ్ళగలము. ఇట్టి అనుభవములు గలదే దైవసన్నిధి. తుదకు యీ సహవాసమైతే హనోకును పరమునకు తీసికొని పోయినట్టు మనలను కూడ పరలోకపు యెరూషలేమునకు తీసుకొనిపోవును.

అది కవాటము వంటిదాయెనా?:- గోపురములకు లేని ద్వారము (తలుపు) యీ సహవాస గోపురమునకు కలదు. యాకోబు బెయేర్షెబా నుండి హారానుకు ప్రయాణముచేయు కాలములో దేవుడు రాత్రి కలలో కనబడి మాట్లాడెను. భూమినుండి ఆకాశము వరకు ఒక నిచ్చెన కనబడెను. ఆ నిచ్చెనపై దూతలు ఎక్కుచు, దిగుచు నుండిరి. పరమునుండి భూమిపైకి మార్గమైన ప్రభువు యాకోబునందు జన్మించునని దూతలు యెరిగినవారై యాకోబును, యాకోబునందు జన్మించనైయున్న దైవనక్షత్రమును చూడవచ్చిరి (సంఖ్యా 24:17) పరమునుండి భూమిపైకి ద్వారము తెరువబడినది. అందుకే యాకోబు దూతలు నిచ్చెనపై యెక్కుచు, దిగుచున్నట్టు చూచెను. దేవుడు నిచ్చెనపై చివరనిలిచి కనబడి మాటలాడెను. గనుక యాకోబు భయపడి యిది దేవుని మందిరమే. ఇది పరలోకపు గవిని అని పలికెను (ఆది. 28:10-17). ప్రభువు శరీరధారిగా వచ్చిన తరువాత రూపాంతర సమయమందు మోషే, ఏలియాలు పరమునుండి దిగివచ్చిరి (మత్తయి 17:1-3) (యోహాను 10:9) ఈ తలుపు పైనున్నవారు వచ్చుటకున్నది. ప్రభువు పరమునుండి భూమిపైకి వచ్చి,

చేయవలసిన పని పూర్తిచేసి పరమందు మీకు స్థలము సిద్ధపరచుటకు వెళ్లుచున్నాను. మరలవచ్చి నాయొద్ద నుండుటకు మిమ్మును తీసుకొని వెళ్ళుదునని చెప్పి శిష్యులు చూచుచుండగా పరమునకు వెళ్ళెను (యోహాను 14:3 కార్య. 1:9-11). ప్రభువు పరమునకు వెళ్ళిన సమయమప్పుడు పరమునుండి యిద్దరు మనుష్యులు వచ్చి కనబడి మాట్లాడిరి (అపో.కార్య. 1:10,11). అపోస్తులుడైన పౌలు మూడవ ఆకాశమైన పరదైసునకు వెళ్ళిన ద్వారము (2కొరింథి. 12:1-4) యోహానును ప్రభువు పరమునకు ఎక్కి రమ్మని పిలువగ పరమందు తలుపు తెరువబడెను. యోహాను ఆత్మవశమై పరమునకు వెళ్ళెను. దీనినిబట్టి చూడగా పరమందున్నవారు భూమిపైకి వచ్చుటకును ద్వారము తెరువబడియున్నది. ఈ ద్వారముగుండానే పెండ్లికుమార్తెను తీసికొనివెళ్ళి సింహాసనమువద్ద ప్రభువు ఉంచును. పెండ్లికుమార్తెను చూచుటకై యిక్కడికి ఎక్కి రమ్మని యోహానును పిలిచెను (ప్రక. 4:1). ఈ తలుపే పెండ్లికుమార్తె సంఘముకొరకు నిర్ణయింపబడినది. ఈ వచనములోనున్న వెండిగోపురమనబడిన సన్నిధి గోపురమునకు గల కవాటము యిదే.

దేవదారు మ్రానుతో దానికి అడ్డలను కట్టుదుము:- దేవదారు మ్రాను పర్వతములపై బలముగను, నునుపుగను, పొడవుగను పెరుగును. మంచుతో కప్పబడి తెల్లగానుండును. పుచ్చుకాని మ్రాను. సొలోమోను యీ మ్రానుతో దేవాలయమును కట్టెను. ఈ మ్రానునుగూర్చి పరమగీతములో సొలోమోను అనేక సందర్భములలో వాడెను ప॥గీ॥ 5:15 నందు పెండ్లికుమార్తె ప్రభువు వైఖరిని గూర్చి మాటలాడెను అది దేవదారు మ్రానంత ప్రసిద్ధమని పలికెను. గనుక యీ మ్రాను ప్రసిద్ధమైనది. ఈ ప్రసిద్ధమైన మ్రానుతోనే పెండ్లికుమార్తె యీ గోపురమునకుగల కవాటమునకు అడ్డలను కట్టుచున్నది. అనగా ప్రియుని యొద్దకు హాయిగా, ఘనముగా ఆనందముగా ఎక్కివెళ్ళవలెనంటే యీ అడ్డలను కట్టవలెను. అనగా యాకోబునకు కనబడిన నిచ్చెనకు మెట్లుండి దూతలు ఎక్కుచు, దిగుచున్నట్లు చూచెను. అట్లే యీ కవాటమునకు కూడ మెట్లు కావలెను. పైవారు క్రిందికి వచ్చుటకును, క్రిందివారు పైకి వెళ్ళుటకును ఈ కవాటమునకు అడ్డలను కట్టవలెను. అనగా మెట్లను ఏర్పరచవలెను. అందుకనే భూమిపైనున్న పెండ్లికుమార్తె ప్రియునియొద్దకు వెళ్ళుటకు అంతరంగ అనుభవములో పైకి పెరుగుటకును, యిహమందుండగనే పరమందున్న ప్రియునియొద్దకు వెళ్ళి వచ్చుటకు యీ వెండిగోపురమును నిర్ణయించుకొనవలెను. దానికి ఒక కవాటముండవలెను. ఆ ద్వారముగుండ వెళ్ళుటకు మెట్లు నిర్మించుకొనవలెను. గనుక యీ యనుభవమునంతటిని యెరిగి దైవజనుడైన ఫా॥ యం. దేవదాసు అయ్యగారు దైవసన్నిధి అను గోపురమును నిర్ణయించి, దానిద్వారము గుండా ఎక్కివెళ్లుటకు మెట్లు అవసరమని ఎరిగి ప్రభువుద్వారా ప్రార్థనమెట్లను నిర్ణయించిరి. ఇందు మొదటినుండి చివరివరకు చూచిన యాకోబునకు కనబడిన నిచ్చెనపై దేవుడు నిలిచి

మాట్లాడునట్లు (ఆది. 28:13) ప్రియుడు ప్రియురాలితో మాట్లాడుటకు మెట్లపైన చివరిమెట్టు సహవాసపు మెట్లు ఉన్నది. ఈ ప్రార్ధనమెట్లు గొప్ప అంతస్థును, అనుభావములోనికి తేగులవు.

ప్రార్ధన మెట్లు:– 1) మానవ సహకారులారా! మీరు ఏకాంత స్థలముచేరి దేవుడు మీయెదుట నున్నాడని అనుకొని ఆయనకు నమస్కారము చేయుడు, ఇది మొదటి మెట్టు. 2) దేవుని యెదుట మీ పాపములు ఒప్పుకొనండు దేవా! నా పాపములు క్షమించండు. నాకు తెలిసిన యే పొరపాటులోను పడకుండ నన్ను కాపాడుము అని ప్రార్ధించండు, ఇది రెండవమెట్టు. 3) దేవా! నా శక్తికొలది చెడుగును విసర్జింతును. నా తలంపులోగాని, చూపులోగాని, వినుటలోగాని, మాటలోగాని, ప్రయత్నములోగాని, క్రియలోగాని, ఏ దుర్బుద్ధి చేరకుండా జాగ్రత్తగా నుందును అని దేవునియెదుట చెప్పుకొనండు ఇది మూడవమెట్టు. 4) దేవా! నా శరీరమును, నా ప్రాణమును, నా ఆత్మను, నా జ్ఞానమును, నా మనసాక్షిని, నా యింటిని, నాకు కలిగిన సమస్తమును కాపుదల నిమిత్తమై నీ వశము చేయుచున్నాను అని దేవునియెదుట చెప్పుకొనండు ఇది నాలుగవ మెట్టు. 5) సృష్టికర్తవైన దేవా! నీవు ఆది, అంతము లేనివాడవు అంతగొప్ప దేవుడవు, అయినప్పటికిని, నీవు మాతండ్రివి. మా ప్రార్ధనలు విందువు గనుక వందనములు. నీవు జీవము గలవాడవు, ప్రేమగలవాడవు, న్యాయము గలవాడవు, శక్తిగలవాడవు, పాపములేని పరిశుద్ధత గలవాడవు, నీవు అంతటనున్నవాడవు నా దగ్గరకూడా నున్నావు గనుక నీకు వందనములు. నీలోనున్న యీ మంచిగుణమును మాలోకూడ పెట్టినావు. వందనములు అని దేవునియెదుట అనవలెను. ఇది ఐదవ మెట్టు. 6) దేవా! తండ్రీ! నాకు కలిగిన యెన్నో కష్టములు తీసివేసినావు గనుక వందనములు నిన్ను ప్రార్ధించిననూ, ప్రార్ధించకపోయిననూ నన్ను కాపాడునావు గనుక వందనములు అని దేవుని యెదుట చెప్పుకొనుము ఇది ఆరవమెట్టు. 7) దేవా! ప్రభువా! నేను నిన్ను కోరినను, కోరకపోయినను అనేక మేళ్ళు చేసినావు గనుక వందనములు. కష్టములు తొలగించుట మాత్రమేగాక ఉపకారములు కూడ చేసినావు గనుక వందనములు అని దేవునియెదుట చెప్పుకొనండు అది ఏడవమెట్టు. 8) దయగల తండ్రీ! నాకు యేది అవసరమో అది దయచేయుము. పోషణ, ఆరోగ్యము దయచేయండు అని ప్రార్ధించండు. ఇది ఎనిమిదవ మెట్టు. 9) దేవా! నీవే మా తండ్రివి, మా పోషకుడవు, మా వైద్యుడవు. మాకు విద్యాబుద్ధులు నేర్పు దేవుడవు, మేము ఎల్లప్పుడు నీయందు భక్తి నిలుపగల శక్తిని అనుగ్రహింపుము. సమస్తమును అనుగ్రహింపగల సమర్ధుడవు. మమ్మును మాత్రమేగాక నీవు కలుగజేసిన సమస్తమును దీవించుము. మనుష్యులందరిని రక్షించుము. నిన్ను నమ్మిన వారినందరిని మోక్షములోనికి చేర్చుకొనుము. నమ్మనివారికి జ్ఞానము నేర్పించుము. నమ్మిక కలిగించుము వారినికూడ మోక్షములోనికి చేర్చుకొనుము అని ప్రార్ధించవలెను ఇది తొమ్మదవ మెట్టు. 10) దేవా! నాకు మనుష్య రూపముతో దర్శనములోగాని,

స్వప్నములోగాని కనబడుము, నాతో మాట్లాడుము. నేను నిన్ను ఏమైన అడుగిన యెడల జవాబుచెప్పుము అని ప్రార్థించండి. ఇది పదియవ మెట్టు. 11) ఇప్పుడేమియు మాట్లాడకుండ నిశ్శబ్దముగానుండి దేవుడు మీకేమి చెప్పునో వినుటకై కనిపెట్టండి. అప్పుడాయన మీకు నిశ్చయముగా కనబడి మాట్లాడును. ఇది పదునొకండవ మెట్టు. 12) సహవాసపు మెట్టు ప్రభువు నొద్దనే మౌనముగా నుండుట. అప్పుడు మీకు ప్రభువు రూపము కలుగును ఇది పండ్రెండవ మెట్టు.

"నేను ప్రాకారమువంటిదాననైతిని
నా కుచములు దుర్గములాయెను
అందువలన అతని దృష్టికి
నేను క్షేమము నొందదగిన దాననైతిని". ప॥గీ॥ 8:10.

ప్రార్థన:- సంఘమునకు ప్రాకారమైయున్న ప్రభువా! నీ సంఘము అనేక విధములైన ప్రాకారమువంటి స్థితులను గలిగి, శరీర, ఆత్మీయ జీవితములను పోషించుటలో దుర్గములకు పోల్చదగిన స్థితి గలిగిన దానినిగాను, నీదృష్టికి క్షేమమునొందదగిన దానినిగాను, నన్ను చేసిన నీకు వందనములు చేయుచున్నాము. ఈ మా స్తుతులను అంగీకరించుమని త్వరగా రానైయున్న యేసుక్రీస్తు నామమున వేడుకొను చున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమునందు ప్రియురాలు తనకు కలిగిన స్థితినిబట్టి తాను ప్రియునిదృష్టికి క్షేమకరమైన విలువగలదాయెను.

నేను ప్రాకారమువంటి దాననైతిని:- అనేక ప్రాకారములుగల స్థితినిబట్టి నేను ప్రాకారమువంటి దానినైతినని పలుకుచున్నది. అనగా 1) అంధకార క్రియలను విసర్జించి, తేజస్సంబంధమైన యుద్ధోపకరణములను ధరించుకొనినందున ప్రాకారమువంటిదైనది.

2) దేవుని బలమువలనను, కుడియెడమల నీతిఆయుధములు కలిగినందువలన ప్రాకారము వంటిదైనది (2కొరింథి. 6:7). 3) మా యుద్ధోపకరణములు శరీర సంబంధమైనవి కావుగాని దేవునియెదుట దుర్గములను పడద్రోయ జాలినంత బలముగలవై యున్నవి (2కొరింథి. 10:4). శత్రువుయొక్క దుర్గములను పడద్రోయగలిగిన బలముగలిగి యున్నందున ప్రాకారమువంటిదాయెను 4) సత్యమనుదట్టి, నీతియను మైమరుపు, సిద్ధమనస్సను జోడు, విశ్వాసడాలు, రక్షణ శిరస్త్రాణము, ఆత్మఖడ్గము కలిగియున్నందున ప్రాకారమువంటిదాయెను (ఎఫెసీ. 6:13-17). 5) విశ్వాస ప్రేమలను మైమరువును, రక్షణ నిరీక్షణయను శిరస్త్రాణమును కలిగినందున ప్రాకారము వంటిదాయెను (1థెస్స. 5:8). 6) నిన్ను యీ ప్రజలకు పడగొట్టజాలని యిత్తడి ప్రాకారముగా నేను నియమించెదను...యుద్ధము

చేయుదురుగాని జయింపకపోదురు (యిర్మీయా 15:20) ప్రియుడు ప్రియురాలిని యిట్లు ప్రాకారముగా నియమించెను గనుక ప్రాకారమువంటిదాయెను.

నా కుచములు దుర్గములాయెను:- కుచములు అనగా బిడ్డలకు ఆహారముండుచోటు ప॥గీ॥ 7:3 7:7 7:8 ఆయారీతులుగా వ్రాయబడి యున్నది. ఇక్కడ దుర్గములకు పోల్చబడియున్నది అనగా వధువు సంఘము సమృద్ధియైన ఆహారముగల ప్రాకారముగా కనబడుచున్నది. క్రైస్తవ సంఘములో విశ్వాసికి రెండువిధములైన ఆహారమున్నట్టు తెలియుచున్నది. 1) బాహ్యపురుషునికి అవసరమైన ఆహారము 2) అంతరంగ పురుషునికి అవసరమైన ఆహారము. అనగా బాహ్యపురుషునికి అవసరమైన అన్నవస్త్రాదులు, ఆశ్రయస్థానములు, విద్య, నాగరికత, వివిధవృత్తులు, వైద్యము నేర్పి, యిహలోక జీవితమునకు అవసరమైన యేర్పాట్లన్నియు క్రైస్తవ సంఘమే ఏర్పాటుచేసెను. ప్రభువైన క్రీస్తులోకమునకు నరావతారిగా వచ్చి మానవులకు శరీరాత్మీయ సంబంధమైన మేళ్లన్నో చేసి దేవుడనని ఋజువు చేసికొన్నట్లు ఆయనను ఆశ్రయించిన క్రైస్తవసంఘము కూడా శరీరాత్మీయ సంబంధమైన కార్యములు చేయుటలో లోకములో ప్రసిద్ధికెక్కెను. గనుకనే లోకములో సర్వజనులకు ఉపకారము చేయుటలో క్రైస్తవసంఘమును మించిన సంస్థలులేవు.

సంఖ్యకు యెక్కువ సొగుటకెక్కువ - వివరాలకెక్కువ ఎవరిమతము
రచనకు యెక్కువ రాజ్యాలకెక్కువ - కవచమునకెక్కువ ఎవరిమతము
విద్యకు యెక్కువ వైద్యానికెక్కువ - నవశుచికెక్కువ ఎవరిమతము
చేతిపనికి ఎక్కువ సేవకెక్కువ - అవనిలో ఎక్కువ ఎవరిమతము
సర్వకులములవారును - సర్వదేశ
వాసులును సర్వభాషల - వారును
సర్వకాలములవారు - సర్వమతాలవారు
చివరకున్ జేరు - క్రైస్తత్వ మెవరిమతము

అంతరంగ పురుషునికైన ఆహారము దైవగ్రంథములోని దేవవాక్కులే శరీరాత్మయ పోషణకొరకు ఉన్న ఆహారము. దేవనరుడైన క్రీస్తు ప్రభువే శరీరాత్మీయ జీవితములకు పోషకుడు.

యోసేపు సహోదరులచేత బానిసగా అమ్మివేయబడినను, ఐగుప్తు దేశములో బానిసగానున్నను దేవుని ఆత్మగలిగిన యోసేపు వంటి వానిని కనుకొనగలమా? (ఆది. 41:38) అని పేరొందెను. ఐగుప్తు దేశమునకు కలుగబోవు 7 సం॥రముల కరువును కనబరచే కలభావమును రాజుగారికి తెలియజేసి ఆ కరువుకాలములో గొప్ప పోషకుడుగా నుండుటకు యోసేపుతగినవాడని రాజువలన నిర్ణయింబడెను. ఈ యోసేపే కరువుకాలమంతటికి అన్ని దేశములకు ఆహారమును సమకూర్చి అనేక ధాన్యపుకొట్లు కట్టించెను. కరువుకాలమంతయు ఆహారమును అందరికి సమృద్ధిగా

పంచియిచ్చెను. తుదకు దేవుని ఏర్పాటు జనమైన ఇశ్రాయేలీయులకు ఆహారమును యిచ్చి కాపాడెను. ఈ ఏర్పాటు జనాంగమును కరువుకాలమునుండా రక్షించుటకే యోసేపు ఐగుప్తుదేశమునకు అమ్మివేయబడెను. సహోదరులలోనున్న ఆత్మీయమైన కీడును పరిహారముచేసి ఏర్పాటు సంతతియైన ఇశ్రాయేలీయులను వృద్ధిచేయుటకు కారకుడాయెను. అట్లే ప్రభువైన క్రీస్తు పరమునుండా ఈలోకములోనికి దిగివచ్చి లువిధాములైన మహా శ్రమలనుభవించి మరణమై మరల బ్రతికి మానవులయొక్క ఆత్మీయజీవితములకు చేయవలసిన పనులన్నియుచేసి శరీర ఆత్మీయ జీవితములకు కావలసిన ఆహారములను యెన్నో ఏర్పరచి ఆయనను ఆశ్రయించిన సంఘమునకు అధికారమునిచ్చి యీ రెండువేల సం॥లు పోషించెను. ఆయా కాలములలో సంఘాధికారులు సంఘమును పోషించి ఆయత్తము చేయుచుండారి. నేటి రెండవరాక కాలమందు దైవజనుడైన దేవదాసు అయ్యగారికి బైబిలుమిషనును బయలుపరచి దైవసన్నిధి ఏర్పరచి రెండవ రాకడకొరకు వధువు సంఘముగా సిద్ధపరచుటకై యీయనను ఏర్పరచిరి. ఈయనకు సిలువసొమ్ము, నిరుకురాబడా, లేకపోయినను, ప్రభువుపై ఆనుకొని విశ్వాస జీవితమునందు యీ మిషనును నడిపించుచు, యే దేశమందు యేకాలమందులేని ఉన్నతమైన బోధలు అందుకొని యీ మిషనులోని వారికి అందించిరి. ఈ బోధలన్నిటిని పరికించి చూచిన బైబిలుమిషనును యివి ఎన్నో దుర్గములుగానున్నవి. యోసేపు ఐగుప్తు దేశములో ధాన్యపుకొట్లను కట్టించినట్లు బైబిలుమిషను జనకుడైన దేవదాసు అయ్యగారుకూడా యెన్నో ఆత్మీయమైన బోధలు వధువు సంఘముకొరకు సంపాదించిరి.

లెక్కకుమించిన – వ్యాఖ్యాన పత్రిక – లిక్కడనే లేచును తెలుసునా
– అక్కరమాలిన అన్ని ప్రశ్నలకును–యిక్కడనే సొద్దు తెలుసునా
గ్రక్కున నెమ్మదితెలుసునా – జ్ఞానమునకు వృద్ధి తెలుసునా
॥క్రైస్తవసంఘమా॥

ఆదికాలమునుండా ఏర్పాటు సంతతి ఆత్మీయ జీవితవృద్ధి కొరకు దైవ ధ్యానపరులైన భక్తులు దేవునితో సహవాసముచేసి ఎన్నో మహిమగల విషయములను సంపాదించి సంఘమును సిద్ధపరచిరి. ఈలాగు సిద్ధపరచిన భక్తులెందరో నేటివరకు కలరు. శ్రమనొంది ఆ శ్రమలో వారి సహవాసమును చూసి సంపాదించిన అనుభవములెన్నో గలవు. ఏ భక్తుడైన శ్రమనొందకుండ దేవుని వద్దనుండా గొప్ప అనుభవమును సంపాదించలేరు. అందుకే దైవజనుడైన దేవదాసు అయ్యగారు తన జీవితములో అనేక శ్రమలను అనుభవించి పెండ్లికుమార్తెను సిద్ధముచేయుటకుగాను యెన్నో అనుభవములను సంపాదించిరి. ఈ భక్తులయొక్క శ్రమానుభవమువల్ల కలిగిన బోధలే పెండ్లికుమార్తెకు దుర్గములైనవి. గనుకనే పెండ్లికుమార్తె నాకాహారమున్న కుచములే దుర్గములైయున్నవి అని పలుకుచున్నది.

విశ్వాసులకు హింసవలన అధికభాగము (మత్తయి 5:11) అగ్నివంటి మహాశ్రమవలన క్రీస్తు మహిమ కనబడును (1పేతురు 4:12) ఇక్కడ చోడుగింజంత శ్రమకు పరమందు కొండంత మహిమ (రోమా 8:18 1పేతురు 5:6,7) మోయిచేసి బాధపడునప్పుడు అది దేవునికి ఇష్టమైనది (1పేతురు 2:18–20) శ్రమకు బెదరకుండ ఉండువారికి రక్షణ, శ్రమపెట్టువారికి శిక్ష, క్రీస్తునందు విశ్వాసముంచుట మాత్రమేకాక ఆయన పక్షమున శ్రమపడుటయు ఆయన పక్షముగ అనుగ్రహింపబడెను. (ఫిలిప్పీ 1:28–30) చులకనయై శ్రమ ఎక్కువైన మహిమను సమకూర్చును (2కొరింథి. 4:18) సంఘమునుబట్టి కాపరికి కలిగిన శ్రమవలన సంఘమునకు మహిమకరము (2తిమోతి 3:12) సంఘమునకు శ్రమలేనిదే అనుభవములేదు, బహుమానములేదు గనుక ***పెండ్లికుమార్తె అంతస్తుగల వారికి శ్రమలు మెండుగానుండును.*** భూలోకపు పెండ్లికుమార్తెకు పెండ్లిరూపము రావలెనంటే పెండ్లికుమార్తెకు నగలు బాగుగానుండవలెను. అట్లే పరలోకపు పెండ్లికుమార్తెకు పెండ్లిరూపము రావలెనంటే శ్రమలు హెచ్చుగానుండవలెను. ఈ శ్రమానుభవమే సంఘమునకు గొప్ప ఆహారము. అందుకే దైవజనుడైన దేవదాసు అయ్యగారు శ్రమలే సంపదలు, శ్రమలే యిహమందు బంధువులు, శ్రమల వలన సకల స్వనీతి అంతరించును శ్రమ భక్తునికి ఆశ్రమము. శ్రమలే ఉపకారములు, శ్రమలే హారములు, శ్రమలే ఆత్మకు శృంగారమునిచ్చును. శ్రమానుభవముగల భక్తునికి శ్రమ ఆనందకరమైనది, అద్భుతకరమైనది, ఆశ్చర్యకరమైనది, ఉపయోగకరమైనది అని అనుభవముగల ఆత్మజ్ఞానియైన భక్తునికి అర్ధమగునుగాని ఇతరులకు అది తెలియదు. అందుకే శ్రమానుభవముగల యీ భక్తుడు నేను ఈ శ్రమ కొలిమిని ఖాళీచేసి వెళ్లుచున్నాను. బైబిలు మిషనులోనికి వచ్చిన మీరు ఈ కొలిమిలోనికి రావలెనని చెప్పిరి. ఇది కొలిమివలె కనబడును గాని యిది గొప్ప కలిమి. షద్రకు, మేషాకు, అబెద్నెగోలు అగ్నిగుండములో వేయబడినందున ఆ అగ్నిగుండము తాము సేవించుచున్న తన దేవుని రాజు మొదలుకొని కూలివాని వరకు కనబరచగలిగిరి (దానియేలు 3:23–26). ఈ వధువు సంఘము శ్రమలవలన సంపాదించుకొను శ్రమానుభవమే గొప్ప ఆహారము. యీ ఆహారము కలిగి ఉన్న వధువు సంఘము ఆహారమున్న స్థానమైన కుచములు దుర్గములాయెనని పలుకుచున్నది. అందువలన అతని దృష్టికి నేను క్షేమము నొందదగిన దానినైతినని అనుచున్నది.

వధువు సంఘము ప్రాకారమువంటిదైనందున అనగా సంఘమునకు కాపుదలగలదైనందున ఎంతమంది శత్రువులు ఎన్ని శ్రమలు కలిగించినను కదలక స్థిరముగా నున్నందునను, ప్రియుని దృష్టికి క్షేమము నొందదగినదాయెను. యోసేపునకు అనేక శ్రమలు, శోధనలు కలిగినను, సమస్తమును జయించి స్థిరముగాను, పరిశుద్ధముగాను ఉన్నందువలన దేవుని ఆత్మ యోసేపును విడువలేదు. అందువలననే యెవరు చెప్పలేని ఫరోయొక్క కల భావమును చెప్పినందున యోసేపు

ఫరో దృష్టికి క్షేమము నొందదగిన వాడైనందున ఫరో రాజు యోసేపును తన రాజ్యముపై యువరాజుగా నియమించెను. అట్లే వధువు సంఘము సకల శోధనలను, శ్రమలను జయించి వాటిని తెలియజేయుటకు ప్రియునియొక్క దృష్టికి క్షేమము నొందదగినదాయెను. యోసేపు కరువుకాలమందు సర్వజనులకు ఆహారము సమకూర్చి అనేక ధాన్యపుకొట్లను కట్టించి 7 సం।।లు కరువుకాలమంతయు కరువులేకుండ ధాన్యమును సమకూర్చినందున బానిసపిల్లవాడైన యోసేపు రాజైన ఫరో దృష్టికి క్షేమము నొందదగినవాడాయెను. అట్లే వధువు సంఘము అనేక హింసలుపొంది జయించుచు, ప్రియునియొద్దనుండాలు మర్మమైన సంగతులను సంపాదించి యోసేపు కొట్లుకట్టి ధాన్యము నిలువచేసినట్లు, అనేక మర్మమైన సంగతులను వధువు సంఘము ప్రియునియొద్ద దైవసన్నిధిలో సమకూర్చుకొని నిలువచేసినందున ప్రియునిదృష్టికి క్షేమము నొందదగినదాయెను. ఫరో రాజుగారి రాజభవనములో నున్నట్లు ప్రియురాలైన వధువు కూడ ప్రియుని భవనమైన నూతన యెరూషలేములో నివసించుటకుగాను క్షేమము నొందదగినదాయెను. యోసేపు ఐగుప్తునేలుటకు ఫరోయొక్క దృష్టికి క్షేమము నొందినట్లు వధువు ప్రియుడైన వరుడు రాజుగా భూమిపై వెయ్యి సం।।లు పాలన చేయుటకు ఆయనతో భూమిమీదికి వచ్చి వెయ్యి సం।।లు ప్రియునితో పరిపాలనచేయుటకు క్షేమము నొందినదాయెను.

"బయలు హామోనునందు సొలొమోనుకొక ద్రాక్షావనము కలదు

అతడు దానిని కాపులకిచ్చెను దాని ఫలములకు

వచ్చుబడిగా ఒక్కొక్కడు వేయి రూపాయిలు తేవలెను" ప॥గీ॥8:11.

ప్రార్థన:- సృష్టికర్తవైన ప్రభువా! ఈలోకములో ద్రాక్షతోటకు పోల్చబడిన క్రైస్తవసంఘము నీకు కలదు. ఆ నీ సంఘమును కాయుటకు ఆరువేల సంవత్సరముల నుండి కాపరులను ఏర్పరచియున్నావు. భూలోకమును శుద్ధిచేయుటకు ఆ కాపరులకు శక్తి చాలనందున నరావతారిగా నీవు భూలోకమునకు వచ్చి నీ రక్తమునిచ్చి సంఘమును శుద్ధిచేసి తిరిగి కాపరులకు ఒప్పగించియున్నావు. గనుక ఆ కాపరులైన వారు దాని ఫలమునకు వచ్చుబడిగా రేపు వెయ్యి సం।।లు ఆ సంఘమును నీకు అప్పగించెదరు. గనుక ఆ నీ ఫలమైయున్న వధువును అంగీకరించుమని వరుడును, ద్రాక్షవల్లియునైన క్రీస్తునామమున వేడుకొను చున్నాము తండ్రీ! ఆమేన్.

సొలోమోను తన ద్రాక్షతోటను కాపులకు గుత్తకు యిచ్చినందున ఒక్కొక్కడు వెయ్యిరూపాయిల చొప్పున సొలొమోనునకీయవలెను.

బయలు హామోనునందు:- బయలు హామోను అనగా సమూహమునకు ప్రభువు. సొలొమోనుకు గల తోటలలో నొకటి ఈ స్థలమునందు గలదు. బయలుహామోను - లోకము ద్రాక్షతోట - క్రైస్తవ సంఘము సొలొమోను - ప్రభువు.

దేవుడు సర్వసృష్టినిచేసి ఆదిలో బాహ్యలోకములో ఒక తోటనువేసి దానికి "ఏదెను" అని పేరుపెట్టెను. ఏదెను అనగా ఉల్లాసము అని అర్ధము. దేవుడు ఆదాము, హవ్వాను ఆ తోటకు ఏలికలుగా నుంచెను. పాప ప్రవేశము తరువాత దేవుడు యీ ఆది దంపతులను ఏదెనను తోటనుండి వెలుపలికి పంపివేసెను. దేవునికి, నరులకు సహవాసపుతోట ఇదే. కొందరు దీనిని పరదైసు అని పలికిరి. జనాంగములు పెరుగగా దేవుడు అబ్రాహామును పిలిచి, దీవించి, విస్తరింపజేసెను. వీరు ఐగుప్తు దేశములోని చెరనుండి వాగ్ధాన దేశమైయున్న కనాను దేశమునకు చేరిరి. వీరిని దేవుడు విస్తరింపజేసి ద్రాక్షవనముగా పెంచి దీని తీగెలు కొండలపైకి, నదులపైకి సముద్రము వరకు వ్యాపించునట్లు చేసెను (కీర్తన 80) యెషయా కాలము నాటికి యీ ద్రాక్షవనము కారు ద్రాక్షలు కాసెనని వ్రాసెను (యెషయా 5:2).

యెషయా కాలమునాటికి యీ ద్రాక్షవనము మొద్దాయెను. ప్రభువు కాలము యీ ద్రాక్షవనము ఆత్మీయమైన ఫలములు పోయి ఆచారములనే ఆకులు విస్తారముగా పెరిగినది. జీవమైయున్న ప్రభువు వచ్చి చూడగా ఫలములు లేవుగాని వట్టి ఆచారములు మాత్రము ఉన్నవి. ఆచారములలో నొకటి విశ్రాంతి దినాచారము. విశ్రాంతి దినమందు ప్రభువు ఊచచెయ్యి గలవానిని బాగుచేయుచుండగా విశ్రాంతి దినమున స్వస్థపరచుట న్యాయమా? అని అడిగిరి. అందుకు ప్రభువు మీలో యే మనుష్యునికైనను ఒక గొర్రెయుండి అది విశ్రాంతి దినమున గుంటలో పడిన యెడల దానిని బయటకు తీయడా? గొర్రెకంటే మనుష్యుడెంతో శ్రేష్టుడు. కాబట్టి విశ్రాంతిదినమున మేలుచేయుట ధర్మమే అని చెప్పి ఆ మనుష్యుని చేతిని బాగుచేసెను. అంతట పరిసయ్యులు యేసును ఏలాగు సంహరింతుమా! అని ఆయనకు విరోధముగా ఆలోచన చేసిరి (మత్తయి 12:4-9). యాజకులు దేవాలయములో విశ్రాంతి దినమును ఉల్లంఘించియు, నిర్దోషులైయున్నారని ధర్మశాస్త్రమునందు చదువలేదా? దేవాలయముకంటే గొప్పవాడైన ప్రభువు యిక్కడ ఉన్నాడు (మత్తయి 12:4-6). మనుష్యకుమారుడు విశ్రాంతి దినమునకు ప్రభువైయున్నాడు (మత్తయి 12:8). మరియు ప్రభువు ఇట్లనెను. విశ్రాంతిదినము మనుష్యుల కొరకు నియమింపబడెను గాని మనుష్యులు విశ్రాంతి దినము కొరకు నియమింపబడలేదు (మార్కు 2:27). గనుక ఆత్మీయత సంఘమునుండి పోయినందున ఆచారము జీవమైయున్న ప్రభువును చంపుటకు కారణమాయెను.

ప్రభువు- ఇంటి యజమానుడు ఒకడు ద్రాక్షతోట నాటించి కాపులకు దానిని గుత్తకిచ్చి దేశాంతరము పోయెను. పండ్లకాలము సమీపించినపుడు పండ్లలో తన భాగమును తీసికొని వచ్చుటకు ఆ కాపులయొద్దకు తన దాసులను పంపగా వారు కొందరిని కొట్టిరి, కొందరిని చంపిరి. తుదకు నా కుమారుని సన్మానించెదరనుకొని వారియొద్దకు తన కుమారుని పంపెను. ఇతడు వారసుడు గనుక ఇతనిని చంపిన స్వాస్థ్యము మనదగునని ద్రాక్షతోట వెలుపల అతని పడవేసి

చంపిరి. కాబట్టి ఆ ద్రాక్షతోట యజమాని వచ్చినప్పుడు ఆ కాపులనేమి చేయుననెను. అందుకు వారు ఆ దుర్మార్గులను కఠినముగా సంహరించి వాటివాటి కాలమందు తనకు పండ్లను చెల్లించునట్టి ఇతర కాపులకు ఆ ద్రాక్షతోటను గుత్తకిచ్చునని ఆయనతో చెప్పిరి (మత్తయి 21:33-41).

దేవుడు ఈ ద్రాక్షతోటను యూదులకు గుత్తకిచ్చెను ఫలములను పొందుటకు పంపబడిన దాసులను వారు కొట్టిచంపిరి. తన ప్రియకుమారుడైన క్రీస్తుప్రభువునే పంపినప్పుడు, కుమారుని తోట వెలుపల (యెరూషలేము వెలుపల) సిలువవేసి చంపివేసిరి. ఫలములు యజమానునికి అప్పగింపలేదు. తన కుమారునికూడ చంపివేసిరి. గనుక తండ్రియైన దేవుడు ఈ తోటను యూదులయొద్దనుండి తీసివేసి అన్యజనులలో నుండి వచ్చిన క్రైస్తవులైన పనివారలకు అప్పగించెను. యూదులు తనవారినే గాని మరి యితరులనెవ్వరిని యీ తోటలో ప్రవేశింపనీయలేదు. క్రైస్తవ సంఘమనే యీ తోటలో సమస్తమైన వారికి అనగా అన్ని జనాంగముల వారికి స్థానమిచ్చిరి. క్రీస్తు అను ద్రాక్షవల్లినుండి వచ్చిన తీగలే ఈ ద్రాక్షతోటై యున్నారు. ఈ ద్రాక్షతోట ప్రబలి అన్ని లోకములకు వ్యాపించినది (ఫిలిప్పీ2:9-11). ప్రబలిన ఈ ద్రాక్ష వనముకూడ చిన్న ఆవగింజను పోలిన విత్తనమైనట్లున్నను కూర మొక్కలన్నిటిలో పెద్దదై ఆకాశపక్షులు వచ్చి దాని కొమ్మలయందు నివసించునంతటి చెట్టాయెను (మత్తయి 13:31, 32). ***ఈ చెట్టుయొక్క పెద్దపెద్ద కొమ్మలను శాఖలలో లౌకికమను పక్షులు చేరినందున తోటయొక్క ఆత్మీయ ఫలములు తగ్గిపోయినవి.*** అయినను చిన్న చిన్న కొమ్మలను శాఖలలో లౌకికమునకు స్థానము లేనందున విస్తారమైన ఫలములు ఫలించుచున్నది. చెట్టుయొక్క పెద్ద పెద్ద కొమ్మలకు కాయలు కాయవు గాని చిన్న చిన్న కొమ్మలకే అనగా రెమ్మలకే ఫలములు కలుగును. ఈ తోట యజమానియైన తండ్రి ఈ తోట ఫలములను ప్రోగు చేయుటకు తన ప్రియ కుమారుడైన క్రీస్తుప్రభువును రేపు మధ్యాకాశములోనికి పంపును. అప్పుడు పాతనిబంధనకాలపు తోటలో ఫలించిన ఫలములైన భక్తులను, క్రొత్త నిబంధనకాలపు తోటయైన క్రైస్తవ సంఘములో ఫలించిన ఫలములైన భక్తులను ప్రభువు మధ్యాకాశములో ఏకముచేసి తండ్రియొద్దకు పరలోకములోని నూతన యెరూషలేములోనికి కొనిపోవును. యూదులు తమ మతాచారములనే అనుసరించి జీవముగల దేవకుమారుని చంపివేసిరి. నేటికాలు క్రైస్తవ సంఘముకూడ ఆచారములనే ప్రాధాన్యమని యెంచి ఆత్మీయమైన స్థితిని లెక్కచేయక క్రీస్తుప్రభుని రెండవ రాకడకు ఆటంక కరముగా నున్నది.

దాని ఫలములకు వచ్చుబడిగా ఒక్కొక్కడు వెయ్యి రూపాయలు తేవలెను:- ప్రభువు ఏయే కాపరులకు ద్రాక్షతోటను గుత్తకిచ్చెనో ఆ గుత్తదారులైన కాపరులు ఒక్కొక్కరు ప్రభువునకు వెయ్యిరూపాయలు ఇవ్వవలెను. ప్రభువు ఈ కాపరులకు 6వేల సంగ్లు గుత్తకిచ్చెను. పాతనిబంధన, క్రొత్తనిబంధన కాలములోని కాపరులు ఫలములను సమకూర్చి నూతన యెరూషలేమునకు తీసికొనివెళ్ళుటకు ప్రయాసపడిరి. గాని

భూలోకమంతటిని పరిశుద్ధపరచుటకు వీరికి శక్తిలేనందున భూలోకమంతటిని పరిశుద్ధ పరచుటకు ప్రభువునకే తగును. అందుకొరకై ప్రాణముపెట్టి, సాతాను వశములోనున్న లోకమును సంపాదించి నరునకిచ్చిన క్రీస్తు ప్రభువునకే యిది తగిన కార్యమని గుత్తదారులైన కాపరులు మరల ప్రభువునకు భూలోకమును ఒప్పగించిరి. అప్పుడే ప్రభువునకు భూమిపైన పట్టాభిషేకము జరుగును. ఆయన అనాదికాలమందే అన్నిటికొరకు తండ్రివలన అభిషిక్తుడాయెను (క్రీస్తు). ఆ అభిషేకమును అంగీకరించిన భూలోకములోని ప్రజలు ప్రభువునకు అప్పగించెదరు. ఈ పాఠములోనున్నట్లు వెయ్యి రూపాయలు ప్రభువున కిచ్చెదరని ఉన్నది. అనగా వెయ్యి సం॥లు ప్రభువునకు ఒప్పగించెదరు. మానవులు 6 వేల సం॥లు భూమిమీద కార్యక్రమములు జరిగించిన భూమిని పరిశుద్ధతలోనికి తీసికొనిరాలేదు గనుక ప్రభువు పరిశుద్ధతలోనికి తేగలరని ప్రభువునకు వెయ్యి సం॥లు అప్పగించిరి. వెయ్యి అను సంఖ్య బైబిలులోని పరిపూర్ణమైన సంఖ్యయైయున్నది. ఈ సంఖ్యను గూర్చి ఆదికాండము మొదలుకొని ప్రకటన గ్రంథమువరకు ఆయా గ్రంథములలో ఆయా రీతిని చూడగలము. (ఆది. 20:16 నిర్గమ. 20:6 1సమూ. 18:7 21:11 29:5 కీర్తనలు 3:6 68:7 84:10 90:4 ప్రసంగి 7:28 యెషయా 7:23 60:22 యిర్మియా 32:18 దాని 7:10 మీకా 6:7 2పేతురు 3:8 ప్రక. 5:11: 20:2 20:4). క్రీస్తుప్రభువు భూమిపై వెయ్యి సం॥లు పాలన చేయు కాలమందు దేవుని చిత్తము పరమందు జరుగుచున్నట్లు భూమిపైన జరుగును. పాతనిబంధన, క్రొత్తనిబంధన కాలములో ఘనులని యెంచబడిన విశ్వాసులైన వధువుసంఘము క్రీస్తుప్రభువుతో వెయ్యేండ్లు పాలన చేయును (ప్రక. 11:5 20:4-6). వెయ్యి సం॥లు సాతానును చెరలోవేసి బంధించి వెయ్యేండ్ల చివర అగ్నిగుండములో వేయును (ప్రక. 20:2,3 7:10). ఆదామునుబట్టి భూమి శపించబడెను (ఆది 3:17). ప్రభువునుబట్టి శాపవిమోచనము కలిగెను (రోమా. 8:18-22). భూమి మార్పునొంది మోక్షములో ఒక భాగముగానుండెను. వెయ్యేండ్లలో రక్షింపబడిన ముప్పదంతల పంటయైన విశ్వాసులు యిందు ఉందురు (2పేతురు 3:13 యెషయా 65:17 ప్రక. 21:1) గుత్తదారులు దానికి వచ్చుబడులుగా ఈ వెయ్యి సం॥లు ప్రభువునకు సమర్పించిరి.

"నా ద్రాక్షావనము నావశమున నున్నది

సొలొమోను ఆ వేయిరూపాయలు నీకే చెల్లును

దానిని కాపుచేయువారికి రెండువందలు వచ్చును" ప॥గీ॥ 8:12.

ప్రార్థన:- ప్రభువా! నీవాక్కును పలికి అపోస్తులను నీవశము చేసికొన్నట్లు మమ్మునుకూడ నీ పూర్ణవశము చేసికొనుటకై మాతో మాట్లాడుమని వాక్యమైయున్న యేసునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనమును తండ్రియైన దేవుడు పలుకుచున్నట్లున్నది.

నా ద్రాక్షావనము:- అనగా ఈ ద్రాక్షవనము తండ్రియైన దేవుని ద్రాక్షవనమైయున్నది. తండ్రికాలములో ఇది నిర్ణయింపబడినట్లు కీర్తన 80వ

అధ్యాయములో తెలియుచున్నది. గనుక ఇది తండ్రిది. ఆ తండ్రియే ఆ ద్రాక్షతోట యొక్క ఫలితము కొరకు దాసులను, కుమారుని పంపినట్లు ద్రాక్షతోట యజమానియొక్క ఉపమానములో చూచుచున్నాము (మత్తయి 21:33-41). ఆయనే ఆ తోటను నాటించినట్లు కనబడుచున్నది. ఆయనే ఆ తోటను యూదులయొద్ద నుండి తీసివేసి ఇతరులకిచ్చెను (మత్తయి 21:41). గనుక ఈ తోట తండ్రిదే. పై విషయములనుబట్టి ఈ తోట తండ్రితోటయై యున్నది గనుకనే నా తోట అని పలికెను

నా వశమునయున్నది:- ఈ వనమును భూలోకములో ఆయా కాపరులు కాచిరి. చివరకు ప్రధానకాపరియైయున్న క్రీస్తుప్రభువు కాచి, ఈ ద్రాక్షతోటలోని ఫలములన్నిటిని తండ్రికి అప్పగించును (ప్రక. 11:15 ప్రభువునిదాయెను, 12:10 దేవునిదాయెను). ప్రభువు యొక్క రెండవరాక కాలమందు పాతనిబంధన, క్రొత్త నిబంధన మృతులైన విశ్వాసులను తండ్రి వెంటబెట్టుకొనివచ్చును (1థెస. 4:14) సజీవులైన విశ్వాసులను పరిశుద్ధాత్ముడు మేఘములమీద కొనిపోవును (1థెస. 4:17 ప్రక. 22:17). ఈ ఫలములను ప్రభువు తనవశము చేసికొని (మధ్యాకాశములో) పరలోకపు యెరూషలేములోనికి వెళ్లును. అప్పుడు తండ్రి 7 సంగలు పెండ్లి విందుచేయును. గనుక తండ్రి వశమున నుండును. అప్పుడు తండ్రి నా వశమున నున్నదని పలుకుచున్నట్లు అర్థమగుచున్నది. ప్రభువు భూమిమీదకి వచ్చి వెయ్యేండ్లు పరిపాలన చేసి ఈ రాజ్యమంతటిని తండ్రివశము చేయును. యుగయుగములు యేలును (ప్రక. 11:15 12:10).

సొలోమోను ఆ వెయ్యిరూపాయలు నీకే చెల్లును:- ఆ వెయ్యి రూపాయలు వెయ్యి సంగలు పాలనకు సంబంధమని పై వచనములో వ్రాసియుంటిమి. గనుక ఆ వెయ్యేండ్లు భూమిపై పరిపాలన చేయుటకు నీవే తగినవాడవని కుమారునితో తండ్రి పలికినట్లు అర్థమగుచున్నది. తండ్రి సృష్టిని చేయుటకు అనాది కాలములోనే ఆలోచించెను. సృష్టి పరిపూర్ణమైన తరువాత పాడైపోవునని తండ్రి అప్పుడే చూచెను. పాడైన సృష్టి పావనమగుటకు తండ్రి రొమ్మున నున్న కుమారుడే కారణము. తండ్రి రొమ్ముననున్న కుమారునిలోనుండి పాడైన సృష్టిని చూచినప్పుడు తండ్రికి సృష్టిపావనముగనే కనబడెను. కొరింథి సంఘమునకు అనేక లోపములున్నను అపోస్తులుడైన పౌలు ఈరీతిగా వ్రాయుచున్నాడు. కొరింథిలోనున్న దేవుని సంఘమునకు అనగా క్రీస్తుయేసునందు పరిశుద్ధపరచబడినవారై పరిశుద్ధులుగానుండుటకు పిలువబడినవారికిని అని వ్రాయుచున్నాడు. అయితే వారు పరిశుద్ధపరచబడలేదుగాని, క్రీస్తుయేసు నందు పరిశుద్ధ పరచబడినవారై ఉన్నట్టుగా క్రీస్తునందు చూచి పలుకుచున్నాడు. అనాది కాలమునుండి అనంతకాలము వరకు ఈయన క్రీస్తే, అనగా రాజే (ఎఫెసీ. 1:6 1పేతురు 1:20 లూకా 1:33).

ఆదాము నుండి యెరెదు వరకు	-	500 సంగలు
యెరెదు నుండి హనోకు వరకు	-	500 సంగలు

హనోకు నుండి నోవహు వరకు - 500 సం॥లు

నోవహు నుండి అబ్రాహాము వరకు - 500 సం॥లు

అబ్రాహాము నుండి మోషే వరకు - 500 సం॥లు

మోషే నుండి సొలొమోను వరకు - 500 సం॥లు

సొలొమోను నుండి జెరుబ్బాబెలు వరకు - 500 సం॥లు

జెరుబ్బాబెలు నుండి క్రీస్తు వరకు - 500 సం॥లు

వీరందరు ప్రభువైన క్రీస్తుకొరకు కనిపెట్టిరి.

క్రీస్తుప్రభువు వచ్చిన తరువాత 2వేల స॥లు అయినది. ఆదాము నుండి నేటివరకు 6 వేల సం॥లు అయినది. దేవుడు 6 దినములు సృష్టినిచేసి 7వ దినమందు విశ్రమించెను. 6 దినములు మనిషికొరకు, 7వ దినము దేవునికొరకు, అని సృష్టిక్రమమును బట్టి మనకు తెలియుచున్నది. 6 దినములు మనిషి తనకొరకు పనిచేసికొని 7వ దినమందు దేవుని ఆరాధించవలెనని దేవుని ఏర్పాటునందు గలదు. వీటినిబట్టి వ్యాఖ్యానకర్తలు 6 దినములలాంటి 6వేలసం॥లు మానవ పరిపాలన అయిపోయినది. ఈ ఆరు (6) మానవుని సంఖ్య. 7 దేవుని పరిపూర్ణమైన సంఖ్య గనుక దేవుని పరిపాలన 7వ వెయ్యిలో (7000 సం॥లకు) వచ్చునని చెప్పుచున్నారు. మానవ పరిపాలన అయిపోయి దేవుని పరిపాలన వచ్చుట నిజమని దానియేలు గ్రంథము 2వ అధ్యాయమును బట్టి తెలియుచున్నది. నెబుకద్నెజరు నుండి అంతెక్రీస్తు పరిపాలన వరకు ఉన్న పరిపాలనను అన్యరాజుల పరిపాలన అని చెప్పిరి. ఎందుకనగా దానికిముందు దేవుని ఏర్పాటు జనముయొక్క అనగా యూదులయొక్క పరిపాలన ఉన్నది. యూదుల పరిపాలనకు ముందు ఆదాము నుండి సౌలువరకు దేవుడే పరిపాలించినట్టు చూడగలము. సౌలును ఇశ్రాయేలీయులు తమకు రాజుగా కోరుకొనిరి. ఆ తరువాత యూదుల పరిపాలన వచ్చినది (1సమూ. 8:7) వారి పరిపాలన తరువాత అన్యులే పాలనచేసిరి. అందుకని అన్యజనుల పరిపాలనా కాలమని పేరువచ్చినది (దానియేలు 1:1,2).

మాదీయులు, పారశీకులు - 562 - 249 కోరేషుకాలము

గ్రీకులరాజ్యము - 356 -323 అలెగ్జాండరు

రోమారాజ్యము - □.□. 63 - □.□ 410 కైసరు

రోమా రాజ్యశాఖ 10 స్వతంత్ర రాజ్యములు. ఈ 10 స్వతంత్ర్య రాజ్యములలో నొకటి బ్రిటిష్‌రాజ్యము. ఈ రాజ్యము సూర్యుడు అస్తమించని రాజ్యము. వీరు కిరీటముపై కిరీటమును వేసికొనిరి. ఆ కిరీటమే క్రీస్తుసిలువ. వీరి రాజ్యము ప్రభువువచ్చు పర్యంతము ఉండును. లోకములోని రాజ్యములన్నియు రాజులేకుండ స్వతంత్ర పరిపాలన చేసికొనుచున్నారు. ఈ ఇంగ్లీషువారైతే మాకు రాజు కావలెనని రాజునే నిర్ణయించుకొనిరి. నిరంతరము నీ సింహాసనము నిలుచును అని దావీదుగారికి

యివ్వబడిన ఈ దీవెన యొక్క పరిపూర్ణ నెరవేర్పును కలిగించువారు బ్రిటీష్‌వారే ఎందుకనగా వీరును యాకోబు సంతతిలోని వారని చరిత్ర కారులు తెలియుచున్నది. ఈ పది రాజ్యములు కాలము అయిపోయిన తరువాత అనేక స్వతంత్రరాజ్యములు వచ్చినవి. దానియేలు 2:43లో నున్నట్లు ఒక రాజ్యముతో మరొకరాజ్యము పొసగక యుండును. ఈ ప్రస్తుతకాలము యొక్క స్థితి అట్లేయున్నట్లు (పొసగక) తెలియుచున్నది. ప్రభువు చెప్పిన రాకడ గుర్తులలో ఇది ఒకటి. గురుతులన్నియు అయిపోయినవి. ప్రభువు వచ్చి తన సంఘమును పరమునకు తీసుకొని వెళ్ళును. భూమిమీద ఏడేండ్ల శ్రమకాలము ప్రారంభమగును. ఆకాశము క్రింద ఉన్న చివరి రాజు అంత్రెక్రీస్తు, శ్రమకాలము చివర హర్మెగెద్దోను యుద్ధము జరుగును. అప్పుడే దాని 2:35లో చెప్పినట్లు బలమైన రాయివచ్చి ఈ రాజ్యములన్నిటిని దంచివేసి దేవుని రాజ్యమును స్థాపించును. అదే క్రీస్తుప్రభుని వెయ్యేండ్ల పరిపాలన ఈ రాయి క్రీస్తే. (లూకా 20:18 1కొరింథి. 10:4 ప॥గీ॥ 2:14) ఈయన రాజ్యము చేయుటకు తగినవాడు ఈయన రాజ్యము శాంతిరాజ్యము గనుక ఈయనే వెయ్యేండ్లు పరిపాలన చేయుటకు తగినవాడు. దేవుని చిత్తము పరమందు నెరవేరినట్లు భూమిమీదను నెరవేర్చువాడు ఆయనే. సృష్టి శాపవిమోచన కలిగి ఆదాము, హవ్వలు పాపమునందు ప్రవేశింపకముందు సృష్టి ఉన్నట్లుగ ఉండును. గనుక ఈ పరిపాలన చేయుటకు ప్రభువే తగును. ఆ వెయ్యి రూపాయలు నీకేతగునని చెప్పినమాట నెరవేరుచున్నది.

దాని కాపుచేయువారికి రెండువందలు వచ్చును:- ద్రాక్షతోటకు కాపుకాచినవారు పాత నిబంధన కాలమునాటివారు, క్రొత్త నిబంధన కాలము నాటివారు. వారికి, వీరికి సమానముగానే ఫలితమునీయవలెను. ఆదామునుండి యిప్పటివరకు ఎంతమంది పరదైసునకు వెళ్ళినను, వెళ్ళినవారు యింకను ఫలితము పొందలేరు హెబ్రీ. 11:40ని బట్టి మనకు తెలియుచున్నది. మృతులు, సజీవులు, మధ్యాకాశములో ప్రభువును కలిసికొనిన తరువాత ఎవరియొక్క స్వాస్థ్యమును వారు పొందుదురు. ప్రభుని రెండవరాకడలో కలిసికొనిన ప్రతివారును ప్రభువు చెప్పినట్టు మత్తయి 13:8లో మంచినేలను వేయబడిన విత్తనము నూరంతలుగా ఫలించునట్లు చూచుచున్నాము ఈ నూరంతల ఫలితమే పాతనిబంధన, క్రొత్త నిబంధనలోనివారు ప్రభువును మధ్యాకాశములో రెండవరాకడలో కలిసికొనువారే నూరంతల పంట.

ప్రస్తుత కాలమందున్న విశ్వాసులలో కొందరు పాతనిబంధన కాల భక్తులైన వారికి నూరంతల ఫలితమైయున్న వధువు అంతస్థులేదని చెప్పుచున్నారు. గాని పాతనిబంధన కాల భక్తులకు కూడ నూరంతల ఫలితమున్నదని నూరంతల ఫలితముగల వారి నివాసమైన పరలోక నూతన యెరూషలేము అని తెలియుచున్నది. ఎట్లనగా నూతన యెరూషలేముయొక్క పునాదులపై క్రొత్త నిబంధన అపోస్తులు పేర్లు ఉన్నవి (ప్రక. 21:14)లో పాత నిబంధనలోని గోత్రకర్తలయొక్క పేర్లు ద్వార బంధములమీద నున్నవి గనుక పాతనిబంధన వారికి క్రొత్త నిబంధన వారికి యీ

పరలోక యెరూషలేమే నివాసమని తెలియుచున్నది. వారు, వీరుకూడ చేసినపని క్రీస్తుప్రభువు కొరకే చేసిరి. మోషే ప్రభువుకొరకు పనిచేసి ప్రతిఫలముగా కలుగబోవు బహుమానమునందు దృష్టియుంచెను (హెబ్రీ. 11:24-26) గనుక వారికి, వీరికి యివ్వబడిన ఫలితము ఒక వందే (100) ద్రాక్షతోటను కాపుచేయువారికి రెండు వందలు వచ్చును అని ఉన్నది గాని ఒక్కొక్కరికి రెండువందలు వచ్చును అనిలేదు. దీనినిబట్టి చూడగా పాతనిబంధన వారికి, క్రొత్త నిబంధన వారికి వచ్చునది, ఒక వంద మాత్రమే అనగా పాతనిబంధన వారికి యీ అంతస్థు కుదని తెలియజేయుటకు గాను రెండువందలు వచ్చునని వ్రాసినట్లు అర్ధమగుచున్నది. అనగా పాత నిబంధన వారిని, క్రొత్త నిబంధన వారిని వేరువేరుగా విడదీసి చూపించునప్పుడు రెండువందలు వచ్చునని తెలియు చున్నది. ఉదా:- వధువు సంఘము ఒకటే అయితే 4వ అధ్యాయములో ఇద్దరినీ విడదీసి చెప్పినపుడు 24గురు గాను, కలిపి చెప్పినపుడు 12వ అధ్యాయములో రెండు పండ్రెండ్లు కలిపి ఒక పండ్రెండుగానే చూపబడినది. ప్రకటన 4వ అధ్యాయములో పాతనిబంధనవారు 12మంది గోత్రకర్తలు క్రొత్తనిబంధనలోని వారైన శిష్యులు 12 మంది అని వేరువేరుగా చూపినందువలన (ప్రక. 4:4)లో 24గురు పెద్దలని వ్రాసిరి. ఇదే వధువు సంఘము.

"ఉద్యానవనములలో పెంచబడినదానా,
నీ చెలికత్తెలు నీ స్వరము వినగోరుదురు
నన్నును దాని విననిమ్ము" ప॥గీ॥ 8:13.

ప్రార్థన:- ప్రియుడవైన ప్రభువా! నీ ప్రియురాలిని నీయందు గల వివిధములైన అనుభవములు అను ఉద్యానవనములో పెంచి, ఆ నీ ప్రియురాలికి దైవసన్నిధియను ఉద్యానవనమును నెలకొల్పి ఆ అనుభవములను గూర్చి తెలియని వారికి తెలియజెప్పినట్లుచేసి, వారితో చెప్పినట్లుగానే, నీతోను ముచ్చటించుటకు కోరుకున్న ప్రభువా అట్టి అనుభవాంతస్తునకు నన్నును నడిపించుమని క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఈ వచనములో ప్రియుడు ప్రియురాలియొక్క ఉన్నతస్థితిని గూర్చి తెలియజేయుచున్నాడు. ప్రియురాలియొక్క స్వరమును వినగోరుచున్నాడు.

ఉద్యానవనములలో పెంచబడినదానా! దేవుడు ఆది దంపతుల కొరకు భూలోకమును నివాసముగా సృజించెను. అందు ఏదేనను శృంగార వనమును సృజించెను. అందు సంగీత సమాజకులుగా నుండుటకు రకరకములైన రంగులు పూసిన పక్షులను, చెట్లపై వివిధములైన ఫలములను, నింగికిరణాలద్దిన పుష్పములను, పొంగి ప్రవహించెడి పొడుగు నదులను, వాగులను, వంగి నీళ్ళు త్రాగు పశువులను, మృగములను, వీటన్నిటిని కాయుచు దేవునిని మంగళధ్వనులతో మహిమ పరచుటకు దూతలను కలుగజేసెను. ఈ ఏదెను వనమే ఒక ఉద్యానము. ఎందుకనగా దేవునితో

నరులు, నరులతో దేవుడును ఉన్నత సహవాసము కలిగి ఒకరితోనొకరు సంభాషించుకొను చుండెడువారు. సకల జీవరాసులును, సకల సృష్టియు ఆదాము అవ్వలతో సహవాసము కలిగి ఉండెడువి. ఇట్టి స్థితిని ప్రభువు వెయ్యేండ్లు పరిపాలన చేయు కాలమందు చూడగలము. ఈ సహవాస అనుభవమును చూపునదే ఉద్యానవనము. ప్రభువు నరరూపిగా లోకమునకు వచ్చి ద్రాక్షవల్లి అనుపేరు మీద క్రైస్తవ సంఘమును ఏర్పరచి సంఘమునందు దైవసన్నిధి అను ఉద్యానవనమును నెలకొల్పెను. ఈ ఉద్యానవనము నందు ఆయారీతులుగా వధువు సంఘము పెంచబడెను. 'ప్రభువు కనబడుట, మాట్లాడుట' అను అనుభవము వచ్చునట్లు 1) పునరుత్థాన సమయమందును, ఆరోహణమునకు ముందును, ఆయా సమయములలో మాటలాడి శిష్యులందరు చూచుచుండగా పరమునకు ఆరోహణమాయెను (అపో.కార్య. 1:9). 2) పరలోకవాసులైన పరిశుద్ధులు కనబడుట, మాటలాడుట అను అనుభవము కలవారుగా పెంచబడెను. రూపాంతర సమయమందు (మత్తయి 17:3,4) ఆరోహణ సమయమందు (అపో.కార్య. 1:10,11). 3) దూతలు కనబడుట, మాట్లాడుట అను అనుభవము (పేతురుతో) (అపో.కార్య. 12:7-8). కొర్నేలితో దూత కనబడి మాట్లాడుట (అపో. కార్య. 10:3). పౌలుతో దూత కనబడుట, మాట్లాడుట (అపో. కార్య. 27:23-25). 4) భూలోకములో సజీవులుగానున్నవారి ఆత్మలు కనబడుట మాట్లాడుట, అననీయ వచ్చి సౌలుమీద చేతులుంచినట్లు సౌలు చూచెను (అపో.కార్య 9:12). వారికి సన్నిధి వారిచేత చెప్పవలసిన బోధలు చెప్పించుచున్నారు. మాసిదోనియ దేశస్థుడు పౌలును ఆహ్వానించుట (అపో. కార్య. 16:9), హిమాలయ పర్వతములలో నున్న ఋషులనేకులు కనబడి మాట్లాడుట ఈ దినములలో అనేకుల అనుభవములో కలదు 5) మార్పులేక హేడెసులలో నున్న ఆత్మలను ప్రభువు సన్నిధి కూటములలోనికి తీసికొనివచ్చి వారిని కనబరచి వారిచేత మాట్లాడలింప జేయుచున్నారు. ఇది నేటి కాలమందు దైవప్రత్యక్షతగల వారి అనుభవము. 6) సాతాను పిశాచములు కూడ కనబడి మాటలాడుట, ఎట్లనగా "దేవునికి లోబడి యుండుడి అపవాదిని యెదిరించుడి అప్పుడు వాడు మీయొద్దనుండి పారిపోవును" (యాకోబు 4:7) అని వ్రాయబడిన ఈ వాక్యమునుబట్టి చూడగా అపవాది కనబడుననియు, మాటలాడుననియు తెలియుచున్నది. అతనిని ఎదిరించిన పారిపోవుననియు తెలియుచున్నది. ఉదా:- 1) ఒకదినమందు దైవజనుడైన దేవదాసు అయ్యగారు ఉన్న గదిలోనికి అపవాది చాల పొడవైన మనిషివలె కనబడి ఒక పొడవైన ఖడ్గమును అయ్యగారికి చూపించి ఈ కత్తితో నిన్ను ముక్కలు ముక్కలుగా నరికి వేయుదునని చెప్పెను. అప్పుడు అయ్యగారు నీకున్న ఖడ్గముకంటె పెద్దఖడ్గము నాకున్నది, చూడుమని చెప్పి బైబిలు వాగ్దానములనెత్తి చూపగానే అతడు పారిపోయెను (హెబ్రీ. 4:12). 2) ఒక దినమందు సుందరసింగుగారు అరణ్యములో నున్నపుడు అపవాది ప్రభువు రూపములో వచ్చి కనబడెను. అప్పుడు సుందరుడు అతని కన్నులవైపు నిదానించిచూడగా అవి ప్రభువు

కన్నులవలె లేవు. గనుక ప్రభువుకాదు అపవాది అని గ్రహించి ఎదిరించగా వాడు పారిపోయెను. అపవాది తంత్రములను ఎరుగనివారము కాము. 3) సంఘమును దిద్దుబాటు చేసిన డాక్టర్ మార్టిన్‌లూథర్‌గారియొద్దకు వచ్చిన అపవాదిని, ఆయన యెదిరించి తన చేతిలోనున్న సిరాబుడ్డిని వాడిమీదికి విసరెను. 7) శరీరముతోనే ఒక చోటనుండి మరియొక చోటికి దేవుని ఆత్మ కొనిపోవును. (i) దైవాత్మ ఫిలిప్పును కందాకే మంత్రి రథము దగ్గరకు కొనిపోయి ఆయనను కలిసికొని మాట్లాడెను. ఆ మంత్రిగారికి బాప్తీస్మమిచ్చి ఫిలిప్పు ఆత్మచేత కొనిపోబడెను (అపో.కార్య. 8:26-39). (ii) యెహెజ్కేలు దైవాత్మచేతనే అనేకస్థలములకు కొనిపోబడెను (యెహెజ్కేలు 37:1). (iii) ఏలియా ఆహాబు రథముకంటె దేవుని ఆత్మచేత ఆహాబుకంటే ముందే షోమ్రోను పట్టణమునకు కొనిపోబడెను (1రాజులు 18:45,46),

8) ఆత్మ సంచార వరము:- శరీరము ఒకచోటనుంచి ఆత్మ దైవాత్మచేత ఎక్కడికైనను కొనిపోబడును. i) పౌలు తాను శరీర విషయములో దూరములో ఒకచోట నున్నను (జైలులో) ఆయన ఆత్మ సంఘములోనికి వెళ్ళి వారియొక్క విశ్వాసాభివృద్ధిని చూచి ఆనందించెను (కొలస్సి 2:5), ii) ఎలీషా గదిలోనున్నను ఆయన ఆత్మ తన సేవకునితో ప్రయాణముచేసి సేవకుడు చేసిన పనిని చూచెను. అనగా నయమాను నొద్దనుండి గెహాజి తీసికొన్న ధనమును, వస్త్రములను చూచెను (2రాజులు 5:26). iii) యోహాను ఆత్మవశుడై శరీరమును పద్మసు ద్వీపమునందుంచి మూడు లోకములో నున్న స్థితిని చూచెను (ప్రక. 4:1,2).

9) తిరస్కరణీయ విద్య:- విశ్వాసి శత్రువులు దగ్గర ఉన్నను విశ్వాసి వారికి కనబడకుండ ఉండును (అదృశ్యము). (1) ప్రభువు గెత్సేమనే తోటలోనున్నను ఆయనను పట్టుకొనుటకు వచ్చిన శత్రువులందరి చేతులలో దివిటీలున్నను ప్రభువు వారికి కనబడలేదు. (2) ఒక దినమందు సుందర సింగుగారు రైలుబండిలో ప్రయాణము చేయుచుండగా మొదటి తరగతి పెట్టెలోనికెక్కెను (1st Class Compartment) దానిలో మిషనరీ ఉండి బైరాగి పో నీవెందుకు ఈ పెట్టెలోనికి వచ్చితివి? అని అడుగగా సాధు సుందరసింగుగారు ఆ పెట్టెలోనే తన స్థలములోనే కూర్చొని ఉన్నారు గాని ఆయన మిషనరీ గారి కంటికి కనబడలేదు. వీరిద్దరు ఒకే స్టేషనుతో దిగవలసి వచ్చినపుడు మిషనరీకంటె ముందు సుందరసింగుగారు దిగెను. ఈ విషయమునకు మిషనరీ ఆశ్చర్యపడి ఇప్పటివరకు నీవు ఎక్కడున్నావని అడుగగా మీరు ఉన్న పెట్టెలోనే, నా స్థలములో నేను కూర్చొని ఉన్నాననెను. దైవసన్నిధిలో నున్న వధువునకు కలిగిన యిట్టి అనుభవములు యింకెన్నో రీతులైన అనుభవములను ప్రియుడు యెరిగి ఉద్యానవనములో పెంచబడినదానా! అని పలుకుచుండెను.

నీ చెలికత్తెలు నీ స్వరము వినగోరుదురు:- అనగా రాణితో నున్న సహకారులైనవారు కన్యకలేగాని వారు రాణులుకారు. ఈ వధువు సంఘము రాణియై రారాజైన క్రీస్తుప్రభువుతో భూమిపైకివచ్చి వెయ్యేండ్లు పరిపాలన చేయును. ఈమెతో

ఉండు ఈమె మాటలు విను వారందరు ఈమె చెలికత్తెలే. ఈ ప్రియురాలియొక్క స్వరము నిత్యము ప్రియుని గూర్చియే వినిపించుచున్నది. ఒక్కొక్కప్పుడు ప్రియునిమూలన తనకు కలిగిన తన సౌందర్యమును గూర్చికూడ పలుకుచున్నది (ప॥గీ॥ 1:5,6). స్త్రీలలో అతిలోక సుందరివగుదానా! వేరు ప్రియునికన్న నీ ప్రియుని విశేషమేమి? (ప॥గీ॥ 5:9) అని ప్రశ్నించిన చెలికత్తెలతో ప్రియునియొక్క విశేషమును గూర్చి చక్కగా వర్ణించెను. దీనిని ప॥గీ॥ 5:10–16 వరకు చూడగలము. ఈ రీతిని ప॥గీ॥ నందు ప్రియురాలియొక్క పలుకులు అనేకములు కలవు. ఈ రీతిని పలికిన పలుకులయొక్క స్వరమును చెలికత్తెలు వినుచున్నారు. ఎందుకనిన ఎప్పుడు ప్రియునిగూర్చి మాటలాడులనను మధురమైన మహిమగల సంగతులనే వినిపించుచున్నది. గనుక చెలికత్తెలు ఇంకను వినగోరుచున్నారు. అందుకే నీ చెలికత్తెలు నీ స్వరము వినగోరుదురని ప్రియుడు పలుకుచున్నాడు.

నన్నును దాని విననిమ్ము:– ఈ పరమగీతమంతటిలో పెండ్లి కుమార్తెయొక్క స్వరము ప్రియుని రమ్మని పిలుచుచున్నది. (1) ఏ దేవుడైనను, ఏనామమైనను ఒక్కటే అనునది లోకముయొక్క స్వరము (రోమా 1:20–23). దేని పూజించినా ఒక్కటే (2) నామక క్రైస్తవులు: వీరు ప్రభువే రక్షకుడని నమ్ముదురు గాని లోకమును విసర్జింపలేరు. అందువల్ల వీరిని నామకార్థ క్రైస్తవులనిరి (రోమా 1:20–32). వీరి స్వరము దేవా! పాపినైన నన్ను కరుణించుము. (3) రక్షితులు: వీరు బైబిలు చదువుట, ప్రార్థన చేయుట, కూటములకు హాజరగుట అనువాటిని చేయుదురు గాని పెండ్లికుమార్తెయొక్క అంతస్థులోని అనుభవములోనికి రాలేరు (లూకా 21:31–34). వీరి స్వరము ప్రభువా! మా మందస్థితిని తొలగించుము. (4) కన్యకలు : మేము ప్రభువు రాకడకు సిద్ధపడవలెనని వీరు రక్షితులనుండి వేరుగా వచ్చిరి. సాతాను వీరికి దేవుని సెలవు ప్రకారము అలవికాని శ్రమలు రానిచ్చినను ఆత్మీయ అనుభవములేనివారు, వాక్యానుభవములేక ఈ శ్రమలనుబట్టి వారి విశ్వాసదీపమును ఆర్పివేసికొందురు, గాని అనుభవము గలవారు శ్రమ లేకపోతే మాకు కిరీటములేదని ఆ శ్రమలను జయించుదురు (2తిమోతి 2:12 3:12) వీరి స్వరము ఈ శ్రమలు నుండి మమ్మును తప్పించుము. (5) పెండ్లికుమార్తె ప్రభువుయొక్క గాయములను ధ్యానించి ఆ రక్తమువలన శుద్ధినొంది పెండ్లికుమార్తెగా సిద్ధపడును. ఇట్లు సిద్ధపడుటకు దైవసన్నిధి సహవాసము అవసరము (మత్తయి 25:10 కీర్తన. 73:25). వీరి స్వరము ప్రభువైన యేసూ రమ్ము. ఈ స్వరమే పెండ్లికుమారునికి కావలెను. ఇదే పెండ్లికుమార్తె స్వరము. పెండ్లికుమారుడు సిద్ధమై తండ్రి సింహాసనమువద్ద నిలిచి ఉన్నారు. పెండ్లి కుమార్తెయొక్క ఈ స్వరము విని మధ్యాకాశములోనికి వచ్చి పెండ్లికుమార్తెను తీసికొని వెళ్ళుటకు సిద్ధముగా నున్నారు. పెండ్లికుమార్తె తన స్వరమును చెలికత్తెలకు ఎంత వినిపించినను పెండ్లికుమారునికి వినిపించుట ఎందుకనగా నేను సిద్ధమైయున్నాను. నీవు రమ్ము అని పిలుచుటకే వినిపించుట తన స్వరముతోబాటు పరిశుద్ధాత్మని

యొక్క స్వరమును కలిపి ఏకముగా పిలువవలెనని కోరుచున్నాను దాని విననిమ్మని పిలుచుచున్నారు (ప్రక. 22:17).

ప్రియుడు తన స్వరమును వినిపించి వధువుయొక్క స్వరము కూడ వినిపించవలెనని అడుగుచున్నారు. ఎందుకనగా ప్రియుని స్వరము విని, సిద్ధమైన పెండ్లికుమార్తె పెండ్లికుమారునికి తన స్వరమును వినిపించును.

దైవజనుడైన దేవదాసు అయ్యగారు ఆయన బోధించినను ప్రార్థించినను, సూహా చెప్పినను ఈ మాటలు నా మాటలుకాదు నా ప్రభువు నాకు అందించిన మాటలే అని పలికిరి. యీరీతిని ప్రభువు స్వరము అందరికిని అందించిన ఈ దైవజనుడు ప్రభువు తనవద్దకు వచ్చి కూర్చున్న సమయములలో ప్రభువునకే బోధ వినిపించెడువారు. ఈ యనుభవము పెండ్లికుమార్తె కలిగియున్నది గనుక ప్రియుడు నన్నును దాని విననిమ్మని పిలుచుచున్నారు.

" నా ప్రియుడా, త్వరపడుము
చురుకైన యిఱ్ఱివలె ఉండుము
గంధవర్గ వృక్ష పర్వతముల మీద
గంతులువేయు లేడిపిల్లవలె ఉండుము" ప॥గీ॥ 8:14.

ప్రార్థన:- ప్రియ ప్రభువా! నీవు వచ్చు రెండవ రాకడ ఎట్టి పరిమళముగలదో తెలియజేయుటకై మాతో మాటలాడుమని అన్ని కాలములలో, అన్ని లోకములలో పరిమళించు క్రీస్తునామమున వేడుకొనుచున్నాము తండ్రీ! ఆమేన్.

ఇది పరమగీతముయొక్క చివరివచనము. ఈ గీతముయొక్క ప్రారంభ వచనమునందు నోటిముద్దులతో అతడు నన్ను ముద్దు పెట్టుకొనును గాక! అని పిలిచిన వధువు సంఘము త్వరపడి ప్రియుడు వచ్చి పరిమళ వాసనగల ముద్దులిడునని ప్రియురాలు కోరి పిలుచుచున్నది.

నా ప్రియుడా త్వరపడుము:- ప్రియురాలు ప్రియుడా అని అనేక విశేష సమయములలో సంబోధించి యిప్పుడు యీ చివర వచనమునందునూ, నా ప్రియుడా! అని సంబోధించుచున్నది. ఇక నా ప్రియుడా అని సంబోధించదు గాని ప్రియునితో ప్రియురాలు ఏకమైపోవును అందుకని త్వరపడుము అని పిలుచుచున్నది. అనగా త్వరగా వచ్చుటకు త్వరపడుమని పిలుచుచున్నది. ఈ గీతమునందు ఆదినుండి అంతము వరకు త్వరగా రమ్మను స్వరమే వినబడుచున్నది.

చురుకైన యిఱ్ఱివలె నుండుము:- చురుకైన లేడివలె రమ్మని దీని భావము. భూజంతువులన్నిటిలో అందమునకు, వేగముగా పరుగెత్తుటకు అనగా ప్రియుని లేడికి పోల్చి రమ్మని పిలుచుచున్నది

గంధోపవర్గ వృక్ష పర్వతములు మీద:- 2:8 నందు చూడగా ప్రభువు యొక్క మొదటి రాక కాలమునందు అనేక ఆటంకములును, కొండలును, గుట్టలను దాటుకొని వచ్చుచున్నట్లు 2:8 నందు వ్రాసితిమి. ఇక్కడ ఆటకంకములు కావుగాని పర్వతములున్నట్టు అనగా ఆటంకములు కాని పర్వతములున్నట్టు చూచుచున్నాము. పెండ్లికుమార్తె అనుభవములు కొండను మించి ఉన్నవి.

ఈ వచనమునందు ప్రభుని రాకడ లేడివలె, లేడిపిల్లవలె త్వరపడి రమ్మని పిలుచుచున్నది. ఆ కాలములో వేగముగా వెళ్ళుటకు, తెలియజేయుటకు లేడిపిల్లే పోల్చబడినది. ఎందుకనగా అప్పటికి ఎక్కువ వేగమును చూపగలిగినవి అవే ఈ కాలమందైతే అనేక వాహనములను చూడగలము. బహువేగమును చూపునది విమానము, రాకెట్. ప్రభువు వచ్చునది ఈ వేగముగ వెళ్లగలిగిన రాకెట్ కంటే ఇంకా వేగమైనదని తెలియుచున్నది. అనగా అన్నిలోకములకు పైగానున్న ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడి పార్శ్వమున (హెబ్రీ. 1:4) ఉన్న ప్రభువు మధ్యాకాశమునకు వచ్చి మృతులను, సజీవులను ఆకర్షించుకొని తన కౌగిటిలోనుంచుకొని ఉన్నత లోకమందున్న తండ్రివద్దకు తోడుకొని పోవును. ఆయన రాకకాలము ఒక రెప్పపాటు అనగా ఒక సెకండులోని 11వ భాగము. ఇంక ఇంతకంటె తక్కువ సమయము యుండవచ్చును. గాని భూలోకపు గడియారములో నున్న తక్కువ సమయము చూపునది రెప్పపాటు కాలమే. త్వరపడి రమ్మని ప్రియురాలు పలికిన పిలుపునకు ప్రియుడు యిదిగో నేను త్వరగా వచ్చుచున్నాను అని పలికి వచ్చి ప్రియురాలిని తీసికొని వెళ్ళును. అనగా ప్రియురాలు అడిగిన దానికంటే ఊహించిన దానికంటే త్వరితముగానే వచ్చి తీసుకుని వెళ్ళునని ఈ రెప్పపాటు అనుమాట తెలియజేయుచున్నది.

ప్రియుడు వచ్చుటకు ఆటంకము లేమియులేవు. ఎవరును ఆటంకపరుపలేరు. ప్రభుని మొదటిరాక కాలములో ఆటంకములున్నను వాటన్నిటిని దాటుకొని గంతులు వేయుచు వచ్చిరని (ప॥గీ॥ 2:8) నందు చూచుచున్నాము. ఆటంకములున్నను ఆగిపోక ఆనందముతో గంతులు వేయుచు భూలోకమునకు వచ్చెనని తెలియుయున్నది. వచ్చి రక్షణ కార్యక్రమమును పూర్ణముచేసి పాతాళమునందున్న వారిని కూడ రక్షించుటకై మరణమై పాతాళమునకు చొచ్చినను అందున్నవేమియు చేయజాలకపోయెను. ఈ రెండవ రాకడలో భూలోకములోను, క్రైస్తవసంఘములోను, సాతాను, పిశాచములు ద్వారా ఆటంకములున్నను ఈ ఆటంకములు ఆయనను ఏమియు చేయలేవు. ఎందుకనగా మనుష్య కుమారుడుగా వచ్చి పాపపరిహారము కొరకు మరణమై సమాధిచేయబడి పాతాళ లోకములోని వచ్చి, నరకములోనికి వెళ్ళినను నరకముగాని, పాతాళముగాని మరణముగాని, సమాధిగాని ముద్రలుగాని, కావలివారుగాని, ఆయనను ఆపలేకపోయెను గనుక ఆయన పునరుత్థానుడై అందరికి కనబడెను.

1) బూమగు మరణద్వారబంధాలు–మూలు నిన్ బట్టకపోయెను –
వెలుతురులేని సమాధిలు గుమ్మ–మూలు నిన్నాపక పోయెను
= గెలువ వాయెను – కావలియు ముద్రయు, విజయం విజయం

2) హల్లెలూయ యని పొడుడీ–యీ జగతికి – కలిగె రక్షణ చూడుడీ =
శిలదొలంగెను ముద్రవిడె కా–వలి సమాజము దేవుని
బలిమికాగక పారిపోయెను – గలిబిలాయెను నరకము

॥హల్లెలూయ॥

నరావతారిగా వచ్చిన ఆయనను యివి ఏవియు చేయలేక పోయెను. ఇప్పుడు ఉన్నత లోకమునందు మహిమ పెండ్లికుమారుడై వచ్చుచున్న ప్రియుని ఈ ఆటంకములుగాని, ఎవరునుగాని ఏమియు చేయలేవు. గనుకనే పెండ్లికుమార్తె గంతులువేయు లేడిపిల్లవలె నుండుము అని పలుకుచున్నది. అనగా బూలోకమునకు బలియగుటకు వచ్చినప్పుడే గంతులు వేయుచు వచ్చినయెడల ప్రియురాలిని వెంటబెట్టుకొని పరమునకు వెళ్ళుటకు వచ్చునప్పుడు మరి గంతులువేయు లేడిపిల్లవలె నుండును గదా!

గంధవర్గ వృక్ష పర్వతములమీద:– బూలోకములోని పర్వతములపై గంధవర్గ వృక్షములున్నట్లు బైబిలు గ్రంథమునందు గలదు. ఆ పర్వతములమీద బక్తులు చేసిన అద్భుతకార్యములు గలవు. ఆ అద్భుత కార్యక్రమములను చూపునట్టి బక్తుల జీవితములే యీ గంధవర్గ పరిమళమును చూపునవి, వేగముగా లేడిపిల్లవలె వచ్చు ప్రియుడా బక్తుల అనుబవములు గల పర్వతములపై పరిమళించు గంధవర్గ అనుబవములను చూచి ఆనందముతో గంతులు వేయుచు రమ్మని పలుకుచున్నది.

1) అరారాతు కొండ:– (ఆది. 8:4). నీతిమంతుడైన నోవహు చేత దేవుడు జలప్రళయమును తప్పించుటకై నావను కట్టించెను. ఈ నావే దేవునిసంఘము. దేవుని నావకు ఏహాని రాకుండునట్లు దీనికి దేవుడే తాళమువేసెను. 40 దినములు రాత్రింబగళ్ళు ప్రచండవర్షము కురిసెను. నావ పైపైకి వెళ్లుచు చివరికి అరారాతు కొండపై ఆగెను. అట్లే క్రైస్తవ సంఘనావకు ఎన్నిశ్రమలు కలిగినను ఆ సంఘనావ పైకి అనగా పరమునకు చేరునదేగాని మునిగి క్రిందికిపోవునది కాదు. అరారాతు కొండ ఏదనగా రేపు లోకములోనుండి వధువు సంఘము పరమునకు వెళ్ళిపోయి ఆగును ఆ అరారాతు కొండమీద ఆగిన నావలోనుండి నూతన సృష్టియైన బూమిమీదికి నోవహు, నోవహు కుటుంబము దిగినట్లు ఈ నూతన బూమ్యాకాశములలో పరమునకు వెళ్ళిన పెండ్లికుమారుడు, పెండ్లి కుమార్తెయు దిగి వెయ్యేండ్లు పరిపాలన చేయును. దిగిన నోవహు, నోవహు కుటుంబము దేవుడు యింపైన సువాసన నాఘ్రాణించునట్లు బలినర్పించిరి. అట్లే బూమిమీదకు దిగివచ్చిన వధువు సంఘమును

బట్టి దేవుడు యింపైన సువాసన నాఘ్రాణించుటకై సర్వసృష్టి స్తుతి చెల్లించును (రోమా. 8:19). ఈ అరారాతు కొండపైనున్న గంధారవర్గమిదే.

2) మోరియా పర్వతము:- అబ్రాహాము తన ఏక కుమారుడైన ఇసాకును దేవునికి బలియిచ్చుటకై మోరియా కొండపైకి వెళ్ళి కట్టెలు పేర్చి తన కుమారుని కాళ్లు చేతులుకట్టి, కట్టెలపై పరుండబెట్టి ఇసాకును బలివేయుటకొరకు అబ్రాహాము కత్తినెత్తెను. అప్పుడు దేవునిదూత అబ్రాహామా! అబ్రాహామా! ఈ చిన్నవానిమీద చెయ్యి వేయకుము. నీకు ఒక్కడైయున్న నీకుమారుని నాకియ్య వెనుదీయలేదు గనుక నీవు దేవునికి భాయపడువాడవని యిందుమూన తెలియుచున్నది (ఆది. 24:16). అబ్రాహాము మోరియా కొండ నెక్కినట్లు అబ్రాహాము యొక్క విశ్వాసము, విశ్వాసమను కొండ శిఖరమెక్కెను. అందుకే అబ్రాహామునకు విశ్వాసులకు తండ్రి అని పేరువచ్చినది. అబ్రాహాము కత్తియెత్తి తన కుమారుని బలివేయక మునుపే తన విశ్వాసములో బలివేసెను. ఎట్లనగా, నా కుమారుని బలివేయుదును, నా కుమారుడు కాలి దాయాళియైపోవును. నా దేవుడు వచ్చి ఆ దాయాళిలోనున్న నా కుమారుని ఇసాకు! అని పిలిచి నాకప్పగించును అని విశ్వసించి ముందే బలివేసెను. బలివేసి, నేను నా కుమారుడు తిరిగి వచ్చెదమని సేవకులతో చెప్పినమాట నెరవేరినది (హెబ్రీ. 11:19). ఈ బలి అబ్రాహాము సంతానమునుండి రానైయున్న మెసియా యొక్క బలికి ముంగుర్తయిన బలి. ఇసాకు బలియైన తరువాతనే వధువైన రిబ్కా వచ్చినట్లు ప్రభువుయొక్క సిలువ మరణము తరువాతనే పెండ్లికుమారునికి సంఘవధువు వచ్చినది. (ఆది. 24:16) ఇదే ఈ మోరియా కొండపైనున్న గంధారవర్గ పరిమళము.

3) హోరేబు పర్వతము:- ఇక్కడ మోషేకు దైవసన్నిధి కనబరచి సీనాయి కొండమీద మోషేను 40 దినములు రేయింబవళ్ళు దైవసన్నిధి యందుంచెను (నిర్గమ. 24:18). మోషే యెహోవా స్వరూపమును నిదానించి చూచెను (సంఖ్యా. 12:8). ఈ దైవసన్నిధి మూన బానిసలైన ఇశ్రాయేలీయులు యోధులు, విద్యావంతులు, యాజకులు, రాజులు ప్రవక్తలునైరి. ధర్మశాస్త్రము కలిగినవారై, ప్రత్యక్ష గుడారమును నిర్మించుకొని దైవారాధనపరులైరి అనేక అద్భుతములను చేసిరి. పాతనిబంధన కాలమందు దైవసన్నిధిమూన యిట్టి గొప్ప మహిమగు కార్యములు జరిగిన రెండవరాక కాలమైన మనకాలమందు సంఘము వధువు రూపములోనికి వచ్చి మేఘమెక్కుటకు యీ దైవసన్నిధియే సాధనము. ఈ కొండపైగల పరిమళము దైవసన్నిధి పరిమళమే. సీనాయి, హోరేబు అనునది ఒకే పరత్వతమునకు ఉన్న రెండు పేర్లు సూచించును.

4) కర్మెలు పర్వతము:- (1రాజులు 18:19). ఏలియా మహాద్భుతములు చేసి యెహోవాయే దేవుడని ఋజువుచేసెను. ఏలియా మరణములేకుండ ఆరోహణ మాయెను. ఇట్టి అనుభవమును చూపునదే కర్మెలుకొండ. ప్రభువు రెండవరాకడలో ఏలియా మరణము లేకుండ ఆరోహణమయ్యే సజీవుల గుంపునకు ముంగుర్తు. ఏలియావలె క్రైస్తవ సంఘము రాకడకు ముందు మహాఘనకార్యములు చేయును.

క్రైస్తవ సంఘమా–ఘనకార్యములు చేయు –కాలము వచ్చెను
తెలుసునా–

క్రీస్తుప్రభువు నీక్రియలు మూలంబుగ– కీర్తిపొందుననని తెలుసునా–

కీడు నోడలుంతువు తెలుసునా – కిటుకు విడగొట్టుదువు తెలుసునా
॥క్రైస్తవ సంఘమా॥

ఈ పరిమళమే గంధరవర్గ వృక్షములు పరిమళము.

5) కృపాశాస్త్రమును బయలుపరచిన కొండ:– మత్తయి 5,6,7 అధ్యాయములు. దేవుడు మోషేద్వారా ధర్మశాస్త్రము నిచ్చెను. దానిని నెరవేర్చుట మానవులకు కష్టము గనుకనే దేవుడు నరుడై క్రీస్తుగావచ్చి ధర్మశాస్త్రమును నెరవేర్చి కృపాశాస్త్రమును బయలుపరచెను. ఆ కృపాశాస్త్రమును మత్తయి 5,6,7 అధ్యాయములలో చూడగలము. ప్రభువు పెండ్లికుమార్తెను కలిగిన పెండ్లికుమారుడు యోహాను 3:29. పెండ్లికుమారుని స్వరము వినువారు మిక్కిలి సంతోషింతురు. ఈ పెండ్లికుమారుడు పెండ్లికుమార్తెకు కావలసిన ఉపదేశములన్నిటిని ఈ కొండపై ఉపదేశించెను ఇదే కృపాశాస్త్రపు గంధరవర్గములు పరిమళము.

6) రూపాంతర కొండ:– మత్తయి 17:1–8 లూకా. 9:28 ప్రభువు నరరూపిగా మానవులకు కనబడలనను, ఆయన దేవరూపమును అక్కడక్కడ తన శిష్యులకు కనబరచెను. ఈ రూపాంతర కొండపై ప్రభువు తన అసలు రూపమైన మహిమరూపమును శిష్యులకు కనబరచెను. ఆ మహిమ రూపమును భూలోక శిష్యులకును, పరలోక పరిశుద్ధులకును కనబరచి భూలోక, పరలోక పరిశుద్ధులు సహవాసులై యుండుటకు ప్రభువు వీరిని, వారిని ఈ కొండపైకి పిలిచెను. భూమిపైనున్న వారిని, పరమందున్న వారిని పిలిచెను. భూమిపైనున్న శిష్యులు, పరమునుండలు వచ్చిన మోషే, ఏలియాలను చూచి, వారు మాటలాడలన మాటలను వినిరి అనగా ప్రభువు రెండవరాకడ సమయమందు భూలోక విశ్వాసులును, పరలోక విశ్వాసులును ప్రభువును చేరుదురను అనుభవమును యిక్కడ చూపెను. వచ్చిన మోషే మృతుల గుంపునకును, ఏలియా సజీవుల గుంపునకును ముంగుర్తుగా నుండలరి. వీరు, వారు ప్రభుని రెండవ రాకడలో కలిసికొందురు ఇదే రూపాంతర పరిమళము.

7) కల్వరి కొండ:– (లూకా 23:33). పరలోకరాజ్యము మంచి ముత్యములను కొనవెదకుచున్న వర్తకుని పోలియున్నది. అతడు అమూల్యమైన ఒక ముత్యమును కనుగొనిపోయి తనకు కలిగినదంతయు అమ్మి దానినికొనును (మత్తయి 13:45, 46). వర్తకుడు ప్రభువు. భూలోకమందు మనుష్యులు ముత్యములకొరకు సముద్రములో దిగి, వెదకి, ముత్యములను సంపాదించినట్లు పరమందు తండ్రిలు రొమ్మున ఆనుకొనియున్న ప్రభువు పరమునుండలు భూమిపైకి దిగివచ్చెను. నశించిన దానిని వెదకి రక్షించుటకై వచ్చిన ప్రభువు లోకములోనున్న పాపులను రక్షించెను.

రక్షింపబడున ఆత్మలే మంచి ముత్యములు. ఈలోకములో అమూల్యమైన ఒక ముత్యమున్నది. అదే పెండ్లికుమార్తె సంఘము (సొలొమె. 31:10). ఈ పెండ్లికుమార్తె సంఘమును కొనుటకై వర్తకుడైన ప్రభువు తనకు కలిగినదంతయు అమ్మెను. అనగా తన శరీర, ప్రాణాత్మలను యిచ్చివేసి అమూల్య ముత్యమైన వధువు సంఘముయొక్క విలువ తనకు కలిగినదంతయు అమ్మికొనిన వరుడైన ప్రభువునకు మాత్రమే తెలియును గాని యెవరికిని తెలియదు (1కొరింథి 7:23). అందుకని మహాశ్రమగు సిలువలో తన ప్రాణమును పెట్టి వధువును సంపాదించుకొనెను. ఈ సంపాదించిన స్థానమే కలువరి కొండ. ఇదే కల్వరికొండ పరిమళము.

8) ఆరోహణ కొండ:- మత్తయి 28:16 అపో.కార్య. 1:9-11 ప్రభువు తనకొరకు వధువు సంఘమును సంపాదించుకొని పరమునకు వెళ్ళుచు మరల వచ్చి మిమ్మును, నాయొద్దకు తీసుకొని వెళ్ళుదునని చెప్పి వారు చూచుచుండగా పరమునకు ఆరోహణమాయెను. ఆయన వెళ్ళి వధువునకు కావలసిన స్థలమును సిద్ధముచేసి మరలవచ్చి తీసికొని వెళ్ళును (యోహాను 14:3) "నేను వెళ్ళుటవలన మీకు ప్రయోజనకరము. నేను వెళ్ళనియెడల ఆదరణకర్త మీయొద్దకురాడు. నేను వెళ్ళిన యెడల ఆయనను మీయొద్దకు పంపుదును" (యోహాను 16:7) పరిశుద్ధాత్ముడు వచ్చి సంఘమును పెండ్లికుమార్తెగా సిద్ధముచేసి పెండ్లికుమారుని యొద్దకు తీసికొనివెళ్ళును. ఆరోహణమాయెననగా మనుష్యులకు యీవులను గ్రహించెనని చెప్పబడియున్నది (ఎఫెసీ. 4:8). *వధువు సంఘమునకు సమస్త యీవులను ప్రభువు యిచ్చునని తెలియజేయునదే ఈ ఆరోహణ కొండ పరిమళము.*

పరమగీతము

గ్రంథకర్త :

యం. దేవదాసు అయ్యగారు

గుంటూరు - 2017 చందా : 100.00